

ఇంజనీరింగ్ కాలేజీ ఎంపికలో ఏవి కీలకం?

ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు ఉద్దేశించిన ప్రవేశ పరీక్షలన్నీ పూర్తయ్యాయి. కొవిడ్‌తో తలెత్తిన పరిస్థితులు, ఆ నేపథ్యంలో జరిగిన వివిధ పరీక్షలు సరికొత్త వాతావరణాన్ని సృష్టించిన మాట వాస్తవం. అలాగే ఐఐటీ, ఎన్ఐటీ లేదంటే ఎంసెట్‌లో సాధించిన ర్యాంకుతో కోరుకున్న కాలేజీలో సీటు వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేదు. మంచి ర్యాంకు పొందిన వారికి పేరున్న సంస్థలోనే సీటు వస్తుంది. మధ్యస్థంగా ర్యాంకు వచ్చిన విద్యార్థులకే అసలైన కష్టం. కాలేజీ ఎంపికలో వారంతా చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. అలాగే ఒకసారి చేరిన తరవాత నాలుగేళ్లు చదవాలి. ఆపై సమున్నత కెరీర్ నిర్మించుకోవాలి. భావి జీవితం బాగా ఉండాలంటే, ముందస్తు కసరత్తు చాలా అవసరం. అసలు మన రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో ఏది మంచిదన్న ప్రశ్నతో ఈ ప్రక్రియ మొదలవుతుంది.

సాధారణంగా చాలా మంది విద్యార్థులు ఎంపిక విషయానికి వచ్చే సరికి ఓ పది ఇంజనీరింగ్ కాలేజీలను ఉజ్జాయింపుగా ఎంచుకొంటారు. ఆ క్రమంలోనే అక్కడి క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు జరిగిన తీరుతెన్నులు, వార్షిక ప్యాకేజీ వివరాలు తెలుసుకుంటారు. వాటికితోడు మరో రెండు అంశాలనూ పరిశీలించాలి. పేరున్న కాలేజీల్లో నాణ్యమైన విద్య లభిస్తుంది. ఏ కాలేజీలో ఎలాంటి విద్యను అందిస్తున్నారో, వాటి ప్రమాణాలు ఏమిటో క్యాంపస్ ప్లేస్‌మెంట్ కోసం వచ్చే సంస్థలకు స్పష్టమైన అవగాహన ఉంటుంది. అసలు అలాంటి కాలేజీలకే వారు వెళ్తారు.

బ్రాండ్ ఇమేజ్

సాధారణంగా పేరున్న కాలేజీలు (బ్రాండ్ ఇమేజ్) అనగానే ఐఐటీ లాంటివి గుర్తుకు వస్తాయి. అక్కడ నాణ్యమైన విద్య లభిస్తుంది. పూర్వ విద్యార్థుల ప్రతిభ, అక్కడి ప్రొఫెసర్లు - విద్యార్థుల పరిశోధనలు ప్రామాణికంగా ఉంటాయి. మరికొన్ని కాలేజీలకూ బాగానే పేరుంటుంది. అవి ప్రామాణికాంశాలతో కాకుండా తమ ప్రచారంతో సంపాదించినవి. చిన్న కాలేజీలు, కొత్తగా ఏర్పాటైనవి ఆ స్థాయిలో ప్రచారానికి వ్యయం చేయలేవు. అందుకే కొన్ని చిన్న కాలేజీలు నాణ్యమైన విద్యను అందించినా ఆ స్థాయి ప్రచారాన్ని అందుకోలేక 'వెనుకబాట' పడతాయి. అందువల్లే కొత్త, చిన్న కాలేజీలు రిక్రూటర్లను పెద్దగా ఆకర్షించలేవు.

ఫ్యాకల్టీ

ఒక కాలేజీలోని ఫ్యాకల్టీ విద్యార్హతలు ఏమిటన్నది తప్పక పరిశీలించాలి. మొత్తం అధ్యాపకుల్లో పిహెచ్‌డి ఎంత మందికి ఉందన్నది తెలుసుకోవాలి. ఆ డిగ్రీ లేనప్పటికీ కొందరు మంచి అధ్యాపకులు ఉంటారు. అయితే, వారి సంఖ్య స్వల్పం. ఎం.టెక్ పూర్తి చేసిన వారు ఎందరున్నారన్నదీ పరిశీలించాలి. ఎందుకంటే, ఇటీవల చాలా కాలేజీల్లో బీ.టెక్ లేదంటే ఎమ్మెస్సీ పూర్తి చేసిన వారిని అధ్యాపకులుగా నియమిస్తున్నారు. అలాంటి కాలేజీల్లో నాణ్యమైన విద్యను ఆశించలేం. అధ్యాపకులు వారి ఉన్నత విద్యను ఎక్కడ పూర్తి చేశారన్నదీ చూడాలి. ప్రముఖ సంస్థల్లో విద్యాభ్యాసం చేసిన వారి నుంచి నాణ్యమైన విద్య తప్పకుండా లభిస్తుంది. అలాగే ఆ కాలేజీలో బీటెక్ వరకు చదివి, తదనంతరం ఉన్నత విద్యను ప్రతిష్ఠాత్మక సంస్థల్లో పూర్తి చేసుకొని ఉంటే ఆలోచించాల్సిన అవసరం లేదు.

అధ్యాపకుల సంఖ్య

నాణ్యమైన విద్యను పొందేందుకు అధ్యాపక- విద్యార్థి నిష్పత్తి అతి ముఖ్యమైంది. విద్యార్థుల సగటు సంఖ్య తక్కువగా ఉండే తరగతి గదుల్లో నాణ్యమైన విద్య లభిస్తుంది. అంటే సరిపడా అధ్యాపకులున్న కాలేజీల్లో మాత్రమే తరగతి గదిలో విద్యార్థుల సగటు సంఖ్య తక్కువగా ఉంటుంది. అలా కాకుండా విద్యార్థుల సంఖ్యతో పొంతన లేకుండా అధ్యాపకుల నిష్పత్తి ఉన్న పక్షంలో అది ఆయా వారిపై పని భారాన్ని పెంచుతుంది. దాంతో వారు స్వీయ పరిశోధనకు సమయం కేటాయించుకోలేరు. సరైన రీతిలో అసైన్‌మెంట్లను, ప్రాజెక్టు వర్క్‌ను విద్యార్థులకు ఇవ్వలేరు. అలాగే వాటికి గ్రేడింగ్ ఇవ్వడమనేది వారికి అత్యంత భారంగా మారుతుంది.



పరిశోధనల తీరుతెన్నులు..

అక్కడి అధ్యాపకులు ఎవరైనా పరిశోధన చేస్తుంటే వారికి తప్పకుండా ఆయా రంగాల్లో వస్తున్న మార్పులపై సరైన అవగాహన ఉంటుంది. అలాంటి వ్యక్తులు మంచి బోధనను అందిస్తారు. సందేహించాల్సిన పనే లేదు. గొప్పగొప్ప సంస్థల్లో పరిశోధన కొనసాగిస్తున్న వారే కానవసరం లేదు. పరిశోధన రంగంలో ఉంటే చాలు. బాగా బోధిస్తారని అంచనా వేయవచ్చు. పరిశోధనకు పూర్తిగా దూరంగా ఉండే వారి నుంచి మాత్రం ఉత్తమ బోధనను ఆశించడం కష్టమే. వీలైతే మొత్తం కాలేజీ కార్యక్రమాలను లేదా కనీసం తాము ఎంచుకోవాలని భావించే శాఖ పనితీరును చూడాలి. అక్కడ సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నారా అన్న విషయాన్నీ పరిశీలించాలి.

వసతులు

ఇది మరో ముఖ్యమైన అంశం. చేరాలనుకుంటున్న విభాగంలో ల్యాబ్‌ల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవాలి. అందులో ఆధునిక పరికరాలు ఉన్నాయా? ఉంటే విద్యార్థులంతా ఒకేసారి ప్రయోగాలు చేసేందుకు సరిపడా ఉన్నాయా? లేకుంటే ఏదో మొక్కుబడిగా డిమాన్‌స్ట్రేటర్ చేసి చూపిస్తారా అన్నవి తెలుసుకోవాలి. మొత్తంగా కాలేజీలో వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించాలి. విద్యార్థుల సంఖ్యతో పోల్చినప్పుడు సగటున ఎన్ని పుస్తకాలు లైబ్రరీలో ఉన్నాయో కనుక్కోవాలి. లైబ్రరీకి 'ఈ- జర్నల్స్' ఎన్ని అందుబాటులో ఉన్నాయి? ఎంత తలసరి బ్యాండ్ విడ్త్ ఉంది? తరగతి గదిలో కంప్యూటర్లు, ప్రొజెక్టర్లు, స్క్రీన్‌లు, ఆడియో సౌకర్యం ఉందా? క్రీడల నిర్వహణ ఎలా ఉంది లాంటి అంశాలను కేవలం ఆయా కాలేజీల వెబ్‌సైట్ల నుంచి మాత్రమే పొందలేం. అందుకోసం ప్రస్తుత లేదా తెలిసిన నమ్మకమైన పూర్వ విద్యార్థులతోనైనా సంభాషించడం ఉత్తమం. వీలైతే వాటి పరిశీలనకు ఆ కాలేజీని సందర్శించడం మరో మార్గం.

ఇతర అంశాలు

కింది అంశాలు అంత ప్రాధాన్యమైనవి కానప్పటికీ వీటినీ పరిశీలించాలి.

- **సంస్థ స్థితి:** ఆ సంస్థకు యూనివర్సిటీ స్థాయి ఉండే పక్షంలో అక్కడ కొత్త ఆలోచనలకు, అకడమిక్ స్వేచ్ఛకు ఎక్కువ అవకాశం ఉంటుంది. ఎంత కాలంగా మనుగడలో ఉందన్నదీ ముఖ్యమే.
- **క్యాంపస్:** అది పూర్తి రెసిడెన్షియల్ క్యాంపస్ అయితే అక్కడ నేర్చుకొనే వాతావరణం అధికంగా ఉంటుంది.
- **కరికులమ్:** సిలబస్‌ను తరచుగా మారుస్తున్నారా? అక్కడ ఎన్ని కోర్సులు అందుబాట్లో ఉన్నాయి? వంటివీ తెలుసుకోవాలి. కొన్ని సంస్థల్లో అనేక కోర్సులుంటాయి. అయితే బోధన బాగా ఉండకపోవచ్చు.
- **పాఠ్య ప్రణాళిక ఎంపిక:** అక్కడ ఎన్ని ఎలక్టివ్స్ అందుబాట్లో ఉన్నాయి? అవి ఉద్యోగాలకు పనికి వచ్చేవా లేక ఉన్నత విద్యాభ్యాసానికి ఉపకరించేవా? ఆ సంస్థలోని విద్యార్థులు ఎక్కువగా ఉన్నత విద్యకు వెళ్తున్నారంటే - అక్కడ మంచి అభ్యసన వాతావరణం ఉన్నట్లే!
- **పోటీ పరీక్షలు:** అక్కడి విద్యార్థులు గేట్/క్యాట్ లాంటి పరీక్షల్లో చూపిన ప్రతిభను కూడా గమనించాలి.
- **మనుగడ:** ఆ కాలేజీ పది పదిహేనేళ్లుగా మనుగడలో ఉంటే, దాని పూర్వ విద్యార్థుల సంఘం ఉందా? ఉంటే మంచిది. లేదంటే.. ఆ కాలేజీని వారే పట్టించుకోనప్పుడు మనం ఎంచుకోవాల్సిన అవసరం ఉందా? అనేది నిర్ణయించుకోవాలి.
- **క్యాంపస్ ప్లేస్‌మెంట్:** దీనిని పరిగణించాల్సిందే. కానీ ఈ ఒక్కదాన్నే పరిగణలోకి తీసుకోవడం మాత్రం సరికాదు.
- **గుర్తింపు:** నాక్ / ఎన్‌బీఏ గుర్తింపు తప్పనిసరిగా ఉండాలి. వచ్చే ఏడాది నుంచి కామన్ గుర్తింపు వస్తుందంటున్నారనుకోండి.
- **విద్యార్థుల కార్యక్రమాలు:** నాలుగేళ్లు కేవలం తరగతి గది, ల్యాబ్‌లకే అంకితం కాలేం. కాబట్టి ఆ కాలేజీలో ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకోవాలి.
- **విద్యార్థి భాగస్వామ్యం:** కళాశాల నిర్వహణలో విద్యార్థులకు భాగస్వామ్యం కల్పిస్తే - అది వారిలోని నాయకత్వ లక్షణాలను వెలికితీస్తుంది. కాబట్టి దానినీ పరిశీలించాలి.
- ఇంత సమాచారం కనుగొనడం చాలా కష్టమని మీరు భావించవచ్చు. అయితే అన్ని కాలేజీల సమాచారం సేకరించాల్సిన అవసరం లేదు. కేవలం మీరు ఎంచుకోవాలని భావించే కాలేజీల గురించి సేకరిస్తే చాలు. అప్పుడు అదంత కష్టం కాబోదు. కాలేజీ వెబ్‌సైట్ కూడా ఈ విషయంలో తోడ్పడుతుంది. అందులో సమాచారం మరీ తక్కువగా ఉంటే ఆలోచించాలి. ప్రతి ఒక్కరిలో సహజ మేధస్సు అంతర్లీనంగా ఉంటుంది. అది వికసించేందుకు భౌతిక వాతావరణం తోడవ్వాలి. కుటుంబ నేపథ్యం, ఉత్తమ సహచర్యం, లక్ష్యం, ఆ దిశలో పయనం లాంటివి వికాసానికి తోడ్పడుతాయి తప్ప ఏదో ఒక కాలేజీలో విద్యాభ్యాసం చేయడం మూలంగానే అన్నీ సాధ్యం కావు. అలా అని కాలేజీ ప్రాధాన్యం తగ్గించలేం. మంచి కాలేజీలోనే విద్యార్థి ప్రతిభ వికసిస్తుందన్నది నిగ్గుతేలిన నిజం. విద్యార్థి దశలోనే అవగాహన, విశ్లేషణ, అన్వయం అనేవి అలవడతాయి.

కొచ్చిన్ షిప్‌యార్డ్ 577 ఖాళీలు

భారత ప్రభుత్వం ప్రీమియర్ మినీ రత్నగా గుర్తించిన కేరళలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్(సీఎస్ఎల్) వివిధ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 577 ఖాళీలు ఉన్నాయి. ఇందులో 47 పోస్టులను దివ్యాంగులకు కేటాయించారు. మూడేళ్ల ఒప్పంద ప్రాతిపదికన వీటిని భర్తీ చేయనుంది.

పోస్టుల వివరాలు

షీట్ మెటల్ వర్కర్ - 88, వెల్డర్ - 71, ఫిట్టర్ - 31, డీజిల్ మెకానిక్ - 30, మెకానిక్ మోటార్ వెహికల్- 6, పైప్ ఫిట్టర్ - 21, పెయింటర్ - 13, ఎలక్ట్రీషియన్ - 63, క్రేన్ ఆపరేటర్ - 19, ఎలక్ట్రానిక్ మెకానిక్ - 65, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ - 65, షిప్‌రైట్ ఉడ్ - 15, మెషినిస్ట్ - 11, ఆటో ఎలక్ట్రీషియన్ - 2, స్కఫోల్డర్ - 19, ఏరియల్ వర్క్ ప్లాట్‌ఫామ్ ఆపరేటర్ - 2, సెమీ స్కిల్డ్ రిగ్గర్ - 53, సిరంగ్ - 2, కుక్ -1.

అర్హత

పోస్టును అనుసరించి నాలుగో తరగతి, ఏడో తరగతి, ఎస్ఎస్ఎల్‌సీ, ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తులకు అర్హులు. కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకునేవారి వయసు 2020 అక్టోబరు 10 నాటికి 50 ఏళ్లకు మించకూడదు. మిగిలిన అన్ని పోస్టులకు గరిష్ఠ వయో పరిమితి 30 ఏళ్లు. రిజర్వ్‌డ్ వర్గాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక విధానం

- ఆబ్జెక్టివ్ టైప్ ఆన్‌లైన్ టెస్ట్, ప్రాక్టికల్ పరీక్ష ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. తుది ఎంపికలో భాగంగా ఐటీఐ మార్కులకు 20%, ఆబ్జెక్టివ్ టైప్ ఆన్‌లైన్ టెస్ట్‌లో సాధించిన మార్కులకు 30%, ప్రాక్టికల్ పరీక్షకు 50% వెయిటేజీ ఇస్తారు.
- ఆన్‌లైన్ టెస్ట్ 30 మార్కులకు ఉంటుంది. దీన్ని 35 నిమిషాల్లో పూర్తి చేయాలి. 10 జనరల్ ప్రశ్నలు, మిగతా 20 ప్రశ్నలు ట్రేడ్‌కు సంబంధించినవి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. నెగటివ్ మార్కులు లేవు.
- స్కఫోల్డర్ పోస్టును ప్రాక్టికల్ అండ్ ఫిజికల్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారు. ప్రాక్టికల్ టెస్ట్‌కు 80%, ఫిజికల్ టెస్ట్‌కు 20% వెయిటేజీ ఇస్తారు.
- ఏరియల్ వర్క్ ప్లాట్‌ఫారం ఆపరేటర్, సెమీ స్కిల్డ్ రిగ్గర్, సిరంగ్ పోస్టులకు ప్రాక్టికల్ టెస్ట్ మాత్రమే ఉంటుంది.
- కుక్ పోస్టుకు ప్రాక్టికల్ అండ్ రాత పరీక్ష ఉంటుంది. ప్రాక్టికల్ టెస్ట్‌కు 80%, రాత పరీక్షకు 20% వెయిటేజీ ఇస్తారు.

సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
- చివరి తేదీ: అక్టోబరు 10
- వెబ్‌సైట్: https://cochinship-yard.com/

డీఆర్‌డీఓ - ఆర్‌సీఐలో 90 ట్రేడ్ అప్రెంటిస్‌లు

భారత రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన హైదరాబాద్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ - రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్‌సీఐ) ట్రేడ్ అప్రెంటిస్‌ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి ఉన్న ప్రతిభావంతులైన యువత నుంచి దరఖాస్తులు కోరుతోంది. అప్రెంటిస్ కాల వ్యవధి ఏడాది.

ఖాళీల వివరాలు

- మొత్తం 90 ఖాళీలు ఉన్నాయి. ఫిట్టర్ - 25, ఎలక్ట్రానిక్ మెకానిక్ - 20, ఎలక్ట్రీషియన్ - 15, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ - 10, టర్నర్ - 10, మెషినిస్ట్ - 5, వెల్డర్ - 5.

అర్హత - దరఖాస్తు విధానం

- రెగ్యులర్ విధానంలో సంబంధిత ట్రేడ్‌ల్లో ఐటీఐ ఉత్తీర్ణత. 2018, 2019, 2020లో ఐటీఐ పూర్తి చేసినవారు దరఖాస్తుకు అర్హులు.
- అర్హులైన అభ్యర్థులు తొలుత మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంట్రపెన్యూర్‌షిప్ అధికారిక ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ www.apprenticeshipindia.orgలో తమ వివరాలు నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ నంబర్ పొందాలి. అదే వెబ్ పోర్టల్ నుంచి అప్లికేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసినవారి దరఖాస్తులను మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటారు. అలా నమోదు చేసుకోని అభ్యర్థుల దరఖాస్తులను తిరస్కరిస్తారు. దరఖాస్తు ప్రక్రియలో భాగంగా సంబంధిత ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ఎంపిక

- అకడమిక్ మెరిట్, రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఎంపికైనవారికి అప్రెంటిస్ నిబంధనల మేరకు నెలకు రూ.7,700 నుంచి రూ.8,050 స్టయిపెండ్ చెల్లిస్తారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఎలాంటి వసతి సౌకర్యం కల్పించరు.

సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్.
- చివరి తేదీ: ఎంప్లాయిమెంట్ న్యూస్ (సెప్టెంబరు 26 - అక్టోబరు 2)లో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 10 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలి.
- వెబ్‌సైట్: https://www.drdo.gov.in/

కేంద్రంలో 42 పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వివిధ కేంద్ర మంత్రిత్వశాఖల్లో ఖాళీగా ఉన్న 42 ఉద్యోగాల నియామకానికి సంబంధించిన ప్రకటనను విడుదల చేసింది. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ఇంజనీర్ - 2 (క్వాలిటీ అస్యూరెన్స్, ఇంజనీరింగ్ ఎక్విప్‌మెంట్), ఫోర్‌మన్ - 2 (కంప్యూటర్ సైన్స్), సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్ - 15 (కంప్యూటర్ - 3, ఎలక్ట్రికల్ - 2, మెకానికల్ - 10), స్పెషలిస్ట్ గ్రేడ్-3 అసిస్టెంట్ ప్రొఫెసర్ - 23 (క్లినికల్ హెమటాలజీ - 10, ఇమ్యునో-హెమటాలజీ అండ్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్ - 5, మెడికల్ ఆంకాలజీ - 2, నియోనాటాలజీ - 6).
- **అర్హత - ఎంపిక:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ / బీటెక్, ఎంబీబీఎస్, సంబంధిత స్పెషలైజేషన్లలో పీజీ డిగ్రీ / డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉన్నవారు దరఖాస్తులకు అర్హులు. రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** అర్హత, ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ విధానంలో అధికారిక వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అలా కాకుండా వేరే విధానంలో వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోరు. దరఖాస్తు ప్రక్రియలో భాగంగా సంబంధిత అర్హత సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలి. సర్టిఫికెట్లు హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా వేరే భాషలో ఉంటే గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేసిన కాపీని లేదా నోటరీని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 15
- దరఖాస్తు ఫీజు: రూ.25. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు.
- వెబ్‌సైట్: https://www.upsc.gov.in/

సిడాక్‌లో ప్రాజెక్ట్ ఇంజనీర్లు

భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖకు చెందిన పుణెలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్) ప్రాజెక్ట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, మల్టీమీడియా డెవలప్‌మెం ట్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేషన్, సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్ తదితర విభాగాల్లో మొత్తం 139 ఖాళీలు ఉన్నాయి. సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ / బీటెక్ / ఎమ్మెస్సీ / ఎం సీఏ ఉత్తీర్ణత, టెక్నికల్ స్కిల్స్‌తో పాటు అనుభవం ఉన్నవారు అర్హులు. ఆన్‌లైన్ విధానంలో అక్టోబరు 9లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.cdac.in/

సాక్షి భవిత
స్పర్ధయా వర్ధతే విద్య
గురువారం 1-10-2020

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

ప్రిలిమ్స్.. తుది మెరుగులు!

అక్టోబర్ 4న సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ● మాస్క్‌తో మోడల్ పేపర్ల సాధన మేలు ● సానుకూల దృక్పథంతో పరీక్షకు వెళ్లాలంటున్న నిపుణులు

సివిల్స్ 2020

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష ద్వారా..ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్(ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్(ఐపీఎస్), ఇండియన్ ఫారిన్ సర్వీస్(ఐఎఫ్ఎస్) వంటి 24 దేశ అత్యున్నత సర్వీసుల్లో చేరడానికి ఏటా లక్షల మంది ప్రతిభావంతులు పోటీపడుతుంటారు. మూడంచెల్లో జరిగే సివిల్స్ ఎంపిక ప్రక్రియలో.. ప్రిలిమ్స్ పరీక్ష తొలిదశ. దీనిలో విజయం సాధించిన వారే తదుపరి దశ మెయిన్‌కు అర్హత సాధిస్తారు. కొవిడ్ లాక్‌డౌన్ కారణంగా వాయిదా పడిన ప్రిలిమినరీ పరీక్షను అక్టోబర్ 4న (ఈ నెల) నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో.. సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చివరి రోజుల్లో అనుసరించాల్సిన ప్రిపరేషన్ వ్యూహాలు.. చేయాల్సిన రివిజన్, మాస్క్‌తో మోడల్ పేపర్ల సాధన, పరీక్ష రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణుల సలహాలు...

సివిల్స్ 2020 ద్వారా 796 పోస్టులు భర్తీ చేయనున్నారు. సివిల్స్ ఎంపిక ప్రక్రియ తొలిదశ ప్రిలిమ్స్‌లో రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌ను 200 మార్కులకు, ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు. ప్రతి పేపర్‌కు పరీక్ష సమయం రెండు గంటలు. ఇందులో పేపర్ 1 అత్యంత కీలకమైంది. ఇందులో సాధించిన మార్కుల ఆధారంగానే రెండో దశ మెయిన్స్‌కు అర్హత లభిస్తుంది. పేపర్ 2(సీశాట్).. కేవలం అర్హత పరీక్ష మాత్రమే. ఇందులో కనీసం 33 శాతం మార్కులు సాధిస్తే సరిపోతుంది. ప్రశ్నపత్రాలు ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికి 1/3 వంతు మార్కు కోత విధిస్తారు.

పునశ్చరణ!

అభ్యర్థులు ఇప్పటికే ప్రిపరేషన్ పూర్తి చేసి ఉంటారు. ప్రస్తుత సమయంలో చదివిన అంశాలనే పునశ్చరణ చేసుకోవాలి. ఇప్పుడు కొత్త టాపిక్స్‌వైపు వెళ్లడం సరికాదు. ఈ మూడు రోజులు సొంతంగా తయారు చేసుకున్న నోట్సులోని అంశాలనే మళ్లీ మళ్లీ రివిజన్ చేసుకోవాలి. కేవలం గణాంకాలను గుర్తు పెట్టుకోవడం కాకుండా.. కాన్సెప్ట్‌పై స్పష్టత ఏర్పరచుకోవాలి. సివిల్స్‌లో అడిగే ప్రశ్నలు అత్యంత వైవిధ్యంగా ఉంటాయి. ప్రశ్నల శైలి, వెయిటేజీ ప్రతి ఏటా భిన్నంగా ఉంటుంది. ప్రశ్నలు ఏ విధంగా అడిగినా.. గందరగోళానికి గురికాకుండా సమాధానాలు గుర్తించగలగాలి.

కరెంట్ అఫైర్స్

కరెంట్ అఫైర్స్‌కు సంబంధించి ఏడాది, ఏడాదిన్నర నుంచి ముఖ్యమైన అంశాలను రివిజన్ చేసుకోవాలి. సైన్స్ అండ్ టెక్నాలజీ, నాసా, ఇస్రోకు సంబంధించిన చంద్రయాన్, గగన్‌యాన్, లాంచింగ్ వెహికల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర కొత్త టెక్నాలజీలపై ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. అంతర్జాతీయ సంబంధాలు, విదేశీ వ్యవహారాలు, కేంద్ర రాష్ట్ర సంబంధాలు–గవర్నర్ పాత్ర, పార్టీ ఫిరాయింపుల చట్టాలు, మనీ బిల్లుతోపాటు ఈ మధ్య కొత్తగా తెచ్చిన చట్టాలు, సవరించిన చట్టాలపై దృష్టి సారించాలి. చరిత్రలో సింధు నాగరికత, ఇటీవల వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సహాయనిరాకరణ ఉద్యమం, 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రెండో ప్రపంచ యుద్ధంతోపాటు ఖిలాఫత్ ఉద్యమం తదితర అంశాలను పునశ్చరణ చేసుకోవాలి. సిక్కు, బుద్ధిజం సంబంధిత ప్రశ్నలను సాధన చేయాలి. జాగ్రఫీలో ముఖ్యంగా చివరి క్షణంలో రివిజన్ చేయాల్సిన అంశం మ్యాప్ పాయింటింగ్. గల్ఫ్ దేశాలు, మధ్య ఆసియా దేశాలు, మధ్యధరా సముద్రం చుట్టు పక్కల దేశాలు, పసిఫిక్ దీవులు వంటి వాటిని ముఖ్యంగా రివిజన్ చేసుకోవాలి. ఇటీవల సంభవించిన మిడతల దండు, అమెజాన్ ఫారెస్ట్ ఫైర్, ఆస్ట్రేలియా బుష్ ఫైర్స్, తుఫానులు తదితర విపత్తులపై ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. వివిధ రకాల సూచికలు, సైనిక వ్యాయామాలు, నౌకాదళ విన్యాసాల గురించి మననం చేసుకోవాలి.

టైమ్ మేనేజ్‌మెంట్!

పరీక్ష చివరి దశలో టైం మేనేజ్‌మెంట్ చాలా కీలకం. ఇప్పటివరకు చదివిన అంశాలను రివిజన్ చేసుకోవడానికి వీలుగా సమయ పాలన పాటించాలి. ఎక్కువగా పట్టు ఉన్న అంశాలు, క్లిష్టమైన టాపిక్స్ వారీగా సమయాన్ని కేటాయించాలి. క్వాంటిటీ కంటే క్వాలిటీ ప్రిపరేషన్‌పై ఎక్కువ దృష్టి సారించాలి. ప్రిపరేషన్‌లో ప్రతి గంటకు ఒకసారి చిన్న విరామం తీసుకోవాలి. రోజులో ఏ సమయంలో ఏకాగ్రత ఎక్కువగా ఉంటుందో గమనించి.. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఉదాహరణకు ఉదయాన్నే లేచి సిలబస్‌లో క్లిష్టమైన అంశాలను చదవడం లాభిస్తుంది. ఫలితం గురించి ఏ మాత్రం ఆలోచించకుండా.. పరీక్ష కోణంలో కీలక అంశాలను మనసులో నిక్షిప్తం చేసుకోవడంపై దృష్టిపెట్టాలి.

మాక్‌టెస్ట్‌ల సాధన

సివిల్స్ ప్రిలిమ్స్ అభ్యర్థులు ప్రిపరేషన్ చివరి దశలో ఎక్కువగా మాక్‌టెస్టులు, ప్రీవియస్ పేపర్ల సాధనకు ప్రాధాన్యం ఇవ్వాలి. దీనిద్వారా స్వీయ సామర్థ్యం, ప్రశ్నల తీరు, పరీక్ష హాల్‌లో సమయపాలనపై అవగాహన ఏర్పడుతుంది. ప్రశ్నపత్రం ప్యాట్రన్‌పై కూడా పట్టు పెరుగుతుంది. కాబట్టి వీలైనన్ని ఎక్కువ మాక్ టెస్టులను రాయడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి. వేగం, కచ్చితత్వంపై సరైన సమతుల్యాన్ని పాటించాలి.

సానుకూల దృక్పథం

సివిల్స్ రాసే అభ్యర్థులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి. పరీక్షకు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు భావించాలి. ప్రస్తుత సమయంలో ప్రశాంతంగా ఉండటం చాలా ముఖ్యం. రోజూ 5 నుంచి 10 నిమిషాలు ధ్యానం, యోగా చేయడం ద్వారా మనస్సును నిశ్చలంగా ఉంచుకోవాలి. ఇది ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. తగినంత నిద్ర కూడా చాలా అవసరం. అప్పుడే పరీక్ష హాల్లో మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

మాస్కు ధరించి సాధన!

ఇప్పుడు కొత్త విషయాలను చదవడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదు. ప్రస్తుత సమయంలో జనరల్ స్టడీస్ పేపర్–1 కాంప్రెహెన్సివ్ మోడల్ పేపర్లను సాధన చేయాలి. ముఖ్యంగా వాస్తవ పరీక్ష మాదిరిగా మాస్కు ధరించి పేపర్లను సాధన చేయడం అలవాటు చేసుకోవాలి. మోడల్ పేపర్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థి తన ప్రదర్శను విశ్లేషించుకోవాలి. ఎన్ని ప్రశ్నలకు సరైన సమాధానం రాయగలిగారు? ఎన్ని ప్రశ్నలకు సమాధానాలు అంచనా వేశారు? వాటిలో ఎన్ని సరైనవి? సరికానివి ఎన్ని? అని గుర్తించాలి. ఈ విశ్లేషణ ఆధారంగా పరీక్షలో ఎన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయగలిగే అవకాశం ఉందో ఒక అంచనాకు రావచ్చు. ఈ సంఖ్య పరీక్షలో అడిగే ప్రశ్నల తీరుపై ఆధారపడి ఉన్నప్పటికీ.. ముందస్తు అంచనాకు ఇది దోహదపడుతుంది. జనరల్ స్టడీస్ పేపర్–2 కేవలం అర్హత పరీక్ష మాత్రమే అయినప్పటికీ.. కనీసం ఒక మోడల్ పేపర్‌ను సాధన చేయాలి. దీనిలో కాంప్రెహెన్షన్ విభాగాన్ని మొదటగా ప్రారంభించకుండా.. రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ విభాగాలను ముందుగా ప్రారంభించాలి. ఉదయం, మధ్యాహ్నం పరీక్షల మధ్య విరామ సమయంలో తాజా గాలి లభించే ప్రాంతంలో(మాస్కు లేకుండా) ఉండాలి.

–వి.గోపాలకృష్ణ, డైరెక్టర్, బ్రెయిన్ ట్రీ అకాడెమీ.

విజయంపై విశ్వాసం ఉండాలి!

కోవిడ్ కారణంగా మే నెలలో జరగాల్సిన సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ఇప్పుడు జరుగుతోంది. ఈ మధ్య కాలంలో కరెంట్ అఫైర్స్‌లో చాలా పరిణామాలు చోటుచేసుకున్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతర్జాతీయ సంబంధాల్లో చాలా అంశాల్లో మార్పులు వచ్చాయి. వీటిని ఒకసారి రివిజన్ చేసుకోవాలి. అభ్యర్థులు చివరి నాలుగు రోజులు ఎక్కువగా చదువుతుంటారు. అలాకాకుండా పరీక్షకు ముందు మూడు రోజులు పరీక్ష సమయానికనుగుణంగా మోడల్ పేపర్లు సాధన చేయాలి. ఉదయం పేపర్–1, మధ్యాహ్నం పేపర్–2లను ప్రాక్టీస్ చేయడం ద్వారా మనస్సును పరీక్షకు సన్నద్ధం చేయొచ్చు. సానుకూల దృక్పథాన్ని కలిగి విజయంపై భరోసాతో ఉండాలి. పరీక్షకు ముందు రోజు నిద్ర లేకుండా పుస్తకాలకే పరిమితమవడం ఒత్తిడి పెంచుతుంది. ఇది పరీక్షలో ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి పరీక్ష ముందు రోజు తగినంత నిద్ర పోవాలి. అభ్యర్థులు తమ చుట్టూ సానుకూల వాతావరణం ఉండేలా చూసుకోవాలి. మెడిటేషన్ చేయాలి. పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయం కంటే అరగంట ముందుగానే తాజా మనస్సుతో వెళ్లాలి. అప్పుడే పరీక్షలో ప్రశ్నలకు సరిగ్గా ఆలోచించి సమాధానాలు రాయగలుగుతారు. కచ్చితంగా తెలియని ప్రశ్నలకు సమాధానం గుర్తించి మార్కులు కోల్పోవద్దు. ప్రిలిమ్స్‌లో గతేడాది జనరల్ కేటగిరీ అభ్యర్థుల కటాఫ్ 50శాతం మార్కుల కంటే తక్కువగా ఉంది. దీనికి కారణం నెగిటివ్ మార్కులే. కాబట్టి 50శాతానికి పైగా నమ్మకం ఉన్న ప్రశ్నలకే సమాధానాలు గుర్తించాలి. రెండో పేపర్ సుదీర్ఘంగా ఉంటుంది. తొలుత నెమ్మదిగా ప్రారంభించి, చివర్లో సమయం లేక గందరగోళానికి గురవుతారు. కాబట్టి మొదట్నుంచి ప్రతి ప్రశ్నకు సరైన సమయం కేటాయించి రాయాలి. పది నిమిషాలు ముందుగానే ప్రశ్నపత్రం పూర్తయ్యేలా చూసుకోవాలి.

–బాలలత మల్లవరపు, డైరెక్టర్, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడెమీ

విద్య, ఉద్యోగ సమాచారం

జాబ్స్

ఐపీసీలో 239 పోస్టులు

భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ ఫార్మకోపోయియా కమిషన్ (ఐపీసీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 239
- » పోస్టుల వివరాలు: టెక్నికల్ అసిస్టెంట్, అసోసియేట్, రీసెర్చ్ సైంటిస్ట్.
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ(బయోమెడికల్ ఇంజనీరింగ్/కెమికల్ ఇంజనీరింగ్), మాస్టర్స్ డిగ్రీ (ఫార్మసీ /కెమిస్ట్రీ / బయోకెమిస్ట్రీ/ మైక్రోబయాలజీ), డీఫార్మసీ/ ఎంబీబీఎస్/బీడీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేది: 05.10.2020
- » వెబ్‌సైట్: http://www.ipc.gov.in

కొచ్చిన్‌షిప్ యార్డ్‌లో 577 ఉద్యోగాలు

కొచ్చిన్(కేరళ)లోని కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ (సీఎస్ఎల్)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 577
- » పోస్టుల వివరాలు: షీట్ మెటల్ వర్కర్, వెల్డర్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, పైప్ ఫిట్టర్, పెయింటర్, ఎలక్ట్రీషియన్ తదితరాలు.
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎస్ఎస్ఎల్‌సీ, ఐటీఐ ఉత్తీర్ణత, ఫోర్క్ లిఫ్ట్/క్రేన్ ఆపరేటర్ డ్రైవింగ్ లైసెన్స్; పలు పోస్టులకు 4వ తరగతి, 7వ తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: ఆన్‌లైన్, ప్రాక్టికల్ పరీక్షల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేది: 10.10.2020
- » వెబ్‌సైట్: https://cochinshipyard.com/

యూపీఎస్సీ ద్వారా 42 ఉద్యోగాలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ).. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 42
- » పోస్టుల వివరాలు: అసిస్టెంట్ ఇంజనీర్, ఫోర్‌మెన్, సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్, స్పెషలిస్ట్ గ్రేడ్ –3 అసిస్టెంట్ ప్రొఫెసర్.
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, ఎంబీబీఎస్, సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేది: 15.10.2020
- » వెబ్‌సైట్: https://www.upsc.gov.in/

అడ్మిషన్స్

కేయూలో దూరవిద్య యూజీ, పీజీ ప్రవేశాలు

వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ (కేయూ)కి చెందిన స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ లెర్నింగ్ అండ్ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్(ఎస్‌డీఎల్‌సీఈ).. 2020–21 విద్యాసంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- » యూజీ ప్రోగ్రామ్‌లు: బీఏ, బీకామ్, బీకామ్ కంప్యూటర్, బీఎల్ఐఎస్సీ, బీబీఏ.
- » పీజీ ప్రోగ్రామ్‌లు: ఎంఏ(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్ తదితరాలు), ఎంకాం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎమ్మెస్సీ.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేది: 31.10.2020
- » వెబ్‌సైట్: http://www.sdlceku.co.in/

తెలంగాణ గిరిజన సంక్షేమ విభాగంలో ఎఫ్ఆర్‌వైఎస్‌పీ ప్రోగ్రామ్

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన గిరిజన సంక్షేమ విభాగం,నిర్మాణ్ సంస్థ సంయుక్తంగా ఫ్యూచర్ రెడీ యూత్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్ ద్వారా ప్రవేశాల భర్తీకి నిరుద్యోగ గిరిజన మహిళల నుంచి దరఖాస్తులు కోరుతున్నాయి.

- » కోర్సు: వెబ్ అండ్ మొబైల్ అప్లికేషన్ డవలప్‌మెంట్
- » కోర్సు వ్యవధి: మూడు నెలలు
- » అర్హత: బీఈ/బీటెక్(సీఎస్ఈ/ఐటీ/ఈసీఈ), ఎంటెక్(సీఎస్ఈ/ఐటీ/ఈసీఈ), ఎంసీఏ, బీఎస్సీ(సీఎస్), బీసీఏ ఉత్తీర్ణత ఉండాలి.
- » వయసు: 18–27 ఏళ్ల మధ్య ఉండాలి.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేది: 10.10.2020
- » వెబ్‌సైట్: https://tstribalwelfare.cgg.gov.in/

హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ

హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్).. 2020 సంవత్సరానికి గాను ఎంహెచ్‌ఎం కోర్సులో ప్రవేశానికి అర్హులైన తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- » కోర్సు: మాస్టర్ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్(ఎంహెచ్‌ఎం).
- » కాల వ్యవధి: రెండేళ్లు+6నెలల ఇంటర్న్‌షిప్
- » సీట్ల సంఖ్య: 20
- » అర్హత: మెడికల్/నాన్‌మెడికల్ కోర్సుల్లో ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత.
- » వయసు: 31.12.2020 నాటికి 20–30 ఏళ్ల మధ్య ఉండాలి.
- » ఎంపిక విధానం: రాత పరీక్ష, వైవా ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » పరీక్ష తేది : 19.10.2020
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: 08.10.2020
- » దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరి తేది: 10.10.2020
- » వెబ్‌సైట్: https://nims.edu.in/

ఐఐఎస్ఎస్‌టీ, తిరువనంతపురంలో ప్రవేశాలు

తిరువనంతపురం(కేరళ)లోని భారత ప్రభుత్వ అంతరిక్ష విభాగం పరిధిలో పనిచేసే అటానమస్ సంస్థ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్ఎస్‌టీ)... 2020 విద్యాసంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- » అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్: బీటెక్ ఇన్ ఎయిరోస్పేస్ ఇంజనీరింగ్, బీటెక్ ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఏవియానిక్స్),డ్యుయల్ డిగ్రీ(బీటెక్ ఇన్ ఇంజనీరింగ్ ఫిజిక్స్+మాస్టర్ ఆఫ్ సైన్స్/ఎంటెక్.
- » అర్హత: ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత, జేఈఈ అడ్వాన్స్‌డ్ 2020 స్కోర్‌కార్డు ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేది: 07.10.2020
- » వెబ్‌సైట్: https://www.iist.ac.in/

ఎన్ఐసీఎఫ్ఎస్‌లో పీజీ డిప్లొమా ప్రోగ్రామ్



న్యూఢిల్లీలోని లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రిమినాలజీ అండ్ ఫోరెన్సిక్ సైన్స్... 2020–21 విద్యాసంవత్సరానికి పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- » కోర్సులు: పీజీ డిప్లొమా ఇన్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ సైబర్ క్రైమ్ అండ్ లా; పీజీ డిప్లొమా ఇన్ విక్టిమాలజీ అండ్ విక్టిమ్ అసిస్టెన్స్.
- » కాల వ్యవధి: ఒక ఏడాది.
- » అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి. » ఎంపిక: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేది: 09.10.2020
- » వెబ్‌సైట్: http://nicfs.gov.in/

ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగాలు-2020
❖ స్టడీ మెటీరియల్, బిట్‌బ్యాంక్, జీకే, మాక్ టెస్టులు, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్, వీడియో గైడెన్స్ మొదలైనవి.
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి
Google Play
App Store

ఐఐటీల్లో ఇంటర్న్‌షిప్

పటిష్ట ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్న కంపెనీలు ● విద్యార్థులకు తోడ్పాటు అందిస్తున్న సీడీసీలు

విద్యార్థి కోర్సులో భాగంగా నేర్చుకున్న అంశాలను ప్రాక్టికల్‌గా చేయడంతోపాటు సీనియర్ల సమక్షంలో మరింత విజ్ఞానం పొందేందుకు ఉద్దేశించిన స్వల్పకాలిక శిక్షణే.. ఇంటర్న్‌షిప్. దీనిద్వారా విద్యార్థిగా ఉండగానే టీమ్‌వర్క్, తోటి ఉద్యోగులతో ఎలా మెలగాలనే అంశాలను నేర్చుకుంటారు. దీంతోపాటు ఆసక్తి గల డొమైన్‌కు సంబంధించిన విషయాలను సమగ్రంగా తెలుసుకోవడానికి.. మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు ఇంటర్న్‌షిప్ మంచి అవకాశంగా చెప్పొచ్చు. దేశంలో ఇంజనీరింగ్ విద్యను అందించడంలో ప్రతిష్టాత్మక సంస్థలు ఐఐటీల్లో.. ఇంటర్న్‌షిప్ ఎంపిక ప్రక్రియ తీరుతెన్నుల గురించి తెలుసుకుందాం...

ఇంటర్న్‌షిప్ విధి విధానాలు

స్టూడెంట్ ఇంటర్న్‌షిప్ శీతాకాలంలో 6–7 వారాలు(డిసెంబర్ నుంచి).. వేసవి ఇంటర్న్‌షిప్(మే) 6–9 వారాలు ఉంటుంది. ఐఐటీల్లో స్టూడెంట్ ఇంటర్న్‌షిప్ కోసం విద్యా సంస్థలు, కంపెనీలు ప్రత్యేకమైన విధివిధానాలు అనుసరిస్తాయి. ఆసక్తిగల సంస్థలు ఇన్‌స్టిట్యూట్ ఇంటర్న్‌షిప్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకుంటాయి. ఆ తర్వాత ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తాయి. విద్యార్థులు తమ కరిక్యులమ్ విటే(సీవీ)లను పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి.. సదరు సంస్థలు అడిగే వివరాలు అందించాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆయా ఐఐటీల్లో ఇంటర్న్‌షిప్ టీమ్స్ విద్యార్థులకు తోడ్పాటును అందిస్తాయి. విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇస్తాయి.

కెరీర్ డెవలప్‌మెంట్ సెల్స్(సీడీసీ)

ఐఐటీల్లో విద్యార్థుల ఇంటర్న్‌షిప్ ప్రక్రియను చూసేందుకు ప్రత్యేకంగా 'కెరీర్ డెవలప్‌మెంట్ సెల్స్'(సీడీసీ) ఉంటాయి. ఇందులోని ప్రొఫెసర్లు, నిపుణులు వివిధ రంగాలకు చెందిన కంపెనీల వివరాలు సేకరించి.. అక్కడ అనుసరించాల్సిన విధి విధానాలపై పూర్తి అవగాహనతో ఉంటారు. సీడీసీల్లోని ప్రొఫెసర్లు.. విద్యార్థులు తమ కోర్సు పాఠ్యాంశాలతోపాటు ఆన్‌లైన్ కోర్సులను కూడా నేర్చుకునేలా శిక్షణనిస్తారు. వీరు విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటారు. ఓవైపు కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ.. జాబ్ మార్కెట్‌కు అవసరమైన రీతిలో విద్యార్థులను తీర్చిదిద్దుతారు. స్టూడెంట్ ఇంటర్న్‌షిప్ కోసం కంపెనీలు అత్యున్నత ప్రమాణాలతో ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తాయి. అందుకోసం పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి.. తమకు అవసరమైన విద్యార్థులను ఎంపిక చేసుకుంటాయి.

ప్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్స్(పీపీఓ)

ఐఐటీల్లో చదివే విద్యార్థులు చాలామంది స్టూడెంట్ ఇంటర్న్‌గా వెళ్లిన సంస్థల్లో 'ప్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్లు' అందుకుంటారు. అక్కడ వారి పనితీరు, టీమ్‌వర్క్, హార్డ్‌వర్క్, ఇంటర్న్‌షిప్‌లో బాగా రాణించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని.. ఆయా కంపెనీలు ప్రీ ప్లేస్‌మెంట్స్ ఆఫర్ ఇస్తాయి. కంపెనీలు ఇంటర్న్‌షిప్ పూర్తయిన తర్వాత విద్యార్థుల పీపీఓ జాబితాను ఆయా విద్యా సంస్థల కెరీర్ డెవలప్‌మెంట్ సెల్‌కు పంపిస్తారు. ఈ ఆఫర్లు విద్యార్థుల కెరీర్‌కు ఎంతో ఉపయోగపడతాయి. ఆఫర్‌ను అంగీకరిస్తే.. కోర్సు పూర్తయిన తర్వాత అదే సంస్థలో చేరొచ్చు, లేదా క్యాంపస్ సెలక్షన్‌లో మరో కంపెనీని ఎంచుకోవచ్చు. ప్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్ అనేది విద్యార్థి ఉన్నతమైన పనితీరుకు అద్దం పడుతుంది.

విద్యార్థి ప్రగతికి ఎంతో అవసరం

స్టూడెంట్స్ ఎంచుకున్న కోర్సులో సంపూర్ణంగా రాణించాలంటే.. వారికి ఇండస్ట్రియల్ ట్రైనింగ్ చాలా అవసరం. ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థి ప్రత్యక్ష ప్రాజెక్టులో పనిచేసేటప్పుడు పరిశ్రమ పద్ధతులను తెలుసుకుంటారు. ఈ ఎక్స్‌పోజర్ అకడమిక్ అవగాహనను పరిశ్రమ అవసరాలతో అనుసంధానించడానికి సహాయపడుతుంది. ఇటువంటి ఇంటర్న్‌షిప్ వల్ల విద్యార్థి నిర్దిష్ట పరిశ్రమను ఎంచుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇంటర్న్‌గా చూపిన ప్రతిభ కెరీర్ ఎదుగుదలకు దన్నుగా నిలుస్తుంది. ఇందుకోసం నిపుణులైన ప్రొఫెసర్ల బృందం ఉండే కెరీర్ డెవలప్‌మెంట్ సెల్ అవసరమైన సహాయం చేస్తుంది. వర్క్‌షాపులు, సాఫ్ట్ స్కిల్స్ వంటివి నేర్పించి ఇండస్ట్రీకి అనువుగా తీర్చిదిద్దుతారు.

– ప్రొఫెసర్ వినాయక్ నారాయణ్ కులకర్ణి, సీడీసీ హెడ్, ఐఐటీ గౌహతి

ఫుల్ టైమ్ జాబ్‌కు సమానం

కార్పొరేట్ వాతావరణంలో వృత్తిపరంగా పని అనుభవం పొందేందుకు ఇంటర్న్‌షిప్ ఉపయోగపడుతుంది. దీనిద్వారా వారు టెక్నికల్‌స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్ మెరుగుపరచుకోగలుగుతారు. స్టూడెంట్ ఇంటర్న్‌షిప్ ఎంపిక ప్రక్రియ.. పూర్తి స్థాయి ఉద్యోగ నియామకానికి సమానంగా జరుగుతుంది. ఇన్‌స్టిట్యూట్ నిబంధనల ప్రకారం–విద్యార్థులు ఐదో సెమిస్టర్ తర్వాత కనీసం ఆరు వారాలపాటు ఇండస్ట్రియల్ ఇంటర్న్‌షిప్ చేయాలి, లేదా ఫైనల్ సెమిస్టర్‌కు ముందు సెలవు పెట్టి ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుంది. విద్యార్థుల ఆసక్తి మేరకు దరఖాస్తు చేసుకున్న కంపెనీల ఎంపిక ప్రక్రియలో విజయం సాధించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణను అందిస్తున్నాం. అలాగే ప్రముఖ సంస్థలను క్యాంపస్‌కు ఆహ్వానించి విద్యార్థుల ఎంపిక చేపట్టేలా చూస్తున్నాం.

– డాక్టర్ సన్నీ జాఫర్, ఐఐటీ మండి కెరీర్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ అడ్వైజర్

సాక్షి భవిత

స్పర్ధయా వర్ధతే విద్య

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

శుక్రవారం
2-10-2020

జాబ్స్

ఆర్మీ పబ్లిక్ స్కూల్స్‌లో టీచింగ్ పోస్టులు

దేశవ్యాప్తంగా కంటోన్మెంట్లు, మిలిటరీ స్టేషన్‌లలో ఉన్న 137 ఆర్మీ పబ్లిక్ స్కూల్స్‌లో టీచింగ్ పోస్టుల భర్తీకి నిర్వహించే ఉమ్మడి నియామక ప్రాథమిక పరీక్ష ప్రకటన విడుదలైంది. ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఈ పరీక్ష నిర్వహించనుంది.

» ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ 2020
» **పోస్టుల వివరాలు:** టీజీటీ, పీజీటీ, టీఆర్‌టీ
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, పీజీతోపాటు బీఈడీ/రెండేళ్ల డిప్లొమా ఉత్తీర్ణత, సిటెట్/ఆయా రాష్ట్రాల టెట్‌లో అర్హత సాధించి ఉండాలి.
» **వయసు:** 40 ఏళ్లకు మించకూడదు. ఐదేళ్ల టీచింగ్ అనుభవం ఉన్న వారికి గరిష్ట వయోపరిమితి 57ఏళ్లు.
» **ఎంపిక విధానం:** స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ, టీచింగ్ స్కిల్స్, కంప్యూటర్ లిటరసీ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. స్క్రీనింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారు ఆయా పాఠశాలలు విడుదల చేసే ప్రకటనను అనుసరించి మళ్లీ దరఖాస్తు చేసుకొని తదుపరి ఎంపిక ప్రక్రియకు హాజరుకావాల్సి ఉంటుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ఫీజు:** రూ.800
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 20.10.2020
» **వెబ్‌సైట్:** http://aps-csb.in/College/Index_New.aspx

ఎన్‌ఐఆర్‌టీలో ప్రాజెక్ట్ టెక్నీషియన్

చెన్నైలోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ ట్యుబర్‌క్యులోసిస్(ఎన్ఐటీఆర్).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 11
» **పోస్టుల వివరాలు :** ప్రాజెక్ట్ టెక్నీషియన్
» **విభాగాలు:** సీనియర్ ఇన్వెస్టిగేటర్, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్, ఎక్స్‌రే టెక్నీషియన్, ల్యాబొరేటరీ టెక్నీషియన్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియెట్ సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, గ్రాడ్యుయేషన్/ మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరి తేది:** 03.10.2020
» **వెబ్‌సైట్:** http://www.nirt.res.in/

ఎన్‌సీఎల్‌టీ, న్యూఢిల్లీలో ఉద్యోగాలు

న్యూఢిల్లీలోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)... పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 131
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రోగ్రామర్, జూనియర్ లీగల్ అసిస్టెంట్, అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్, ఎల్‌డీసీ, మల్టీటాస్కింగ్.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియెట్, సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరి తేది:** 16.10.2020
» **వెబ్‌సైట్:** https://nclt.gov.in/

డీఆర్‌డీవో ఎస్ఏఎస్ఈలో జేఆర్ఎఫ్

డీఆర్‌డీవోకి చెందిన చండీగఢ్‌లోని స్నో అండ్ అవలాంచే స్టడీ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఎస్ఏఎస్ఈ).. రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ సెంటర్.. జూనియర్ రీసెర్చ్ ఫెలో(జేఆర్ఎఫ్) ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» జూనియర్ రీసెర్చ్ ఫెలో(జేఆర్ఎఫ్)
» **మొత్తం ఖాళీల సంఖ్య:** 11
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్, ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, నెట్/గేట్ అర్హత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** నెట్/గేట్ స్కోర్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **ఇంటర్వ్యూ తేది:** అక్టోబర్ 22,23
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 12.10.2020
» **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in/

అప్రెంటిస్

డీఎఫ్ఆర్ఎల్‌లో గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్

భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన మైసూర్‌లోని డీఆర్‌డీవో-డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ ల్యాబొరేటరీ (డీఎఫ్ఆర్ఎల్).. అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 15
» **ఖాళీల వివరాలు:** గ్రాడ్యుయేట్ అప్రెంటిస్-03, టెక్నీషియన్ అప్రెంటిస్-12.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బీఎస్సీ, బీఈ/బీటెక్ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **వాక్ ఇన్ తేదీ:** 13.11.2020
» **ఇంటర్వ్యూ వేదిక:** డీఆర్‌డీవో-డీఎఫ్ఆర్ఎల్ కాంపౌండ్, సిద్ధార్థ నగర్, మైసూర్-570011.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 14.10.2020
» **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in/

డీఆర్‌డీవో- ఆర్‌సీఐలో 90 ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీలు

భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన హైదరాబాద్‌లోని డీఆర్‌డీవో- రీసెర్చ్ సెంటర్ ఇమారత్(ఆర్‌సీఐ)..అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» ట్రేడ్ అప్రెంటిస్
» **మొత్తం ఖాళీల సంఖ్య:** 90
» **విభాగాలు:** ఫిట్టర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, టర్నర్, మెషినిస్ట్, వెల్డర్.
» **ఎంపిక విధానం:** అకడమిక్ మెరిట్/రాత పరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 06.10.2020
» **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in/

హెచ్ఎస్ఎల్, విశాఖపట్నంలో అప్రెంటిస్ ఖాళీలు

విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్(హెచ్ఎస్ఎల్).. గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 40
» గ్రాడ్యుయేట్ అప్రెంటిస్-21, టెక్నీషియన్ అప్రెంటిస్-19
» **విభాగాలు:** మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/ఈఈఈ, సివిల్ ఇంజనీరింగ్, సీఎస్/ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా(ఇంజనీరింగ్), ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 06.10.2020
» **వెబ్‌సైట్:** http://www.mhrdnats.gov.in/

స్కాలర్‌షిప్స్

ఐసర్, తిరుపతిలో పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్

తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐసర్)... ఫెలోషిప్ ప్రోగ్రామ్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ఫెలోషిప్ ప్రోగ్రామ్
» **విభాగాలు:** మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయాలజీ.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ ఉత్తీర్ణత, థీసిస్ అనంతరం పీహెచ్‌డీ డిగ్రీ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు కూడా అర్హులే.
» **ఎంపిక విధానం:** రీసెర్చ్ వర్క్ అండ్ ప్రపోజల్,ఇంటర్వ్యూలో రీసెర్చ్ ప్రతిభ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 31.10.2020
» **వెబ్‌సైట్:** http://www.iisertirupati.ac.in/

- వర్చువల్ ఫెయిర్స్ నిర్వహించి ప్రవేశాలు కల్పిస్తున్న విదేశీ వర్సిటీలు
- ప్రొవిజనల్ అడ్మిషన్ లెటర్లు, ఆన్‌లైన్ క్లాసులు
- అప్రమత్తత అవసరం అంటున్న నిపుణులు



విదేశీ విద్య
వర్చువల్ ప్రవేశాలు!!

కార్తీక్.. బీటెక్ పూర్తి చేశాడు. విదేశీ విద్య అభ్యసించాలనే ఉద్దేశంతో జీఆర్ఈ, జీమ్యాట్ వంటి టెస్ట్ స్కోర్లు కూడా సొంతం చేసుకున్నాడు. దరఖాస్తు చేసుకునేందుకు సిద్ధమవుతున్న సమయంలో..అకస్మాత్తుగా ముంచుకొచ్చిన కొవిడ్ మహమ్మారి కారణంగా.. భవిష్యత్తు ప్రణాళికలకు బ్రేక్ పడిందనే ఆవేదన!!

ప్రదీప్.. యూకేలోని ఫాల్ సెమిస్టర్‌కు ఎంబీఏలో చేరాలనే ఉద్దేశం. కానీ కోవిడ్ కారణంగా నెలకొన్న నిబంధనలు,అంతర్జాతీయ విద్యార్థులు, ప్రయాణాలపై కొనసాగుతన్న నిషేధం వంటి కారణాలతో ఈ ఏడాది వృథా అయినట్లేనా? అనే ఆందోళన!

వీరిద్దరే కాదు.. ఇప్పుడు దేశవ్యాప్తంగా..లక్షల మంది విదేశీ విద్య అభ్యర్థులందరిదీ ఇదే పరిస్థితి!! గ్రాడ్యుయేషన్ పట్టా చేతికందుతూనే స్టడీ అబ్రాడ్‌కు వెళ్లాలని ఎంతో మంది ఉవ్విళ్లూరుతుంటారు. అందుకోసం తమకు నప్పే దేశాలు, యూనివర్సిటీలు, కోర్సుల గురించి అన్వేషణ సాగిస్తారు. కొవిడ్ తెచ్చిన ముప్పుతో ఏడాది వృథా చేసుకోవాల్సిందేనా..! అనే భావన ప్రస్తుతం వారందరిలో నెలకొంది. ఇలాంటి పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న పలు దేశాలకు చెందిన యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్‌లు, కన్సల్టెన్సీలు సరికొత్త మార్గంలో విదేశీ విద్య ఔత్సాహికులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. ఆ సరికొత్త మార్గమే.. వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్స్!!

వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ అంటే

సాధారణంగా విదేశీ విద్య అభ్యర్థులు తాము వెళ్లాలనుకుంటున్న దేశం,అక్కడి యూనివర్సిటీలు, ప్రవేశానికి అందుబాటులో ఉన్న అవకాశాలకు సంబంధించి కన్సల్టెన్సీలను సంప్రదిస్తుంటారు. వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ దీనికి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఆయా యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులతో ఆన్‌లైన్ విధానంలోనే సంప్రదించి.. సదరు యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న కోర్సులు.. వాటిలో తమకు సరితూగే ప్రోగ్రామ్‌లు, ఫీజులు, ఇతర అర్హతల వివరాలను తెలుసుకోవడానికి వీలు కల్పిస్తున్న ప్రక్రియే.. వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్!! పలు యూనివర్సిటీలు వర్చువల్ క్యాంపస్ టూర్స్ సదుపాయాన్ని సైతం అందుబాటులోకి తెస్తూ... అక్కడి పరిస్థితులను విద్యార్థులు తెలుసుకునేలా చేస్తున్నాయి.

విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ఆయా ఫారిన్ ఎడ్యుకేషన్ ఫెయిర్స్‌కు వస్తున్న యూనివర్సిటీల గురించి లోతుగా తెలుసుకోవాలి.
- కొన్ని యూనివర్సిటీలు ప్రొఫెసర్లు, డీన్‌లను ఫెయిర్స్‌లో పాల్గొనేలా చేస్తుంటే.. మరికొన్ని యూనివర్సిటీలు కౌన్సెలర్స్‌తో వీటిని నిర్వహిస్తున్నాయి. కాబట్టి ప్రొఫెసర్లు, డీన్స్ ఉండే యూనివర్సిటీలకు హాజరు కావడం మేలు.
- ఆయా యూనివర్సిటీల ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ కరిక్యులమ్‌ను పరిశీలించాలి.
- సదరు యూనివర్సిటీకి ప్రత్యక్షంగా హాజరవ్వాల్సిన సమయంలో వీసా మంజూరుకు సహకరిస్తారో లేదో స్పష్టత పొందాలి.
- ఇప్పటికే ఆయా యూనివర్సిటీల్లో చదువుతున్న మన దేశ విద్యార్థులతో సంప్రదించడం ఉపయుక్తం.

నిర్దిష్ట సమయం

- వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్స్‌ను నిర్వహిస్తున్న ఇన్‌స్టిట్యూట్స్, యూనివర్సిటీలు, కన్సల్టెన్సీలు.. నిర్దిష్ట సమయం, వ్యవధిని పేర్కొంటున్నాయి. ఈ సమయంలోనే విద్యార్థులు సదరు ఫెయిర్‌కు ఆన్‌లైన్ విధానంలో హాజరు కావాల్సి ఉంటుంది.
- నిర్ణీత సమయం, గడువులో నిర్వహించే వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ఫలప్రదం చేసుకోవాలంటే.. విద్యార్థులు ముందుగానే కసరత్తు చేసి సంసిద్ధంగా ఉండాలి.
- తొలుత సదరు ఫెయిర్‌ను నిర్వహిస్తున్న కన్సల్టెన్సీ లేదా యూనివర్సిటీల సముదాయానికి ఉన్న ప్రామాణికత గురించి తెలుసుకోవాలి.
- యూనివర్సిటీల ప్రతినిధులను అడగాలనుకుంటున్న విషయాలు, సందేహాలతో ఒక జాబితాలో రూపొందించుకోవాలి.
- అర్హత ప్రమాణాలు, ఫీజులు, ఇతర మౌలిక సదుపాయాల గురించి స్పష్టమైన అవగాహన పొందాలి.

స్కోర్లు తగ్గిస్తున్న వర్సిటీలు

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న సందిగ్ధ పరిస్థితుల నేపథ్యంలో.. విదేశీ విద్యార్థులను ఆకర్షించేందుకు యూనివర్సిటీలు.. ప్రామాణిక టెస్ట్‌లలో సాధించాల్సిన స్కోర్లను తగ్గిస్తున్నాయి. స్కోర్లను భారీగా తగ్గిస్తూ ప్రవేశాలకు అర్హత కల్పిస్తున్న యూనివర్సిటీల ప్రామాణికతను ముందుగానే అన్ని కోణాల్లో తెలుసుకోవడం మేలని నిపుణులు సూచిస్తున్నారు.

అడ్మిషన్ లెటర్.. ఆన్‌లైన్ క్లాసెస్

ఇప్పటికే పలు వర్చువల్ ఫెయిర్స్ నిర్వహించిన యూకే, యూఎస్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలకు చెందిన యూనివర్సిటీలు.. ఫెయిర్స్‌లో పాల్గొన్న విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. తమ అర్హత ప్రమాణాలకు సరితూగే విధంగా ఉన్నారనుకుంటే ప్రొవిజినల్ అడ్మిషన్ లెటర్‌ను అందిస్తున్నాయి. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరానికి(2020-21) సంబంధించి ఆన్‌లైన్‌లో క్లాసులు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో క్లాసులు నిర్వహించాలనుకుంటున్నప్పటికీ.. ట్యూషన్ ఫీజులను మాత్రం యథాతథంగా చెల్లించాల్సి ఉంటుంది.

ఆర్థిక భారం నుంచి వెసులుబాటు

- వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్స్.. ప్రొవిజనల్ అడ్మిషన్ లెటర్స్, ఆన్‌లైన్ క్లాసెస్ వల్ల విద్యార్థులకు ఆర్థిక భారం నుంచి కొంత వెసులుబాటు లభిస్తుందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. వ్యక్తిగత వ్యయాలు ముఖ్యంగా విమానయాన ఖర్చులు, నివాస ఖర్చులు తదితరాల నుంచి ఉపశమనం కలుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యార్థులు ఆర్థిక ఉపశమనంతోపాటు అకడమిక్స్ పరంగా సదరు యూనివర్సిటీలు అందించే ఆన్‌లైన్ కోర్సుల ప్రామాణికతను, నాణ్యతను కూడా పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇవి తెలుసుకోవాలి

- ఆయా దేశంలోని యూనివర్సిటీలు ఆఫర్ చేస్తున్న సదరు ఆన్‌లైన్ కోర్సుల పరంగా నిర్దేశిత ప్రోగ్రామ్ కరిక్యులమ్‌కు అనుగుణంగానే బోధిస్తారా? లేదా? అని తెలుసుకోవాలి.
- రెగ్యులర్ ప్రోగ్రామ్ కరిక్యులమ్‌తో, ఆన్‌లైన్ ప్రోగ్రామ్ కరిక్యులమ్‌ను పోల్చి చూసుకోవాలి.
- మూల్యాంకన ప్రక్రియ, ట్రైమిస్టర్, సెమిస్టర్ పరీక్షల పరంగా అనుసరించే మూల్యాంకన పద్ధతులు, విధానాలు తెలుసుకోవాలి.

ఇమిగ్రేషన్ విషయం

ప్రస్తుతం ప్రొవిజన్ అడ్మిషన్ లెటర్స్, ఆన్‌లైన్ క్లాసెస్ విధానాలను అనుసరిస్తున్నప్పటికీ.. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటే.. విద్యార్థులు తాము ప్రవేశం పొందిన యూనివర్సిటీకి ప్రత్యక్షంగా హాజరు కావాల్సి ఉంటుంది. కాబట్టి తాము అక్కడికి వెళ్లే సమయానికి వీసా పొందేందుకు సదరు యూనివర్సిటీలు అందించే సహకారం గురించి తెలుసుకోవాలి. తాము ప్రవేశం పొందిన యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్‌లకు ఆ దేశ ప్రభుత్వ గుర్తింపు ఉందా? లేదా? అని ఆరా తీయాలి. ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థల్లో ప్రవేశం పొందితేనే ఆయా దేశాల ఇమిగ్రేషన్ విభాగాలు వీసాలు మంజూరు చేస్తాయి.

ఎంతవరకు ప్రయోజనం

వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్స్, వాటిద్వారా ఆన్‌లైన్ విధానంలోనే అడ్మిషన్ ఖరారు చేసుకొని.. తొలి ఏడాది ఆన్‌లైన్‌లో క్లాసులు వినడం వంటివి విద్యార్థులకు ఎంత వరకు ప్రయోజనం చేకూర్చుతాయనే విషయంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కారణం.. ఆఫ్‌లైన్ విధానంలో తరగతి గదిలో ఉండే బోధన వాతావరణం.. ఆన్‌లైన్ విధానంలో ఉండదనే భావన. టీచింగ్-లెర్నింగ్ పరంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కరిక్యులమ్‌లను బేరీజు వేసుకొని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే సానుకూల ఫలితాలు పొందొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

భారత్‌వైపు విదేశీ ఇన్‌స్టిట్యూట్‌లు

- ప్రస్తుత కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో ఇతర దేశాలకు చెందిన ఇన్‌స్టిట్యూట్‌లు భారత్‌వైపు దృష్టిసారిస్తున్నాయి. దీనికి రెండు అంశాలు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అవి.. ✧ ఒకటి, ఆయా దేశాలకు ఆర్థిక పురోగతి పరంగా విద్యా రంగానిది కీలక పాత్ర కావడం. రెండోది, ✧ ప్రపంచ దేశాల్లోని అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యలో భారత్ రెండో స్థానంలో నిలవడం(చైనాది మొదటి స్థానం). ✧ అధికారిక గణాంకాల ప్రకారం-2019లో అంతర్జాతీయంగా అన్ని దేశాల్లో కలిపి 10.9 లక్షల మంది భారత విద్యార్థులున్నారు. దీంతో విదేశాలకు చెందిన యూనివర్సిటీలు భారత్‌వైపు దృష్టిసారించి.. వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్స్‌ను విస్తృతంగా నిర్వహిస్తున్నాయి.



అప్రమత్తంగా వ్యవహరించాలి

వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్స్‌కు హాజరయ్యే విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించడం మంచిది. ముందుగానే చెక్‌లిస్ట్ రూపొందించుకొని.. సదరు ఫెయిర్ సమయంలో తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలి. ఒకటికి మించి ఎక్కువ ఇన్‌స్టిట్యూట్‌ల నుంచి ఆఫర్ లభిస్తే.. ఆయా ఇన్‌స్టిట్యూట్‌కు ఉన్న ప్రామాణికత ఆధారంగా నిర్ణయం తీసుకోవాలి. ఈ విద్యా సంవత్సరం అంతా ఇదే విధంగా ఉంటుంది. యూనివర్సిటీల్లోనే ప్రత్యక్షంగా చదువుకోవాలనుకునే విద్యార్థులు.. మరో ఆరేడు నెలలు వేచి చూసి తదుపరి సెషన్‌లో అడ్మిషన్ కోసం ప్రయత్నించాలి.

– ఇంతియాజ్ బన్నూరు, ఆపరేషన్స్ హెడ్, ఏఈసీసీ గ్లోబల్ ఇండియా

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్

యూపీఎస్సీ ఎగ్జామ్స్

భారత రక్షణ దళాల్లో కెరీర్ సొంతం చేసుకోవాలన్నది దేశంలోని లక్షల మంది యువత లక్ష్యం! విధుల్లో సాహసాలు.. ఆకర్షణీయ వేతనాలు.. ఉన్నతస్థాయి హోదా.. సకల సౌకర్యాలు కల్పించే సాయుధ కొలువుల కలను నిజం చేసేదే.. సీడీఎస్ఈ (కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ ఎగ్జామినేషన్). ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో ఖాళీల భర్తీకి ప్రతీ ఏటా రెండు సార్లు యూపీఎస్సీ సీడీఎస్ఈ నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. ఎంపిక ప్రక్రియలో భాగంగా రెండు దశల్లో పరీక్షలను నిర్వహించి, అభ్యర్థులను ఎంపిక చేసి.. త్రివిధ దళాల్లో ఉద్యోగావకాశాలను కల్పిస్తుంది. ఇటీవల యూపీఎస్సీ 2021 క్యాలెండర్ ప్రకటించిన నేపథ్యంలో.. సీడీఎస్ఈ ద్వారా పోస్టులు భర్తీ చేసే విభాగాలు.. అవసరమైన అర్హతలు.. ఎంపిక ప్రక్రియ గురించి తెలుసుకుందాం..

భర్తీ చేసే విభాగాలు

- ఇండియన్ మిలటరీ అకాడెమీ, డెహ్రాడూన్
- ఇండియన్ నావెల్ అకాడెమీ, ఎజిమళ
- ఎయిర్ ఫోర్స్ అకాడెమీ, హైదరాబాద్
- ఆఫీసర్ ట్రెనింగ్ అకాడెమీ(పురుషులు), చెన్నై
- ఆఫీసర్ ట్రైనింగ్ అకాడెమీ(మహిళలు), చెన్నై

అర్హతలు

- ఇండియన్ మిలిటరీ అకాడెమీ, ఆఫీసర్స్ ట్రెనింగ్ అకాడెమీలో ప్రవేశానికి ఏదైనా డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతను కలిగి ఉండాలి.
- ఇండియన్ నావెల్ అకాడెమీలో ప్రవేశానికి ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి.
- ఎయిర్‌ఫోర్స్ అకాడెమీలో ప్రవేశానికి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీతోపాటు 10+2 లేదా తత్సమాన విద్యార్హత స్థాయిలో ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులుగా చదివి ఉండాలి(లేదా) బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ పూర్తిచేయాలి.
- **వయోపరిమితి :** 20 నుంచి 24 మధ్య వయసు కలిగి ఉండాలి. ✧ మహిళలు ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీకి మాత్రమే అర్హులు.

ఎంపిక విధానం

- సీడీఎస్ అభ్యర్థులను ఎంపిక చేయడానికి మొత్తం రెండు దశల్లో ఎంపిక ప్రక్రియను నిర్వ హిస్తారు. మొదటి దశ రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను రెండో దశకు ఎంపిక చేస్తారు.

మొదటి దశ రాత పరీక్ష

- మొదటి దశలో రాత పరీక్ష ఉంటుంది. ఈ పరీక్షను మొత్తం 300 మార్కులకు నిర్వహిస్తారు.
- ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాలన్నింటికీ ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్, ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులు కామన్‌గానే ఉంటాయి.
- ప్రతీ సబ్జెక్టు 100 మార్కులకు ఉంటుంది. ప్రతి సబ్జెక్టుకు పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- ఆఫీసర్స్ అకాడెమీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మాత్రం ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్ సబ్జెక్టుల్లో పరీక్షలను నిర్వహిస్తారు. ఒక్కో సబ్జెక్టుకు 100 మార్కుల చొప్పున 200 మార్కులకు పరీక్ష జరుగుతుంది. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ పద్ధతిలోనే ఉంటాయి.

రెండో దశ.. ఇంటెలిజెన్స్ అండ్ పర్సనాలిటీ టెస్ట్

మొదటి దశ రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు రెండో దశకు ఎంపిక అవుతారు. రెండో దశకు ఎంపికైన వారికి ఇంటెలిజెన్స్ అండ్ పర్సనాలిటీ టెస్ట్‌లో స్టేజ్-1, స్టేజ్-2 ఉంటాయి. స్టేజ్-1లో ఆఫీసర్ ఇంటెలిజెన్స్ ర్యాటింగ్ (ఓఐఆర్) పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ చూపిన వారిని తదుపరి దశ అయిన ఇంటర్వ్యూ, గ్రూప్ టెస్ట్‌లకు ఎంపిక చేస్తారు.

ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్

- ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాలకు సంబంధించిన ఇంటర్వ్యూ మొత్తం 300 మార్కులకు జరుగుతుంది.
- ఆఫీసర్స్ ట్రెనింగ్ అకాడెమీ ఇంటర్వ్యూని మాత్రం 200 మార్కులకు నిర్వహిస్తారు
- నాలుగు రోజులు జరిగే ఈ ఇంటెలిజెన్స్ అండ్ పర్సనాలిటీ టెస్ట్‌లో అర్హత సాధించిన వారికి మెడికల్ టెస్ట్‌లు నిర్వహించి తుది ఎంపిక చేస్తారు.

ముఖ్య సమాచారం

సీడీఎస్ (1), 2021	సీడీఎస్ (2), 2021
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్	దరఖాస్తు విధానం : ఆన్‌లైన్
ప్రారంభ తేది : 28.10.2020	ప్రారంభ తేది : 04.08.2021
ముగింపు తేది :17.11.2020	ముగింపు తేది : 24.08.2021
పరీక్ష తేది: 07.02.2021	పరీక్ష తేది: 14.11.2021

వెబ్‌సైట్: https://www.upsc.gov.in/

ఆర్ఆర్‌బీ-2020 ప్రత్యేకం

✦ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ పరీక్షల సిలబస్ ✦ స్టడీ మెటీరియల్ ✦ మోడల్ పేపర్స్ ✦ ప్రీవియస్ పేపర్స్ ✦ జనరల్ నాలెడ్జ్ ఆన్‌లైన్ టెస్టులు ✦ కరెంట్ అఫైర్స్ ✦ గైడెన్స్ మొదలైనవి.

విద్య, ఉద్యోగ సమాచారం కోసం

WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ఒక సంస్థలో ఉద్యోగం కావాలనుకుంటే.. ఆ సంస్థ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. అలాగే ఓ వ్యక్తిని ఉద్యోగిగా తీసుకునేటప్పుడు సంస్థ కూడా అతని పూర్తి వివరాలు తెలుసుకుంటుంది. నేటి కరోనా కాలంలో.. ప్రధానంగా జాబ్ మార్కెట్ ప్రతికూల పరిస్థితుల్లో ఉన్నప్పుడు.. ఉద్యోగాలకు పోటీ అధికంగా ఉంది. ఈ పోటీలో ముందంజలో నిలవాలంటే.. ఇతరుల కంటే మీలో ప్రత్యేకమైన నైపుణ్యాలు ఉండాలి. స్కిల్స్ ఉండటమే కాదు.. ఉన్న విషయం రిక్రూట్స్‌కు తెలిసేలా చేయాలి. అందుకు దోహదం చేసేదే.. చక్కటి 'కవర్ లెటర్'!! ఉద్యోగార్థి ప్రత్యేకతలు రిక్రూటర్‌కు చెప్పే ముఖద్వారం ఇది. ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థిపై తొలి ముద్ర(ఫస్ట్ ఇంప్రెషన్) వేసే సాధనం ఇది. ఉద్యోగ సాధనలో ఎంతో ప్రాధాన్యం ఉన్న కవర్ లెటర్‌ను రాయడం ఎలా.. అందులో ఏఏ విషయాలు ప్రస్తావించాలో తెలుసుకుందాం...

జాబ్ స్కిల్స్

తొలి ముద్ర.. కవర్ లెటర్

ఆకర్షణీయమైన 'కవర్ లెటర్'తో అవకాశం • పదాల్లో వ్యక్తిత్వం, పనితీరు ప్రతిబింబించాలి • అతిశయోక్తులు వద్దు అంటున్న నిపుణులు

కవర్ లెటర్ అంటే

ఉద్యోగ అన్వేషకుల పని అనుభవం, వృత్తిపరమైన స్కిల్స్, ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోవడంలో వ్యక్తిగత ఆసక్తిని చెప్పే రెజ్యూమెలోని మొదటి పేజీ.. కవర్ లెటర్! ఒక వ్యక్తి మాటతీరును బట్టి ఓ అంచనాకు వచ్చినట్టే.. ఈ మొదటి పేజీ కూడా ఉద్యోగార్థిపై రిక్రూటర్ ఓ అభిప్రాయానికి వచ్చేలా చేస్తుంది. దీన్ని 'కవర్ లెటర్, కవరింగ్ లెటర్ లేదా అప్లికేషన్ లెటర్' అని కూడా పిలుస్తారు. కవర్ లెటర్ అవసరం ఏంటంటే.. ఇప్పటికే మీరు ఏ సంస్థలో అయినా పనిచేసి ఉంటే.. గతంలో మీరు సాధించిన విజయాలను వివరించడం.. మీ వ్యక్తిత్వాన్ని ప్రదర్శించడంతోపాటు, మీరు కంపెనీకి ఎలా ఉపయోగపడగలరో చెప్పే అవకాశం కవర్ లెటర్ ద్వారా లభిస్తుంది. మొత్తంమీద కవర్ లెటర్ అనేది రిక్రూటర్లకు మీరేంటో చెబుతుంది. మీ గురించి రిక్రూటర్‌కు తొలి అభిప్రాయం కలిగేలా చేస్తుంది.

చక్కటి కవర్ లెటర్ రాయడం ఎలా

చక్కటి కవర్ లెటర్ రాయడంపై ఉద్యోగార్థులకు చాలా సందేహాలు ఎదురవుతుంటాయి. కవర్ లెటర్‌లో ఏం చెప్పాలి.. ఎలా చెప్పాలి.. ఎంత వివరంగా చెప్పాలి.. ఇలాంటి ప్రశ్నలెన్నో కలవరపెడుతుంటాయి. ఈ వివరాలన్నీ సాధ్యమైనంత సింపుల్‌గా రాయాలి.

స్టెప్-1

మీ కవర్ లెటర్ పైభాగం ప్రారంభంలో మీ పేరు ఉండాలి. మీ ఈ-మెయిల్ ఐడీ, సెల్‌ఫోన్ నంబర్, మెయిలింగ్ అడ్రస్, లింక్డ్‌ఇన్ ప్రొఫైల్ లింక్, మీ కాంటాక్ట్ వివరాలను రాయాలి. వీటి కింద..

✧ లెటర్ రాస్తున్న నాటి తేదీ ఉండాలి. మీరు ఎవరికి దరఖాస్తు చేస్తున్నారో(కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్/రిక్రూటర్) అతను/ఆమె పేరు, సంస్థ చిరునామా, సంస్థ ఫోన్ నంబర్, రిక్రూటర్/సంస్థ ఈ-మెయిల్ ఐడీ పేర్కొనాలి.

స్టెప్-2

రిక్రూటర్ పేరు(డియర్ శ్రీధర్), తెలియకపోతే మీరు ఏ పోస్టుకు దరఖాస్తు చేస్తున్నారో ఆ విభాగం డైరెక్టర్/సీఈఓను ఉదహరించాలి. అంటే.. సంబంధిత కంపెనీలో నియామకాలు చేపట్టే వారి పేరు లేదా హోదా లెటర్‌లో రాయాలి. సాధారణంగా 'డియర్ సర్/ డియర్ మేడమ్' వంటి పదాలు వాడితే అది రొటీన్‌గా ఉంటుంది.

స్టెప్-3

మీ పరిచయం(ఇంట్రడక్షన్).. ఇక్కడ అద్భుతమైన పరిచయంతో రిక్రూటర్‌ను ఆకట్టుకోవాలి. మీ పరిచయం ఆకర్షణీయంగా ఉండాలి. మీ వ్యక్తిత్వం, వృత్తిపరమైన ముఖ్యాంశాలను జోడించాలి. మీరు దరఖాస్తు చేస్తున్న పోస్టు పేరు, దరఖాస్తు ఉద్దేశం, మీ నైపుణ్యాలు నిజాయితీగా పేర్కొనాలి. నిజాయితీకి మించిన ఆకర్షణీయత మరేది ఉండదని గుర్తించాలి.

స్టెప్-4

దరఖాస్తు చేస్తున్న ఉద్యోగానికి మీరే సరైన అభ్యర్థి అని చెప్పాలి. ఇందుకోసం ప్రధానంగా మూడు సూత్రాలు పాటించాలి. అతి విశ్వాసంతో మీ గురించి గొప్పలు చెప్పొద్దు. కాని మీ శక్తి సామర్థ్యాలను స్పష్టంగా పేర్కొనండి. మీ కవర్ లెటర్ మీరు దరఖాస్తు చేస్తున్న ఉద్యోగానికి, సంస్థకు అనుగుణంగా ఉండాలి. అసంబద్ధమైన సమాచారాన్ని చేర్చవద్దు.

✧ **ప్రొఫెషనల్ అచీవ్‌మెంట్స్**.. గతంలో మీరు వృత్తిపరంగా సాధించిన విజయాలు, అందుకున్న ప్రశంసలు, రివార్డులు/ అవార్డులు(ఎంప్లాయి ఆఫ్ ద మంత్/ ఇయర్) వంటి వివరాలు పేర్కొనాలి. ఒకవేళ మీరు ఫ్రెషర్ అయితే ఇలాంటి వివరాలు పేర్కొనవద్దు. కానీ, మీ అకడమిక్ అచీవ్‌మెంట్స్, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ (ఉద్యోగానికి/ సంస్థకు ఉపయోగపడేవి మాత్రమే), హాబీస్ వంటివి ప్రస్తావించాలి.

స్టెప్-5

కవర్ లెటర్ ముగింపు.. ప్రారంభం ఎంత చక్కగా ఉంటుందో.. లెటర్ ముగింపు కూడా అంతే ఆసక్తిగా ఉండాలి. మీ రెజ్యూమె పరిశీలించినందుకు, తగిన సమయం కేటాయించిన రిక్రూటర్‌కు చివరగా ధన్యవాదాలు చెబుతూనే.. ఇంటర్వ్యూకు అవకాశం ఇవ్వాలని మర్యాదగా కోరాలి.

స్టెప్-6

రిక్రూటర్‌కు లేదా సంస్థ హెచ్‌ఆర్‌కు ధన్యవాదాలు చెబుతూ.. కవర్ లెటర్‌పై మీ సంతకం చేయాలి. ఇందుకోసం కొన్ని ప్రొఫెషనల్ కవరింగ్ లెటర్ సైన్ ఆఫ్ కోసం 'సిన్సియర్లీ, రిగార్డ్స్, థ్యాంక్యూ, రెస్పెక్ట్‌ఫుల్లీ, కైండ్ రిగార్డ్స్, బెస్ట్ రిగార్డ్స్' వంటి పదాలు వాడి, స్కాన్ చేసిన మీ సంతకాన్ని ఇన్సర్ట్ చేయాలి.

ఏమేం ఉండాలి

✧ కవర్ లెటర్ ఎలా ఉండాలనేదానిపై ప్రత్యేకమైన నిబంధనలు, నిర్దిష్టమైన విధానమంటూ లేదు. కానీ ఎంచుకున్న ఉద్యోగానికి, సంస్థకు అనువుగా, సరళమైన భాషతో అర్థవంతంగా రాయాలి. అందులో మీ గురించి చక్కటి పరిచయం (ఇంట్రడక్షన్), మీ పనితీరు, మీరు సమస్యలు పరిష్కరించిన విధానంతో పాటు, సంక్షిప్త ముగింపు ఉండాలి. మీ నైపుణ్యాలను, అనుభవాన్ని కవర్ లెటర్‌లో ప్రస్తావించడం ద్వారా మీరు ఉద్యోగానికి అర్హులు అనే విషయం చెప్పినట్లు అవుతుంది.

✧ కవర్ లెటర్‌లో పరిచయం, బాడీ ఆఫ్ మేటర్, ముగింపు రాసేటప్పుడు చక్కటి విధానం పాటించాలి.

✧ **పరిచయం:** రిక్రూటర్ దృష్టిని ఆకర్షించడానికి, మీకు ఉద్యోగం ఎందుకు కావాలో జాగ్రత్తగా వివరించాలి.

✧ **బాడీ ఆఫ్ మేటర్:** మీ విద్యార్హతలు, నైపుణ్యాలు, పని అనుభవం ద్వారా దరఖాస్తు చేసిన ఉద్యోగానికి మీరు ఎలా న్యాయం చేయగలరో కనీసం రెండు పేరాలకు మించకుండా వివరించాలి.

✧ **ముగింపు:** మీ బలాల్ని పునరుద్ఘాటించే సంక్షిప్త ముగింపునివ్వాలి. దీంతోపాటు రిక్రూటర్‌ను మిమ్మల్ని సంప్రదించమని కోరాలి.

జాగ్రత్తలు తప్పనిసరి

కవర్ లెటర్ గరిష్ఠంగా 350 పదాలకు మించకూడదు. విషయం మొత్తం ఎ-4 సైజ్ పేపర్‌లో వచ్చేలా చూడాలి. రిక్రూటర్లు వేలాది కవర్ లెటర్స్‌ను, రెజ్యూమెలను చదువుతారు. కాబట్టి మీరు మీ కవర్ లెటర్‌లో లోపాలు లేకుండా చూసుకోవాలి. అనవసర సమాచారం, 'భజన పదాలు' (Thank you for taking the time to look at my resume, లేదా I believe that my set of skills make me a great fit for the job) వంటివి లేకుండా చూసుకోవాలి. ఇలాంటివి అవకాశాలను దెబ్బతీయకున్నా.. ఖచ్చితంగా సహాయపడవు!!

● విదేశాల్లోని టాప్ వర్సిటీల్లో పీజీ స్థాయి కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే.. ఏయే పరీక్షలు రాయాలో చెప్పండి? రవి

✤ **ఐఈఎల్‌టీఎస్:** యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వర్సిటీల్లో ప్రవేశాలకు ఐఈఎల్‌టీఎస్ స్కోరును పరిగణలోకి తీసుకుంటున్నారు. ఐఈఎల్‌టీఎస్ స్కోరుకు రెండేళ్ల వ్యాలిడిటీ ఉంటుంది.

టోఫెల్: యూఎస్, కెనడాల్లోని వర్సిటీల్లో ప్రవేశాలకు ఇది ఉపయోగపడుతుంది. కాకపోతే యూకేలో చాలా వర్సిటీలు టోఫెల్ స్కోరును అంగీకరించడం లేదు. టోఫెల్ స్కోర్ వ్యాలిడిటీ రెండేళ్లు.

పీటీఈ: యూకేలోని అత్యధిక కాలేజీలు, యూఎస్‌లోని కొన్ని కాలేజీలు పీటీఈ స్కోరును పరిగణలోకి తీసుకుంటున్నాయి. ఈ స్కోరుకు రెండేళ్ల గుర్తింపు ఉంటుంది.

స్టాండర్డ్ ఎగ్జామ్స్.. విదేశాల్లో చదవాలనుకొనే ఆశావాహులు కోర్సులను బట్టి పరీక్షలకు హాజరవ్వాల్సి ఉంటుంది. ఎంఎస్ కోర్సుకు సంబంధించి అభ్యర్థులు గ్రాడ్యుయేట్ రికార్డ్ ఎగ్జామినేషన్స్(జీఆర్ఈ)కు హాజరవ్వాల్సి ఉంటుంది. జీఆర్ఈలో 320 స్కోరు తగ్గకుండా సాధిస్తే యూఎస్‌లోని టాప్ వర్సిటీల్లో ప్రవేశం పొందవచ్చు.

కెరీర్ కౌన్సెలింగ్

● బీఏ, ఎంఏ సోషియాలజీ కోర్సుతో ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి? జగదీశ్



✤ సోషియాలజీలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసినవారు సమాజం, మానవ సంబంధాలు, అవసరాలు, సామాజిక సమస్యలు, పరిష్కారాలు తదితర అంశాలను అధ్యయనం చేస్తారు. ఈ కోర్సు చేసినవారికి ప్రస్తుతం డిమాండ్ పెరిగిందనే చెప్పొచ్చు. ముఖ్యంగా విద్యార్థులకు కౌన్సిలర్స్‌గాను, హ్యూమన్ రిసోర్స్ రిప్రజెంటేటివ్‌గాను, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌గాను, మార్కెట్ రీసెర్చ్ అనలిస్ట్, పబ్లిక్ రిలేషన్స్ స్పెషలిస్ట్, పబ్లిక్ అవేర్‌నెస్ స్పీకర్, సోషల్ వర్కర్, సర్వే రీసెర్చర్ వంటి ఉద్యోగాలు వీరికి లభిస్తాయి. కంపెనీల్లో హెచ్‌ఆర్ విభాగంలోను, పీఆర్ ఏజెన్సీలు, ఎన్‌జీఓల్లో సోషల్ రెస్పాన్సిబుల్ పర్సన్‌గా సేవలు అందించవచ్చు. ఇంకా సర్వే సంస్థల్లో కూడా వీరికి అవకాశాలు ఉంటాయి. ప్రతి విద్యాసంస్థలో స్టూడెంట్ కౌన్సిలర్స్‌ను నియమించాలని ప్రభుత్వాలు భావిస్తున్న నేపథ్యంలో.. సోషియాలజీతోపాటు బీఈడీ పూర్తి చేసినట్టయితే.. ఉపాధ్యాయులుగా, స్టూడెంట్ కౌన్సిలర్‌గా సేవలు అందించవచ్చు. అంతేకాకుండా బీఏ/ఎంఏ సోషియాలజీకి అనుబంధంగా లా చేసినట్టయితే న్యాయవాదిగానూ పనిచేయవచ్చు. సమాజం, మానవ విలువల పట్ల విజ్ఞానం ఉంటే పబ్లిక్ మోటివేటర్‌గా, వక్తగా రాణించవచ్చు. ప్రస్తుతం సోషల్‌వర్క్ విభాగం విస్తరిస్తోంది. అంతర్జాతీయ ఎన్‌జీఓ సంస్థలు సైతం విషయ పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులను కోరుకుంటున్నాయి. సోషియాలజీ కోర్సు చేసినవారికి ఆయా సంస్థలు మంచి వేతనాలతో అవకాశాలు అందిస్తున్నాయి.

కొలువంటారు.. కాజేస్తారు!!

కరోనా కాలంలో కొలువులు కటకట! ఇదే అదనుగా ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. వాస్తవానికి ఉద్యోగం కోసం క్యాంపస్ సెలక్షన్స్‌కు వెళుతుంటారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో కొలువు దక్కని ఫ్రెషర్స్.. మెరుగైన అవకాశాల కోసం సీనియర్స్... ఉద్యోగాలు కోల్పోయిన వారు.. జాబ్ పోర్టల్స్‌లో తమ వివరాలను అప్‌లోడ్ చేస్తుంటారు. ఇక్కడే టెక్నాలజీని తమకు అనువుగా మార్చుకొని ఉద్యోగార్థులను ముంచుతున్నారు మోసగాళ్లు! జాబ్ పోర్టల్స్ డేటాబేస్ నుంచి అభ్యర్థుల సమాచారం తస్కరించి.. ప్రలోభాలకు గురిచేస్తున్న సంఘటనలు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో.. జాబ్ ఆఫర్ మోసాలు గుర్తించడం ఎలాగో తెలుసుకుందాం...

- నిరుద్యోగులకు ఫేక్ కాల్స్ ఎర
- భారీ వేతనాల ఆఫర్స్‌తో బురిడీ
- ఇంటర్వ్యూల పేరిట నగదు డిమాండ్
- పలు జాగ్రత్తలతో మోసాలకు చెక్

అధికారిక మెయిల్స్

ఉద్యోగాలు కల్పించే సంస్థలు ఏ సమాచారమైనా కంపెనీ అధికారిక ఈమెయిల్ నుంచే పంపిస్తాయి. కంపెనీ మెయిల్స్ వచ్చినప్పుడు అందులో తమ సంస్థ గురించిన సమాచారం తప్పనిసరిగా పేర్కొంటారు. అందుకు అవసరమైన వెబ్‌సైట్, ల్యాండ్‌లైన్ ఫోన్ నంబర్‌తో సహా పొందుపరుస్తారు. అభ్యర్థుల వివరాలను కంపెనీ అధికారిక మెయిల్‌కే పంపాలని కోరతారు. స్కామర్ల నుంచి వచ్చే ఈమెయిల్స్ ప్రొఫెషనల్‌గా ఉండవు. అందులో చాలా తప్పులు కనిపిస్తాయి. ఒకవేళ మీకు ఆఫర్ లెటర్ పేరుతో అటాచ్‌మెంట్స్ కూడా మెయిల్‌లో వచ్చినట్టయితే.. వాటిని తెరవకపోవడమే ఉత్తమం. ఇలాంటి లింక్స్/అటాచ్‌మెంట్స్ ద్వారా కంప్యూటర్‌కు హాని కలిగించే మాల్‌వేర్ (వైరస్) కూడా పంపిస్తారు. టెలిఫోన్ నంబర్ లేదా కంపెనీ అడ్రస్ లాంటి సమాచారం లేకుండా మెయిల్ వచ్చిందంటే.. అది పూర్తిగా నకిలీదని గుర్తించాలి.

ఫ్రీ మెయిల్స్

సంస్థలు ఎప్పుడూ 'గూగుల్.కామ్/హాట్ మెయిల్.కామ్' వంటి ఫ్రీ మెయిల్స్ నుంచి ఇంటర్వ్యూలు, ఆఫర్ లెటర్స్ పంపించవు. స్కామర్లు చాలా తెలివిగా కంపెనీ రిజిస్టర్ ఈమెయిల్ ఐడీలను తయారు చేసి.. మరీ మోసాలకు తెరతీస్తున్నారు. కానీ వారు సూక్ష్మమైన మార్పు చేస్తుంటారు. లెటర్స్, స్పెల్లింగ్ మార్చడం, ఐఫన్, అండర్ స్కోర్ వంటి వాటిని అదనంగా జోడించడమో, లేదా ఒరిజినల్‌లో ఉంటే వాటిని తీసివేసి కొత్త మెయిల్ ఐడీని సృష్టిస్తారు. వీటిని జాగ్రత్తగా గుర్తించాలి. వచ్చిన మెయిల్‌ను కాపీ-పేస్ట్ ద్వారా సెర్చ్ చేయాలి.

ఆన్‌లైన్ చాట్ ఇంటర్వ్యూ

మీకు అద్భుతమైన ఉద్యోగ ఆఫర్ వచ్చింది. మెసెంజర్‌పై ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరుతుంటారు. వాళ్లు చెప్పినట్టు చేస్తే అభ్యర్థి వ్యక్తిగత వివరాలను చోరీ చేస్తారు. అందుకోసం స్కామర్లు తరచుగా యాహూ ఐఎం ఖాతాను సెటప్ చేయడానికి కొన్ని సూచనలు చేస్తారు. వాస్తవానికి కంపెనీలు ఉద్యోగులను తీసుకునేటప్పుడు ఇలాంటి చాట్ ఇంటర్వ్యూలు, ఆన్‌లైన్‌లో వివరాలు తీసుకోవని గుర్తించాలి. కంపెనీలు సాధారణంగా అభ్యర్థిని ముఖాముఖీ ఇంటర్వ్యూ చేస్తాయి. మీరు కంపెనీ ఉన్న దేశంలో కాకుండా.. విదేశాల్లో ఉంటేనే స్కైప్ వీడియో చాట్ ఇంటర్వ్యూ నిర్వహిస్తాయి.

కంపెనీ వివరాలు తప్పనిసరి

ఏదైనా కంపెనీ నుంచి ఇంటర్వ్యూ ఉందని మెయిల్ వచ్చిందంటే.. ముందు ఆ సంస్థ వివరాలు తెలుసుకోవాలి. అది నిజమో కాదో పరిశీలించాలి. అందుకోసం మొదట సదరు సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో సమాచారాన్ని చూడాలి. కంపెనీ ఎంతకాలంగా పనిచేస్తుందో ఆరా తీయాలి. కొంతమంది స్కామర్లు ఆయా కంపెనీల వెబ్‌సైట్‌లను సృష్టిస్తున్నారు. కానీ కొద్దిగా పరిశోధన చేస్తే అది నిజమైనదో కాదో ఇట్టే తెలిసిపోతుంది. ఇందుకోసం మోసపూరిత మెయిల్స్‌పై సమాచారం ఇచ్చే స్కామ్‌వార్నర్స్.కామ్‌ను కూడా ఉపయోగించుకోవచ్చు. ఒక సంస్థ రిజిస్టర్ అయి ఏడాది మాత్రమే అయితే అప్రమత్తంగా ఉండాలి.

బ్యాంక్ వివరాలు అడిగితే

ఉద్యోగం ఇచ్చే కంపెనీలు ఏవీ అభ్యర్థి బ్యాంక్ ఖాతా వివరాలు అడగవు. స్కామర్లు మాత్రం ఈ వివరాలనే అడుగుతారు. ఉద్యోగి వేతనం నేరుగా బ్యాంక్ ఖాతాలో జమచేస్తామని.. పుట్టిన తేదీ వివరాలు, పాన్‌కార్డు, ఆధార్ వంటి సమాచారం తీసుకునేందుకు ప్రయత్నిస్తారు. ఒక్కోసారి మీ క్రెడిట్ కార్డ్ వివరాలు నింపాలని లింక్ పంపిస్తారు. ఈ వివరాలు చెప్పినట్టయితే మన ఖాతాను ఖాళీ చేసేస్తారు. ఆన్‌లైన్‌లోకి వెళ్లే ముందు వెబ్‌సైట్ సురక్షితమైనదో కాదో చూసుకోవాలి. వెబ్ అడ్రస్ "https://" లిస్టెడ్ సైట్ అయి ఉండాలి.

ఇంటర్వ్యూ పేరుతో నగదు డిమాండ్

స్కామర్లు ఇంటర్వ్యూ పేరుతో కాల్ చేస్తారు. కొన్ని ప్రశ్నలు అడిగిన తర్వాత ఏవేవో ఫీజులు పేరుతో డబ్బులు చెల్లించాలని చెబుతారు. చెప్పిన మొత్తం చెల్లించకుంటే అవకాశం పోతుందని.. కొంత మొత్తమైనా చెల్లించి రిజర్వ్ చేసుకోమంటారు. ఇలాంటి మోసాలే ప్రస్తుతం అధికంగా జరుగుతున్నాయి. రిక్రూటర్ రిజిస్ట్రేషన్ ఫీజు, అప్లికేషన్ ఫీజు వంటివి చెల్లించాలంటారు. ఇంటర్వ్యూ పూర్తయ్యాక డిపాజిట్ సొమ్ము తిరిగి ఇచ్చేస్తామని చెబుతారు. వాస్తవానికి ఏ కంపెనీ కూడా ఇలాంటి ఫీజులు తీసుకోదని గుర్తించాలి. చాలావరకు కంపెనీలు వ్యక్తిని తమ కార్యాలయానికి రమ్మని ఫేస్ టు ఫేస్ ఇంటర్వ్యూ మాత్రమే చేస్తాయి. పేరున్న జాబ్ పోర్టల్స్ ఉద్యోగ ఆఫర్లను కాల్ చేసి చెప్పవు. కేవలం ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ రూపంలోనే సంప్రదిస్తాయి.

భారీ వేతనం ఆఫర్

కొత్తగా ఉద్యోగంలోకి తీసుకుంటున్నప్పుడు ఉద్యోగికి కంపెనీ ఇచ్చే వేతనానికి సంబంధించిన అంశాలు మాత్రమే మెయిల్‌లో పేర్కొంటారు. ఇందులో బీమా, ఇతర సౌకర్యాల గురించి ప్రస్తావించరు. ఫేక్‌జాబ్స్ వేతనం కూడా భారీగా ఆశపెట్టే విధంగా ఉంటుంది. అర్హతకు మించి వేతనాలు, అతి ప్రయోజనాలు ఆఫర్ చేస్తుంటే.. మోసమని అనుమానించాలి అంటున్నారు నిపుణులు! స్కామర్లు ఉద్యోగ అవసరాలను సరిగా చెప్పరు. వాళ్లు చెప్పే విధులకు, ఉద్యోగానికి ఎలాంటి సంబంధం ఉండదు.

అప్లయ్ చేయకున్నా ఆఫర్లు

మీ ఐడీకి చాలా జాబ్ ఇంటర్వ్యూ మెయిల్స్ వస్తుంటాయి. కానీ వాటిలో మీరు దరఖాస్తు చేసింది ఏదీ ఉండదు. అలాంటి వాటికి స్పందించకపోవడమే మేలు. ఒకవేళ మీరు ఒకటికి మించి సంస్థలకు దరఖాస్తు చేసినట్టయితే.. ఆయా కంపెనీల పేర్లు గుర్తుంచుకోవాలి. దరఖాస్తు చేయకుండా ఆఫర్ వచ్చిందంటే.. అది మోసం చేసేందుకు స్కామర్లు వేసిన ఎరగా భావించాలి. ఒకవేళ దరఖాస్తు చేసిన సంస్థ నుంచి ఇంటర్వ్యూ పేరుతో కాల్స్ వస్తే.. సంస్థ గురించి, యజమాని గురించి వివరాలను అడగండి. వారు వివరాలు చెప్పేందుకు సంశయించినట్లయితే అది నకిలీగా భావించాలి!!

సాక్షి భవిత
స్పర్థయా వర్ధతే విద్య
సోమవారం 5-10-2020

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

కెరీర్‌కు నిర్మాణం

భారత్ అత్యధిక యువ జనాభా కలిగిన దేశం. వీరందరి ఉపాధి అవసరాలను తీర్చడంలో నిర్మాణ రంగానిది పెద్ద పాత్ర. మెగా సిటీల నుంచి గ్రామాల వరకు నిర్మాణ రంగంలో కోట్లాది మంది ఉపాధి పొందుతున్నారు. మరోవైపు కోవిడ్ కారణంగా జాబ్ మార్కెట్‌లో కొలువుల కొరత. ఇలాంటి పరిస్థితిలో ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు కల్పించే నిర్మాణ రంగంలో కెరీర్‌కు మార్గాలు.. స్కిల్ డవలప్‌మెంట్ కోర్సులు.. అందిస్తున్న ఇన్‌స్టిట్యూట్‌లు.. ప్రవేశ విధానాలపై ప్రత్యేక కథనం....

నిర్మాణ రంగం విభిన్నమైన కెరీర్ అవకాశాలను అందిస్తోంది. ఫ్రెషర్స్‌తోపాటు సీనియర్స్‌కూ.. డిజైన్, ప్లానింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ తదితర విభాగాల్లో కొలువులు లభిస్తున్నాయి. కన్‌స్ట్రక్షన్ రంగంలో ఆకృతుల రూపకల్పన(డిజైన్), నిర్మాణానికి అనువైన పరిస్థితులు ఏర్పరచడం, నిర్మాణం తదితరాలు కీలకంగా ఉంటాయి. గృహాలు, ఆకాశ హర్మ్యాల నిర్మాణంతోపాటు క్రికెట్, బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులు, స్టేడియంలు, ఫ్యాక్టరీలు, హాస్పిటల్స్, స్కూల్స్, రైల్వేలు, టన్నెల్స్, డ్యాములు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో కన్‌స్ట్రక్షన్ రంగం పాలుపంచుకుంటోంది.

విభిన్న ఉద్యోగాలు

గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్హతలతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణ (స్కిల్ డవలప్‌మెంట్ కోర్సులు) పొందిన వారికీ నిర్మాణ రంగం కొలువులు అందిస్తోంది.

- **ఆర్కిటెక్ట్, ఆర్కిటెక్చురల్ టెక్నాలజిస్ట్:** ఆర్కిటెక్ట్‌లకు బిల్డింగ్ డిజైన్ ప్రధాన విధిగా ఉంటుంది. ఆర్కిటెక్చురల్ టెక్నాలజిస్టులు డిజైన్ వర్క్‌కు సంబంధించిన సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు.
- **బిల్డింగ్ సర్వీసెస్ ఇంజనీర్లు:** బిల్డింగ్ సర్వీస్ ఇంజనీర్లు నిర్మాణాల్లో లైటింగ్, విద్యుత్, వెంటిలేషన్, హీటింగ్, కూలింగ్, వాటర్ సిస్టమ్ ఏర్పాటు తదితర కార్యకలాపాలు నిర్వర్తిస్తారు. దీంతోపాటు డిజైన్ వర్క్‌లోనూ భాగస్వాములవుతారు. మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు సైతం ఈ కొలువులను ఎంచుకుంటున్నారు.
- **సివిల్, స్ట్రక్చరల్, జియోటెక్నికల్ ఇంజనీర్లు:** వీరు డిజైన్‌ల ప్రకారం నిర్మాణం జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటారు. సివిల్, స్ట్రక్చరల్ ఇంజనీర్లు ఆఫీస్‌లో ఉంటూ లేదా పని ప్రదేశానికి వెళ్లి నిర్మాణ కార్యకాలపాలను పర్యవేక్షిస్తుంటారు. స్ట్రక్చరల్ ఇంజనీర్ల విధులు పూర్తిగా నిర్మాణాకృతులకు సంబంధించినవిగా ఉంటాయి. జియోటెక్నికల్ ఇంజనీర్లు నిర్మాణాలకు సంబంధించిన ఫౌండేషన్(పునాది) పనులను పూర్తి చేస్తారు.
- **ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్:** ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్‌లు నిర్మాణాల చుట్టూ ఉండే ఖాళీ ప్రదేశంలో ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టిస్తారు. ఇందులో భాగంగా గార్డెన్స్, ల్యాండ్‌స్కేప్‌ల నిర్మాణం చేపడతారు. దీంతోపాటు పట్టణాలు, నగరాల్లో పబ్లిక్ ఏరియాల డిజైన్, నిర్మాణ కార్యకలాపాల్లో పాల్గొంటారు.
- **క్వాంటిటీ సూపర్‌వైజర్స్:** కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టును లాభదాయకంగా మార్చేందుకు కృషి చేస్తుంటారు. ఆ దిశగా డిజైన్ వర్క్‌లో పాలుపంచుకుంటారు.
- **సైట్ మేనేజర్స్:** నిర్మాణ ప్రాంతంలో పనులన్నీ సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటారు. ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు పనుల పురోభివృద్ధిని పరిశీలిస్తూ అత్యున్నత ప్రమాణాలతో తక్కువ సమయంలో.. నిర్దేశించిన బడ్జెట్‌లో కన్‌స్ట్రక్షన్ వర్క్ పూర్తయ్యేలా చూస్తారు.
- **కన్‌స్ట్రక్షన్ ట్రేడ్:** బ్రిక్స్ అమర్చడం, కార్పెంట్రీ, పాత నిర్మాణాల తొలగింపు, ఎలక్ట్రికల్ వర్క్, పెయింటింగ్, డెకరేటింగ్, ప్లంబింగ్ తదితరాలు వీటికిందకొస్తాయి.

న్యాక్

హైదరాబాద్‌లోని న్యాక్(నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్)ను బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా 1998లో స్థాపించాయి. న్యాక్‌కు రెండు అధునాతన శిక్షణా సంస్థలు, పదకొండు శాశ్వత నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. న్యాక్ ప్రారంభించిన నాటి నుంచి నిర్మాణ రంగానికి సంబంధించిన అన్ని స్థాయిల్లో మానవ వనరుల అంతరాలను తీర్చేందుకు వైవిధ్యభరితమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. చీఫ్ ఇంజనీర్ నుంచి నిర్మాణ పరిశ్రమలోని సాధారణ కార్మికుడి వరకూ.. స్కిల్ డవలప్‌మెంట్ పరంగా సేవలందిస్తోంది.

ప్రోగ్రామ్స్

- మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్/ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్/ఇండక్షన్ ట్రైనింగ్ ఫర్ న్యూ రిక్రూట్స్ ప్రోగ్రామ్స్‌ను 3–30 రోజుల వ్యవధిలో నిర్వహిస్తోంది. వర్కింగ్ ఇంజనీర్లు/ప్రభుత్వ, ప్రైవేట్ కన్‌స్ట్రక్షన్ విభాగాల్లోని అన్ని స్థాయిల మేనేజర్లు ఇందులో పాల్గొనవచ్చు.
- ఫినిషింగ్ స్కూల్స్, స్టూడెంట్ ఇంటర్న్‌షిప్స్‌ను మూడు వారాల నుంచి మూడు నెలల వ్యవధిలో అందిస్తోంది. సివిల్ ఇంజనీరింగ్ ఫైనలియర్ విద్యార్థులు, సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన ఫ్రెషర్లు ఇందులో పాల్గొనవచ్చు.
- కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, క్వాంటిటీ సర్వేయింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్‌లో ఫుల్ టైమ్ పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ప్రోగ్రామ్‌ను అందిస్తోంది. కోర్సు వ్యవధి సంవత్సరం. సివిల్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ గ్రాడ్యుయేట్లు ఇందులో చేరొచ్చు.
- నిరుద్యోగులకు ఉపయోగపడేలా 90రోజుల వ్యవధితో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇన్ ఒకేషనల్ ట్రేడ్స్ ప్రోగ్రామ్‌ను, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం 15 రోజుల వ్యవధిలో స్కిల్ అప్‌గ్రెడేషన్ ప్రోగ్రామ్‌ను, ఒకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్‌లో ట్రైనర్స్ లేదా ఇన్‌స్ట్రక్టర్ల కోసం 10రోజుల వ్యవధిలో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ప్రోగ్రామ్‌ను అందిస్తోంది.
- అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్,అసిస్టెంట్ సర్వేయర్, ప్లంబర్, అసిస్టెంట్ వర్క్స్ సూపర్‌వైజర్, టాక్ వెల్డర్,కన్‌స్ట్రక్షన్ పెయింటర్ అండ్ డెకరేటర్, జూనియర్ స్టోర్ కీపర్–కన్‌స్ట్రక్షన్, పాల్స్ సీలింగ్ అండ్ డ్రైవాల్ ఇన్‌స్టాలర్ తదితర ఉద్యోగాలు చేస్తున్న వారికి న్యాక్ శిక్షణ ఇస్తోంది.
- న్యాక్ ఫుల్ టైమ్ కోర్సుల్లో ప్రవేశాలను రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలు ద్వారా ఖరారు చేస్తారు.
- వెబ్‌సైట్: **https://nac.edu.in**

నిక్మార్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్(నిక్మార్) కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తోంది. ముంబై,పుణె, హైదరాబాద్, గోవా(ఫర్మగుడి), ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో దీనికి క్యాంపస్‌లు ఉన్నాయి. నిక్మార్‌లో ఫుల్ టైమ్, ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్స్‌తోపాటు డిస్టెన్స్ లెర్నింగ్ విధానం కూడా అందుబాటులో ఉంది.

ఫుల్‌టైమ్ కోర్సులు

- **పోస్టుగ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ అడ్వాన్స్‌డ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్:** రెండేళ్ల వ్యవధి కలిగిన ఈ కోర్సును పూర్తి చేసిన వారికి కన్‌స్ట్రక్షన్ రంగంలో మంచి అవకాశాలు దక్కుతాయి. సివిల్ ఇంజనీరింగ్ నేపథ్యం కలిగిన అభ్యర్థులెక్కువగా ఈ కోర్సును ఎంచుకుంటున్నారు.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్:** ఈ స్పెషలైజేషన్‌ను స్టీల్, ఆయిల్ అండ్ గ్యాస్, పెట్రోకెమికల్, పవర్, కన్‌స్ట్రక్షన్, షిప్‌బిల్డింగ్, ఎయిర్‌క్రాఫ్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌కు అవసరమైన ప్రొఫెషనల్స్‌ను అందించేందుకు ప్రారంభించారు. కోర్సు వ్యవధి రెండేళ్లు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, పవర్ అండ్ ఎలక్ట్రానిక్స్ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులు ఈ కోర్సును ఎంచుకోవచ్చు.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ రియల్ ఎస్టేట్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్:** రెండేళ్ల వ్యవధితో ఉండే ఈ కోర్సు.. మేనేజ్‌మెంట్,ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, లా, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, సోషల్ అండ్ బిహేవియరల్ సైన్స్‌ల కలయికగా ఉంటుంది. రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరపడాలనుకొనే వారికి ఈ కోర్సును ఎంచుకోవడం లాభిస్తుంది.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్, డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్:** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్‌లో వృత్తి నిపుణులను అందించేందుకు ఈ కోర్సును ప్రారంభించారు. దీన్ని పూర్తిచేసిన వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ విభాగంలో అవకాశాలు ఉంటాయి.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ కాంటెపరరీ స్మార్ట్ సిటీస్ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్:** ఈ కోర్సులో చేరేందుకు ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులు.
- **సంవత్సర వ్యవధితో కోర్సులు:**
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ హెల్త్, సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్.
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ క్వాంటిటీ సర్వేయింగ్ అండ్ కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్.
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఫ్యామిలీ ఓన్డ్ కన్‌స్ట్రక్షన్ బిజినెస్.

ప్రవేశాలు

ఫుల్‌టైమ్ రెగ్యులర్ కోర్సుల అభ్యర్థులు నిక్మార్ కామన్ అడ్మిషన్ టెస్టు(ఎన్‌సీక్యాట్)కు హాజరవ్వాల్సి ఉంటుంది. డిసెంబరు 27 వరకు దరఖాస్తుకు అవకాశం ఉంది. పరీక్షను 2021, జనవరి 9,10,11తేదీల్లో ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. ఎంట్రన్స్ టెస్టులో షార్ట్ లిస్టు చేసిన అభ్యర్థులకు జనవరి 18–24మధ్య పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రవేశాలను ఖరారు చేస్తారు.

- వెబ్‌సైట్: **https://www.nicmar.ac.in**

నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగు

స్కిల్ డవలప్‌మెంట్ కోర్సులు అందిస్తున్న న్యాక్, నిక్మార్

మరికొన్ని ఇన్‌స్టిట్యూట్‌లు

- **స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఢిల్లీ:** అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్, బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్ ప్రోగ్రామ్స్‌ను; పోస్టుగ్రాడ్యుయేషన్ స్థాయిలో మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇన్ ఆర్కిటెక్చరల్ కన్జర్వేషన్, మాస్టర్ ఆఫ్ అర్బన్ డిజైన్, మాస్టర్ ఆఫ్ డిజైన్(ఇండస్ట్రియల్ డిజైన్) కోర్సులతోపాటు మాస్టర్ ఆఫ్ ప్లానింగ్‌లో.. ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్, హౌజింగ్, రీజనల్ ప్లానింగ్, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్, అర్బన్ ప్లానింగ్ స్పెషలైజేషన్లను ఆఫర్‌చేస్తోంది. దీంతోపాటు మాస్టర్ ఆఫ్ బిల్డింగ్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇన్ ల్యాండ్‌స్కేప్ మేనేజ్‌మెంట్ ను అందిస్తోంది. వెబ్‌సైట్: **http://spa.ac.in**
- **ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ):** ఐఎస్‌బీ ఏడాది వ్యవధితో అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ఫర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోర్సును ఆఫర్ చేస్తోంది. ఈ కోర్సును పార్ట్ టైమ్ విధానంలో అందిస్తోంది. దీన్ని పూర్తి చేయడం ద్వారా కన్‌స్ట్రక్షన్ ప్రదేశంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పనిని పూర్తిచేయగలిగే నైపుణ్యాలను అందుకోవచ్చు. ప్రొఫెషనల్స్, ఎంట్రప్రెన్యూర్స్, కన్సల్టెంట్స్ ఈ ప్రోగ్రామ్‌లో చేరడం లాభిస్తుంది.
- **ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ), మద్రాస్:** బిల్డింగ్ టెక్నాలజీ అండ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌తో ఎంటెక్ ప్రోగ్రామ్‌ను ఆఫర్‌చేస్తోంది. దీన్ని పూర్తి చేసిన వారికి కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ ప్లానింగ్ అండ్ కంట్రోల్, కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, స్ట్రక్చరల్ సిస్టమ్ అండ్ డిజైన్, స్ట్రక్చరల్ మెథడ్స్ అండ్ ఎక్విప్‌మెంట్, ఫంక్షనల్ ఎఫిషియెన్సీ ఆఫ్ బిల్డింగ్స్ తదితర విభాగాల్లో అవకాశాలు ఉంటాయి.
- **ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ), ఢిల్లీ:** ఎంటెక్ ఇన్ కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ అండ్ అండ్ మేనేజ్‌మెంట్, ఎంటెక్ ఇన్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తోంది. అలాగే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్), సురత్‌కల్.. ఎంటెక్ ఇన్ కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌లో ప్రవేశాలు కల్పిస్తోంది.

ఎస్ఎస్‌సీ - జూనియర్ ఇంజనీర్

కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో జూనియర్ ఇంజనీర్ పోస్టుల్లో చేరాలనుకునేవారికి మార్గం.. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) జూనియర్ ఇంజనీర్ ఎగ్జామినేషన్. ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు.. జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థ, కేంద్ర ప్రజా పనుల విభాగం, కేంద్ర నీటి కమిషన్, మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ తదితర విభాగాల్లో జూనియర్ ఇంజనీర్ పోస్టుల్లో చేరొచ్చు. తాజాగా ఎస్ఎస్‌సీ జూనియర్ ఇంజనీర్(సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ క్వాంటిటీ సర్వేయింగ్, కాంట్రాక్ట్స్) ఎగ్జామినేషన్-2020 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నేపథ్యంలో.. పోస్టులు, పరీక్ష విధానం తదితర వివరాలు..

Staff Selection Commission

జాబ్ నోటిఫికేషన్

» జూనియర్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి ఎస్ఎస్‌సీ నోటిఫికేషన్
» సంబంధిత బ్రాంచ్‌లో ఇంజనీరింగ్ డిగ్రీ/డిప్లొమా అభ్యర్థులు అర్హులు

పోస్టులు-విద్యార్హతలు

- బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (జూనియర్ ఇంజనీర్–సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్): సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో డిగ్రీ లేదా మూడేళ్ల ఇంజనీరింగ్ డిప్లొమా+రెండేళ్ల పనిఅనుభవం ఉండాలి.
- సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్(జూనియర్ ఇంజనీర్–సివిల్, ఎలక్ట్రికల్): సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో డిప్లొమా ఉత్తీర్ణత.
- సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్(జూనియర్ ఇంజనీర్–సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్): సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో డిప్లొమా ఉండాలి.
- సెంట్రల్ వాటర్ కమిషన్(జూనియర్ ఇంజనీర్–సివిల్, మెకానికల్): సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో డిగ్రీ లేదా డిప్లొమా పూర్తిచేయాలి.
- **డైరెక్టరేట్ ఆఫ్ క్వాలిటీ అస్యూరెన్స్(నావల్)(జూనియర్ ఇంజనీర్–మెకానికల్, ఎలక్ట్రికల్):** సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో డిగ్రీ లేదా మూడేళ్ల ఇంజనీరింగ్ డిప్లొమా+ రెండేళ్ల పని అనుభవం ఉండాలి.
- **ఫరక్కా బ్యారేజ్ ప్రాజెక్ట్(జూనియర్ ఇంజనీర్–సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్):** సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో డిప్లొమా ఉండాలి.
- **మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్(జూనియర్ ఇంజనీర్–సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్):** సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో డిగ్రీ లేదా మూడేళ్ల ఇంజనీరింగ్ డిప్లొమా+ రెండేళ్ల పని అనుభవం తప్పనిసరి.
- **జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థ(జూనియర్ ఇంజనీర్–సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్):** సంబంధిత ఇంజనీరింగ్‌విభాగంలో డిప్లొమా ఉండాలి.
- **వయోపరిమితి:** 01.01.2021 నాటికి గరిష్ట వయోపరిమితి 30ఏళ్లు. (సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, సెంట్రల్ వాటర్ కమిషన్‌లో జూనియర్ ఇంజనీర్లకు 32ఏళ్లు). ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ, దివ్యాంగ అభ్యర్థులకు నిబంధనలకు అనుగుణంగా వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక విధానం

- కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష, డిస్క్రిప్టివ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- ఎస్ఎస్‌సీ జూనియర్ ఇంజనీర్(సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ క్వాంటిటీ సర్వేయింగ్, కాంట్రాక్ట్స్) ఎగ్జామినేషన్–2020లో రెండు పేపర్లు ఉంటాయి. పేపర్–1(కంప్యూటర్ ఆధారిత పరీక్ష)ను ఆబ్జెక్టివ్ విధానంలో 200 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 2 గంటలు.
- పేపర్–2 డిస్క్రిప్టివ్ విధానంలో 300 మార్కులకు సంబంధిత విభాగంపై ఉంటుంది.

పేపర్-1 ఆబ్జెక్టివ్ విధానం

ప్రశ్న పత్రం ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు లభిస్తుంది. నెగిటివ్ మార్కుల విధానం ఉంది. ప్రతి పొరపాటు సమాధానానికి 0.25 మార్కుల కోత విధిస్తారు. ఈ పరీక్ష ఇంగ్లిష్, హిందీ మీడియంలో ఉంటుంది.

సబ్జెక్టు	ప్రశ్నల సంఖ్య	మార్కులు
జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్	50	50
జనరల్ అవేర్‌నెస్	50	50
జనరల్ ఇంజనీరింగ్ (సివిల్ అండ్ స్ట్రక్చరల్/ ఎలక్ట్రికల్/ మెకానికల్)	100	100

- జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ విభాగంలో.. వెర్బల్, నాన్‌వెర్బల్ విధానంలో ప్రశ్నలు ఉంటాయి. అనాలజీ, సారూప్యతలు, తేడాలు, స్పేస్ విజువలైజేషన్, సమస్య పరిష్కారం, విశ్లేషణ, తీర్పు, నిర్ణయం తీసుకోవడం, విజువల్ మెమరీ, డిస్క్రిమినేషన్, పరిశీలన, సంబంధ భావనలు, అంకగణిత తార్కికం, వెర్బల్, పట వర్గీకరణ, అంకగణిత సంఖ్య శ్రేణి మొదలైన అంశాలపై ప్రశ్నలు అడుగుతారు. వీటితోపాటు అభ్యర్థి సామర్థ్యాలను పరీక్షించడానికి అబ్‌స్ట్రాక్ట్ ఐడియా, చిహ్నాలు, వాటి సంబంధాలు, అంకగణిత గణనలు, ఇతర విశ్లేషణాత్మక ప్రమేయాలపై రూపొందించిన ప్రశ్నలు కూడా ఇస్తారు.
- జనరల్ అవేర్‌నెస్ విభాగంలో.. మన చుట్టూ ఉన్న పర్యావరణం, సమాజానికి దాని అనువర్తనం గురించి సాధారణ అవగాహనను పరీక్షించే లక్ష్యంగా ప్రశ్నలు అడుగుతారు. ప్రస్తుత సంఘటనల పరిజ్ఞానం, రోజువారీ పరిశీలనలు, శాస్త్రీయ అంశంలో అనుభవం వంటి విషయాల గురించి జ్ఞానాన్ని పరీక్షించే ప్రశ్నలు ఉంటాయి. భారతదేశం, పొరుగు దేశాలకు సంబంధించిన చరిత్రలు, సంస్కృతి, జాగ్రఫీ, ఎకానమీ, జనరల్ పాలిటీ, సైంటిఫిక్ రీసెర్చ్ మొదలైన వాటికి సంబంధించిన ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

పేపర్-2-డిస్క్రిప్టివ్ విధానం

డిస్క్రిప్టివ్ విధానంలో జరిగే పేపర్ 2 పరీక్ష కాలవ్యవధి 2 గంటలు. ఇందులో జనరల్ ఇంజనీరింగ్(సివిల్ అండ్ స్ట్రక్చరల్), లేదా జనరల్ ఇంజనీరింగ్–ఎలక్ట్రికల్, లేదా జనరల్ ఇంజనీరింగ్–మెకానికల్. మొత్తం 300 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

- పేపర్1, పేపర్ 2లో జనరల్ ఇంజనీరింగ్ విభాగాన్ని అభ్యర్థులు తమ అర్హతలకు అనుగుణంగా ఎంచుకోవాల్సి ఉంటుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.10.2020
- **కంప్యూటర్ ఆధారిత పరీక్షల(పేపర్–1) తేది:** 22.03.2021 నుంచి 25.03.2021 వరకు జరుగుతాయి.
- **తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్.
- **వెబ్‌సైట్:** **https://ssc.nic.in**

ఇంజనీరింగ్ సబ్జెక్టులపై దృష్టి సారించాలి!

విద్యార్థులు ముఖ్యంగా పేపర్–1లో అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ స్టడీస్‌తోపాటు ఇంజనీరింగ్ సబ్జెక్టుపై ఎక్కువ దృష్టి సారించాలి. జూనియర్ ఇంజనీర్ పోస్టులకు బీటెక్ స్థాయి సిలబస్‌గా పేర్కొన్నప్పటికీ.. డిప్లొమా స్థాయి అంశాలపై పూర్తి పట్టు సాధిస్తే పేపర్–1లో సులభంగా అర్హత సాధించొచ్చు. సిలబస్‌లోని అంశాలను విశ్లేషించుకుని ప్రిపరేషన్ కొనసాగించాలి. అర్థమెటిక్, రీజనింగ్ అంశాలను బ్యాంకింగ్ పరీక్షల స్థాయిలో సన్నద్ధమవ్వాల్సి ఉంటుంది.

– డా. జి.రమణ, డైరెక్టర్, సాయిమేధ

యూపీఎస్సీ సివిల్స్-2020 ప్రత్యేకం
❖ యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ -2020 క్వశ్చన్ పేపర్స్ &'కీ'
❖ స్టడీ మెటీరియల్, సిలబస్
❖ ప్రీవియస్ పేపర్స్, గైడెన్స్
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి
Google Play
App Store

ఉద్యోగ సమాచారం

హెచ్‌పీసీఎల్ బయోఫ్యూయల్స్ లిమిటెడ్‌లో పోస్టులు

హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) సబ్సిడరీ సంస్థ అయిన హెచ్‌పీసీఎల్ బయోఫ్యూయల్స్ లిమిటెడ్.. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 51
» **పోస్టుల వివరాలు:** డిప్యూటీ జనరల్ మేనేజర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్, ల్యాబ్ కెమిస్ట్, బాయిలర్ ఆపరేటర్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో ఐటీఐ, డిప్లొమా(ఇంజనీరింగ్), బీఎస్సీ, ఇంజనీరింగ్ డిగ్రీ, ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** మెరిట్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** **recruitment@hpclbiofuels.co.in**
» **దరఖాస్తుకు చివరి తేది:** 10.10.2020
» **వెబ్‌సైట్:** **www.hpclbiofuels.co.in/home.php**

సీఎంపీడీఐఎల్‌లో జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్, ఇతర పోస్టులు

కోల్ ఇండియా లిమిటెడ్ సబ్సిడరీ సంస్థ అయిన రాంచీలోని సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ లిమిటెడ్(సీఎంపీడీఐఎల్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 30
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ డ్రిల్లర్(ట్రెయినీ)–15, జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్–15.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిప్లొమా(మెకానికల్/ఆటోమొబైల్ ఇంజనీరింగ్),గ్రాడ్యుయేషన్(కెమిస్ట్రీ) ఉత్తీర్ణత ఉండాలి.
» **వయసు:** 26.09.2020 నాటికి 18–30 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఓఎంఆర్‌బేస్డ్ రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరి తేది:** 25.10.2020
» **వెబ్‌సైట్:** **www.cmpdi.co.in/Hindi**

సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌లో ఖాళీలు

భారత సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ పరిధిలోని సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(సీఈఎల్)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
» **పోస్టుల వివరాలు:** సీనియర్ మేనేజర్, మేనేజర్, అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్, డిప్యూటీ ఇంజనీర్, అకౌంట్స్ ఆఫీసర్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, డిగ్రీ(లా), పీజీ డిప్లొమా (పర్సనల్ మేనేజ్‌మెంట్), సీఏ/ఐసీడబ్ల్యూఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 06.10.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 06.11.2020
» **వెబ్‌సైట్:** **http://celindia.co.in/drupal7**

సీఎస్ఐఆర్- ఎన్‌సీఎల్‌లో ప్రాజెక్ట్ అసోసియేట్

పుణెలోని సీఎస్ఐఆర్–నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ (ఎన్‌సీఎల్)... తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసోసియేట్–03, సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్–01.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, పరిశోధన అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** **mv.shelke@ncl.res.in**
» **దరఖాస్తుకు చివరి తేది:** 05.10.2020
» **వెబ్‌సైట్:** **https://www.ncl-india.org**

సీఎస్ఐఆర్-సీరిలో ప్రాజెక్ట్ స్టాఫ్

పిలానీ(రాజస్థాన్)లోని సీఎస్ఐఆర్–సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీరి)... తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
» **పోస్టుల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో, ప్రాజెక్ట్ అసిస్టెంట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో, ప్రాజెక్ట్ అసోసియేట్, సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ఎమ్మెస్సీ, ఎంటెక్ ఉత్తీర్ణత, గేట్/నెట్ అర్హత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 06.10.2020
» **వెబ్‌సైట్:** **https://www.ceeri.res.in**

వెటర్నరీ కోర్సుకు భలే డిమాండ్

"తెలుగు రాష్ట్రాల్లో మెడిసిన్, ఇంజనీరింగ్ కోర్సులకు డిమాండ్ ఏ మాత్రం తగ్గలేదు. ఇంటర్‌లో ముఖ్యంగా బయాలజీ చదివే విద్యార్థులు మొదట మెడిసిన్, డెంటల్ కోర్సులకు ప్రాధాన్యం ఇస్తారు. తరవాత ఏమిటి అంటే వారి దృష్టంతా వెటర్నరీ కోర్సువైపే ఉంటుంది. ఈ కోర్సుకు మనదేశంలో, విదేశాలల్లో కూడా బాగా డిమాండ్ ఉంటుంది. ఆర్మీ, ఎన్‌సీసీ విభాగాల్లో అలాగే ప్రైవేటు రంగంలోనూ ఈ కోర్సు చేసిన వారికి మంచి అవకాశాలు ఉంటాయి. ముఖ్యంగా మనది వ్యావసాయిక దేశం. దేశంలో 70 శాతం మంది వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారు. నిజానికి రైతుకు వ్యవసాయం, పాడి పరిశ్రమ రెండు కళ్ళలాంటివి. హైదరాబాద్ - రాజేంద్రనగర్‌లో ఉన్న పీవీ నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ కోర్సుతో కలిగే లాభాలను సదరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ గోపాల్‌రెడ్డి వెల్లడించారు."

ఇంటర్ బైపీసీ చదివిన విద్యార్థులు తెలంగాణ ఎంసెట్‌లో మంచి ర్యాంక్ సాధిస్తే వారి ర్యాంకును బట్టి వెటర్నరీ కోర్సులో చేరడానికి అవకాశం ఉంటుంది. బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బెండరీ (బీవీఎస్సీ, ఎహెచ్) దీని పూర్తిపేరు.

ఐదున్నరేళ్ళ కోర్సు

ఈ కోర్సు కోర్సు కాలవ్యవధి అయిదున్నర సంవత్సరాలు. నాలుగున్నర సంవత్సరాలు కళాశాలలో చదువుతో పాటు ప్రాక్టికల్స్ ఉంటాయి. చివరి సంవత్సరం ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ప్రభుత్వ వెటర్నరీ హాస్పిటల్స్, ఫార్మా కంపెనీలు, డైరీ ఫారమ్‌లలో ఇంటర్న్‌షిప్ చేయాలి. ఆ సమయంలో ప్రతి విద్యార్థికి నెలకు రూ.ఏడువేల చొప్పున ఉపకార వేతనం అందుతుంది. వెటర్నరీ కోర్సులో అనాటమి, పారాసైటాలజీ, పాథాలజీ, ఫిజియాలజీ, ఫార్మాకాలజీ, యానిమల్ జెనెటిక్స్ అండ్ బ్రీడింగ్, వెటర్నరీ ఎక్స్‌టెన్షన్, మైక్రో బయాలజీ, లైవ్‌స్టాక్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్, వెటర్నరీ బయో కెమెస్ట్రీ, యానిమల్ న్యూట్రిషన్, గైనకాలజీ, వెటర్నరీ మెడిసిన్, వెటర్నరీ సర్జరీ, లైవ్‌స్టాక్ ఫార్మ్ కాంప్లెక్స్, వెటర్నరీ క్లినికల్ కాంప్లికేషన్స్, పౌల్ట్రి సైన్స్, న్యూట్రిషన్ తదితర అంశాలను చదవాల్సి ఉంటుంది.

బీవీఎస్సీ తరవాత

బీవీఎస్సీ పూర్తయిన తరవాత రెండు సంవత్సరాల ఎంవీఎస్సీ చదవవచ్చు. రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాలలో చదవడానికి అవకాశం ఉంది. ఎంవీఎస్సీ పూర్తయిన తదుపరి మూడు సంవత్సరాల పీహెచ్‌డీ చేయవచ్చు.

మంచి ఉద్యోగ అవకాశాలు

వెటర్నరీ కోర్సులను పూర్తి చేసినవారికి ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్లుగా ఉద్యోగాలు వస్తాయి. అవేకాకుండా ప్రైవేట్ రంగంలో చాలా అవకాశాలుంటాయి. ఫీడ్, ఫార్మ, పౌల్ట్రీ ఇండస్ట్రీలలో, ప్రైవేట్ ఫ్యాక్టరీలలో ఉద్యోగావకాశాలు ఉంటాయి. వివిధ పోటీ పరీక్షలు రాయడానికి కూడా వెటర్నరీ డిగ్రీ పూర్తి చేసినవారు అర్హులు. పీజీ పూర్తి చేసిన వారికి వర్సిటీలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్‌లుగా కూడా ఉద్యోగాలు ఉంటాయి. ఆర్మీలో రిమౌంట్ వెటర్నరీ కాప్స్‌గా, ఇండో టిబెటిన్ బోర్డర్ ఫోర్స్‌లో ఉద్యోగాలు లభిస్తాయి. సొంతంగా కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు.

మూడు కళాశాలలు

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్, జగిత్యాల జిల్లా కోరుట్లలో ఇంతకుమునుపే వెటర్నరీ కాలేజీలు ఉన్నాయి. కొత్తగా వరంగల్ జిల్లాలోని మామునూర్‌లో వెటర్నరీ కళాశాలను ప్రారంభించారు. రాజేంద్రనగర్, కోరుట్ల కళాశాలల్లో చెరి 75 మందిని, నూతనంగా ప్రారంభించిన మామునూర్‌లో 40 మంది విద్యార్థులను ఏటా చేర్చుకుంటారు. తెలంగాణ ఎంసెట్‌తో పాటు వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించే పరీక్షలో ర్యాంకు సాధించినవారికి రాజేంద్రనగర్, కోరుట్లలో 15 శాతం సీట్లు కేటాయిస్తారు. అలాగే 371డి కింద ఆంధ్రప్రదేశ్‌కు 10 సీట్లు కేటాయిస్తారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు తెలంగాణ ఎంసెట్ రాస్తే వారికి కూడా మెరిట్ ప్రకారం 15 శాతం ఓపెన్ కేటగిరిలో సీట్లు ఇస్తారు.

మేనేజ్‌మెంట్, ఎన్‌ఆర్‌ఐ కోటాలు లేవు

బీవీఎస్సీ చదివే బాలురు, బాలికల కోసం ప్రత్యేక వసతి గృహాలు ఉంటాయి. వెటర్నరీ కోర్సు చదవుతున్న విద్యార్థులకు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ నిర్వహిస్తారు. ముఖ్యంగా తెలంగాణలో వెటర్నరీ విశ్వవిద్యాలయం అందించే బీవీఎస్సీ కోర్సులలో మేనేజ్‌మెంట్ కోటా గానీ, ఎన్‌ఆర్‌ఐ కోటా గానీ లేదు. ఎంసెట్ ర్యాంకు ఆధారంగానే సీట్లను కేటాయిస్తారు. నీట్ ఫలితాలు వచ్చిన తరవాత, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బీవీఎస్సీ కోర్సుల్లో చేరడానికి నోటిఫికేషన్ వెలువడుతుంది.

వెబ్‌సైట్: www.tsvu.nic.in

- అప్పారెడ్డిగూడెం భీమయ్య

జేఎన్‌టీయూహెచ్ - మంథనిలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు

మంథనిలోని జేఎన్‌టీయూహెచ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది. మైనింగ్ / మెకానికల్ ఇంజనీరింగ్, ఎంబీఏ, ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. ఎంటెక్, ఎంబీఏ / ఎమ్మెస్సీకి తోడు నెట్ / స్లెట్ / పీహెచ్‌డీ అర్హతలు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు రూ.1000. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.500. దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబరు 7 సాయంత్రం 5 గంటలలోపు నిర్దేశిత ఈమెయిల్‌కు పంపాలి.

★ వెబ్‌సైట్: jntuhcem.ac.in
★ ఈమెయిల్: cem@jntuh.ac.in

ఆయిల్ ఇండియాలో పోస్టులు

అసోంలోని ఆయిల్ ఇండియా లిమిటెడ్ గ్రేడ్ ఎ, బి, సి పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. డ్రిల్లింగ్, ఇంటర్న్ ఆడిట్, పాథాలజీ, ఆర్థోపెడిక్ సర్జన్, రేడియాలజీ, ఎలక్ట్రికల్, హెచ్‌ఆర్ విభాగాల్లో మొత్తం 54 ఖాళీలు ఉన్నాయి. సూపరింటెండింగ్ ఇంజనీర్, మేనేజర్, సూపరింటెండింగ్ మెడికల్ ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్, ఫిజియోథెరపిస్ట్, కాన్ఫిడెంటల్ సెక్రటరీ పోస్టులను అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ డిగ్రీ, పీజీ, ఎంబీఏ, సీఏ / ఐసీడబ్ల్యూఏ, ఎండీ / ఎంఎస్ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్ / టాస్క్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ విధానంలో అక్టోబరు 30లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

★ వెబ్‌సైట్: https://www.oilindia.com/

ఎన్‌ఎల్‌సీ ఇండియాలో అప్రెంటిస్

ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ 550 అప్రెంటిస్ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లు 250 కాగా, టెక్నిషియన్(డిప్లొమా) అప్రెంటిస్‌లు 300. ఇంజనీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులైనవారు గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌కు అర్హులు. డిప్లొమా పాస్ అయినవారు టెక్నిషియన్ అప్రెంటిస్‌షిప్‌నకు అర్హులు. అప్రెంటిస్‌షిప్ నిబంధనల ప్రకారం వయోపరిమితి ఉంటుంది. శిక్షణ కాలం ఏడాది. ఎంపిక ప్రక్రియలో భాగంగా మార్కుల ప్రకారం అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారు. అభ్యర్థులకు రిజిస్టర్ ఈమెయిల్ ఐడీ ఉండాలి. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ అక్టోబరు 15 నుంచి నవంబరు 10 వరకు అందుబాటులో ఉంటుంది.

★ వెబ్‌సైట్: https://www.nlcindia.com/

జోసా నియమ నిబంధనలు



- ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ అలాగే ప్రభుత్వ నిధులతో నడుస్తున్న మరి కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరేందుకు అర్హత సాధించిన విద్యార్థులందరూ సీటు కోసం 'జోసా (జాయింట్ సీటు ఆలకేషన్ అథారిటీ) - 2020' ప్రక్రియలో పాల్గొనాల్సి ఉంటుంది. జండర్, స్టేట్ కోడ్ వంటి సాధారణ అంశాలను మళ్ళీ కన్‌ఫర్మ్ చేయడం ద్వారా విద్యార్థులు చాలా సులువుగా ఈ ప్రక్రియలో చేరవచ్చు.
- మొదటి రౌండ్‌లో సీటు అలాట్ కాగానే అందుకు ఆమోదం తెలపాలి. అలా చేస్తేనే, తుది రౌండ్ వరకు కొనసాగే అర్హత లభిస్తుంది. నిర్దేశిత లింక్ http://josaa.nic.in ద్వారా ఫీజు చెల్లించాలి. అదేవిధంగా అడిగిన డాక్యుమెంట్లను కూడా వెంటనే అప్‌లోడ్ చేయాలి. తద్వారా మొదటి రౌండ్‌లో కేటాయించిన సీటుకు ఆమోదం తెలియజేయాలి. అదే తదుపరి రౌండ్లలో పాల్గొనేందుకు అర్హతను కల్పిస్తుంది.
- అవసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసేందుకు, ఫిర్యాదులపై స్పందన, వెరిఫికేషన్‌కు ఇచ్చే గడువు స్పష్టంగా ఉంటుంది. ఆ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాలి. అనూహ్య పరిస్థితులను ఎదుర్కొనేందుకు సదా సిద్ధంగా ఉండాలి. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేందుకు లింక్‌ను తరచూ వెరిఫై చేస్తుండటం ఒక్కటే మార్గం.
- రెండో రౌండ్ నుంచి అయిదో రౌండ్ వరకు ఎప్పుడైనా సరే, సీటు కేటాయింపు ప్రక్రియ నుంచి విద్యార్థి తప్పుకోవచ్చు. నవంబర్ 6 తరవాత ప్రాసెస్ నుంచి తప్పుకొనే వీలు ఉండదు.
- ఐఐటీలో చేరేందుకు ఆరో రౌండ్‌లో తొలిసారి సీటు పొందిన విద్యార్థులకు మాత్రం డాక్యుమెంట్ వెరిఫికేషన్, ఫీజు చెల్లింపు వంటివి చేరే సమయంలో ఉంటాయి.
- అదే ఎన్ఐటీ తదితర సంస్థల్లో చేరబోయే విద్యార్థులు ఆరో రౌండ్ పూర్తి కాగానే భౌతికంగా సదరు ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్ళి చేరాల్సి ఉంటుంది. అయితే అప్పటి పరిస్థితులు అనుకూలంగా లేకుంటే, ఆన్‌లైన్‌లోనే ప్రక్రియను ముగించే అవకాశం ఉంటుంది.
- ఐఐటీ సహా జోసా ప్రక్రియలో పాల్గొనే వివిధ సంస్థల అకడమిక్ వివరాలన్నీ వెబ్‌సైట్‌లో లభిస్తాయి.
- కంప్యూటర్ సేవల బ్రేక్‌డౌన్ వంటి అవాంతరాలు తమ దృష్టికి రాగానే వాటిని సరిదిద్దే ప్రయత్నానికి జోసా కమిటీ పూనుకుంటుంది.

ఆర్మీ పబ్లిక్ స్కూల్స్‌లో టీచింగ్ పోస్టులు

సికింద్రాబాద్‌లోని ఆర్‌కెపురం, బొల్లారం, హైదరాబాద్‌లోని గోల్కొండ సహా దేశవ్యాప్తంగా ఉన్న 137 ఆర్మీ పబ్లిక్ స్కూల్స్‌లో టీచింగ్ పోస్టుల భర్తీకి నిర్వహించే 'ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ - 2020' ప్రకటన వెలువడింది. సుమారు 8000 టీజీటీ, పీజీటీ, పీఆర్‌టీ పోస్టులకు సంబంధించిన ఈ పరీక్షను ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహిస్తోంది.

ఆర్మీ స్కూల్‌లో టీచింగ్ పోస్టుల్లో చేరేందుకు ఉద్దేశించిన ఎంపిక విధానంలో తొలి పరీక్ష ఇది. ఈ పరీక్ష పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలో జరుగుతుంది. నవంబరు 21, 22 తేదీల్లో ఈ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. ఇందులో అర్హత సాధించిన అభ్యర్థులకు స్కోర్ కార్డు ఇస్తారు. దానితో ఎంపిక ప్రక్రియ తదుపరి దశల్లో పాల్గొనవచ్చు. అంతే తప్ప కేవలం ఈ స్కోర్ కార్డుతో ఉద్యోగానికి అర్హులు కారు. ఈ స్కోర్ కార్డు కాలపరిమితి మూడేళ్లు. ఎంపిక ప్రక్రియలో మరో రెండు దశలు ఉంటాయి. రెండో దశ ఇంటర్వ్యూ. ప్రాంతీయంగా ఆయా పాఠశాలలు స్థానిక దినపత్రికల్లో ఖాళీలకు సంబంధించిన ప్రకటనలు ఇస్తాయి. ఇది క్లస్టర్ పద్ధతిలో కూడా ఉండవచ్చు. కొన్ని పాఠశాలలను కలిపి ఒక క్లస్టర్‌గా గుర్తిస్తారు. మూడో దశలో ప్రత్యేకించి లాంగ్వేజ్ టీచర్ల కోసం వారి నైపుణ్యాలను అలాగే కంప్యూటర్ ప్రొఫెషియెన్సీని తెలుసుకునేందుకు వేర్వేరు టెస్ట్‌లు ఉంటాయి. లాంగ్వేజ్ నైపుణ్యాలను పరీక్షించేందుకు చెరి 15 మార్కులకు గాను కాంప్రహెన్షన్, ఎస్సే టెస్ట్‌లను నిర్వహిస్తారు. అవసరం అనుకుంటే కంప్యూటర్ ప్రొఫెషియెన్సీ టెస్ట్‌లను కూడా నిర్వహించవచ్చు. బోర్డు/స్కూల్ మేనేజ్‌మెంట్ నిబంధనలకు లోబడి రెండు, మూడు దశలు జరుగుతాయి.

అర్హత

సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, పీజీతోపాటు బీఈడీ / రెండేళ్ల డిప్లొమా ఉత్తీర్ణత. సీటెట్ / ఆయా రాష్ట్రాల టెట్‌లో అర్హత సాధించి ఉండాలి. అభ్యర్థుల వయసు 40 ఏళ్లకు మించకూడదు. అయిదేళ్ల టీచింగ్ అనుభవం ఉన్నవారికి గరిష్ఠ వయోపరిమితి 57 ఏళ్లు.

స్క్రీనింగ్ టెస్ట్

- పీజీటీ / టీజీటీ పోస్టులకు సంబంధించిన ప్రశ్నపత్రం పార్ట్-ఎ, పార్ట్-బిగా ఉంటుంది.
- పార్ట్-ఎలో జనరల్ అవేర్‌నెస్, మెంటల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ కాంప్రిహెన్షన్, ఎడ్యుకేషనల్ కాన్సెప్ట్, మెథడాలజీ, ఇన్‌క్ల్యూజివ్ ఎడ్యుకేషన్, ఐటీ అంశాల నుంచి 90 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి. 180 నిమిషాల్లో పూర్తి చేయాలి.
- పార్ట్-బిలో సంబంధిత సబ్జెక్ట్ నుంచి 90 ప్రశ్నలు అడుగుతారు. 90 నిమిషాల్లో ఈ విభాగాన్ని పూర్తి చేయాలి.
- పీఆర్‌టీ పోస్టుకు సంబంధించిన ప్రశ్నప్రతం 90 మార్కులకు ఉంటుంది. పరీక్ష సమయం 90 నిమిషాలు. జనరల్ అవేర్‌నెస్, మెంటల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ కాంప్రిహెన్షన్, ఎడ్యుకేషన్ కాన్సెప్ట్స్, మెథడాలజీ, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, ఐటీ అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు.

సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
- చివరి తేదీ: అక్టోబరు 20
- ఫీజు: రూ.500
- తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ.
- వెబ్‌సైట్: http://apscsb.in/College/Index_New.aspx

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం 6-10-2020

విద్య, ఉద్యోగ సమాచారం

ఆర్‌యూ పీజీసెట్ 2020

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీ... 2020 విద్యాసంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఆర్‌యూ పీజీసెట్ 2020)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

» రాయలసీమ యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్–2020
» **ఎంపిక విధానం:** ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 12.10.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 26.10.2020
» **వెబ్‌సైట్:** http://rudoa.in/

ఎంఏఎన్ఐటీలో పీహెచ్‌డీ

భోపాల్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఏఎన్ఐటీ)... 2020–21 విద్యా సంవత్సరానికి పీహెచ్‌డీలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» పుల్‌టైం పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్–2021
» **విభాగాలు:** సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెటీరియల్స్ అండ్ మెటలర్జికల్, కెమికల్ ఇంజనీరింగ్ తదితరాలు.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో కనీసం 65 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, గేట్, నెట్, క్యాట్ అర్హత ఉండాలి.
» **ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 29.10.2020
» **వెబ్‌సైట్:** http://www.manit.ac.in/

టీఎస్ఎంఎస్‌సీలో యూపీఎస్సీ సీశాట్ కోచింగ్

హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ (టీఎస్ఎంఎస్‌సీ)... యూపీఎస్సీ సీశాట్ -2021కు ఉచిత కోచింగ్ కోసం మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

యూపీఎస్సీ సీశాట్ 2021 ఉచిత కోచింగ్
» **అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **స్క్రీనింగ్ టెస్ట్ తేది:** 23.10.2020
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 15.10.2020
» **వెబ్‌సైట్:** http://tmreis.telangana.gov.in/home

ఉద్యోగాలు

టీబీ కంట్రోల్ ఆఫీస్, శ్రీకాకుళంలో ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన శ్రీకాకుళం జిల్లా టీబీ కంట్రోల్ కార్యాలయం ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
» **పోస్టుల వివరాలు:** సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్, ట్యూబర్‌క్యులాసిస్ హెల్త్ విజిటర్, ఎస్‌టీఈపీ ల్యాబ్ టెక్నీషియన్, టీబీ హెచ్ఐవీ సూపర్‌వైజర్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, డిప్లొమా, గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, సంబంధిత స్పెషలైజేషన్‌లో సర్టిఫికెట్ కోర్సు, అనుభవం ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. » **దరఖాస్తులకు చివరి తేది:** 09.10.2020
» **వెబ్‌సైట్:** https://srikakulam.ap.gov.in/

ఐకార్-డీవోజీఆర్‌లో యంగ్ ప్రొఫెషనల్ పోస్టులు

పుణెలోని ఐకార్– డైరెక్టరేట్ ఆఫ్ ఆనియన్ అండ్ గార్లిక్ రీసెర్చ్(డీవోజీఆర్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
» **పోస్టుల వివరాలు:** యంగ్ ప్రొఫెషనల్1, 2
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టులో బీఎస్సీ, ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, కంప్యూటర్ అప్లికేషన్స్ నాలెడ్జ్ ఉండాలి.
» **వయసు:** 21–45 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** recruitment.dogr@icar.gov.in
» **దరఖాస్తులకు చివరి తేది:** 12.10.2020
» **వెబ్‌సైట్:** https://dogr.icar.gov.in/

ఐఐటీ రూర్కీలో ప్రాజెక్ట్ అసోసియేట్

రూర్కీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసోసియేట్ టెక్నికల్ సపోర్ట్–02, ప్రాజెక్ట్ అసోసియేట్ ప్రొడక్షన్ అసిస్టెంట్–02.
» **అర్హత:** ఎంసీఏ, ఎమ్మెస్సీ (ఎలక్ట్రానిక్స్ మీడియా) ఉత్తీర్ణత, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, సంబంధిత పని అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 14.10.2020
» **వెబ్‌సైట్:** www.iitr.ac.in

టీహెచ్ఎస్‌టీఐలో క్లినికల్ స్టాఫ్

ఫరిదాబాద్‌లోని ట్రాన్స్‌లేషన్ హెల్త్‌సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (టీహెచ్ఎస్‌టీఐ)... పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
» **పోస్టుల వివరాలు:** సీనియర్ రెసిడెంట్–03, జూనియర్ రెసిడెంట్–01, డేటా ఎంట్రీ ఆపరేటర్–01, స్టడీ నర్స్–01.
» **అర్హత:** పోస్టును అనుసరించి డిప్లొమా(జీఎన్ఎం)/బీఎస్సీ (నర్సింగ్), గ్రాడ్యుయేషన్, ఎంబీబీఎస్, ఎండీ/డీఎన్‌బీ/డీజీవో ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 13.10.2020
» **వెబ్‌సైట్:** https://thsti.in/ethsti/ethsti.php

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్

ఎకనామిక్ గ్రోత్.. సోషల్ డెవలప్‌మెంట్.. వీటిపై ఎంతోకాలంగా చర్చ! ఆర్థిక వృద్ధిని పక్కనపెడితే.. సామాజిక ప్రగతిని సుసాధ్యం చేసేందుకు ఇటీవల కాలంలో వెలుగులోకి వస్తున్న మార్గాలు..సోషల్ స్టార్టప్స్! ప్రజల కనీస అవసరాలుగా భావించే.. విద్య, వైద్యం, ఆహారం వంటివి అందరికీ అందేలా దోహదం చేసేవే.. సోషల్ స్టార్టప్స్!! మరోవైపు.. దేశంలోని యువత సోషల్ స్టార్టప్స్‌వైపు ఆసక్తి చూపుతోంది. సామాజిక ప్రగతిలో పాల్పంచుకోవాలనే తపనతోపాటు ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారాలనే ఆలోచనతో ఈ స్టార్టప్స్ దిశగా అడుగులు వేస్తోంది. వీరి ఆసక్తికి అనుగుణంగా ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహం లభిస్తోంది. ఈ నేపథ్యంలో.. సోషల్ స్టార్టప్స్.. సదరు స్టార్టప్స్‌కు లభిస్తున్న ప్రోత్సాహకాలు..ఇంక్యుబేషన్ సదుపాయాల గురించి తెలుసుకుందాం...

సామాజిక ప్రగతికి.. సోషల్ స్టార్టప్స్!

- అగ్రిటెక్, మెడ్‌టెక్, ఎడ్యుటెక్, ఫిన్‌టెక్ స్టార్టప్స్‌కు ఆదరణ
- విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో అవసరాలకు తోడ్పాటు
- టెక్నాలజీ ఆధారిత స్టార్టప్స్‌వైపు మొగ్గు చూపుతున్న యువత

మెడ్ టెక్/హెల్త్ టెక్ స్టార్టప్స్

ప్రస్తుత కోవిడ్ పరిస్థితుల్లో మెడ్ టెక్/హెల్త్ టెక్ స్టార్టప్స్‌కు ప్రాధాన్యం పెరిగింది. సాధారణ రోగాలకు, చిన్నపాటి ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ఆన్‌లైన్‌లోనే వైద్య సదుపాయం, సలహాలు, చికిత్స, డయాగ్నస్టిక్ పరీక్షలు వంటి సదుపాయాలు అందించే విధంగా మెడ్‌టెక్/హెల్త్‌టెక్ స్టార్టప్స్ సేవలందిస్తున్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్–ప్రధానమంత్రి జన్ ఆరోగ్యయోజన పథకంలో భాగంగా లక్షల మందికి వైద్యం అందించాలని నిర్ణయించింది. ఇది కూడా మెడ్‌టెక్/హెల్త్‌టెక్ స్టార్టప్స్ ఏర్పాటుకు దోహదం చేస్తోంది. వీటికి మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా పథకాల్లో భాగంగా ప్రోత్సాహకాలు లభిస్తున్నాయి. నాస్‌కామ్ అంచనా ప్రకారం–చిన్న, మధ్య, భారీ తరహా అన్నీ కలిపి దాదాపు ఎనిమిది వేల స్టార్టప్స్ సేవలందిస్తున్నాయి. వీటి మార్కెట్ విలువ 2022 నాటికి 372 బిలియన్ డాలర్లకు చేరుకోనుందని అంచనా. సదరు స్టార్టప్‌ను బట్టి ఒక్కో స్టార్టప్‌లో కనిష్టంగా 12 మంది నుంచి గరిష్టంగా 200 మందికి ఉపాధి లభిస్తోంది.

అగ్రిటెక్.. శరవేగంగా

సోషల్ స్టార్టప్స్ పరంగా శరవేగంగా వృద్ధి చెందుతున్న మరో విభాగం.. అగ్రిటెక్ స్టార్టప్స్! రైతులు ఆధునిక టెక్నాలజీతో ప్రయోజనం పొందేలా యువత అగ్రిటెక్ స్టార్టప్స్‌కు శ్రీకారం చుడుతోంది. వాస్తవానికి గత మూడేళ్ల నుంచే అగ్రి స్టార్టప్స్ దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ.. ఇటీవల కాలంలో వీటి సంఖ్య మూడింతలు పెరిగినట్లు అంచనా. నాస్‌కామ్, ఫిక్కీ, అసోచామ్ వంటి సంస్థల అంచనాల ప్రకారం– ప్రస్తుతం దేశంలో ఆరు వందలకు పైగా అగ్రిటెక్ స్టార్టప్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. రైతులకు విత్తనాల నుంచి మార్కెటింగ్ వరకూ.. పలు దశల్లో సేవలందిస్తున్నాయి. ప్రపంచంలో ప్రతి తొమ్మిది అగ్రిటెక్ స్టార్టప్స్‌లో ఒకటి భారత్‌లోనే ఉందనే గణాంకాలు వీటికి పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా చెప్పొచ్చు. ఈ అగ్రి టెక్ స్టార్టప్స్‌కు ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సంస్థల నుంచి ఆర్థిక తోడ్పాటు అందుతోంది. ఏంజెల్ ఫండింగ్, సీడ్ ఫండింగ్ సంస్థల నుంచి సైతం నిధులు సమకూరుతుండటం విశేషం.

ఎడ్‌టెక్ స్టార్టప్స్

కోవిడ్ కారణంగా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న రంగం.. ఎడ్యుకేషన్! విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు, కోచింగ్‌లకు వెళ్లలేని పరిస్థితి. అప్లికేషన్ నుంచి అడ్మిషన్ ఖరారు వరకూ... అంతా ఆన్‌లైన్‌లోనే సాగుతున్న వైనం. ఇలాంటి పరిస్థితుల్లో ఎడ్‌టెక్ స్టార్టప్స్ విద్యార్థులకు ఆదరవుగా నిలుస్తున్నాయి. ప్రీ ప్రైమరీ నుంచి 10+2, ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి కోర్సుల ప్రవేశ పరీక్షల వరకూ.. ఆయా విద్యార్థులకు అవసరమైన సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే అందిస్తున్న ఎడ్‌టెక్ స్టార్టప్స్‌కు మంచి ఆదరణ లభిస్తోంది.

- ఎడ్‌టెక్ స్టార్టప్స్ మార్కెట్ విలువ 2021 నాటికి 1.96 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ రంగం ఏటేటా విస్తరిస్తుండటమే ఇందుకు కారణం. గతేడాది కాలంగా ఎడ్‌టెక్ స్టార్టప్స్ సంఖ్య భారీగా పెరిగింది. 2020–21 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దాదాపు 60 శాతం మేర వృద్ధి నమోదు చేసుకోవడమే ఎడ్‌టెక్ స్టార్టప్స్‌కు పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా చెప్పొచ్చు.
- మరోవైపు.. నూతన విద్యా విధానంలో డిజిటల్ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం ఎడ్‌టెక్ స్టార్టప్స్‌కు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఎనిమిది వందలకుపైగా ఎడ్‌టెక్ స్టార్టప్స్ తమ కార్యకలాపాలు నిర్వహిస్తుండగా... వాటి ద్వారా వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తోంది.

సోషల్ స్టార్టప్స్.. ముఖ్యాంశాలు

- దేశంలో స్టార్టప్స్‌లో నలభై శాతం మేరకు సోషల్ స్టార్టప్స్
- దేశవ్యాప్తంగా ఆరు వందలకుపైగా అగ్రిటెక్ స్టార్టప్స్.
- ఎడ్‌టెక్‌లో 800, మెడ్‌టెక్‌లో 8వేలు, ఫిన్‌టెక్‌లో 3వందలకుపైగా స్టార్టప్స్.
- సోషల్ స్టార్టప్స్‌కు ఊతమిచ్చేలా ప్రభుత్వాల ప్రోత్సాహకాలు.
- ఇంప్రింట్ పథకంలో భాగంగా సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు పెద్దపీట.
- గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్–2020లో టాప్–50 జాబితాలో నిలిచిన భారత్

ఫిన్‌టెక్..స్కోప్

ప్రజలకు ఆర్థిక, బ్యాంకింగ్ సేవలకు సంబంధించి ఆన్‌లైన్ సేవలందిస్తున్న ఫిన్‌టెక్ స్టార్టప్స్‌కు కూడా ఆదరణ పెరుగుతోంది. సీఐఐ, నాస్‌కామ్ వంటి సంస్థల సర్వేల ప్రకారం–ప్రస్తుతం దేశంలో ప్రధానంగా 300 వరకు ఫిన్‌టెక్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వీటిద్వారా ఫైనాన్స్ సేవలు, క్రెడిట్ కార్డ్ పేమెంట్స్, లోన్ అప్రూవల్స్, బీమా ప్రీమియం చెల్లింపులు, ఈ-కామర్స్ వెబ్‌సైట్ ద్వారా కొనుగోళ్ల చెల్లింపులు వంటివన్నీ మొబైల్ ఆధారంగా చేసేలా టెక్నాలజీ అందుబాటులోకి వస్తోంది. ఇలా రోజురోజుకూ విస్తరిస్తూ ఆదరణ పొందుతున్న ఫిన్‌టెక్ సంస్థలు.. వేల సంఖ్యలో ఉద్యోగాలకు వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొంటున్నారు.

వేల సంఖ్యలో కొలువులు

సోషల్ స్టార్టప్స్ ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ప్రస్తుతం పది వేలకుపైగా స్టార్టప్ సంస్థలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఒక్కో స్టార్టప్‌లో సగటున 50 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయి. అధిక శాతం టెక్నికల్ డొమైన్స్‌లోనే జాబ్స్ ఉంటున్నాయి. ఈ స్టార్టప్స్ అన్నీ టెక్నాలజీ ఆధారంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ.. సంబంధిత సాంకేతిక నైపుణ్యాలున్న వారిని నియమించుకోవడమే ఇందుకు కారణంగా చెప్పొచ్చు!

స్టార్టప్స్‌కు ప్రోత్సాహకాలు

సోషల్ స్టార్టప్స్ సంస్కృతి విస్తృతం అవుతుండటం.. వీటికి లభిస్తున్న ఆదరణ..సామాజిక అభివృద్ధికి ఇవి దోహదపడుతున్న వైనాన్ని పరిగణనలోకి తీసుకొని.. ప్రభుత్వాలు వీటి ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. ముఖ్యంగా మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి ప్రత్యేక పథకాల ద్వారా స్టార్టప్‌లకు ఆర్థికంగా సహకరించే ప్రయత్నం చేస్తున్నాయి.

ఏంజెల్ ఇన్వెస్టర్స్

సామాజిక ప్రగతిలో కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో స్టార్టప్‌లకు ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల నుంచి కూడా పలు రకాలుగా తోడ్పాటు లభిస్తోంది. సదరు స్టార్టప్ ఉద్దేశం, వాటి కార్యకలాపాల తీరు, లభిస్తున్న ఆదరణను పరిగణనలోకి తీసుకొని.. పలు ఏంజెల్ ఇన్వెస్టర్స్ నిధులు సమకూరుస్తున్నారు. ఇందుకోసం ఏంజెల్ ఫండింగ్ సంస్థలు ఉమ్మడి వేదికగా పోటీలు నిర్వహించి.. స్టార్టప్ ఐడియాలు నచ్చితే.. వాటికి నిధులు అందిస్తున్నాయి. ఏంజెల్ ఇన్వెస్టర్లు.. స్టార్టప్స్ మరింత వృద్ధి చెందేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ.. యువతకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.

ఇంక్యుబేషన్ సదుపాయాలు

- స్టార్టప్ ఐడియా కార్యరూపం దాల్చాలంటే.. దానికి ముందు ఎంతో కసరత్తు అవసరం. స్టార్టప్‌కు సంబంధించిన ఆలోచన నుంచి అమలు వరకూ.. చేదోడు వాదోడుగా ఉంటూ.. ప్రొడక్ట్ మార్కెట్లోకి అడుగుపెట్టే విధంగా ప్రస్తుతం ఇంక్యుబేషన్ సెంటర్ల సదుపాయం సైతం అందుబాటులోకి వచ్చింది. స్టార్టప్ ఔత్సాహికులు మంచి ఐడియాతో సదరు ఇంక్యుబేషన్ సెంటర్‌ను సంప్రదిస్తే.. అక్కడ ఉండే ఆయా రంగాల నిపుణులు.. ఆచరణ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు,సూచనలు, ఇతర తోడ్పాటు అందిస్తున్నారు.
- స్టార్టప్ ఆలోచనకు కార్యరూపం ఇచ్చేందుకు సహకరించే ఇంక్యుబేషన్ సెంటర్లు తెలుగు రాష్ట్రాల్లోనూ అందుబాటులోకి వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ పేరుతో ప్రత్యేకంగా ఇంక్యుబేషన్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. అదే విధంగా తెలంగాణలో టీ–హబ్, వీ–హబ్ వంటి సంస్థలు ఉన్నాయి.
- సోషల్ స్టార్టప్స్‌ను ప్రోత్సహించేందుకు ఇండియా ఇన్‌క్లూజివ్ ఇన్నోవేషన్ ఫండ్ పేరుతో ఎంఎస్ఎంఈ శాఖ ప్రత్యేక పథకాన్ని సైతం ప్రారంభించింది.

ఇన్నోవేషన్ సెల్స్

- స్టార్టప్స్‌కు యూనివర్సిటీలు, అకడమిక్ ఇన్‌స్టిట్యూట్‌ల స్థాయిలోనూ ఇంక్యుబేషన్ సదుపాయం లభిస్తోంది. ముఖ్యంగా అటల్ ఇన్నోవేషన్ మిషన్ పథకంలో భాగంగా.. ఐఐటీలు, ఐఐఎంలు, ఎంపిక చేసిన రాష్ట్ర స్థాయి యూనివర్సిటీలు, సెంట్రల్ యూనివర్సిటీలు, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఇంక్యుబేషన్ అండ్ ఇన్నోవేషన్ సెల్స్‌ను రంగాల వారీగా ఏర్పాటు చేసి.. స్టార్టప్స్‌కు తోడ్పాటు అందిస్తున్నారు.
- తెలుగు రాష్ట్రాల్లో 30కిపైగా ఇంక్యుబేషన్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్లను పలు ఇన్‌స్టిట్యూట్‌ల పరిధిలో ఏర్పాటు చేశారు. ఏపీలో.. నాలుగు టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్లు స్టార్టప్‌లకు చేయూతనందిస్తున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కాకినాడల్లో ఇంక్యుబేషన్ సెంటర్లు నెలకొల్పారు.
- స్టార్టప్స్‌కు చేయూతనందించేందుకు నాస్‌కామ్, ఫిక్కీ వంటి సంస్థలు కూడా చర్యలు తీసుకుంటున్నాయి. నాస్‌కామ్.. టెన్ థౌజెండ్ స్టార్టప్ ఇనీషియేటివ్, ఫిక్కీ ఏటా నిర్వహించే స్టార్టప్ సమ్మిట్‌లను వీటికి ఉదాహరణలుగా పేర్కొనొచ్చు.

ఆసక్తి పెరుగుతోంది

సోషల్ స్టార్టప్స్‌పై విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో టెక్నాలజీ ఆధారిత స్టార్టప్స్ ద్వారా సోషల్ డెవలప్‌మెంట్ టూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నారు. కోవిడ్–19 సమయంలో విద్యార్థులు టెక్నాలజీ ఆధారిత పరికరాలను రూపొందించారు. ఇవి ఎంతో ఆదరణ పొందాయి. ఇది ఒక విధంగా వైద్య రంగానికి ఉపయోగపడే అంశం. అదే విధంగా ఇతర విభాగాల్లోనూ స్టార్టప్ కల్చర్, ఎకో సిస్టమ్ వృద్ధి చెందుతోంది. ఇప్పటికీ ఎక్కువ మంది బీటుబీ, బీటుసీ విభాగాల్లోనే స్టార్టప్స్ ఏర్పాటు వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ సోషల్ స్టార్టప్స్ దిశగా కృషి చేస్తే.. సమాజంలో గుర్తింపుతోపాటు సామాజిక అభివృద్ధికి దోహదపడుతున్నామనే సంతృప్తి లభిస్తుంది.

–వైభవ్ కుమార్,హెడ్, ఈ–సెల్, ఐఐటీ–హైదరాబాద్

ఐటీ కొలువుకు ఆహ్వానం!

టీసీఎస్ ఎన్‌క్యూటీ నోటిఫికేషన్ విడుదల ● ప్రతిభ చూపితే ఫ్రెషర్‌గానే ఉద్యోగం సొంతం

ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్).. నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్(టీసీఎస్ ఎన్‌క్యూటీ) నిర్వహిస్తోంది. ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి..ఉద్యోగ అవకాశం కల్పిస్తుంది! 2018 నుంచి సంస్థ ఈ పరీక్షను నిర్వహిస్తూ వస్తోంది. ఐటీ కొలువు కోరుకునే ఫ్రెషర్స్‌కు ఇదొక చక్కటి అవకాశం. 2021లో టీసీఎస్ సంస్థ క్యాంపస్ హైరింగ్ చేపట్టనుంది. అందులో పాల్గొనాలనుకునే అభ్యర్థులు తప్పనిసరిగా టీసీఎస్ ఎన్‌క్యూటీలో అర్హత సాధించాల్సి ఉంటుంది. ఇటీవల టీసీఎస్ ఎన్‌క్యూటీ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో.. పూర్తి వివరాలు...

ఎవరు అర్హులు

- రెగ్యులర్ విధానంలో ఫుల్‌టైం బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్/ఎమ్మెస్సీ/ఎంసీఏ వంటి కోర్సులు 2021లో పూర్తిచేయబోతున్న వారు టీసీఎస్ ఎన్‌క్యూటీకి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఇంజనీరింగ్ అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.
- పదోతరగతి, ఇంటర్/డిప్లొమా, అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ అన్నింటా కనీసం 60శాతం మార్కులు లేదా 6సీజీపీఏ తప్పనిసరిగా సాధించి ఉండాలి.
- **బ్యాక్‌లాగ్:** ఒకటి కంటే ఎక్కువ బ్యాక్‌లాగ్ ఉండరాదు. అది కూడా నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాల్సి ఉంటుంది.
- అభ్యర్థులు తమ విద్యాభ్యాసం మొత్తమ్మీద రెండేళ్లకు మించి గ్యాప్ ఉండరాదు. ఒక వేళ రెండేళ్ల కంటే ఎక్కువ గ్యాప్ ఉంటే అందుకు సరైన కారణాలు చూపించాల్సి ఉంటుంది.
- **వయసు :** అభ్యర్థుల వయసు 28 ఏళ్ల లోపు ఉండాలి.

నోటిఫికేషన్

పరీక్షా విధానం

- అభ్యర్థులు ఇంటి నుంచే పరీక్షను రాసే వెసులుబాటు కల్పించారు. ఒకే వేళ అభ్యర్థికి పరీక్ష రాయడానికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో లేకుంటే.. దగ్గరలోని టీసీఎస్ అయాన్ సెంటర్లలో పరీక్షను రాయొచ్చు.
- ఎన్‌క్యూటీలో ఐదు విభాగాల నుంచి 92 ప్రశ్నలు వస్తాయి. విభాగాల వారీగా ప్రశ్నలకు సమయాన్ని కేటాయిస్తారు. మొత్తం పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు. దీనికి సంబంధించిన నమూన పరీక్ష టీసీఎస్ పోర్టల్ అందుబాటులో ఉంది. వెర్బల్ ఎబిలిటీ నుంచి 24 ప్రశ్నలు 30 నిమిషాల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. అలాగే రీజనింగ్ ఎబిలిటీ నుంచి 30 ప్రశ్నలు 50 నిమిషాల్లో; న్యూమరికల్ ఎబిలిటీపై 26 ప్రశ్నలు 40 నిమిషాల్లో; ప్రోగ్రామింగ్ లాజిక్ నుంచి 10 ప్రశ్నలు 15 నిమిషాల్లో; కోడింగ్ నుంచి 2 ప్రశ్నలు 45 నిమిషాల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ

- ఈ పరీక్షలో సాధించిన స్కోర్ కాలపరిమితి రెండేళ్లు ఉంటుంది. ఎంట్రీ లెవల్ జాబ్స్‌కు కంపెనీలు ఆశించే కాగ్నిటివ్ ఎబిలిటీస్‌ను ఎన్‌క్యూటీ ద్వారా పరీక్షిస్తారు.
- టీసీఎస్ ఎన్‌క్యూటీలో మంచి స్కోర్ సాధించిన వారికి టెక్నికల్ ఎక్స్‌పర్ట్, హెచ్ఆర్, మేనేజీరియల్.. ఇలా మూడు ప్యానల్స్ ఇంటర్వ్యూ నిర్వహిస్తాయి. ఇందులో ప్రతిభ చూపిన అభ్యర్థులకు మెయిల్ ద్వారా ఉద్యోగ ఎంపిక సంబంధించిన సమాచారాన్ని అందిస్తారు.
- ఈ పరీక్ష స్కోర్‌ను టీసీఎస్‌తోపాటు ఇతర సంస్థలు కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.

దరఖాస్తు

- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ముందుగా టీసీఎస్ ఎన్‌క్యూటీ పోర్టల్‌లో లాగిన్ అయి.. అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసుకోవాలి. అనంతరం టీసీఎస్ నెక్స్‌స్టెప్ పోర్టల్‌లో అప్లై డ్రైవ్‌లోకి వెళ్లాలి. అందులో ఐడీపై క్లిక్ చేసి.. ఇతర వివరాలతోపాటు ఎన్‌క్యూటీ ఐడీ నంబర్‌ను ఎంటర్ చేయాలి.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తులకు చివరి తేది:** 17.10.2020
- **దరఖాస్తు ఫీజు:** ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే వారు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.
- **ఎన్‌క్యూటీ పరీక్షతేదీ :** 24/25/26 అక్టోబర్ 2020
- **వెబ్‌సైట్:** https://www.tata.com/careers/jobs/tcs-future-forward-careers-nqt

ఆర్‌ఆర్‌బీ–2020 ప్రత్యేకం
✦ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ పరీక్షల సిలబస్ ✦ స్టడీ మెటీరియల్ ✦ మోడల్ పేపర్స్ ✦ ప్రీవియస్ పేపర్స్ ✦ జనరల్ నాలెడ్జ్ ఆన్‌లైన్ టెస్టులు ✦ కరెంట్ అఫైర్స్ ✦ గైడెన్స్ మొదలైనవి.
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

» అందుబాటులోకి వర్చువల్ ఇంటర్న్‌షిప్ విధానం
» టెక్నికల్ విద్యార్థులకు వరం అంటున్న నిపుణులు
» ఆన్‌లైన్ సమస్యలు అధిగమిస్తేనే విజయం

వర్చ్యువల్ ఇంటర్న్‌షిప్స్

కోర్సులో భాగంగా ఇంటర్న్‌షిప్ పూర్తిచేయాలి. కరోనా కారణంగా ప్రస్తుతం ప్రత్యక్షంగా కంపెనీకి వెళ్లి ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం దక్కడం లేదు. మరి ఇంటర్న్‌షిప్ పూర్తిచేయడం ఎలా?! నేటి డిజిటల్ టెక్నాలజీ యుగంలో భౌగోళిక స్థానంతో సంబంధం లేకుండా.. ఎక్కడి నుంచైనా పనిచేసే అవకాశం ఉంది. అందులో భాగమే వర్చువల్ లేదా రిమోట్ ఇంటర్న్‌షిప్ విధానం. అంటే.. యూనివర్సిటీ లేదా కాలేజీలో చదువుతున్న విద్యార్థి తాను ఉన్నచోట నుంచే దేశంలోని వేరే ప్రాంతాలు లేదా విదేశాల్లో ఉన్న సంస్థల్లో ఇంటర్న్‌షిప్ చేయొచ్చు. అదే వర్చువల్ ఇంటర్న్‌షిప్!! కరోనా కాలంలో వీటికి ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో.. వర్చువల్ ఇంటర్న్‌షిప్ తీరుతెన్నుల గురించి తెలుసుకుందాం..

ఇంటర్న్‌షిప్

వాస్తవానికి ఇంటర్న్‌షిప్ అంటే.. అకడమిక్ కోర్సు ద్వారా నేర్చుకున్న అంశాలను కంపెనీ వాతావరణంలో కొంత కాలం ప్రాక్టికల్‌గా నేర్చుకునేందుకు అవకాశం కల్పించడం. ఇందులో సంస్థ సిబ్బందితో ప్రత్యక్ష సంబంధాల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుంది. ఫలితంగా వాస్తవ పని వాతావరణంపై ప్రత్యక్ష అవగాహన వస్తుంది. అంతేకాకుండా సీనియర్లతో,సహచరులతో, సిబ్బందితో చర్చించి నైపుణ్యాలు పెంచుకునేందుకు వీలుంటుంది.

వర్చువల్ ఇంటర్న్‌షిప్ అంటే

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ టెక్నాలజీ రాజ్యమేలుతోంది. కోవిడ్-19 వ్యాప్తిలోనూ పలు రంగాల కంపెనీల్లో ఉత్పత్తి ఆగలేదంటే.. అందుకు ఈ డిజిటల్ టెక్నాలజీనే కారణం!! దీని ద్వారా ఎప్పటిలాగే ఉన్నచోటు నుంచి పనిచేసుకునే వెసులుబాటు సాధ్యమైంది. ఇదే డిజిటల్ టెక్నాలజీ ఆధారంగా విద్యార్థులు తామున్న చోటు నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఏ కంపెనీలో అవకాశం వచ్చినా.. వర్చువల్ విధానంలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేయొచ్చు. వర్చువల్/రిమోట్ ఇంటర్న్‌షిప్ ద్వారా ప్రాక్టికల్ నైపుణ్యాలు సొంతం చేసుకోవచ్చు. విదేశాల్లో ఇంటర్న్‌షిప్ చేయాల్సి వచ్చినా.. ఎలాంటి ఖర్చు లేకుండా.. అక్కడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. ఇంటి నుంచే ప్రముఖ కంపెనీల్లో పని చేసి అనుభవం గడించొచ్చు. వర్చువల్ ఇంటర్న్‌షిప్ ద్వారా ప్రయోజనం పొందాలంటే.. విద్యార్థులు పలు కీలకాంశాలను తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

వర్చువల్ ప్లాట్‌ఫామ్స్

రిమోట్ లేదా వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లో

స్కిల్ డవలప్‌మెంట్

కమ్యూనికేషన్ టెక్నాలజీది కీలక పాత్ర. డిజిటలైజేషన్‌తో ప్రపంచంలో ఏ మూలన ఉన్నా.. ఉన్న చోటు నుంచే పనిచేయవచ్చు. కీలకమైన ప్రాజెక్ట్ డేటాను సైతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర సహోద్యోగులతో పంచుకోవచ్చు. వాట్సప్, జూమ్, గూగుల్ మీట్ వంటి వాటిని ప్రస్తుతం వర్చువల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్స్‌గా వినియోగిస్తున్నారు. వీటి ఆధారంగా సదరు వర్చువల్ ఇంటర్న్‌షిప్ అవకాశం ఇచ్చిన కంపెనీ సీనియర్లను ఆన్‌లైన్‌లో సంప్రదిస్తూ.. రిమోట్ వర్కింగ్ విధానంలో పనిచేస్తూ.. ఇంటర్న్‌షిప్‌ను విజయవంతంగా పూర్తిచేసుకోవచ్చు.

హైస్పీడ్ నెట్, కంప్యూటర్

వర్చువల్/రిమోట్ ఇంటర్న్‌షిప్ విధానంలో సంస్థకు వెళ్లకపోయినా.. ఇరువైపుల నుంచి సంప్రదింపులు నిరంతరం జరుగుతునే ఉంటాయి. పూర్తిగా ఆన్‌లైన్‌లోనే పని చేస్తున్నందున అందుకు అనువైన ఇంటర్‌నెట్ కనెక్షన్ తప్పనిసరి. అలాగే ల్యాప్‌టాప్ లేదా డెస్క్‌టాప్ కంప్యూటర్ కూడా ఉండాలి. మీ ప్రాజెక్ట్ భాగస్వాములతో కమ్యూనికేట్ చేసేందుకు, ఆన్‌లైన్ సమావేశాల కోసం వెబ్ క్యామ్, హెడ్ ఫోన్స్ వంటివి కూడా అవసరం. ఇంటి నుంచి ఇంటర్న్‌షిప్ చేస్తున్నప్పుడు ఆన్‌లైన్‌లో విధుల నిర్వహణకు ఎలాంటి అంతరాయం రాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందే చేసుకోవాలి.

సమయ పాలన-పని విభజన

వాస్తవానికి ఇంటర్న్‌షిప్‌కు ఎక్కడ అవకాశం వచ్చిందో అక్కడికి వెళ్లి పనిచేస్తారు. దానివల్ల కుటుంబం, స్నేహితులకు దూరంగా ఉండటంతో పాటు ప్రయాణం, ఇతర వ్యయ ప్రయాసలు ఎదురవుతాయి. కానీ వర్చువల్ విధానంలో ఉన్న చోటు నుంచే పనిచేయడం ద్వారా ఆ ఇబ్బందులను అధిగమించవచ్చు. కాలేజీ చదువులు కొనసాగిస్తునే.. కుటుంబానికి, స్నేహితులకు దగ్గరగా ఉంటూనే.. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసే వెసులుబాటు ఉంటుంది. ఈ విధానంలో సమయ పాలన, సమయ విభజనను అనుసరించాలి. అంతేకాకుండా వర్చువల్ విధానంలో విద్యార్థులు.. కంపెనీలోని సీనియర్లు, సిబ్బందితో నిత్యం మాట్లాడుతూ, సందేహాలు నివృత్తి చేసుకుంటూ ఉంటేనే మెరుగైన పనితీరు కనబరచగలరు.

ఆరోగ్య జాగ్రత్తలు

వర్చువల్ ఇంటర్న్‌షిప్ చేసే సమయం అనువుగా ఉండకపోవచ్చు. ప్రధానంగా విదేశీ కంపెనీలో పనిచేసేటప్పుడు అక్కడికి, ఇక్కడికి టైమ్ జోన్స్‌లో తేడా ఉంటుంది. ఇక్కడి వాతావరణానికి అలవాటుపడిన వారు.. అక్కడి సమయానికి అనుకూలంగా పనిచేయాల్సి ఉంటుంది. దీనివల్ల నిద్ర తక్కువ కావచ్చు. మరోవైపు ఎక్కువ సమయం ఆన్‌లైన్, కంప్యూటర్‌తో పనిచేయడం వల్ల కంటి సమస్యలు, ఆరోగ్య ఇబ్బందులు తలెత్తవచ్చు. అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేయాలి.

ఆర్మీ స్కూల్ టీచర్

దేశవ్యాప్తంగా 137 ఆర్మీ స్కూళ్లలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ, టీచింగ్ స్కిల్స్ ఆధారంగా ఎంపిక

ఆర్మీ పబ్లిక్ స్కూల్స్(ఏపీఎస్)లో టీచింగ్ పోస్టుల భర్తీకి ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ(ఏడబ్ల్యూఈఎస్) నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా కంటోన్మెంట్, మిలటరీ స్టేషన్లలో ఆర్మీకి సీబీఎస్ఈ ఆమోదం కలిగిన 137 ఆర్మీ పబ్లిక్ స్కూల్స్ ఉన్నాయి. ప్రస్తుతం ఆయా స్కూళ్లలో ఉన్న ఖాళీల భర్తీకి ఉద్దేశించిన ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష కోసం ఏడబ్ల్యూఈఎస్ అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన వారు... ఆయా ఆర్మీ స్కూల్స్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు విడిగా దరఖాస్తు చేసుకొని.. తదుపరి ఎంపిక ప్రక్రియకు హాజరుకావాల్సి ఉంటుంది.

మొత్తం పోస్టుల సంఖ్య

దేశవ్యాప్తంగా ఆర్మీ స్కూళ్లలో ఖాళీగా ఉన్న దాదాపు 8000 పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉంది.ఇందులో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్(పీజీటీ), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ), ప్రైమరీ టీచర్ (పీఆర్‌టీ) పోస్టులు ఉన్నాయి. కచ్చితంగా ఎన్ని పోస్టులు భర్తీ చేయనున్నారో తదుపరి దశ ఎంపిక ప్రక్రియకు నోటిఫికేషన్స్ విడుదల చేసినప్పుడు వెల్లడించే అవకాశం ఉంది. పోస్టుల నియామక ప్రక్రియ సమయం వరకు ఖాళీల సంఖ్యను పెంచే లేదా తగ్గించే అధికారం ఏడబ్ల్యూఈఎస్‌కు ఉంటుంది.

అర్హతలు

- **పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్(పీజీటీ):** ఇంగ్లిష్, హిందీ, జాగ్రఫీ, ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, బయోటెక్నాలజీ, సైకాలజీ, కామర్స్, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మాటిక్స్, హోమ్ సైన్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్.
- **విద్యార్హత:** ఈ పోస్టులకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో కనీసం 50 శాతం మార్కులతో పీజీ, బీఎడ్ కలిగి ఉండాలి.
- **ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ):** ఇంగ్లిష్, హిందీ, సంస్కృతం, హిస్టరీ,జాగ్రఫీ,పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, కంప్యూటర్, ఫిజికల్ ఎడ్యుకేషన్.
- **విద్యార్హతలు:** ఈ పోస్టులకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో డిగ్రీ, బీఎడ్ పూర్తిచేసి ఉండాలి.
- **ప్రైమరీ టీచర్(పీఆర్‌టీ):** ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే వారు డిగ్రీతోపాటు బీఎడ్/ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో రెండేళ్ల డిప్లొమా/నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు పూర్తిచేసి ఉండాలి.
- **వయసు:** 01.04.2021 నాటికి 40 ఏళ్లకు మించకూడదు. బోధనలో ఐదేళ్ల అనుభవం కలిగి ఉంటే 57 ఏళ్లలోపు వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు.
- **దరఖాస్తు ఫీజు:** ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రూ.500 దరఖాస్తు ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ

- ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ, టీచింగ్ స్కిల్స్, కంప్యూటర్ ప్రొఫిషియన్సీని పరీక్షించడం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే సెంట్రల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటీఈటీ-సీటెట్)/స్టేట్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఈటీ-టెట్) తప్పనిసరి కాదు. కానీ టీజీటీ/పీఆర్‌టీ పోస్టుల నియామకానికి మాత్రం సీటెట్/టెట్ తప్పనిసరిగా ఉండాలి.

పీజీటీ/టీజీటీ

ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌ను 180 మార్కులకు రెండు విభాగాలుగా(పార్ట్-ఏ,బీ) నిర్వహిస్తారు. పార్ట్-ఏ-90 మార్కులకు, పార్ట్-బీ-90 మార్కులకు ఉంటుంది. పార్ట్-ఏలో జనరల్ అవేర్‌నెస్, మెంటల్ ఎబిలిటీ, ఇంగ్లిష్, కాంప్రహెన్షన్, ఎడ్యుకేషన్ కాన్సెప్ట్‌లు, మెథడాలజీకి సంబంధించిన ప్రశ్నలుంటాయి. అలాగే పార్ట్-బీలో సంబంధిత సబ్జెక్ట్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష వ్యవధి మూడు గంటలు(180 నిమిషాలు).

పీఆర్‌టీ

ఈ పరీక్ష పార్ట్-ఏగా మొత్తం 90 మార్కులకు నిర్వహిస్తారు. పార్ట్-ఏలో జనరల్ అవేర్‌నెస్, మెంటల్ ఎబిలిటీ, ఇంగ్లిష్, కాంప్రహెన్షన్, ఎడ్యుకేషన్ కాన్సెప్ట్‌లు,మెథడాలజీకి సంబంధించిన ప్రశ్నలుంటాయి. పరీక్ష వ్యవధి గంటన్నర(90 నిమిషాలు).

నెగిటివ్ మార్కింగ్

- ఈ పరీక్షల్లో నెగిటివ్ మార్కుల విధానం ఉంది. ప్రతి తప్పు సమాధానానికి నాల్గోవంతు (1/4) మార్కు కోత విధిస్తారు.

ఇంటర్వ్యూ

- స్క్రీనింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన అభ్యర్థులను వారు దరఖాస్తు చేసుకున్న స్కూల్ నుంచి మెరిట్ ప్రాతిపదికన ఇంటర్వ్యూలకు పిలుస్తారు. ఇంటర్వ్యూలో ప్రతిభ చూపిన వారికి టీచింగ్ నైపుణ్యాలను, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పరిశీలిస్తారు.

తుది ఎంపిక

స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక జరుగుతుంది.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 20.10.2020
- **స్క్రీనింగ్ పరీక్ష తేదీలు:** 21, 22 నవంబర్ 2020
- **ఫలితాల వెల్లడి:** 02 డిసెంబర్ 2020 (తేదీలో మార్పులు ఉండొచ్చు)
- **వెబ్‌సైట్:** http://aps-csb.in

ఎన్‌హెచ్‌ఎం, ఏపీలో వివిధ ఖాళీలు

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 77
- **పోస్టుల వివరాలు:** కన్సల్టెంట్స్, టెక్నికల్ ఆఫీసర్, పీడియాట్రీషియన్లు, గైనకాలజిస్ట్, బయో మెడికల్ ఇంజనీర్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ(మెడిసిన్)/డెంటల్/నర్సింగ్/బీపీటీ, బయోమెడికల్ ఇంజనీరింగ్, మాస్టర్స్ డిగ్రీ (సోషల్ సైన్సెస్), పీజీ డిగ్రీ, ఎండీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 18-45 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, అనుభవం ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** spmuaprect@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేది:** 09.10.2020
- **వెబ్‌సైట్:** http://cfw.ap.nic.in

ఎన్ఐఈపీవీడీ, డెహ్రాడూన్‌లో టీచింగ్ పోస్టులు

భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ విజువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఈపీవీడీ)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- **పోస్టుల వివరాలు:** ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ)-హిందీ, టీజీటీ-ఇంగ్లిష్, ఓరియెంటేషన్ అండ్ మొబిలిటీ ఇన్‌స్ట్రక్టర్,ప్రైమరీ టీచర్.
- **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బ్యాచిలర్స్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ కోర్స్ ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ ఉత్తీర్ణత, కంప్యూటర్ పరిజ్ఞానం, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.10.2020
- **వెబ్‌సైట్:** http://nivh.gov.in

ఐపీఆర్‌లో లైబ్రరీ ట్రెయినీ పోస్టులు

గాంధీనగర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్లాస్మా రీసెర్చ్(ఐపీఆర్).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **లైబ్రరీ ట్రెయినీ:** 04
- **అర్హత:** 55 శాతం మార్కులతో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ(లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్) ఉత్తీర్ణత, కమ్యూనికేషన్ స్కిల్స్ , సంబంధిత పని అనుభవం ఉండాలి.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక:** మెరిట్ ప్రాతిపదికన షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 16.10.2020
- **వెబ్‌సైట్:** http://www.ipr.res.in

ఎన్ఐఐ, న్యూఢిల్లీలో స్టాఫ్ సైంటిస్ట్

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ (ఎన్ఐఐ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ సైంటిస్ట్
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 26.10.2020
- **వెబ్‌సైట్:** http://www.nii.res.in

బెల్, ఘజియాబాద్‌లో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఘజియాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)... పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 17
- **పోస్టుల వివరాలు:** సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్ (అంటెన్నా, ఎస్‌సీసీఎస్, రాడార్)-10, హవల్దార్-07.
- **అర్హత:** పోస్టును అనుసరించి ఎస్ఎస్ఎల్‌సీ, సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులకు అక్టోబర్ 27,2020; హవల్దార్ పోస్టులకు అక్టోబర్ 24, 2020
- **వెబ్‌సైట్:** https://www.bel-india.in

డీఎస్ఎన్ఎల్‌యూ, విశాఖపట్నంలో నాన్ టీచింగ్ పోస్టులు

విశాఖపట్నంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ (డీఎస్ఎన్ఎల్‌యూ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
- **పోస్టుల వివరాలు:** డిప్యూటీ రిజిస్ట్రార్-02, పర్సనల్ సెక్రటరీ-01, అకౌంట్స్ ఆఫీసర్-01,జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, సీఏ/ఐసీడబ్ల్యూఏ/సీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 27.10.2020
- **వెబ్‌సైట్:** https://dsnlu.ac.in

సీడీఎఫ్‌డీలో సైంటిస్ట్ పోస్టులు

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ (సీడీఎఫ్‌డీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
- **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.11.2020
- **వెబ్‌సైట్:** http://www.cdfd.org.in

జీఆర్ఎస్ఈఎల్, కోల్‌కతాలో పోస్టులు

కోల్‌కతాలోని ప్రభుత్వరంగ సంస్థ, మినీ రత్న కంపెనీ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్(జీఆర్ఎస్ఈఎల్)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 45
- **పోస్టుల వివరాలు:** సూపర్‌వైజర్, డిజైన్ సూపర్‌వైజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్ (మెడికల్), అసిస్టెంట్ మేనేజర్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిప్లొమా, గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ డిగ్రీ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **పరీక్ష తేది:** 22.11.2020
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.10.2020
- **వెబ్‌సైట్:** www.grse.in

సెయిల్-ఇస్కోలో నర్సింగ్ స్టాఫ్

భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(సెయిల్)కి చెందిన పశ్చిమ బెంగాల్‌లోని ఇస్కో స్టీల్ ప్లాంట్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** నర్సింగ్‌స్టాఫ్ ట్రెయినీ
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 27
- **అర్హత:** బీఎస్సీ(నర్సింగ్)/డిప్లొమా (జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ) ఉత్తీర్ణత.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** ispcf01@sail.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 09.10.2020
- **వెబ్‌సైట్:** www.sailcareers.com

ఎన్‌సీసీఎస్, పుణెలో ప్రాజెక్ట్ స్టాఫ్

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన పుణెలోని నేషనల్ సెంటర్ ఫర్ సెల్ సైన్స్(ఎన్‌సీసీఎస్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 23
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ మేనేజర్, ప్రాజెక్ట్ సైంటిస్ట్, రీసెర్చ్ అసోసియేట్, డొమైన్ అనలిస్ట్, ఎస్ఆర్ఎఫ్, జేఆర్ఎఫ్, ప్రాజెక్ట్ అసోసియేట్ తదితరాలు.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా/బీఎస్సీ, ఎమ్మెస్సీ, పీజీ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, సీఎస్ఐఆర్ యూజీసీ నెట్/గేట్ అర్హత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 18.10.2020
- **వెబ్‌సైట్:** https://www.nccs.res.in

ఐఎఫ్‌బీ, హైదరాబాద్‌లో వివిధ ఖాళీలు

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్(ఐసీఎఫ్ఆర్ఈ)కు చెందిన హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ(ఐఎఫ్‌బీ)..ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** స్టెనో గ్రాఫర్-01, లోయర్ డివిజన్ క్లర్క్-01, మల్టీ టాస్కింగ్ స్టాఫ్-05.
- **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత, ఇంగ్లిష్/హిందీ టైపింగ్ స్పీడ్, కంప్యూటర్ అప్లికేషన్స్ సర్టిఫికేషన్ కోర్సు, అనుభవం ఉండాలి.
- **వయసు:** 18-27 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, స్కిల్/ప్రొఫిషియన్సీ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 24.11.2020
- **వెబ్‌సైట్:** https://ifb.icfre.gov.in

ఎన్‌సీఎస్‌సీఎం, చెన్నైలో ప్రాజెక్ట్ స్టాఫ్

భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు చెందిన చెన్నైలోని నేషనల్ సెంటర్ ఫర్ సస్టెయినబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్(ఎన్‌సీఎస్‌సీఎం)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 61
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్-18, ప్రాజెక్ట్ అసోసియేట్-43.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ప్రథమ శ్రేణిలో గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తుకు చివరి తేది:** 15.10.2020
- **వెబ్‌సైట్:** http://ncscm.res.in

ఆయిల్ ఇండియా లిమిటెడ్‌లో వివిధ ఖాళీలు

అసోంలోని ఆయిల్ ఇండియా లిమిటెడ్ గ్రేడ్ ఏ, బీ, సీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 54
- **పోస్టుల వివరాలు:** సూపరింటెండింగ్ ఇంజనీర్, మేనేజర్, సూపరింటెండింగ్ మెడికల్ ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్, ఫిజియోథెరపిస్ట్ తదితరాలు.
- **విభాగాలు:** డ్రిల్లింగ్, ఇంటర్నల్ ఆడిట్, పాథాలజీ, ఆర్థోపెడిక్ సర్జన్, రేడియాలజీ, ఎలక్ట్రికల్, హెచ్ఆర్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ డిగ్రీ, పీజీ డిగ్రీ, ఎంబీఏ, సీఏ/ఐసీడబ్ల్యూఏ, ఎండీ/ఎంఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్/గ్రూప్ టాస్క్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.10.2020
- **వెబ్‌సైట్:** https://www.oil-india.com

బ్యాంక్స్ ప్రత్యేకం
స్టడీ మెటీరియల్, బిట్ బ్యాంక్, ఆన్‌లైన్ టెస్టులు మోడల్ పేపర్స్, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్ గైడెన్స్ మొదలైనవి.
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ-మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
గురువారం
8-10-2020

కెరీర్ గైడెన్స్

మెచ్చిన కోర్సు, నచ్చిన కాలేజీలో సీటు రాకుంటే!

ఏడాది గ్యాప్ తీసుకోవడం సరైందేనా అనే ప్రశ్న

ఆచితూచి నిర్ణయం తీసుకోవాలంటున్న నిపుణులు

గ్యాప్‌తో గెయిన్ ఉందా?!

ఇంటర్,డిగ్రీ పూర్తికాగానే ఏ కోర్సు చదవాలి..ఏ కెరీర్‌ను ఎంచుకోవాలి.. ఏ ఇన్‌స్టిట్యూట్‌లో చేరాలి.. అనే మిలియన్ డాలర్ ప్రశ్నలు ఎదురవుతాయి. ఆశించినట్టు ఎంట్రన్స్ టెస్టులో మంచి ర్యాంకు రాకుంటే..కోరుకున్న కాలేజీలో సీటు లభించకుంటే.. ఒక సంవత్సరం గ్యాప్ తీసుకోవడం సరైందేనా?! ఈ ప్రశ్న సైతం ప్రస్తుతం చాలా మంది విద్యార్థులను సతమతం చేస్తుంది. ఈ నేపథ్యంలో.. గ్యాప్‌తో కలిగే లాభనష్టాలు.., కెరీర్ ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం..

గ్యాప్‌కు సంబంధించి నిర్ణయం తీసుకునే ముందు సదరు ఎంట్రన్స్ టెస్టు అందించే కెరీర్ సరితూగుతుందా లేదా అనే విషయంపై స్పష్టతకు రావాలి. చాలామంది విద్యార్థులు స్నేహితులు చేరుతున్నారనో, తల్లిదండ్రులు చెప్పారనో ఇంజనీరింగ్‌ను లేదా మెడిసిన్‌ను ఎంచుకుంటుంటారు. కానీ, వాస్తవానికి ఇంజనీరింగ్/ మెడిసిన్‌లో రాణించాలంటే.. ఎలాంటి నైపుణ్యాలు ఉండాలనే విషయంపై వారికి స్పష్టత ఉండదు. కాబట్టి సదరు ఎంట్రన్స్ టెస్టు ద్వారా లభించే కెరీర్లు స్వీయ స్వభావానికి నప్పవనుకుంటే.. ఆలోచనను మార్చుకోవడం మేలు. విద్యార్థులు ఈ దిశగా కొంత విశ్లేషణ చేసుకోవాలి. కెరీర్ పరంగా స్పష్టత లేకుంటే.. గ్యాప్ తీసుకున్న సంవత్సరం సైతం వృథా అవుతుందని గుర్తించాలి. ఎంట్రన్స్ టెస్టు అందించే కెరీర్ నచ్చకపోతే పరీక్షలో టార్గెట్ స్కోరు సాధించినప్పటికీ.. సంబంధిత కోర్సు, కెరీర్‌లో ఎంతోకాలం కొనసాగలేరనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవాలి. కాబట్టి గ్యాప్‌పై నిర్ణయానికి రాకముందే కెరీర్‌కు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి రావాలి.

గ్యాప్ మంచిదేనా!

ఇంటర్ విద్యార్థులు నీట్, ఎంసెట్, జేఈఈ, క్లాట్ తదితర ప్రవేశ పరీక్షలు రాస్తారు. గ్రాడ్యుయేషన్ స్థాయి కోర్సులు పూర్తయిన విద్యార్థులు.. పోస్టు గ్రాడ్యుయేషన్‌కు సంబంధించిన ఎంట్రన్స్ టెస్టులకు హాజరవుతుంటారు. ఆయా ప్రవేశ పరీక్షల్లో ఆశించిన ర్యాంకు రానప్పుడు.. కోరుకున్న కాలేజీలో సీటు దక్కనప్పుడు.. ఒక విద్యాసంవత్సరాన్ని వదులుకోవడం మంచి నిర్ణయమేనా?! అంటే.. దీనికి నేరుగా సమాధానం చెప్పడం అంత తేలిక కాదు. విద్యార్థులు ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకోవాలో పాలుపోక ఆందోళన చెందుతుంటారు. అధిక శాతం మంది విద్యార్థులు గ్యాప్ తీసుకోవడం వల్ల విలువైన విద్యాసంవత్సరం వృథా అవుతుందని.. స్నేహితులు, ఇతర బ్యాచ్‌మేట్స్ కంటే వెనుకబడిపోతామని భావిస్తుంటారు.

సమయం కావాలా

ఎంట్రన్స్ టెస్టుల్లో విజయం కోసం విద్యార్థులు హార్డ్‌వర్క్ చేయాల్సి ఉంటుంది. జేఈఈ, నీట్ వంటి పరీక్షలకు కేవలం రెండు, మూడు నెలల్లో ప్రిపేరవ్వడం సాధ్యమయ్యే పనికాదు. చివరి వరకు బోర్డు ఎగ్జామ్స్‌పైనే దృష్టిపెట్టి.. ఆ తర్వాత ఆయా ప్రవేశ పరీక్షలకు ప్రిపేరవుతామంటే ఫలితాలు ఆశించనట్లు రావు. కానీ, కొంత మంది తక్కువ సమయంలోనూ చెప్పుకోదగ్గ ర్యాంకు సాధిస్తారు. అలాంటి వారికి ఇంకొంచెం సమయం లభిస్తే మెరుగైన ర్యాంకు లభించే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆయా విద్యార్థులు విద్యాసంవత్సరం గ్యాప్ తీసుకోవడం లాభిస్తుందని చెప్పొచ్చు. దాని కంటే ముందు సదరు విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం నుంచే కొంత సమయం ప్రవేశ పరీక్ష కోసం ఎందుకు కేటాయించలేదనే విషయాన్ని ఆత్మావలోకనం చేసుకోవాలి. ఈ దిశగా ఎంట్రన్స్ టెస్టుపై ఆసక్తి లేదా? సిలబస్‌ను కవర్ చేయలేకపోతున్నారా? కెరీర్ పరంగా స్పష్టత లేదా.. అనే అంశాలను విశ్లేషించి తుది నిర్ణయానికి రావాలి.

ఎంట్రన్స్ టెస్టులో విఫలం

జేఈఈ, నీట్, క్లాట్, క్యాట్, గేట్ తదితర ఎంట్రన్స్ టెస్టుల్లో విజయం అంత సులభం కాదు. విద్యార్థులు ఎంతో కష్టపడి, స్వీయ శక్తి సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించినప్పటికీ.. తీవ్ర పోటీకారణంగా ఆయా పరీక్షల్లో ఆశించిన ర్యాంకు రాదు. ఫలితంగా కోరుకున్న కాలేజీలో సీటు లభించదు. అలాంటి సందర్భాల్లో పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా విద్యార్థులు ఈ విషయంలో స్పష్టమైన నిర్ణయానికి రావొచ్చు అంటున్నారు నిపుణులు.

మార్జిన్ ఎంత

ఎంట్రన్స్ టెస్టులో లక్ష్యంగా పెట్టుకున్న(కోరుకున్న కోర్సు, కాలేజీలో సీటు దక్కడానికి) స్కోరును.. వాస్తవంగా పరీక్షలో పొందిన స్కోరును పోల్చిచూడాలి. రెండిటి మధ్య వ్యత్యాసం భారీగా ఉందా?స్వల్పంగా ఉందా? అనే అంశం ఆధారంగా ఒక నిర్ణయానికి రావాలి. వ్యత్యాసం స్వల్పంగా ఉన్నట్లయితే.. ప్రిపరేషన్ పరంగా కొన్ని మార్పులు చేసుకొని.. మరింత కష్టపడితే ఎంట్రన్స్ టెస్టులో ఆశించిన ర్యాంకు పొందడం సాధ్యమే అంటున్నారు నిపుణులు. ఇలాంటి సందర్భంలో విద్యార్థులు ఒక సంవత్సరం గ్యాప్ తీసుకోవడం అనే ఆలోచన లాభిస్తుంది. టార్గెట్ స్కోరు, వాస్తవ స్కోర్‌కు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్లయితే.. దాన్ని కవర్ చేయడం కష్టతరం అవుతుంది. అలాంటప్పుడు సంవత్సరం గ్యాప్ తీసుకొని కష్టపడి చదివినప్పటికీ.. ఈసారి కూడా ఆశించిన స్కోర్ రాకపోవచ్చు. కాబట్టి ఇలాంటి విద్యార్థులు విద్యా సంవత్సరం గ్యాప్ తీసుకునే కంటే.. ప్రత్యామ్నాయ కెరీర్ మార్గాలను ఎంచుకోవడం లాభిస్తుంది.

కోరుకుంది కాదు, కానీ

'ఎంట్రన్స్ టెస్టులో పొందిన స్కోరుతో ఆశించిన కాలేజీలో సీటు దక్కదా..? కానీ, కొన్ని చెప్పుకోదగ్గ కళాశాలల్లో సీటు లభిస్తుందా'?! ఇలాంటి సందర్భాల్లో గ్యాప్ తీసుకోవాలనే నిర్ణయాన్ని విరమించుకోవడం మంచిది. విద్యాసంవత్సరాన్ని పూర్తిగా ప్రిపరేషన్ కోసం వెచ్చించే కంటే.. కాలేజీకి హాజరవుతూ తిరిగి ఎంట్రన్స్ టెస్టుకు ప్రిపేరవ్వడం లాభిస్తుంది. తద్వారా మళ్లీ ఆశించిన ర్యాంకు రాకున్నా.. విద్యా సంవత్సరం వృథా కాదు. ప్రస్తుతం అనేక మంది కాలేజీ స్టడీస్‌కు సమాంతరంగా ఎంట్రన్స్ టెస్టులకు ప్రిపేరవుతున్నారు.

సంబంధిత కోర్సులు

వెర్బల్ రీజనింగ్, లాజికల్ రీజనింగ్, న్యూమరికల్ అప్టిట్యూడ్, జనరల్ అవేర్‌నెస్ తదితర అంశాలు కలిగిన ఎంట్రన్స్ టెస్టులకు ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తే.. మూడు నుంచి నాలుగు నెలల్లో ప్రిపరేషన్ పూర్తి చేసుకోవచ్చు. దీనికోసం విద్యాసంవత్సరం అంతా గ్యాప్ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇలాంటి సందర్భాల్లో సంబంధిత కోర్సుల్లో చేరి చదువు కొనసాగిస్తూనే... ఎంట్రన్స్ టెస్టుకు ప్రిపేరవ్వడం లాభిస్తుంది.

ప్రేరణ.. స్వీయ క్రమశిక్షణ

గ్యాప్ తీసుకోవాలనే నిర్ణయం పరంగా.. ప్రేరణ, స్వీయ క్రమశిక్షణ వంటివి పరిశీలించాల్సిన అంశాలుగా చూడాలి. గ్యాప్ తీసుకున్నట్లయితే.. కాలేజీ జీవితానికి, తోటి స్నేహితులకు, సోషల్ లైఫ్‌కు దూరమై.. ఒంటరితనానికి, ఒత్తిడికి లోనయ్యే ఆస్కారముంది. అలాగే బద్ధకం, మందగమనం, చిరాకు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. కుటుంబం, స్నేహితులు, మెంటార్ల నుంచి గైడెన్స్ కొరవడినట్లయితే.. సంవత్సరం మొత్తం ప్రేరణను కలిగుండటం కష్టతరమవుతుంది. ఇలాంటి అవరోధాల కారణంగా.. సంవత్సరం గ్యాప్ తీసుకున్నా.. ఆశించిన ఫలితాలు సాధించలేకపోవచ్చు.

సామర్థ్య అంచనా

ఎంట్రన్స్ టెస్టులన్నీ ఒకే స్థాయి క్లిష్టతను కలిగుండవు. కొన్నింటిలో హార్డ్‌వర్క్, పట్టుదల, కృషి, స్వీయ ప్రజ్ఞల ద్వారా మాత్రమే విజయం సిద్ధిస్తుంది. మరికొన్నింటికి ఓ మాదిరి ప్రిపరేషన్ సరిపోతుంది. ఉదాహరణకు నిఫ్ట్, ఎన్ఐడీ, ఎన్‌సీహెచ్ఎంసీటీ– జేఈఈ, టీబీఏ (ఐపీమ్యాట్, డీయూ జాట్)లతో పోల్చితే.. జేఈఈ, నీట్, క్యాట్, గేట్, క్లాట్‌ల్లో విజయం సాధించడం కష్టతరమైంది. వీటిలో టాప్ ర్యాంకు ప్రతి ఒక్కరికీ సాధ్యమయ్యే పనికాదు. కాబట్టి విద్యార్థి తన శక్తి సామర్థ్యాలపై ఒక అంచనాకు రావడం మేలు చేస్తుంది.

రెండిట్లో విఫలమైతే..

బోర్డు ఎగ్జామ్స్‌తోపాటు ఎంట్రన్స్ టెస్టులోనూ అనుకున్న స్కోరు సాధించలేకుంటే.. నిర్ణయం తీసుకోవడం మరింత క్లిష్టతరంగా మారుతుంది. ఇలాంటి సందర్భాల్లో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిపెట్టాలి. అందులో భాగంగా స్కిల్ ఆధారిత కొత్త కోర్సులపై దృష్టిసారించాలి. ద్వితీయ శ్రేణి ఇన్‌స్టిట్యూట్‌లు,కాలేజీలను ఎంచుకోవాలి. ఇవేవీ పరిష్కారాలుగా మారక... అంతిమంగా గ్యాప్ తీసుకోవాలనే నిర్ణయానికి వచ్చినప్పుడు.. జీవితంలో విలువైన సంవత్సరం వృథా అవుతుందనే భావనను మనసులో నుంచి తీసివేయాలి. స్టడీస్‌పై అదనంగా ఒక సంవత్సరం వెచ్చిస్తున్నామనే భావనను కలిగుండాలి. గ్యాప్ తీసుకున్న సంవత్సరంలో ప్రిపరేషన్‌కు పోగా.. మిగిలిన సమయంలో.. సర్టిఫికెట్, విదేశీ భాషా కోర్సులు, యూత్ ఆర్గనైజేషన్స్‌లో చేరడం లాభిస్తుంది. ఇలా చేయడం వల్ల ప్రొఫైల్ ఆకర్షణీయంగా మారుతుంది. ప్రవేశ పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినంత మాత్రాన స్వీయ ప్రతిభను తక్కువ చేసి చూడాల్సిన పనిలేదు!!

ఉద్యోగాలు

డీఎంహెచ్‌వో కడపలో 296 పోస్టులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కడపలోని డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్(డీఎంహెచ్‌వో) ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 296
» **పోస్టుల వివరాలు:** మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్, ల్యాబ్ సూపర్‌వైజర్లు, డైటీషియన్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఐదు, ఏడు, పదో తరగతి, ఇంటర్మీడియెట్, ఏఎన్ఎం, జీఎన్ఎం, బీడీఎస్, గ్రాడ్యుయేషన్, ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్‌డబ్ల్యూ/ఎంఏ, ఎమ్మెస్సీ, సీఆర్ఏ, ఎల్ఎల్‌బీ, మాస్టర్స్ డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** మార్కుల వెయిటేజీ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.10.2020
» **వెబ్‌సైట్:** https://kadapa.ap.gov.in/

డీఎంహెచ్‌వో, గుంటూరులో 160 ఖాళీలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన గుంటూరులోని డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్ (డీఎంహెచ్‌వో)... ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 160
» **పోస్టుల వివరాలు:** స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్‌నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్, సోషల్ వర్కర్లు తదితరాలు
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఐదు, ఏడు, పదోతరగతి, ఇంటర్మీడియెట్, ఏఎన్ఎం, జీఎన్ఎం, బీడీఎస్, గ్రాడ్యుయేషన్, ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్‌డబ్ల్యూ/ఎంఏ, ఎంబీఏ,ఎమ్మెస్సీ,సీఆర్ఏ, మాస్టర్స్ డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** మెరిట్ లిస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 12.10.2020
» **వెబ్‌సైట్:** https://guntur.ap.gov.in/

కరెంట్ అఫైర్స్ (TM & EM) ప్రాక్టీస్ టెస్టులు
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

కంబైన్డ్ జియోసైంటిస్ట్ ఎగ్జామ్ 2021

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్‌లో గ్రూప్ ఏ పోస్టుల భర్తీకి కంబైన్డ్ జియోసైంటిస్ట్ ఎగ్జామినేషన్ 2021కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

» **పరీక్ష:** కంబైన్డ్ జియో సైంటిస్ట్ ఎగ్జామినేషన్ 2021
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 40
» **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్ బీ(హైడ్రాలజీ)–16, సైంటిస్ట్ బీ(కెమికల్)–03, సైంటిస్ట్ బీ(జియోఫిజిక్స్)–06, కెమిస్ట్–15
» **విభాగాలు:** జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్.

అర్హతలు

» కెమిస్ట్ గ్రూప్ ఏ, సైంటిస్ట్ బీ(కెమికల్) పోస్టులకు కెమిస్ట్రీ/ అప్లయిడ్ కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ ఉత్తీర్ణత ఉండాలి.
» సైంటిస్ట్ బీ(హైడ్రాలజీ) పోస్టులకు జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ/మెరైన్ జియాలజీ/హైడ్రాలజీలో మాస్టర్స్ డిగ్రీ ఉండాలి.
» సైంటిస్ట్ బీ(జియోఫిజిక్స్)పోస్టులకు ఫిజిక్స్/అప్లయిడ్ ఫిజిక్స్/జియోఫిజిక్స్/అప్లయిడ్ జియోఫిజిక్స్/మెరైన్ జియోఫిజిక్స్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ లేదా ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ(ఎక్స్‌ప్లోరేషన్ జియోఫిజిక్స్) లేదా ఎమ్మెస్సీ (టెక్నాలజీ), అప్లయిడ్ జియోఫిజిక్స్ ఉత్తీర్ణులవ్వాలి.
» **వయసు:** 21–32 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ ప్రిలిమినరీ పరీక్ష, డిస్క్రిప్టివ్ విధానంలో మెయిన్ ఎగ్జామ్, పర్సనాలిటీ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **ప్రిలిమినరీ పరీక్ష తేది:** 21 ఫిబ్రవరి 2021
» **మెయిన్ ఎగ్జామ్ తేదిలు:** 17,18 జులై 2021
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ఫీజు:** రూ.200, ఎస్సీ/ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు ఫీజు లేదు.
» **దరఖాస్తులకు చివరి తేది:** 27.10.2020
» **వెబ్‌సైట్:** https://www.upsc.gov.in/

డీఎంహెచ్‌వో, నెల్లూరులో 76 ఖాళీలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన నెల్లూరులోని డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్(డీఎంహెచ్‌వో)... ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 76
» **పోస్టుల వివరాలు:** స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్, సోషల్ వర్కర్లు, సెక్యూరిటీ స్టాఫ్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఐదు, పదోతరగతి, ఇంటర్మీడియెట్, ఏఎన్ఎం, జీఎన్ఎం, బీడీఎస్, గ్రాడ్యుయేషన్, ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్‌డబ్ల్యూ/ఎంఏ, ఎమ్మెస్సీ, సీఆర్ఏ, ఎల్ఎల్‌బీ, మాస్టర్స్ డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.10.2020
» **వెబ్‌సైట్:** https://spsnellore.ap.gov.in/

డీఎంహెచ్‌వో, విజయనగరంలో 217 ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విజయనగరంలోని డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్(డీఎంహెచ్‌వో)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 217
» **పోస్టుల వివరాలు:** మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్‌నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్, కౌన్సెలర్, కన్సల్టెంట్, టెక్నీషియన్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఐదు, పదో తరగతి, ఇంటర్మీడియెట్, ఏఎన్ఎం, జీఎన్ఎం, డీఎంఎల్‌టీ, గ్రాడ్యుయేషన్, ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్‌డబ్ల్యూ/ఎంఏ, ఎమ్మెస్సీ, ఎల్ఎల్‌బీ, పీజీ/ఎంఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.10.2020
» **చిరునామా:** డీఎంహెచ్‌వో, విజయనగరం
» **వెబ్‌సైట్:** vizianagaram.ap.gov.in/dmho/

డీఎంహెచ్‌వో, అనంతపురంలో 122 పోస్టులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన అనంతపురంలోని డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్(డీఎంహెచ్‌వో)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 122
» **పోస్టుల వివరాలు:** స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, సోషల్ వర్క్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో పదో తరగతి, ఇంటర్మీడియెట్,డిప్లొమా, జీఎన్ఎం, బీడీఎస్, గ్రాడ్యుయేషన్, ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్‌డబ్ల్యూ/ఎంఏ, ఎమ్మెస్సీ, మాస్టర్స్ డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.10.2020
» **వెబ్‌సైట్:** ananthapuramu.ap.gov.in/

ఏపీవీవీపీ, అనంతపురంలో స్టాఫ్‌నర్స్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన అనంతపురంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ (ఏపీవీవీపీ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్(ఫిమేల్)
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 22
» **అర్హత:** జీఎన్ఎం/బీఎస్సీ (నర్సింగ్) ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** క్వాలిఫైయింగ్ పరీక్షలో మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 12.10.2020
» **వెబ్‌సైట్:** ananthapuramu.ap.gov.in/

డీఎంహెచ్‌వో, కర్నూలులో 322 ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన కర్నూలులోని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కార్యాలయం (డీఎంహెచ్‌వో)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 322
» **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్, స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్, కన్సల్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపిస్ట్, సైకాలజిస్ట్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, డిప్లొమా, జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్, బ్యాచిలర్స్, మాస్టర్స్ డిగ్రీ, సీఏ/ఐసీడబ్ల్యూఏ, ఎంబీబీఎస్, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.10.2020
» **వెబ్‌సైట్:** https://kurnool.ap.gov.in/

డీఎంహెచ్‌వో, విశాఖపట్నంలో 322 పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన విశాఖపట్నం జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కార్యాలయం (డీఎంహెచ్‌వో)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 322
» **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్, స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్, కన్సల్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపిస్ట్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, డిప్లొమా, జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్, బ్యాచిలర్స్, మాస్టర్స్ డిగ్రీ, సీఏ/ఐసీడబ్ల్యూఏ, ఎంబీబీఎస్, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.10.2020
» **వెబ్‌సైట్:** https://visakhapatnam.ap.gov.in

డీఎంహెచ్‌వో, కృష్ణాలో 170 ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన కృష్ణా జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కార్యాలయం (డీఎంహెచ్‌వో)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 170
» **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్, స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్, కన్సల్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపిస్ట్, సైకాలజిస్ట్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, డిప్లొమా, జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్, బ్యాచిలర్స్, మాస్టర్స్ డిగ్రీ, సీఏ/ఐసీడబ్ల్యూఏ, ఎంబీబీఎస్, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.10.2020
» **వెబ్‌సైట్:** https://krishna.ap.gov.in/

ఎన్ఎఫ్‌డీఐ, న్యూఢిల్లీలో ఉద్యోగాలు

న్యూఢిల్లీలోని నిఫ్ట్ ఫౌండేషన్ ఫర్ డిజైన్ ఇన్నోవేషన్(ఎన్ఎఫ్‌డీఐ)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్ 01, ల్యాబ్ టెక్నీషియన్–03.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా(టెక్స్‌టైల్ టెక్నాలజీ/టెక్స్‌టైల్ కెమిస్ట్రీ), ఎంఎస్/ఎంటెక్ ఉత్తీర్ణత ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** dii@nift.ac.in
» **దరఖాస్తులకు చివరి తేది:** 09.10.2020
» **వెబ్‌సైట్:** https://nift.ac.in/

ఇంజనీరింగ్ బేసిక్ డిసిప్లిన్స్

ఇంజనీరింగ్ కోర్సులకు ఉండే క్రేజే వేరు. ఎప్పటికప్పుడు సరికొత్త కోర్సులతో ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ నిత్యనూతనంగా ఉంటుంది. ఒక్కోసారి ఒక్కో కోర్సుకు డిమాండ్ కనిపిస్తూ ఉంటుంది. ఇంజనీరింగ్‌లో కనిపిస్తున్న లేదా ఆవిర్భవిస్తున్న అనేకానేక బ్రాంచ్‌లకు మూలపుటమ్మలు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్. ఎన్నటికీ వన్నె తగ్గని డొమైన్‌లు కూడా ఇవే. కన్‌స్ట్రక్షన్, ఆర్కిటెక్చర్‌కు మాతృక సివిల్ ఇంజనీరింగ్. ఆటోమొబైల్ వంటి వాటికి మెకానికల్; పవర్, ఎలక్ట్రానిక్స్, ఐటి తదితరాలకు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ మూలం. నిజానికి డిమాండ్‌తో సంబంధం లేకుండా నిత్యనూతనంగా వెలుగులు పంచేవే బేసిక్ ఇంజనీరింగ్ సబ్జెక్టులు. ఆ మూడింటిపై సమగ్ర అవగాహనకు ఉద్దేశించిందే ఈ వ్యాసం.

సివిల్

- ఒక దేశం అభివృద్ధి చెందుతోందని భావించడానికి కొన్ని సూచికలు ఉంటాయి. అవి స్పష్టంగా కనిపిస్తూ ఉంటాయి. విద్య స్థాయి, జీవన ప్రమాణాలు, రవాణా సదుపాయం తదితరాలను ప్రామాణికంగా తీసుకుంటారు. ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్ళేందుకు పట్టే కాలం కూడా ముఖ్యమే. అభివృద్ధి చెందిన దేశాల్లో సగటున నూరు నుంచి నూట ఇరవై కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే విధంగా రోడ్లు ఉంటాయి. అదే మన దేశంలో మెజారిటీ రోడ్లపై అంత వేగంతో వెళ్ళలేం. స్వర్ణ చతుర్భుజి తరవాత పరిస్థితిలో మార్పు వచ్చింది. వివిధ పథకాల కింద జాతీయ రహదారులను మరింతగా విస్తరించే ప్రయత్నం ఈ మిలీనియం మొదట్లో ఆరంభమైంది. బిఒటి (బిల్ట్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) పద్ధతిలో జాతీయ రహదారులు, రింగు రోడ్లను పునరుద్ధరిస్తున్నారు. దేశంలోని పలు రాష్ట్రాలు నీటి ప్రాజెక్టులపై దృష్టి సారించాయి. ఒక్కో ప్రాజెక్టు నిర్మించాలంటే పెద్ద ఎత్తున సంబంధిత సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలిగిన వ్యక్తులు, మౌలిక సదుపాయాలు అవసరం రోడ్లు, ప్రాజెక్టులు, భవంతుల నిర్మాణంలో సివిల్ ఇంజనీరింగ్ కీలకం. ఒకరకంగా ఇది చాలా పురాతన డిసిప్లెయిన్.
- భవన నిర్మాణం, రహదారి, రైల్వే ట్రాక్, వంతెన... ఇలా ఏది తీసుకున్నా కంటికి కనిపిస్తుంది. పురాతన భవన నిర్మాణాలు మొదలుకుని ఆధునిక కట్టడాల వరకు వాటిలో ఇమిడి ఉన్న శాస్త్రీయ అంశాలన్నీ కలగలిపితే అదే సివిల్ ఇంజనీరింగ్. మెరుగైన రవాణా సదుపాయాలు ఉన్న చోటే అభివృద్ధి త్వరితగతిన సాగుతుంది. మౌలిక వసతుల అభివృద్ధి ఊపందుకున్న నేపథ్యంలో సివిల్ ఇంజనీరింగ్ చేసిన అభ్యర్థులకు ఉపాధి విషయమై ఎలాంటి ఇబ్బంది ఉండబోదని నిక్కచ్చిగా చెప్పవచ్చు. కొన్ని పెద్ద సివిల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలు తమ అవసరాలకు అనుగుణంగా పీజీ కోర్సులను ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ సంస్థలతో కలిసి నిర్వహిస్తున్నాయి. మరికొన్ని స్కాలర్‌షిప్ అందించి సహకరిస్తుంటాయి. సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి వస్తున్న గ్రాడ్యుయేట్లకు కనీసం మూడు ఆఫర్లు ఉంటున్నాయన్నది సంబంధిత ప్రొఫెసర్లు చెబుతున్న మాటే.
- సివిల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు తార్కిక పరిజ్ఞానం ఎక్కువగా ఉంటుంది. ఆ కారణంగానే ఐటి రంగం కూడా ఎప్పటినుంచో ముందుకు వస్తోంది. ఫలితంగా ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రభుత్వేతర సంస్థల్లో వీరికి ఉపాధి లభిస్తోంది. కోర్సులో భాగంగా స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ (అనాలిసిస్, డిజైన్), ఎన్విరాన్ మెంటల్ ఇంజనీరింగ్ (నీటి సరఫరా, పారిశుద్ధ్యం, కాలుష్యం), జియో టెక్నికల్ ఇంజనీరింగ్ (సాయిల్ మెకానిక్స్, ఫౌండేషన్ ఇంజనీరింగ్), ఇరిగేషన్ ఇంజనీరింగ్ (వాటర్ రిసోర్సెస్ ఇంజనీరింగ్ - భూగర్భ - ఉపరితల జలవనరులు) హైడ్రాలిక్ ఇంజనీరింగ్ / ఫ్లూయిడ్ మెకానిక్స్ (సర్క్యూట్స్, ఒత్తిడి, పంపింగ్ స్టేషన్లు), ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ (ట్రాఫిక్ ప్లానింగ్, ఫ్లయ్ ఓవర్లు, రహదారుల డిజైన్, హైవే సంబంధిత మెకనైజేషన్) అంశాలను చదవాల్సి ఉంటుంది.

ఉద్యోగ అవకాశాలు

వివిధ జలవనరుల ప్రాజెక్టులు, రహదారులు, భవంతుల నిర్మాణం ఊపందుకున్న దరిమిలా సివిల్ ఇంజనీర్లకు ఉపాధికి సంబంధించి సమస్యే లేదు. టాటా కన్సల్టెన్సీ సర్వీస్, టాటా కన్సల్టెన్సీ ఇంజనీర్స్, ఎల్ అండ్ టి, రామ్‌కీ తదితర సంస్థలు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలకు వచ్చి విద్యార్థులను నేరుగా తీసుకుంటున్నాయి. నైపుణ్యం పెరిగితే కన్సల్టెంట్లుగానూ రాణించవచ్చు.

ఇలాంటి కాలేజీ ఎంపిక చేసుకోండి

ప్రతి పదిహేను మంది విద్యార్థులకు ఒక టీచర్ అన్నది ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన నిబంధన. ఇది ఏ డిసిప్లిన్‌కైనా వర్తిస్తుంది. నాలుగే కోర్సులను నడిపే సంస్థల్లో కనీసం ఇద్దరు ప్రొఫెసర్లు, అయిదుగురు వరకు అసోసియేట్, ఎనిమిది మంది వరకు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి. సివిల్ ఇంజనీరింగ్ ఉన్న కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఉండాలి. లేబ్ విషయానికి వస్తే, జియో టెక్నికల్ ఇంజనీరింగ్, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, స్ట్రెంథ్ ఆఫ్ మెటీరియల్స్, కాంక్రీట్ టెక్నాలజీ, ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్‌కు సంబంధించి లేబ్‌లో ఉండాలి. సర్వేలేబ్‌లో టోటల్ స్టేషన్ ఉండాలి. ఇంకా బాగా చెప్పాలంటే అంతకు ముందు చదివిన విద్యార్థులు చేసిన నమూనాలు అక్కడ కనిపించాలి. అవి ఒక్కటి చాలు, అక్కడ ప్రాక్టికల్స్ జరుగుతున్నాయని తెల్చుకోవచ్చు.

ఏమిటి బదులు ఎందుకు?

ముఖ్యంగా ఇంజనీరింగ్ అధ్యయనం చేసే అభ్యర్థులు ఏమిటి బదులు ఇది ఎందుకు అని ప్రశ్నించడం నేర్చుకోవాలి. అందుకు తగ్గ సమాధానం రాబట్టుకునే విద్యార్థులకు తిరుగే ఉండదు. ఒక దగ్గర ఉపయోగించిన సాంకేతికత మరొక దగ్గర ఎందుకు పని చేయదు అన్నది తెల్చుకోవాలి. సివిల్ ఇంజనీర్లు చేపట్టే ప్రతి పని అందరి కంటిలో పడుతుంది. దాంట్లో ఏదైనా లోపం తలెత్తితే విమర్శలు తప్పవు. డ్యామ్ లీకేజీ మొదలుకుని రోడ్డు కొట్టుకుపోవడం వరకు ఏ విషయంలోనైనా ప్రజల నుంచి విమర్శలు తప్పవు. అదే సమయంలో ఒక ఇంజనీర్‌తో ప్రయోజనం పొందిన ప్రజలు ఆ వ్యక్తిని కలకాలం గుర్తుంచుకుంటారు. కాటన్ మహాశయుడు అందుకు పెద్ద ఉదాహరణ. ఆయన సమాధి సైతం మనకు పవిత్రమే. ఈ కోర్సు చదివే వ్యక్తులు పదిమందితో పనిచేయించాలి. అంటే మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, అదీ అక్కడి ప్రాంతానికి తగ్గట్టు తెలియాలి. మరొకరిని సముదాయించగలిగే నేర్పు ఉండాలి. ఎండ, వానలతో నిమిత్తం ఉండదు. ఎసి గదిలో కూర్చుని పని చేద్దామంటే కుదరదు. విమర్శలకు సైతం వెరవకుండా పని చేసుకుపోవాల్సి ఉంటుంది.

మెకానికల్

- పారిశ్రామికాభివృద్ధికి యంత్రాలే కీలకం. ముడి పదార్థాలు వస్తురూపం సంతరించుకోడానికి యంత్రాలు తోడ్పడతాయి. ఆ యంత్రాల తయారీ నుంచి అవి పనిచేయడం వరకు యావత్తు వ్యవహారం మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకి వస్తుంది. సివిల్, ఎలక్ట్రికల్ మాదిరిగానే మెకానికల్ ఇంజనీరింగ్ కూడా ప్రాచీనమైనదే. అభివృద్ధి ఫలితంగా నూతన యంత్రాలను, వాటి సహాయంతో ఉత్పత్తుల్లో కొత్తదనాన్ని చూడగలుగుతున్నాం. ఒక్క మాటలో చెప్పాలంటే, ఇవాళ్టి అధునాతన సదుపాయాలన్నింటికీ మూలం మెకానికల్ ఇంజనీరింగ్.

కోర్సు ప్రాధాన్యం

కోర్ సబ్జెక్టుగా ఇంజనీరింగ్ సబ్జెక్టుల్లో దీనికి ఎనలేని ప్రాధాన్యం ఉంది. పారిశ్రామిక ప్రగతికి ఆటంకం కలుగనంత కాలం దీని ఉనికికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులో భాగంగా మెటీరియల్ సైన్స్ అండ్ మెటలర్జీ, మెషీన్ డ్రాయింగ్, థెర్మో డైనమిక్స్, థెర్మో సైన్సెస్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్, మెషీన్ డిజైన్, అప్లయిడ్ థెర్మో డైనమిక్స్, హీట్ ట్రాన్స్‌ఫర్, మెటల్ కటింగ్ తదితరాలు ఉంటాయి. నాలుగో ఏడాదిలో కోర్ అంశాలకు తోడు రెండు ఎలక్టివ్‌లను తీసుకోవాల్సి ఉంటుంది. ఫైనైట్ ఎలిమెంట్ అనాలిసిస్, గేస్ డైనమిక్స్, ఎంట్రప్రెన్యూర్ షిప్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ నుంచి ఎంచుకోవాల్సి ఉంటుంది. సివిల్, ఎలక్ట్రికల్ వంటి కోర్ సబ్జెక్టులతో ఉన్న అనుబంధం మేరకు గల అంశాలనూ అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

ఎలాంటి కాలేజీ...

మెకానికల్ ఇంజనీరింగ్‌ను అందిస్తున్న కాలేజీలోని సంబంధిత విభాగంలో కనీసం అయిదుగురు ప్రొఫెసర్లు, ఎనిమిది నుంచి పన్నెండు మంది వరకు అసోసియేట్ ప్రొఫెసర్లు, ఆరు నుంచి ఎనిమిది మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి. అన్నింటికీ మించి సకల సదుపాయాలతో కూడిన వర్క్‌షాప్ ఉండాలి. మెకానికల్ ఇంజనీరింగ్‌లో దీనికే ప్రాధాన్యం ఎక్కువ. లేథ్ మిషన్లకు తోడు మెషీన్ల బిల్డింగ్‌కు అవసరమైనవి ఉండాలి. కార్పెంట్రీ, హౌస్‌వైరింగ్, షీట్ మెటల్ వర్క్, ఫిటింగ్, ప్లంబింగ్ సౌకర్యాలు ఉండాలి. హైడ్రాలిక్స్ ప్రాసెసర్, హీట్ ట్రాన్స్‌ఫర్ తదితరాలూ ఉండాలి. ఒక రకంగా ఈ బ్రాంచ్ ఏర్పాటు చేయాలంటే పెద్ద ఎత్తున స్థలం అవసరమవుతుంది. భారీగాను వ్యయమవుతుంది.

ఉద్యోగ అవకాశాలు

రాష్ట్ర ప్రభుత్వంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ విభాగాల్లో ఉపాధి లభిస్తుంది. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీల్లో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన అభ్యర్థులను బిహెచ్ఇఎల్, హెచ్ఎఎల్, డిఆర్‌డిఒ, డిఆర్‌డిఎల్ తదితర కంపెనీలు తీసుకుంటున్నాయి. కోర్ జాబ్‌లకు తోడు సాఫ్ట్‌వేర్ వైపూ వెళ్ళవచ్చు. చిన్నపాటి కంప్యూటర్ కోర్సులతో చాలా సులువుగా ఐటి రంగంలో వీరు కూడా నిలదొక్కుకుంటున్నారు. శారీరక దృఢత్వం అక్కరలేదు. మెకానికల్ ఇంజనీరింగ్ చేయాలంటే శారీరకంగా బలంగా ఉండాలన్న అపోహ ఉంది. అది నిజం కాదు. ఈ రోజుల్లో ఆడపిల్లలు కూడా మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్నారు. కోర్సులోనూ, ఆపై వృత్తిపరంగా ఏదో బరువులు మోయాల్సిన అవసరం ఉండదు.



ఎలక్ట్రికల్

- కంటికి అచ్చంగా కనిపించని వాటిలో విద్యుత్తు ఒకటి. ఇంట్లో బల్బు వెలుగుతుంది. మిక్సీ పని చేస్తుంది. మన సెల్ ఛార్జ్ అవుతుంది. పైకి కనిపించే ఆ మూడూ కరెంట్ సహకారంతో మాత్రమే వినియోగంలోకి వస్తాయి. అయితే, వాటికి ఆధారమైన కరెంటు మాత్రం మనకు స్పష్టంగా కనిపించదు. కరెంట్ లేకుండా నేడు ప్రపంచాన్ని ఊహించలేం. ఒక్క క్షణం కరెంటు పోతే మనం చూపించే అసహనం తెలిసిందే. నేటి ఐటి, ఎలక్ట్రానిక్స్ తదితరాలన్నింటికీ మాతృక ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్. కోర్ సబ్జెక్టుగా దీనికి ఎప్పటికీ డిమాండ్ ఉంటుంది. ప్రపంచ అభివృద్ధి గమనంలో దీనిపాత్ర ఎంతో ఉంది. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌గా మన రాష్ట్రంలోని ఎక్కువ కాలేజీలు ఈ సబ్జెక్టును అందిస్తున్నాయి. కేవలం ఐఐటిల్లో మాత్రమే దీన్ని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌గా చూస్తాం.

ఉద్యోగ అవకాశాలు

పవర్ జనరేషన్, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌పై అవగాహన ఉండాలి. ఈ కోర్సు చదివే విద్యార్థులు సేఫ్టీ (రక్షణ) విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలి. ఎలక్ట్రికల్ అంటేనే రక్షణ చర్యలు అందులో మిళితమై ఉంటుంది. చివరగా ఇంజనీరింగ్ సబ్జెక్టుల్లో ఎలక్ట్రికల్ అంటే కష్టం అనే అపోహ ఉంది. ఎక్కువ లెక్కల చిక్కులు అని కూడా భావిస్తారు. అయితే, అందులో వాస్తవం లేదు. ఇంటర్మీడియెట్‌లో మేథ్స్ ఒక సబ్జెక్టుగా చదివి, ఆపై ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఈ లెక్కలు పెద్ద కష్టం కానే కాదు. ఎలక్ట్రికల్ సర్క్యూట్స్‌పై పట్టు సాధించాలి.

కోర్సులో..

- ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో సర్క్యూట్స్ కీలకం. దీనిపై పూర్తి స్థాయి పట్టు సాధించిన వ్యక్తి ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా వృత్తిలో చాలా బాగా ఇమిడిపోవచ్చు. ఈ కోర్సులో పవర్ ప్రొడక్షన్, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ (విద్యుత్తు ఉత్పత్తి, చేరవేత, పంపిణి)పై విస్తృత అవగాహన సాధించాల్సి ఉంటుంది. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిగ్రీలో భాగంగా ఎలక్ట్రికల్ సర్క్యూట్స్, పవర్ సిస్టమ్స్, పవర్ ఎలక్ట్రికల్, సంబంధిత మెషీన్స్, మెజర్‌మెంట్స్, కంట్రోల్ సిస్టమ్స్, యుటిలైజేషన్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, మైక్రోప్రాసెసర్స్ తదితరాలను అధ్యయనం చేయాల్సి ఉంటుంది. అలాగే మెకానికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్‌తో కలగలిసిన అంశాలూ ఉంటాయి. వాటితో ఈ కోర్సుకు ఉన్న అనుబంధం మేరకు చదవాల్సి ఉంటుంది. ఆపై పీజీ చేయాలనుకుంటే పవర్ ఎలక్ట్రానిక్స్, పవర్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ డ్రైవ్స్, కంట్రోల్ సిస్టమ్స్ లలో చేయవచ్చు.
- ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌ను ఎంపిక చేసుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కొన్ని అంశాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. ఎంపిక చేసుకున్న కాలేజీలో ఈ కోర్సు నాలుగేళ్ళు చదివి కనీసం ఒక బ్యాచ్ వెళ్ళినట్లయితే మంచిది. ఎలక్ట్రికల్ విభాగం కింద కనీసం ఇద్దరు ప్రొఫెసర్లు, మూడు నుంచి నలుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు, ఎనిమిది మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండి తీరాలి. టీచర్, విద్యార్థి నిష్పత్తి 1:15గా ఉండటం శ్రేయస్కరం. ఎలక్ట్రిక్ సాఫ్ట్‌వేర్ ఉన్న లేబరేటరీ ఉండాలి. అందులో తప్పనిసరిగా కంప్యూటర్ లేబ్, పవర్ లేబ్, మెకానిక్స్ లేబ్, మెజర్‌మెంట్ లేబ్, కంట్రోల్ లేబ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ లేబ్ ఉండాలి. లేబరేటరీ సేఫ్టీ అంటే రక్షణ వ్యవహారమూ అవసరమే. ముఖ్యంగా సేఫ్టీ మేట్స్ ఉన్నాయో లేదో చూడాలి. చక్కని లైబ్రరీ ఉండాలి. సాధారణంగా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఈ బ్రాంచ్ చదువుకున్న విద్యార్థులను రాష్ట్ర విద్యుత్తు సంస్థలు జెన్కో, ట్రాన్స్‌మిషన్‌కితోడు బిహెచ్ఇఎల్, ఎన్‌టిపిసి, ట్రాన్స్‌ఫార్మర్ కంపెనీలు తీసుకుంటున్నాయి.

ఐడియాతోనే సక్సెస్

- స్వస్థలం: ప్రొద్దుటూరు, కడప జిల్లా
- తండ్రి: ప్రభాకర రెడ్డి(స్టాక్ మార్కెట్ బిజినెస్)
- తల్లి: వరలక్ష్మి (గృహిణి)
- తమ్ముడు: ప్రణయ్ రెడ్డి (తొమ్మిదో తరగతి)
- టెన్త్, ఇంటర్: 10/10
- జెఇఇ మెయిన్: 99.99 (జనవరి), 99.97 (సెప్టెంబర్)
- జెఇఇ అడ్వాన్స్‌డ్: 345 / 396 (రెండో ర్యాంక్)
- హాబీలు: క్రికెట్, స్విమ్మింగ్, సినిమాలు
- లక్ష్యం: సొంతంగా ఏదైనా



- గంగుల భువన్ రెడ్డి
జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో రెండో ర్యాంకర్

- ఏడో తరగతి వరకు సొంతూళ్లోనే చదువుకున్నాను. ఎనిమిది నుంచి ప్రత్యేక శిక్షణ తీసుకున్నాను. ఆ తరగతి నుంచే కాన్సెప్ట్ క్లారిటీపై దృష్టిపెట్టాను. ఫలితంగా ఇంటర్‌కు వచ్చేసరికే ఎలా చదువుకోవాలనే విషయమై స్పష్టత వచ్చింది. పాఠం చెబుతున్నప్పుడు శ్రద్ధగా వింటాను. ఆపై కాన్సెప్ట్(భావన) విషయంలో స్పష్టత సాధిస్తాను. అందులో క్లారిటీ ఉంటేనే ముందుకు వెళ్ళగలుగుతాం. స్ట్రెయిట్ పద్ధతిలో మొదట ప్రాబ్లెమ్స్‌ను సాల్వ్ చేస్తాను. తదుపరి ప్రాక్టీస్‌లో భాగంగా సదరు ప్రాబ్లెమ్‌ను వేగంగా, కచ్చితంగా చేసేలా చూసుకుంటాను. మొదట స్పష్టత తదుపరి ప్రాక్టీస్‌ను బట్టి మన ఆలోచనలూ పెరుగుతాయి. వేగానికి తోడు కాలిక్యులేషన్స్ విషయం కచ్చితత్వం సాధించాలి. అప్పుడే జెఇఇ అడ్వాన్స్‌డ్ వంటి పరీక్ష రాయగలుగుతాం.
- టెన్త్, ఇంటర్‌లో నాలుగైదేళ్ల ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే మనకే వాటి తీరు అర్థమవుతుంది. ఇంటర్‌లో రెండు మార్కుల ప్రశ్నలతోనే కొద్దిగా ఇబ్బంది కలుగుతుంది. అదే పోటీ పరీక్షల విషయానికి వస్తే, ఎక్కువ భాగం ఈ రెండు మార్కుల ప్రశ్నల మాదిరిగానే ఉంటాయి. జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో కఠినత్వం మరింత అధికంగా ఉంటుంది. సిలబస్ పరిధిలోనే ప్రశ్నలు అడిగినప్పటికీ, స్పష్టంగా ఆలోచిస్తే తప్ప సాల్వ్ చేయలేని పరిస్థితి ఉంటుంది. పోటీ పరీక్షల్లో ప్రశ్న చూడగానే ఐడియా రావడం ప్రధానం. ప్రాబ్లెమ్ చూడగానే అదెలా చేస్తే సొల్యూషన్ సులువుగా లభిస్తుందన్న విషయమై మెరుపు మాదిరిగా ఆలోచన కలగాలి.

సబ్జెక్టుల వారీగా

లెక్కల్లో టీచర్ సాధారణంగా మెయిన్ మోడల్స్ అన్నీ బోధిస్తారు. అవన్నీ అర్థం చేసుకున్న తరవాత రిలేటెడ్ ప్రాబ్లెమ్స్‌ను చేయాలి. బేసిక్ ఫార్ములాలను మైండ్‌లో అదీ క్రిస్టల్ క్లియర్‌గా ఫిక్స్ చేసుకోవాలి. ఫిజిక్స్ నాకు ఇష్టమైన సబ్జెక్టు. ఇందులోనూ కాన్సెప్ట్ తెలుసుకోవడమే కాదు, ప్రాబ్లెమ్‌కు అన్వయించాలంటే ఆలోచన చాలా ముఖ్యం. హెచ్‌సి వర్మ పుస్తకం దీనికి బాగా ఉపయోగపడుతుంది. బేసిక్స్ తెలుసుకోవచ్చు. జనరల్ ఐడియా కూడా వస్తుంది. ఐడియాను ప్రాబ్లమ్‌కు అప్లయి చేయాల్సి ఉంటుంది. కెమిస్ట్రీకి ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలను క్షుణ్ణంగా చదువుకుంటే సిలబస్ చాలావరకు కవర్ అవుతుంది. ఫిజికల్ కెమిస్ట్రీలో కొద్దిపాటి థియరీ ఉంటుంది. అది బాగా చదువుకోవాలి. ఇందులో థియరీ లేదంటే ప్రాబ్లెమ్ ఏదైనా సిలబస్ పరిధిలోనే ఉంటుంది. అదే ఈ సబ్జెక్టులో ఉన్న వెసులుబాటు.

నాన్నతో మాట్లాడితే చాలు

ఒత్తిడికి గురైనప్పుడు నాన్నగారితో మాట్లాడితే చాలు, చాలా వరకు బైటపడతాను. స్నేహితులతో కొద్దిసేపు గడిపినా ఒత్తిడి నుంచి రిలీఫ్ పొందగలను. జనవరి విడత జెఇఇ మెయిన్ రాసినప్పుడు కొన్ని మెమరీ ప్రశ్నల విషయంలో కొద్దిగా ఇబ్బంది పడ్డాను. అప్పుడు స్ట్రెస్ అనిపించింది. అది తప్ప పెద్దగా స్ట్రెస్‌కు గురైన సందర్భాలు లేవనే చెప్పాలి. నాన్నగారికి పుస్తకాలు చదవడం హాబీ. నన్నూ చదవమంటారు. పలు పుస్తకాలు సూచించారు కూడా. ఇప్పుడిక వాటిపై కూడా దృష్టి పెట్టాలి. బాంబే ఐఐటిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో చేరుతాను. సొంతంగా ఏదైనా ఆరంభించాలన్నది నా ఆలోచన.



పిల్లల్ని స్వేచ్ఛగా ఆలోచించనివ్వాలి

- ప్రభాకర రెడ్డి(తండ్రి)

జేమ్స్ అలెన్ పుస్తకానికి తెలుగు అనువాదం 'మనిషంటే అతని ఆలోచనలే' హైస్కూల్ స్థాయిలోనే చదవదగ్గ పుస్తకం. ఆలోచనల్లో స్పష్టతకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా చిన్నతనంలో ఇది ఎందుకు చదవలేకపోయనా అని అనిపిస్తూ ఉంటుంది. అకడమిక్‌గా నాకు పెద్ద అర్హతలు లేవు. అయినప్పటికీ పుస్తకాలు చదవడం నాకు వ్యాపకం. సొంతంగా నాకు లైబ్రరీ ఉంది. అన్ని రకాల పుస్తకాలు చదువుతుంటాను. రోజుకు కనీసం రెండు గంటలైనా పుస్తకాలు చదవందే నాకు తోచదు. ఎలాంటి డైవర్షన్ పెట్టుకోకుండా అనుకున్న ఆలోచన దిశగా ముందడుగు వేయండని మాత్రమే నా పిల్లలు ఇద్దరికీ చెబుతుంటాను. ఆలోచనలను అదుపు చేసుకోగలిగితే ఎంతటి ఘనకార్యాన్ని అయినా సులువుగా సాధించవచ్చని నమ్ముతాను, అదే నా పిల్లలకు చెబుతుంటాను.

వర్క్ ఫ్రమ్ హోం

జూమ్ బాస్

ప్రపంచ చరిత్రలో 2020 సృష్టించిన అలజడి అంతా ఇంతా కాదు. కొవిడ్-19 కారణంగా కొలువుల తీరే మారిపోయింది. ఆఫీసులు, కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోమ్(ఇంటి నుంచే పని) విధానానికి మారి కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇందులో భాగంగానే 'జూమ్ బాస్' చర్చ తెరపైకి వచ్చింది. అకస్మాత్తుగా వచ్చిన ఈ మార్పు ఉద్యోగులకు పలు సవాళ్లు విసురుతోంది. ఈ నేపథ్యంలో.. జూమ్ బాస్ అంటే ఏమిటి.. వర్క్ ఫ్రమ్ హోమ్‌తో సవాళ్లు, పరిష్కార మార్గాలపై ప్రత్యేక కథనం...

- ఇంటి నుంచే పనితో అనేక సవాళ్లు
- వర్క్, పర్సనల్ లైఫ్ బ్యాలెన్స్ తప్పే ఆస్కారం
- సమయ పాలన ముఖ్యం అంటున్న నిపుణులు

వీడియో కాల్

జూమ్ బాస్.. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న చాలా మందికి ఇప్పుడీ పదం సుపరిచితం. ప్రస్తుతం పలు కంపెనీలు తమ ఉద్యోగులను పని వేళల్లో జూమ్ వీడియో కాల్‌లో ఉంటూ పనిచేయాలని సూచిస్తున్నాయి. దీన్నే జూమ్ బాస్ అని అంటున్నారు. వర్క్–లైఫ్ బ్యాలెన్స్‌కు ఈ విధానం ఉపయోగపడుతుందని కంపెనీలు భావిస్తున్నాయి. ఉద్యోగులు ఆన్‌లైన్ రూమ్(జూమ్ బాస్)లో ఉండి పనిచేయడం వల్ల ఆఫీస్‌లో కూర్చుని పనిచేసిన భావన కలుగుతుందంటున్నారు. పనికి సంబంధించిన సందేహాలు, సలహాల కోసం ప్రత్యేకంగా ఆన్‌లైన్ మీటింగ్స్ పెట్టాల్సిన పనిలేకుండా.. అప్పటికప్పుడే సహ ఉద్యోగులను, మేనేజర్లను అడిగి తెలుసుకునేందుకు వీల వుతుందంటున్నారు. జూమ్ బాస్ విధానం అమల్లో ఉన్నప్పటికీ.. టీ, స్నాక్స్, ఇతర వ్యక్తిగత అవసరాల కోసం ఉద్యోగులకు సమయం ఇస్తున్నట్లు కంపెనీలు వెల్లడిస్తున్నాయి.

భిన్నాభిప్రాయాలు

జూమ్ బాస్ విధానంపై భిన్నాభిప్రాయం వ్యక్తమవుతోంది. కొందరు ఈ విధానం వల్ల ఉద్యోగుల్లో ప్రొఫెషనలిజం పెరుగుతుందంటున్నారు. అలాగే వీడియో కాల్‌లో ఉండాల్సి రావడంతో.. ఉద్యోగులు ఆఫీస్‌కు వెళ్తున్నట్టే.. డ్రెస్సింగ్, ఇతరత్రాల పరంగా సన్నద్ధం అవుతారని పేర్కొంటున్నారు. ఇది ప్రొడక్టివిటీ పెరిగేందుకు దోహదపడుతుందనే అభిప్రాయం నెలకొంది. అదే సమయంలో జూమ్ బాస్‌పై కొంతమంది ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మేనేజర్లు నిత్యం వీడియో ద్వారా చూస్తుంటేనే.. ఉద్యోగులు పనిచేస్తారనే భావన సరైంది కాదంటున్నారు.

సమయపాలన

వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సంబంధించి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సవాళ్లలో సమయ పాలన ప్రధానమైంది. వర్క్ చేసేది ఇంటి నుంచే కదా.. గంట లేదా అరగంట పాటు ఆఫీసుకు వెళ్లేందుకు ప్రయాణించాల్సిన పనిలేదనే భావనతో చాలామంది రాత్రి ఎక్కువ సేపు మేల్కొని.. ఆలస్యంగా నిద్ర లేస్తున్నారు. టీవీ, ఇతరత్రా వ్యాపకాలకు అధిక సమయం కేటాయిస్తున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్‌లోనూ ఆఫీస్ ఉందనే భావనను ఉద్యోగులు కలిగుండాలని నిపుణులు సూచిస్తున్నారు. త్వరగా పడుకొని ఉదయాన్నే నిద్రలేవాలి. ఆఫీస్‌కు వెళ్లినట్టే సిద్ధమవ్వాలి. చేయాల్సిన వర్క్, టాస్కలతో జాబితాను రూపొందించుకోవాలి. ప్రతి టాస్క్‌పై ఎంత సమయం వెచ్చించాలో నిర్దేశించుకోవడం ద్వారా.. ఏరోజు పని ఆ రోజే పూర్తి చేసేందుకు వీలుంటుంది.

అవరోధాలు, అంతరాయాలు

వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నప్పుడు నిర్దిష్ట సమయాల్లో బ్రేక్ తీసుకోవాలి. అలా కాకుండా.. 'ఆకలేస్తుంది స్నాక్స్ తింటాను, కొద్దిసేపు యూట్యూబ్ చూస్తూ రిలాక్స్ అవుతాను, ఒక గంటసేపు నిద్రపోతాను' అంటూ.. వర్క్‌కు బ్రేక్ ఇవ్వడం మంచిది కాదు. ఇలా చేయడం వల్ల శారీరక ఆరోగ్యం, ప్రొడక్టివిటీ దెబ్బతింటాయి. ఇలాంటి సమస్యల నుంచి బయటపడేందుకు ప్రత్యేకమైన వర్క్ స్పేస్(పనిచోటు)ను ఏర్పాటు చేసుకోవాలి. అంతేకాకుండా సొంతంగా పని ప్రణాళిక సిద్ధం చేసుకొని.. దాన్ని తప్పనిసరిగా అనుసరించాలి. అలాగే పర్సనల్ మొబైల్‌ను స్విచ్చాఫ్ చేయడం మేలు. లేదా కనీసం సోషల్ మీడియా నోటిఫికేషన్స్‌ను ఆఫ్ చేయాలి. తద్వారా వర్క్ ఫ్రమ్ హోమ్‌లో స్వీయ పనితీరును మెరుగుపరచుకోవచ్చు.

టీమ్ కమ్యూనికేషన్

ఇంటి నుంచే పనిచేసే ఉద్యోగులకు పలు డిజిటల్ కమ్యూనికేషన్ టూల్స్ అందుబాటులో ఉన్నాయి. సందేహం తలెత్తగానే వెంటనే నివృత్తి చేయాల్సిందిగా సహ ఉద్యోగులపై ఒత్తిడి చేయడం సరికాదు. అలాగని సమాధానం కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పనిలేదు. విషయ ప్రాధాన్యాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలి. ఆ దిశగా టీమ్ కొలాబరేషన్ టూల్స్.. తరుచూ ఆన్‌లైన్ మీటింగ్స్‌లో పాల్గొనడం.. సంకోచించకుండా బృందంలోని ఇతర సభ్యులతో కమ్యూనికేట్ చేయడం వంటివి ఉపయోగపడతాయి.

వర్క్ ఫ్రమ్ హోమ్-భారతీయులు

వర్క్ ఫ్రమ్ హోమ్(డబ్ల్యూఎఫ్‌హెచ్)కు సంబంధించి దేశంలోని ఉద్యోగులపై ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో ఆశ్చర్యకర ఫలితాలు వెలువడ్డాయి. అవి..

డబ్ల్యూఎఫ్‌హెచ్ వల్ల ప్రయాణ సమయం కలిసొస్తుంది	64%
కుటుంబంతో గడిపేందుకు సమయం దొరుకుతోంది	47%
డబ్ల్యూఎఫ్‌హెచ్ వల్ల సరిగా పనిచేయలేకపోతున్నాం	20%

ఆఫీసుకు వెళ్లకపోవడం వల్ల కోల్పోతున్నవేంటి?!

కొలీగ్స్(సహ ఉద్యోగులు)తో కలిసి కాఫీ తాగడం	41%
సాధారణ ముచ్చట్లు	50%
సాధారణ పని వాతావరణం	65%
ఫేస్ 2 ఫేస్ కలిసి పనిచేయడం	69%

వీటితోపాటు వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సంబంధించి రెగ్యులర్ షెడ్యూల్స్ పాటించట్లేదని 23 శాతం మంది, బ్రేక్ ఫాస్ట్ స్కిప్ చేస్తున్నామని 23 శాతం మంది, రోజూ ఒకే సమయానికి వర్క్‌ను ప్రారంభించట్లేదని 28 శాతం మంది, నిర్దిష్ట భోజన వేళలను పాటించట్లేదని 49 శాతం మంది పేర్కొన్నారు.

టెక్నాలజీ సవాళ్లు

వర్క్ ఫ్రమ్ హోమ్ పరంగా ఎదురయ్యే సవాళ్లలో టెక్నాలజీ సమస్య కీలకమైంది. సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఆఫీస్ తరహాలో ఐటీ డిపార్ట్‌మెంట్ నేరుగా అందుబాటులో ఉండదు. ఇంటర్నెట్ సైతం ఇబ్బంది పెట్టొచ్చు. కాబట్టి ఉద్యోగులు ఇంటర్నెట్, కంప్యూటర్ మొరాయించినప్పుడు బ్యాకప్ ప్లాన్‌ను సిద్ధం చేసుకోవాలి. ఇందులో భాగంగా వేరే ల్యాప్‌టాప్‌ను అందుబాటులో ఉంచుకోవడం.. డేటా ప్లాన్‌ను సరిచూసుకోవడం.. మొబైల్ హాట్‌స్పాట్ పనిచేస్తుందో లేదో పరీక్షించుకోవడం వంటివి చేయాలి. సొంతంగా సరిచేయలేని సమస్యలు ఎదురైనప్పుడు.. ఐటీ విభాగాన్ని సంప్రదించేందుకు మొహమాట పడరాదు.

బ్యాలెన్స్ తప్పే ఆస్కారం

సంప్రదాయ ఆఫీస్ వర్క్ అయితే.. పని, పర్సనల్ లైఫ్ మధ్య తేలిగ్గానే సమతుల్యత పాటించొచ్చు. కాని ఇంటి నుంచే పనివిధానంలో ఇది కొంత కష్టంతో కూడుకున్నదే! వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న అనేక మంది ఉద్యోగులు ఒత్తిడి, నిద్రలేమికి గురవుతున్నారని.. వర్క్, పర్సనల్ లైఫ్ బ్యాలెన్స్ లోపిస్తోందని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ సమస్య నుంచి బయటపడేందుకు లివింగ్ స్పేస్, వర్క్ స్పేస్‌లు వేర్వేరుగా ఉండేలా చూసుకోవాలి. ప్రత్యేకంగా వర్క్ డెస్క్‌ను ఏర్పాటు చేసుకోవాలి. టీమ్ లీడర్, ఇతర సభ్యులతో కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చూసుకోవాలి.

గెస్ట్‌కాలం

ప్రేమతో ఫిజిక్స్

- శాంతి స్వరూప్ భట్నాగర్-2020 అవార్డు విజేత
- యూఓహెచ్ ఫిజిక్స్ ప్రొఫెసర్ సురాజిత్ ధారా

ఫిజిక్స్ అంటే ఓ పట్టాన అర్థంకాని ఈక్వేషన్ల సమాహారం.. చాలామంది విద్యార్థుల్లో ఉండే అభిప్రాయం ఇది! అది అపోహమాత్రమేనని.. ఒక్కసారి ఈ సబ్జెక్టును ప్రేమతో చదివితే.. అద్భుతాలను ప్రపంచానికి పరిచయం చేయవచ్చంటున్నారు.. ప్రతిష్టాత్మక శాంతి స్వరూప్ భట్నాగర్ 2020 విజేత, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (యూఓహెచ్), స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ సురాజిత్ ధారా. పశ్చిమ బెంగాల్‌లోని మారుమూల పల్లె నుంచి వచ్చిన ఆయన.. ఓవైపు ప్రొఫెసర్‌గా విద్యార్థులను తీర్చిదిద్దుతునే.. మరోవైపు తనకు ఇష్టమైన ప్రయోగాలు చేసి అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. ఫిజిక్స్‌లో చేసిన ప్రయోగాలకు కేంద్ర ప్రభుత్వం ప్రొఫెసర్ సురాజిత్ ధారాను 'శాంతిశ్వరూప్ భట్నాగర్–2020' అవార్డుకు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్ సురాజిత్‌తో ఈ వారం గెస్ట్‌కాలం..

టీచర్ అవ్వాలని ఇష్టంతో చదివాను

విద్యార్థులు తాము చూసిన సమాజం నుంచి తమకు నచ్చిన అంశాలను ఎంచుకుంటారు. కెరీర్‌ను కూడా అందుకు అనుగుణంగానే మలచుకుంటారు. డాక్టర్, ఇంజనీర్, పోలీస్ ఆఫీసర్ వంటి కెరీర్‌లు అలాగే నిర్ణయించుకుంటారు. నేను పుట్టింది, చదువుకుంటూ పెరిగింది.. పశ్చిమ బెంగాల్‌లోని కిస్నోబాటి గ్రామంలో! స్థానిక పాఠశాలలో చదువుకున్నాను. బెంగాల్‌లో ఉపాధ్యాయులకు ఇచ్చే గౌరవం మరెవరికీ ఉండదు. మా నాన్న పెద్దగా చదువుకోలేదు. చిరు వ్యాపారం నడుపుతూ వ్యవసాయం కూడా చేసేవారు. మా దూరపు బంధువు ఒకరు ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయుడిగా పని చేసేవారు. ఆయన్ను చూస్తూ పెరిగాను. ఆయన సూచనలు పాటిస్తూ ఫిజిక్స్‌పై ఇష్టం పెంచుకున్నాను. అలా ఫిజిక్స్ సబ్జెక్టు నా జీవితంలో భాగమైపోయింది. బుర్ద్వాన్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ, ఎంఎస్సీ(ఫిజిక్స్) పూర్తి చేశాను.

ఆర్ఆర్ఐ జీవితాన్నే మార్చేసింది

ఉపాధ్యాయుడిగా చేరాలని భావిస్తున్న సమయంలో శ్రేయోభిలాషుల సలహా మేరకు 'రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్'(ఆర్ఆర్ఐ–బెంగళూరు)లో పీహెచ్‌డీ చేసేందుకు దరఖాస్తు చేశాను. అక్కడ సీటు రావడంతో నా జీవితమే మారిపోయింది. పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు స్థానికంగా చదువుకున్న నేను.. తొలిసారి బెంగాల్ వదిలి బెంగళూరు వచ్చాను. 1998–2003 మధ్య మా గురువు ప్రొఫెసర్ ఎన్.వి. మధుసూదన్ ఆధ్వర్యంలో ఫిజిక్స్‌లో పీహెచ్‌డీ చేశాను. ప్రస్తుతం నాకు ప్రభుత్వం 2020 సంవత్సరానికి ఫిజిక్స్‌లో 'శాంతి శ్వరూప్ భట్నాగర్' అవార్డు ప్రకటించింది. ఇదే అవార్డును మా గురువు ఎన్.వి.మధుసూదన్, ఆయన గురువుకు కూడా ఇదే అవార్డు వరించింది. ఒకే ఇన్‌స్టిట్యూట్ నుంచి ఒకే విభాగానికి చెందిన ముగ్గురం ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడం గర్వంగా ఉంది.



బిట్స్ పిలానీ టు యూఓహెచ్

ఆర్ఆర్ఐలో పీహెచ్‌డీ పూర్తికాగానే.. 2004లో బిట్స్ పిలానీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం వచ్చింది. మూడేళ్లు అక్కడే పనిచేశాక.. 2006లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరాను. ఇక్కడ పనిచేస్తూనే ఫిజిక్స్‌లో మరింత విజ్ఞానం సంపాదించేందుకు జపాన్‌లోని టోక్యో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 'ఆర్గానిక్ అండ్ పాలిమరిక్ మెటీరియల్స్'పై పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ చేశాను. తిరిగి వచ్చాక యూఓహెచ్‌లోనే ప్రయోగాలు ప్రారంభించాను.

'లిక్విడ్ క్రిస్టల్'కు అవార్డు

మనం నిత్యం వినియోగించే స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టెలివిజన్, కంప్యూటర్ వంటి పరికరాల స్క్రీన్స్‌ను 'లిక్విడ్ క్రిస్టల్స్(ఎల్‌సీడీ)'తో రూపొందిస్తారు. ఈ టెక్నాలజీకి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం దేశీయంగా లేకపోవడంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. నేను దీనిపై ప్రయోగాలు చేసి చాలా చౌకైన, నాణ్యమైన ఎల్‌సీడీ రూపకల్పనకు నాంది పలికాను. ఇందుతో తొలిసారి దేశీయంగా 'బెంచ్ టాప్ రబ్బింగ్ మిషీన్'ను సైతం ప్రపంచంలోనే చౌకగా తయారు చేసి వినియోగంలోకి తెచ్చాను. ఈ ప్రయోగానికి కేంద్ర ప్రభుత్వం ఫిజిక్స్‌లో 'శాంతి స్వరూప్ భట్నాగర్–2020' అవార్డు ప్రకటించింది.

అద్భుతమైన మేధా సంపత్తి మనది

మనదేశ యువతలో అద్భుతమైన మేధా సంపత్తి ఉంది. అయితే, దానికి సరైన మార్గనిర్దేశం అవసరం. చదువులు అంటే ఇంజనీరింగ్, మెడిసిన్ వంటివే కాదు.. సైన్స్‌తో అద్భుతాలు చేయవచ్చు. పేరు ప్రఖ్యాతులతో పాటు, దేశానికి, ప్రపంచానికి అవసరమైన ఆవిష్కరణలు అందించొచ్చు. విద్యార్థులు సైన్స్ కోర్సులు అంటే భయపడుతుంటారు. కాని ఇష్టపడి చదివితే ఫిజిక్సే కాదు.. ఏ సైన్స్ సబ్జెక్ట్ అయినా తేలిగ్గా అర్థమవుతుంది. అందుకు మారుమూల గ్రామం నుంచి వచ్చిన నేనే ఉదాహరణ. నా వద్ద రీసెర్చ్ చేసిన ఎనిమిది మంది విద్యార్థుల్లో ఏడుగురు ప్రపంచ ప్రసిద్ధ యూనివర్సిటీల్లో పోస్ట్ డాక్టొరల్‌కు ఎంపికయ్యారు. వారు చేస్తున్న ప్రయోగాలు ప్రపంచానికి ఎంతో మేలు చేస్తాయి.

కెరీర్ కౌన్సెలింగ్

డైరీ జాబ్ అందుకునేదెలా..!

- నేను బీపీసీ చదువుతున్నాను. డైరీ రంగంలో కెరీర్ ప్రారంభించాలనుకుంటున్నాను. డైరీ సెక్టార్‌లో కెరీర్‌కు అవకాశం కల్పించే యూజీ, పీజీ, డిప్లొమా కోర్సుల గురించి తెలపండి?

రాము.

✤ డైరీ సైన్స్ అండ్ టెక్నాలజీల్లో డిప్లొమా, గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్, డాక్టోరల్ స్థాయిల్లో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణతతో డిప్లొమా, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు. యూజీ స్థాయిలో బీఎస్సీ డైరీ సైన్స్, బీటెక్ డైరీ టెక్నాలజీ, బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హజ్బెండ్రీ కోర్సుల్లో చేరొచ్చు. వీటిలో బ్రీడింగ్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలు, హెల్త్‌కేర్, ఫాం మేనేజ్‌మెంట్, మిల్క్ ప్రొడక్ట్స్, డైరీ కెమిస్ట్రీ, బ్యాక్టీరియాలజీల గురించి అధ్యయనం చేస్తారు. బ్యాచిలర్స్ అనంతరం స్పెషలైజేషన్ కోసం మాస్టర్స్‌ను ఎంచుకోవచ్చు. ఈ దిశగా ఎమ్మెస్సీ డైరీసైన్స్, ఎంటెక్ డైరీ టెక్నాలజీ కోర్సుల్లో చేరొచ్చు. డైరీ కోర్సులు పూర్తి చేసిన వారికి డైరీ మేనేజర్, ఫాం మేనేజర్, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్, డైరీ ప్రొడక్ట్ మేనేజర్, డైరీ సైంటిస్ట్, డైరీ న్యూట్రిస్ట్, డైరీ టెక్నాలజిస్టు, టీచింగ్ ఫ్యాకల్టీ కొలువులు లభిస్తాయి. డైరీ రంగంలో అమూల్, నెస్లే, రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రిటానియా ఇండస్ట్రీస్, మదర్ డైరీ, వడీలాల్ గ్రూప్ తదితరాలు టాప్ రిక్రూటర్లుగా ఉన్నాయి.

- ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తిచేశాను. ఈ బ్రాంచ్‌తో నాకు లభించే అవకాశాల గురించి తెలపండి?

గుర్నేశ్వర్ శివర్చక

✤ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఏరోనాటికల్ ఇంజనీర్లకు డిమాండ్ ఉంది. ఎయిర్ ట్రాఫిక్, రక్షణ రంగంలో పెట్టుబడులు పెరుగుతుండటం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పొచ్చు.

✤ **అవకాశాలు:** ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన వారికి విమానయాన సంస్థల్లో, విమాన తయారీ విభాగాల్లో, ఎయిర్ టర్బైన్ ప్రొడక్షన్ ప్లాంట్స్, ఏవియేషన్ పరిశ్రమ, అంతరిక్ష పరిశోధన సంస్థలు, హెలికాప్టర్ కంపెనీలు, శాటిలైట్ మాన్యుఫాక్చరింగ్, రక్షణ దళాలు, ఏవియేషన్ సంబంధిత ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది.

✤ **జాబ్ ప్రొఫైల్:** ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన అభ్యర్థులు ఉద్యోగపరంగా అసిస్టెంట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీర్, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్, ఏరోస్పేస్ డిజైన్ చెకర్, ఎయిర్ క్రాఫ్ట్ ఇంజనీర్, ఎయిర్‌క్రాఫ్ట్ ప్రొడక్షన్ మేనేజర్, థర్మల్ డిజైన్ మేనేజర్ వంటి ఉద్యోగాలు దక్కించుకోవచ్చు.

స్కాలర్‌షిప్స్

మైనారిటీ బాలికలకు
ఆర్థిక చేయూత

- బేగం హజ్రత్ మహల్ స్కాలర్‌షిప్‌కు నోటిఫికేషన్ విడుదల
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది 31.10.2020

మైనారిటీ వర్గాలలోని పేద విద్యార్థినులకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించే బేగం హజ్రత్ మహల్ నేషనల్ స్కాలర్‌షిప్‌కు నోటిఫికేషన్ వెలువడింది. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పరిధిలోని ఢిల్లీలోని మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్‌షిప్స్ అందిస్తోంది. ప్రస్తుతం 2020–21 ఏడాదికి సంబంధించి ప్రకటన విడుదలైంది. ఆసక్తిగల విద్యార్థినులు అక్టోబర్ 31 తేదీలోపు తమ దరఖాస్తులను పంపాల్సి ఉంటుంది.

బేగం హజ్రత్ మహల్ స్కాలర్‌షిప్

మైనారిటీ వర్గాలకు(ముస్లిం, క్రైస్తవ, జైన, బౌద్ధ, పార్సీ) చెందిన ప్రతిభావంతులైన అమ్మాయిల విద్యాభివృద్ధికి ఆర్థిక సమస్యలు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో ప్రారంభించిందే బేగం హజ్రత్ మహల్ స్కాలర్‌షిప్. 2003 మే 3న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అప్పటి ప్రధాని వాజ్‌పేయి చేతుల మీదుగా ఈ స్కాలర్‌షిప్ పథకాన్ని ప్రారంభించారు. తొమ్మిది, పది, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం చదివే విద్యార్థినులు ఈ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎవరు అర్హులు

- మైనారిటీ వర్గాలకు చెందిన అమ్మాయిలు మాత్రమే ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు అర్హులు.
- దేశ వ్యాప్తంగా 9వ తరగతి, పదో తరగతి, ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతుండాలి. అలాగే గతేడాది చదివిన తరగతిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి.
- కుటుంబ వార్షికాదాయం 2 లక్షలు మించకూడదు. కుటుంబంలో ఇద్దరికి మాత్రమే ఈ స్కాలర్‌షిప్ పొందే అవకాశం ఉంటుంది.

ఉపకార వేతనం ఇలా

- తొమ్మిది, పదో తరగతి చదువుతున్న విద్యార్థుల కు రూ.5000; అలాగే 11,12తరగతి (ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్) చదివే విద్యార్థులకు రూ.6000 స్కాలర్‌షిప్‌గా అందిస్తారు. విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌లోకి నేరుగా సదరు మొత్తాన్ని జమ చేస్తారు.
- 2011 జనాభా లెక్కలు ప్రామాణికంగా తీసు కొని ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న ఆయా మతాల జనాభా ప్రకారం స్కాలర్‌షిప్ మొత్తాన్ని అందిస్తారు.
- స్కాలర్‌షిప్ పొందుతూ.. చదువు మధ్యలో మానేస్తే స్కాలర్‌షిప్‌ను రద్దు చేస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఇతర స్కాలర్‌షిప్స్ పొందే విద్యార్థినులు ఈ స్కీమ్ దరఖాస్తుకు అనర్హులు.
- స్కాలర్‌షిప్ ప్రారంభించినప్పటి నుంచి దేశ వ్యాప్తంగా ఇప్పటివరకు 8,84,864 మంది విద్యార్థినులకు దాదాపు రూ.669.36 కోట్లను స్కాలర్‌షిప్‌గా అందించారు.

ధ్రువపత్రాలు

ఆధార్‌కార్డ్, ఆదాయ ధ్రువపత్రం, స్కూల్ వెరిఫికేషన్ ఫామ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, విద్యార్హతలకు సంబంధించిన మార్క్స్ షీట్, మైనారిటీ కమ్యూనిటీకి సంబంధించి సెల్ఫ్ డిక్లరేషన్ సర్టిఫికేట్, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఉండాలి.

ఎంపిక విధానం

విద్యార్థులు తమ అకడమిక్ పరీక్షల్లో సాధించిన మార్కులు, కుటుంబ వార్షికాదాయాన్ని పరిగణన లోకి తీసుకొని.. అర్హులను స్కాలర్‌షిప్స్‌కు ఎంపిక చేస్తారు.

దరఖాస్తు విధానం

- ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత స్కాలర్‌షిప్ పోర్టల్ నుంచి స్కూల్ వెరిఫికేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని.. అందులో వివరాలు నమోదు చేసి.. ఫోటో అతికించి, స్కూల్ ప్రిన్సిపల్ సంతకం, ఫోటోపై స్కూల్ స్టాంప్ వేయించాలి. అనంతరం ఆ ఫారాన్ని స్కాన్‌చేసి, ఆదాయ ధ్రువపత్రం జతచేసి అప్‌లోడ్ చేయాలి. దరఖాస్తు ప్రింట్ పంపాల్సిన అవసరం లేదు.

ముఖ్యమైన సమాచారం

- దరఖాస్తులకు చివరి తేదీ : 31.10.2020
- దరఖాస్తు ఫీజు : ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు ఎటువంటి దరఖాస్తు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు
- వెబ్‌సైట్ : http://maef.nic.in





ఆర్థిక వ్యవస్థ ఆశాజనకంగా లేదు.. ఫైనాన్షియల్ మార్కెట్ల గమనం ఊహకందట్లేదు.. పెట్టుబడులు పెట్టేదెలా.. పెట్టిన పెట్టుబడులు నష్టపోకుండా కాపాడుకోవడం ఎలా.. ఇలా మదనపడుతున్న వ్యక్తులకు, కంపెనీలకు ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్లు మేమున్నాం..అంటూ భరోసా ఇస్తారు!! ఎక్కడ, ఎప్పుడు, ఎలా ఇన్వెస్ట్ చేయాలనే విషయంపై సలహాలిస్తారు. కోరుకుంటే బాధ్యతలను తమ భుజస్కంధాలపై వేసుకొని లాభాలు ఆర్జించిపెడుతుంటారు. ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కెరీర్‌కు కావాల్సిన విద్యార్హతలు, ఉద్యోగ అవకాశాలు, వేతనాలు, కెరీర్ స్కోప్ గురించి తెలుసుకుందాం...

కెరీర్ ట్రెండ్స్

పెట్టుబడులకు దర్శకత్వం..
ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్!!

వ్యక్తుల వద్ద ఉన్న డబ్బును పెట్టుబడులుగా పెట్టి గణనీయమైన ఆదాయాలను (రిటర్న్స్) రాబట్టడం.. రిస్కును అంచనా వేయడం.. వ్యాపార వృద్ధే ధ్యేయంగా ఒక సంస్థతో మరొక సంస్థను కొనిపించడం వంటివి చేయడమే.. ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్! ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ నిపుణులు క్లయింట్లకు లాభాలను తెచ్చేందుకు షేర్లు, బాండ్లు, ఇతర సెక్యూరిటీలను క్షుణ్నంగా పరిశీలిస్తుంటారు. క్లయింట్ల జాబితాలో వ్యక్తులతో పాటు, సంస్థలు, ఇన్సూరెన్స్ కంపెనీలు, పెన్షన్ ఫండ్స్, కార్పొరేషన్స్, చారిటీలు తదితరాలు ఉంటాయి.

మార్గదర్శకత్వం

ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్లు.. వ్యక్తులు, కంపెనీల వద్ద ఉన్న ధనంతో ఎలా లాభాలు పొందొచ్చో సూచిస్తారు. ఆ దిశగా భవిష్యత్‌లో ఏయే కంపెనీలు మంచి పనితీరు కనబరచనున్నాయి.. ఏవి దిగజారే అవకాశం ఉంది? తదితర అంశాలను శాస్త్రీయంగా అంచనా వేస్తారు. ఇందులో భాగంగా స్మార్ట్ ఫోన్ కంపెనీల నుంచి ఆయిల్, ఆర్గానిక్ ఫుడ్ సంస్థల వరకూ.. అన్నింటి భవిష్యత్ పరిణామాలను (ట్రెండ్స్) అంచనా వేస్తారు. పెట్టుబడులను ప్రభావితం చేసే అంతర్జాతీయ పరిణామాలు, ప్రతికూల వాతావరణం, ఊహించని సంఘటనలు వంటివి నిశితంగా గమనిస్తుంటారు. తదనుగుణంగా పెట్టుబడుల ఉపసంహరణ, మళ్లింపు చేపడతారు. అలాగే ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్లు క్లయింట్ల తరపున ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలు, మార్గాలను అన్వేషించి పెట్టుబడులకు మార్గనిర్దేశం చేస్తారు.

భవిష్యత్ భేష్

రాబోయే దశాబ్దంలో ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ రంగం మరింతగా విస్తరించనుంది. ఈ రంగంలో 2026 వరకు ఏటా 11శాతం మేర ఉపాధి అవకాశాలు పెరగన్నాయని అంచనా. ఫలితంగా పెద్దఎత్తున ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రతిభావంతులైన యువతకు ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ ప్రత్యామ్నాయ కెరీర్‌గా నిలవనుంది. వేతనాల పరంగా చూసినా ఐటీ రంగానికి ఏమాత్రం తీసిపోని కొలువు ఇది.

కోర్సులు ఇవే

ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ రంగంలో కెరీర్‌ను ప్రారంభించాలనుకొనే అభ్యర్థులు.. ఎకనామిక్స్, అకౌంటింగ్, బిజినెస్, స్టాటిస్టిక్స్, ఫైనాన్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బిజినెస్ మేనేజ్‌మెంట్ సబ్జెక్టుల్లో కనీసం బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేయాలి. డిగ్రీతో ఎంట్రీ లెవల్ కొలువులను అందుకోవచ్చు. బీకాం ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్, బీకాం ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఎంబీఏ ఫైనాన్స్ విద్యార్థులకు కెరీర్ పరంగా అదనపు ప్రయోజనం ఉంటుంది. కెరీర్ పరంగా ఉన్నత స్థాయిని అందుకోవాలంటే మాత్రం ఆయా సబ్జెక్టుల్లో మాస్టర్స్‌ను పూర్తి చేయడం తప్పనిసరి. డిగ్రీతో కెరీర్ ప్రారంభించాలనుకొనే అభ్యర్థులు స్టాక్ ఎక్ఛేంజ్, స్టాక్ మార్కెట్‌లకు సంబంధించి స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేయడం లాభిస్తుంది.

విధులు

- **ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ మేనేజర్:** క్లయింట్లకు రిటర్న్స్(ఆదాయాలు) తెచ్చేలా నిర్ణయాలు తీసుకుంటారు. ఇందులో భాగంగా ఫైనాన్షియల్ అనలిస్టులకు అవసరమైన డేటాను అందించి.. లాభదాయక నిర్ణయం తీసుకొనేలా వ్యవహరిస్తారు.
- **మ్యూచువల్ ఫండ్ మేనేజర్:** ధర–ఆదాయాల శాతం, డివిడెండ్స్, బాండ్లు, స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్ ధరలను పరిశీలించి.. క్లయింట్లకు మంచి బాండ్లు, స్టాక్స్‌ను సూచిస్తారు.
- **పోర్ట్ ఫోలియో మేనేజర్:** వయసు, ప్రస్తుత ఆదాయాలు, భవిష్యత్ ఆదాయ సామర్థ్యాలు, రిస్కు తీసుకోగలిగే సామర్థ్యం తదితరాలను పరిశీలించి.. వ్యక్తులకు ఇన్వెస్ట్‌మెంట్‌పై సలహాలు, సూచనలు చేస్తారు. అదేవిధంగా క్లయింట్లకు వేర్వేరు ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీలపై అవగాహన కల్పిస్తారు.

ఇతర జాబ్ ప్రొఫైల్స్

- ఫైనాన్షియల్ అనలిస్ట్ - స్టాక్ బ్రోకర్; - రిస్క్ మేనేజర్; - ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ అనలిస్ట్; - రిస్క్ అనలిస్ట్; - రేటింగ్స్ అనలిస్ట్; - ప్రైవేట్ ఈక్విటీ అసోసియేట్.

కొలువులు

- ఫైనాన్స్, ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయి. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ ఆర్గనైజేషన్స్, మ్యూచువల్ ఫండ్ ఆర్గనైజేషన్స్, బ్యాంకింగ్, ఇన్వెస్ట్‌మెంట్ కన్సల్టెన్సీస్‌లో ఫ్రెషర్స్‌తోపాటు అనుభవం ఉన్న వారు ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు.
- హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్; - ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ లిమిటెడ్; - రిలయన్స్ మ్యూచువల్ ఫండ్; - ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్; - కొటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్; - ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్; - ఫ్రాంక్లిన్ టెంప్లిటన్ మ్యూచువల్ ఫండ్; - ఐడీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్; - డీఎస్‌పీ బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ తదితర సంస్థల్లో ఉద్యోగాల కోసం ప్రయత్నించొచ్చు.

నైపుణ్యాలు

- న్యూమరసీపై పట్టు - అన్ని అంశాలను పరిశీలించే, ప్రశ్నించే మనస్తత్వం - ఆలోచనలను వ్యక్తీకరించే నైపుణ్యం - వాణిజ్య అవగాహన - కమ్యూనికేషన్ స్కిల్స్ - మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు - ఆత్మవిశ్వాసం - అనలిటికల్ స్కిల్స్ - ఐటీ నైపుణ్యాలు - ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ తదితరాలు సొంతం చేసుకుంటే... ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ రంగంలో రాణించొచ్చు.

వేతనాలు

ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్ల వేతనాలు పలు ప్రామాణికాల ఆధారంగా ఉంటాయి. అకడెమిక్, ప్రొఫెషనల్ క్వాలిఫికేషన్స్,ట్రాక్ రికార్డు, పనిచేసిన, పని చేయాలనుకుంటున్న విభాగం, నైపుణ్యాలు, కంపెనీ తదితరాల ఆధారంగా వేతనాలు లభిస్తాయి. ఎంట్రీ లెవల్‌లో రూ.3.5లక్షల నుంచి రూ.5.5 లక్షలు; మధ్యస్థాయిలో రూ.6లక్షల నుంచి రూ.10 లక్షలు;సీనియర్ లెవల్‌లో రూ.14 లక్షల నుంచి రూ.20 లక్షల వరకూ వార్షిక వేతనాలు లభిస్తున్నాయి.

అనుకూలతలు

- డైనమిక్ వర్క్ కల్చర్ - నిత్యం వినూత్న ఆలోచనలు, పరిష్కారాలతో సిద్ధం కావాల్సి ఉండటం - మంచి గుర్తింపు, ఆకర్షణీయ వేతనాలు - మెరుగైన ఉద్యోగ భద్రత వంటివి ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కెరీర్ పరంగా సానుకూల అంశాలుగా చెప్పొచ్చు.

ప్రతికూలతలు

- క్లైంట్‌ల అంచనాలకు తగ్గట్టు రిటర్న్స్ కోసం పనిచేయడంలో ఒత్తిడి అధికంగా ఉండటం - తక్కువ సమయంలో ఎక్కువ రీసెర్చ్ చేయాల్సి రావడం - నిర్దిష్ట పనివేళలు ఉన్నప్పటికీ కొత్త ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీల కోసం అదనపు సమయం వెచ్చించాల్సి రావడం - పోటీ ఎక్కువ ఉండటం వంటివి ప్రతికూల అంశాలుగా భావించొచ్చు.

విద్య, ఉద్యోగ సమాచారం

అడ్మిషన్స్

ఈఎస్‌సీఐ, హైదరాబాద్‌లో పీజీ డిప్లొమా

హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్‌సీఐ).. పీజీ డిప్లొమా ప్రోగ్రామ్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- » **కోర్సుల వివరాలు:** పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్; పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా- జనరల్.
- » **కోర్సు వ్యవధి:** రెండేళ్లు
- » **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
- » **ఎంపిక విధానం:** క్యాట్/మ్యాట్/ఎక్స్‌ఏటీ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల స్కోర్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **వెబ్‌సైట్:** http://esci.edu.in/

తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో పీజీ కోర్సులు

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజేటీఎస్ ఏయూ).. 2020–21 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- » **కోర్సులు:** ఎమ్మెస్సీ అగ్రికల్చర్/ఎంబీఏ అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్/ఎంటెక్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్/ఎమ్మెస్సీ కమ్యూనిటీ సైన్స్
- » **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, ఐకార్ ఏఐఈఈఏ(పీజీ)–2020 ప్రవేశ పరీక్ష రాసిన అభ్యర్థులు అర్హులు.
- » **వయసు:** 01.07.2020 నాటికి 40 ఏళ్లు మించకూడదు.
- » **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 22.10.2020
- » **వెబ్‌సైట్:** https://www.pjtsau.edu.in/

ఉద్యోగాలు

ఎన్‌ఐఎస్, చెన్నైలో పోస్టులు

చెన్నైలోని భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిద్ధా (ఎన్ఐఎస్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- » **పోస్టుల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో–04, ఫీల్డ్ అటెండెంట్–02.
- » **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ/బోటనీ/ప్లాంట్ సైన్స్) ఉత్తీర్ణత ఉండాలి.
- » **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఈమెయిల్:** nissiddha@gmail.com,
- » **దరఖాస్తులకు చివరి తేది:** 13.10.2020
- » **వెబ్‌సైట్:** http://www.nischennai.org/

నిట్- సిల్చర్‌లో 65 టీచింగ్ పోస్టులు

సిల్చర్(అసోం)లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)... టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 65
- » **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్.
- » **విభాగాలు:** సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ తదితరాలు.
- » **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత ఉండాలి.
- » **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 28.10.2020
- » **వెబ్‌సైట్:** http://www.nits.ac.in/

ఐసర్, భోపాల్‌లో 81 ఉద్యోగాలు

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐసర్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 81
- » **పోస్టుల వివరాలు:** సైంటిఫిక్ ఆఫీసర్, టెక్నికల్ ఆఫీసర్, స్పోర్ట్స్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, జూనియర్ సూపరింటెండెంట్, జూనియర్ ఇంజనీర్ తదితరాలు.
- » **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ(సివిల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్), బీఈ/బీటెక్/ఎంసీఏ, మాస్టర్స్ డిగ్రీ, ఎంటెక్/ఎంఎస్సీ, ఎంబీఏ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** స్క్రీనింగ్ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 30.10.2020
- » **వెబ్‌సైట్:** https://www.iiserb.ac.in/

ఎస్ఐఏ, న్యూఢిల్లీలో 109 ఖాళీలు

న్యూఢిల్లీలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఐఏ).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 109
- » **పోస్టుల వివరాలు:** స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ ఎక్స్‌పర్ట్–62,ఫిజియోథెరపిస్ట్–47.
- » **అర్హత:** పోస్టును అనుసరించి బ్యాచిలర్ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఎక్సర్‌సైజ్ సైన్స్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ఇన్ స్పోర్ట్స్ సైన్స్, బ్యాచిలర్స్ ఇన్ స్పోర్ట్స్ కోచింగ్ అండ్ ఎక్సర్‌సైజ్ సైన్స్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 21.10.2020
- » **వెబ్‌సైట్:** sportsauthorityofindia.nic.in/

ఆర్ఆర్‌బీ–2020 ప్రత్యేకం
- రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ పరీక్షల సిలబస్ - స్టడీ మెటీరియల్ - మోడల్ పేపర్స్ - ప్రీవియస్ పేపర్స్ - జనరల్ నాలెడ్జ్ ఆన్‌లైన్ టెస్టులు - కరెంట్ అఫైర్స్ - గైడెన్స్ మొదలైనవి.
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

జాబ్ స్కిల్స్

ఐటీ కోర్సులు..
ఉపాధి మార్గాలు!!

- 'వెబ్' కంప్యూటర్ కోర్సులతో అవకాశాలు
- కోడింగ్‌తో ఫ్రీలాన్సర్‌గానూ రాణింపు
- ఉచితంగా, తక్కువ ఫీజుతో టెక్ కోర్సులు

కంప్యూటర్ నేడు మానవ దైనందిన జీవితంలో ప్రాథమిక అవసరంగా మారింది. అంతేకాదు కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటేనే ఏ కొలువైనా దక్కే పరిస్థితి!! దాంతో ప్రస్తుతం చదువుతున్న కోర్సుతో సంబంధం లేకుండా.. ప్రతి ఒక్కరూ కంప్యూటర్ కోర్సులు నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులతోపాటు బీకామ్, బీఎస్సీ,బీఏ అభ్యర్థులు కూడా తమకు అనువైన కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసి.. ఉద్యోగాలు సొంతం చేసుకుంటున్నారు. ఎంచుకున్న మార్గాన్ని బట్టి ఎలాంటి కంప్యూటర్ కోర్సులు పూర్తి చేయాలో తెలుసుకుందాం...

కంప్యూటర్‌కూ ఓ భాష

కొంతమంది విద్యార్థులు కోడింగ్, కంప్యూటర్ లాంగ్వేజ్‌లు నేర్చుకోవడం చాలా కష్టమని భావిస్తుంటారు. వాస్తవానికి 'కోడింగ్' అనేది అంత క్లిష్టమేమీ కాదు. ఇది కంప్యూటర్‌తో మనకు కావాల్సిన పనులు చేయించుకునేందుకు ఉపయోగించే ఓ భాష(లాంగ్వేజ్–సి, సి++, జావా, పైథాన్, రూబీ, పీహెచ్‌పీ వంటివి) మాత్రమే. వివిధ ప్రాంతాల ప్రజలు వివిధ భాషలతో సంభాషించినట్టే.. మనుషులు కంప్యూటర్స్‌తో అనుసంధానమయ్యేందుకు కొన్ని భాషలున్నాయి. అలాంటి లాంగ్వేజెస్‌ను వివిధ ఆంగ్ల అక్షరాలు, వివిధ గుర్తులతో 'మెషీన్ కోడ్'లో రూపొందిస్తారు. దాన్నే ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ అని అంటారు.

ఏ లాంగ్వేజ్ నేర్చుకోవాలి

అవసరాలకు అనుగుణంగా అనేక కంప్యూటర్ లాంగ్వేజెస్(సి, సి++, జావా, పైథాన్, రూబీ, పీహెచ్‌పీ) అందుబాటులో ఉన్నాయి. ప్రోగ్రామర్లు ఎప్పటికప్పుడు కొత్తవి కూడా రూపొందిస్తున్నారు. అంటే.. ఒక లాంగ్వేజ్ వచ్చాక.. అంతకంటే మెరుగ్గా పనిచేసే భాషను నిర్దిష్ట అవసరాల కోసం రూపొందిస్తున్నారు. కాని ఎన్నో ఏళ్లుగా కొన్ని లాంగ్వేజెస్ మాత్రం వాణిజ్య ఉపయోగంలో ఉన్నాయి. జావా స్క్రిప్ట్, పీహెచ్‌పీ, రూబీ వంటివి అలాంటివే. కంప్యూటర్ లాంగ్వేజెస్‌లో.. సులువుగా నేర్చుకోవడానికి, తేలిగ్గా ఉపయోగించడానికి ఉత్తమమైన భాష ఇదీ అని చెప్పలేం. ఆయా అవసరాలకు అనుగుణంగా విభిన్న ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్‌ను వినియోగిస్తుంటారు. చాలామంది ప్రోగ్రామర్లు వారి కోడింగ్ కెరీర్‌లో ఒకటి కంటే ఎక్కువ లాంగ్వేజెస్‌ను నేర్చుకుంటారు. మీరు ఏ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌ను ఎంచుకుంటున్నారో.. ఏ ప్రయోజనం కోసం నేర్చుకోవాలనుకుం టున్నారో.. తెలుసుకొని అందుకు అనువైన కోడింగ్ నేర్చుకోవడం ఉత్తమమని నిపుణులు పేర్కొంటున్నారు.

ఒక్కో పనికి ఒక్కో లాంగ్వేజ్

- మీరు ఎలాంటి కంప్యూటర్ జాబ్ చేయాలనుకుంటున్నారో ముందుగా నిర్ణయించుకోవాలి. ఆ తర్వాత అందుకు అనువైన కోడింగ్ లాంగ్వేజ్‌ను ఎంచుకోవాలి. కంప్యూటర్ కొలువుల పరంగా ప్రధానంగా చెప్పుకోదగ్గవి.. - ఫ్రంట్ ఎండ్ డెవలపర్ లేదా డిజైనర్ ఎట్ యాన్ ఏజెన్సీ - ఫ్రీలాన్స్ వెబ్ డెవలప్‌మెంట్ - బ్యాక్ ఎండ్ లేదా ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ - డెవలప్ మొబైల్ యాప్స్ - మేనేజ్ కంటెంట్ ఎట్ యాన్ ఏజెన్సీ, ఫ్రీలాన్సర్ వంటివి.. ఇలా ఒక్కో అవసరానికి ఒక్కో లాంగ్వేజ్ ఉంటుంది. చాలావాటికి కొన్ని ఫీచర్స్ కామన్‌గా ఉంటాయి. అంటే.. ఒక లాంగ్వేజ్ నేర్చుకుంటే మిగతావి సులువుగానే అందిపుచ్చుకోవచ్చు.

వెబ్‌సైట్స్ రూపొందించేందుకు

- వెబ్‌సైట్స్ డిజైనింగ్ అంటే ఇష్టం ఉండి.. ఇందుకోసం ఎక్కువ సమయం వెచ్చించే సహనం ఉంటే ఫ్రంట్ ఎండ్ డెవలపర్‌గా పనిచేయవచ్చు. ఇందుకోసం HTML, CSS, JAVA Script/JQuery, Git& GitHub, Sass, JAVA Script Frameworks నేర్చుకోవాలి.
- ఆసక్తి మేరకు కొన్ని కోర్సులు నేర్చుకుని.. ఫ్రీలాన్స్ వెబ్ డిజైనర్‌గా అవసరమైనవారికి అందమైన వెబ్‌సైట్స్ రూపొందించి ఇవ్వవచ్చు. దీని ద్వారా స్వతంత్రంగా పనిచేసేందుకు అవకాశం ఉంటుంది. ఇందుకోసం HTML, CSS, PHP, JAVA Script / JQuery, Git & GitHub, Sass, JAVA Script Frameworks, WordPress నేర్చుకోవాలి.
- నంబర్స్, డేటా, పవర్‌ఫుల్ వెబ్‌సైట్స్ రూపకల్పనపై ఆసక్తి ఉండేవారు బ్యాకెండ్ లేదా మొత్తం ప్రాజెక్ట్ రూపకల్పనను చేపట్టవచ్చు. ఇందుకోసం HTML, CSS, PHP, Git & GitHub, Ruby on Rails వంటి కోర్సులపై పట్టు సాధించాలి.
- ప్రస్తుతం మొబైల్ యాప్ శకం నడుస్తోంది. ప్రతి ఒక్కరూ తమ దైనందిన పనుల కోసం యాప్స్‌నే వినియోగిస్తున్నారు. మొబైల్ యాప్స్ రూపొందించేందుకు అనువైన కోర్సులు HTML, CSS, Git & GitHub, Objectiv-C & Swift.
- పూర్తి స్థాయి టెక్నికల్ స్కిల్స్ నేర్చుకునేందుకు చాలాకాలం పడుతుందని భావించే వారు తక్కువ సమయంలో నేర్చుకునే ప్రైమరీ టెక్ కోర్సులు పూర్తిచేసి.. ఆ తర్వాత టెక్నికల్ స్కిల్స్‌తో కంటెంట్ మేనేజర్స్‌గా పనిచేయవచ్చు. ఇందుకోసం HTML, CSS, PHP, WordPress ఉపయోగపడతాయి.

చాలా వరకు ఉచితంగానే శిక్షణ

ఇప్పుడు చెప్పుకున్న కంప్యూటర్ లాంగ్వేజెస్ ఎప్పటి నుంచో ఉన్నవే. వీటి అవసరాల దృష్ట్యా డిమాండ్ ఎప్పటికీ ఉంటుందని భావించొచ్చు. ఆయా కోర్సులను ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్స్, ఇతర సంస్థలు ఉచితంగా అందిస్తున్నాయి. పేరొందిన కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్స్‌తోపాటు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్)లో భాగంగా సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా ఈ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నాయి. అలాగే మూక్స్ వంటి వాటిద్వారా ఆన్‌లైన్ విధానంలో ఆయా కోర్సులపై పట్టు సాధించి.. అవకాశాలు దక్కించుకోవచ్చు.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

సోమవారం
12-10-2020

ఉద్యోగ సమాచారం

ఎస్ఎస్‌సీ, స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సి, డి ఎగ్జామ్ 2020

న్యూఢిల్లీలోని స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ)... వివిధ మంత్రిత్వ శాఖల్లో /విభాగాల్లో/సంస్థల్లో స్టెనో గ్రాఫర్ గ్రేడ్ సి(గ్రూప్ బి, నాన్ గెజిటెడ్), స్టెనో గ్రాఫర్ గ్రేడ్ డి(గ్రూప్ సి) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** స్టెనో గ్రాఫర్ గ్రేడ్ సి(గ్రూప్ బి, నాన్ గెజిటెడ్),స్టెనో గ్రాఫర్ గ్రేడ్ డి(గ్రూప్ సి).
» పోస్టుల సంఖ్యను వెల్లడించలేదు.
» బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్(బీఆర్‌వో)లో స్టెనో గ్రాఫర్ గ్రేడ్ డీ పోస్టులకు పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులు.
» **అర్హత:** ఇంటర్మీడియెట్/తత్సమాన అర్హత ఉండాలి.
» **వయసు:** 01.08.2020 నాటికి స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సి పోస్టులకు 18–30 ఏళ్లు;గ్రేడ్ డి పోస్టులకు 18–27 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్,స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **పరీక్ష తేది:** 29.03.2021 నుంచి 31.03.2021 వరకూ
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 04.11.2020
» **వెబ్‌సైట్:** **https://ssc.nic.in**

ఐసర్, భోపాల్‌లో 81 ఉద్యోగాలు

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐసర్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 81
» **పోస్టుల వివరాలు:** సైంటిఫిక్ ఆఫీసర్, టెక్నికల్ ఆఫీసర్, స్పోర్ట్స్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, జూనియర్ సూపరింటెండెంట్, జూనియర్ ఇంజనీర్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ(సివిల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్), బీఈ/బీటెక్/ఎంసీఏ, మాస్టర్స్ డిగ్రీ, ఎంటెక్/ఎంఎస్సీ, ఎంబీఏ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** స్క్రీనింగ్ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 30.10.2020
» **వెబ్‌సైట్:** **https://www.iiserb.ac.in**

ఎన్ఐఎల్‌డీ, కోల్‌కతాలో ఉద్యోగాలు

కోల్‌కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ లోకోమోటార్ డిజెబిలిటీస్(దివ్యాంగజన్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, క్లినికల్ అసిస్టెంట్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, బీఆర్ఎస్, బీఎస్సీ, డిప్లొమా, ఎస్ఎస్‌సీ, ఎంఫిల్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష/స్కిల్ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 15.10.2020
» **వెబ్‌సైట్:** **http://www.niohkol.nic.in**

ఐఐఎం, రాయ్‌పూర్‌లో ఖాళీలు

రాయ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **పోస్టుల వివరాలు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ ఇంజనీర్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, డిప్లొమా(ఎలక్ట్రికల్/మెకానికల్/సివిల్ ఇంజనీరింగ్), ఎంబీబీఎస్, సీఏ/సీఎంఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 28.10.2020
» **వెబ్‌సైట్:** **www.iimraipur.ac.in**

నైపర్, హైదరాబాద్‌లో నాన్ ఫ్యాకల్టీ పోస్టులు

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్).. నాన్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 16
» **పోస్టుల వివరాలు:** రిజిస్ట్రార్, ఎస్టేట్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్, మెడికల్ ఆఫీసర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, అకౌంటెంట్ తదితర పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరి తేది:** 04.11.2020
» **వెబ్‌సైట్:** **http://niperhyd.edu.in**

కాలేజీ, కోర్సు ఎంపికలో కీలకం

న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపు!

ఎంసెట్ ఉత్తీర్ణత సాధించి.. బీటెక్‌లో చేరాలనుకుంటున్నారా?! ఐసెట్ ర్యాంకుతో.. మెరుగైన మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ కోసం అన్వేషిస్తున్నారా.. బెటర్ ఇన్‌స్టిట్యూట్ ఏది.. బెస్ట్ ప్రోగ్రాం ఏదో తెలుసుకోవడం ఎలా..! ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం.. న్యాక్(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్), ఎన్‌బీఏ(నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్)!! ఈ సంస్థల గుర్తింపు ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లలో చేరితే.. అకడమిక్స్ నుంచి ప్లేస్‌మెంట్స్ వరకు.. ధోకా ఉండదంటున్నారు నిపుణులు. ప్రస్తుతం ఇంజనీరింగ్, ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో.. న్యాక్, ఎన్‌బీఏతో ప్రయోజనాలు.. పరిగణించే ప్రమాణాలు.. గుర్తింపు ఇచ్చేందుకు అనుసరిస్తున్న విధానాల గురించి తెలుసుకుందాం...

వేల సంఖ్యలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కళాశాలలు. వాటిలో రకరకాల కోర్సులు. దాంతో మనం చేరాలనుకుంటున్న కోర్సుకు ఏ ఇన్‌స్టిట్యూట్ బెస్ట్ అనే సందేహం ఎదురవుతోంది! ఇలాంటి పరిస్థితుల్లో కోర్సు, కాలేజీ ఎంపికలో విద్యార్థులు న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపును పరిగణనలోకి తీసుకోవాలన్నది నిపుణుల సలహా.

యూజీసీ ఆధ్వర్యంలో న్యాక్

నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్(న్యాక్) కౌన్సిల్.. సంక్షిప్తంగా న్యాక్. జాతీయ స్థాయిలో యూనివర్సిటీలు, అటానమస్ ఇన్‌స్టిట్యూట్స్, డీమ్డ్ యూనివర్సిటీలు వంటి విద్యాసంస్థల నియంత్రణ, పర్యవేక్షణ చేపట్టే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఆధ్వర్యంలో న్యాక్ పనిచేస్తుంది. ఆయా ఇన్‌స్టిట్యూట్‌లకు గుర్తింపు ఇచ్చేందుకు న్యాక్ పలు ప్రామాణికాలను పరిగణనలోకి తీసుకుంటుంది. దీని గుర్తింపుతో నిధుల కేటాయింపులో విద్యాసంస్థలకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తుంది. అత్యున్నతమైన ప్రమాణాలు పాటిస్తుండటంతో న్యాక్ గుర్తింపు, గ్రేడింగ్ పొందిన ఇన్‌స్టిట్యూట్‌లలో విద్యార్థులకు టీచింగ్, లెర్నింగ్, రీసెర్చ్ వంటి విషయాల్లో ప్రయోజనం చేకూరుతుంది. ఫలితంగా విద్యార్థులకు భవిష్యత్తు అవకాశాలు మెరుగవుతాయి.

ప్రామాణికాలు ఇవే

- ఇన్‌స్టిట్యూట్‌లకు గ్రేడింగ్ ఇచ్చే క్రమంలో న్యాక్ పలు ప్రామాణికాలను పరిగణనలోకి తీసుకుంటుంది. అవి.. » కరిక్యులర్ సంబంధిత అంశాలు » టీచింగ్–లెర్నింగ్ ఎవాల్యుయేషన్ » రీసెర్చ్ కన్సల్టెన్సీ అండ్ ఎక్స్‌టెన్షన్ » లెర్నింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ » స్టూడెంట్ సపోర్ట్, ప్రోగ్రెషన్ » గవర్నెన్స్, లీడర్‌షిప్, మేనేజ్‌మెంట్ » ఇన్నోవేషన్, బెస్ట్ ప్రాక్టీసెస్.
- న్యాక్ అసెస్‌మెంట్‌లో భాగంగా విద్యా సంస్థలను మూడు కేటగిరీలుగా వర్గీకరించారు. అవి..యూనివర్సిటీలు, అటానమస్ కాలేజీలు, అనుబంధ కళాశాలలు. ఆయా ప్రమాణాల పరంగా ఒక్కో ప్రామాణికానికి నిర్దేశిత మార్కుల విధానం అమలు చేస్తారు. మొత్తం వేయి మార్కుల స్కోరింగ్ ఉంటుంది. ఒక్కో ప్రామాణికానికి పొందిన స్కోరు ఆధారంగా తదుపరి దశలో గ్రేడింగ్స్ ఇస్తారు. ఇలా గ్రేడింగ్స్ ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లలో చేరితే నాణ్యమైన విద్య అందుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

బెస్ట్ ఇన్‌స్టిట్యూట్‌లకే న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపు

గుర్తింపు పొందిన ఇన్‌స్టిట్యూట్‌లకు పలు ప్రోత్సాహకాలు

విద్యార్థులకు అందుబాటులో నాణ్యమైన విద్య

ఎన్‌బీఏ.. ప్రోగ్రామ్‌లకు ప్రత్యేక గుర్తింపు

- ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ తదితర ప్రొఫెషనల్ కోర్సుల పరంగా నిర్దిష్టంగా ఒక కళాశాలలో, ఓ ప్రోగ్రామ్‌లో చేరాలనుకుంటున్న విద్యార్థులకు.. ఆ ప్రోగ్రామ్ పరంగా బోధన, మౌలిక సదుపాయాలు, ఇతర అకడెమిక్ అంశాల నాణ్యతను తెలుసుకోవడం ఎలా?! అనే సమస్య ఎదురవుతుంది. దీనికి సమాధానమే ఎన్‌బీఏ గుర్తింపు!!

ఎన్‌బీఏ అంటే

- నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్.. సంక్షిప్తంగా ఎన్‌బీఏ. ఇది జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఇతర ప్రొఫెషనల్ కోర్సుల పర్యవేక్షణ, నియంత్రణ చేపట్టే ఏఐసీటీఈ ఆధ్వర్యంలో పనిచేసే సంస్థ. ఎన్‌బీఏ ప్రధాన ఉద్దేశం.. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉండే కళాశాలల్లో ప్రోగ్రామ్‌ల వారీగా సదరు కళాశాలలు అనుసరిస్తున్న ప్రమాణాలు గుర్తించి.. నిర్దిష్ట ప్రమాణాలు ఉన్న బ్రాంచ్‌లు, ప్రోగ్రామ్‌లకు మాత్రమే గుర్తింపు ఇవ్వడం.
- ఉదాహరణకు ఒక ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ, ఈసీఈ, సివిల్, మెకానికల్, ఈఈఈ.. ఇలా నాలుగు బ్రాంచ్‌లు ఉన్నాయనుకుందాం. ఆ బ్రాంచ్‌ల బోధన, ఇతర ప్రమాణాలను ఎన్‌బీఏ నేతృత్వంలోని నిపుణుల కమిటీ తనిఖీ చేస్తుంది. నిర్దిష్ట ప్రమాణాలను పరిశీలిస్తుంది. ప్రమాణాల మేరకు ఉన్న బ్రాంచ్‌లకే ఎన్‌బీఏ గుర్తింపు ఇస్తుంది. మొత్తం అయిదు బ్రాంచ్‌లలో ఒక బ్రాంచ్‌లో మాత్రమే నిర్దిష్ట ప్రమాణాలుంటే.. ఆ బ్రాంచ్‌కు మాత్రమే ఎన్‌బీఏ గుర్తింపు లభిస్తుంది. దీనివల్ల విద్యార్థులు ఒక కళాశాలను ఎంచుకునేటప్పుడు ఆ ఇన్‌స్టిట్యూట్‌లో మెరుగైన బ్రాంచ్ ఏదో తెలుసుకునే వీలుంటుంది.

వేయి మార్కుల స్కోరింగ్

ఎన్‌బీఏ నిర్దిష్టంగా ఒక ప్రోగ్రామ్‌కు గుర్తింపు ఇచ్చే క్రమంలో వేయి మార్కుల స్కోరింగ్ విధానాన్ని అనుసరిస్తుంది. ఆ మేరకు న్యాక్ తరహాలో ప్రామాణికాలను నిర్దేశించి.. ఒక్కో ప్రామాణికానికి నిర్దిష్ట స్కోర్ పాయింట్లు కేటాయిస్తుంది. అలా పొందిన స్కోర్ల ఆధారంగా సదరు ప్రోగ్రామ్‌కు గుర్తింపు కాల పరిమితిని ఇస్తుంది. ఉదాహరణకు ఒక ప్రోగ్రామ్ 750కు పైగా పాయింట్లు పొందితే అయిదేళ్లు; 600 నుంచి 750 మధ్యలో పాయింట్లు సాధిస్తే రెండేళ్ల కాల పరిమితితో గుర్తింపు లభిస్తుంది.

ఎన్‌బీఏతో మేలు ఇలా

ఎన్‌బీఏ గుర్తింపుతో విద్యార్థులకు న్యాక్ గుర్తింపు తరహాలోనే పలు ప్రయోజనాలు ఉన్నాయి. రీసెర్చ్ యాక్టివిటీస్‌లో పాల్పంచుకునేందుకు ప్రొఫెసర్లకు అవకాశం లభిస్తుంది. ఫలితంగా రీసెర్చ్‌కు అనుమతి పొందిన ప్రొఫెసర్ దగ్గర ఇంటర్న్‌గా చేరే అవకాశం విద్యార్థులకు దక్కుతుంది. దానిద్వారా కాలేజీలోనే ఆర్ అండ్ డీ నైపుణ్యాలు సొంతం చేసుకునే అవకాశం సొంతమవుతుంది.

గుర్తింపు కాల పరిమితి

న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపు ఉన్న కళాశాలల్లో చేరే విద్యార్థులు వాటి గుర్తింపు కాల పరిమితిపైనా దృష్టి పెట్టాలి. ఎందుకంటే.. న్యాక్ ఇచ్చే గుర్తింపు గరిష్ఠంగా అయిదేళ్ల వ్యవధికి, ఎన్‌బీఏ ఇచ్చే గుర్తింపు గరిష్ఠంగా అయిదేళ్లు, కనిష్ఠంగా రెండేళ్లుగా ఉంటుంది. విద్యార్థులు తాము కళాశాల, బ్రాంచ్‌లో చేరే సమయానికి.. సదరు గుర్తింపు కాల పరిమితి ఉందో? లేదో? తెలుసుకోవాలి. పలు ఇన్‌స్టిట్యూట్‌లు తమకు న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపు ఉందని పేర్కొంటాయి. కానీ కాల పరిమితిని వెల్లడించవు. ఇలాంటప్పుడు విద్యార్థులు సదరు కళాశాల వెబ్‌సైట్, న్యాక్, ఎన్‌బీఏ వెబ్‌సైట్‌లను వీక్షించి కాల పరిమితి గురించి తెలుసుకోవచ్చు.

- **వెబ్‌సైట్:** **www.nbaind.org/Home**

న్యాక్ గ్రేడింగ్స్

ఏడు ప్రామాణికాలు, వేయి మార్కుల స్కోరింగ్ విధానంలో ఇచ్చే గ్రేడింగ్స్, హోదాల వివరాలు..

సీజీపీఏ	లెటర్ గ్రేడ్	హోదా
– 3.76–4.00	ఎ++	అక్రెడిటెడ్
– 3.26 –3.50	ఎ+	అక్రెడిటెడ్
– 3.01 –3.25	ఎ	అక్రెడిటెడ్
– 2.76–3.00	బి++	అక్రెడిటెడ్
– 2.51–2.75	బి+	అక్రెడిటెడ్
– 2.01–2.50	బి	అక్రెడిటెడ్
– 1.51–2.00	సి	అక్రెడిటెడ్
– 1.50కంటే తక్కువ	డి	నాట్ అక్రెడిటెడ్

గుర్తింపుతో.. ఎన్నో ప్రయోజనాలు

- న్యాక్.. యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్‌లు, అనుబంధ కాలేజీలకు గుర్తింపు ఇచ్చేందుకు అనేక ఉన్నత ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుంటుంది. కాబట్టి సదరు ఇన్‌స్టిట్యూట్‌లో నాణ్యత ప్రమాణాలు అత్యున్నతంగా ఉంటాయనే నమ్మకం విద్యార్థుల్లో కలుగుతుంది.
- యూజీసీ చట్ట పరిధిలోని 2(ఎఫ్), 12(బి) మేరకు ఏర్పాటైన ఇన్‌స్టిట్యూట్‌లకు యూజీసీ అందించే నిధుల్లో ప్రాధాన్యం లభిస్తుంది.
- ఉన్నత విద్య అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధుల మంజూరులో అవకాశం దక్కుతుంది. అలాగే రూసా, ఇతర పథకాల ద్వారా అదనపు ఆర్థిక చేయూత అందుతుంది. అంతేకాకుండా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం సహాయం లభిస్తుంది. దీంతో ఆయా న్యాక్ గుర్తింపు ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, బోధనతో కూడిన విద్య సొంతమవుతుంది.
- **వెబ్‌సైట్:** **http://www.naac.gov.in**

ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరం

ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి కోర్సుల్లో చేరాలనుకుంటున్న విద్యార్థులు.. ప్రస్తుత పరిస్థితుల్లో సదరు ఇన్‌స్టిట్యూట్‌లకు న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపు ఉందో? లేదో? తెలుసుకోవడం ఎంతో అవసరం. వీటి గుర్తింపు ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లకు అకడమిక్ ఎక్సలెన్స్ పరంగా ప్రభుత్వ ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఫలితంగా విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల్లో ముందంజలో నిలిచే ఆస్కారం ఉంటుంది. కాబట్టి విద్యార్థులు కౌన్సెలింగ్, కాలేజ్, బ్రాంచ్ ఎంపికకు ముందే న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపుపై కసరత్తు చేయడం మేలు.

–ప్రొఫెసర్ పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి,
వైస్ ఛాన్సలర్, ఆంధ్రా యూనివర్సిటీ

తేనెలూరే ఉపాధి

శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్నే ఎపికల్చర్ అంటారు. తాజాగా కేంద్రం ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద ఎపికల్చర్ ప్రోత్సాహానికి రూ.500 కోట్లు కేటాయించినట్లు ప్రకటించింది. యువత తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి పొందాలని సూచించింది. ఈ నేపథ్యంలో.. ఎపికల్చర్ కోర్సులు, శిక్షణ, ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

సీజన్ ప్రారంభంలో

తేనెటీగల పెంపకందారుడు సీజన్ ప్రారంభంలో తన వెంచర్‌ను ప్రారంభించాలి. అసలు తేనెటీగలు పువ్వుల నుంచి పూర్తి మకరందాన్ని పొందే సమయంలో హనీ బీ వ్యవసాయాన్ని ప్రారంభించాలి. పువ్వులు రాని చోట లేదా సీజన్ కంటే ముందే ప్రారంభించడం వల్ల తేనె రాదు. కాబట్టి, సీజన్ ప్రారంభంలో తేనెటీగల పెంపకాన్ని ప్రారంభించాలి. వాస్తవానికి ఎపికల్చర్‌ను ఏ సీజన్‌లోనైనా ప్రారంభించొచ్చు. కానీ, సాధారణంగా తేనెటీగలు వెచ్చని వాతావరణాన్ని ఇష్టపడతాయి. అందుకే వసంత రుతువును తేనెటీగల పెంపకానికి సరైన సీజన్‌గా భావిస్తారు.

పరికరాలు

తేనెటీగల పెంపకంలో ఉపాధి పొందాలనుకొనే వారు ముందుగా వాణిజ్య పరంగా తేనెటీగలు పెంచేందుకు సరైన స్థలాన్ని గుర్తించాలి. అలాగే హైవ్స్, ఫ్రేమ్స్, మాస్కులు, బీసూట్, షూస్, స్మోకర్, హైవ్ టూల్, క్వీన్ క్యాచర్, ఫ్రీడర్స్, బీ బ్రష్‌లను సిద్ధం చేసుకోవాలి. అనంతరం స్థానిక తేనెటీగ పెంపకందారులు, పరిశోధన సంస్థలు, బీ అసోసియేషన్స్ నుంచి తేనెటీగలను సమకూర్చుకోవచ్చు.

సర్టిఫికేషన్స్

దేశంలో తేనెటీగల పెంపకానికి సంబంధించి పలు శిక్షణ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

ఇగ్నో సర్టిఫికెట్ ప్రోగ్రామ్

ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్సిటీ.. సర్టిఫికెట్ ఇన్ బీ కీపింగ్ ప్రోగ్రామ్‌ను ఆఫర్‌చేస్తోంది. కనీస కాల వ్యవధి ఆరు నెలలు కాగా, గరిష్ఠ వ్యవధి రెండేళ్లు. ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులు ఈ ప్రోగ్రామ్‌లో చేరేందుకు అర్హులు.

ఆర్య గ్రామోద్యోగ్ సంస్థాన్, ఢిల్లీ

ఇది నేషనల్ బీ బోర్డు దగ్గర నమోదు చేసుకున్న నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్. ఇది తేనెటీగల పెంపకందారులు, కొత్తగా ఎపికల్చర్‌ను ప్రారంభించాలనుకొనే వారు, నిరుద్యోగులకు వారం రోజుల పాటు శిక్షణ ఇస్తోంది.

భారత్ హనీ బీ సెంటర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, త్రిస్సూర్, కేరళ

ఏడాది వ్యవధితో ఉచిత సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌ను అందిస్తోంది. అంతేకాకుండా మొత్తం నలభై ఐదు ప్రాక్టికల్ తరగతులను నిర్వహిస్తోంది. ఈ ఇన్‌స్టిట్యూట్ నుంచి కోర్సు పూర్తి చేసిన వారు తేనెటీగల పెంపకంలో మంచి నైపుణ్యం సాధించిన గుర్తింపు పొందారు.

సహారా గ్రామోద్యోగ్ సంస్థాన్, సహరన్‌పూర్(యూపీ)

ఇది నేషనల్ బీ బోర్డు వద్ద నమోదు అయిన సంస్థ. తేనెటీగల పెంపకందారులు, ఔత్సాహికులకు శిక్షణ ఇస్తోంది.

ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్

తేనెటీగల పెంపకందారులు, ఔత్సాహికులు, హనీ కలెక్టర్స్‌కు శిక్షణ ఇస్తోంది. ఈ ఇన్‌స్టిట్యూట్‌కి తేనెటీగల పెంపకానికి సంబంధించిన శిక్షణలో దేశ, విదేశాల్లో పేరుంది. వీటితోపాటు నాబార్డ్, ప్రయివేటు శిక్షకులు సైతం తేనెటీగల పెంపకంలో శిక్షణ ఇస్తున్నారు.

ఉన్నత విద్యకు భరోసా

ప్రతిభావంతులు పేదరికం కారణంగా ఉన్నత చదువులకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఏర్పాటైన "సెంట్రల్ సెక్టార్ స్కీమ్ ఆఫ్ స్కాలర్‌షిప్" ప్రకటన వెలువడింది. దీని ద్వారా పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక భరోసా లభిస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యా విభాగం ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌ను అమలు చేస్తోంది. ఏదైనా డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు పొందే విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆసక్తిగల అభ్యర్థులు అక్టోబర్ 31లోపు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలి.

» సెంట్రల్ సెక్టార్ స్కీమ్ ఆఫ్ స్కాలర్‌షిప్ నోటిఫికేషన్ విడుదల
» దరఖాస్తులకు చివరి తేది: 31.10.2020

సెంట్రల్ సెక్టార్ స్కీమ్ ఆఫ్ స్కాలర్‌షిప్

ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్యకు అవసరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిందే సెంట్రల్ సెక్టార్ స్కాలర్‌షిప్ స్కీమ్. ఈ పథకం కింద ఎంబీబీఎస్/బీటెక్/బీఏ/బీకామ్/ బీఎస్సీ/బీడీఎస్/ఏజీబీఎస్సీ /లేదా మరేదైనా డిగ్రీ/ఇంటిగ్రేటెడ్ పీజీ(పోస్ట్ గ్రాడ్యుయేట్)/ప్రొఫెషనల్ కోర్సుల్లో ఫస్ట్ ఇయర్ ప్రవేశాలు పొందే ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం 82 వేల మంది విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్ ద్వారా ఆర్థిక ప్రయోజనం చేకూరుస్తోంది. ఇందులో అమ్మాయిలకు 41వేలు, అబ్బాయిలకు 41వేల స్కాలర్‌షిప్స్ లభిస్తాయి.

అర్హతలు

- రెగ్యులర్ విధానంలో ఇంటర్మీడియట్ లేదా తత్సమాన(10+2) విద్యను 80 పర్సంటైల్ కంటే ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ స్కీమ్ దరఖాస్తుకు అర్హులు. అలాగే బోర్డు పరిధిలో టాప్ 20లోపు పర్సంటైల్‌లో ఉండాలి.
- కుటుంబ వార్షికాదాయం 8 లక్షలలోపు ఉన్నవారై, ఇతర ఎటువంటి స్కాలర్‌షిప్‌లు పొందని వారు ఈ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.
- స్కాలర్‌షిప్ స్కీమ్‌కు ఎంపికైన విద్యార్థులు ప్రతీ సంవత్సరం కనీస హాజరు, నిర్దేశిత మార్కుల శాతం తప్పనిసరిగా ఉండాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించినవాళ్లు ఈ స్కీమ్ దరఖాస్తుకు అనర్హులు.
- ఏఐసీటీఈ/ఎంసీఐ/యూజీసీ/డీసీఐ వంటి ప్రభుత్వ గుర్తింపు పొందిన బోర్డుల నియంత్రణ కలిగిన యూనివర్సిటీలు/కాలేజీల్లో యూజీ/పీజీ/ప్రొఫెషనల్ కోర్సులను రెగ్యులర్ విధానంలో చదువుతుండాలి.

రిజర్వేషన్లు

ఎస్సీలకు–15 శాతం, ఎస్టీలకు–7.25 శాతం, ఓబీసీలకు–27శాతం, దివ్యాంగులకు–5 శాతం స్కాలర్‌షిప్‌లను కేటాయించారు.

ఉపకార వేతనం ఇలా

యూజీ/ఇంటిగ్రేటెడ్ పీజీల్లో ప్రవేశాలు పొందిన వారికి మొత్తంగా 5 ఏళ్లపాటు ఈ స్కాలర్‌షిప్ స్కీమ్ కింద ఆర్థిక ప్రోత్సాహం అందిస్తారు. బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశం పొందిన వారికి నాలుగేళ్లు, ఇంటిగ్రేటెడ్ పీజీలు చేసే వారికి మొదటి మూడేళ్లు ఏడాదికి రూ.10,000 చొప్పున చెల్లిస్తారు. అలాగే ఇంటిగ్రేటెడ్ పీజీలోని భాగమైన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ఏడాదికి రూ.20,000 చొప్పున రెండేళ్ల పాటు స్కాలర్‌షిప్‌ను అందిస్తారు.

రాష్ట్రాల వారీగా

ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌ను రాష్ట్రాల వారిగా విభజించారు. జాతీయ స్థాయిలో సీబీఎస్ఈ విధానంలో చదివిన 12వ తరగతి (10+2) విద్యార్థులకు 5413, ఐసీఎస్ఈ విద్యార్థులకు 577 స్కాలర్‌షిప్‌లను కేటాయించారు. ఆయా రాష్ట్రాల్లో 18–25 ఏళ్ల వయసు జనాభానూ, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ బోర్డుల్లో టెన్త్‌లో సాధించిన ఉత్తీర్ణత శాతాన్ని పరిగణంలోకి తీసుకున్నారు. రాష్ట్రాల వారిగా కేటాయించిన స్కాలర్‌షిప్స్‌లో సైన్స్, కామర్స్, హ్యూమానిటీస్ విద్యార్థులను 3:2:1 నిష్పత్తిలో ఎంపిక చేస్తారు.

తెలుగు రాష్ట్రాల్లో

రెండు తెలుగు రాష్ట్రాలకు ఇంటర్మీడియట్ బోర్డుల వారిగా స్కాలర్‌షిప్‌లను కేటాయించారు. ఇందులో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు–2570, అలాగే ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు–3527 స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. అలాగే దేశ వ్యాప్తంగా రాష్ట్రాల వారీగా ఆయా బోర్డులకు స్కాలర్‌షిప్‌లు కేటాయించారు.

దరఖాస్తు

ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు దరఖాస్తు చేయాలనుకునే విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో లాగిన్ అయి.. అందులో తమ వివరాలు నమోదు చేసుకోవాలి. అనంతరం స్కారల్‌షిప్‌కు సంబంధించిన సమాచారాన్ని నింపి, అవసరమైన ధృవపత్రాలను వాటికి జతచేయాలి.

ధ్రువ పత్రాలు

అర్హత కోర్సుకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్, ఆధార్ నెంబర్ లేదా ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీ, బ్యాంక్ పాస్‌బుక్ వంటి దరఖాస్తు సమయంలో దగ్గర ఉంచుకోవాలి.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 31.10.2020
- **వెబ్‌సైట్:** **https//scholarship.gov.in**

ఆంధ్రజ్యోతి

దిక్సూచి

విజయవాడ ● సోమవారం 12 అక్టోబరు 2020

ఇంజనీరింగ్ డిసిప్లిన్స్

ఇంజనీరింగ్‌లో ఏ డిసిప్లిన్ ఎక్కడ చదవాలన్న విషయంలో చాలా మందికి ఒకింత అవగాహన ఉంటుంది. నిజానికి ఇంజనీరింగ్ ఎన్నో డిసిప్లిన్‌ల సమాహారం. భిన్న బ్రాంచీలు వేర్వేరు అవకాశాలను కల్పిస్తాయి. ఈ నేపథ్యంలో కొన్ని డిసిప్లిన్‌ల స్వరూప స్వభావాలను చూద్దాం. బేసిక్ డిసిప్లిన్‌లైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించిన వివరాలను బుధవారం (అక్టోబర్ 8న) వెబ్ పేజీలో ఇచ్చాం.

కెమికల్ ఇంజనీరింగ్

కెమిస్ట్రీపై అభిమానానికి తోడు ఇంజనీరింగ్ కూడా చేయాలనుకుంటే ఈ బ్రాంచ్ బెస్ట్. రసాయన శాస్త్ర సంశ్లేషణ, ఫార్మాస్యూటికల్స్, కాస్మోటిక్స్ వంటి కొన్ని ప్రత్యేక ఉత్పత్తుల గురించి ఇందులో ఉంటుంది. రసాయన ఉత్పత్తి ప్రక్రియలో ప్రొడక్ట్, మాన్యుఫాక్చర్ పనులు కెమికల్ ఇంజనీర్లు నిర్వర్తించాల్సి ఉంటుంది. మాలిక్యూల్స్ వాటి ప్రతి చర్యలను తెలుసుకోవాలి. ప్రత్యేకించి ఒక కెమికల్ ప్రాసెస్ పైనా అధ్యయనం చేయవచ్చు. ఈ కోర్సు చేసిన ఇంజనీర్లకు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి లభిస్తుంది. మాన్యుఫాక్చరింగ్, ప్రాసెసింగ్, కెమికల్ ప్రాసెస్ ఇండస్ట్రీల్లో జాబ్‌లు లభిస్తాయి. ఎరువులు, రసాయన మందులు, ప్రత్యేక కెమికల్స్, డైస్, పెయింట్స్, లూబ్రికెంట్స్ తదితరాల్లోనూ వీరి పాత్ర ఉంటుంది. డిఫెన్స్, ఆటమిక్ పవర్ ఎస్టాబ్లిష్‌మెంట్లలో అవకాశాలు ఉంటాయి. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై వీరు పరిశోధన కూడా చేయవచ్చు.

బయో మెడికల్ ఇంజనీరింగ్

లైఫ్ సైన్సెస్ అంటే బయాలజీపై ఆసక్తికి తోడు మేథమెటిక్స్, ఫిజిక్స్ కూడా ఇష్టమైతే బయోమెడికల్ ఇంజనీరింగ్‌ని ఎంపిక చేసుకోవచ్చు. సైన్స్, సాంకేతిక అంశాలను కలగలిపి పనిచేయడం దీనిలోని ప్రత్యేకత. ముఖ్యంగా పేషెంట్ మానిటరింగ్ ఎక్విప్‌మెంట్, మెడికల్ ఇమేజర్లు, సర్జికల్ టూల్స్, ఆర్టిఫీషియల్ ఆర్గాన్స్ ఇందులోకి వస్తాయి. బీటెక్ బయోమెడికల్ ఇంజనీరింగ్‌తో ఈ రంగంలోకి చేరవచ్చు. ఫార్మాస్యూటికల్, మెడికల్ ఇన్‌స్ట్రుమెంట్స్, సప్లయిస్ ఇండస్ట్రీల్లో వీరికి అవకాశాలు ఉంటాయి.

ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్

ఉత్పత్తి ప్రక్రియలో భాగంగా ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలంటే విశ్లేషణ ముఖ్యం.ఆధునిక ఇండస్ట్రియల్ ఇంజనీర్లు ఎక్కువగా అతిపెద్ద సైజులో డిజైనింగ్, వ్యూహాలపై పని చేయాల్సి వస్తోంది. అతిపెద్ద యుటిలిటీ కంపెనీల నుంచి ఫైనాన్షియల్ సంస్థలు, కన్సల్టింగ్ గ్రూపులు, మాన్యుఫాక్చరింగ్ సంస్థల్లో పని చేయవచ్చు. ఎనర్జీ, మానవ వనరులు, యంత్రాలను సమన్వయపర్చుకుంటూ పనిచేస్తారు. ఇండస్ట్రియల్ ప్రాబ్లెమ్స్‌ను పరిష్కరిస్తూనే, మెరుగైన ఉత్పత్తి ప్రక్రియల కోసం దోహదపడతారు. మారుతీ ఉద్యోగ్, టాటా సహా వందలాది మాన్యుఫాక్చరింగ్ సంస్థలకు తోడు రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఒఎన్‌జిసి, ఇస్రో, డిఆర్‌డిఒ వంటివి కూడా వీరిని తీసుకుంటాయి.

కంప్యూటర్ ఇంజనీరింగ్

దాదాపుగా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ మాదిరిగానే ఈ కోర్సు ఉంటుంది. కంప్యూటర్ హార్డ్‌వేర్‌కు అనుగుణంగా ఎలక్ట్రానిక్స్ డిజైనింగ్‌లోనే తేడా. పెంటియమ్ చిప్ వంటివి అందుకు ఉదాహరణ. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో పరిజ్ఞానం ఉండాలి. వెబ్, ఐటి ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్ తదితరాలు ఉంటాయి. కంప్యూటర్ ప్లాట్‌ఫామ్స్ లేదా ఇంటర్నెట్‌పై పని చేయాల్సి వస్తుంది. ప్యాకేజ్‌పరంగా వీరికి ఉన్న డిమాండ్ చాలా ఎక్కువ. సంబంధిత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వ్యక్తులు వివిధ అప్లికేషన్స్ వ్యవహారాల్లో అవసరమవుతున్నారు. ఆ డిమాండే మంచి ప్యాకేజీకి వీలుకల్పిస్తుంది. ఈ రంగంలో ప్రముఖ కంపెనీలు సైతం అనుభవం ఉన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు ఇప్పటికీ స్వాగతం పలుకుతున్నాయి. డిఆర్‌డిఒ, ఇస్రో వంటి ప్రభుత్వ రంగ సంస్థలు కూడా వీరికి ఉపాధిని కల్పిస్తున్నాయి. వేల సంఖ్యలోని నేషనల్, మల్టీ నేషనల్ కంపెనీలు ఉద్యోగాలు ఇస్తున్నాయి. విప్రో, ఇన్ఫోసిస్, టిసిఎస్... ఇలా ఎన్నయినా చెప్పుకోవచ్చు.

బయో ఇంజనీరింగ్

బయోమెడికల్ ఇంజనీరింగ్ లాంటిదే. అయితే పూర్తిగా మెడిసిన్ ఇండస్ట్రీతో మమేకమవుతుంది. ఈ డిసిప్లిన్ మెడిసిన్ ఆధారితం. సంబంధిత ఆర్&డిలో వీరికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. యూనివర్సిటీలు, అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సంస్థల్లో ఉపాధి లభిస్తుంది. విప్రో మెడికల్, సయామిన్స్ వంటి సంస్థల్లో మెరుగైన అవకాశాలు ఉంటాయి. టెక్స్‌టైల్స్ అండ్ ఫైబర్ ఇంజనీరింగ్ మెకానికల్, కెమికల్ కలగలిసిన ఇంజనీరింగ్ ఇది. అయితే టెక్స్‌టైల్ ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా ఈ కోర్సును తీర్చిదిద్దారు. టెక్స్‌టైల్ రంగంలో అవసరమైన పరికరాల డిజైన్, రూపకల్పన కోర్సులో భాగం. టెక్స్‌టైల్ ఫీల్డ్‌లో పర్యవేక్షణ, ప్రక్రియ, పరిశోధన, ఆపరేషన్స్, సేల్స్, సాంకేతిక విభాగాల్లో వీరి సేవలు అవసరమవుతాయి. మైసూర్ సిల్క్స్, రిలయన్స్, బాంబే డైయింగ్, అరవింద్ మిల్స్ తదితర వస్త్రాల ఉత్పత్తి కంపెనీల్లోనూ వీరికి అవకాశాలు ఉంటాయి.

టెక్స్‌టైల్స్ అండ్ ఫైబర్ ఇంజనీరింగ్

మెకానికల్, కెమికల్ కలగలిసిన ఇంజనీరింగ్ ఇది. అయితే టెక్స్‌టైల్ ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా ఈ కోర్సును తీర్చిదిద్దారు. టెక్స్‌టైల్ రంగంలో అవసరమైన పరికరాల డిజైన్, రూపకల్పన కోర్సులో భాగమై ఉంటుంది. టెక్స్‌టైల్ ఫీల్డ్‌లో పర్యవేక్షణ, ప్రక్రియ, పరిశోధన, ఆపరేషన్స్, సేల్స్, సాంకేతిక విభాగాల్లో వీరి సేవలు అవసరమవుతాయి. మైసూర్ సిల్క్స్, రిలయన్స్, బాంబే డైయింగ్, అరవింద్ మిల్స్ తదితర వస్త్రాల ఉత్పత్తి కంపెనీల్లోనూ వీరికి అవకాశాలు ఉంటాయి.

మెటీరియల్స్ ఇంజనీరింగ్

ప్రత్యేకించి ఒక ప్రొడక్ట్ కోసం ఎటువంటి మెటీరియల్ ఎందుకు, ఎలా ఉపయోగించాలన్నది ఈ ఇంజనీరింగ్‌లో ప్రత్యేకంగా బోధిస్తారు. టెస్ట్, ఫాబ్రికేట్ మెటీరియల్స్ సంస్థలు వీరికి ఉద్యోగాలను ఇస్తాయి. ఉత్పత్తుల సృష్టికి ఉద్దేశించిన టెస్ట్ మెటీరియల్స్‌ను ఈ ఇంజనీర్లు డెవలప్ చేస్తారు. సిరామిక్స్, మెటల్స్, ప్లాస్టిక్స్, గ్లాస్ తదితరాలన్నీ వీటి కిందకు వస్తాయి. ముఖ్యంగా స్టీల్ కంపెనీలు మెటీరియల్స్ అండ్ మెటలర్జికల్ ఇంజనీర్లను తీసుకుంటాయి. దేశ, విదేశాల్లో అవకాశాలు ఉంటాయి. సెయిల్, టాటా స్టీల్, జిందాల్ స్టీల్, ఇస్పాత్ ఇండస్ట్రీస్ అలాగే వివిధ ప్రభుత్వ సంస్థల్లో అవకాశాలు లభిస్తాయి.

ఏరోస్పేస్ ఇంజనీరింగ్

ఈ రంగంలోనివారు ఎక్కువగా ఎయిర్ క్రాఫ్ట్‌లో పని చేసేందుకు ఆసక్తి కనబరుస్తారు. ఇందులో మెకానికల్ ఇంజనీరింగ్ అధికంగా ఉంటుంది. అయితే విమానాలపై దృష్టి బాగా ఉంటుంది. ఫ్లో ఆఫ్ ఫ్లూయిడ్స్‌పై కేంద్రీకరిస్తారు. ఉపగ్రహాలు, క్షిపణుల అభివృద్ధి కూడా భాగమై ఉంటుంది. ఈ కోర్సు చేసిన వ్యక్తులు ఎక్కువగా మిలటరీ, ప్రభుత్వ వ్యవస్థల్లో పనిచేస్తుంటారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌తో పోల్చుకుంటే ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విస్తృతి ఎక్కువ. 'స్పేస్' అన్న పదంలోనే అది ఉంది. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ డిజైనింగ్‌కి పరిమితమై ఉంటుంది. భూ ఆవరణలో తిరిగే అన్నింటినీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టించుకుంటుంది. ఉపగ్రహాలు, స్పేస్ స్టేషన్లు, క్షిపణులు, రాకెట్లు తదితరాలన్నీ కరికులమ్‌లో భాగం. ఈ కోర్సు చేసిన విద్యార్థులకు నాసా, ఇస్రో వంటి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయి. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ డిజైన్ స్టడీ మాత్రమే. ఎగిరే వాటి అధ్యయనం చేసేది ఏరోస్పేస్ ఇంజనీరింగ్.

పర్ఫెక్ట్ ఇంజనీర్

ఇవి అవసరం!

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పురోగతితోనే ఆధునిక ప్రపంచం సాధ్యమైందంటే అతిశయోక్తి కాదు. అలాగే ఇప్పటి సైంటిఫిక్ అద్భుతాల్లో కూడా అతి పెద్ద వాటా ఇంజనీరింగ్ రంగానికే చెందుతుంది. ఇప్పుడు ఇంజనీరింగ్ ఎంతో విస్తృతిని సంతరించుకుంది. థర్మల్ ఇంజనీరింగ్, అల్ట్రాసోనిక్స్, వాక్యూమ్ టెక్నాలజీ, పాలిమర్ టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్, కంప్యూటర్స్‌గా శాఖోపశాఖలతో విస్తరించింది.

సైన్స్‌తో పోల్చుకుంటే భిన్నం. ప్రకృతిని శాస్త్రవేత్తలు అవగాహన చేసుకుంటారు. ప్రకృతిలో ఇమిడిపోకుండా శాస్త్రవేత్తలు కొత్త వాటిని కనుగొనేందుకు యత్నిస్తారు. నిర్దుష్టమైన డిజైన్ రూపొందించుకుంటారు. తద్వారా ప్రజలకు ఉపకరించే వాటిని ఉత్పత్తి చేస్తారు. ప్రజలు, క్లయింట్లు, యజమానులకు జవాబుదారీగా ఇంజనీర్లు ఉండాలి. అన్నింటికీ మించి వివిధ ఇంజనీరింగ్ సొసైటీలు ప్రబోధించే నైతిక ధర్మాలు, విలువలూ వృత్తి గౌరవాన్ని కాపాడుతూ ఉంటాయి.

డిసిప్లిన్ సబ్జెక్టుకుతోడు మేథ్స్, ఫిజికల్, లైఫ్ సైన్సెస్ అధ్యయనం చాలా వరకు ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌ల్లో ఉంటుంది. అలాగే చాలా ప్రోగ్రామ్‌ల్లో జనరల్ ఇంజనీరింగ్, అప్లయిడ్ అకౌంటింగ్‌ను కూడా కలుపుతున్నారు. డిజైనింగ్, అవసరమైన మేర కంప్యూటర్స్, లేబ్, క్లాస్ రూమ్ ప్రోగ్రామ్‌గా కరికులమ్ ఉంటుంది.

విజయానికి కీలకం ఆప్టిట్యూడ్ కాదు, యాటిట్యూడ్ మాత్రమే. అదే మీ ఆల్టిట్యూడ్‌ని నిర్దేశిస్తుంది. అంటే తెలుసుకోవాలన్న ఆకాంక్ష కంటే అందుకు కనబరిచే సంసిద్ధత లేదా వైఖరి మాత్రమే ఒక వ్యక్తి ఎదుగుదలను నిర్దేశిస్తుందని పేర్కొనవచ్చు. అయితే ఇప్పటి గ్రాడ్యుయేట్లు వస్తూనే ఎదుగుదల తమ హక్కు అని భావిస్తున్నారని పలువురు ఎంప్లాయిర్లు చెబుతున్నారు. అది మంచి దృక్పథమే. భిన్న సంస్కృతులు, ఆలోచన ధోరణితో ఉండే వ్యక్తులు ఒక్క ఆప్టిట్యూడ్‌తో నెగ్గుకురాలేరు. 'విన్నింగ్ ఈజ్ ఎవ్రిథింగ్' (గెలుపే సర్వస్వం) అన్న సంస్కృతి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆప్టిట్యూడ్, యాటిట్యూడ్ కలగలిస్తేనే ఎదుగుదల సాధ్యం.

ఇంజనీరింగ్ విద్యలో సరికొత్త ధోరణలు ఈ శతాబ్దిలో కనిపిస్తున్నాయి. సబ్జెక్టు కంటే ఇంజనీర్‌గా ఒక వ్యక్తి ఎలా వ్యవహరిస్తాడన్న విషయం మీదే దృష్టిసారిస్తోంది. ఇంజనీరింగ్ నైపుణ్యాలే ప్రధాన ప్రాతిపదిక. సవాళ్ళను ఎదుర్కొనే క్రమంలో ఎలాంటి ఆలోచన విధానాన్ని అవలంబిస్తున్నారు అనేదాన్ని బట్టే ఇంజనీర్లను అంచనా వేస్తున్నట్టు 'క్వాలిటీ అస్యూరెన్స్ ఏజెన్సీ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్' పేర్కొంది.

ఎప్పటికప్పుడు సరికొత్త సాంకేతికత అవతరిస్తున్న నేపథ్యంలో ఇంజనీరింగ్ ప్రొఫెషన్ సవాళ్ళతో కూడుకున్నదిగా మారింది. మేథ్స్, ఫిజిక్స్‌లో పట్టు ఉన్న విద్యార్థులు మాత్రమే ఇంజనీరింగ్‌లో రాణిస్తారని అటు తల్లిదండ్రులు, ఇటు విద్యావేత్తలు భావిస్తున్నారు. అయితే ఆ రెంటిలో పట్టు ఉన్నప్పటికీ వారిలో ఎక్కువమంది పెద్దగా విజయం సాధించలేకపోతున్నారు. ఐటి తదితర రంగాలు విపరీతంగా అభివృద్ధి చెందిన తరవాత కెరీర్‌పరంగా గౌరవం, హోదా, సానుకూల దృక్పథం, సగటు వేతనం కంటే ఎక్కువపొందే అవకాశం లభిస్తోంది. అందుకే ఇప్పుడు ఇంజనీరింగ్ పాపులర్‌గా మారింది. సవాళ్ళను స్వీకరించే తత్వం, సరికొత్తదనంపై ఆసక్తి ఉంటే చేసేందుకు పలు ఇంజనీరింగ్ డిసిప్లిన్‌లు ఉన్నాయి. వాటినుంచి నచ్చినది ఎంపిక చేసుకోవచ్చు. ఇంజనీర్‌గా కెరీర్ కొనసాగించాలంటే అందుకు తగ్గ చదువు, శిక్షణ తప్పనిసరి. ఇంజనీర్‌గా కెరీర్‌లో ఎదుగుదల బాగా ఉండాలంటే బ్యాచిలర్ డిగ్రీ అవసరం. అయితే అసోసియేట్స్ డిగ్రీ, సర్టిఫికేషన్‌తో కూడా ఉపాధి పొందవచ్చునుకోండి. సంప్రదాయ డిగ్రీ పొందితే అందుకు తగ్గ అనుభవం కూడా లభిస్తుంది.

లక్షణాలు



విశ్లేషణ సామర్థ్యం: ఇంజనీర్ కావాలనుకునే వ్యక్తికి పటిష్టమైన విశ్లేషణ నైపుణ్యాలు అవసరం. వస్తువులను నిరంతరం పరిశీలించి, వాటితో బాగా ఎలా పనిచేయించగలం అన్నది చూడగలగాలి.

వివరాలు పరిశీలించాలి: ఇంజనీర్‌కు వివరాలు లోతుగా తెలుసుకొనేతత్వం ఉండాలి. చిన్నపాటి పొరపాటు కూడా మొత్తం నిర్మాణాన్ని దెబ్బ తీయవచ్చు. ఒక ప్రాజెక్టు నిర్వహణ నుంచి పూర్తి వరకు ప్రతి స్థాయిలో చాలా చిన్నవాటిని కూడా లోతుగా చూసుకుంటూ ఉండాలి.

కమ్యూనికేషన్ స్కిల్స్: ఇంజనీర్‌కు కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరం. సంక్లిష్టంగా ఉండే సాంకేతిక విషయాలను సరళంగా చెప్పగలిగే సామర్థ్యం ఉండాలి. అటు క్లయింట్లకు, ఇటు సహోద్యోగులకు సులువుగా అర్థం అయ్యేలా తెలియజేయగలగాలి.

కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్: ఇంజనీర్ అంటే నిరంతర పరిశోధకుడు. ఏ పరిశ్రమలోనైనా ఇంజనీర్ స్థానం ఉన్నతంగా ఉంటుంది. త్వరత్వరగా మారే సాంకేతికతను ఇంజనీర్ అధ్యయనం చేస్తూ ఉండాలి. అందుకే ఇంజనీర్ నిరంతర విద్యార్థి.

సృజనాత్మకత: ఎప్పటికప్పుడు కొత్తదనం కోసం తాపత్రయపడాలి. సృజనాత్మకత చాలా అవసరం. సరికొత్త సిస్టమ్స్‌ని డెవలప్ చేయగలగాలి. ఉన్నవాటితో సమర్థంగా పనిచేయించగలగాలి.

తార్కికత: తార్కికంగా ఆలోచించే సామర్థ్యం చాలా అవసరం. ఈ విషయంలో చాలా ఉన్నత స్థాయిలో ఉండాలి. సంక్లిష్ట వ్యవస్థలను అర్థం చేసుకోవడమే కాకుండా ఏవి ఎలా పనిచేస్తాయి, ఎలాంటి సమస్యలు తలెత్తుతాయన్న విషయమై అవగాహన ఉండాలి.

మేథమెటికల్ నైపుణ్యం: అత్యున్నత స్థాయిలో మేథ్స్ నైపుణ్యాలు చాలా అవసరం. వివిధ సాంకేతిక అంశాలతో కూడిన ఇంజనీరింగ్ సబ్జెక్టులో సంక్లిష్టమైన కాలిక్యులేషన్స్ కూడా ఉంటాయి.

ప్రాబ్లెమ్ సాల్వింగ్ నైపుణ్యాలు: సమస్య తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించే నైపుణ్యాలు కూడా చాలా అవసరం. వృత్తిపరంగా ఇలాంటి సమస్యలు తలెత్తుతుంటాయి.

టీమ్ ప్లేయర్: సమష్టి పనిలో అందరూ సభ్యులే అన్న అవగాహన ఇంజనీర్‌కు చాలా అవసరం. ఒక పనిని అందరూ కలసికట్టుగా చేయాలన్న తపన ఉండాలి.

సాంకేతిక పరిజ్ఞానం: ఇంజనీర్‌కు ఇది చాలా అవసరం. వివిధ కంప్యూటర్ ప్రోగ్రామ్‌లను, ఇతర వ్యవస్థలను అర్థం చేసుకోగలగాలి. ఏ ప్రాజెక్టులోనైనా సాంకేతిక పరిజ్ఞానం తప్పని సరిగా ఉంటుంది.

వెబ్ ఆప్షన్స్

ఆరంభం నుంచి అప్రమత్తం

అటు ఐఐటి, ఎన్ఐటి తదితర సంస్థలు ఇటు రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియ ఆరంభమైంది. జెఇఇ మెయిన్, అడ్వాన్స్‌డ్ లేదంటే మన ఎంసెట్‌లో మంచి ర్యాంక్ వస్తే ఇబ్బంది ఏమీ లేదు. కోరుకున్న కాలేజీలో, అనుకున్న బ్రాంచీలో సులువుగా సీటు పొందవచ్చు. మధ్యస్థంగా ర్యాంకు వచ్చిన అభ్యర్థులకే కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ఎలా చేస్తే, మంచి కాలేజీలో, కోరుకున్న బ్రాంచీలో సీటు వస్తుందన్నది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎదురయ్యే ప్రధాన సమస్య.

ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలైనప్పుడు ఇరవై నుంచి ముప్పయ్ ఆప్షన్లు పెట్టుకుంటే చాలు అని చాలామంది విద్యార్థులు అనుకుంటారు. అయితే అది తప్పని కౌన్సెలింగ్ నిర్వాహకులు పదేపదే చెబుతున్నారు. వందల కొద్దీ ఆప్షన్లు పెట్టుకునే అవకాశం ఉన్నప్పుడు, కేవలం కొన్ని ఆప్షన్లు మాత్రమే పెట్టుకుంటే, నష్టం జరిగే అవకాశమే ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో ర్యాంకు వచ్చిన విద్యార్థులు కనీసం రెండు, మూడు వందల ఆప్షన్లు అయినా పెట్టుకోవాలని సూచిస్తున్నారు. తప్పకుండా వస్తాయన్న వాటికితోడు, అటూ ఇటూగా రావడానికి అవకాశం బాగా ఉన్న కాలేజీలు, బ్రాంచీలను కూడా ఎంచుకోవడం మంచిది. ప్రత్యేకించి మనకు రాదనుకున్న బ్రాంచ్ లేదా కాలేజీకి ఎవరూ ఆప్షన్ పెట్టుకోని పక్షంలో పరిస్థితి అనుకూలిస్తే మనకే దక్కవచ్చు. ఇది చీకట్లో రాయి ఎంతమాత్రం కాదు... అవకాశాన్ని అందిపుచ్చుకోవడంగానే భావించాలి. నిపుణులు చెప్పేది ఏమిటంటే....!

అవకాశం ఒక్కసారే!

ర్యాంక్ పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ మంచి కాలేజీలు, కోర్సుల విషయంలో రాజీ పడాల్సిన పని లేదు. మనకు నచ్చిన కాలేజీ లేదంటే కోర్సు నుంచి ఆప్షన్లు ఆరంభించవచ్చు. ర్యాంకుల ఆధారంగా మాత్రమే సీట్ల కేటాయింపు ఉంటుంది. అంటే మొదటి ర్యాంక్ తరవాత రెండో ర్యాంక్ క్యాండిడేట్ ఇచ్చుకున్న ఆప్షన్ల ఆధారంగా అలాట్‌మెంట్ ఉంటుంది. ఉదాహరణకు వెయ్యో ర్యాంక్ వచ్చిన అభ్యర్థి ప్రత్యేకించి నచ్చిన కాలేజీలను తనిష్టం వచ్చిన రీతిలో పెట్టుకున్నాడని అనుకుందాం. ఆ అభ్యర్థికి కేటాయింపు ఆర్డర్ ఆఫ్ మెరిట్ ప్రకారం జరుగుతుంది. అంటే తనకు ముందున్న 999 మందికి సీట్ల కేటాయింపు పూర్తయ్యాక ఆ వెయ్యో ర్యాంకర్ వంతు వస్తుంది. అప్పుడు సీటు కేటాయింపు ఆ వ్యక్తి పెట్టుకున్న మొదటి ఆప్షన్ నుంచి ఆరంభమవుతుంది. ఆప్షన్ నెంబర్ 1, 2, 3.. అలా మొదలవుతుంది. ఏ 30వ ఆప్షన్ దగ్గర క్లిక్ కావచ్చు. లేదంటే 200 వద్ద క్లిక్ కావచ్చు. ఆ ఆప్షన్‌గా పెట్టుకున్న కాలేజీ, కోర్సులో సీటు లభిస్తుంది. వెయ్యో వ్యక్తిగా మాత్రమే ఆ అభ్యర్థికి కేటాయింపు ఆరంభమవుతుంది. ముఖ్యంగా ఈ వెబ్ కౌన్సెలింగ్‌లో మేగ్జిమమ్ ఆప్షన్లకు అవకాశం ఇవ్వడం అందుకోసమేనని గుర్తించాలి.

కాలేజీ/ సీటు

కొందరికి కాలేజీ ముఖ్యం. ఐఐటి, ఎన్ఐటి లేదంటే ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజీలో చదవాలన్న కోరిక ఉంటుంది. అక్కడ ఏ కోర్సులో సీటు వచ్చినా ఆనందమే. అలాగే మరికొందరికి కోర్సు ముఖ్యం. సిఎస్ఇ మాత్రమే చదవాలని ఉంటుంది. ఈ రెంటిలో ఏదో ఒకదానికి మొదట ప్రాధాన్యం ఇచ్చుకోవాలి. రెంటిలో సమతూకం పాటించినా తప్పుకాదు. అలాంటప్పుడు ఎక్కడ ఏ సీటు వచ్చినా తీసుకునేందుకు సంసిద్ధులై ఉండాలి. మొదట కాలేజీ లేదంటే బ్రాంచ్ ఏదైనా ఒకటి ముఖ్యంగా భావించి తదనుగుణంగా ఆప్షన్లు పెట్టుకుంటూ వెళ్ళవచ్చు. అంటే ఇంజనీరింగ్ కాలేజీ ప్రధానం అనుకునప్పుడు మొదట అక్కడ కోర్సులన్నీ మళ్ళీ తన ఇష్టానికి అనుగుణంగా ఎంపిక చేసుకోవాలి. తరవాత మరొక కాలేజీని ఎంచుకోవాలి. అలా కాకుండా కోర్సు కాదు, బ్రాంచే ముఖ్యం అనుకుంటే వరుసగా ఎంచుకున్న కాలేజీ, ఆ వెంటనే కోర్సుని ఒకటి తరవాత మరొకటి ఆప్షన్ ఇచ్చుకోవాలి. ఒక కాలేజీలో మొదట కొన్ని, తరవాత మరొక కాలేజీలో కొన్ని కూడా ఎంపిక చేసుకోవచ్చు. అంతా అభ్యర్థుల ఇష్టం. ఈ విషయంలో వారికి వారే మహా రాజులు.

గత ఏడాది కేటాయింపు

కాలేజీలు, సీట్లవారీగా గత ఏడాది కేటాయింపు సమాచారం కేవలం గైడింగ్ ఫ్యాక్టర్. ఈ ఏడాది కూడా అదే మాదిరిగా కేటాయింపు జరగాలని లేదు. అయితే ప్రత్యేకించి ప్రసిద్ధ కాలేజీల్లో మాత్రం ర్యాంకింగ్‌లో కొద్దిగా అటూ ఇటూగా మాత్రమే మారుతుంది.

మొదటి అవకాశమే బెస్ట్!

ఇలాంటి వెబ్ కౌన్సెలింగ్‌లో తొలి ఎంపికే కీలకం. రెండోసారి కౌన్సెలింగ్‌కు అవకాశం ఇచ్చినప్పటికీ, అప్పుడు ఛాన్స్‌లు తక్కువ. కేవలం మిగిలిన సీట్లకు మాత్రమే పోటీపడాల్సి వస్తుంది. అందువల్ల మొదటి కౌన్సెలింగ్ సమయంలోనే కొద్దిగా తెలివిగా వ్యవహరించాలి. ఉదాహరణకు ఒక విద్యార్థినికి 25,000 ర్యాంక్ వచ్చిందని అనుకుందాం. తను ఎంపిక చేసుకున్న కాలేజీ లేదా బ్రాంచ్‌కు సంబంధించి ఆమెకు తనకంటే ముందు ఎంతమంది అదే ఆప్షన్ ఇచ్చారన్న విషయం అస్సలు తెలియదు. ఎవరు దేన్ని ఎంచుకుంటున్నారన్న విషయం అంత కంటే తెలియదు. విద్యార్థినులకు సీట్ల కేటాయింపులో రిజర్వేషన్ ఉంది. ఆ కేటాయింపు అన్నది ఓపెన్ మొదలుకుని వివిధ రిజర్వేషన్ల వరకు వర్తిస్తుంది. ఒక కాలేజీ ప్రత్యేకించి ఒక బ్రాంచ్‌లో వంద సీట్లు ఉన్నాయనుకుంటే, తప్పనిసరిగా అన్నిచోట్లా రిజర్వేషన్ ఇచ్చుకుంటూ, ఆ మేరకు సీట్లు కేటాయించాలి.

పీఎస్‌యూ జాబ్ @ గేట్

గేట్-2021 దరఖాస్తు ప్రక్రియ అక్టోబరు 8వ తేదీతో ముగిసింది. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో గేట్ పరీక్ష ప్రారంభం కానుంది. అడ్మిట్ కార్డుల జారీ(జనవరిలో)కి ముందే మహారత్న, నవరత్న, మినీరత్న కంపెనీలు గేట్ ద్వారా నియామకాలకు నోటిఫికేషన్స్ విడుదల చేసేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో.. గేట్ స్కోరుతో కొలువులను భర్తీ చేసే పీఎస్‌యూలు(ప్రభుత్వ రంగ సంస్థలు), అర్హతలు, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ, కటాఫ్ మార్కులు తదితర వివరాలతో సమగ్ర కథనం...

- ముగిసిన గేట్ 2021 దరఖాస్తు ప్రక్రియ
- విడుదలకానున్న పీఎస్‌యూల నోటిఫికేషన్‌లు
- ఎంపిక ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలంటున్న నిపుణులు

కొలువుల పరీక్షగా

గేట్‌తో ఉన్నత చదువులు, ఉపకార వేతనాలు, పరిశోధనలు వంటి ప్రయో జనాలతోపాటు ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల్లో ఉద్యోగం సొంతం చేసుకునేందుకు అవకాశం ఉంది. గేట్‌కు హాజరయ్యే అభ్యర్థుల్లో అధిక శాతం మందికి పీఎస్‌యూ కొలువు దక్కించుకోవడం మొదటి ప్రాధాన్యంగా ఉంటోంది.

పీఎస్‌యూలు

2012 నుంచి పీఎస్‌యూలు గేట్ స్కోరు ఆధారంగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాయి. అలా రిక్రూట్‌మెంట్స్ చేపడుతున్న పీఎస్‌యూల సంఖ్య ప్రస్తుతం 50కి పైగా ఉంది. ఈ జాబితాలో బీహెచ్‌ఈఎల్, గెయిల్, హెచ్‌పీసీఎల్, హెచ్‌ఏఎల్, ఐవోసీఎల్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, ఎన్‌ఎండీసీ లిమిటెడ్, ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్, కేఐఓసీఎల్ లిమిటెడ్, ఎన్‌హెచ్‌ఏఐ, ఎన్‌ఏఎల్‌సీవో, డీఆర్‌డీవో, టీఐఎస్, ఎన్‌పీసీఐఎల్, హెచ్‌యూఆర్‌ఎల్, బార్క్, ఈసీఐఎల్, ఓఎంపీఎల్, పీఎస్‌పీసీఎల్, ఎంఎన్‌ఆర్‌ఈ, పవర్‌గ్రిడ్, బీఎంఆర్‌సీ, బీఎస్‌ఎన్‌ఎల్, ఎండీఎల్, వైజాగ్ స్టీల్, ఆర్‌ఐటీఈఎస్, సీఈఎల్, సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, డీడీఏ, ఎన్‌బీసీసీ, ఆర్‌వీఎన్‌ఎల్, టీపీసీఎల్, ఎన్‌ఎల్‌సీ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా,మిధాని, డీఎంఆర్‌సీ, కోల్ ఇండియా లిమిటెడ్,ఎన్‌ఎస్‌పీసీఎల్ తదితరం ఉన్నాయి.

దరఖాస్తులు

వాస్తవానికి గేట్ ఫలితాలు విడుదలైన తర్వాతే పీఎస్‌యూలు దరఖాస్తు ప్రక్రియను చేపడుతున్నాయి. కాకపోతే అభ్యర్థులకు వెసులుబాటు కల్పించేలా నియామక ప్రక్రియ షెడ్యూల్‌ను ముందుగానే ప్రకటిస్తున్నాయి. కొన్ని పీఎస్‌యూలు సెప్టెంబర్/ అక్టోబర్‌ల్లో నోటిఫికేషన్లను విడుదల చేసి.. షెడ్యూల్, ఎంపిక ప్రక్రియ వివరాలను అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతున్నాయి. మరికొన్ని సంస్థలు జనవరి/ ఫిబ్రవరిల్లో నోటిఫికేషన్లను విడుదల చేస్తున్నాయి. పీఎస్‌యూ జాబ్స్ కోరుకునే అభ్యర్థులు.. గేట్ ప్రిపరేషన్‌తోపాటు ఆయా కంపెనీల నోటిఫికేషన్లకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని.. దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

కటాఫ్ మార్కులు

అభ్యర్థుల గేట్ స్కోరును మలిదశ ఎంపిక ప్రక్రియ(గ్రూప్ డిస్కషన్/గ్రూప్ టాస్క్, పర్సనల్ ఇంటర్వ్యూ)కు పరిగణనలోకి తీసుకుంటారు. కాబట్టి పీఎస్‌యూ కొలువులను లక్ష్యంగా పెట్టుకున్న వారు గేట్ ప్రిపరేషన్‌తోపాటు సమాంతరంగా పీఎస్‌యూల ఎంపిక ప్రక్రియపైనా స్పష్టత తెచ్చుకోవాలి. పీఎస్‌యూలు కేటగిరీల ఆధారంగా, కటాఫ్ మార్కులు నిర్ణయించి ఇంటర్వ్యూకు ఆహ్వానిస్తున్నాయి. కటాఫ్ మార్కులు పీఎస్‌యూలను బట్టి మారతాయి. కనీస కటాఫ్‌ను ప్రకటించే సమయంలో 1:5 లేదా1:7 నిష్పత్తిలో అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేస్తున్నారు. అంటే.. ఒక్కో ఖాళీకి అయిదుగురు లేదా ఏడుగురు అభ్యర్థులను మలి దశ ప్రక్రియకు ఎంపిక చేస్తారు. ఎంపిక ప్రక్రియ ఆయా పీఎస్‌యూల విధానాల మేరకు ఉంటుంది. అధిక శాతం ప్రభుత్వ రంగ సంస్థలు.. జీడీ(గ్రూప్ డిస్కషన్), మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నాయి. ఇంటర్వ్యూలో వ్యక్తిగత వివరాలు మొదలు కంపెనీపై అవగాహన, సమకాలీన అంశాల పరిజ్ఞానం, టెక్నికల్ స్కిల్స్ కోణాల్లో ప్రశ్నలు అడుగుతారు.

మలిదశ

పీఎస్‌యూలు అభ్యర్థులను మలిదశ ఎంపిక ప్రక్రియకు పిలిచేందుకు.. ఆ తర్వాత తుది జాబితా రూపకల్పనలో వెయిటేజీ విధానాన్ని అమలు చేస్తున్నాయి. ఈ వెయిటేజీ మొత్తం వంద మార్కుల స్కేలింగ్ విధానంలో ఉంటుంది. పీఎస్‌యూలు గేట్ స్కోర్‌కు 70 శాతం నుంచి 75 శాతం వెయిటేజీ; గ్రూప్ డిస్కషన్, గ్రూప్ టాస్క్, పర్సనల్ ఇంటర్వ్యూ(పీఐ)లకు 25 శాతం నుంచి 30 శాతం వెయిటేజీ ఇస్తున్నాయి. ఈ మొత్తం వెయిటేజీలో ఖాళీలకు అనుగుణంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తున్నారు. షార్ట్‌లిస్ట్‌లో నిలిచిన చివరి అభ్యర్థి పొందిన స్కోర్/పర్సంటేజీనే ఫైనల్ కటాఫ్‌గా పేర్కొంటున్నారు.

గ్రూప్ డిస్కషన్

గేట్ స్కోర్ ఆధారంగా మలిదశకు ఎంపికైన అభ్యర్థులకు పీఎస్‌యూలు గ్రూప్ డిస్కషన్ నిర్వహిస్తాయి. ఐదు నుంచి పది మంది అభ్యర్థులను ఒక బృందంగా ఏర్పాటు చేసి.. ఏదైనా ఒక టాపిక్‌పై చర్చించమంటారు. దాదాపు అరగంట వ్యవధిలో ఉండే గ్రూప్ డిస్కషన్‌లో ప్రతి అభ్యర్థికి సగటున అయిదు నిమిషాల సమయం లభిస్తుంది. ఈ సమయంలో అభ్యర్థులు సదరు అంశంపై తమ అభిప్రాయాలు నిర్దిష్టంగా చెప్పాలి. ఇతర అభ్యర్థుల వాదనలపై స్పందిస్తూనే తమకంటూ కచ్చితమైన అభిప్రాయం ఏంటో తెలియజేయాల్సి ఉంటుంది.

గ్రూప్ టాస్క్

కొన్ని పీఎస్‌యూలు అభ్యర్థులకు గ్రూప్ టాస్క్ ఇస్తున్నాయి. ఏదైనా ఒక వాస్తవ సమస్యను అభ్యర్థుల ముందుంచి దానికి పరిష్కారం కనుగొనమంటారు. పరిష్కారం కనుగొనే క్రమంలో అభ్యర్థులు బృందంగా పని చేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా అభ్యర్థుల్లోని సబ్జెక్ట్ నాలెడ్జ్‌ను రియల్ టైం అప్లికేషన్ పరంగా ఎలా వినియోగిస్తున్నారో పరీక్షిస్తారు. అదే విధంగా టాస్క్ నిర్వహణలో ఇతరులతో కలిసి పనిచేసే దృక్పథాన్ని ఇందులో పరిశీలిస్తారు.

పర్సనల్ ఇంటర్వ్యూ

గ్రూప్ డిస్కషన్ లేదా గ్రూప్ టాస్క్‌లలో విజయం సాధించిన అభ్యర్థులు చివరిగా ఎదుర్కోవాల్సిన దశ.. పర్సనల్ ఇంటర్వ్యూ. ఈ పర్సనల్ ఇంటర్వ్యూల్లో అభ్యర్థుల వ్యక్తిత్వం, సాంకేతిక నైపుణ్యం, వ్యక్తిగత నేపథ్యాలను పరిశీలిస్తారు. సాంకేతిక నైపుణ్యం పరంగా అభ్యర్థులు పూర్తి చేసిన ప్రాజెక్ట్ వర్క్స్, ఇంటర్న్‌షిప్స్ వంటి వాటిపై ప్రశ్నలు అడుగుతారు. వ్యక్తిగత నేపథ్యానికి సంబంధించిన ప్రశ్నలు సైతం అభ్యర్థుల భవిష్యత్తు కెరీర్ కోణంలోనే ఉంటాయి. భవిష్యత్తు లక్ష్యాలు ఏంటి? ఎంపిక చేసుకున్న విభాగం లేదా సబ్జెక్ట్ ద్వారా వాటిని అందుకోగలరా? వంటి ప్రశ్నలు ఎదురవుతాయి.

800కు పైగా స్కోరు

గేట్ ఉత్తీర్ణత సాధిస్తున్న అభ్యర్థుల్లో ఎక్కువ మంది పీఎస్‌యూ నియామకాలే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. దాంతో నియామకాల పరంగా ఫైనల్ కటాఫ్ పెరుగుతోంది. జనరల్ కేటగిరీలో 800కు పైగా స్కోర్ లేదా తత్సమాన పర్సంటేజీ లేదా మార్కులు సాధించిన అభ్యర్థులకే కొలువు ఖాయం అవుతోంది. అంతేకాకుండా సంస్థ స్థాయి, నియామకం చేపడుతున్న విభాగం ఆధారంగానూ ఫైనల్ కటాఫ్ ఉంటుంది. డీఆర్‌డీఓ, ఎండీఎల్, వైజాగ్ స్టీల్ వంటి పీఎస్‌యూల్లో గేట్ స్కోరు జనరల్ కేటగిరీలో సగటున 750, రిజర్వ్‌డ్ కేటగిరీల్లో 500 నుంచి 600 మధ్యలో ఉంటోంది.

లక్షల్లో వేతనాలు

పీఎస్‌యూల్లో కొలువులను ఖరారు చేసుకున్న అభ్యర్థులకు ప్రారంభంలోనే రూ.12 లక్షల నుంచి రూ.18 లక్షల వార్షిక వేతనం అందుతుంది. కొన్ని పీఎస్‌యూలు సర్వీస్ బాండ్ నిబంధన విధానాన్ని అమలు చేస్తున్నాయి. అంటే.. నియామకం ఖరారైన అభ్యర్థులు కచ్చితంగా నిర్దిష్ట కాలం పాటు సంస్థలో పనిచేస్తామని అంగీకార పత్రం ఇవ్వాలి. ఈ వ్యవధి రెండేళ్ల నుంచి మూడేళ్ల వరకు ఉంటోంది.

ముఖ్య సమాచారం

- **అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్:** 2021 జనవరి 8వ తేదీ నుంచి...
- **గేట్ 2021 పరీక్ష తేదీలు:** 2021 ఫిబ్రవరి 5, 6, 7, 12, 13, 14.
- **గేట్ 2021 పరీక్ష ఫలితాల వెల్లడి:** 22.03.2021
- **వెబ్‌సైట్:** **http://gate.iitd.ac.in**

విద్య, ఉద్యోగ సమాచారం

బెల్‌లో ఇంజనీర్/ఆఫీసర్ పోస్టులు

భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్), కోటద్వారా(ఉత్తరాఖండ్) యూనిట్... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 33
- **పోస్టుల వివరాలు:** ట్రెయినీ ఇంజనీర్–19, ప్రాజెక్ట్ ఇంజనీర్–11,ట్రెయినీ ఆఫీసర్–02, ప్రాజెక్ట్ ఆఫీసర్–01.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ బీఎస్సీ(ఇంజనీరింగ్),ఎంబీఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మార్కులు, అనుభవం, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 21.10.2020
- **వెబ్‌సైట్:** **https://www.bel-india.in**

సీసీఐలో ఆర్టిజన్ ట్రైనీ ఖాళీలు

భారత ప్రభుత్వ రంగానికి చెందిన న్యూఢిల్లీలోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(సీసీఐ).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 20
- **పోస్టుల వివరాలు:** ఆర్టిజన్ ట్రైనీ
- **విభాగాలు:** ఎలక్ట్రీషియన్, వెల్డర్, ఫిట్టర్, మైనింగ్, ప్రొడక్షన్
- **అర్హత:** పదో తరగతి, సంబంధిత ట్రేడుల్లో ఐటీఐ, బీఎస్సీ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
- **వయసు:** 27 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్/రాత పరీక్ష/ స్కిల్ టెస్టుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 25.10.2020
- **వెబ్‌సైట్:** **https://www.cciltd.in**

సీఎస్ఐఆర్-టీకేడీఎల్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని సీఎస్ఐఆర్-ట్రెడిషనల్ నాలెడ్జ్ డిజిటల్ లైబ్రరీ యూనిట్(టీకేడీఎల్).. తాత్కాలిక/ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 34
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్.
- **విభాగాలు:** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పేటెంట్స్, నెట్‌వర్క్ మేనేజ్‌మెంట్, సిద్ధా, ఆయుర్వేద, యోగా, సంస్కృతం తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బ్యాచిలర్స్ డిగ్రీ, బీఎస్ఎంఎస్, బీఏఎంఎస్, బీఈ/బీటెక్, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత,అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 17.10.2020
- **వెబ్‌సైట్:** **https://www.csir.res.in**

టీటీడీ, తిరుపతిలో మెడికల్ ఆఫీసర్లు

తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ), తిరుపతిలోని బీఐఆర్ఆర్‌డీ హాస్పిటల్ ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** మెడికల్ ఆఫీసర్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 21.10.2020
- **వెబ్‌సైట్:** **https://www.tirumala.org**

బీఈసీఐఎల్‌లో పేషెంట్ కేర్ మేనేజర్

ప్రభుత్వ రంగ సంస్థ బ్రాడ్ కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బీఈసీఐఎల్)... ఢిల్లీ/ఎన్‌సీఆర్/ఝజ్జర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **పోస్టుల వివరాలు:** పేషెంట్ కేర్ మేనేజర్ (పీసీఎం)
- **అర్హత:** లైఫ్ సైన్సెస్‌లో బ్యాచిలర్ డిగ్రీ, హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌లో పీజీ, ఆసుపత్రిలో ఏడాది పని అనుభవం ఉండాలి.
- **వయసు:** 40 ఏళ్లు మించకూడదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 15.10.2020
- **వెబ్‌సైట్:** **https://www.becil.com**

ఆర్ఈసీలో ఇంజనీరింగ్ పోస్టులు

న్యూఢిల్లీలోని రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్(ఆర్ఈసీ)... ఫిక్స్‌డ్ టెన్యూర్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 21
- **పోస్టుల వివరాలు:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్–10, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్–07, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్–02, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్–02.
- **అర్హత:** కనీసం 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ (ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** **recruitment.rectpcl@gmail.com**
- **దరఖాస్తులకు చివరి తేది:** 07.11.2020
- **వెబ్‌సైట్:** **http://www.rectpcl.in**

ప్రవేశాలు

తెలంగాణ వ్యవసాయ వర్సిటీలో రైతుల కోటా ప్రవేశాలు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ... 2020–21 విద్యా సంవత్సరానికి రైతుల కోటాలో ఎంపీసీ స్ట్రీమ్ కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- ఫార్మర్స్ కోటా బీటెక్ ప్రవేశాలు
- బీటెక్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్–18 సీట్లు
- బీటెక్ ఫుడ్ టెక్నాలజీ–18 సీట్లు
- **అర్హత:** మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్సెస్ సబ్జెక్టులతో ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం నాలుగేళ్లు గ్రామీణ ప్రాంతంలో చదివి ఉండాలి. అలాగే కనీసం ఒక ఎకరం భూమి కలిగి ఉండాలి.
- **వయసు:** 31.12.2020 నాటికి 17–22 సంవత్సరాల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** తెలంగాణ స్టేట్ ఎంసెట్–2020 ర్యాంకు ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.10.2020
- **వెబ్‌సైట్:** **https://pjtsau.edu.in**

ఎన్‌బీఈ-ఎఫ్ఎంజీఈ డిసెంబర్ 2020

న్యూఢిల్లీలోని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్(ఎన్‌బీఈ)... మెడికల్ గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు నిర్వహించే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ (ఎఫ్ఎంజీఈ) కోసం దరఖాస్తులు కోరుతోంది.

- **ఎఫ్ఎంజీఈ ఉద్దేశం:** విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన మెడికల్ గ్రాడ్యుయేట్లు భారత దేశంలో మెడికల్ ప్రాక్టీస్ ప్రారంభించడానికి ఎఫ్ఎంజీఈ పరీక్షలో ఉత్తీర్ణులు కావడం తప్పనిసరి. ఎన్‌బీఈ ఈ పరీక్షను సంవత్సరానికి రెండుసార్లు (జూన్, డిసెంబర్) నిర్వహిస్తోంది.
- **ఎంపిక:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **పరీక్ష తేది:** 04.12.2020
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** రూ.5500
- **దరఖాస్తులకు చివరి తేది:** 28.10.2020
- **వెబ్‌సైట్:** **https://nbe.edu.in**

స్పోర్ట్స్ సైకాలజీ!



క్రీడలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంత ప్రాధాన్యం ఉందో తెలిసిందే. ఒక్కో దేశంలో ఒక్కో క్రీడకు గుర్తింపు ఉంటుంది. క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, టెన్నిస్, కబడ్డీ.. తదితర క్రీడల్లో ఎంతో మంది ప్రతిభావంతులు ఉన్నారు. వారికి తమతమ క్రీడల్లో ఎలాంటి నైపుణ్యాలు అవసరమో, ఎక్కడ వెనుకబడ్డారో గుర్తించి శిక్షణనిచ్చేందుకు కోచ్‌లు ఉంటాయి. క్రీడల్లో పాల్గొనే వారు అధిక ఒత్తిడికి గురవుతుంటారు. క్రీడాకారుల మానసిక స్థితిని అంచనా వేసి.. ఎలాంటి పరిస్థితుల్లోనూ వారు వెనుకంజవేయకుండా చూసేందుకు ఒకరు ఉంటారు.. అతనే స్పోర్ట్స్ సైకాలజిస్ట్!! వీరి సేవలను విదేశాల్లో ఎప్పటి నుంచే వినియోగిస్తున్నా.. మన దేశంలో ఇటీవల కాలంలో స్పోర్ట్స్ సైకాలజిస్టులకు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో.. స్పోర్ట్స్ సైకాలజీకి పెరుగుతున్న ప్రాధాన్యం, అందుబాటులో ఉన్న కెరీర్ అవకాశాలపై ప్రత్యేక కథనం...

- స్పోర్ట్స్ సైకాలజిస్ట్‌లకు విదేశాల్లో అధిక డిమాండ్
- మన దేశంలో ఇప్పుడిప్పుడే పెరుగుతున్న ప్రాధాన్యం
- క్రీడాకారుల మానసిక స్థైర్యానికి దన్నుగా సేవలు

క్రీడలకు ప్రాధాన్యం

మన దేశంలో క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది. క్రికెట్ పట్ల దేశంలో క్రేజ్ అంతా ఇంతాకాదు. జాతీయ స్థాయి టీమ్‌లో ఆడే క్రికెటర్లకు కోట్లమంది అభిమానులు ఉంటారు. ఇక హాకీ, బ్యాడ్మింటన్, టెన్నిస్ వంటి క్రీడలను సైతం లక్షల మంది అభిమానులు వీక్షిస్తుంటారు.

స్పోర్ట్స్ సైకాలజిస్ట్‌ల పని

క్రీడాకారులకు మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుంది. ఆ ఒత్తిడి తగ్గించి, వారు సరైన వ్యాయామాలు చేసేందుకు దోహదపడుతుంది 'స్పోర్ట్స్ సైకాలజీ'. ఇందులో భాగంగా క్రీడాకారులు చేసే వ్యాయామాలు మనసును, శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో అధ్యయనం చేస్తారు. క్రీడాకారులు మైదానంలోకి రాకముందే ఒత్తిడికి లోనవుతుంటారు. ఓడిపోయినప్పుడు తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. ఇలాంటి వారిని తిరిగి సాధారణ స్థితికి తెచ్చి.. మళ్లీ పోటీలో నిలిచేలా చేసే వారే.. స్పోర్ట్స్ సైకాలజిస్టులు. వీరు క్రీడాకారుల మానసిక స్థితిని విశ్లేషించి.. పునరుత్తేజంతో తిరిగి పోటీకి సిద్ధమయ్యేలా విశ్వాసం నింపుతారు. ఆటగాళ్ల ఆందోళన స్థాయిలను అదుపులో ఉంచుతారు.

అవసరమయ్యే నైపుణ్యాలు

స్పోర్ట్స్ సైకాలజీ ఒక ప్రత్యేకమైన విభాగం. ఇందులో రాణించాలంటే..ఆసక్తితోపాటు కృషి ఎంతో అవసరం. ముఖ్యంగా బీఏలో సైకాలజీ సబ్జెక్టుగా చదివినవారు.. అదేవిధంగా అదే సబ్జెక్టులో పీజీతోపాటు పీహెచ్‌డీ చేసినవారికి ఈ రంగంలో ప్రాధాన్యం లభిస్తోంది. సైకాలజీ కోర్సు విదేశాల్లో చేసినవారికి మన దేశంలో అధిక డిమాండ్ ఉంది. సైకాలజీలో మాస్టర్స్, పీహెచ్‌డీ చేసినవారు స్పోర్ట్స్ సైకాలజిస్ట్‌గా ప్రాక్టీస్ చేసేందుకు ''అసోసియేషన్ ఫర్ అప్లయిడ్ స్పోర్ట్ సైకాలజీ''లో సభ్యత్వం పొందాలి. ఈ విభాగం అర్హత గల నిపుణులను ధృవీకరించే అంతర్జాతీయ మల్టీ డిసిప్లినరీ బాడీ. ఈ ధృవీకరణ స్పోర్ట్స్ సైకాలజిస్ట్ కెరీర్‌కు ఎంతో ఉపయోగపడుతుంది.

అవకాశాలు

క్రీడాకారుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు స్పోర్ట్స్ సైకాలజిస్టులను సంప్రదించాలన్న ధోరణి దేశంలో ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. ప్రస్తుతం మన దేశంలో సుశిక్షితులైన స్పోర్ట్స్ సైకాలజిస్టులు సరిపడ సంఖ్యలో అందుబాటులో లేరు. దాంతో మన దేశ క్రీడా సంఘాలు మానసిక ఫిట్‌నెస్‌పై సరైన శిక్షణ ఇవ్వగల యూఎస్, ఆస్ట్రేలియాకు చెందిన స్పోర్ట్స్ సైకాలజిస్టులను సంప్రదిస్తున్నాయి. కాబట్టి శిక్షణ పొందిన స్పోర్ట్స్ సైకాలజిస్టులకు సమీప భవిష్యత్‌లో డిమాండ్ పెరిగే అవకాశం ఉందని క్రీడారంగ నిపుణులు చెబుతున్నారు. స్పోర్ట్స్‌కు ప్రాధాన్యం ఇచ్చే కాలేజీలు సైతం ఇటీవల స్పోర్ట్స్ సైకాలజిస్టులను ప్రత్యేకంగా నియమించుకుంటున్నాయి.

వేతనాలు

నిపుణులైన స్పోర్ట్స్ సైకాలజిస్టులకు విదేశాల్లో 55 వేల డాలర్ల నుంచి 1.53 లక్షల డాలర్ల వరకు చెల్లిస్తున్నారు. మన దేశంలోనూ కొన్ని క్రీడా సంస్థలు వీరి సేవలకు నెలకు రూ.5 లక్షలకు పైనే చెల్లిస్తున్నారు.

కోర్సులు

అమెరికా, ఆస్ట్రేలియా, ఐరోపా వంటి దేశాల్లో స్పోర్ట్స్ సైకాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. మన దేశంలో మాత్రం ఇంకా పూర్తిస్థాయిలో కోర్సులు నిర్వహించడంలేదు. సైకాలజీలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన తరువాత స్పోర్ట్స్ సైకాలజీని అధ్యయనం చేయడానికి విదేశాలకు దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఆన్‌లైన్ స్టడీ విధానం అందుబాటులోకి వచ్చాక ఆ దూరం తగ్గిపోయింది. ప్రస్తుతం మన దేశంలో దాదాపు అన్ని యూనివర్సిటీలు ఎంఏ, ఎంఎస్సీ సైకాలజీ కోర్సులు అందిస్తున్నా.. స్పోర్ట్స్ సైకాలజీ కోర్సును మాత్రం తక్కువ యూనివర్సిటీలు అందిస్తున్నాయి.

ఇన్‌స్టిట్యూట్‌లు-కోర్సులు

- గురునానక్‌దేవ్ యూనివర్సిటీ(అమృత్‌సర్)–ఎంఏ/ఎంఎస్సీ స్పోర్ట్స్ సైకాలజీ, ఎంపీటీ స్పోర్ట్స్ సైకోథెరపీ.
- తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ(చెన్నై)–ఎంఎస్సీ/ ఎంఫిల్/ పీహెచ్‌డీ స్పోర్ట్స్ సైకాలజీ.
- రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ–ఎంఏ/ ఎంఎస్సీ స్పోర్ట్స్ సైకాలజీ .
- లక్ష్మీబాయి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(గ్వాలియర్)–ఎంఏ స్పోర్ట్స్ సైకాలజీ

సాక్షి భవిత
స్పర్ధయా వర్ధతే విద్య
బుధవారం 14-10-2020
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

కరోనా కాలం

రీ స్కిల్లింగ్ మార్గం!

కరోనా లక్షల సంఖ్యలో కొలువులు కొల్లగొట్టింది! ఏ రంగంలో చూసినా.. లే-ఆఫ్‌లు, లాకౌట్‌లే అధికం!మరోవైపు.. అన్‌లాక్ నేపథ్యంలో.. మళ్లీ గాడిన పడేందుకు సంస్థలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. దాంతో కంపెనీలు కొత్తగా నియామకాలు చేపట్టే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది! ప్రస్తుత కరోనా పరిస్థితుల్లో కొలువులు సొంతం చేసుకోవాలంటే.. రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ తప్పనిసరి అంటున్నారు నిపుణులు! ముఖ్యంగా లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ 'మాస్' జాబ్ క్రియేటర్స్‌గా నిలుస్తున్న.. మాన్యుఫ్యాక్చరింగ్, లాజిస్టిక్స్, కన్‌స్ట్రక్షన్, రిటైల్, ఈ-కామర్స్, ఎంఎస్ఎంఈ, ఐటీ రంగాల్లో.. రీస్కిల్లింగ్ అవసరం మరింత ఎక్కువ!! ఈ నేపథ్యంలో.. ఆయా రంగాల్లో రీ స్కిల్లింగ్ ఆవశ్యకత, అందుబాటులో ఉన్న మార్గాలపై విశ్లేషణ...

ప్రధాన రంగాల్లో పోస్ట్ కొవిడ్ కొలువులకు నైపుణ్యాలు కీలకం

రీస్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్‌పై దృష్టిపెట్టాలంటున్న నిపుణులు

'రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ అంటే.. నైపుణ్యాలకు నగిషీలు దిద్దుకోవడం, మరింత ఉన్నత నైపుణ్యాలు సొంతం చేసుకోవడం'. ఎంఎస్ఎంఈ రంగం మొదలు ఐటీ సెక్టార్ వరకూ.. రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ అవసరం ఎక్కువగా ఉంది. ఇప్పటికే ఆయా రంగాల్లో పని చేస్తూ... కరోనా మహమ్మారి కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన వారితోపాటు కొత్తగా ఉద్యోగాన్వేషణ సాగిస్తున్న వారు రీ-స్కిల్లింగ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఫలితంగా ఆయా రంగాల్లో కొలువులు సొంతం చేసుకోవడం సులభం అవుతుందని నిపుణుల అభిప్రాయం.

అంతటా డిజిటల్ స్కిల్స్

ప్రస్తుతం పరిస్థితుల్లో ఏ రంగంలో చూసినా.. ఆన్‌లైన్ ట్రెండ్ కనిపిస్తోంది. సంస్థలు సైతం ప్రొడక్ట్‌ల రూపకల్పన, తమ సేవలు, వాటిని వినియోగదారులకు చేర్చే విషయంలో డిజిటల్ బాట పడుతున్నాయి. ఫలితంగా డిజిటల్ స్కిల్స్‌కు ఎన్నడూ లేనంత ప్రాధాన్యం పెరిగింది. దాంతో అన్ని రంగాల్లోనూ ఉద్యోగాన్వేషకులకు ఏఐ, ఎంఎల్, రోబోటిక్స్, ఐఓటీ వంటి డిజిటల్ టెక్నాలజీస్‌ను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అలాగే కింది స్థాయి ఉద్యోగాల కోసం కమ్యూనికేషన్ స్కిల్స్, యాప్స్‌పై అవగాహన వంటివి తప్పనిసరి. ఉదాహరణకు ఈ-కామర్స్ రంగంలో.. క్షేత్ర స్థాయిలో డెలివరీ అసోసియేట్స్‌కు స్మార్ట్‌ఫోన్ వినియోగం, వాటిద్వారా ప్రొడక్ట్‌ను ఆర్డర్ చేసిన వినియోగదారుడికి అందించే విధంగా సంస్థ రూపొందించిన ప్రత్యేక యాప్‌ల వినియోగంపై అవగాహన ఉండాలి.

నిర్మాణ రంగం.. లక్షల మందికి ఉపాధి

మన దేశంలో మాస్ జాబ్ క్రియేటర్‌గా పేర్కొనే రంగం... నిర్మాణ రంగం. ఈ రంగంలో క్షేత్ర స్థాయిలో అసంఘటిత విభాగంలో నిర్మాణ కార్మికులు మొదలు ఉన్నత స్థాయిలో డిజైనర్స్, ఆర్కిటెక్ట్స్ వరకూ.. ఎన్నో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం ఈ రంగం ఇప్పటికే 51 మిలియన్ల మందికి అసంఘటిత, సంఘటిత విభాగాల్లో ఉపాధి కల్పిస్తోంది. వచ్చే ఏడాది చివరి నాటికి 60 మిలియన్ల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. వీటిని అందుకోవాలంటే.. ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త నైపుణ్యాలు సొంతం చేసుకోవాల్సిందే. సంప్రదాయ వృత్తిగా భావించే క్రాఫ్ట్‌మెన్ నుంచి ఆర్కిటెక్ట్స్ వరకు.. అందరూ దీనిపై దృష్టి పెట్టాలి. ఈ రంగంలో ఉద్యోగాలు దక్కించుకునేందుకు వీలుగా కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ వంటి సంస్థలు పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. మేస్త్రీలు, ప్లంబర్లు, బార్ బెండర్ వంటి కింది స్థాయి ఉద్యోగాలు మొదలు సివిల్ ఇంజనీర్ల వరకూ.. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహిస్తున్నాయి.

తయారీ రంగం.. ఉద్యోగ తరంగం

విస్తృత సంఖ్యలో ఉద్యోగాలు కల్పించే మరో రంగం.. మాన్యుఫ్యాక్చరింగ్(తయారీ). ఏటా 10 మిలియన్ల నుంచి 12 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఇది. కొవిడ్ కారణంగా ఈ రంగంలో ఉత్పత్తి 20 శాతం నుంచి 30 శాతానికి పడిపోయి.. ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. పలు అంచనాల ప్రకారం-ఉత్పత్తి రంగంలోని సంస్థలు పూర్తిస్థాయి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రయత్నాలు ప్రారంభించాయి. కాబట్టి ఈ రంగంలో కొత్తగా ఉపాధి అవకాశాలు సొంతం చేసుకోవాలంటే.. ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి నూతన నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన ఆత్మ నిర్భర్‌లో భాగంగా మానవ వనరులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం సంస్థలకు ప్రత్యేక అంశంగా నిలుస్తోంది. పలు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అలాగే నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పరిధిలోని శిక్షణ కేంద్రాల ద్వారా రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ ప్రోగ్రామ్ పేరుతో నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు.

ఎంఎస్ఎంఈ.. అవకాశాలు అనేకం

దేశంలో దాదాపు పది కోట్ల మందికి ఉపాధి కల్పిస్తూ.. ఉద్యోగావకాశాల పరంగా ముందంజలో నిలుస్తున్న మరో రంగం.. ఎంఎస్ఎంఈ(సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల). కొవిడ్ కారణంగా కోలుకోలేని విధంగా దెబ్బతిన్న రంగం కూడా ఇదే. ఇప్పుడిప్పుడే ఎంఎస్ఎంఈ రంగంలోని సంస్థలు తిరిగి కార్యకలాపాలవైపు అడుగులు వేస్తున్నాయి. దీంతో ఈ రంగంలో వచ్చే ఏడాది నాటికి కొత్తగా పది లక్షల నుంచి 20 లక్షల వరకు ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. ప్రస్తుతం ఈ రంగాన్ని వేధిస్తున్న సమస్య.. స్కిల్డ్ మ్యాన్ పవర్(నిపుణులైన మానవ వనరులు) కొరత. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగంలోని సంస్థలు ఆటోమేషన్‌వైపు అడుగులు వేస్తున్నాయి. దీనిద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పాదకత సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. కాబట్టి ఈ రంగంలో కొలువులు కోరుకునే వారు ఆటోమేషన్ నైపుణ్యాలపై పట్టు సాధించాల్సిన అవసరం నెలకొంది.

లాజిస్టిక్స్.. కానీ స్కిల్స్

ఆన్‌లైన్ కొనుగోళ్ల నేపథ్యంలో ఉద్యోగ కల్పనలో టాప్‌లో నిలుస్తున్న మరో రంగం.. లాజిస్టిక్స్. ప్రస్తుతం.. సంస్థలు తమ ఉత్పత్తులను వీలైనంత త్వరగా, సురక్షితంగా వినియోగదారులకు అందించే ప్రయత్నం చేస్తున్నాయి. అందుకు లాజిస్టిక్స్ రంగం అత్యంత కీలకంగా మారింది. ఈ ఏడాది చివరి నాటికి 40 మిలియన్ల మందికి ఈ రంగంలో ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ రంగంలో దిగువ స్థాయిలో ప్రొడక్ట్ ప్యాకింగ్, డ్రైవర్, డెలివరీ బాయ్ మొదలు.. పైస్థాయిలో ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్స్, సప్లయ్ చైన్ అనలిస్ట్‌లు, ఆపరేషన్స్ మేనేజర్ వరకూ.. వివిధ రకాల ఉద్యోగాలు దక్కించుకునే అవకాశం ఉంది. సంస్థలు సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్, వేర్‌హౌసింగ్, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌పోర్టేషన్, డెలివరీ నెట్‌వర్క్ వంటి విభాగాల్లో టెక్నాలజీ ఆధారిత కార్యకలాపాలు సాగిస్తున్నాయి. కాబట్టి ఆయా ఉద్యోగాల కోసం సంబంధిత నైపుణ్యాలు సొంతం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్‌తోపాటు ఐఐటీలు, ఐఐఎంలు, ఇతర టెక్నికల్,మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్స్‌లో లాజిస్టిక్స్ అండ్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి పలు కోర్సులు, శిక్షణ ప్రోగ్రామ్స్ అందుబాటులో ఉన్నాయి.

రిటైల్ అండ్ ఈ-కామర్స్

మాస్ జాబ్ క్రియేషన్స్ పరంగా ముఖ్యమైన రంగం.. రిటైల్ అండ్ ఈ-కామర్స్. ప్రస్తుత కోవిడ్ పరిస్థితుల్లో ఇంటి దగ్గరకే అన్ని రకాల సేవలు పొందడానికి ఎక్కువ మంది ప్రాధాన్యం ఇస్తున్నారు. రిటైల్ సెక్టార్‌లో నిత్యావసరాల కొనుగోళ్ల పరంగా డోర్ డెలివరీ కార్యకలాపాలు పెరిగాయి. మరోవైపు అన్‌లాక్ నేపథ్యంలో..రిటైల్, ఈ-కామర్స్ రంగాల్లోని సంస్థలు కార్యకలాపాల వేగం పెంచాయి. దీనికి అనుగుణంగా నూతన నియామకాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో సంఘటిత, అసంఘటిత విభాగాల్లో దాదాపు పది లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని అంచనా. ముఖ్యంగా సేల్స్, మర్చండైజింగ్, స్టోర్ మేనేజ్‌మెంట్, సెంట్రల్ మేనేజ్‌మెంట్, ప్రొక్యూర్‌మెంట్ వంటి విభాగాల్లో నిపుణులైన మానవ వనరుల అవసరం నెలకొంది. ఎంట్రీ లెవల్‌లో.. కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఫ్లోర్ మేనేజర్ వంటి ఉద్యోగాలు లభిస్తున్నాయి. మిడిల్ లెవల్‌లో.. స్టోర్ మేనేజర్, వేర్‌హౌస్ మేనేజర్, వేర్‌హౌస్ కో ఆర్డినేటర్, లాజిస్టిక్స్ మేనేజర్ వంటి కొలువులు దక్కించుకోవచ్చు. వీటికి సంబంధించి రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఎన్ఎస్‌డీసీ సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు అందుబాటులోకి వచ్చాయి.

ఐటీ.. రీస్కిల్లింగ్ ఉంటేనే

ఐటీ రంగంలో దేశంలో రానున్న సంవత్సర కాలంలో మూడు లక్షల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని అంచనా. ఈ రంగంలో కాల్ సెంటర్ నుంచి కోర్ ప్రోగ్రామింగ్ వరకూ.. ఏ ఉద్యోగం కావాలన్నా.. కొత్త నైపుణ్యాలు సొంతం చేసుకోవాల్సిందే! ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డేటాఅనలిటిక్స్ వంటి నూతన నైపుణ్యాలు మెరుగుపరచుకోవడం ద్వారా రానున్న రోజుల్లో కొత్త కొలువులు అందిపుచ్చుకోవచ్చు. వీటికి సంబంధించి ఇప్పుడు పలు ఐటీ దిగ్గజ సంస్థలతోపాటు మూక్స్ ద్వారా సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్ సైతం అందుబాటులోకి వచ్చాయి.

రీ-స్కిల్లింగ్.. ముఖ్యాంశాలు

- ప్రస్తుత పరిస్థితుల్లో పోస్ట్ కొవిడ్ కాలంలో ఉద్యోగాలు అందుకోవాలంటే.. డిజిటల్ టెక్నాలజీస్‌లో నైపుణ్యం ఎంతో ప్రధానం.
- ఐటీ, ఐటీఈఎస్, బీఎఫ్ఎస్ఐ, ఈ-కామర్స్‌లో ప్రాధాన్యం సంతరించుకుంటున్న రోబోటిక్స్, డేటాఅనలిటిక్స్, ఐఓటీ, మెషీన్ లెర్నింగ్, బ్లాక్‌చైన్ టెక్నాలజీపై అవగాహన అవసరం.
- ఎంఎస్ఎంఈ, ఉత్పత్తి రంగాల్లోనూ ఆటోమేషన్ స్కిల్స్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది.
- కింది స్థాయి ఉద్యోగాల పరంగా ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, మైక్రోసాఫ్ట్ ఆఫీస్ టూల్స్‌పై అవగాహన తప్పనిసరి
- ఉత్పత్తి రంగంలో అసంఘటిత విభాగంలోనూ నూతన నైపుణ్యాలకు డిమాండ్.

పీఎంకేవీవై.. ప్రత్యేక సాధనం

- అన్ని రంగాల్లోనూ కింది స్థాయి ఉద్యోగాలకు అవసరమైన స్కిల్స్‌తోపాటు వృత్తి ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు అందించే దిశగా అందుబాటులోకి వచ్చిన ప్రత్యేక పథకం.. పీఎంకేవీవై(ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన). దీనిద్వారా ఎంఎస్‌డీఈ, ఎన్ఎస్‌డీసీ, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో పలు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనొచ్చు. పదో తరగతి నుంచి బ్యాచిలర్ డిగ్రీ వరకూ.. ప్రతి ఒక్కరికీ వారి అర్హతలు, కోరుకుంటున్న కొలువులకు సరితూగే శిక్షణ ఇక్కడ పొందొచ్చు.
- వీటితోపాటు ఆయా రంగాల్లో అవసరమైన స్కిల్ డెవలప్‌మెంట్‌కు వీలుగా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్స్, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్, సెట్విన్, నిమ్స్‌మే వంటి సంస్థల ఆధ్వర్యంలో పలు షార్ట్‌టర్మ్, లాంగ్ టర్మ్ శిక్షణ కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయి.

శిక్షణ ఇచ్చే ఇన్‌స్టిట్యూట్స్

- రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ కోసం అసంఘటిత రంగంలోని కార్మికులు మొదలు బహుళ జాతి సంస్థల్లో కోర్ జాబ్స్ సొంతం చేసుకునే వరకు..ప్రస్తుతం అనేక శిక్షణ ప్రోగ్రామ్‌లను పలు ఇన్‌స్టిట్యూట్‌లు అందిస్తున్నాయి.
- మూక్ ప్రొవైడర్స్ ఆధ్వర్యంలో ఐటీ సర్టిఫికేషన్ కోర్సులు పూర్తి చేసుకోవచ్చు.
- నిమ్స్‌మే, ఎన్ఎస్‌డీసీ, సెట్విన్ వంటి సంస్థల ద్వారా ఎంఎస్ఎంఈ రంగానికి అవసరమైన నైపుణ్య శిక్షణ పొందొచ్చు.
- ఎన్ఎస్‌డీసీ.. సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ పేరుతో ఒక్కో విభాగానికి సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కోర్సులు అందిస్తోంది.
- అటల్ ఇన్నోవేషన్ మిషన్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ద్వారా ఆటోమేషన్ అంశాల్లో శిక్షణ పొందొచ్చు.

డబ్ల్యూడీసీడబ్ల్యూ, హైదరాబాద్‌లో వివిధ ఖాళీలు

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన హైదరాబాద్‌లోని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ విభాగం(డబ్ల్యూడీసీడబ్ల్యూ)... పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 47
» **పోస్టుల వివరాలు:** ఎస్ఏఏ మేనేజర్-08, సోషల్ వర్కర్-07, నర్స్/ఏఎన్ఎం-06, ఆయా 23, చౌకీదార్-01,అకౌంటెంట్-01,డేటా ఎంట్రీ ఆపరేటర్-01.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 26.10.2020
» **వెబ్‌సైట్:** **http://wdcw.tg.nic.in**

ఎన్ఆర్‌టీఐలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు

భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన గుజరాత్‌లోని నేషనల్ రైల్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇన్‌స్టిట్యూట్(ఎన్ఆర్‌టీఐ)..ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 39
» **పోస్టుల వివరాలు:** అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిప్యూటీ ఫైనాన్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్‌లైబ్రేరియన్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, ఎంబీఏ/సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఐసీఏ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.11.2020
» **వెబ్‌సైట్:** **https://www.nrti.edu.in**

సీపీఆర్‌ఐలో ఇంజనీరింగ్ ఆఫీసర్

భారత ప్రభుత్వ విద్యుత్ శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీపీఆర్‌ఐ)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 11
» **పోస్టుల వివరాలు:** ఇంజనీరింగ్ ఆఫీసర్
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, 2019/2020 వాలిడ్ గేట్ ఉత్తీర్ణత ఉండాలి.
» **వయసు:** 30 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** 2019/2020 వాలిడ్ గేట్ స్కోర్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 06.11.2020
» **వెబ్‌సైట్:** **https://www.cpri.in**

సీపీఎల్‌లో జూనియర్ ఓవర్‌మెన్ పోస్టులు

కోల్ ఇండియా లిమిటెడ్ సబ్సిడరీ సంస్థ అయిన సెంట్రల్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్(సీపీఎల్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 75
» **పోస్టుల వివరాలు:** జూనియర్ ఓవర్‌మెన్
» **అర్హత:** వాలిడ్ ఓవర్‌మెన్స్ సర్టిఫికెట్ ఉండాలి.
» **వయసు:** 18-30 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.11.2020
» **వెబ్‌సైట్:** **www.centralcoalfields.in**

సీఆర్ఆర్‌ఐలో ప్రాజెక్ట్ స్టాఫ్

న్యూఢిల్లీలోని సీఎస్ఐఆర్-సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీఆర్ఆర్‌ఐ)..తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్-01, ప్రాజెక్ట్ అసోసియేట్-08.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా (ఇంజనీరింగ్), బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, టెక్నికల్ నాలెడ్జ్, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** **rajan1966.crri@nic.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 15.10.2020
» **వెబ్‌సైట్:** **https://www.crridom.gov.in**

బెల్, చెన్నైలో ఇంజనీర్/ఆఫీసర్ పోస్టులు

భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన చెన్నైలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్)...ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 23
» **పోస్టుల వివరాలు:** ట్రెయినీ ఇంజనీర్-11, ట్రెయినీ ఆఫీసర్-02, ప్రాజెక్ట్ ఇంజనీర్-09, ప్రాజెక్ట్ ఆఫీసర్-01.
» **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఫైనాన్స్, కంప్యూటర్ సైన్స్,సివిల్, హ్యూమన్ రిసోర్సెస్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/బీఎస్సీ ఇంజనీరింగ్, ఎంబీఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, గత అనుభవం, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 30.10.2020
» **వెబ్‌సైట్:** **https://www.belindia.in**

యూపీఎస్సీ-44 ఉద్యోగాలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ)... భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖల విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 44
» **పోస్టుల వివరాలు:** ఫోర్‌మెన్-05, సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్-06,స్పెషలిస్ట్ గ్రేడ్ -3 అసిస్టెంట్ ప్రొఫెసర్-33.
» **విభాగాలు:** ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెటలర్జీ, కార్డియో వాస్కులర్ అండ్ థొరాసిక్ సర్జరీ, రేడియో డయాగ్నసిస్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, ఎంబీబీఎస్, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరి తేది:** 29.10.2020
» **వెబ్‌సైట్:** **https://www.upsc.gov.in**

ఎన్ఎస్ఎఫ్‌యూలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు

గాంధీనగర్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం ది నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ(ఎన్ఎస్ఎఫ్‌యూ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 13
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, రీసెర్చ్ అసోసియేట్, ల్యాబొరేటరీ అసిస్టెంట్.
» **విభాగాలు:** సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ అకౌంటింగ్, డేటా అనలిటిక్స్ అండ్ రీసెర్చ్ మెథడాలజీ, డిజిటల్ ఫోరెన్సిక్స్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, సీఏ ఉత్తీర్ణత, నెట్/స్లెట్/సెట్ అర్హత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 28.10.2020
» **వెబ్‌సైట్:** **https://www.gfsu.edu.in**

డీఎంహెచ్‌వో, పశ్చిమ గోదావరిలో 156 పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన పశ్చిమ గోదావరి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కార్యాలయం(డీఎంహెచ్‌వో)...ఒప్పంద/ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 156
» **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్, స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్, ల్యాబ్‌టెక్నీషియన్, ఫిజియోథెరపిస్ట్, సోషల్ వర్కర్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, డిప్లొమా, జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్, బ్యాచిలర్స్, మాస్టర్స్ డిగ్రీ , ఎంఎస్‌డబ్ల్యూ/ఎంఏ, ఎంబీబీఎస్, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 16.10.2020
» **వెబ్‌సైట్:** **www.westgodavari.org**

ఎస్‌సీఆర్‌ఐలో ఎస్ఆర్ఎఫ్, జేఆర్ఎఫ్

భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన చెన్నైలోని సిద్ధా సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎస్‌సీఆర్‌ఐ)... ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
» **పోస్టుల వివరాలు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో(ఎస్ఆర్ఎఫ్), జూనియర్ రీసెర్చ్ ఫెలో(జేఆర్ఎఫ్), రీసెర్చ్ అసోసియేట్.
» **విభాగాలు:** బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, ఫార్మకాలజీ, సిద్ధా.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, సెట్/నెట్/గేట్ అర్హత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** **crisiddha@gmail.com**
» **దరఖాస్తులకు చివరి తేది:** 26.10.2020
» **వెబ్‌సైట్:** **https://crisiddha.tn.nic.in**

కర్నూలు జిల్లాలో 139 అర్బన్ ఆశా పోస్టులు

నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌యూఎం) కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన కర్నూలు జిల్లా డీఎంహెచ్‌వో...వివిధ మున్సిపల్ కార్పొరేషన్లలో అర్బన్ ఆశాగా పనిచేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 139
» **పోస్టుల వివరాలు:** అర్బన్ ఆశా పోస్టులు
» **అర్హత:** పదో తరగతి ఉత్తీర్ణత, సంబంధిత స్లమ్/వార్డ్‌లో నివసిస్తూ ఉండాలి.
» **వయసు:** 25-45 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** విద్యార్హత మార్కులు, అనుభవం, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 13.10.2020
» **వెబ్‌సైట్:** **https://kurnool.ap.gov.in**

కరెంట్ అఫైర్స్ (TM & EM) ప్రాక్టీస్ టెస్టులు
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

సాక్షి **భవిత**

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

గురువారం
15-10-2020

ఉద్యోగాలు

ఇండియన్ ఆర్మీ జేఏజీ ఎంట్రీ స్కీమ్

ఇండియన్ ఆర్మీ... జడ్జి అడ్వకేట్ జనరల్ బ్రాంచ్ (26వ కోర్సు–ఏప్రిల్ 2021)లో.. షార్ట్ సర్వీస్ కమిషన్‌లో ఆఫీసర్లుగా చేరేందుకు అవివాహిత పురుషులు, మహిళల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- » జడ్జి అడ్వకేట్ జనరల్ బ్రాంచ్‌లో ఎస్ఎస్‌సీ ఆఫీసర్లు.
- » **మొత్తం ఖాళీల సంఖ్య:** 08(పురుషులు–05, మహిళలు –03)
- » **అర్హత:** కనీసం 55 శాతం మార్కులతో ఎల్ఎల్‌బీ ఉత్తీర్ణతతోపాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు ఉండాలి.
- » **వయసు:** 01.01.2021 నాటికి 21–27 ఏళ్ల మధ్య ఉండాలి.
- » **ఎంపిక:** ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 11.11.2020
- » **వెబ్‌సైట్:** http://joinindianarmy.nic.in/

డబ్ల్యూడీసీడబ్ల్యూ, పశ్చిమ గోదావరిలో 183 ఖాళీలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన పశ్చిమ గోదావరి జిల్లా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ (డబ్ల్యూడీసీడబ్ల్యూ)... పోస్టుల భర్తీకి అర్హులైన వివాహిత మహిళల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 183
- » **పోస్టుల వివరాలు:** అంగన్ వాడీ వర్కర్, మినీ అంగన్ వాడీ వర్కర్, అంగన్ వాడీ హెల్పర్.
- » **అర్హత:** పదో తరగతి ఉత్తీర్ణత, స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలి.
- » **వయసు:** 01.07.2020 నాటికి 21–35 ఏళ్ల మధ్య ఉండాలి.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 20.10.2020
- » **వెబ్‌సైట్:** http://www.westgodavari.org

ఐఐఎస్సీ, బెంగళూరులో అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ పోస్టులు

బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐఎస్సీ)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **పోస్టుల వివరాలు:** అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్
- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 85
- » **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, కంప్యూటర్ అప్లికేషన్ నాలెడ్జ్ ఉండాలి.
- » **వయసు:** 07.11.2020 నాటికి 26 ఏళ్లు మించకూడదు.
- » **ఎంపిక విధానం:** రిటన్ అప్టిట్యూడ్ టెస్ట్, అకడమిక్ ప్రతిభ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 07.11.2020
- » **వెబ్‌సైట్:** https://www.iisc.ac.in/

ఎంజీసీయూబీలో నాన్ టీచింగ్ పోస్టులు

బీహార్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం మహాత్మాగాంధీ సెంట్రల్ యూనివర్సిటీ (ఎంజీసీయూ).. నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 23
- » **పోస్టుల వివరాలు:** పబ్లిక్ రిలేషన్‌ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్, స్టాటిస్టికల్ అసిస్టెంట్, అప్పర్ డివిజన్ క్లర్క్, లోయర్ డివిజన్ క్లర్క్, డ్రైవర్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్.
- » **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి/ఐటీఐ, ఇంటర్మీడియెట్, సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 02.11.2020
- » **దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరి తేది:** 12.11.2020
- » **వెబ్‌సైట్:** http://mgcub.ac.in/

ఐసర్, పుణెలో వివిధ ఖాళీలు

భారత ప్రభుత్వ టెక్నాలజీ విభాగానికి చెందిన పుణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐసర్)... తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
- » **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ ఇంచార్జ్, వెటర్నరీ సైంటిస్ట్, టెక్నికల్‌ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్.
- » **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ /బీఫార్మసీ/ డీఎంఎల్‌టీ/తత్సమాన, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఈమెయిల్:** bio_app@iiserpune.ac.in
- » **దరఖాస్తు విధానం:** 26.10.2020
- » **వెబ్‌సైట్:** http://www.iiserpune.ac.in/

ఐఐటీ ఢిల్లీలో ప్రాజెక్ట్ స్టాఫ్

న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఢిల్లీ (ఐఐటీడీ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- » **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్– 01, సీనియర్ ప్రాజెక్ట్ సైంటిస్ట్–02, ప్రాజెక్ట్ అసిస్టెంట్–01, ప్రాజెక్ట్ అటెండెంట్–01.
- » **అర్హత:** పోస్టును అనుసరించి ఐటీఐ, ఇంటర్మీడియెట్, బీఈ/బీటెక్, ఎంఈ / ఎంటెక్/ఎండిజైన్/తత్సమాన ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** షార్ట్ లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఈమెయిల్:** hcrf@admin.iitd.ac.in
- » **దరఖాస్తులకు చివరి తేది:** 24.10.2020
- » **వెబ్‌సైట్:** https://home.iitd.ac.in/

ప్రవేశాలు

నిమ్స్‌లో బీఎస్సీ నర్సింగ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(నిమ్స్)..2020 విద్యాసంవత్సరానికి బీఎస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- » **కోర్సు:** బీఎస్సీ నర్సింగ్. » **వ్యవధి** : నాలుగేళ్లు.
- » **మొత్తం సీట్ల సంఖ్య:** 100
- » **అర్హత:** సంబంధిత సబ్జెక్టులతో ఇంటర్మీడియెట్/ఒకేషనల్ నర్సింగ్ ఉత్తీర్ణత ఉండాలి.
- » **వయసు:** 31.12.2020 నాటికి 17–25 ఏళ్ల మధ్య ఉండాలి.
- » **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 23.10.2020
- » **దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరి తేది:** 27.10.2020
- » **వెబ్‌సైట్:** https://nims.edu.in/

ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ.. అగ్రిసెట్-2020

గుంటూరులోని ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ.. 2020–21 విద్యా సంవత్సరానికి బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- » **పరీక్ష:** అగ్రిసెట్–2020
- » **కోర్సు:** బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్ డిగ్రీ ప్రోగ్రామ్
- » **కోర్సు కాల వ్యవధి:** నాలుగేళ్లు
- » **అర్హత:** అగ్రికల్చర్, సీడ్ టెక్నాలజీ అండ్ ఆర్గానిక్ ఫార్మింగ్‌లో డిప్లొమా ఉత్తీర్ణత ఉండాలి.
- » **ఎంపిక విధానం:** అగ్రిసెట్‌లో ర్యాంకు ఆధారంగా ప్రవేశం లభిస్తుంది.
- » **అగ్రిసెట్ పరీక్ష తేది:** 12.11.2020
- » **వెబ్‌సైట్:** https://angrau.ac.in/angrau/

ఆర్ఆర్‌బీ–2020 ప్రత్యేకం

✦ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ పరీక్షల సిలబస్ ✦ స్టడీ మెటీరియల్ ✦ మోడల్ పేపర్స్ ✦ ప్రీవియస్ పేపర్స్ ✦ జనరల్ నాలెడ్జ్ ఆన్‌లైన్ టెస్టులు ✦ కరెంట్ అఫైర్స్ ✦ గైడెన్స్ మొదలైనవి.

విద్య, ఉద్యోగ సమాచారం కోసం

WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

నోటిఫికేషన్

విదేశాల్లో చదువు

స్వదేశంలో ప్రాక్టీస్!

విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించి.. స్వదేశంలో మెడికల్ ప్రాక్టీస్ ప్రారంభించాలనుకుంటున్న భారతీయ/భారత సంతతి విద్యార్థుల కోసం ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్(ఎఫ్ఎంజీఈ) నోటిఫికేషన్ విడుదలైంది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ (ఎన్‌బీఈ) ఏటా రెండుసార్లు(జూన్/ డిసెంబర్‌ల్లో) ఎఫ్ఎంజీఈ స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహిస్తుంది. ఎఫ్ఎంజీఈ-2020 డిసెంబర్ సెషన్‌కు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో.. దరఖాస్తుకు అర్హతలు, పరీక్ష విధానం, సిలబస్, ప్రిపరేషన్ పై సమగ్ర సమాచారం...

- ఎఫ్ఎంజీఈ 2020 డిసెంబర్ సెషన్‌కు నోటిఫికేషన్ విడుదల
- ఈ పరీక్షలో ఉత్తీర్ణులైతేనే స్వదేశంలో డాక్టర్‌గా ప్రాక్టీస్‌కు అవకాశం
- దరఖాస్తులకు చివరి తేది: 28.10.2020

ఎఫ్ఎంజీఈ స్క్రీనింగ్ టెస్ట్

ప్రపంచ వ్యాప్తంగా వైద్య వృత్తికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. అందుకే మెడికల్ కోర్సుల్లో చేరాలన్నది దేశంలోని లక్షల మంది కల. కాని మెడికల్ కాలేజీల్లో పరిమిత సీట్లు, అపరిమిత పోటీ కారణంగా విదేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఆ విధంగా విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన అభ్యర్థులు స్వదేశంలోనే తమ వృత్తిని కొనసాగించాలని కోరుకుంటారు. ఇలాంటి వారికి నేరుగా భారత్‌లో మెడికల్ ప్రాక్టీస్ ప్రారంభించేందుకు అనుమతి ఉండదు. వీరు ముందుగా భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించే ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్(ఎఫ్ఎంజీఈ)లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఈ పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ)లో శాశ్వత సభ్యత్వం లభిస్తుంది.

అర్హతలు

- ఎఫ్ఎంజీఈ స్క్రీనింగ్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు.. భారతీయులు లేదా విదేశాల్లో స్థిరపడిన భారత సంతతికి చెందిన వారై ఉండాలి.
- 30.11.2020నాటికి విదేశాల్లో ఎంబీబీఎస్ లేదా తత్సమాన విద్యలో ఉత్తీర్ణత సాధించిన వారు ఎఫ్ఎంజీఈ–2020 డిసెంబర్ స్క్రీనింగ్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.
- కెనడా/న్యూజిలాండ్/యూకే/యూఎస్/ఆస్ట్రేలియాల్లో అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి.. ఆయా దేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మెడికల్ కోర్సు ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించాల్సిన అవసరం లేదు. వారు నేరుగా ఎంసీఐ/ఎస్ఎంసీలో సభ్యత్వాన్ని నమోదు చేసుకునే వెసులుబాటు ఉంది.
- పాకిస్తాన్‌లో మెడిసిన్ పాసైన వారు మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ నుంచి సెక్యూరిటీ క్లియరెన్స్ తెచ్చుకోవాల్సి ఉంటుంది.

పరీక్షా విధానం

- కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించే ఈ పరీక్ష.. రెండు పార్ట్ (పార్ట్–1, పార్ట్–2)లుగా 300 మార్కులకు ఇంగ్లిష్‌లో మాత్రమే ఉంటుంది. ప్రతి పార్ట్ 150 ప్రశ్నలు –150 మార్కులకు జరుగుతుంది.
- ఈ పరీక్షలో అర్హత సాధించాలంటే.. మొత్తం 300 మార్కులకుగాను కనీసం 150 మార్కులు సాధించాల్సి ఉంటుంది. నెగెటివ్ మార్కులు ఉండవు. ఒక్కో సెక్షన్‌కు రెండున్నర గంటల సమయం కేటాయిస్తారు.

సిలబస్, మార్కులు

- ప్రీ అండ్ పారా క్లినికల్ సబ్జెక్ట్‌లకు సంబంధించి 100 మార్కులకు ప్రశ్నలు అడుగుతారు. ఇందులో అనాటమీ–17, ఫిజియాలజీ–17, బయో కెమిస్ట్రీ–17, పాథాలజీ–13, మైక్రోబయాలజీ–13, ఫార్మకాలజీ–13, ఫోరెన్సిక్, మెడిసిన్–10 మార్కులకు ప్రశ్నలు ఎదురవుతాయి.
- క్లినికల్ సబ్జెక్టులకు సంబంధించి మొత్తం 200 మార్కులకు పరీక్ష ఉంటుంది. అవి..
- మెడిసిన్ అలైడ్ సబ్జెక్స్‌లో.. మెడిసిన్–33, సైకియాట్రీ–5, డెర్మటాలజీ–5, రెడియోథెరపి–5 మార్కులకు ఉంటాయి.
- జనరల్ సర్జరీ అలైడ్ సబ్జెక్స్‌లో.. జనరల్ సర్జరీ–32, అనెస్థీషియాలజీ–5, ఆర్థోపెడిక్స్–5, రేడియో డయాగ్నోసిస్–5, పెడియా ట్రిక్స్–15, ఆప్తమాలజీ–15, ఓటోలారింగాలజీ–15, ఆబ్స్టెట్రిక్స్, గైనకాలజీ–30, కమ్యూనిటీ మెడిసిన్–30 మార్కులకు ప్రశ్నలు అడుగుతారు.

ప్రిపరేషన్ ఇలా

- పార్ట్–ఎ,బిలలో క్లినికల్–నాన్ క్లినికల్ మేళవింపుగా ప్రాక్టికల్ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలుంటాయి. దీంట్లో అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, ఫార్మకాల జీ, పాథాలజీ, మైక్రో బయాలజీ సబ్జెక్టుల బేసిక్స్ మీద పట్టు సాధిస్తే.. మిగతా సబ్జెక్టులకు ప్రిపేర్‌కావడం తేలిక అవుతుంది. అలాగే మెడిసిన్, సర్జరీ, గైనకాలజీ తదితర సబ్జెక్టులు స్కోరింగ్‌కు ప్రధానం.
- ఏ పరీక్ష అయినా ప్రణాళిక ప్రకారం చదవడం ముఖ్యం. పరీక్ష విధానాన్ని, సిలబస్‌ను అవగాహన చేసుకొని.. దాని ప్రకారం ప్రిపరేషన్ కొనసాగించాలి. రోజూ ఒకే సబ్జెక్ట్‌పై కాకుండా ప్రతి సబ్జెక్ట్‌కు కొంత సమయం చొప్పున కేటాయించుకుంటూ ప్రిపేరవ్వాలి. ప్రిపరేషన్ ఎంత ముఖ్యమైందో ఆరోగ్యంపై కూడా అంతే శ్రద్ధ వహించాలి.

పరీక్షా కేంద్రాలు

తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నంలలో పరీక్ష కేంద్రాలు ఉన్నాయి.

పరీక్ష ఫీజు

ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అన్ని కేటగిరిల అభ్యర్థులు రూ.6940 పరీక్ష ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో పరీక్ష ఫీజు రూ.5500. కాగా జీఎస్టీ రూ.990గా ఉంది. ఆన్‌లైన్,నెట్‌బ్యాంకింగ్, డెబిట్/క్రెడిట్ కార్డు ద్వారా కూడా చెల్లించవచ్చు.

ముఖ్యమైన సమాచారం

- దరఖాస్తు విధానం : ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేదీ : 28.10.2020
- ఎడిట్ ఆప్షన్ : 31 అక్టోబర్ 2020 నుంచి 02 నవంబర్ 2020
- అడ్మిట్ కార్డ్‌ల జారీ : 27.11.2020
- పరీక్షా తేదీ : 04.12.2020
- ఫలితాల వెల్లడి : 20.12.2020
- ఈ మెయిల్ : helpdesknbeexam@gmail.com
- వెబ్‌సైట్ : www.nbe.edu.in

ప్రిపరేషన్‌కు సై అంటేనే

- ఉద్యోగార్థులకు సానుకూల దృక్పథం అవసరం
- దీర్ఘకాలిక ప్రిపరేషన్‌తోనే విజయావకాశాలు అంటున్న నిపుణులు

తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు, విద్యార్థులకు తీవ్ర నిరాశను మిగిల్చిన సంవత్సరం 2020. ఏటా విడుదలయ్యే నోటిఫికేషన్లు, నియామకాలు కోవిడ్–19 కారణంగా చాలా వరకూ నిలిచిపోయాయి. ఎస్ఎస్‌సీ, యూపీఎస్సీ, బ్యాంక్స్, స్టేట్ పబ్లిక్ సర్వీసులు, రైల్వేలకు సంబంధించి అనేక పరీక్షలు వాయిదా పడటం లేదా నోటిఫికేషన్ విడుదల కాకపోవడం తెలిసిందే!! ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు వస్తాయని సీరియస్‌గా ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఇది ఆందోళనకు గురి చేసింది! ఎంతటి సంక్షోభమైనా.. కాలంతోపాటే సమసిపోతుందని.. మళ్లీ మంచి రోజులు వస్తాయనే సానుకూల ధోరణితో నిరుద్యోగులు ముందుకు సాగాలంటున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో.. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్, రైల్వేలు సహా వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగార్థులకు నిపుణుల సలహాలు..

నిరాశను వదిలితే విజయం

బ్యాంకింగ్, రైల్వేల్లో ఏటా క్రమం తప్పకుండా నోటిఫికేషన్లు వస్తుంటాయి. దీంతోపాటు తెలుగు రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు సైతం వివిధ నోటిఫికేషన్లు విడుదల చేస్తుంటాయి. కోవిడ్–10 మహమ్మారి కారణంగా నోటిఫికేషన్‌లు విడుదల కాలేదు. గతంలో విడుదలైన పరీక్షల నిర్వహణ నిలిచిపోయింది. దాంతో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న చాలా మంది అభ్యర్థులు నిరాశతో ప్రిపరేషన్ ఆపేసి సొంతూళ్లకు వెళ్లిపోయారు. పరీక్షలు ఒకటికి రెండుసార్లు వాయిదా పడటంతో మరింతగా డీలాపడిపోయారు. 2020లో కొత్త నోటిఫికేషన్లు వస్తాయన్న ఆశతో ప్రిపరేషన్ ప్రారంభించిన అభ్యర్థులు.. అసలు నోటిఫికేషన్లు వస్తాయా అనే ఆందోళనకు గురవుతున్నారు. ఆలస్యంగానైనా ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉందని.. నిరుద్యోగులు ఆశావాదంతో దీర్ఘకాలిక ప్రిపరేషన్ సాగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

నిత్యం సన్నద్ధతతోనే విజయం

- వాస్తవానికి ఇప్పటి తరం ఇంతటి సంక్షోభాన్ని ఎన్నడూ చూసి ఉండదు. ఈ ఏడాది మార్చి నుంచే ప్రపంచమంతా 'లాక్‌డౌన్'లోకి వెళ్లిపోయింది. భారత్‌లోనూ అదే పరిస్థితి. ఆర్థిక పరిస్థితులు అతలాకుతలమైపోయాయి. ఉత్పత్తి లేక పరిశ్రమలు మూతపడ్డాయి. అనేక రంగాలు కుదేలయ్యాయి. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. ఇలాంటి పరిస్థితుల్లో జాబ్ నోటిఫికేషన్లు వచ్చే అవకాశం లేదని.. ఉద్యోగాల భర్తీ అంత తేలిక కాదని కొంతమంది వాదన. మరికొందరు మాత్రం త్వరలోనే పూర్వ పరిస్థితి నెలకొంటుందని.. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల నోటిఫికేషన్‌లు వెలువడుతాయని పేర్కొంటున్నారు. వాయిదా పడిన రైల్వే, ఎస్ఎస్‌సీ పరీక్షలు త్వరలోనే నిర్వహించే అవకాశం ఉంది. అలాగే బ్యాంకింగ్, విద్య, వైద్యం, రెవెన్యూ, పోలీస్ విభాగాల్లో నియామకాలు చేపట్టే అవకాశం మెండుగా ఉందంటున్నారు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి.. గ్రామ సచివాలయ నియామక పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది ఈ పరీక్షలకు హాజరయ్యారు. మొదటి నుంచి పట్టుదలతో చదివిన వారు ఈ పరీక్షలు బాగా రాశారు. అంటే... ఎలాంటి పరిస్థితులు ఎదురైనా పోటీ పరీక్షలకు నిరంతరం సిద్ధమయ్యే వారికే విజయావకాశాలు ఉంటాయని చెప్పొచ్చు.

రైల్వేలో కొలువులు

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని భారతీయ రైల్వే రెండేళ్ల తర్వాత భారీస్థాయిలో ఉద్యోగాల భర్తీకి ఏర్పాట్లు చేస్తోంది. రెండేళ్ల క్రితం నోటిఫికేషన్ ఇచ్చి వివిధ కారణాలతో పరీక్షలు వాయిదా పడిన నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీ(ఎన్‌టీపీసీ) పోస్టుల భర్తీని డిసెంబర్ నుంచి చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకొని.. పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకున్న వారు లక్షల మంది ఉన్నారు. ఇలాంటి వారు మరోరెండు నెలల్లో పరీక్షలు ఉన్నందున సీరియస్ ప్రిపరేషన్ ప్రారంభించడం మేలు చేస్తుంది. అలాగే స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) సైతం గతంలో వెలువడిన నోటిఫికేషన్‌లకు పరీక్షల నిర్వహణతోపాటు రివైజ్డ్ ఎగ్జామ్ క్యాలెండర్ ప్రకటించి.. పోస్టుల భర్తీకి సన్నద్ధమవుతోంది.

వైద్య రంగంలో నియామకాలు

కోవిడ్–19 ప్రభావం అత్యధికంగా వైద్య రంగంపై పడింది. పెరుగుతున్న రోగుల సంఖ్యకు సమర్థంగా సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది నియామకాలు చేపట్టారు. అయినప్పటికీ సిబ్బంది సరిపోకపోవడంతో మరోసారి నియామక ప్రక్రియకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో సూపర్ స్పెషాలిటీ వైద్యుల మొదలు నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్స్ వరకూ.. నియామకాలకు నోటిఫికేషన్స్ విడుదలవుతున్నాయి.

పోలీస్ విభాగం

తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో నిరంతరం పోస్టుల భర్తీ చేసే విభాగం.. పోలీసు శాఖ. ఈ విభాగంలో ఇప్పటికే వందలాది ఖాళీలు ఉన్నట్టు తెలుస్తోంది. కాబట్టి ఆయా రాష్ట్రాల్లో కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ వరకూ... పోస్టుల నియామకాలు చేపట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులకు వారాంత సెలవుల ప్రకటనతో అదనపు సిబ్బంది అవసరం ఏర్పడింది. దాంతో ఇక్కడ భవిష్యత్‌లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఉపాధ్యాయ పోస్టులు

ఇటీవల కేంద్రం నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చింది. విద్యార్థులకు విద్యతోపాటు స్కిల్‌బేస్డ్ కోర్సులకు ప్రాధాన్యం ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టడంతోపాటు.. కేజీ నుంచి పీజీ వరకూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ఇలాంటి పరిస్థితిలో విద్యారంగంలో నియామకాలకు రాబోయే రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం లేకపోలేదు. ఇటీవలే ఏపీలో స్పెషల్ టీచర్ల నియామకాలు పూర్తి చేశారు. తెలంగాణలోనూ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టవచ్చని భావిస్తున్నారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్

ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది చివర్లో గ్రూప్–2 స్థాయి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వస్తుందన్న వార్తలతో అభ్యర్థులు తమ ప్రిపరేషన్ ప్రారంభించారు. ఇంతలో కొవిడ్–19తో పరిస్థితులు మారిపోయాయి. భవిష్యత్‌లో ఏపీపీఎస్సీ నుంచి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌లు రావచ్చని అంచనా. మరోవైపు తెలంగాణలో రెవెన్యూ శాఖ ప్రక్షాళన నేపథ్యంలో వివిధ శాఖల్లో ఖాళీలను లెక్కించే పనిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. కాబట్టి ఇప్పటి నుంచే సానుకూల దృక్పథంతో ప్రిపరేషన్ సాగిస్తే విజయాన్ని అందుకోవచ్చు.

ఇప్పటి నుంచే ప్రణాళిక అవసరం

చాలామంది అభ్యర్థులు నోటిఫికేషన్ వచ్చాక చదువుదామనే ఆలోచనతో ఉంటారు. ప్రస్తుతం మనం పోటీ ప్రపంచంలో ఏ పరీక్షలోనైనా విజయం సాధించాలంటే.. ముందునుంచే ప్రణాళిక అవసరం. పోటీ పరీక్షల్లో ప్రతిరోజు చాలా విలువైనదే. సివిల్స్ నుంచి గ్రూప్–4 వరకూ.. ఏ పరీక్షకు సిద్ధమవుతున్నా సరే ప్రతిరోజు కొంత సమయం కేటాయించుకొని, ఏకాగ్రతతో చదవాలి. వచ్చే ఏడాది నోటిఫికేషన్స్ వచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగితే పోటీలో విజయం సొంతం చేసుకోవచ్చు.

–బి.విద్యాసాగర్,
పోటీ పరీక్షల నిపుణులు



ఇంజనీరింగ్ బ్రాంచ్ ఏదైనా బెస్ట్

కొన్నాళ్ళుగా ఇంజనీరింగ్‌లో హాట్ డిసిప్లిన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్. ర్యాంకర్ల ఫస్ట్ ఛాయిస్ కూడా అదే. అయితే ఏ బ్రాంచ్ తీసుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్న ఆలోచన మదిని తొలిచేస్తుంటుంది. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వి. రమణారావును ఇదే విషయమై ప్రశ్నిస్తే, సవివరంగా సమాధానం ఇచ్చారు.

ఇంజనీరింగ్‌లో ఫలానా బ్రాంచ్ తీసుకోవాలన్న ఆలోచన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎప్పటి నుంచో ఉంటుంది. అందుకు అనుకున్న ర్యాంకు వస్తే మరే ఆలోచనా ఉండదు. నేరుగా చేరుతారు. అలా రానప్పుడు మాత్రమే డైలమా ఏర్పడుతుంది. అప్పుడు ఏ బ్రాంచ్ మంచిదన్న యోచన ఆరంభమవుతుంది.

ప్రస్తుత ప్రపంచ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఇంజనీరింగ్‌లో ఏ బ్రాంచ్ మంచిదన్న ప్రశ్నతో చర్చ ఆరంభమవుతుంది. కోర్ లేదంటే నాన్‌కోర్ బ్రాంచ్ ఏదైనా మంచిదే అన్నది తిరుగులేని సమాధానం. దాదాపుగా అన్ని బ్రాంచ్‌లు చదివిన వారికి ఇప్పుడు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ఉపాధికి మార్గాలు ఉన్నాయి. ఎదిగేందుకు ఛాన్స్‌లు ఉన్నాయి. భారత దేశంలో పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ విద్యార్థులకు వివిధ బ్రాంచ్‌ల్లో శిక్షణ కల్పించడంలో పరమార్థం ఉంది. ప్రపంచ అవసరాలను దృష్టిలో పెట్టుకునే ఈ అవకాశాలను కల్పిస్తున్నారు. ఒక ప్రాంతానికి పరిమితం చేసి ఇంజనీరింగ్ విద్యావకాశాలను అందుబాటులోకి తేవడం లేదన్న విషయాన్ని మొదట గ్రహించాలి. కేవలం ఇండియా అవసరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లేదు.

అయితే విద్యార్థి, వారి తల్లిదండ్రులు ఒక బ్రాంచ్‌ను ఎంపిక చేసుకునేటప్పుడు చాలా ప్రశ్నలకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేకించి ఒక బ్రాంచ్ చేసేందుకు ఏమేమి అవసరం, మేధా అలాగే ఫిజికల్ సామర్థ్యాలు, కోర్సు కంటెంట్, వ్యక్తిగత సామర్థ్యాలు, పోటీతత్వం, స్కిల్ సెట్స్ తెలుసుకోవాలి. ఆ బ్రాంచ్‌లో చదివిన తరవాత ఎలాంటి సామర్థ్యాలు ఉంటే కంపెనీలు తీసుకుంటున్నాయి అన్న విషయం కూడా ముఖ్యమే. కోర్సు పూర్తి చేశాం, ఇంత జీపీఏ సాధించాం అంటే ఉద్యోగాలు ఇచ్చే రోజులు పోయాయి. బ్రాంచ్‌కు సంబంధించిన పరిజ్ఞానం, నైపుణ్యం, సామర్థ్యాలు, కమ్యూనికేషన్ చొరవ తదితరాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని అన్ని విధాలుగా మేలైన వ్యక్తులను నేటి కంపెనీలు తీసుకుంటున్నాయి. ప్రత్యేకించి ఒక బ్రాంచ్‌కు ఉన్న ఉద్యోగ, ఎదుగుదల అంశాలు సైతం తరచి చూడాల్సి ఉంటుంది.

ఇప్పుడు మొదట అనుకున్న విషయానికి వద్దాం. ఇంజనీరింగ్‌లో ఏ బ్రాంచ్ తీసుకున్నా వ్యక్తిగత ఉత్సాహం, కనబరిచే ప్రేమ మిగతా వాటిని నిర్ణయిస్తుంది. ఏ ప్రేరణకు గురవుతారు, ఫ్రీ టైమ్‌లో దీని కోసం ఎంతసేపు సబ్జెక్టువైపు మళ్ళించగలవన్నవి కూడా దోహదపడతాయి. ఇంజనీరింగ్ ఏదైనప్పటికీ ఏదో ఒకమేరకు ప్రాబ్లెమ్ సాల్వింగ్ ఉంటుంది. అందులో క్లిక్ అయ్యే కోణం ఎదుగుదలకు దోహదపడుతుంది. వ్యక్తిగత ఆసక్తిని అనుసరించి సబ్జెక్టును ఎంపిక చేసుకున్న పక్షంలో అదే ఒక స్థాయిలో కృషికి, ఉన్నతికి వీలుకల్పిస్తుంది. ఇంజనీరింగ్ కెరీర్‌లో మంచి మలుపులకు తోడ్పడుతుంది. ఉదాహరణకు మెకానికల్ ఇంజనీరింగ్ తీసుకున్నారనుకోండి. స్టడీస్ నుంచి ప్రాజెక్టు వర్క్ వరకు అంతులేని ప్రేమతో కొనసాగించినప్పుడు అదే దారి చూపుతుంది. మంచి కంపెనీలో ఉద్యోగం కావచ్చు, మెరుగైన స్టార్టప్ రూపంలో కావచ్చు, అవసరమైన డివిడెండ్ మాత్రం లభిస్తుంది. కోర్సు ఎంత గొప్పది తీసుకున్నప్పటికీ స్టడీస్‌లో అంకితభావం లోపించినప్పుడు ఎందుకూ కొరగాకపోవచ్చు.

బ్రాంచ్ ఏదైనప్పటికీ, అత్యున్నత స్థాయిలో అధ్యయనం కొనసాగించాలి. ఇంట్రాపర్సనల్ స్కిల్స్‌ను అలవర్చుకోవాలి. అప్పుడే ఏ బ్రాంచ్ తీసుకున్నా రాణించడానికి వీలవుతుంది.

ప్రతి వ్యక్తిలో ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన కోణం ఉండితీరుతుంది. దానికి పదును పెట్టగలిగితే చాలు, త్వరితగతిన ఫలిత సాధన దిశగా దూసుకుపోవచ్చు. ఎంచుకున్న కాలేజీ, అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు అంటే ఫ్యాకల్టీ, లైబ్రరీ, ప్రయోగశాలలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు అంతకుమించి కుటుంబ నేపథ్యం నుంచి కంపెనీ, అభివృద్ధి చెందాలన్న కోరిక వరకు చాలా కారకాలు ఒక వ్యక్తి అభివృద్ధిలో పనిచేస్తాయి. అవగాహన, విశ్లేషణ, ఇంట్రప్రెటేషన్ నైపుణ్యాలు విద్యార్జన లో భాగంగా చూసుకున్నప్పుడు అంతిమ విజయానికి చేరువ కావడం అంత కష్టం మాత్రం కాదని గుర్తుంచుకోవాలి.

ప్రొఫెసర్ ఎన్.వి. రమణారావు
డైరెక్టర్, ఎన్ఐటి వరంగల్

బయాలజీ విద్యార్థుల కోసం

సంప్రదాయ కోర్సు అగ్రికల్చర్

మెడిసిన్, డెంటల్ కోర్సుల్లో సీటు లభ్యం కాకపోతే ముఖ్యంగా బయాలజీ విద్యార్థులు ఎంపిక చేసుకోదగ్గ కోర్సుల్లో అగ్రికల్చర్ ఒకటి. వ్యవసాయం ఆధునీకరణకు సంతరించుకున్న నేపథ్యంలో ఈ సెక్టర్ విస్తృతి పెరిగింది. ఒక పక్క కార్పొరేటీకరణ, మరోవైపు అప్పులు మంజూరు చేసే బ్యాంకులు కూడా గోదాలోకి దిగుతున్నాయి. ఫలితంగా శాస్త్రీయ పరిజ్ఞానం, శిక్షణ ఉన్న వ్యవసాయ నిపుణులకు డిమాండ్ పెరుగుతోంది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.సుధీర్‌కుమార్ బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సుకు సంబంధించిన వివరాలను అందించారు.

దేశానికి వెన్నుముక రైతాంగం. ఆ రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడమేకాకుండా సంబంధిత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఉపకరించే విద్యను వర్సిటీ అందిస్తోంది. అందుకు అనుగుణంగా నాలుగేళ్ళ కాలవ్యవధి కలిగిన బీఎస్సీ ఆనర్స్(అగ్రికల్చర్) ఆఫర్ చేస్తోంది. తెలంగాణలో ఆరు వ్యవసాయ కళాశాలల్లో అందిస్తున్న ఈ కోర్సులో సుమారు 663 సీట్లు ఉన్నాయి. బయాలజీ విద్యార్థులకు ప్రత్యేకంగా నిర్వహించిన ఎంసెట్‌లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా ఈ కోర్సులో ప్రవేశం కల్పిస్తారు. ఇవి గత సంవత్సరం నుంచి 75 పేమెంట్ సీట్లు, 25 ఎన్ఆర్ఐ సీట్లను భర్తీ చేస్తున్నారు.

కోర్సులో అంశాలు

వ్యవసాయ రంగానికి సంబంధించిన అన్ని సబ్జెక్టులను ఈ కోర్సులో బోధిస్తారు. ముఖ్యంగా అగ్రానమీ, క్రాప్ ప్రొడక్షన్, ప్లాంట్ బ్రీడింగ్, సాయిల్ సైన్స్ అండ్ అగ్రి కెమిస్ట్రీ, ఎంటమాలజీ, అగ్రి ఎకనామిక్స్, ప్లాంట్ ఫిజియాలజీ, ప్లాంట్ పాథాలజీ, హార్టికల్చర్, అగ్రి ఎక్స్‌టెన్షన్, స్టాటిస్టిక్స్, అగ్రికల్చరల్ మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ, యానిమల్ హజ్బెండరీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, అగ్రో ఫారెస్ట్రీ, సీడ్ టెక్నాలజీ ఉంటాయి. పంటలు పండించే విధానం, కొత్త రకాలను తయారు చేసే విధానం, హైబ్రీడ్ వంగడాల రూపకల్పన, విత్తనోత్పత్తిని కూడా తెలియజేస్తారు. నేలలు, వ్యవసాయంలో వాడే అగ్రికల్చరల్ కెమికల్స్; ఎంటమాలజీలో కీటకాలతో పంటలకు జరిగే నష్టం, వాటి నివారణ మార్గాలు; అగ్రి ఎకనామిక్స్- అగ్రి ఫైనాన్స్‌లో మార్కెటింగ్, ధరలు; ప్లాంట్ ఫిజియాలజీలో మొక్కలు నీరు తీసుకోవడం, పౌష్టికాహార లోపాలు; ప్లాంట్ పాథాలజీలో బ్యాక్టీరియా, వైరస్‌తో వచ్చే వ్యాధులు; అగ్రి ఎక్స్‌టెన్షన్‌లో గ్రామీణ సామాజిక పరిస్థితులు, గ్రామీణ జీవన విధానం, కొత్తగా కనిపెట్టిన పరిశోధనలకు తోడు వ్యవసాయానికి సంబంధించిన వ్యాపార నిర్వహణ తదితర విషయాలపై బోధిస్తాం.

ప్రాక్టికల్స్

బీ.ఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్‌లోని ప్రతి కోర్సుకు ప్రాక్టికల్స్ ఉంటాయి. దానిని క్రెడిట్ అవర్స్ సిస్టమ్ అంటారు. థియరీ ఓ సబ్జెక్టుకు సంబంధించి వారానికి రెండు గంటలు, ప్రాక్టికల్స్ ఐదు గంటలు ఉంటాయి. అంటే ఆచరణకు ఈ కోర్సులో ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. మూడు సంవత్సరాలు థియరీ, నాలుగో ఏడాది ఐదు నెలలు రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్(రావె) ప్రోగ్రామ్ ఉంటాయి. మరో ఆరు నెలలపాటు అగ్రికల్చరల్ ఎక్స్‌పీరియన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రామ్(ఏఈఎల్‌పీ) ఉంటుంది. ఒక నెల అగ్రి ఇండస్ట్రియల్ అటాచ్‌మెంట్ ఉంటుంది. రావేలో ఐదుగురేసి చొప్పున విద్యార్థులను ఒక గ్రూపుగా చేసి గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల దగ్గర ఉంచుతారు. పంటలు పండించే విధానం, రైతుల అవసరాలను ప్రాక్టికల్‌గా తెలుసుకుంటారు. ఫైనలియర్ సెకండ్ సెమిస్టర్‌లో ఎక్స్‌పీరియన్స్ లెర్నింగ్ కార్యక్రమాన్ని అచ్చంగా విద్యార్థుల కోసం నిర్వహిస్తారు. ఇందులో కూడా ఆరు నుంచి ఎనిమిది మంది విద్యార్థులను ఒక గ్రూపుగా చేసి వ్యవసాయ విద్యలో వారికి అభిరుచి ఉన్న సబ్జెక్టులో వ్యాపార నిర్వహణకు చేయూతనిస్తారు. అందుకు కావాల్సిన పెట్టుబడిని యూనివర్సిటీ సమకూరుస్తుంది. తద్వారా వచ్చిన లాభంలో 50 శాతాన్ని విద్యార్థులకే అందిస్తారు. ఈ పద్ధతి ద్వారా విద్యార్థుల్లో నాయకత్వం లక్షణాలు పెంపొందించడంతోపాటు వ్యవసాయ నిర్వహణ, బ్యాంకుల ద్వారా పొందడం ఎలా అనే విషయాలు వారికి అర్థమవుతాయి. బీఎస్సీ అగ్రికల్చర్‌లో ప్రాక్టికల్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు.

అవకాశాలు

బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ పూర్తిచేసిన విద్యార్థులకు - అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు, అగ్రికల్చరల్ ఆఫీసర్లుగా ఉద్యోగాలు వస్తాయి. బ్యాంకుల్లో ఫీల్డ్ ఆఫీసర్లుగా ఉద్యోగాలు లభిస్తున్నాయి. వీటితోపాటు సీడ్, పెస్టిసైడ్ కంపెనీల్లో అవకాశాలు ఉంటాయి. వ్యవసాయ విద్యనభ్యసించిన విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంది. తదుపరి ఎమ్మెస్సీ అగ్రికల్చర్ కోర్సులు చేయవచ్చు. ఆపై పీహెచ్‌డీ చేయవచ్చు.

పేమెంట్ సీట్లు

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గత సంవత్సరం నుంచి 75 పేమెంట్ సీట్లను భర్తీ చేస్తున్నారు. ఎంసెట్ ర్యాంకు ఆధారంగా విశ్వవిద్యాలయం రెగ్యులర్ కౌన్సెలింగ్ జరుగుతుంది. తదుపరి ర్యాంకర్లకు పేమెంట్ సీట్లు ఇస్తారు. సీటు వచ్చిన విద్యార్థి ఏటా ఫీజుగా రూ.3.50లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. నాలుగు సంవత్సరాలకు గాను రూ.14లక్షలు. అంతేకాకుండా ఎన్ఆర్ఐ కోటా సీట్లను ఇంటర్‌లో 50 శాతం మార్కులు వచ్చినవారికి ఇస్తారు. అయితే వారికి అయ్యే విద్య ఖర్చులన్నింటినీ ఎన్ఆర్ఐ చెల్లిస్తానని హామీ పత్రం ఇవ్వాలి. మొదటి సంవత్సరానికి 33వేల డాలర్లుతోపాటు 59వేల ఫీజును చెల్లించాలి. మిగతా మూడు సంవత్సరాలకు సంవత్సరానికి రూ.3.5 లక్షల చొప్పున చెల్లించాలి.

● అప్పారెడ్డిగూడెం భీమయ్య



ఫార్మర్స్ కోటా

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఫార్మర్స్ కోటా ఉంటుంది. విద్యార్థికి గాని, వారి తల్లిదండ్రుల పేరు మీద ఒక ఎకరం భూమి ఉండాలి. అంతేకాకుండా ఆ విద్యార్థి నాలుగు సంవత్సరాలపాటు నాన్ మున్సిపల్ ఏరియాలో చదివి ఉండాలి. వర్సిటీలో 40 శాతం ఫార్మర్స్ కోటా ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడే ఫార్మర్స్ కోటా విద్యార్థిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇతర వివరాల కోసం 040-24014463 నెంబర్‌లో సంప్రదించవచ్చు

వ్యవసాయ కళాశాలలు	సీట్లు
హైదరాబాద్ రాజేంద్రనగర్	240
ఖమ్మం జిల్లా అశ్వారావుపేట	118
జగిత్యాల	119
పాలెం	62
వరంగల్	62
సిరిసిల్ల	62

ఫారిన్ ట్రేడ్ సర్టిఫికెట్ కోర్సులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టి) అంతర్జాతీయ వర్తకానికి సంబంధించిన విభాగాల్లో సర్టిఫికెట్ ప్రోగ్రామ్స్‌ను ప్రకటించింది. ఈ కోర్సులను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. ఆన్‌లైన్ సెషన్స్‌ని రికార్డు చేసి 48 గంటలు అభ్యర్థికి అందుబాటులో ఉంచుతారు. అంతర్జాతీయ వ్యాపారాంశాల మీద ఆసక్తి ఉన్నవారికి, ఉద్యోగస్తులకు ఇది చక్కని అవకాశం.

పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ ఇంటర్నేషనల్ బిజినెస్

- కోర్సు వ్యవధి 13 నెలలు. తరగతులు నవంబరులో ప్రారంభమవుతాయి.
- ఈ కోర్సులో ప్రధానంగా ఏడు కీలకాంశాలను బోధిస్తారు. వీటికి క్రెడిట్స్ ఉంటాయి. అవి..
- ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ అండ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ - 2 క్రెడిట్స్
- గ్లోబల్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ - 3 క్రెడిట్స్
- ట్రేడ్ లాజిస్టిక్స్ అండ్ డాక్యుమెంటేషన్ - 2 క్రెడిట్స్
- ప్రాజెక్ట్ ఫైనాన్స్ - 2 క్రెడిట్స్
- ఫైనాన్సింగ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ - 2 క్రెడిట్స్
- ఇంటర్నేషనల్ కమోడిటి డెరివేటివ్ మార్కెట్స్ - 2 క్రెడిట్స్
- మెర్జర్స్ అండ్ అక్విజిషన్ - 2 క్రెడిట్స్
- ప్రతి ఆదివారం ఉదయం గం. 10.30 ని. నుంచి మధ్యాహ్నం గం. 1.30 ని. వరకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తారు.
- అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- కోర్సు ఫీజు: రూ.1,40,000 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 శాతం రాయితీ ఉంటుంది)
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 25
- అభ్యర్థుల షార్ట్‌లిస్ట్ విడుదల: అక్టోబరు 26 నుంచి నవంబరు 10 వరకు.

సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ ఎక్స్‌పోర్ట్, ఇంపోర్ట్ మేనేజ్‌మెంట్

- కోర్సు వ్యవధి 4 నెలలు. ఈ కోర్సు కూడా నవంబరులోనే ప్రారంభమవుతుంది.
- ఈ కోర్సులో అంతర్జాతీయ వర్తకానికి సంబంధించిన ఆరు అంశాలను బోధిస్తారు. అవి..
- ఇంటర్నేషనల్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్
- ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆపరేషన్స్ అండ్ డాక్యుమెంటేషన్
- ఇండియాస్ ఫారిన్ ట్రేడ్ అండ్ పాలసీ
- ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫైనాన్స్
- కస్టమ్ రెగ్యులేషన్స్ అండ్ ఇంపోర్ట్ ప్రొసీజర్
- ఇంటర్నేషనల్ ట్రేడ్ లాజిస్టిక్స్
- ప్రతి శనివారం మధ్యాహ్నం గం. 2 నుంచి సాయంత్రం గం. 6 వరకు; ప్రతి ఆదివారం ఉదయం గం. 9 నుంచి సాయంత్రం గం. 6 వరకు ఆన్‌లైన్ తరగతులు ఉంటాయి.
- అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. రెండేళ్ల పోస్ట్ డిప్లొమాతో పాటు పని అనుభవం ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- కోర్సు ఫీజు: రూ.75,000 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 రాయితీ వర్తిస్తుంది)
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 15
- అభ్యర్థుల షార్ట్‌లిస్టు విడుదల: అక్టోబరు 16
- కోర్సు ఫీజు చెల్లించేందుకు గడువు తేదీలు: అక్టోబరు 16 నుంచి నవంబరు 10 వరకు

ముఖ్య సమాచారం

- కోర్సులకు సంబంధించిన కేస్ స్టడీస్, పీపీటీ తదితరాలను ఆన్‌లైన్ ద్వారా అందిస్తారు. స్టడీ మెటీరియల్‌ని కొరియర్ ద్వారా పంపుతారు.
- అభ్యర్థులు కనీసం 70 శాతం సెషన్లను అటెండ్ చేయాలి. కోర్సులకు సంబంధించిన ఇంటర్నల్, ఫైనల్ ఎగ్జామ్స్ ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తారు. క్యాంపస్‌కు రానవసరంలేదు.
- ప్రతి సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు వస్తేనే సంబంధిత సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారు.

వెబ్‌సైట్: www.iift.edu

ఐఐటీఎం ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ

మద్రాసులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ విధానంలో అక్టోబరు 18లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. కోర్సు కాలవ్యవధి రెండేళ్లు(నాలుగు సెమిస్టర్లు).

కోర్సు స్వరూపం

ఫంక్షనల్ ఫౌండేషన్ పరిధిలో 10 కోర్ కోర్సులు ఉంటాయి. ఇంటిగ్రేటెడ్ పర్‌స్పెక్టివ్ కింద నాలుగు 4 కోర్, 12 ఎలక్టివ్‌లు ఉంటాయి. గ్లోబల్ లీడర్‌షిప్ కింద 2 కోర్, 8 ఎలక్టివ్ సబ్జెక్టులు ఉంటాయి. మొత్తం మీద నాలుగు సెమిస్టర్లలో కలిపి 30 కోర్సులు చదవాల్సి ఉంటుంది. మొత్తం 8 క్వార్టర్స్‌కు గాను వీకెండ్ క్లాసులు, 3 ప్రాజెక్టులు ఉంటాయి.

అర్హత

60 శాతం మార్కులతో ఏదైనా గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులు. 2020 డిసెంబరు 31 నాటికి కనీసం మూడేళ్ల పని అనుభవం ఉండాలి.

అడ్మిషన్ విధానం

అభ్యర్థి దరఖాస్తులో పొందుపరిచిన సమాచారం, వీడియో కేస్ స్టడీ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా కోర్సులో ప్రవేశం కల్పిస్తారు. వీడియో కేస్ స్టడీ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ వర్చువల్ మోడ్‌లో జరుగుతాయి. నవంబరు 7, 8, 9 తేదీల్లో వీటిని నిర్వహిస్తారు. నవంబరు నెలలోనే ఫలితాలు వెలువడతాయి.

ఫీజు వివరాలు

ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ ప్రోగ్రాం ఫీజు రూ.13లక్షలు. ఈ మొత్తాన్ని నాలుగు వాయిదాల్లో చెల్లించవచ్చు. అంటే సెమిస్టర్‌కు రూ.3.25లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అవసరమైన అభ్యర్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా ఎడ్యుకేషన్ లోన్‌ను మంజూరు చేస్తుంది.

సమాచారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: అక్టోబరు 18
దరఖాస్తు ఫీజు: రూ.1500
వెబ్‌సైట్: https://doms.iitm.ac.in/emba/

వేయి మార్కుల లక్ష్యం..!

యూపీఎస్సీ ఎగ్జామ్స్

ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసుల్లో అభ్యర్థుల ఎంపికకు.. సివిల్ సర్వీసెస్ 2020 ప్రిలిమినరీ పరీక్ష ముగిసింది. మొత్తం మూడంచెల ఎంపిక ప్రక్రియలో.. తొలిదశ ప్రిలిమినరీ పరీక్షకు.. దేశవ్యాప్తంగా దాదాపు ఆరున్నర లక్షల మంది హాజరైనట్లు అంచనా! రెండు తెలుగు రాష్ట్రాల నుంచి.. సుమారు నలభై వేల మంది ప్రిలిమ్స్ రాశారు. ఇప్పుడు వీరందరికి అనేక సందేహాలు. ముఖ్యంగా ప్రిలిమ్స్ కటాఫ్ ఎంత ఉంటుంది?! ఎన్ని మార్కుల శ్రేణిలో ఉంటే.. మెయిన్‌కు ప్రిపరేషన్ మొదలు పెట్టొచ్చు.. మెయిన్ ప్రిపరేషన్ పరంగా అనుసరించాల్సిన వ్యూహాలేంటి?! అనే ప్రశ్నలెన్నో!! ఈ నేపథ్యంలో.. సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష సరళి.. జనవరి 8 నుంచి జరగనున్న మెయిన్‌లో విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై విశ్లేషణ...

- ముగిసిన సివిల్స్ 2020 ప్రిలిమ్స్ పరీక్ష
- కటాఫ్ 95-105 మధ్య ఉండొచ్చంటున్న నిపుణులు
- జనవరి 8 నుంచి మెయిన్ పరీక్షలు

సివిల్ సర్వీసెస్ మెయిన్.. సివిల్స్ ఎంపిక ప్రక్రియలో అత్యంత కీలకమైన, రెండో దశ. ప్రిలిమ్స్‌లో చూపిన సత్తా, అందుబాటులో ఉన్న ఖాళీలను అనుసరించి మెయిన్‌కు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఒక్కో పోస్టుకు 12 మంది చొప్పున మెయిన్‌కు అర్హత సాధిస్తారు. సివిల్స్-2020 నోటిఫికేషన్ ప్రకారం-మొత్తం పోస్టుల సంఖ్య 796. దీన్ని పరిగణనలోకి తీసుకుంటే.. 1:12 నిష్పత్తి విధానంలో తొమ్మిదిన్నర వేల మందికి మాత్రమే మెయిన్‌కు అర్హత లభిస్తుంది.

క్లిష్టంగానే ప్రిలిమ్స్

గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం ప్రిలిమ్స్ పరీక్ష కొంత క్లిష్టంగానే ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. జనరల్ స్టడీస్ పేపర్-1లో దాదాపు 40 శాతానికిపైగా ప్రశ్నలు ఆర్థిక,సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలు, చరిత్ర నుంచే వచ్చాయి. జనరల్ సైన్స్‌లోనూ అనువర్తిత అంశాల ఆధారంగా ప్రశ్నలు అడిగారు. ఆయా టాపిక్స్‌ను క్షుణ్నంగా అధ్యయనం చేసిన అభ్యర్థులే సమాధానాలు గుర్తించగలిగేలా ప్రశ్నల తీరు ఉంది. కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు సైతం ఆయా అంశాల భావనలపై స్పష్టత ఉంటేనే సమాధానాలు ఇచ్చే విధంగా ఉన్నాయి.

సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు

- సబ్జెక్టుల వారీగా చూస్తే.. పాలిటీ నుంచి అత్యధికంగా 16 ప్రశ్నలు వచ్చాయి. వీటిలోనూ మూల భావనలు, కరెంట్ అఫైర్స్ సమ్మిళితమైన ప్రశ్నలు అడిగారు. ఎంపీల్యాడ్స్, పార్లమెంట్ సెషన్స్‌కు సంబంధించిన ప్రశ్నలను వీటికి ఉదాహరణగా పేర్కొనొచ్చు.
- ఎకానమీ నుంచి మొత్తం 14ప్రశ్నలు అడిగారు. వీటిలో కాన్సెప్ట్ ఆధారిత ప్రశ్నలతోపాటు సమకాలీన పరిస్థితులపైనా ప్రశ్నలు ఎదురయ్యాయి. మొత్తంగా చూస్తే ఈ విభాగంలో ప్రశ్నలు ఒక మోస్తరు క్లిష్టతతో ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
- సైన్స్ విభాగంలో అధిక శాతం ప్రశ్నలు సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి అడిగారు. అవి కూడా సమకాలీనంగా ప్రభావం చూపుతున్న అంశాల నుంచే ఉన్నాయి. ఈ విభాగం నుంచి మొత్తం పది ప్రశ్నలు అడగ్గా.. వీటిలో ఎనిమిది సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచే ఉన్నాయంటే.. ఎస్ అండ్ టీకి పెరుగుతున్న ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవచ్చు.
- జాగ్రఫీలో ఈసారి సింహభాగం వ్యవసాయ సంబంధ ప్రశ్నలే ఎదురయ్యాయి. దాదాపు పదికి పైగా ప్రశ్నలు జాగ్రఫీ, వ్యవసాయం నుంచి అడిగారు. జాగ్రఫీలో టెక్నాలజీ సంబంధిత ప్రశ్నలు అడగటం కూడా అభ్యర్థులను ఆశ్చర్యపరిచింది.
- పర్యావరణ విభాగం నుంచి దాదాపు 17 ప్రశ్నలు అడిగారు. వీటిలో అధిక శాతం ప్రశ్నలు ఫ్యాక్ట్స్, నాలెడ్జ్ బేస్డ్ కొశ్చన్స్ ఉండటం అభ్యర్థులకు కొంత కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు.
- కరెంట్ అఫైర్స్‌కు సంబంధించి 15 ప్రశ్నలు అడిగినా.., అవన్నీ కూడా ఇతర విభాగాలతో సమ్మిళితంగా ఉన్నాయి. నేరుగా జీకే ప్రశ్నల సంఖ్య తక్కువగానే ఉంది. హిస్టరీ నుంచి 18 ప్రశ్నలు అడగ్గా.. ఇవన్నీ కూడా ఓ మోస్తరు నుంచి క్లిష్టత స్థాయిలో ఉన్నాయి.

పేపర్-2 సీశాట్ ఇలా

- జీఎస్ పేపర్-2(సీశాట్)లో 25 ప్రశ్నలు వెర్బల్ ఎబిలిటీ నుంచి ఉన్నాయి. ఈ విభాగంలో మొత్తం 25 ప్యాసేజీలు ఇచ్చి 25 ప్రశ్నలు అడిగారు. క్రిటికల్ థింకింగ్, అసెంప్షన్స్‌పై అవగాహన ఉన్న అభ్యర్థులు సులభంగానే సమాధానాలు ఇచ్చే విధంగా వెర్బల్ ఎబిలిటీ ప్రశ్నలున్నాయని నిపుణులు అంటున్నారు.
- నాన్-మ్యాథ్స్ అభ్యర్థులు క్లిష్టంగా భావించే క్వాంటిటేటివ్ ఎబిలిటీ విభాగంలో 15 ప్రశ్నలు నంబర్ సిస్టమ్ నుంచి.. 13 ప్రశ్నలు అర్థమెటిక్ నుంచి అడిగారు. డేటా సఫిషియన్సీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్ సంబంధిత ప్రశ్నలు అడగటంతో సమయం సరిపోలేదని అభ్యర్థులు పేర్కొంటున్నారు.
- రీజనింగ్‌కు సంబంధించి అడిగిన 12 ప్రశ్నల్లో సాధారణ క్లిష్టత స్థాయి ప్రశ్నలే అడిగారు. అరేంజ్‌మెంట్స్, బ్లడ్ రిలేషన్స్, అనాలజీ, వర్డ్ ఫార్మేషన్, డైరెక్షన్, క్యాలెండర్‌కు సంబంధించి ఒక్కో ప్రశ్న.. సీక్వెన్స్, సిలాజిజమ్‌ల నుంచి రెండు ప్రశ్నలు చొప్పున అడిగారు.
- పేపర్ -2 కేవలం అర్హత పరీక్ష కాబట్టి ఇందులో 33 శాతం మార్కులు తెచ్చుకోవడం పెద్ద కష్టం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కటాఫ్ 95-105

కటాఫ్ ఈసారి కూడా ఒకట్రెండు మార్కులు అటు,ఇటుగా గతేడాది మాదిరిగానే ఉంటుందని సబ్జెక్ట్ నిపుణులు అంటున్నారు. 95 నుంచి 105 మార్కులు వస్తాయనుకునే అభ్యర్థులు మెయిన్ ప్రిపరేషన్‌కు సన్నద్ధం కావాలని సూచిస్తున్నారు.

మెయిన్ పరీక్ష స్వరూపం

క్వాలిఫైయింగ్ సబ్జెక్టులు
పేపర్-1 300 మార్కులు - ఏదైనా భారతీయ భాష
పేపర్-2 300 మార్కులు - ఇంగ్లిష్

కంపల్సరీ పేపర్స్

పేపర్	పేపర్ పేరు	మార్కులు
1.	ఎస్సే	250
2.	జనరల్ స్టడీస్-1 (ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్, హిస్టరీ అండ్ జాగ్రఫీ ఆఫ్ వరల్డ్ అండ్ అండ్ సొసైటీ)	250
3.	జనరల్ స్టడీస్-2 (గవర్నెన్స్, కాన్‌స్టిట్యూషన్, పాలిటీ, సోషల్ జస్టిస్ అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్)	250
4.	జనరల్ స్టడీస్-3 (టెక్నాలజీ, ఎకనామిక్ డెవలప్‌మెంట్, బయో డైవర్సిటీ, ఎన్విరాన్‌మెంట్, సెక్యూరిటీ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్)	250
5.	జనరల్ స్టడీస్-4 (ఎథిక్స్, ఇంటెగ్రిటీ, ఆప్టిట్యూడ్)	250
6.	ఆప్షనల్ పేపర్-1	250
7.	ఆప్షనల్ పేపర్-2	250
	మెయిన్ మార్కులు	1750
	పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)	275
	మొత్తం మార్కులు	**2025**

మెయిన్ ఎగ్జామినేషన్‌లో ప్రతి పేపర్‌కు మూడు గంటల సమయం అందుబాటులో ఉంటుంది.

సివిల్స్ ప్రిలిమ్స్.. కేటగిరీల వారీగా గత నాలుగేళ్ల కటాఫ్‌ల వివరాలు

సంవత్సరం	జనరల్	ఓబీసీ	ఎస్సీ	ఎస్టీ
2019	98	95.34	80	77.34
2018	98	96.66	84	83.44
2017	105.34	102.66	88.66	88.66
2016	116	110.66	99.34	96.00

సివిల్స్ మెయిన్.. గత నాలుగేళ్ల కటాఫ్స్ కేటగిరీల వారీగా

సంవత్సరం	జనరల్	ఓబీసీ	ఎస్సీ	ఎస్టీ
2019	751	718	706	699
2018	774	732	719	719
2017	809	770	756	749
2016	787	745	739	730

- ఈ కటాఫ్‌ల గణాంకాలను పరిశీలిస్తే మెయిన్‌కు సన్నద్ధమయ్యే అభ్యర్థులు మొత్తం 1750 మార్కులకు జరిగే మెయిన్స్ పరీక్షలో.. వేయి మార్కులు సాధించే విధంగా సన్నద్ధమైతే... చివరి దశ పర్సనాలిటీ టెస్ట్‌కు ఎంపికయ్యేందుకు అవకాశాలు మెరుగవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. వేయి మార్కులు సాధించే లక్ష్యంగా పెట్టుకున్న క్రమంలో.. పరీక్ష హాల్లో ఊహించని పరిణామాలు ఎదురైనా వాటి ప్రభావం పది నుంచి పదిహేను శాతం మధ్యలోనే ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మెయిన్‌కు కదలండిలా

కీలకమైన, రెండో దశ మెయిన్‌లో నెగ్గాలంటే.. ఇప్పటి నుంచే సిలబస్‌కు అనుగుణంగా వ్యూహ రచన చేసుకొని ప్రిపరేషన్ సాగించాలి. తద్వారా పరీక్ష సమయానికి పూర్తిస్థాయి సన్నద్ధత లభిస్తుంది. మెయిన్‌లో రెండు అర్హత పేపర్లు (రీజనల్ లాంగ్వేజ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్)తోపాటు మరో ఏడు పేపర్లకు విస్తృత స్థాయిలో ప్రిపరేషన్ సాగించాల్సి ఉంటుంది.

పేపర్ 1..జనరల్ ఎస్సే

మొత్తం 250 మార్కులకు జరిగే పేపర్-1కు సన్నద్ధమయ్యే అభ్యర్థులు తొలుత జనరల్ ఎస్సేలో అడిగేందుకు అవకాశమున్న టాపిక్స్‌ను గుర్తించాలి. ముఖ్యంగా సమకాలీన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అంతర్జాతీయ పరిణామాలు, కరోనా విపత్తు ప్రభావాలు,పర్యావరణ అంశాలు, జాతీయ స్థాయిలో ఇటీవల చర్చనీయాంశంగా మారిన వాటిపై దృష్టిపెట్టాలి. వీటికి విశ్లేషణాత్మక సమాధానాలు రాసే విధంగా పరీక్ష కోణంలో ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది.

పేపర్-2 .. జనరల్ స్టడీస్-1

- ఈ పేపర్‌లో హిస్టరీకి సంబంధించి సంగీతం, సాహిత్యం, నాట్యం, వాస్తు-శిల్పకళ, మత ఉద్యమాలు, తత్వాలు తదితర అంశాలపై క్షుణ్నంగా అధ్యయనం చేయాలి. వీటిని ప్రాచీన, మధ్య, ఆధునిక భారత దేశ చరిత్రలకు అనుసంధానిస్తూ చదవాలి.
- 18వ శతాబ్దం మధ్య కాలం నుంచి ఇప్పటివరకు చోటుచేసుకున్న ప్రధాన సంఘటనల్ని పరిశీలించాలి. స్వాతంత్ర్యోద్యమం గురించి ప్రత్యేకంగా చదవాలి. అదే విధంగా రాజ్యాంగం, పంచవర్ష ప్రణాళికలు, భూ సంస్కరణలు, నెహ్రూ విదేశాంగ విధానం, అలీనోద్యమం, హరిత విప్లవం తదితరాలపై దృష్టి సారించాలి.
- ప్రపంచ చరిత్రకు సంబంధించి.. పారిశ్రామిక విప్లవం, ప్రపంచ యుద్ధాలు, ఐరోపాలో నూతన రాజ్యాల ఆవిర్భావం, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాల్లో వలసవాదం, స్వాతంత్ర్య ఉద్యమాల గురించి ప్రధానంగా చదవాలి.
- భూకంపాలు, సునామీలు, అగ్ని పర్వతాలు, తుపానులు తదితరాల గురించి శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలి. ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడే సహజ వనరుల గురించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

పేపర్-3.. జనరల్ స్టడీస్-2

- ఈ పేపర్‌లో ముందుగా సిలబస్‌ను క్షుణ్నంగా పరిశీలించాలి. మన దేశానికి సంబంధించిన ప్రజా పరిపాలన, రాజకీయ వ్యవస్థ, అంతర్జాతీయ సంబంధాల సమ్మేళనంగా ఉంది.
- భారత రాజ్యాంగం గురించి చదివే క్రమంలో 1858 భారత ప్రభుత్వ చట్టం దగ్గరి నుంచి 1947 స్వాతంత్ర్య చట్టం వరకు చదవాలి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలపై దృష్టి సారించాలి. రాజ్యాంగం మూల నిర్మాణాన్ని అర్థం చేసుకునేందుకు కేశవానంద భారతి, మినర్వా మిల్స్ కేసులను పరిశీలించాలి.
- కేంద్ర, రాష్ట్రాల మధ్య శాసన, కార్యనిర్వాహక, ఆర్థిక అధికారాల విభజన; భారత రాజకీయ వ్యవస్థలోని అర్ధ సమాఖ్య స్వభావంపై దృష్టిపెట్టాలి. 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాల ప్రభావాన్ని పరిశీలించాలి. ఆయా పథకాల పనితీరు, ఉద్దేశం, లక్ష్యం, ఫలితాలను అధ్యయనం చేయాలి.

పేపర్ 4.. జనరల్ స్టడీస్- 3

- ఈ పేపర్‌లో టెక్నాలజీ; ఆర్థికాభివృద్ధి; బయో డైవర్సిటీ; ఎన్విరాన్‌మెంట్; సెక్యూరిటీ ,డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లను అధ్యయనం చేయాలి. ప్రణాళికా పెట్టుబడుల్లో భాగంగా ప్రభుత్వ రంగ వనరుల సమీకరణకు ఆధారాలు, వాటి ధోరణులు, వివిధ రంగాల మధ్య వనరుల పంపిణీ తదితర అంశాలను క్షుణ్నంగా చదవాలి.
- భారత్‌లో సమ్మిళిత వృద్ధి పాత్ర, ఆహార భద్రత, బడ్జెటింగ్ తీరుతెన్నులతోపాటు స్వాతంత్ర్యం తర్వాత వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులను చదవాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అభివృద్ధితో పాటు దైనందిన జీవితంలో దాని అనువర్తనాలపై దృష్టిపెట్టాలి.

పేపర్ 5.. జనరల్ స్టడీస్ -4

- ఈ పేపర్‌ను భవిష్యత్తులో సివిల్ సర్వెంట్స్‌గా ప్రజా సేవ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ప్రత్యేక శ్రద్ధతో చదవాలి. వీటికి సంబంధించిన సిలబస్‌లోని ఎక్కువ అంశాలు ప్రభుత్వ పాలన(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)కు సంబంధించినవి. కాగా మరికొన్ని ఫిలాసఫీ, సైకాలజీకి చెందినవి.
- అభ్యర్థులు పరిపాలనలో నైతిక విలువల ఆవశ్యకతకు సంబంధించిన అంశాలపై దృష్టిసారించాలి. వ్యక్తిగత, సామాజిక సంబంధాల్లో ఈ విలువలు ఎలాంటి పాత్ర పోషిస్తున్నాయో తెలుసుకోవాలి. నైతిక శాస్త్రంలో ప్రధానంగా అప్లయిడ్ ఎథిక్స్ (అనువర్తిత నైతిక శాస్త్రం)పై దృష్టి పెట్టాలి. ప్రధానంగా అభ్యర్థులు 'పబ్లిక్ సర్వీస్ ఎథిక్స్'కు సంబంధించిన అంశాలను చదవాలి. ప్రభుత్వ విధానాల అమలు, నిధుల ఖర్చు, విధుల నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకతలో నైతికత ప్రాధాన్యాన్ని తెలుసుకోవాలి.
- మతం-నైతికత, వర్ణ వ్యవస్థ-నైతికత, కుటుంబం-నైతికత.. ఇలా వివిధ సామాజిక అంశాలను, సమకాలీన అంశాలతో అనుసంధానిస్తూ చదవాలి. నైతిక విలువలు పెంపొందించడంలో కుటుంబం, సమాజం, విద్యా సంస్థల పాత్ర ఏమిటో తెలుసుకోవాలి.
- ఈ పేపర్‌లో అభ్యర్థులు అవగాహన పెంచుకోవాల్సిన మరో ప్రధాన అంశం ఆటిట్యూడ్(వైఖరి). లక్ష్య సాధనలో, విధి నిర్వహణలో ఎంతో కీలకంగా నిలిచే వైఖరి విషయంలో ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించాలి.
- దీనికి సంబంధించి చదివేటప్పుడు అభ్యర్థులు ప్రముఖ పాశ్చాత్య తత్వవేత్తలైన కాంట్, జీఈ మూర్ వంటి వారి గురించి చదవాలి. కాంట్.. ఎథిక్స్, మెటా ఫిజిక్స్ భావనలకు పేరుగాంచారు. భారత్‌కు సంబంధించి చార్వాక, వివేకానంద, రాజారాం మోహన్‌రాయ్, మహాత్మాగాంధీ, అంబేద్కర్ తదితరుల తాత్విక సేవల గురించి ప్రత్యేకంగా చదవాలి.

ఆప్షనల్ సబ్జెక్ట్.. రెండు పేపర్లు ఇలా

ఆప్షనల్ సబ్జెక్ట్‌కు సంబంధించి అభ్యర్థులు రెండు పేపర్లు రాయాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో ఫలితాలను పరిగణనలోకి తీసుకుంటే.. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, జాగ్రఫీ, ఫిలాసఫీ, సైకాలజీ తదితర ఆప్షనల్స్ జనరల్ స్టడీస్‌కు కలిసొచ్చే విధంగా ఉన్నాయి. ఆప్షనల్ ఏదైనా సరే వాటిని ఆమూలాగ్రం అధ్యయనం చేయాలి. అంతేకాకుండా ప్రశ్నలు అడిగే ఆస్కారం ఉన్న అంశాలను గుర్తించి.. వాటిపై మరింత లోతుగా అధ్యయనం చేయాలి. గత కొన్నేళ్ల ప్రశ్న పత్రాలను పరిశీలించి.. ప్రాక్టీస్ చేయడం కూడా ఉపయుక్తంగా ఉంటుంది.

విశ్లేషణ, విషయ అవగాహన

మెయిన్‌కు సన్నద్ధమయ్యే అభ్యర్థులు విషయ అవగాహన పెంచుకోవడంతోపాటు, విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయాలి. అంతేకాకుండా నిరంతరం తాము చదివిన అంశాలకు సంబంధించి సెల్ఫ్ అనాలిసిస్ చేసుకోవడం ఎంతో ముఖ్యం. ఈసారి ప్రిలిమ్స్ కటాఫ్ కూడా దాదాపు గతేడాది మాదిరిగా ఉండొచ్చు. కొంచెం తగ్గే అవకాశం కూడా ఉంది.

– వి. గోపాలకృష్ణ, డైరెక్టర్,
బ్రెయిన్ ట్రీ ఐఏఎస్ అకాడమీ.

కెరీర్ కౌన్సెలింగ్

టాయ్ మేకింగ్‌లో కెరీర్‌ను ఎంచుకోవాలనుకుంటున్నాను. నేను చదవాల్సిన కోర్సులు ఏమిటి? అవసరమైన నైపుణ్యాలు అందించే ఇన్‌స్టిట్యూట్‌లు, కెరీర్ అవకాశాల గురించి తెలపండి? స్వాతి

టాయ్ డిజైనింగ్

భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా టాయ్ డిజైనింగ్ రంగం విస్తరిస్తోంది. ఆటవస్తువులు, ఇతర ఆకర్షణీయ బొమ్మల రూపకల్పన, తయారీ కార్యకలాపాల్లో నిమగ్నమైన వారిని టాయ్ డిజైనర్స్ అంటారు. టాయ్ డిజైనింగ్‌కు ప్రత్యేకించి ఎలాంటి కోర్సులు అందుబాటులో లేవు. డిజైన్‌కు సంబంధించి కొన్ని కోర్సులు మాత్రం టాయ్ డిజైనర్‌గా స్థిరపడేందుకు కావాల్సిన నైపుణ్యాలను అందిస్తున్నాయి. ఈ దిశగా ఎన్ఐడీ, ఫైనార్ట్స్ వర్సిటీలు, కళాశాలలు అందించే కోర్సుల్లో చేరడం లాభిస్తుంది. ప్రస్తుతం అనేక పెద్ద కంపెనీలు టాయ్స్ తయారుచేస్తున్నాయి. దీంతో ఉద్యోగ అవకాశాల పరంగానూ టాయ్ డిజైనర్లకు ఆశాజనక పరిస్థితులు కనిపిస్తున్నాయి. టాయ్స్ పట్ల ఆసక్తి, ఇష్టాలను టాయ్ డిజైనర్ కావాల్సిన ప్రాథమిక అర్హతలుగా పేర్కొనవచ్చు. టాయ్ డిజైనర్లు అన్ని వయసుల వాళ్ల వినియోగించేలా టాయ్స్ రూపకల్పనకు ఆలోచనలు చేయగలగాలి. ఇందులో భాగంగా సీఏడీ, హ్యాండ్ డిజైన్స్‌పై పట్టు సాధించడం తప్పనిసరి. దీంతోపాటు కంప్యూటర్ ఆధారిత డ్రాఫ్టింగ్, డ్రాయింగ్, ఆర్కిటెక్చర్ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సి ఉంటుంది. డిజైనర్లకు టాయ్స్ తయారీకి అవసరమైన మెటీరియల్స్‌పై అవగాహన ఉండాలి. ఫైన్ ఆర్ట్స్ కోర్సులు పూర్తి చేసిన వారు టాయ్ డిజైనర్స్‌గా స్థిరపడవచ్చు.

బ్యాంక్స్ ప్రత్యేకం
- స్టడీ మెటీరియల్, బిట్ బ్యాంక్, ఆన్‌లైన్ టెస్టులు మోడల్ పేపర్స్, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్ గైడెన్స్ మొదలైనవి.

విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

విద్య, ఉద్యోగ సమాచారం

ఇండియన్ ఆర్మీ-ఎస్ఎస్‌సీ(టెక్)- మెన్/ఉమెన్

ఇండియన్ ఆర్మీకి చెందిన చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ (ఓటీఏ)... 2021 ఏప్రిల్ సంవత్సరానికి 56వ షార్ట్ సర్వీస్ కమిషన్(టెక్), 27వ షార్ట్ సర్వీస్ కమిషన్(టెక్) విమెన్ కోర్సుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ అయిన అవివాహిత పురుషులు, మహిళలు, డిఫెన్స్ పర్సనల్ విడోస్ నుంచి దరఖాస్తులు కోరుతోంది.
- ఎస్ఎస్‌సీ (టెక్) మెన్/విమెన్ (ఏప్రిల్ 2021) కోర్సు
- **మొత్తం ఖాళీల సంఖ్య:** 191
- **అర్హత:** ఎస్ఎస్‌సీ (టెక్) మెన్/విమెన్ – ఇంజనీరింగ్ డిగ్రీ, ఎస్ఎస్‌సీ విడోస్ (నాన్ టెక్నికల్)(నాన్ యూపీఎస్సీ)– ఏదైనా గ్రాడ్యుయేషన్ , ఎస్ఎస్‌సీ విడో(టెక్నికల్)– బీఈ/బీటెక్ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 12.11.2020
- **వెబ్‌సైట్:** http://joinindianarmy.nic.in/

ఎన్ఐవో, గోవాలో ప్రాజెక్ట్ అసోసియేట్

గోవాలోని సీఎస్ఐఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ (ఎన్ఐవో).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసోసియేట్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 03
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, పరిశోధన అనుభవం ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక విధానం:** షార్ట్ లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** hrdg@ nio.org
- **దరఖాస్తులకు చివరి తేది:** 25.10.2020
- **వెబ్‌సైట్:** https://www.nio.org/

ఐఐటీ, గాంధీనగర్‌లో జేఆర్ఎఫ్

గాంధీనగర్(గుజరాత్)లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
- **ఖాళీల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో(జేఆర్ఎఫ్)
- **మొత్తం ఖాళీల సంఖ్య:** 05
- **విభాగాలు:** వాటర్ రిసోర్సెస్/అగ్రికల్చర్, ఫారెస్ట్స్ అండ్ బయోడైవర్సిటీ, రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ ఎనర్జీ ఎఫిషియన్సీ.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్/ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్/పోస్టు గ్రాడ్యుయేషన్, ఎమ్మెస్సీ, వాలిడ్ నెట్/గేట్ స్కోర్ ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** sccc.iitgn@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.10.2020
- **వెబ్‌సైట్:** http://www.iitgn.ac.in/

ప్రవేశాలు

ఐహెచ్‌ఎం, హైదరాబాద్‌లో బీఎస్సీ



భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖకు చెందిన స్వయం ప్రతిపత్తి సంస్థ హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూ ట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్‌ఎం)... 2020-21 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
- **కోర్సు వివరాలు:** బీఎస్సీ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్
- **కోర్సు వ్యవధి:** మూడేళ్లు
- **మొత్తం సీట్ల సంఖ్య:** 285
- **అర్హత:** సైన్స్/ఆర్ట్స్/కామర్స్/ఒకేషనల్ సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత ఉండాలి. ఇంగ్లిష్ తప్పనిసరి సబ్జెక్టుగా చదివి ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 23.10.2020
- **వెబ్‌సైట్:** http://ihmhyd.org/

ఏసీఎస్ఐఆర్‌లో ప్రవేశాలు

ఉత్తరప్రదేశ్(యూపీ)లోని అకాడెమీ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్(ఏసీఎస్ఐఆర్)... జనవరి 2021, ఆగస్టు 2021 సెషన్లకు వివిధ ప్రోగ్రాముల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
- **ప్రోగ్రాముల వివరాలు:** పీహెచ్‌డీ(సైన్సెస్), పీహెచ్‌డీ (ఇంజనీరింగ్), ఇంటిగ్రేటెడ్ డ్యుయల్ డిగ్రీ ప్రోగ్రామ్స్ (ఇంజనీరింగ్)(ఎంటెక్+ పీహెచ్‌డీ).
- **పీహెచ్‌డీ సైన్సెస్:**
- **అర్హత:** ప్రోగ్రామును అనుసరించి మాస్టర్స్ డిగ్రీ(సైన్సెస్)/తత్సమాన ఉత్తీర్ణత, వాలిడ్ నేషనల్ లెవెల్ ఫెలోషిప్(సీఎస్ఐఆర్, యూజీసీ, డీబీటీ) ఉండాలి.
- **పీహెచ్‌డీ ఇంజనీరింగ్:**
- **అర్హత:** నాలుగేళ్ల మాస్టర్స్ డిగ్రీ (ఇంజనీరింగ్/టెక్నాలజీ)/తత్సమాన ఉత్తీర్ణత, వాలిడ్ నేషనల్ లెవెల్ ఫెలోషిప్ (సీఎస్ఐఆర్, యూజీసీ) ఉండాలి.
- ఇంటిగ్రేటెడ్ డ్యుయల్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఎంటెక్+పీహెచ్‌డీ):
- **అర్హత:** నాలుగేళ్ల బీఈ/బీటెక్/బీఎస్/తత్సమాన ఉత్తీర్ణత, వాలిడ్ నేషనల్ లెవెల్ ఫెలోషిప్(సీఎస్ఐఆర్ గేట్, నెట్ జేఆర్ఎఫ్) ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **2021 జనవరి సెషన్ దరఖాస్తులకు చివరి తేది:** 15.11.2020
- **వెబ్‌సైట్:** https://acsir.res.in/

వీఎంఎంసీ-ఎస్‌జేహెచ్‌లో జూనియర్ రెసిడెంట్ పోస్టులు

భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని సఫ్దార్ జంగ్ అండ్ వీఎంఎంసీ హాస్పిటల్ .. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 432
- **పోస్టుల వివరాలు:** జూనియర్ రెసిడెంట్(నాన్ పీజీ)ఎంబీబీఎస్, జూనియర్ రెసిడెంట్(నాన్ పీజీ) డెంటల్ సర్జరీ అండ్ మాక్సిల్లోఫేసియల్ సర్జరీ.
- **అర్హత:** పోస్టును అనుసరించి ఎంబీబీఎస్/బీడీఎస్ ఉత్తీర్ణతతోపాటు ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.10.2020
- **వెబ్‌సైట్:** http://www.vmmc-sjh.nic.in/

ఆఫ్‌బీట్ కెరీర్స్

ఎవరూ నడవని దారిలో.. పయనించి విజయం సాధిస్తే ఆ మజానే వేరు! అందుకే కొంతకాలంగా యువత.. అందరూ నడిచే మార్గం నాకసలు నచ్చదురో అంటూ.. భిన్నమైన దారిలో వెళ్లే ప్రయత్నం చేస్తోంది. ఓ నాలుగైదేళ్ల క్రితం వరకూ.. ఇంటర్ పాసైన విద్యార్థులు.. డాక్టర్ లేదా ఇంజనీర్.. ఈ రెండింట్లో ఏదో ఒక మార్గం ఎంచుకోవాల్సిందే! లేకుంటే..పెద్ద సునామీ వచ్చిపడినంత ఆందోళన తల్లిదండ్రుల్లో కనిపించేది!! కాని ఇప్పుడు కాలం మారిపోయింది. నవతరం ముందు ఆప్షన్లు అనేకం. అంతేకాదు మెడిసిన్, ఇంజనీరింగ్ కాకుండా.. తనకు నచ్చిన కోర్సు ఎంచుకుంటానంటే.. అమ్మానాన్న హైరానా పడటంలేదు. సమాజం నుంచి కూడా పెద్దగా ఒత్తిడిలేదు. అందుకే ఇటీవల కాలంలో ఇంటర్ పూర్తి చేసుకుంటున్న విద్యార్థులు ఫొటోగ్రఫీ, యానిమేషన్, పెయింటింగ్, ఫిలింస్, డ్యాన్స్, చిత్రలేఖనం వంటి ఆఫ్‌బీట్ కెరీర్స్‌తో దూసుకుపోతున్నారు!!

ఆడుతూ.. పాడుతూ..

నేటికీ ఇంటర్ పూర్తికాగానే..ఇంజనీరింగ్.. మెడిసిన్.. ఫార్మసీ.. అగ్రికల్చర్..ఐఐటీలు.. నిట్‌లు.. ఇవే ఎక్కువ మంది విద్యార్థుల లక్ష్యాలు..! కాని టెక్నాలజీ ప్రవేశం, డిజిటలైజేషన్‌తో జాబ్ మార్కెట్‌లో విప్లవాత్మక మార్పులు సంభవిస్తున్నాయి. మరోవైపు కరోనా ప్రభావంతో రానున్న రోజుల్లో ఉద్యోగాల తీరులో ఊహించని మార్పులు జరుగుతాయని నిపుణుల అంచనా. ఇలాంటి పరిస్థితుల్లో ప్రొఫెషనల్ కోర్సులు, సంప్రదాయ కెరీర్స్‌కు భిన్నమైన మార్గాన్ని ఎంచుకునేందుకు కొంతమంది మొగ్గు చూపుతున్నారు. మనసుకు నచ్చే క్రియేటివ్ కోర్సులవైపు అడుగులేస్తున్నారు. తమకు ఆసక్తి ఉన్న అంశాన్నే భవిష్యత్ కెరీర్ ఆప్షన్‌గా ఎంచుకుంటున్నారు. ఆసక్తి కరంగా తమ పిల్లలు ఆఫ్‌బీట్ కోర్సుల్లో చేరతానంటే తల్లిదండ్రులూ పెద్దగా అభ్యంతరం చెప్పడంలేదు. గతంలో ఇంజనీరింగ్, మెడిసిన్.. అమెరికాలో ఐటీ జాబ్ వంటి ఆలోచనలు చేసేవారు. కాని, ఇప్పుడు అమెరికా ఉద్యోగాల కంటే.. ఉన్నచోటే సంతోషంగా జీవితంలో స్థిరపడితే చాలని భావిస్తున్నారు. అందుకే తమ అభిప్రాయాలను పిల్లలపై రుద్దడం లేదు. యానిమేషన్ కోర్సులో చేరుతానంటే వద్దనడంలేదు. ఫొటోగ్రఫీ నేర్చుకుంటానన్నా.. అభ్యంతరం చెప్పడంలేదు. పాటలు పాడతానన్నా.. సరే అంటున్నారు.

సొంత మార్గం

ఇంటర్మీడియెట్/10+2 పూర్తిచేసిన విద్యార్థుల్లో కొంతమంది సంప్రదాయ మార్గం నుంచి పక్కకు జరిగి తమకు నచ్చిన కెరీర్‌ను ఎంచుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. కార్పొరేట్ కొలువుల చట్రం నుంచి బయటపడి తమ ప్రతిభను ప్రదర్శించ డానికి వీలున్న మార్గంలో పయనించాలని భావిస్తున్నారు. అందుకే తమ ఆలోచనల మేరకు ఎటువంటి ఒత్తిళ్లు, పరిమితులు లేకుండా స్వతంత్రంగా పని చేసేందుకు అవకాశముండే ఆఫ్‌బీట్ కెరీర్స్‌ను కోరుకుంటున్నారు.

వేదికలివే

- మారిన అభిరుచులు, శరవేగంగా వస్తున్న మార్పులు, అంతకంటే వేగంగా దూసుకుపోతున్న టెక్నాలజీ యుగంలో.. ఫొటోగ్రఫీ, సినిమాటోగ్రఫీ, కొరియోగ్రఫీ, డైరక్షన్, ఫారిన్ లాంగ్వేజెస్, ఫైన్ ఆర్ట్స్, డీజేయింగ్(డీజే), యానిమేషన్, మాస్ కమ్యూనికేషన్, టూరిజం అండ్ ట్రావెల్స్, జ్యూయలరీ డిజైనింగ్, ఫుట్‌వేర్ డిజైనింగ్, పెయింటింగ్, స్కల్ప్చర్, ఫ్యాషన్ డిజైనింగ్, డాక్యుమెంటరీ ఫిలింమేకింగ్ వంటివి వైవిధ్యమైన కెరీర్స్‌కు వేదికలుగా నిలుస్తున్నాయి. ప్రస్తుత కాలంలో వీటికి మంచి డిమాండ్ ఉంది. ఇవి కూడా ఏదో ఒక రంగానికే పరిమితం కాకుండా.. విద్యార్థి సృజనాత్మక సామర్థ్యానికి పదునుపెట్టే మరెన్నో ఉప విభాగాలుగా ఆవిర్భవిస్తున్నాయి. ఉదాహరణకు డిజైన్ రంగంలో ఇంటీరియర్ డిజైనర్, వెబ్ డిజైనర్, బ్రాండ్ డిజైనర్, విజువల్ మర్కండైజర్, ఎగ్జిబిషన్ డిజైనర్, ఈవెంట్ డిజైనర్, క్రియేటివ్ డిజైనర్ వంటివి ఉంటాయి.

వేతనాలు

అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీలు, మీడియా సంస్థలు, ఫ్యాషన్ హౌసెస్, ఆర్ట్ స్టూడియోలలో.. అసిస్టెంట్/అసిస్టెంట్ ఆర్ట్ డైరెక్టర్/గ్రాఫిక్ డిజైనర్/విజువలర్స్‌గా కెరీర్ ప్రారంభమవుతుంది. ఈ దశలో వీరికి వేతనం నెలకు రూ.15 వేల–రూ.25 వేల వరకు ఉంటుంది. తర్వాత హోదాను బట్టి నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఈ–లెర్నింగ్, బిజినెస్ సంస్థల్లో గ్రాఫిక్ డిజైనర్లకు మంచి డిమాండ్ ఉంది. ప్రారంభంలో రూ.18 వేల నుంచి రూ. 30 వేల వరకు ఆర్జించవచ్చు. థియేటర్, డ్రామా, ప్రొడక్షన్ హౌసెస్‌లలో ప్రారంభంలో రూ. 15 వేల నుంచి రూ.25వేల వరకు సంపాదించవచ్చు.

- ఇదే కోవలో ఫ్యాషన్ డిజైనింగ్‌లో.. టెక్స్‌టైల్ డిజైనర్, జ్యూయలరీ డిజైనర్, ఈవెంట్ మేనేజర్, ఫ్యాషన్ జర్నలిస్ట్, స్టైలిస్ట్, యాక్సెసరీ డిజైనర్స్ వంటివి ఉప విభాగాలు.
- ఆర్టిస్ట్ విభాగంలో.. క్రియేటివ్ ఆర్టిస్ట్, కమర్షియల్ ఆర్టిస్ట్, యానిమేషన్ ఎక్స్‌పర్ట్, ఫిల్మ్ మేకర్, గ్రాఫిక్ ఆర్టిస్ట్, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్, కాపీ రైటర్స్ వంటి స్పెషలైజేషన్ల హవా కొనసాగుతోంది.
- బిజినెస్ డిజైన్‌లో.. ఫ్యాషన్ ఈ–రిటైలర్, డిజిటల్ మార్కెటర్, సోషల్ మీడియా మేనేజర్, బ్రాండ్ మేనేజర్, ప్రొడక్ట్ మేనేజర్, మర్కండైజర్, బయ్యర్ వంటి ఉప విభాగాలు ఉంటాయి.

క్రియేటివిటీ

క్రియేటివ్ కోర్సుల్లో రాణించాలంటే.. నైపుణ్యాలు అవసరం. స్వీయ ప్రతిభ ఉండాలి. దాంతోపాటు ఆసక్తి, సృజనాత్మకత కావాలి. అంతకుమించి నిబద్ధతతో నేర్చుకోవాలి. కోర్సులో చేరిన తర్వాత బోధించే అంశాలు కూడా సృజనాత్మకతను మరింత పెంచేలా ఉంటాయి. ఎంత క్రియేటివిటీ ఉంటే.. అంత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు. అంతేకాకుండా సొంతంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది. ఇదే ఇప్పుడు సృజనాత్మక రంగాల వైపు యువత మొగ్గు చూపేందుకు ఊతమిస్తోంది.

అవకాశాలు

- క్రియేటివ్ కోర్సులకుండే మరో ప్రత్యేకత చదువుకుంటూనే సంపాదించ వచ్చు. ఇక్కడ విద్యార్థి నైపుణ్యం ఆధారంగా సంపాదన ఉంటుంది.
- పెయింటింగ్, కమర్షియల్ ఆర్ట్స్, ఫొటోగ్రఫీలో ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్న అభ్యర్థులకు అవకాశాలు అనేకం. వీరికి ముఖ్యంగా మ్యూజియాలు, పబ్లికేషన్స్, యూనివర్సిటీలు, అడ్వర్‌టైజింగ్, టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్, మీడియా సంస్థలు, ఫ్యాషన్ హౌసెస్, డ్రామా థియేటర్స్, ఆర్ట్ స్టూడియోలు, ప్రొడక్షన్ హౌస్‌లలో పలు హోదాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయి.
- పెయింటింగ్, ఫొటోగ్రఫీ, సంగీతం, నృత్య విభాగాల అభ్యర్థులు టెలివిజన్, సినిమా రంగాల్లో కూడా స్థిరపడొచ్చు.
- ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు బ్యాచిలర్ కోర్సులకు మాత్రమే పరిమితం కాదు. వీరు మాస్టర్ కోర్సులను అభ్యసించడం ద్వారా మరిన్ని అవకాశాలను దక్కించుకోవచ్చు. ఇటీవల కాలంలో ఇండస్ట్రియల్, అడ్వర్‌టైజింగ్ సంబంధిత రంగాల్లో అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి.
- ప్రభుత్వ విభాగాల విషయానికొస్తే.. ట్రైబల్ వేల్ఫేర్ డిపార్ట్‌మెంట్, దూరదర్శన్, ఆకాశవాణి, పీఆర్ విభాగాల్లో అవకాశాలుంటాయి.
- పెయింటింగ్, స్కల్ప్చర్, మ్యూజిక్‌లలో ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్న అభ్యర్థులు సొంతంగా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. వివిధ సంస్థల్లో పని చేయవచ్చు. సొంతంగా ఆర్ట్ గ్యాలరీలను నెలకొల్పడం, ఆర్ట్ ఎగ్జిబిషన్లను నిర్వహించడం వంటి వాటి ద్వారా స్వయం ఉపాధిని పొందొచ్చు. వివిధ విద్యా సంస్థల్లో మ్యూజిక్, డ్యాన్స్ టీచర్‌లుగా సేవలు అందించవచ్చు.
- సొంతంగా మ్యూజిక్, డ్యాన్స్, పెయింటింగ్ స్కూళ్లను స్థాపించవచ్చు. సంబంధిత అంశంపై రచనలు చేయడం, విమర్శనాత్మక వ్యాసాలు రాయడం, నూతనంగా వస్తున్న మార్పులను వివరించడం వంటి అంశాలపై వివిధ పత్రికల్లో ఆర్టికల్స్ రాస్తూ కూడా ఉపాధిని పొందొచ్చు.

కోర్సులు అందిస్తున్న పలు ఇన్‌స్టిట్యూట్‌లు

- హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ(జేఎన్ఏఎఫ్‌యూ), **వెబ్‌సైట్:** http://www.jnafau.ac.in/
- ఉస్మానియా యూనివర్సిటీ: **వెబ్‌సైట్:** http://www.osmania.ac.in
- పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ: **వెబ్‌సైట్:** http://teluguuniversity.ac.in
- ద ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ: www.efluniversity.ac.in
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ: **వెబ్‌సైట్:** www.uohyd.ernet.in
- ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా: **వెబ్‌సైట్:** www.ftii.ac.in
- సత్యజిత్ రే ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ **వెబ్‌సైట్:** http://srfti.ac.in
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ: **వెబ్‌సైట్:** https://nift.ac.in/

జాబ్ స్కిల్స్

కరోనా కాలం

కొలువు దక్కేమార్గం..!

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా కరోన విలయతాండవం చేస్తున్న సంగతి తెలిసిందే! కాదేది కరోనాకు అనర్హం అనే రీతిలో.. అన్ని రంగాలపైనా దీని ప్రభావం కనిపిస్తోంది. ఐటీ నుంచి ఆటోమొబైల్ వరకూ..అన్ని రంగాలు కుదేల్ అయ్యాయి. ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్న కంపెనీలు నియామకాలను తగ్గించేస్తున్నాయి. ఏదైనా అరకొర ఉద్యోగాలు భర్తీ చేస్తున్నా.. ఆ ఖాళీల సమాచారం తెలుసుకోవడం కష్టంగా ఉంది. అంతేకాకుండా సంస్థలు తమ నియామక ప్రక్రియను సైతం సమూలంగా మార్చేస్తున్నాయి. ప్రస్తుతం చాలా కంపెనీలు పూర్తిగా ఆన్‌లైన్ వేదికగానే రాత పరీక్షలు, వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నాయి.

జాబ్ పోర్టల్స్‌లో సెర్చ్

ఆన్‌లైన్ వేదికగా నిర్దిష్ట డొమైన్లలో ఉద్యోగ ప్రయత్నాలకు దోహదపడే ఎన్నో జాబ్ పోర్టల్స్ ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. మొదటగా మీరు ఏ డొమైన్లలో ఉద్యోగాలు కోరుకుంటున్నారో స్పష్టత తెచ్చుకోవాలి. ఆయా జాబ్ పోర్టల్స్‌కు సంబంధించిన జాబితా సిద్ధం చేసుకోవాలి. సదరు వెబ్‌సైట్‌లలో లాగిన్ అయి సైనప్ చేయండి. ఇలా చేయడం వల్ల సంబంధిత ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం మీకు మెయిల్ ద్వారా కానీ ఫోన్ ద్వారా కానీ లభించే అవకాశం ఉంటుంది.

సోషల్ మీడియాతో కనెక్ట్

ఉద్యోగ ప్రయత్నం చేసే వారు ఎక్కువగా సోషల్ మీడియాతో కనెక్ట్ అయి ఉండటం మేలు. ఎందుకంటే.. ప్రస్తుతం చాలా కంపెనీలు తమ ఉద్యోగ ఖాళీల సమాచారాన్ని, రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో ప్రత్యేక పేజీల్లో అందుబాటులో ఉంచుతున్నాయి. అలాగే ఏ సంస్థలో పనిచేసే ఉద్యోగి అయిన కూడా.. సోషల్ మీడియా వేదికగా తమ తోటి ఉద్యోగులతో.. ఇతర సంస్థల సిబ్బందితో టచ్‌లో ఉంటున్నారు. ఇప్పటికే ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్న సీనియర్‌లను సోషల్ మీడియా వేదికగా కలుసుకోవడం ద్వారా నియామకాల సమాచారం, నియామక విధానాలు తదితర వివరాలు తెలుసుకునే వీలుంటుంది. అంతేకాకుండా సదరు కంపెనీల్లో ఉద్యోగ ప్రయత్నాల్లో వారి సహాయాన్ని పొందవచ్చు.

ఇంటర్న్‌షిప్ చేయండి

ప్రస్తుతం చాలా కంపెనీలు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానాల్లో ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పిస్తున్నాయి. ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకోవచ్చు. వాస్తవానికి పనిని నేర్చుకోవడానికి వీలు కల్పించే సువర్ణావకాశం ఇంటర్న్‌షిప్. అంతేకాకుండా సంబంధిత పనిలో కీలక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి వీలు ఉంటుంది. దీనివల్ల జాబ్ రిక్రూట్‌మెంట్, ఇంటర్వ్యూ సమయాల్లో త్వరగా ఉద్యోగం సొంతం చేసుకోవచ్చు.

ఆత్మవిశ్వాసం ముఖ్యం

ఉద్యోగ ప్రయత్నం చేసే వారికి ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యం. ఉద్యోగ వేటలో ఎదురుదెబ్బలు తగిలినా.. ఆత్మస్థైర్యం కోల్పోకూడదు. భయం, ఆందోళనకు దూరంగా ఉండాలి. స్వీయ నైపుణ్యాలపై నమ్మకం ఉంచి ముందుకు సాగాలి. రెజ్యూమ్ మూడో వ్యక్తికి కాకుండా.. నేరుగా సంస్థ హెచ్ఆర్ విభాగానే పంపడం మంచిది.

సొంత నెట్‌వర్క్

ఏ పనిలో అయినా ఎవరో ఒకరు ఏదో ఒక సమయంలో సాయపడతారు. ఇందుకోసం మనం సొంత నెట్‌వర్క్‌ను ఏర్పరచుకోవాలి. ఫ్రెండ్స్, కాలేజీ సీనియర్లు, బంధువులు.. ఇలా ఉద్యోగ ప్రయత్నంలో మనకు సాయం చేస్తారని భావించే వారితో నిత్యం టచ్‌లో ఉండాలి.

... బలమైన సంకల్పం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే.. కరోనా వంటి క్లిష్ట సమయంలోనూ మన లక్ష్య సాధనలో విజయం సాధించవచ్చు!!

కెరీర్‌కు పునాది..

ఇంటర్న్‌షిప్

విద్యార్థి ఎంచుకున్న రంగంలో రాణించేందుకు ఇంటర్న్‌షిప్ ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నాడు ఐఐటీ మండిలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థి.. ప్రజ్వల్ రుూ. ఇతను ఇటీవల న్యూయార్క్‌లోని డి.ఈ.షా కంపెనీలో ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యాడు. కోవిడ్ కారణంగా వర్చువల్ విధానంలో పూర్తిచేసినట్టు చెబుతున్న రుూ.. ఇంటర్న్‌షిప్ అనుభవాలు అతని మాటల్లోనే..

ఇంటర్న్‌షిప్ స్టోరీ

కంప్యూటర్ సైన్స్ అంటే నాకు చాలా ఇష్టం. సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడాలని ఎంతో కష్టపడి ఐఐటీ–మండిలో బీటెక్ కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించాను. ప్రస్తుతం మూడో సంవత్సరం చదువుతున్నాను. మేము కోర్సులో భాగంగా తప్పనిసరిగా ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఈ ఏడాది న్యూయార్క్ (అమెరికా)లోని డి.ఈ.షా కంపెనీలో అవకాశం లభించింది. వాస్తవానికి నేను అక్కడకు వెళ్లి ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుంది. కానీ కోవిడ్ వల్ల వర్చువల్‌గానే ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి వచ్చింది.

మొదట భయపడ్డా

కార్పొరేట్ ప్రపంచంలో ఇది నా మొదటి అనుభవం. మొదట్లో అంతా కొత్తగా ఉండేది. టెక్నికల్ విధానాలు భయపెట్టేవి. కోడింగ్ కూడా కొత్తగా ఉండేది. అయితే నాకు కేటాయించిన టెక్నికల్ టీమ్, కంపెనీ మేనేజర్ ఎంతో సహకరించారు. వారి సాయంతో నా టాస్క్‌లను పూర్తి చేయగలగడంతో పాటు ఫైనల్ డెమో సజావుగా సాగింది. ఎన్నో కీలకమైన టెక్నికల్ స్కిల్స్ నేర్చుకున్నాను. ఇంటర్న్‌షిప్ చేసేటప్పుడు కొత్త వ్యక్తులతో, కొత్త ప్రాంతంలో గడపాల్సి వస్తుంది. మొదట కొత్త పరిస్థితులకు అనుగుణంగా మారడం కొంత కష్టంగా అనిపిస్తుంది. కానీ కాస్త ఓర్పు, పట్టుదల, కృషితో ఈ సమస్యను అధిగమించొచ్చు.

వర్చువల్‌తో కొంత ఇబ్బంది

ఇంటర్న్‌షిప్ అంటే కేటాయించిన సంస్థలో అక్కడి వాతావరణంలో వారి సిబ్బందితో కలిసి పనిచేసి సబ్జెక్టును నేర్చుకోవాలి. కాని కోవిడ్ కారణంగా అమెరికా వెళ్లలేని పరిస్థితి. దాంతో డి.ఈ.షా ప్రతినిధులు ప్రతి ఇంటర్న్‌ను సులభంగా ఆన్‌బోర్డ్‌లోకి తీసుకురావడానికి, ఇంటర్న్‌షిప్ సమయంలో మేం సబ్జెక్టును నేర్చుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. వర్చువల్ విధానం కావడంతో నెట్ ప్రాబ్లమ్స్, వేర్వేరు టైమ్ జోన్స్ వంటివి ఇబ్బంది పెట్టాయి. కానీ నిర్వాహకులు స్టూడెంట్ అడిగే ప్రతి ప్రశ్నకు చాలా ఓపిగ్గా సమాధానం చెప్పడంతోపాటు స్నేహపూర్వక వాతావరణంలో ఇంటర్న్‌షిప్ పూర్తయ్యేలా చూశారు. కంప్యూటర్ సైన్స్ వరకు వర్చువల్ విధానంతో ఇబ్బంది లేకున్నా.. కోర్ సబ్జెక్టుల్లో మాత్రం వ్యక్తిగతంగా, ప్రత్యక్షంగా చేస్తే.. సబ్జెక్టుపై మరింత పట్టు వస్తుందని నా అభిప్రాయం.

కొత్తవారికి నా సలహా

మీకు ఏదైనా టాస్క్ ఇచ్చినప్పుడు మొదట కంగారు పడకండి. భవిష్యత్‌లో ఇలాంటి టాస్క్‌లు, సవాళ్లు చాలానే ఎదుర్కోవాల్సి వస్తుంది. టాస్క్ అర్థం కానప్పుడు ఎన్ని పరిష్కార మార్గాలు ఉన్నాయో అన్నీ ప్రయత్నించాలి. సీనియర్స్‌ను సందేహాలు అడిగేందుకు ఎప్పుడూ భయపడకూడదు. మొహమాటం లేకుండా అడిగినప్పుడే కొత్త విషయాలు నేర్చుకోగలం. ముందు సబ్జెక్టు అర్థం చేసుకొని.. సమస్యను వివరించేందుకు సిద్ధం కావాలి.

భవిష్యత్‌కు ప్రణాళిక

ఇంటర్న్‌షిప్ అనేది కెరీర్‌కు పునాది వంటిది. దాన్ని పూర్తి అంకిత భావంతో చేయాలి. ఇంటర్న్‌షిప్‌లో నేను చాలా కొత్త విషయాలు నేర్చుకున్నాను. సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా మారేందుకు ఏం చేయాలో తెలుసుకోగలిగాను. నా భవిష్యత్ ప్రాజెక్టులకు నా ఇంటర్న్‌షిప్ అనుభవం ఎంతో ఉపయోగపడుతుంది. సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా రాణించడమే నా లక్ష్యం!!

కెరీర్ కౌన్సెలింగ్ Q A

» బీఏ, ఎంఏ సోషియాలజీ కోర్సుతో ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి? – జగదీశ్

» సోషియాలజీలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసినవారు సమాజం, మానవ సంబంధాలు, అవసరాలు, సామాజిక సమస్యలు, పరిష్కారాలు తదితర అంశాలను అధ్యయనం చేస్తారు. ఈ కోర్సు చేసినవారికి ప్రస్తుతం డిమాండ్ పెరిగిందనే చెప్పొచ్చు. ముఖ్యంగా విద్యార్థులకు కౌన్సిలర్స్‌గాను, హ్యూమన్ రిసోర్స్ రిప్రజెంటేటివ్‌గాను, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌గాను, మార్కెట్ రీసెర్చ్ అనలిస్ట్, పబ్లిక్ రిలేషన్ స్పెషలిస్ట్, పబ్లిక్ అవేర్‌నెస్ స్పీకర్, సోషల్ వర్కర్, సర్వే రీసెర్చర్ వంటి ఉద్యోగాలు వీరికి లభిస్తాయి. కంపెనీల్లో హెచ్ఆర్ విభాగంలోను, పీఆర్ ఏజెన్సీలు, ఎన్‌జీఓల్లో సోషల్ రెస్పాన్స్‌బుల్ పర్సన్‌గా సేవలు అందించవచ్చు. ఇంకా సర్వే సంస్థల్లో కూడా వీరికి అవకాశాలు ఉంటాయి. ప్రతి విద్యాసంస్థలో స్టూడెంట్ కౌన్సిలర్స్‌ను నియమించాలని ప్రభుత్వాలు భావిస్తున్న నేపథ్యంలో.. సోషియాలజీతోపాటు బీఈడీ పూర్తి చేసినట్టయితే.. ఉపాధ్యాయులుగా, స్టూడెంట్ కౌన్సిలర్‌గా సేవలు అందించవచ్చు. అంతేకాకుండా బీఏ/ఎంఏ సోషియాలజీకి అనుబంధంగా లా చేసినట్టయితే న్యాయవాదిగానూ పనిచేయవచ్చు. సమాజం, మానవ విలువల పట్ల విజ్ఞానం ఉంటే.. పబ్లిక్ మోటివేటర్‌గా, వక్తగా రాణించవచ్చు. ప్రస్తుతం సోషల్‌వర్క్ విభాగం విస్తరిస్తోంది. అంతర్జాతీయ ఎన్‌జీఓ సంస్థలు సైతం విషయ పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులను కోరుకుంటున్నాయి. సోషియాలజీ కోర్సు చేసినవారికి ఆయా సంస్థలు మంచి వేతనాలతో అవకాశాలు అందిస్తున్నాయి.

దిక్సూచి

ఏపీ టెక్నాలజీ సర్వీసెస్‌లో

మేనేజ్‌మెంట్ కొలువులు

ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) ఆధ్వర్యంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏజెన్సీ (ఏపీఈఐటీఏ), ఇన్నోవేషన్ సొసైటీ (ఏపీఐఎస్)లు మేనేజ్‌మెంట్ ఉద్యోగాల భర్తీకి విడివిడిగా నోటిఫికేషన్లు విడుదల చేశాయి. ఏడాది నుంచి మూడేళ్ల వరకు ఒప్పంద ప్రాతిపదికన నియామకాలు ఉంటాయి. ఆయా సంస్థల సెలెక్షన్ కమిటీల నిర్ణయం మేరకు ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విజయవాడ, విశాఖపట్నం కేంద్రాల్లో పోస్టింగ్ ఇస్తారు. ఆసక్తి గలవారు అక్టోబరు 30లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హత సమాచారం

- వైస్ ప్రెసిడెంట్ పోస్టులకు పీజీ ఉత్తీర్ణతతోపాటు కనీసం 15 ఏళ్ల అనుభవం ఉండాలి.
- జాయింట్ డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లకు పీజీతో ఎనిమిదేళ్లు, డిగ్రీతో పదేళ్ల అనుభవం ఉండాలి. ఎంబీఏతోపాటు మార్కెటింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉన్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.
- మేనేజర్లకు పీజీతో అయిదేళ్లు, డిగ్రీతో ఎనిమిదేళ్ల అనుభవం అవసరం.
- ఎగ్జిక్యూటివ్ అసిస్టెంటుకు డిగ్రీతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీషులో ప్రావీణ్యం, వేదిక మీద ప్రసంగించే నైపుణ్యం ఉండాలి. అన్ని పోస్టులకూ పవర్ పాయింట్, ఎక్సెల్, ఎంఎస్ ఆఫీస్ పరిజ్ఞానం అవసరం.

ఏపీఈఐటీఏ

- మొత్తం 14 పోస్టులు ప్రకటించారు.
- వీటిలో వైస్ ప్రెసిడెంట్ - 2, జనరల్ మేనేజర్ - 4, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ - 1, మేనేజర్ - 7 ఖాళీలు ఉన్నాయి.
- ఎంపికైన అభ్యర్థులు ఈఎస్‌డీఎం, ఐటీ / ఐటీఈఎస్, ఆపరేషన్స్ విభాగాల్లో స్ట్రాటజీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, రీసెర్చ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రొమోషన్స్‌సహా బ్రాండింగ్ కోసం పనిచేయాల్సి ఉంటుంది.
- వెబ్‌సైట్: https://apts.gov.in/APEITA/Career.aspx

ఏపీఐఎస్

- మొత్తం 8 పోస్టులు ఉన్నాయి.
- వీటిలో జాయింట్ డైరెక్టర్ 3, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ 1, మేనేజర్ 4 ఖాళీలు ఉన్నాయి.
- ఎంపికైనవారు అడ్మినిస్ట్రేషన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్ ఎకో సిస్టం, ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ విభాగాల్లో పనిచేయాల్సి ఉంటుంది.
- వెబ్‌సైట్: https://apts.gov.in/APIS/Career.aspx

APTS

BULLETIN BOARD

Online courses

SP Jain School of Global Management is offering new online short-term courses for undergraduates, postgraduates and working professionals. For more information, log on to https://online-courses.spjain.org/

BVoc programme

Vishwakarma Skill University in collaboration with Alternative Learning System is offering 3-year BVoc in Public Services Courses along with coaching for All India Services/ Central/ State Civil Services exams. For more information, log on to www.alsias.net/Online_admission.

Scholarship programme

K8 School is offering Surakshit Bharat, Sashakt Bharat scholarship programme for school children. Apply by November 19. For more information, log on to k8school.com/scholarship.

Interschool competition

Krayon is hosting WIZKIDS, an interschool competition. Apply by November 30. For more information, log on to https://lxl.in/krayon/ horlicks-wizkids/#section2.

Analytics, AI course

Imarticus Learning in collaboration with UCLA Extension is offering courses in analytics and artificial intelligence. For more information, log on to www.uclaextension.edu.

ఎన్ఐడీలో పీహెచ్‌డీ

బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ) 2020 - 21 విద్యా సంవత్సరానికి ఫుల్ టైం (మూడేళ్లు), పార్ట్ టైం(అయిదేళ్లు) పీహెచ్‌డీ ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **అర్హత:** డిజైన్‌లో మాస్టర్స్ డిగ్రీ / బ్యాచిలర్స్ డిగ్రీ (మూడేళ్ల టీచింగ్ అనుభవం) / మాస్టర్స్ డిగ్రీ(ఫిలాసఫీ) ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** అసెస్‌మెంట్ ఎలిజిబిలిటీ అండ్ మెరిట్ ప్రపోజల్, డిజైన్ రీసెర్చ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** నవంబరు 2
- **వెబ్‌సైట్:** http://www.admissions.nid.edu/NIDA2020/Default.aspx

ఇండియన్ ఆర్మీలో జేఏసీ ఎంట్రీస్కీమ్

ఇండియన్ ఆర్మీ జడ్జి అడ్వొకేట్ జనరల్ బ్రాంచ్ (26వ కోర్సు - ఏప్రిల్ 2021)లో షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ఆఫీసర్లుగా చేరేందుకు అవివాహిత యువతీయువకుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీలు:** 8 (పురుషులు 5, మహిళలు 3)
- **అర్హత:** 55 శాతం మార్కులతో ఎల్ఎల్‌బీ ఉత్తీర్ణత. నిర్దేశించిన శారీరక ప్రమాణాలు తప్పనిసరి.
- **వయసు:** 2021 జనవరి 1 నాటికి 21 - 27 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక:** ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** నవంబరు 11
- **వెబ్‌సైట్:** http://joinindianarmy.nic.in/

జీఐసీలో అప్రెంటిస్

ముంబైలోని జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(జీఐసీ) యాక్చూరియల్ అప్రెంటిస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ఖాళీలు:** 7 (నాన్ లైఫ్ ఇన్స్యూరెన్స్ 4, లైఫ్ రీఇన్స్యూరెన్స్ 2, ఆబ్లిగేటరీ సెల్-1)
- **అర్హత:** 60 శాతం మార్కులు సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్/పోస్టు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, ఐఏఐ, ఐఎఫ్ఐ నిర్వహించిన పరీక్షలో కనీసం 7 సబ్జెక్టులైనా ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** 21 - 27 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ/గ్రూప్ డిస్కషన్ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా
- **ఈమెయిల్:** recruitment@gicofindia.com
- **చివరి తేదీ:** అక్టోబరు 25
- **వెబ్‌సైట్:** https://www.gicofindia.com/en/

తిరుపతి స్విమ్స్‌లో పోస్టులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

యాగ్జిలరీ నర్స్ మెయిడ్

- **ఖాళీలు:** 3
- **అర్హత:** మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. హైస్కూలు చదువు పూర్తిచేసి యాగ్జిలరీ మిడ్‌వైఫ్ సర్టిఫికెట్ కోర్సు పొంది ఉండాలి. తెలుగు రాయడం, చదవడం తెలిసుండాలి. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- **వయసు:** దరఖాస్తు నాటికి 25 ఏళ్లు మించకూడదు.
- **వేతనం:** నెలకు రూ.17,000
- **ఎంపిక:** షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తుకు ఆఖరు తేదీ:** అక్టోబరు 30

సీనియర్ రీసెర్చ్ ఫెలో (నాన్ మెడికల్)

- **విభాగం:** న్యూరాలజీ
- **అర్హత:** ఫార్మా-డి కోర్సు పూర్తి చేసి ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్స్, వర్డ్, పవర్ పాయింట్, ఎక్సెల్ పరిజ్ఞానం అవసరం.
- **వయసు:** ఇంటర్వ్యూ నాటికి 35 ఏళ్లు మించకూడదు.
- **ఒప్పంద** వ్యవధి: ఏడాది.
- **ప్రాజెక్టు వ్యవధి:** రెండేళ్లు
- **వేతనం:** రూ.20,000
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 19
- **వెబ్‌సైట్:** svimstpt.ap.nic.in

సాక్షి భవిత
స్పర్ధయా వర్ధతే విద్య
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
సోమవారం
19-10-2020

పీఓఎస్‌పీ.. అందరికీ అనుకూలం

ఉద్యోగ సమాచారం

సాయ్‌లో స్పోర్ట్స్ మెడిసిన్ డాక్టర్

భారత ప్రభుత్వ యువజ వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖకు చెందిన న్యూఢిల్లీలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(సాయ్)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **పోస్టుల వివరాలు:** స్పోర్ట్స్ మెడిసిన్ డాక్టర్
- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 12
- » **అర్హత:** ఎంబీబీఎస్, ఇంటర్న్‌షిప్, సంబంధిత స్పెషలైజేషన్లలో ఎండీ/డీఎన్‌బీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** సంబంధిత స్పెషలైజేషన్, గత అనుభవం, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 05.11.2020
- » **వెబ్‌సైట్:** https://sportsauthorityofindia.nic.in

ఎన్ఎస్‌డీ న్యూఢిల్లీలో వివిధ పోస్టులు

భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్ఎస్‌డీ).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 26
- » **పోస్టుల వివరాలు:** లైబ్రేరియన్, అసిస్టెంట్ డైరెక్టర్, సౌండ్ టెక్నీషియన్,అప్పర్ డివిజన్ క్లర్క్, అసిస్టెంట్ ఫోటోగ్రాఫర్ తదితరాలు.
- » **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియెట్, ఐటీఐ, డిప్లొమా, బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** రాత పరీక్ష/స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 06.11.2020
- » **వెబ్‌సైట్:** https://nsd.gov.in/delhi

మనూ, హైదరాబాద్‌లో ఉద్యోగాలు

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ(మనూ).. తాత్కాలిక ప్రాతిపదికన బీహార్‌లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 49
- » **పోస్టుల వివరాలు:** మాస్టర్ ట్రెయినర్స్–36, రిసోర్స్ సెంటర్ ఫెసిలిటేటర్–12, అడ్మిన్ అండ్ ఫైనాన్స్ కోఆర్డినేటర్–01.
- » **అర్హత:** పోస్టును అనుసరించి ఏదైనా డిగ్రీ, బీకాం/ఎంకాం /ఎంబీఏ/ఎస్ఎస్‌డబ్ల్యూ /పీజీ ఉత్తీర్ణత/తత్సమాన ఉత్తీర్ణత, సంబంధిత అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఈమెయిల్:** faiz@manuu.edu.in
- » **దరఖాస్తులకు చివరి తేది:** 22.10.2020
- » **వెబ్‌సైట్:** https://manuu.edu.in

ఎన్ఐఆర్‌టీ చెన్నైలో ఖాళీలు

చెన్నైలోని భారత ప్రభుత్వ సంస్థ అయిన ఐసీఎంఆర్ ఆధ్వర్యంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ ట్యుబర్క్యులోసిస్(ఎన్ఐఆర్‌టీ)..ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 12
- » **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్ సి, సైంటిస్ట్ బి, జూనియర్ మెడికల్ ఆఫీసర్.
- » **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎంబీబీఎస్, పీజీ డిగ్రీ(ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ)ఉత్తీర్ణత,అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఈమెయిల్:** scicnatbps@gmail.com
- » **దరఖాస్తులకు చివరి తేది:** 26.10.2020
- » **ఇంటర్వ్యూ తేది:** 27.10.2020
- » **వెబ్‌సైట్:** http://www.nirt.res.in

సీడీఎఫ్‌డీ,హైదరాబాద్‌లో పోస్టులు

హైదరాబాద్‌లోని భారత ప్రభుత్వ సంస్థ అయిన సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్(సీడీఎఫ్‌డీ)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
- » **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్–05, జూనియర్ అసిస్టెంట్–04.
- » **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, డిగ్రీ, ఎమ్మెస్సీ, ఎంటెక్/ఎండీ/ఎంవీఎస్సీ/ఎంఫార్మసీ/ఎంబయోటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** రాత పరీక్ష/స్కిల్ టెస్ట్/ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 30.11.2020
- » **వెబ్‌సైట్:** http://www.cdfd.org.in

కరెంట్ అఫైర్స్
(TM & EM)
ప్రాక్టీస్ టెస్టులు
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ఇన్సూరెన్స్ సెక్టార్.. గత కొన్నేళ్లుగా కొలువుల కల్పతరువుగా నిలుస్తున్న రంగం! దేశంలో బీమా సంస్థలు ఏటేటా విస్తరిస్తూ.. వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ప్రజలకు మరింత చేరువ కావాలని.. తమ ఉత్పత్తులు విక్రయించాలని.. వినూత్న ప్రయత్నాలు ప్రారంభించాయి! వినియోగదారుల వద్దకే సేవలందించే ప్రయత్నంలో బీమా రంగంలో.. సరికొత్త కొలువు తెరపైకి వచ్చింది. అదే.. పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్స్.. సంక్షిప్తంగా పీఓఎస్‌పీస్! పాలసీ కొనుగోలుదారుల దగ్గరకే వెళ్లి సేవలందిస్తున్న.. పీఓఎస్‌పీ ఉద్యోగ విధులు, అర్హతలు, అవసరమైన నైపుణ్యాల గురించి తెలుసుకుందాం...

జాబ్ ట్రెండ్స్

దేశ వ్యాప్తంగా లైఫ్ ఇన్సూరెన్స్, నాన్–లైఫ్ ఇన్సూరెన్స్ కలిపి మొత్తం 57 బీమా సంస్థలు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో 94.7 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఈ ఏడాది చివరి నాటికి అదనంగా 37 బిలియన్లకు చేరుకుంటుందనే అంచనా. ఇదీ స్థూలంగా దేశంలోని బీమా రంగం పురోగమిస్తున్న వైనం. ఇంతలా శరవేగంగా వృద్ధి చెందుతున్న బీమా సంస్థలు.. మార్కెట్ పోటీలో ముందంజలో నిలిచేందుకు.. పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్స్ ద్వారా వినియోగదారుల వద్దకే అన్ని రకాల సేవలందిస్తున్నాయి. ఇన్సూరెన్స్ పాలసీలు అనగానే ప్రజలకు ఠక్కున బీమా ఏజెంట్లే గుర్తొస్తారు. ఇటీవల కాలంలో కార్యకలాపాలు విస్తరిస్తుండటం, నూతన విధానాలు అనుసరిస్తుండడం వంటి కారణాలతో పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్స్ అనే కొత్త హోదాకు సంస్థలు శ్రీకారం చుట్టాయి.

పీఓఎస్‌పీ అంటే

- ✦ బీమా సంస్థ అందించే పాలసీలను విక్రయించే వ్యక్తులే.. పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్స్(పీఓఎస్‌పీ). కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో బీమా పాలసీల పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది. వాటి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఇలాంటి వారి వద్దకు వెళ్లి.. ఆయా పాలసీలతో ప్రయోజనాలు.. సంస్థ అందించే సేవల గురించి వివరించి.. మెప్పించి కొనేలా ఒప్పించాల్సి ఉంటుంది. అందుకు దోహదం చేసే వారే.. పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్స్!! మరోవైపు జాబ్ మార్కెట్‌లో లే–ఆఫ్స్, కొత్త కొలువుల జాడ లేని పరిస్థితుల్లో బీమా కంపెనీల్లో పీఓఎస్‌పీ ఉద్యోగాలు.. యువతకు ఆదాయార్జనకు చక్కటి మార్గంగా నిలుస్తున్నాయని చెప్పొచ్చు.
- ✦ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు » థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ సంస్థలు » మోటార్ ఇన్సూరెన్స్ సంస్థల్లో పీఓఎస్‌పీలుగా ఉపాధి లభిస్తుంది.

పీఓఎస్‌పీ నియామకానికి అర్హతలు

పీఓఎస్‌పీగా చేరేందుకు పదో తరగతి నుంచి ప్రొఫెషనల్ డిగ్రీ అర్హతలున్న వారి వరకూ.. ప్రతి ఒక్కరూ అర్హులే. అభ్యర్థులకు కావల్సిందల్లా బీమా సంస్థ అందించే పాలసీలు, వాటి ప్రత్యేకతలు, లభించే ప్రయోజనాల గురించి వినియోగదారులకు వివరించగలిగే నైపుణ్యం మాత్రమే!

- ✦ కనీసం పదో తరగతి ఉత్తీర్ణత ఉండాలి.
- ✦ కనీస వయో పరిమితి 18 ఏళ్లు.
- ✦ ఇన్సూరెన్స్ సంస్థలు నిర్వహించే శిక్షణకు హాజరవ్వాలి
- ✦ ఆ తర్వాత నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత తప్పనిసరి. అప్పుడే పీఓఎస్‌పీగా కార్యకలాపాలు నిర్వహించే అవకాశం.

పార్ట్–టైమ్, ఫుల్–టైమ్

పీఓఎస్‌పీగా... పార్ట్–టైమ్, ఫుల్–టైమ్ రెండు విధానాల్లోనూ పనిచేసే వెసులుబాటు ఉంది. ఇప్పటికే ఒక ఉద్యోగం చేస్తున్న వారు కూడా పార్ట్–టైమ్‌గా.. ఏదైనా ఒక బీమా సంస్థలో చేరి.. పాలసీలు విక్రయిస్తూ అదనపు ఆదాయం సమకూర్చుకోవచ్చు. అదేవిధంగా మహిళలు, ఉన్నత విద్య కోర్సులు చదువుతున్న విద్యార్థులు కూడా పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్స్‌గా చేరి ఆదాయార్జన దిశగా అడుగులు వేయొచ్చు.

కమిషన్ రూపంలో ఆదాయం

పీఓఎస్‌పీలకు స్థిర వేతనం లేనప్పటికీ.. కమిషన్ రూపంలో ఆయా బీమా సంస్థల నుంచి ఆదాయం పొందొచ్చు. విక్రయించిన పాలసీ.. దానికి సంబంధించి వార్షిక ప్రీమియం ఆధారంగా.. సదరు ప్రీమియం మొత్తంలో 5శాతం నుంచి 15 శాతం వరకు కమిషన్‌గా లభిస్తోంది. అంటే..ఏడాదికి రూ.లక్ష ప్రీమియం ఉండే ఒక పాలసీని విక్రయిస్తే... కనిష్టంగా రూ.5వేలు.. గరిష్టంగా రూ.15వేలు పొందొచ్చు. ఈ కమిషన్ మొత్తం ఆయా ఇన్సూరెన్స్ సంస్థల విధి విధానాలను బట్టి ఉంటుంది. ప్రస్తుతం మోటార్ బీమా పాలసీల విషయంలో ఈ కమిషన్ మరింత ఎక్కువగా ఉంటోంది.

బీమా రంగంలో పీఓఎస్‌పీ కొలువులకు డిమాండ్

పార్ట్‌టైమ్‌గానూ ఆదాయ ఆర్జనకు అవకాశం

శిక్షణ తప్పనిసరి

ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం–ఒక సంస్థ పీఓఎస్‌పీలను నియమించేముందు సదరు అభ్యర్థికి 15 గంటలపాటు శిక్షణనివ్వాలి. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత పరీక్ష నిర్వహించాలి. ఆ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తేనే పీఓఎస్‌పీగా నియామకం ఖరారు చేయాలి. శిక్షణ పూర్తి చేసుకున్నట్లు సర్టిఫికెట్ కూడా ఇవ్వాలి. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 15 రోజుల్లోపు నియామక పత్రం అందించాలి. శిక్షణకు సంబంధించిన నమూనా సిలబస్‌ను కూడా ఐఆర్‌డీఏఐ రూపొందించింది. ఇన్సూరెన్స్ సంస్థలు సిలబస్‌కు అనుగుణంగానే శిక్షణనివ్వాల్సి ఉంటుంది. వాస్తవానికి పీఓఎస్‌పీల నియామకం, శిక్షణ, పరీక్ష కోణంలో ఐఆర్‌డీఏఐ గతంలో ప్రత్యేకంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని.. పరీక్ష నిర్వహణకు నియమించింది. ఇన్సూరెన్స్ సంస్థల నుంచి వచ్చిన వినతుల మేరకు ఆ పరీక్షను రద్దు చేసి.. సదరు కంపెనీలే అంతర్గత శిక్షణనిచ్చి పరీక్ష నిర్వహించే వెసులుబాటు కల్పించింది.

ధ్రువీకరణ పత్రాలు

పీఓఎస్‌పీగా చేరాలనుకుంటున్న అభ్యర్థులు.. చేరుతున్న బీమా కంపెనీకి అకడమిక్ సర్టిఫికెట్లతో పాటు కేవైసీగా పిలిచే వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలు (ఐడెంటిటీ ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్ ప్రూఫ్) అందించాల్సి ఉంటుంది. అలా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన వారినే శిక్షణకు అనుమతించి.. దాని ఆధారంగా పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధిస్తేనే ఆఫర్ లెటర్ ఇవ్వాల్సి ఉంటుంది.

పీఓఎస్‌పీ.. మౌలిక వసతులు

పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్స్‌గా నియామకం ఖరారు చేసుకొని ఫ్రీలాన్స్ విధానంలో పాలసీలు విక్రయించేందుకు.. ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్ లేదా స్మార్ట్ ఫోన్ ఉంటే సరిపోతుంది. ప్రస్తుతం కొన్ని బీమా సంస్థలు వీటిని కూడా అందిస్తున్నాయి. ఎక్కువ సంఖ్యలో పీఓఎస్‌పీలను నియమించుకుంటూ.. అధిక సంఖ్యలో పాలసీల విక్రయం దిశగా ప్రయత్నిస్తున్నాయి.

పీఓఎస్‌పీ కెరీర్.. ముఖ్యాంశాలు

- ✦ పార్ట్–టైమ్, ఫుల్–టైమ్ విధానంలో అదనపు ఆదాయార్జనకు అవకాశం
- ✦ పదో తరగతి అర్హతతోనే నియామకం ఖరారు చేసుకునే వీలు
- ✦ పీఓఎస్‌పీల నియామకంవైపు మొగ్గు చూపుతున్న ఇన్సూరెన్స్ సంస్థలు
- ✦ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, కంపెనీల డైరెక్ట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌లే పీఓఎస్‌పీలను నియమించుకునే అవకాశం.
- ✦ సంస్థల విధానాలను బట్టి వార్షిక ప్రీమియం మొత్తంలో 5 శాతం నుంచి 15 శాతం మేరకు కమిషన్ రూపంలో ఆదాయం

వాక్‌చాతుర్యం, అవగాహన

పీఓఎస్‌పీగా రాణించేందుకు పలు నైపుణ్యాలు అవసరం. అవి..

- ✦ వాక్‌చాతుర్యం; » మాతృభాషతోపాటు ఇంగ్లిష్ భాషా నైపుణ్యం » మార్కెట్‌పై అవగాహన ఉండాలి.
- ✦ కొత్తగా వస్తున్న పాలసీల గురించి అవగాహన పెంచుకోవాలి.
- ✦ ఇతర ఇన్సూరెన్స్ సంస్థల పాలసీలను బేరీజు వేయడం, వాటికంటే తమ సంస్థ పాలసీలు ఎలా మేలు చేస్తాయో వినియోగదారులకు చెప్పి, వారిని ఒప్పించే నేర్పు ఉండాలి.
- ✦ వినియోగదారులు అడిగే ప్రశ్నలను ముందుగానే ఊహించి.. వాటికి సమాధానాలు సిద్ధంగా ఉంచుకోవాలి.

వినియోగదారులకు సేవలు

పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్స్‌గా నియమితులైన వారు కేవలం పాలసీ విక్రయానికే పరిమితం కాకుండా.. పాలసీ కొనసాగినంతకాలం వినియోగదారులకు అవసరమైన సేవలు అందించాల్సి ఉంటుంది. ఎందుకంటే.. ఒక పాలసీని పీఓఎస్‌పీ ద్వారా కొన్నారంటే.. సదరు పీఓఎస్‌పీనే సంస్థ ప్రతినిధిగా భావిస్తారు. వారికి ఏ సమస్య ఎదురైనా పీఓఎస్‌పీనే సంప్రదిస్తారు. సంస్థలు ఆన్‌లైన్‌లో సేవలందిస్తున్నప్పటికీ.. మన దేశంలో ముఖ్యంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇప్పటికీ సంస్థల ప్రతినిధులనే తమ సమస్యల పరిష్కారానికి సంప్రదిస్తున్నారు. పీఓఎస్‌పీగా చేరాలనుకుంటున్న వారు ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని.. తాము ఆ విధమైన సహకారం అందించగలం అనుకుంటేనే ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడం మేలు అంటున్నాయి సంస్థలు.

> **పరిస్థితులకు అనుగుణంగా సరికొత్తగా**
>
> ప్రస్తుతం బీమా కంపెనీలు పలు విభాగాల్లో పాలసీలు రూపొందిస్తున్నాయి. సంస్థల వృద్ధి ప్రధానంగా మార్కెటింగ్, సేల్స్‌పై ఆధారపడి ఉంటుంది. కంపెనీలు పరిస్థితులకు అనుగుణంగా సరికొత్తగా అడుగులు వేస్తున్నాయి. ఇది యువతకు ఉపాధి పరంగా కలిసొచ్చే అంశంగా పేర్కొనొచ్చు. ఇందులో రాణించాలనుకునే వారు నిరంతరం ఇన్సూరెన్స్ రంగంలో మార్పులు, ప్రభుత్వ నిబంధనలు తెలుసుకుంటూ ఉండాలి. అప్పుడే సదరు సంస్థ దీర్ఘకాలం ఒక వ్యక్తిని పీఓఎస్‌పీగా కొనసాగించే అవకాశం ఉంటుంది.
>
> – కె.అజయ్ కుమార్, రీజనల్ మేనేజర్, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ

సప్లయ్ చైన్.. కొలువులు షైనింగ్

ఆన్‌లైన్‌లో ఫుడ్, ఇతర గృహోపకరణాలను కొనుగోలు చేస్తుంటాం. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన వస్తువులు డోర్ వద్దకే వస్తాయి. ఇదంతా ఎలా సాధ్యమైందని ఎప్పుడైనా ఆలోచించారా?! దీని వెనుక సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ఈ రంగం కరోనా సృష్టించిన ప్రతికూలతలు తట్టుకొని ఉద్యోగాలు అందిస్తోంది. ఈ నేపథ్యంలో.. సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్ అకడెమిక్ కోర్సులు, సర్టిఫికేషన్స్, డిమాండింగ్ స్కిల్స్, జాబ్ ప్రొఫైల్స్‌పై ప్రత్యేక కథనం...

కెరీర్ గైడెన్స్

సప్లయ్ చైన్

వస్తువులు లేదా సేవలకు సంబంధించి ముడి సరుకు సరఫరా నుంచి వినియోగదారుడికి సదరు వస్తువులు/సేవలు చేరే వరకు జరిగే మొత్తం ప్రక్రియనే సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్ అంటారు. ఈ మొత్తం టాస్కును పూర్తి చేసేందుకు కంపెనీలు సప్లయర్స్‌తో ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంటాయి. ఇందులో ముడి సరకుల సరఫరాదారులు, సాంకేతికత సేవల ప్రొవైడర్లు, డెలివరీ ఆర్గనైజర్లు తదితరులు సప్లయర్స్‌గా ఉంటారు.

ఆ ఆరు కీలకం

- సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్‌లో ఆరు విభాగాలు కీలకంగా వ్యవహరిస్తాయి. అవి.. ప్లానింగ్, సోర్సింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, డెలివరీ అండ్ లాజిస్టిక్స్, రిటర్నింగ్, ఉపయోగం.
- **ప్లానింగ్:** ఇందులో ఉత్పత్తి లేదా సేవలకు సంబంధించి వినియోగదారు డిమాండ్‌కు తగ్గట్టు అవసరమైన వనరులను సమకూర్చుకోవడం, వాటి నిర్వహణ ప్రధానమైన విధులు. సప్లయ్‌చైన్ (సరఫరా గొలుసు) ఏర్పాటు, సమర్థ నిర్వహణ, నాణ్యమైన సేవల డెలివరీ, కంపెనీ లక్ష్యాలు ఇందులో కీలక అంశాలుగా ఉంటాయి.
- **సోర్సింగ్:** ఇందులో వస్తు ఉత్పత్తి, సేవల సరఫరాకు అవసరమైన ముడిసరుకు, కోర్ సేవలు ప్రధాన విధులుగా ఉంటాయి. అలాగే సప్లయర్స్‌తో సంబంధాలు నెరపడం, ఆర్డర్ల స్వీకరణ, జాబితా నిర్వహణ, చెల్లింపులు తదితరాలు కీలకం.
- **మాన్యుఫ్యాక్చరింగ్:** ముడిసరుకులను ఎంచుకోవడం, వస్తు ఉత్పత్తి, నాణ్యత పరీక్షలు, షిప్పింగ్–డెలివరీలకు సంబంధించి ప్యాకేజీలు ఇందులో ప్రధాన విధులు.
- **డెలివరీ అండ్ లాజిస్టిక్స్:** వినియోగదారుల ఆర్డర్లను సమన్వయం చేసుకోవడం, డెలివరీ షెడ్యూలింగ్, గూడ్స్ సరఫరా, కస్టమర్ ఇన్‌వాయిస్, చెల్లింపుల స్వీకరణ.. ఈ విభాగంలో భాగంగా ఉంటాయి.
- **రిటర్నింగ్:** నెట్‌వర్క్ ఏర్పాటు, ప్రమాణాల మేరకు లేని–స్టాక్ ఎక్కువ ఉన్న, అవసరం లేని వస్తువులను వెనక్కు తీసుకొనే వ్యవస్థలు ఇందులో ప్రధానంగా ఉంటాయి.
- **ఉపయోగం:** సమర్థమంతమైన సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్.. ఉత్పత్తి ప్రక్రియలో ఖర్చును, వృథాను తగ్గిస్తుంది. అలాగే సమయాన్ని ఆదా చేస్తుంది. రిటైల్ సెక్టార్‌నే తీసుకుంటే.. వస్తువుల అమ్మకానికి తగ్గట్టు ఎప్పటికప్పుడు వాటిని అందుబాటులో ఉంచడం.. భాగస్వాముల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరణ.. సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్‌లో ప్రధానం. కస్టమర్ డిమాండ్‌ను అంచనా వేయడం, సీజనల్–డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ధర నిర్ణయించేందుకు సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్ ఉపయోగపడుతుంది.

కొలువులు

సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఉద్యోగాల పరంగా ప్రొఫెషనల్ అర్హతలున్న వారికి ప్రాధాన్యం లభిస్తోంది. సంప్రదాయ డిగ్రీ కోర్సుల అభ్యర్థులకూ అవకాశం కల్పిస్తున్నప్పటికీ.. ఈ విభాగంలో నిర్వర్తించాల్సిన విధులను దృష్టిలో పెట్టుకుని ప్రొఫెషనల్ డిగ్రీ ఉంటే కచ్చితంగా కొలువులు దక్కుతాయని చెప్పొచ్చు. సప్లయ్‌చైన్ అంటే ఒక ప్రాడక్ట్‌ను తయారీదారు నుంచి సేకరించడం మొదలు.. క్షేత్ర స్థాయిలో వినియోగదారులకు చేరేలా డిస్ట్రిబ్యూటర్స్, రిటైల్ ఔట్‌లెట్స్ వరకూ.. అందరినీ సమన్వయం చేసుకుంటూ.. విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. అందుకే ఈ విభాగంలో అకడమిక్‌గా ప్రత్యేక అర్హతలున్న వారికి ప్రాధాన్యం లభిస్తోంది.

అకడమిక్ అర్హతలు

ప్రస్తుతం సప్లయ్‌చైన్, లాజిస్టిక్స్ విభాగాల్లోని ఉద్యోగాలు, క్షేత్ర స్థాయి నైపుణ్యాలు పొందేందుకు అకడమిక్‌గా పలు మార్గాలు అందుబాటులోకి వచ్చాయి. ఇన్‌స్టిట్యూట్‌లు సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ విభాగాలకు సంబంధించి స్పెషలైజ్డ్ కోర్సులు అందిస్తున్నాయి.

అందుబాటులో ఉన్న కోర్సులు

- పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్
- ఇంటర్నేషనల్ డిప్లొమా ఇన్ పర్చేజింగ్ అండ్ సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్
- సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ సప్లయ్‌చైన్ స్ట్రాటజీ అండ్ మేనేజ్‌మెంట్
- ఎగ్జిక్యూటివ్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్
- పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మెటీరియల్స్ మేనేజ్‌మెంట్
- గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మెటీరియల్స్ మేనేజ్‌మెంట్

ఇన్‌స్టిట్యూట్‌లు

» యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ స్టడీస్ » ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ » ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ » ఐఐఎం–కోల్‌కత » ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటీరియల్స్ మేనేజ్‌మెంట్ » నర్సీమోంజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ » మణిపాల్ యూనివర్సిటీ » సింబయాసిస్ సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ » ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లాజిస్టిక్స్. వీటితోపాటు పలు ప్రముఖ బి–స్కూల్స్, యూనివర్సిటీలు లాజిస్టిక్స్, సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌తో డిప్లొమా, పీజీ డిప్లొమా, పీజీ కోర్సులను అందిస్తున్నాయి. అదే విధంగా ఐఐఎంలు పీజీ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్‌లో ఆపరేషన్స్ స్పెషలైజేషన్‌లో లాజిస్టిక్స్‌ను ఒక కోర్సుగా బోధిస్తున్నాయి.

సప్లయ్‌చైన్‌లో ఉద్యోగాలు ఇవే

సప్లయ్‌చైన్ డిజైన్ అండ్ ప్లానింగ్ ఆఫీసర్స్

వస్తువు వేర్‌హౌస్ నుంచి రిటైల్ ఔట్‌లెట్ లేదా వినియోగదారుడికి చేరే వరకూ.. పలు స్థాయిల్లో అనుసరించాల్సిన విధానాలు, ప్రణాళికల రూపకల్పన.. సప్లయ్‌చైన్ డిజైన్ అండ్ ప్లానింగ్ ఆఫీసర్స్ ముఖ్యమైన విధిగా ఉంటుంది. వీరు రూపొందించే ప్రణాళికలపైనే ఆయా ప్రొడక్ట్‌లకు సంబంధించిన ప్యాకింగ్, డెలివరీ తదితర అంశాలు ఆధారపడి ఉంటాయి. వాస్తవానికి సప్లయ్ చైన్ విభాగంలో ఇది కీలకమైన బాధ్యత అని చెప్పొచ్చు. అందుకే ఈ స్థాయిలో ఉద్యోగాలకు సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్‌లో స్పెషలైజ్డ్ డిగ్రీ, డిప్లొమా అర్హతలున్న వారిని కంపెనీలు నియమించుకుంటున్నాయి. అదే విధంగా వేతనాలు కూడా సగటున రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు అందిస్తున్నాయి.

ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్స్

టార్గెట్ కస్టమర్స్, వారికి అవసరమైన వస్తువులను గుర్తించడం, ఉత్పత్తిదారులతో సంప్రదింపులు ప్రధాన విధిగా ఉంటుంది. వీరికి సగటున రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనాలు లభిస్తున్నాయి.

డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మేనేజర్స్

ఈ–కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ సంస్థలకు వస్తువులను వేగంగా డెలివరీ చేయడం అత్యంత కీలక అంశంగా ఉంటుంది. సంస్థలు అన్ని ప్రాంతాల్లోని డిస్ట్రిబ్యూటర్స్‌తో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. సంస్థకు వచ్చిన ఆర్డర్/ప్రాడక్ట్ వివరాలను సదరు డిస్ట్రిబ్యూటర్‌కు తెలియజేయడం..తద్వారా ప్రాడక్ట్‌ను సమీపంలోని తమ వేర్‌హౌస్‌కు రప్పించేలా చేస్తున్నాయి. ఇందుకోసం డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మేనేజర్స్‌ను నియమించుకుంటున్నాయి. నిరంతరం డిస్ట్రిబ్యూటర్స్‌తో సంప్రదింపులు సాగించడం వీరి ప్రధాన విధిగా ఉంటుంది.

సప్లయ్‌చైన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్స్

వీరు సప్లయ్‌చైన్ డిజైన్ ఆఫీసర్స్ రూపొందించిన ప్రణాళిక ఆధారంగా అన్ని స్థాయిల్లో పర్యవేక్షణ చేస్తుంటారు. వీటితోపాటు ఈ విభాగంలో ఇన్వెంటరీ మేనేజర్స్, పర్చేజింగ్ ఎగ్జిక్యూటివ్స్ వంటి కొలువులు లభిస్తున్నాయి.

సప్లయ్ చైన్... ముఖ్యాంశాలు

పలు స్టాఫింగ్ సంస్థల అంచనా ప్రకారం–రానున్న నాలుగేళ్లలో సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్ విభాగాల వారీగా లభించనున్న కొత్త ఉద్యోగాల వివరాలు.

- 2022 నాటికి ప్యాకింగ్ బాయ్స్ నుంచి ప్రొక్యూర్‌మెంట్ అనలిస్టుల వరకు దాదాపు మూడు మిలియన్ల ఉద్యోగాలు.
- ట్రాన్స్‌పోర్టేషన్ విభాగంలోనే దాదాపు ఎనిమిది లక్షల ఉద్యోగాలు.
- వేర్‌హౌసింగ్‌లో 1.2 లక్షల ఉద్యోగాలు
- ప్యాకేజింగ్‌లో 40 వేల ఉద్యోగాలు
- కొరియర్ సర్వీస్‌లో 60 వేల ఉద్యోగాలు
- సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్‌లో తొంభై వేల ఉద్యోగాలు
- ప్రధాన ఉపాధి వేదికలుగా నిలుస్తున్న ఈ–కామర్స్, రిటైల్, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, ఆటోమోటివ్ సెక్టార్స్.

దిక్సూచి

విజయవాడ ● సోమవారం 19 అక్టోబరు 2020

ఇంటర్‌లో బయాలజీ విద్యార్థుల్లో ఎక్కువ మంది దృష్టి మెడిసిన్‌పై ఉంటుంది. సరైన ర్యాంక్ రాకపోవడం కాదంటే మరొక కారణంతో మెడిసిన్‌లో సీటు రాకపోవచ్చు. అంతమాత్రాన నిరాశ చెందాల్సిన అవసరమే లేదు. వైద్యరంగంలో మరో రూపంలో నిలదొక్కుకునేందుకు పారామెడికల్ కోర్సులు ఉపయోగపడతాయి. మరో విశేషం ఏమిటంటే ఈ కోర్సులు చేసిన అభ్యర్థులు నేరుగా ఉద్యోగం చేయవచ్చు. లేదంటే సొంతంగా ఉపాధి పొందవచ్చు. ఇప్పుడు అవేమిటో చూద్దాం.

హెల్పింగ్ హ్యాండ్స్

పారా మెడికల్ కోర్సులు

ఆప్టోమెట్రిక్ టెక్నాలజీ

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు. అటువంటి నేత్రాలకు అనుకోనిది ఏమైనా జరిగితే జీవితం అంధకారమవుతుంది. మానవ శరీరంలో అంతటి ప్రాధాన్యం కలిగిన కళ్లకు చికిత్స అందించేందుకు దోహదపడేదే ఆప్టోమెట్రిక్ టెక్నాలజీ.

ఈ కోర్సు కాల వ్యవధి మూడు సంవత్సరాలు. కోర్సు పూర్తిచేసిన వారు ఆస్పత్రుల్లో ఆప్టోమెట్రిస్ట్‌గా ఉద్యోగావకాశం పొందవచ్చు. అనుభవం సంపాదించిన తరవాత ఆప్టోమెట్రి టెక్నీషియన్స్‌గా స్థిరపడవచ్చు. ప్రైవేటు రంగంలో పని చేసిప్పటికీ మంచి ఆదాయం పొందవచ్చు.

ఇమేజింగ్ టెక్నాలజీ

మానవ శరీరంలో రోగ నిర్ధారణలో ఈ కోర్సు పూర్తిచేసిన వారు ప్రముఖపాత్ర వహిస్తారు. ఈ కోర్సు చదివినవారు ఎక్స్‌రే టెక్నీషియన్స్, ఎంఆర్‌ఐ, సిటీ స్కానర్స్‌గా ఆస్పత్రుల్లో ఉద్యోగాలు సంపాదించవచ్చు. సొంతంగా ల్యాబ్‌లు నిర్వహించుకోవచ్చు. డయాగ్నస్టిక్ సెంటర్స్‌లో స్థిరపడవచ్చు.

కోర్సు కాల వ్యవధి మూడు సంవత్సరాలు.

అనస్థీషియా & ఆపరేషన్ టెక్నాలజీ

రోగికి శస్త్రచికిత్స సమయంలో మత్తుమందు ఎంతో అవసరం. ఇందుకు ప్రత్యేకమైన నిపుణులు కావాలి. రోగికి ఎంత మోతాదులో మత్తుమందు ఇవ్వాలి అనేది వీరే నిర్ణయిస్తారు. ఓ సర్వే ప్రకారం దేశంలో లక్షమందికి ఒక మత్తుమందు వైద్యుడు ఉన్నారు. అందువల్ల ఈ నిపుణులకు అద్భుత అవకాశాలు ఉంటాయని చెప్పవచ్చు.

శస్త్రచికిత్సకు అవసరమయ్యే సరంజామాను వీరే నిర్ణయించాల్సి ఉంటుంది. రోగిని ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకురావడం నుంచి తిరిగి తీసుకువెళ్లే వరకు వీరి పాత్ర కీలకం. ఈ కోర్సు చేసినవారు ఆస్పత్రుల్లో ఓటీ టెక్నీషియన్స్, వైద్యులకు సహాయకులుగా ఉద్యోగవకాశాలు పొందవచ్చు. అనుభవం సంపాదించిన తరవాత ఎనస్థీషియా టెక్నీషియన్స్‌గా సొంతగా స్థిరపడవచ్చు.

కోర్సు కాలవ్యవధి మూడు సంవత్సరాలు.

కార్డియాక్ కేర్ టెక్నాలజీ & కార్డియో వాస్క్యులర్ టెక్నాలజీ

మానవ శరీరంలో గుండె ప్రధానమైంది. గుండె సంబంధిత, రక్తనాళాల పనితీరు తదితరాలను ఈ కోర్సులో బోధిస్తారు. ఓపెన్ హార్డ్ సర్జరీ, పేస్‌మేకర్, స్టంట్స్ అమరిక వంటి వాటిలో ఈ నిపుణుల పాత్ర ఎంతో కీలకం.

ఈ కోర్సు పూర్తిచేసినవారు ఆస్పత్రుల్లో ఓటీ అసిస్టెంట్స్‌గా ఉద్యోగం సంపాదించవచ్చు. తగిన అనుభవంతో టెక్నీషియన్స్‌గా, క్యాత్ లాబ్ విభాగంలో ఉద్యోగులుగా స్థిరపడే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

కోర్సు కాలవ్యవధి మూడు సంవత్సరాలు.

పెర్‌ఫ్యూజన్ టెక్నాలజీ

గుండెకు సంబంధించిన వ్యాధులను అరికట్టడం, చికిత్స విధానం వంటివి ఈ కోర్సులో భాగం. గుండె, ఊపిరితిత్తుల పర్యవేక్షణ, చికిత్సలో ఈ నిపుణుల పాత్ర ముఖ్యం. కోర్సు చదివినవారు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌లలో సర్జన్స్ అసిస్టెంట్స్, ఓటీ టెక్నీషియన్స్‌గా స్థిరపడవచ్చు.

కోర్సు కాలవ్యవధి మూడు సంవత్సరాలు.

న్యూరో ఫిజియాలజి టెక్నాలజీ

నరాల సంబంధిత వ్యాధుల చికిత్స, రోగి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై విజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా ఈ కోర్సులో భాగం. నరాలు, కండరాల పనితీరును కూడా బోధిస్తారు. ఈ కోర్సు చదివి పూర్తిచేసినవారు ఆస్పత్రుల్లో న్యూరో సర్జన్స్, న్యూరో ఫిజిషియన్స్, న్యూరాలజిస్టులకు అసిస్టెంట్‌లుగా సేవలు అందించవచ్చు. సొంతగా క్లినిక్‌లు ఏర్పాటు చేసుకోవచ్చు.

కోర్సు కాలవ్యవధి మూడు సంవత్సరాలు.

మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ

ఎవరైనా ఏదైనా వ్యాధితో బాధపడుతుంటే అందుకు గల కారణాలను తెలిపేవారే మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో వీరు కీలకపాత్ర వహిస్తారు. ఈ కోర్సులో వ్యాధుల నిర్ధారణ, సమాచార సేకరణ, శాంపిల్స్ సేకరణ తదితర అంశాలు నేర్చుకుంటారు. కోర్సు పూర్తిచేసినవారు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్‌గా స్థిరపడవచ్చు. ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలు అపారం.

కోర్సు కాలవ్యవధి మూడు సంవత్సరాలు.

రెనాల్ డయాలసిస్ టెక్నాలజీ



రక్తాన్ని శుద్ధి చేయడం కిడ్నీల విధి. వీటి పనితీరులో ఏదైనా ఇబ్బంది ఏర్పడితే ఆ వ్యక్తికి డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. మనదేశంలో చాలామంది కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ చికిత్సను నిపుణులైన వారి పర్యవేక్షణలోనే చేయాలి. దీంతో ఈ నిపుణులకు ఎంతో డిమాండ్ ఉంది. ఈ కోర్సు చేసినవారు డయాగ్నసిస్టులుగా డయాలసిస్ సెంటర్లు, ఆస్పత్రుల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది. సొంతగా ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకోవచ్చు.

కోర్సు కాలవ్యవధి మూడు సంవత్సరాలు.

బీఎస్సీ నర్సింగ్

రోగికి సేవ విషయంలో నర్సింగ్ ప్రధానమైంది. అందుకే వైద్యరంగంలో ఈ వృత్తిని అత్యుత్తమమైనదిగా పేర్కొంటారు. రోగికి వైద్య చికిత్సతోపాటు మానసిక చికిత్స అవసరమే. దీనిని అందించేవారే నర్సులు. నర్సింగ్ నైపుణ్యాలను ఈ కోర్సులో భాగంగా నేర్పిస్తారు. థియరీతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా నేర్పుతారు. రోగికి చేయాల్సిన ప్రథమ చికిత్స నుంచి వైద్యానికి సంబంధించిన అన్ని విషయాలను నేర్పుతారు.

కోర్సు కాలవ్యవధి మూడు సంవత్సరాలు

బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపి

ఏదైనా ప్రమాదాలు లేదా వృద్ధాప్యంతో శరీర భాగాల్లో ఏవైనా కదలికలు ఏర్పడితే వాటికి ఫిజియోథెరపి ద్వారా వారికి చికిత్స అందించవచ్చు. ఎముకలు విరిగినా, పక్కకు జరిగినా, దెబ్బలు తగిలనా ఈ చికిత్స ద్వారా సరిచేయవచ్చు. మానవ శరీరంలో వివిధ భాగాలు, వాటి అమరిక తదితర విషయాల గురించి కోర్సులో బోధిస్తారు. శిక్షణ పొందిన ఫిజియోథెరపిస్టులకు ఎంతో డిమాండ్ ఉంది. మంచి జీతభత్యాలు అందుతాయి. సొంతగా ఆస్పత్రిని నిర్వహించుకోవచ్చు.

కోర్సు కాలవ్యవధి నాలుగున్నర సంవత్సరాలు.

సైంటిస్ట్‌నవుతా

నీట్ ఆరో ర్యాంకర్ గుత్తి చైతన్య సింధు

నాకు ఫిజిక్స్ అంటే ఇష్టం. సైంటిస్ట్ కావాలన్నది నా ఆకాంక్ష. మెడిసిన్ అందుకు అడ్డంకి కాదని నా తల్లిదండ్రులు చెప్పారు. దాంతో ఇటువైపు మొగ్గుచూపాను. ఇప్పుడు ఈ ర్యాంక్‌తో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరాలనుకుంటున్నాను.

ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఒక టైమ్ టేబుల్ ప్రకారం చదువుకునే దాన్ని. రెసిడెన్షియల్ హాస్టల్‌లో ఉండి చదువుకున్నాను. సైన్స్ మీద ఆసక్తి ఉండటంతో నాకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. ఒక వేళ ఒత్తిడి అనిపిస్తే అమ్మతో మాట్లాడేదాన్ని. వెంటనే అన్నీ హుష్ కాకి అన్నట్టు ఎగిరిపోయేవి. మ్యూజిక్ హాబీ. కీబోర్డ్, గిటార్ మరీ ఇష్టం. వాటికి నాకు సమయం ఉండేది. నిజానికి ఒత్తిడి లేకుండానే ఇప్పటివరకు నా చదువు కొనసాగింది.

> **స్వస్థలం:** గుంటూరు జిల్లా తెనాలి
> **నాన్న:** కోటేశ్వర ప్రసాద్(డాక్టర్)
> **అమ్మ:** సుధారాణి(డాక్టర్)
> **చెల్లి:** గౌతమి(ఇంటర్)

మొదటే చెప్పినట్టు ఫిజిక్స్ నాకు బాగా ఇష్టమైన సబ్జెక్టు. అందులో థియరీ, కాన్సెప్టులు క్షుణ్ణంగా నేర్చుకునేదాన్ని. తరవాత వేర్వేరు ప్రాబ్లెమ్స్ బాగా ప్రాక్టీస్ చేసేదాన్ని. హెచ్‌సి వర్మ బుక్ సహా వేర్వేరు పుస్తకాలు చదివేదాన్ని ఎన్ని ఎక్కువ ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేస్తే అంత మంచిదన్నమాట. కెమిస్ట్రీ, బయాలజీకి ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలు సరిపోతాయి. ఫిజికల్ కెమిస్ట్రీలో ప్రాబ్లెమ్స్ బాగా చేయాలి. బయాలజీలో పాఠ్యపుస్తకాల్లో ఉన్న డయాగ్రమ్స్ కూడా ముఖ్యమే. వాటి భాగాలు సహా అన్నీ నేర్చుకోవాలి. పుస్తకాలను ఎంత లోతుగా, క్షుణ్ణంగా చదువుకుంటే అంత మంచిది. కాలేజీలో మెటీరియల్ కూడా బాగుండేది. పుస్తకాల్లో లభ్యంకాని ప్రాబ్లెమ్స్ ఇచ్చి సాల్వ్ చేయించే వారు. ఎక్కడా ఛాన్స్ ఇవ్వకుండా పర్ఫెక్ట్‌గా ప్రిపేరయ్యాను.

చదువు ఎక్కడా ఆపకూడదు. అది నిరంతరాయంగా సాగాలి. మాక్‌టెస్టుల్లో ఎప్పుడైనా మార్కులు తగ్గితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పొరపాట్లు గ్రహించడం, అవి పదేపదే జరగకుండా చూసుకోవడం, వేగం పెంచుకోవడం ద్వారా లక్ష్యానికి చేరువ అయ్యేందుకు ఎవరైనా ప్రయత్నం చేయాలి.

స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ అంటే ఆసక్తి

నేను కామర్స్‌తో డిగ్రీ చదువుతూ సీఏకు సిద్ధం అవుతున్నాను. ఇంట్లో వాళ్ల ఒత్తిడి మేరకు ఇందులో చేరినప్పటికీ నాకు దీనిలో ఏమీ ఆసక్తి లేదు. స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ గురించి విన్నాను. అందుకు సంబంధించిన కోర్సులు చేస్తే ఎలా ఉంటుందా అని ఆలోచిస్తున్నాను. సలహా ఇవ్వగలరు.

- హేమంత్, సికింద్రాబాద్

బ్రాడ్‌గా చెప్పాలంటే క్రీడలు, ప్రొఫెషనలిజం రెంటి మిశ్రమమే స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్. క్రీడాకారులను, వారి నైపుణ్యాలను మెరుగుపర్చడం, స్పోర్ట్స్ ఈవెంట్స్‌ను నిర్వహించడం మాత్రమే స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్‌గా చాలా మంది అనుకుంటారు. స్పాన్సర్‌షిప్స్, క్రీడల ప్రమోషన్, మీడియా కవరేజ్, క్రీడల రీసెర్చ్, డేటా నిర్వహణ, స్టేడియం మేనేజ్‌మెంట్, ఈవెంట్స్ బ్రాడ్‌కాస్ట్ తదితరాలన్నీ కూడా ఇందులోకే వస్తాయి. ఈ రంగంలోకి వెళ్లాలనుకుంటే ఎలాంటి శిక్షణ అవసరం లేదు. అయితే బేసిక్ డిగ్రీ, క్రీడల పట్ల ఆసక్తి, బిజినెస్‌ను పెంచగలగడం, మేథమెటికల్ మైండ్, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే ఇందులో రాణించగలుగుతారు. అయితే క్రీడేతర రంగాల నుంచి ఇందులోకి వచ్చేవారికి ఎంట్రీ అంతసులువుగా దొరకదు. దీనికి సంబంధించిన సర్టిఫికెట్ ఇందులోకి ఈజీగా వెళ్లవచ్చు.

మీ విషయానికి వస్తే బీకాం డిగ్రీ, కొద్దిగా సీఏ బేస్ ఉపయోగపడవచ్చు. అందుకే మీరు ఏమేరకు అనుకుంటే అంతవరకు సీఏను పూర్తి చేయండి. బీకాం కాగానే ఎంబిఏ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ కోర్సులో చేరండి. దేశంలోని కొన్ని సంస్థలు ఈ కోర్సును అందిస్తున్నాయి.

దీనికి సంబంధించి కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఒక సంవత్సరం కోర్సును అందిస్తోంది. ఢిల్లీ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ కూడా ఇలాంటి ఒక కోర్సును అందిస్తోంది. తమిళనాడులోని అలగప్ప యూనివర్సిటీలో ఒక సంవత్సరం డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ కోర్సు ఉంది. ముంబైలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్, నేషనల్ అకాడమి ఆఫ్ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్‌లో కూడా ఈ కోర్సు ఉంది.

బేసిక్ డిగ్రీ, క్రీడల పట్ల ఆసక్తి, బిజినెస్‌ను పెంచగలగడం, మేథమెటికల్ మైండ్, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్‌లో రాణించగలుగుతారు.

వివరాలు ఇవిగో...

ఇంటర్ ఏ గ్రూప్‌లో చేర్చాలి?

మా అమ్మాయి పదో తరగతి పాసైంది. మేము పెద్దగా చదువుకోలేదు. ఇంటర్ ఏ గ్రూప్‌లో చేర్చాలో అర్థం కావడం లేదు. మార్కులపరంగా చూస్తే అమ్మాయి స్కూల్‌లో తొలి మూడు స్థానాల్లో ఉంటుంది. టీచర్ల దగ్గరి నుంచి అందరూ సైన్స్ తీసుకొమ్మని సలహా ఇస్తున్నారు. అమ్మాయేమో జర్నలిస్టు అవుతా, దానికి సంబంధించిన కోర్సు చదువుతా అంటోంది. మాకు ఎందులో చేర్పించాలో అర్థం కావడం లేదు. సలహా ఇవ్వగలరు?

- మహాలక్ష్మి, విజయనగరం

మీకొచ్చిన సందిగ్ధత, సందేహం పదో తరగతి చదువుతున్న చాలామంది తల్లిదండ్రులకు వస్తుంది. ఇంటర్‌లో ఏ గ్రూప్ చదివించాలనేది పలు కారణాలపై ఆధారపడి ఉంటుంది. చదువు పూర్తయిన తరవాత ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి? ఉన్నత విద్యావకాశాలు ఏమిటి? తల్లిదండ్రుల ఆర్థిక స్థోమత, విద్యార్థికి ఏ సబ్జెక్టుపై ఆసక్తి ఉంది తదితరాలపై ఆధారపడి గ్రూపు ఎంపిక చేస్తే బాగుంటుంది. సైన్స్ సబ్జెక్టు చదివిన వారికి డిగ్రీలో సైన్స్, ఆర్ట్స్ రెండు అవకాశాలూ ఉంటాయి. ఇంటర్‌లో ఆర్ట్స్ చదివితే డిగ్రీ ఆర్ట్స్ మాత్రమే చదవాలి. ఈ ఉద్దేశంతోనే మీ అమ్మాయి చదివే స్కూల్లోని టీచర్లు సైన్స్‌వైపు వెళ్లమని సలహా ఇస్తున్నారు. ఇంటర్‌లో సైన్స్ తీసుకున్నా డిగ్రీకి వచ్చేప్పటికీ అది చదవాలని లేదు. ఎకనామిక్స్ లేదా సైకాలజీ తదితర సబ్జెక్టులవైపు కూడా చూడొచ్చు. చదువులో మెరుగ్గా ఉన్న ప్రతీ విద్యార్థీ సైన్స్ తీసుకోవాలనేమీ లేదు. కామర్స్, హ్యూమానిటీస్ తదితరాలవైపు వెళ్లేవారు కూడా ఉంటారు. మీ అమ్మాయికి మేథ్స్‌పై ఆసక్తి ఉంటే ఎంఇసి తీసుకోవచ్చు. కొంత భిన్నంగా ఉంటుంది. అలా కాకుండా జర్నలిజం ఆసక్తి అంటోంది కాబట్టి, మేథ్స్ వదిలేసి ఆర్ట్స్ గ్రూప్‌లో చేరినప్పటికీ లా, మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం, డిజైన్, హోటెల్ మేనేజ్‌మెంట్ లాంటి రంగాల వైపు వెళ్లవచ్చు. పోటీ పరీక్షలనేవి మరో ఆప్షన్. ప్రతీ అర్హతకు తగిన ఉద్యోగాలు కొన్ని ఉంటాయి. అమ్మాయి ఆసక్తి ఆధారంగా నిర్ణయం తీసుకుంటే మేలు.



చదువులో మెరుగ్గా ఉన్న ప్రతీ విద్యార్థీ సైన్స్ తీసుకోవాలనేమీ లేదు. కామర్స్, హ్యూమానిటీస్ తీసుకోవచ్చు. మేథ్స్‌పై ఆసక్తి ఉంటే ఎంఇసి తీసుకోవచ్చు. జర్నలిజం ఆసక్తి అంటోంది కాబట్టి తదుపరి అటువైపు కూడా వెళ్ళవచ్చు. ఆప్షన్స్ మన చేతిలో ఉంటాయి.

గోవర్ధనం కిరణ్‌కుమార్

చిరునామా:
వివరాలు ఇవిగో,
కేరాఫ్ ఎడ్యుకేషన్ డెస్క్,
ఆంధ్రజ్యోతి, ప్లాట్ నెం.76,
రోడ్ నెం.70,
అశ్వినీ ఎన్‌క్లేవ్, హుడా హైట్స్,
జర్నలిస్ట్ కాలనీ,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం
20-10-2020

బీటెక్ ప్లస్ స్కిల్..!

దేశంలో ఎక్కువ మంది విద్యార్థులు చేరే కోర్సు.. ఇంజనీరింగ్. ఇంటర్‌లో చేరినప్పటి నుంచే బీటెక్‌లో సీటే లక్ష్యంగా చదువుతుంటారు. కష్టపడి ర్యాంకు సాధించి.. ఖర్చుకేమాత్రం వెనుకాడకుండా బీటెక్ పూర్తి చేస్తారు. దేశవ్యాప్తంగా ప్రతి ఏటా లక్షల మంది ఇంజనీరింగ్ పూర్తి చేస్తుంటే.. ఉద్యోగాలు దక్కేది మాత్రం చాలా తక్కువ మందికే! కారణం.. నైపుణ్యాలు లేకపోవడం!! బీటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా ఎలాంటి జాబ్ స్కిల్స్ పెంపొందించుకోవాలి. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్స్-అప్రెంటిషిప్ ప్రాధాన్యం; మెకానికల్, ఈసీఈ, ఈఈఈ, సీఎస్ఈ తదితర బ్రాంచ్‌ల ఫైనలియర్ విద్యార్థులు పూర్తిచేయాల్సిన జాబ్ సర్టిఫికేషన్స్, కీలకమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, బిజినెస్ స్కిల్స్‌పై ప్రత్యేక కథనం...

ఇంజనీరింగ్ స్పెషల్

తాజా ట్రెండ్స్

ప్రస్తుతం మనం డిజిటల్ ప్రపంచంలో జీవిస్తున్నాం. ఇక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్‌చైన్ టెక్నాలజీ హవా నడుస్తోంది. కాబట్టి ఇంజనీరింగ్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు, బీటెక్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు సదరు స్కిల్స్‌పై పట్టు సాధించాలి. ప్రాక్టికల్ అనుభవం పొందడంపై దృష్టిపెట్టాలి. రాబోయే రోజుల్లో ఉద్యోగాలపై ఆటోమేషన్ ప్రభావం విస్తృతంగా ఉంటుందని అంచనా. అంటే.. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు తగ్గిపోతాయని కాదు. తాజా నైపుణ్యాలున్న వారికే మెరుగైన అవకాశాలు దక్కుతాయని భావించొచ్చు. ఎందుకంటే.. మెషీన్లు పనిచేయాలంటే.. మానవ తోడ్పాటు, సహకారాలు తప్పనిసరి. కాబట్టి ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన స్కిల్స్‌పై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉద్యోగితను పెంచుకోండి

ఆధునిక ఇంజనీరింగ్‌లో వేగంగా మార్పులొస్తున్నాయి. డిజిటల్ సాంకేతికతలు వినియోగించుకొని హెల్త్‌కేర్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలు గణనీయ వృద్ధి సాధిస్తున్నాయి. కాబట్టి విద్యార్థులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న స్కిల్స్‌ను గుర్తించి.. వాటిని పెంపొందించుకోవడంపై దృష్టిపెట్టాలి. ఈ దిశగా ఏఐసీటీఈ సైతం కరిక్యులంలో పలు మార్పులు చేసింది. విద్యాసంస్థలతో కలిసి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లను నిర్వహిస్తోంది. వీటిద్వారా విద్యార్థులు కొత్త విషయాలను తెలుసుకోవడంతోపాటు ఇండస్ట్రీకి సంబంధించిన వాస్తవ పరిస్థితుల గురించి అవగాహన పొందొచ్చు.

సరికొత్త ఇంజనీరింగ్

ఇంజనీరింగ్ విద్యార్థులు తాజా టెక్నాలజీపై పట్టు సాధించడం ద్వారా ఉద్యోగ సాధనలో ముందుండొచ్చు. ప్రధానంగా » మెషీన్ లెర్నింగ్ » ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ » ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ » సైబర్ సెక్యూరిటీ » డిజిటల్ ట్విన్స్ » డేటా సైన్స్, డేటా అనలిటిక్స్ » బ్లాక్‌చైన్ టెక్నాలజీ » రోబోటిక్స్ » క్లౌడ్ కంప్యూటింగ్ తదితర లేటెస్ట్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవడం మేలు చేస్తుంది.

ఇంటర్‌డిసిప్లినరీ అప్రోచ్

భవిష్యత్తులో ఉద్యోగాలకు మల్టీ డిసిప్లినరీ, ఇంటర్ డిసిప్లినరీ పరిజ్ఞానం తప్పనిసరికానుంది. మరోవైపు మార్కెట్‌లో కొలువుల కోసం విపరీతమైన పోటీ నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో విభిన్న ఆలోచన విధానం, పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఉద్యోగ సాధనలో లాభిస్తుంది. ముఖ్యంగా.. » ఔట్ ఆఫ్ ది బాక్స్ థింకింగ్ » క్రిటికల్ థింకింగ్, కాంప్లెక్స్ ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి. అదేవిధంగా రిస్కు తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. అలాగే పరాజయాలను అంగీకరించాలి. అంతేకాకుండా విలక్షణంగా, వినూత్నంగా ఆలోచించగలగాలి.

ఇంటర్న్‌షిప్.. అప్రెంటిషిప్

ఇంజనీరింగ్ ఫ్రెషర్స్‌కు వర్క్ ఎక్స్‌పీరియెన్స్ లేకపోవడం ఉద్యోగాన్వేషణలో అడ్డంకిగా మారుతోంది. ప్రస్తుతం కంపెనీలు, రిక్రూటర్లు పని అనుభవం కలిగిన అభ్యర్థుల కోసం చూస్తున్నాయి. దాంతో కాలేజీ నుంచి ఇంజనీరింగ్ సర్టిఫికెట్ అందుకుంటే చాలు కొలువు లభిస్తుందనే పరిస్థితి ఇప్పుడు లేదు. వర్క్ ఎక్స్‌పీరియెన్స్ దిశగా ఇంజనీరింగ్ విద్యార్థులకు వాస్తవ పరిశ్రమ అనుభవాన్ని అందించడంలో ఇంటర్న్‌షిప్, అప్రెంటీస్‌షిప్‌లు ఉపయోగపడుతున్నాయి. విద్యార్థులు తమ విజ్ఞానాన్ని వాస్తవ పరిస్థితుల్లో అన్వయించేందుకు ఇంటర్న్‌షిప్/ అప్రెంటీస్‌షిప్ దోహదపడుతుంది. అందుకే ఏఐసీటీఈ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేసింది. ఏఐసీటీఈతోపాటు పీఎస్‌యూలు, మైక్రోసాఫ్ట్, గూగుల్, క్యాడ్బరీ, ఫేస్‌బుక్, ఇంటెల్, సీమెన్స్, పేటీఎం, అమెజాన్ వంటి కంపెనీలు ఇంటర్న్‌షిప్, అప్రెంటిషిప్ అవకాశాలు కల్పిస్తున్నాయి.

ఇంటర్న్‌షిప్ వేదికలు: » ఇంటర్న్‌శాల » హెల్లోఇంటర్న్ » ట్వంటీ19.కామ్ » మేక్ఇంటర్న్.కామ్ » లెట్స్ఇంటర్న్.కామ్ » వర్చువల్ ఇంటర్న్‌షిప్స్.కామ్.

కమ్యూనికేషన్ స్కిల్స్

కార్పొరేట్ రంగంలో ఉద్యోగ సాధనలో మరో కీలకమైన నైపుణ్యం.. కమ్యూనికేషన్ స్కిల్స్! ఉజ్వల కెరీర్ అవకాశాలకు పునాదులు వేయడంలో కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర విస్మరించలేనిది. కాబట్టి బీటెక్ విద్యార్థులు ఓరల్, రిటెన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించుకోవడంపై దృష్టిపెట్టాలి. ఇందుకోసం టెడ్ టాక్స్, కోర్సెరా, ఫ్లూయెంట్ యూ, డ్యూలింగో, ఉడెమీ తదితర ఆన్‌లైన్ వేదికలను ఉపయోగించుకోవచ్చు.

సర్టిఫికేషన్స్ సత్తా

కంప్యూటర్ సైన్స్

- ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బ్రాంచ్‌ల విద్యార్థులు పలు జాబ్ ఓరియెంటెడ్ సర్టిఫికేషన్స్ చేయడం లాభిస్తుంది. అవి..
- **వెబ్ డిజైనింగ్:** సీఎస్ఈ విద్యార్థులకు అందుబాటులో ఉన్న జాబ్ ఓరియెంటెడ్ కోర్సుల్లో వెబ్ డిజైనింగ్ ముందు వరుసలో ఉంటుంది. విలక్షణ, వినూత్న ఆలోచనా దృక్పథం కలిగిన విద్యార్థులకు ఈ కోర్సు చక్కగా సరిపోతుంది. వెబ్ డిజైన్ లేదా వెబ్ డెవలప్‌మెంట్ కోర్సులు వెబ్‌సైట్ రూపకల్పన, నిర్వహణ నైపుణ్యాలను అందిస్తాయి. దీంతోపాటు ఇంటర్‌ఫేస్ డిజైన్, గ్రాఫిక్ డిజైన్, వెబ్ గ్రాఫిక్ డిజైన్, యూజర్ ఎక్స్‌పీరియెన్స్ డిజైన్, సెర్చ్ ఇంజన్ ఆపరేషన్, సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్ తదితర నైపుణ్యాలను పెంపొందిస్తాయి. మూడు నుంచి ఆరు నెలల వ్యవధిలో ఉండే ఈ కోర్సులను పూర్తి చేసిన వారికి రూ.3లక్షల నుంచి రూ.9 లక్షల వార్షిక వేతనంతో కొలువులు లభిస్తున్నాయి. **లభించే ఉద్యోగాలు:** గ్రాఫిక్ డిజైనర్; గ్రాఫిక్ ఆర్టిస్ట్; క్రియేటివ్ డైరెక్టర్; డిజైన్ ఆర్కిటెక్ట్ వంటి ఉద్యోగాలు దక్కించుకోవచ్చు.

- **లాంగ్వేజెస్:** సీ, సీ+, సీ++, జావా, నెట్, హెచ్‌టీఎంఎల్, ఎస్‌క్యూఎల్ తదితర లాంగ్వేజ్‌లు ఇంజనీరింగ్ అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో కీలకంగా మారుతున్నాయి. వీటిని పూర్తి చేసిన వారికి డేటా టైప్స్ అండ్ ఆపరేటర్స్, ఆరేస్, హెచ్‌టీఎంఎల్5 సెమాంటిక్ టాగ్ తదితర నైపుణ్యాలు అలవడుతాయి. ఈ లాంగ్వేజెస్‌పై పట్టు సాధిస్తే రియల్ టైమ్ ప్రోగ్రామర్‌గా స్థిరడేందుకు అవకాశం ఉంటుంది.
- **డిజిటల్ మార్కెటింగ్:** జాబ్ ఓరియెంటెడ్ కోర్సుల్లో ఇటీవల కాలంలో డిజిటల్ మార్కెటింగ్ ప్రముఖంగా నిలుస్తోంది. ఆధునిక మార్కెటింగ్ సాధనాల్లో డిజిటల్ ఛానళ్లు, సోషల్ మీడియా కీలకంగా మారాయి. అన్ని బిజినెస్ కార్యకలాపాల్లో డిజిటల్ ప్రచార సాధనాలు ప్రవేశించాయి. దాంతో డిజిటల్ మార్కెటింగ్ కోర్సులకు డిమాండ్ పెరిగింది. **లభించే ఉద్యోగాలు:** డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్; ఎస్ఈవో మేనేజర్; కంటెంట్ మేనేజర్; మొబైల్ మార్కెటింగ్ ఎక్స్‌పెర్ట్; వెబ్ అనలిటిక్స్ ఎగ్జిక్యూటివ్ వంటి కొలువులు దక్కించుకోవచ్చు.
- **ఇతర కోర్సులు:** కంప్యూటర్ సిస్టమ్ అనలిస్ట్; యూఎక్స్ డిజైన్; రెడ్ హ్యాట్ సర్టిఫైడ్ ఇంజనీర్; శాప్ కోర్సులు; సాఫ్ట్‌వేర్ టెస్టింగ్; ఒరాకిల్, ఎస్‌క్యూఎల్, డేటాబేస్ అడ్మిన్; నెట్‌వర్కింగ్ ప్రొఫెషనల్స్ తదితర కోర్సులు కూడా సీఎస్ఈ అభ్యర్థులకు ఉద్యోగ సాధనలో ఉపయోగపడతాయి.

ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్

ఈసీఈ బ్రాంచ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాల పరంగా పలు షార్ట్ టర్మ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఆయా కోర్సులు పూర్తి చేసిన వారికి కోర్ ఇంజనీరింగ్ విభాగాల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయి. అభ్యర్థులు స్వీయ ఆసక్తి, ఇష్టాలను అనుసరించి వీటిని ఎంచుకోవడవం లాభిస్తుంది.

- **ఎంబెడెడ్ సిస్టమ్స్:** ఈ కోర్సు కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌ల కలయికగా ఉంటుంది. ప్రస్తుతం ప్రపంచమంతా ఐఓటీ(ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) చుట్టూ తిరుగుతోంది. సిస్టమ్స్ లేదా ప్రొడక్టులను రియల్ టైమ్‌లో పర్యవేక్షించేందుకు ఎంబెడ్ సిస్టమ్స్ దోహదపడుతున్నాయి. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి పరిశ్రమల్లో అవకాశాలు లభిస్తున్నాయి.
- **రోబోటిక్స్:** ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు కెరీర్ పరంగా రోబోటిక్స్ కోర్సు ఉపయోగపడుతుంది. దీన్ని పూర్తి చేసిన వారికి అంతరిక్ష పరిశోధనా సంస్థలు, విభాగాలు, మైక్రోచిప్ తయారీ సంస్థలు, మెడికల్, ఆటోమోటివ్ రంగాల్లో అవకాశాలు ఉంటాయి.
- **సీఏడీడీ:** కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ అండ్ డ్రాఫ్టింగ్(సీఏడీడీ) కోర్సు చేసిన వారికి ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ రంగాలకు సంబంధించిన డ్రాఫ్టింగ్ నైపుణ్యాలు అలవడుతాయి. కోర్సులో భాగంగా కంప్యూటర్‌సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఆకృతుల రూపకల్పన చేయడం, డేటా నిర్వహణ, వ్యూహాల విశ్లేషణ తదితర నైపుణ్యాలను నేర్చుకుంటారు.
- **ఇతర కోర్సులు:** వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్ (వీఎల్ఎస్ఐ); పీసీబీ అండ్ సర్క్యూట్ డిజైనింగ్; -ఇండస్ట్రియల్ ఆటోమేషన్ వంటివి ఈసీఈ విద్యార్థులకు ఉపయోగపడతాయి.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ విద్యార్థులకు సర్క్యూట్ అనాలసిస్, ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, పవర్ సిస్టమ్ అనాలసిస్ వంటి కోర్సులు ఉద్యోగ సాధనలో ఉపయోగపడతాయి.

- **సర్క్యూట్ అనాలసిస్:** ఈ కోర్సులో ఎలక్ట్రికల్ సర్క్యూట్స్‌కు సంబంధించిన ప్రాథమిక భావనలు, సాధనాల గురించి నేర్చుకుంటారు. సర్క్యూట్స్‌లోని నేచురల్ అండ్ ఫోర్స్‌డ్ రెస్పాన్స్, కాంప్లెక్స్ సర్క్యూట్స్‌కు సంబంధించిన టెక్నిక్స్‌పై పట్టుసాధిస్తారు.
- **ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్:** ఈ కోర్సులో ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, రెగ్యులేటర్లు, కెపాసిటర్లు, లోడు, డిస్ట్రిబ్యూటెడ్ జెనరేషన్, స్టోరేజ్ తదితరాల గురించి నేర్చుకుంటారు. దీంతోపాటు లోడ్ ఫ్లో, షార్ట్ సర్క్యూట్ తదితర పద్ధతులపై అవగాహన ఏర్పరచుకుంటారు.
- **ఇతర కోర్సులు:** పవర్ సిస్టమ్ అనాలసిస్; లీనియర్ సిస్టమ్ అనాలసిస్; అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సిస్టమ్ ఇంజనీరింగ్; ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటనెన్స్, ఎలక్ట్రికల్ సిస్టమ్ వంటి సర్టిఫికేషన్ కోర్సులను కూడా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తి చేసుకోవచ్చు.

మెకానికల్ ఇంజనీరింగ్

- ఎవర్‌గ్రీన్ బ్రాంచ్‌గా భావించే మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు తక్షణమే ఉద్యోగ సాధనకు క్యాడ్, క్యామ్ వంటి సర్టిఫికేషన్ కోర్సులతోపాటు పైపింగ్ డిజైన్ అండ్ ఇంజనీరింగ్, టూల్ డిజైన్, మెకట్రానిక్స్, రోబోటిక్స్ తదితరాలు దోహదపడతాయి.
- **పైపింగ్ డిజైన్ అండ్ ఇంజనీరింగ్:** ఇది మెకానికల్ విద్యార్థులను ఇండస్ట్రీకి అనుగుణంగా తీర్చిదిద్దడంలో చక్కగా ఉపయోగపడుతుంది. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి కెమికల్ ఇండస్ట్రీ, మర్చంట్ నేవీ, పెట్రోలియం రిఫైనరీ సెక్టార్లు, మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు తదితరాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి.
- **టూల్ డిజైన్:** దీన్ని పూర్తి చేసిన వారికి కట్టింగ్ టూల్స్, ప్రెస్ టూల్స్, డై క్యాస్టింగ్, జిగ్స్ అండ్ ఫిక్చర్స్, ప్లాస్టిక్ మౌల్డ్ డిజైన్‌లు, మెజర్‌మెంట్స్, అడ్వాన్స్‌డ్ ప్లాస్టిక్ ప్రాసెస్ టెక్నాలజీలకు సంబంధించిన నైపుణ్యాలు అలవడుతాయి.

కెరీర్ కౌన్సెలింగ్ Q A

ఈసీఈ పూర్తి చేశాను. సాఫ్ట్‌వేర్ టెస్టింగ్‌లో కెరీర్‌ను ప్రారంభించాలనుకుంటున్నాను. ఏం చేయాలో చెప్పండి. అనువైన షార్ట్ కోర్సులు-కెరీర్ మార్గాల గురించి తెలపండి?
– రాము

- క్రమం తప్పకుండా వెరిఫికేషన్ అండ్ వ్యాలిడేషన్ ద్వారా ప్రొడక్ట్‌ను బగ్ ఫ్రీగా ఉంచడం, ఫంక్షనల్ రిక్వైర్‌మెంట్స్‌ను మ్యాచ్ చేయడం, లాజికల్ ఎఫిషియెన్సీ కవరేజ్ నిర్వహణలను సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ అంటారు. చక్కటి అనలిటికల్ స్కిల్స్, టెస్టింగ్ కాన్సెప్టులపై అవగాహన, కమ్యూనికేషన్ అండ్ టాస్క్ మేనేజ్‌మెంట్ స్కిల్స్ ఉన్న వారు సాఫ్ట్‌వేర్ టెస్టింగ్‌ను కెరీర్‌గా ఎంచుకోవచ్చు. సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ కెరీర్ అసోసియేట్ టెస్టర్‌గా ప్రారంభం అవుతుంది. అనంతరం టెస్ట్ ఎగ్జిక్యూటివ్ అనలిస్ట్, సీనియర్ టెస్టర్, టెక్నికల్ టెస్టింగ్ లీడ్, టెస్ట్ మేనేజర్‌లుగా పదోన్నతులు పొందుతారు.

- సాఫ్ట్‌వేర్ టెస్టర్‌గా కెరీర్‌ను ప్రారంభించాలనుకొనేవారు కంప్యూటర్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ కలిగుండాలి. పలు కంపెనీలు టెక్నికల్ ఎక్స్‌పీరియెన్స్, నాలెడ్జ్ కలిగిన ఇతర డొమైన్ అభ్యర్థులకూ ఉద్యోగాలు ఇస్తున్నాయి.
- ఈ దిశగా అభ్యర్థులు ప్రోగ్రామ్ ఆన్ జేఎస్‌టీఎస్, సర్టిఫికేషన్ కోర్స్ ఇన్ అక్సర్, ట్రైనింగ్ ఆన్ ఓమ్నీగ్రాఫెల్ ప్రో కోర్సులు చేయడం లాభిస్తుంది.
- **కావాల్సిన స్కిల్స్:** బేసిక్ డేటాబేస్/ఎస్‌క్యూఎల్ నాలెడ్జ్; లైనక్స్ కమాండ్ స్కిల్స్; ఆటోమేషన్ టూల్ నాలెడ్జ్; టెస్ట్ మేనేజ్‌మెంట్ టూల్ ఎక్స్‌పీరియెన్స్; డిఫెక్ట్ ట్రాకింగ్ టూల్ ఎక్స్‌పీరియెన్స్ తదితర నైపుణ్యాలు ఉండాలి.

ప్రవేశాలు

సిపెట్, జయపురలో బీటెక్

భారత ప్రభుత్వ రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖకు చెందిన జయపురలోని సిపెట్-ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ టెక్నాలజీ 2020-21 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

బీటెక్ 2020-21 డైరెక్ట్ ప్రవేశాలు

- » **కోర్సుల వివరాలు:** బీటెక్ ప్లాస్టిక్ టెక్నాలజీ- నాలుగు సంవత్సరాలు; బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్- నాలుగు సంవత్సరాలు.
- » **అర్హత:** 45 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్/తత్సమాన ఉత్తీర్ణత ఉండాలి.
- » **ఎంపిక విధానం:** ఇంటర్మీడియెట్/డిప్లొమా మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 19.10.2020
- » **దరఖాస్తులకు చివరి తేది:** 11.11.2020
- » **వెబ్‌సైట్:** www.cipet.gov.in

సీడీఆర్‌ఐలో పీహెచ్‌డీ

లక్నోలోని సీఎస్ఐఆర్-సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీడీఆర్ఐ)... 2021 జనవరి అకడమిక్ సెషన్‌కు పీహెచ్‌డీలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

పీహెచ్‌డీ ప్రోగ్రామ్-జనవరి 2021

- » **విభాగాలు:** ఆర్గానిక్ అండ్ మెడిసినల్ కెమిస్ట్రీ, డిసీజ్ బయాలజీ, టాక్సికాలజీ, మాలిక్యులర్ అండ్ స్ట్రక్చరల్ బయాలజీ, ఫార్మకాలజీ, నేచురల్ ప్రొడక్ట్స్ తదితరాలు.
- » **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ/తత్సమాన ఉత్తీర్ణత, వాలిడ్ ఫెలోషిప్(సీఎస్ఐఆర్/యూజీసీ/ఐసీఎంఆర్/డీబీటీ/డీఎస్టీ/జీప్యాట్-జేఆర్ఎఫ్/ఆయుష్-నెట్)
- » **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 16.11.2020
- » **వెబ్‌సైట్:** www.cdri.res.in

ఐసీఎంఆర్, ఎన్ఐఈ-ఎంపీహెచ్ 2021

భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన చెన్నైలోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడిమియాలజీ(ఎన్ఐఈ)-2021 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- » **కోర్సు:** మాస్టర్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్(ఎపిడిమియాలజీ అండ్ హెల్త్ సిస్టమ్స్)
- » **కోర్సు కాల వ్యవధి:** రెండేళ్లు
- » **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 15.01.2021
- » **కోర్సు ప్రారంభం:** 01.07.2021
- » **వెబ్‌సైట్:** http://www.nie.gov.in

సివిల్స్ ప్రత్యేకం
ఇలా చదివితే సివిల్స్‌లో విజయం మీదే..
గ్రూప్స్ ప్రత్యేకం
గ్రూప్ 1-2 లో ఉద్యోగం సాధించడం ఎలా..?
GET IT ON Google Play
Available on the App Store
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

రైల్వే కొలువుకు రెడీనా!

భారతదేశ ఆర్థిక ప్రగతిలో ఇండియన్ రైల్వే ప్రధాన పాత్ర పోషిస్తోంది. దేశంలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలతో అనుసంధానమైన రైల్వేలు.. దేశ రవాణా రంగానికి వెన్నుముకగా చెప్పొచ్చు. దాదాపు 13 లక్షల మంది ఉద్యోగులతో ప్రపంచంలో అత్యధిక ఉద్యోగులు గల విభాగంగా భారతీయ రైల్వే చరిత్ర సృష్టించింది. రైల్వేలో ఇప్పటికే విడుదలైన ఆర్ఆర్‌బీ ఎన్‌టీపీసీ, ఆర్ఆర్‌బీ గ్రూప్-డి నోటిఫికేషన్‌లకు త్వరలో పరీక్షలు జరుగనున్నాయి. దాంతోపాటు వివిధ స్థాయిల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు విడుదల చేసే అవకాశముందనే వార్తల నేపథ్యంలో.. రైల్వేలో వివిధ ఉద్యోగాలు, అర్హతలు, ఎంపిక విధానం గురించి తెలుసుకుందాం...



రైల్వే జాబ్స్

సకల సౌకర్యాలు

ప్రపంచంలో అతిపెద్ద రవాణా వ్యవస్థగా గుర్తింపు పొందిన భారతీయ రైల్వే.. దేశవ్యాప్తంగా 17 జోన్లు, 73 సబ్ డివిజన్స్‌తో విస్తరించి ఉంది. ఇందులో లక్షల మంది పనిచేస్తున్నారు. రైల్వేలో ఏటా వేల సంఖ్యలో నియామకాలు జరుగుతాయి. పదో తరగతి నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యర్థులకు వారి అర్హతలకు తగ్గ కొలువులు దక్కించుకునే అవకాశం ఉంది. రైల్వేలో ఉద్యోగం సాధిస్తే.. వారికి చక్కటి వేతనంతోపాటు నివాసానికి క్వార్టర్స్, రవాణా, విద్య, వైద్యం, సబ్సిడీ క్యాంటీన్ వంటి అనేక సౌకర్యాలు పొందే వీలుంటుంది. అందుకే రైల్వేలో ఉద్యోగం సాధించాలని చాలామంది నిరుద్యోగులు కోరుకుంటారు.

నాలుగు గ్రూప్‌లు

- ఇండియన్ రైల్వే ఉద్యోగాలను 'టెక్నికల్, నాన్ టెక్నికల్'గా విభజిస్తారు. వీటిని తిరిగి నాలుగు (గ్రూప్-ఏ/బీ/సీ/డీ)గా గ్రూపులుగా పేర్కొంటారు. వీటిలో గ్రూప్-ఏ/బీ విభాగాల్లోకి ఉన్నతాధికారిక కేడర్ పోస్టులు వస్తాయి. మెడికల్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు గ్రూప్-ఏ/బీ క్యాడర్‌లోకి వస్తారు.
- గ్రూప్-ఏ పరీక్షలను యూనియన్ సర్వీస్ పబ్లిక్ కమిషన్ నిర్వహిస్తుంది.
- గ్రూప్- బీ పోస్టులు సాధారణంగా పదోన్నతుల ద్వారా భర్తీ అవుతాయి.
- గ్రూప్-సీ విభాగంలోకి సబార్డినేట్ స్టాఫ్ వస్తారు. ఇందులో సూపర్‌వైజర్స్, క్లర్క్స్, స్కిల్డ్ లేబర్ వంటి సిబ్బంది ఉంటారు.
- గ్రూప్-డీలో నైపుణ్యం అవసరం లేని సిబ్బంది ఉంటారు. గ్రూప్-సీ/డీ పరీక్షలను రైల్వే రిక్రూట్‌మెంట్ కంట్రోల్ బోర్డు నిర్వహిస్తుంది.

అర్హతలు

- ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్, ఇండియన్ రైల్వేస్ పర్సనల్ సర్వీస్, ఇండియన్ రైల్వేస్ అకౌంట్ సర్వీస్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్) పోస్టులు; సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, సిగ్నల్ ఇంజనీర్స్, మెడికల్ సర్వీస్ గ్రూప్-ఏ విభాగంలోకి వస్తాయి. ఈ పోస్టులను యూపీఎస్సీ భర్తీ చేస్తుంది. సంబంధిత విభాగాల్లో ఇంజనీరింగ్,ఎంబీబీఎస్, నాన్ టెక్నికల్ పోస్టులకు బ్యాచిలర్ డిగ్రీ ఉండాలి. ఈ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి 32ఏళ్లు. ఎస్సీ/ఎస్టీ/ఓబీసీలకు సడలింపు ఉంటుంది.
- గ్రూప్-బీ పోస్టుల నియామకాలను నేరుగా చేపట్టరు. ఈ పోస్టులను గ్రూప్-సీలోని నాన్ మినిస్టీరియల్ ఉద్యోగులకు డిపార్ట్‌మెంటల్ టెస్టులు నిర్వహించి. గెజిటెడ్ హోదాలతో పదోన్నతి కల్పిస్తారు.
- గ్రూప్-సీ పోస్టులకు సంబంధించి పదో తరగతి, ఐటీఐ, తత్సమాన అర్హతలతో అసిస్టెంట్ లోకో పైలట్, టెక్నీషియన్ గ్రేడ్-3 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- 10+2 లేదా ఇంటర్మీడియెట్ అర్హతతో టికెట్ కలెక్టర్, గ్రాడ్యుయేషన్‌తో గూడ్స్ గార్డ్ లేదా అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌కు పోస్టులకు పోటీ పడొచ్చు. గరిష్ఠ వయోపరిమితి ఆయా పోస్టులను బట్టి మారుతుంది.
- గ్రూప్-డీ విభాగంలో పోర్టర్లు, గేట్‌మెన్, ట్రాక్‌మెన్ తదితర ఉద్యోగాలు ఉంటాయి. ఈ పోస్టులకు పదో తరగతి, ఐటీఐ అర్హతతో దరఖాస్తు చేసుకోవచ్చు.

» ఆర్ఆర్‌బీల ద్వారా గ్రూప్-సీ/డీ పోస్టుల భర్తీ
» పదో తరగతి నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్ అర్హత
» ఏటా వేల సంఖ్యలో నియామకాలు

నోటిఫికేషన్‌లు

భారతీయ రైల్వేలో గ్రూప్-ఏ(క్లాస్1) పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ)ఏటా ఇంజనీరింగ్ సర్వీసెస్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది. గ్రూప్-సీ(క్లాస్ 3), గ్రూప్-డీ(క్లాస్ 4) పోస్టులకు దేశంలో ఉన్న 21 రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు(ఆర్ఆర్‌బీ).. తమ పరిధిలోని పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి.. ఎంపిక ప్రక్రియ చేపడతాయి.

సాక్షి భవిత

స్పర్ధయా వర్ధతే విద్య

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

బుధవారం
21-10-2020

సివిల్ సర్వీసెస్ నుంచి గ్రామ స్థాయి వీఆర్ఓ ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరీక్షల వరకూ.. ప్రతి పోటీ పరీక్షలో తప్పనిసరిగా ఉండే విభాగం.. 'కరెంట్ అఫైర్స్'. దాదాపు 150 మార్కుల ప్రశ్న పత్రంలో 20 నుంచి 25 ప్రశ్నలు నేరుగా వర్తమాన అంశాల నుంచే అడుగుతారు. జనరల్ స్టడీస్, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించి మిగతా ప్రశ్నల్లోనూ చాలావరకు.. కరెంట్ అఫైర్స్‌తో కనెక్ట్ అయినవే ఉంటాయి. అందుకే పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు ఇది హాట్ టాపిక్‌గా పేర్కొనవచ్చు! ఈ నేపథ్యంలో... కరెంట్ అఫైర్స్‌కు ప్రిపరేషన్ ఎక్కడి నుంచి ప్రారంభించాలి.. ఎలా చదవాలి' అనేదానిపై ప్రత్యేక కథనం..

కరెంట్ అఫైర్స్.. కింగ్!

వర్తమాన అంశాలపై పోటీ పరీక్షల్లో 20 నుంచి 25 ప్రశ్నలు

ప్రామాణిక సమాచారంపై పట్టు అవసరం అంటున్న నిపుణులు

విశ్లేషణాత్మ విషయ పరిజ్ఞానంతో రాణించొచ్చు

అసలు 'కరెంట్ అఫైర్స్' అంటే ఏమిటి అనే దానిపై అభ్యర్థులకు స్పష్టత ఉండాలి. ఆ తర్వాత పరీక్షల కోణంలో వర్తమాన అంశాల్లో ఏవి ముఖ్యమో తెలుసుకోవాలి. సాధారణంగా పోటీ పరీక్షలు రాసే అభ్యర్థుల్లో ఎక్కువ మంది తమ ప్రిపరేషన్‌ను కరెంట్ అఫైర్స్‌తోనే మొదలు పెడతారు. క్రమం తప్పకుండా పత్రికలు చదివేవారు ఈ విభాగంలో గరిష్టంగా స్కోర్ చేసే అవకాశం ఉంది.

కరెంట్ అఫైర్స్-జనరల్ నాలెడ్జ్

పోటీ పరీక్షలు రాసే ప్రతి ఒక్కరికీ ఇదో పెద్ద సవాలు.. కరెంట్ అఫైర్స్‌ను ఎలా చదవాలి.. వ్యాస రూపంగా ప్రిపేర్ అవ్వాలా! ఆబ్జెక్టివ్ విధానంలో చదవాలా? అనే సందేహం గందరగోళానికి గురిచేస్తుంది. పాలిటిక్స్, ఎకనామిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రభుత్వ పథకాలు, విధానాలు, అవార్డులు వంటి తాజా సమాచారం అంతా కరెంట్ అఫైర్స్ లోకే వస్తుంది. అంటే.. పరీక్షకు కనీసం ఆరు నెలల ముందు జరిగే పరిణామాలన్నీ ఇందులోకి వస్తాయి. ఇవే అంశాలు సంవత్సరం దాటితే జనరల్ నాలెడ్జ్ విభాగంలోకి చేరిపోతాయి. వర్తమాన అంశాలను చదివేందుకు అభ్యర్థులు దిన పత్రికలు, న్యూస్‌చానెల్స్, కరెంట్ అఫైర్స్ మ్యాగజీన్స్‌పై ఎక్కువగా ఆధారపడుతుంటారు.

పరీక్ష స్థాయిని బట్టి ప్రశ్నలు

పోటీ పరీక్షల్లో ప్రశ్నలు.. ఆయా పరీక్ష స్థాయిని బట్టి మారుతుంటాయి. కాబట్టి అభ్యర్థులు మొదట ప్రశ్నల తీరును తెలుసుకోవాలి. అంటే.. వీఆర్ఓ పరీక్షకు ఒకలా.. ఎస్ఐ పరీక్షకు మరోలా అడుగుతారు. బ్యాంక్ పరీక్షలకు ఇంకోలా ప్రశ్నలు ఎదురవుతాయి. అలాగే గ్రూప్-1, సివిల్స్ వంటి ఉన్నత శ్రేణి పరీక్షల ప్రమాణాలు భిన్నంగా ఉంటాయి. వీఆర్ఓ, కానిస్టేబుల్ స్థాయి పరీక్షలకు ఫ్యాక్ట్ రిలేటెడ్ ప్రశ్నలు అడుగుతారు. అంటే.. గణాంకాలు, తేదీలు, పేర్లు, ప్రాంతాలకు సంబంధించినవి ఉంటాయి. వీటిల్లో లోతుగా ప్రశ్నలు వచ్చే అవకాశం చాలా తక్కువ. గ్రూప్-2,ఎస్ఐ స్థాయి పరీక్షల్లో ఫ్యాక్ట్ రిలేటెడ్‌తోపాటు విశ్లేషణాత్మక ప్రశ్నలు కూడా అడుగుతారు. అంటే.. మనం చదివేటప్పుడే ఏ పరీక్షలకు సిద్ధమవుతున్నామో తెలుసుకొని.. అందుకు అనుగుణంగా ప్రిపేర్ కావాలి. ఇటీవల జరుగుతున్న ఎస్ఎస్‌సీ, యూపీఎస్సీ, రైల్వే, బ్యాంకింగ్ పరీక్షలను పరిశీలిస్తే..కరెంట్ అఫైర్స్ విభాగం నుంచి ప్రశ్నలు పెరుగుతున్నాయని తెలుస్తోంది. చరిత్ర, రాజకీయాల నుంచి ప్రశ్నలు(జీకే) తగ్గించి.. వర్తమాన అంశాలపై, అదీ పరీక్షల తేదీ నుంచి ఆరు నెలల ముందు వరకు జరిగిన సంఘటనలపై ఫోకస్ చేస్తున్నట్టు అర్థమవుతోంది.

సంఘటనల సమాహారం

కరెంట్ అఫైర్స్‌ను ఎప్పటికప్పుడు అప్ టు డేట్ అవుతుంటేనే దీనిపై పట్టు సాధించగలం. ప్రతి అంశాన్ని గుర్తు పెట్టుకోవాలనుకుంటే ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి రాస్తున్న పరీక్షను అనుసరించి రాష్ట్ర, జాతీయ, ప్రపంచ వ్యాప్తంగా జరిగే వర్తమాన సంఘటనల సమాహారంగా గుర్తుంచుకోవాలి. నిత్యం దిన పత్రికలు చదివే అలవాటు చేసుకుంటే ఇది పెద్ద కష్టమేమీ కాదు.

- సివిల్స్, గ్రూప్-1 నుంచి వీఆర్‌వో, కానిస్టేబుల్ స్థాయి వరకూ.. ఏ పరీక్ష చూసినా.. తీవ్ర పోటీ ఉంటోంది. కాబట్టి ప్రతి మార్కూ కీలకమే. ముఖ్యంగా కరెంట్ అఫైర్స్‌లో సాధించే మార్కులు నిర్ణయాత్మకంగా మారుతాయని చెప్పొచ్చు. అందుకే దీనిపై ఎక్కువగా దృష్టిపెట్టాలి. రోజు చదివే పత్రికల నుంచి ప్రత్యేకంగా పాయింట్స్ రూపంలో నోట్స్ తయారు చేసుకోవాలి. ఇది సివిల్స్, గ్రూప్-1 స్థాయిలో ప్రిలిమ్స్‌తో పాటు మెయిన్స్‌కు కూడా ఉపయోగపడుతుంది.
- ప్రతిరోజు రాజ్యసభ టీవీ వంటి ఓ జాతీయ స్థాయి న్యూస్ చానెల్‌ను చూడటం అలవాటుగా మార్చుకోవాలి. ఫలితంగా వర్తమాన అంశాలపై జరిగే చర్చలు, ముఖ్యాంశాల ద్వారా సమగ్ర సమాచారం పొందవచ్చు.
- కరెంట్ అఫైర్స్‌కు సంబంధించి ఆయా సంఘటనల ప్రాధాన్యత ఎప్పటికప్పుడు మారిపోతుంటుంది. కాబట్టి నిత్యం తాజా సమాచారం తెలుసుకోవాలి. అందులో ఏడు కీలకమో దాన్ని బాగా గుర్తుంచుకోవాలి.
- ఉదాహరణకు భారత్-చైనా సంబంధాల్లో డోక్లాం తర్వాత గాల్వాన్ సంఘటన జరిగింది. ఇక్కడ కల్నల్ సంతోష్ బాబు మరణం ప్రాధాన్యం సంతరించుకున్న అంశం. కాని ఈ సంఘటన తర్వాత ప్రభుత్వం ఈ ప్రాంతంలో అధునాతన యుద్ధ విమానాలు 'రాఫెల్'ను మోహరించింది. ఇప్పుడు వీటికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ విమానాలను ఎక్కడ మోహరించారు. తొలి పైలెట్స్ ఎవరు, మహిళా పైలెట్ ఎవరు.. ఎన్ని విమానాలను భారత ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, అందించే సంస్థ ఏది, ఒప్పందం విలువ వంటి అంశాలను తెలుసుకోవాలి.

'విశ్లేషణాత్మక' ప్రశ్నలు

- కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు వర్తమాన అంశాలకు మాత్రమే పరిమితం కావు. యూపీఎస్సీ, సివిల్ సర్వీసెస్, సీడీఎస్ఈ, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్(సీఏపీఎఫ్), ఎస్ఎస్‌సీ వంటి పోటీ పరీక్షల్లో వర్తమాన అంశాలను పరోక్షంగా అడిగి గందరగోళానికి గురిచేస్తుంటారు. అందువల్ల ప్రస్తుత అంశాలతోపాటు దాని వెనకున్న చరిత్ర, నేపథ్యంపై దృష్టి పెట్టడం చాలా అవసరం. ఇలాంటి వాటికోసం ఇంటర్వ్యూలు, గ్రూప్ డిస్కషన్స్ వంటి వాటిలో పాల్గొనడం, వినడం ద్వారా వర్తమాన అంశాలపై విషయ పరిజ్ఞానంతోపాటు విశ్లేషణాత్మక నైపుణ్యాలు అలవడుతాయి. గతంలో సివిల్స్ ప్రిలిమ్స్‌లో అడిగిన ఓ ప్రశ్నను గమనిస్తే ఇది అర్థమవుతుంది.
- **ఉదా:** భారతదేశంలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నప్పటికీ, మిలియన్ టన్నుల బొగ్గును ఎందుకు దిగుమతి చేసుకుంటోంది?

1. భవిష్యత్ అవసరాల కోసం సొంత బొగ్గు నిల్వలను ఆదా చేసుకోవడం కోసం, ప్రస్తుత అవసరాలకు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం భారతదేశ విధానం.
2. భారతదేశంలో అధిక విద్యుత్ ప్లాంట్లు బొగ్గు ఆధారంగా పనిచేసేవి కావడంతో సరిపడినంత బొగ్గును పొందలేకపోతున్నాయి.
3. స్టీల్ కంపెనీలకు పెద్ద మొత్తంలో కోకింగ్ బొగ్గు అవసరం అవుతున్నందున దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది.

... ''వీటిలో ఏ స్టేట్‌మెంట్ సరైనది'' అని అడిగారు. ఇందులో 2, 3 స్టేట్‌మెంట్స్ సరైనవి. ఈ ప్రశ్న ఎందుకు అడిగారంటే.. ఆ సమయంలో దేశంలో బొగ్గు స్కామ్ గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. దాని ఆధారంగా ఈ ప్రశ్న ఇచ్చారు.

ఆన్‌లైన్ సైట్స్‌తో జాగ్రత్త

ఇటీవల ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ పెరిగిపోయాయి. ఎవరికి తోచిన రీతిలో వారు సమాచారాన్ని వాటిల్లో గుప్పిస్తున్నారు. దీంతో కొత్తగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నవారు గందరగోళానికి గురై ప్రతి విషయాన్ని చదవాలనుకుంటారు. ఇలాంటి వాటి వల్ల సమయం వృథా కావడం తప్ప ఉపయోగం ఉండదు. అభ్యర్థులు ప్రామాణిక సమాచారం మాత్రమే తీసుకోవడం ఉత్తమం.

ఏ పరీక్షలకు ఎలా చదవాలి

- మొదట ఏ పరీక్షలకు సిద్ధమవుతున్నారో అందుకు అనుగుణమైన ప్రస్తుత అంశాలపై దృష్టి పెట్టాలి. ఉదాహరణకు మీరు పరిపాలన విభాగాలకు చెందిన సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటే.. ప్రభుత్వ పథకాలు, పార్లమెంటరీ వ్యవహారాలు, వర్తమాన రాజకీయ, సామాజిక సమస్యలతోపాటు ప్రస్తుత సమాజ వ్యవహారాలపై, ఆర్థిక వ్యవస్థ అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి.
- బ్యాంకింగ్ సంబంధిత పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతుంటే.. బిజినెస్, కార్పొరేట్, బ్యాంక్ సంస్కరణలు, ఎకానమీ మొదలైన వాటిపై ఎక్కువ ఫోకస్ చేయాలి. అంటే.. ఇతర అంశాలను వదిలేయకుండానే.. పరీక్ష రాస్తున్న రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

కెరీర్ కౌన్సెలింగ్ Q A

» నేను ఎంసెట్ ర్యాంకు సాధించి.. కౌన్సెలింగ్‌కు సిద్ధమవుతున్నాను. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(సీఎస్ఈ), ఈసీఈల్లో ఏది ఎందుకోవాలో తెలపండి? – శ్రీకాంత్

» ఇంటర్మీడియెట్ ఎంపీసీ తర్వాత ఎక్కువ మంది విద్యార్థులు ఇంజనీరింగ్‌లో చేరుతుంటారు. ఇందులో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ వంటి ఎన్నో బ్రాంచ్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో అన్ని బ్రాంచ్‌లకు అవకాశాలు ఉన్నాయనే చెప్పాలి. ఇక్కడ మీరు కోరుకుంటున్నది 'సీఎస్ఈ, ఈసీఈ' బ్రాంచ్‌ల్లో ఏది బెస్ట్ అని! వాస్తవానికి ఈ రెండు కోర్సులు మంచివే. ముందుగా మీకు ఎంసెట్‌లో వచ్చిన ర్యాంక్‌తో, ఏ కాలేజీలో, ఏ బ్రాంచ్‌లో సీటు వస్తుందో తెలుసుకోవాలి. ఆ తర్వాత రెండింటిలో దేనిపై ఎక్కువగా ఆసక్తి ఉందో గుర్తించాలి. ఆసక్తి మేరకు కోర్సును ఎంపిక చేసుకోవాలి. ఇంటర్మీడియెట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా ఆసక్తిని గుర్తించవచ్చు. ఉదాహరణకు మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ ఇష్టమైతే.. వాటిల్లో మార్కులు కూడా బాగానే స్కోర్ చేసుంటారు. దీంతోపాటు సర్క్యూట్లు, గాడ్జెట్లు, లాజిక్ డిజైన్ పట్ల ఆసక్తి ఉంటే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసీఈ) బ్రాంచ్ ఎంచుకోవచ్చు. కంప్యూటర్లు, ప్రోగ్రామింగ్, యాప్స్ వంటివి ఇష్టమైతే కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) ఎంచుకోవచ్చు. ఈ రెండు కోర్సులు ఎంతో ప్రాధాన్యం, భవిష్యత్ ఉన్నవే. ఆసక్తి మేరకు బ్రాంచ్‌ను ఎంచుకొని, నాణ్యమైన బోధన, మౌలిక వసతులు, ప్రమాణాలు ఉన్న కాలేజీలో చేరడం ఉజ్వల భవితకు బాట వేస్తుంది.

బ్యాంక్స్ ప్రత్యేకం

- స్టడీ మెటీరియల్, బిట్ బ్యాంక్, ఆన్‌లైన్ టెస్టులు మోడల్ పేపర్స్, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్ గైడెన్స్ మొదలైనవి.

విద్య, ఉద్యోగ సమాచారం కోసం

WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి



ఏపీఎండీసీలో ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన విజయవాడలోని ది ఆంధ్రప్రదేశ్ మినరల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఎండీసీ).. మధ్యప్రదేశ్‌లో పనిచేయడానికి ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 08
» **పోస్టుల వివరాలు:** జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, కంపెనీ సెక్రటరీ.
» **విభాగాలు:** కోల్, మైనింగ్, సివిల్, ఎలక్ట్రికల్, మైన్ సర్వే, ఫైనాన్స్, కాంట్రాక్ట్ అడ్మిన్.
» **అర్హత:** సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ, ఎంబీఏ, సీఏ/ఐసీడబ్ల్యూఏ /సీఎఫ్ఏ, ఎంబీఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 15.11.2020
» **వెబ్‌సైట్:** **https://apmdc.ap.gov.in**

సుప్రీంకోర్టులో టెక్నికల్ పోస్టులు

న్యూఢిల్లీలోని భారత సుప్రీంకోర్టు.. టెక్నికల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
» **పోస్టుల వివరాలు:** బ్రాంచ్ ఆఫీసర్(నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, వెబ్‌సర్వర్ అడ్మినిస్ట్రేటర్, డేటా బేస్ అడ్మినిస్ట్రేటర్), జూనియర్ కోర్ట్ అసిస్టెంట్ (హార్డ్‌వేర్ మెయింటెనెన్స్).
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/బీఎస్సీ, ఎంఈ/ఎంటెక్ ఉత్తీర్ణత, టెక్నికల్ నాలెడ్జ్, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆబ్జెక్టివ్ టైప్ రాత పరీక్ష, ఆబ్జెక్టివ్ టైప్ టెక్నికల్ అప్టిట్యూడ్ టెస్ట్, ప్రాక్టికల్ అప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 06.11.2020
» **వెబ్‌సైట్:** **https://main.sci.gov.in**

ఎస్‌పీఎంసీఐఎల్- న్యూఢిల్లీలో అసిస్టెంట్ మేనేజర్లు

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ సంస్థ అయిన సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌పీఎంసీఐఎల్).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 16
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ మేనేజర్లు
» **విభాగాలు:** మెటీరియల్స్, ఆర్ అండ్ డీ, హెచ్ ఆర్, లీగల్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ, లా డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ(పీఎం/ఐఆర్/ఎంఎస్‌డబ్ల్యూ/ఎంబీఏ) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ప్రారంభం:** 19.10.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 18.11.2020
» **వెబ్‌సైట్:** **https://www.spmcil.com/Interface/Home.aspx**

డీఆర్‌డీవో,ఎస్ఎస్‌పీఎల్‌లో జేఆర్ఎఫ్, ఇతర ఖాళీలు

భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీవో)కు చెందిన ఢిల్లీలోని సాలిడ్ స్టేట్ ఫిజిక్స్ లేబొరేటరీ(ఎస్ఎస్‌పీఎల్).. ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 12
» **పోస్టుల వివరాలు:** జూనియర్‌రీసెర్చ్ ఫెలో(జేఆర్ఎఫ్), రీసెర్చ్ అసోసియేట్.
» **విభాగాలు:** ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్, మెటీరియల్ సైన్స్.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, నెట్ అర్హత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** **hrd@sspl.drdo.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 15.11.2020
» **వెబ్‌సైట్:** **https://www.drdo.gov.in**

ఐఐఎంఆర్- హైదరాబాద్‌లో యంగ్ ప్రొఫెషనల్స్

భారత ప్రభుత్వ సంస్థ అయిన ఐకార్ ఆధ్వర్యంలోని హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ (ఐఐఎంఆర్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 02
» **పోస్టుల వివరాలు:** యంగ్ ప్రొఫెషనల్స్
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ /డిప్లొమా(ఇంజనీరింగ్/టెక్నాలజీ), పీజీ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** వర్చువల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** **iimrrecruitment@yahoo.com**
» **దరఖాస్తులకు చివరి తేది:** 21.10.2020
» **ఇంటర్వ్యూ తేది:** 26.10.2020
» **వెబ్‌సైట్:** **https://www.millets.res.in**

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో ప్రాజెక్ట్ అసిస్టెంట్‌లు

భారత ప్రభుత్వ రంగ సంస్థ, మినీ రత్న కంపెనీ కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్.. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 56
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్.
» **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇనుస్ట్రుమెంటేషన్, సివిల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమర్షియల్, ఫైనాన్స్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా(ఇంజనీరింగ్), పీజీ డిగ్రీ(కామర్స్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **వయసు:** 27.10.2020 నాటికి 30 ఏళ్లకు మించకూడదు.
» **ఎంపిక విధానం:** ఆబ్జెక్టివ్ టైప్ ఆన్‌లైన్ టెస్ట్, డిస్క్రిప్టివ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 27.10.2020
» **వెబ్‌సైట్:** **https://cochinshipyard.com**

సీమెట్-పుణెలో ప్రాజెక్ట్ స్టాఫ్

పుణెలోని భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ(సీమెట్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 03
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసోసియేట్-02, ప్రాజెక్ట్ అసిస్టెంట్-01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ (ఫిజిక్స్/కెమిస్ట్రీ/ఎలక్ట్రానిక్స్)/డిప్లొమా(మెకానికల్/ఎలక్ట్రానిక్స్), బీఈ/బీటెక్ (మెకానికల్/ఎలక్ట్రానిక్స్), ఎమ్మెస్సీ(ఫిజిక్స్/ఎలక్ట్రానిక్స్ సైన్స్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** **shany@cmet.gov.in, gipha26@gmail.com**
» **దరఖాస్తులకు చివరి తేది:** 29.10.2020
» **వెబ్‌సైట్:** **http://;cmet.gov.in/**

ఐకార్-ఎన్ఐఏఎస్ఎంలో యంగ్ ప్రొఫెషనల్స్

భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన పుణెలోని ఐకార్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎబయాటిక్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్(ఎన్ఐఏఎస్ఎం)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 19
» **యంగ్ ప్రొఫెషనల్స్:** 1, 2
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **వయసు:** 21-45 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్ లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈ మెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** **purnima.ghadge@icar.gov.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 31.10.2020
» **వెబ్‌సైట్:** **http://www.niam.res.in**

మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డర్స్‌లో డ్రైవర్ పోస్టులు

భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన ముంబయిలోని మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ ఫిక్స్‌డ్ టర్మ్ ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
» **పోస్టుల వివరాలు:** డ్రైవర్స్
» **అర్హత:** పదో తరగతి/తత్సమాన ఉత్తీర్ణత/నేవీ/ఎయిర్‌ఫోర్స్‌లో నిర్వహించే ఆర్మీ క్లాస్ పరీక్ష ఉత్తీర్ణత, హెవీ డ్యూటీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్, అనుభవం ఉండాలి.
» **వయసు:** 01.10.2020 నాటికి 18-38 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, ట్రేడ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 02.11.2020
» **వెబ్‌సైట్:** **https://mazagondock.in**

ఎంఎస్ఎంఈ, హైదరాబాద్‌లో స్టైపెండరీ ట్రైనీలు

భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్..హైదరాబాద్‌లోని ఎంఎస్ఎంఈ టూల్ రూమ్‌లో ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
» **పోస్టుల వివరాలు:** స్టైపెండరీ ట్రైనీ
» **అర్హత:** బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, పీజీటీడీ/పీజీడీఎం అర్హత, అనుభవం ఉండాలి. 2019/20 20 లో ఉత్తీర్ణులైన అభ్యర్థులే అర్హులు.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** **recruitment@citdinda.org**
» **దరఖాస్తులకు చివరి తేది:** 31.10.2020
» **వెబ్‌సైట్:** **https://www.citdindia.org**

ఐఐటీ-హైదరాబాద్‌లో పోస్టులు

హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
» **పోస్టుల వివరాలు:** వర్క్ ఇన్‌స్పెక్టర్(సివిల్, ఎలక్ట్రికల్)
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ/డిప్లొమా(సివిల్, ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 05.11.2020
» **వెబ్‌సైట్:** **https://iith.ac.in**

ఇంజనీరింగ్ స్పెషల్

తెలుగు రాష్ట్రాల్లో ఎంసెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ సందడి మొదలైంది. ఇప్పుడు బీఈ/బీటెక్‌లో ఎంచుకునే బ్రాంచ్ భవిష్యత్ కెరీర్‌ను నిర్దేశిస్తుంది. మన దేశంలో ఇంజనీరింగ్ అనేది ఒక ఉన్నత విద్య కోర్సుగానే కాకుండా.. దేశ విదేశాల్లో ఉద్యోగావకాశాలకు చక్కటి మార్గంగా భావిస్తారు. ఇంజనీరింగ్‌లో ఎన్నో బ్రాంచ్‌లున్నా.. ఎక్కువ మంది విద్యార్థుల దృష్టి ప్రధానంగా సీఎస్‌ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ వంటి కోర్ బ్రాంచ్‌లపైనే ఉంటుంది. ఈ నేపథ్యంలో.. ఇంజనీరింగ్ ప్రవేశాలు పొందుతున్న విద్యార్థులకు ఆయా బ్రాంచ్‌లపై అవగాహన కల్పించే కథనం...

భవిత తేల్చే బ్రాంచ్

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్

కంప్యూటర్స్, సాఫ్ట్‌వేర్, ప్రోగ్రామింగ్‌పై ఆసక్తి ఉన్నవారికి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(సీఎస్‌ఈ); ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) ఉత్తమ ఎంపికగా చెప్పవచ్చు. అయితే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ... ఈ రెండు కోర్సులు ఒకటేనా లేదా వీటి మధ్య తేడాలు ఏమైనా ఉన్నాయా అనే సందేహం చాలా మంది విద్యార్థుల్లో వ్యక్తమవుతోంది.

- **సీఎస్‌ఈ :** కంప్యూటర్ సైన్స్ పూర్తిగా లాజిక్‌తో కూడుకొని ఉంటుంది. లాజిక్ తెలిసి కోడింగ్ నైపుణ్యం అలవడితే సీఎస్‌ఈ పూర్తిచేసిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది.
- **ఐటీ:** కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ద్వారా సమాచారాన్ని స్టోర్ చేయడం, ప్రాసెసింగ్, ప్రొటెక్టింగ్, రిట్రీవింగ్ వంటి కార్యకలాపాల నిర్వాహణకు ఐటీ కీలకం. ఐటీ నిపుణులు అప్లికేషన్స్ ఇన్‌స్టాల్ చేయడం దగ్గర నుంచి క్లిష్టమైన కంప్యూటర్ నెట్‌వర్క్‌ను,ఇన్ఫర్మేషన్ డేటాబేస్‌లను డిజైన్ చేయడం వరకూ.. అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంటారు. డేటా మేనేజ్‌మెంట్, నెట్ వర్కింగ్, కంప్యూటర్ హార్డ్‌వేర్, డేటాబేస్, సాఫ్ట్‌వేర్ డిజైన్ అండ్ మేనేజ్‌మెంట్ తదితర వ్యవహారాలన్నింటినీ చూసే నైపుణ్యం ఐటీ నిపుణులకు ఉంటుంది.
- **ప్రధాన వ్యత్యాసం:** ఈ రెండు బ్రాంచ్‌ల మధ్య పెద్దగా వ్యత్యాసాలు కనిపించవు. ఆయా కోర్సుల పాఠ్యాంశాలు, కరిక్యులం గమనిస్తే దాదాపు ఒకేలా ఉంటుంది. మౌలికంగా కొన్ని తేడాలు తప్ప మిగతా అంతా ఒక్కటే. స్థూలంగా చెప్పాలంటే.. సీఎస్‌ఈ బ్రాంచ్ కంప్యూటింగ్ ఫౌండేషన్స్‌పై ప్రధానంగా ఫోకస్ చేస్తోంది. ఐటీలో.. డేటాబేస్, బిజినెస్, అకౌంటింగ్, అప్లికేషన్ ఆఫ్ కంప్యూటింగ్ టెక్నాలజీ గురించి ఎక్కువగా ఉంటుంది. ఈ రెండు బ్రాంచ్‌లకు కెరీర్ పరంగా ఒకే రకమైన అవకాశాలు లభిస్తాయి.
- **డిమాండ్ ఎక్కువ:** ప్రతీ రంగంలో ఐటీ సేవల విస్తృతి అంతకంతకూ పెరుగుతోంది. కంప్యూటర్ సేవలు వినియోగిస్తున్న ప్రతి రంగంలో ఐటీ నిపుణుల అవసరం ఉంటుంది. అందుకే సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాల సంఖ్య ఎక్కువగా ఉంది. సీఎస్‌ఈ/ఐటీ బ్రాంచ్‌ల్లో ఇంజనీరింగ్ పూర్తిచేసినవారికి నైపుణ్యాలుంటే కొలువు ఖాయమనే అభిప్రాయముంది. అందుకే ఈ బ్రాంచ్‌లకు క్రేజ్ ఎక్కువ. గత కొన్నేళ్ల ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ట్రెండ్‌ను గమనిస్తే... ఐఐటీలు, ఎన్ఐటీలు, బిట్స్ సహా ఇతర ప్రఖ్యాత సంస్థల్లో సీఎస్‌ఈ/ఐటీ కోర్సులకు డిమాండ్ అధికంగా ఉంది. టాప్ ర్యాంకర్లలో అధికశాతం మంది ఈ కోర్సుల్లో చేరుతున్నారు.

ఉద్యోగావకాశాలు

ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్‌చైన్ టెక్నాలజీ, డేటాఅనలిటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు బహుళ జాతి సంస్థలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఐబీఎం, ఫేస్‌బుక్ వంటి సంస్థల్లో ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయి. వీటితోపాటు కంప్యూటర్ ప్రోగ్రామింగ్, సాఫ్ట్‌వేర్ డవలప్‌మెంట్ తదితర నైపుణ్యాలున్న అభ్యర్థులు టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, విప్రో వంటి కంపెనీల్లో అవకాశాలు సొంతం చేసుకోవచ్చు.

ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ)

విద్యుత్ రంగంలో ఉద్యోగాలు సంపాదించాలనుకునే వారికి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్(ఈఈఈ) బ్రాంచ్ చక్కటి మార్గంగా చెప్పవచ్చు. భవిష్యత్తుకు భరోసాను ఇస్తున్న బ్రాంచ్‌ల్లో ఈఈఈ ఒకటి. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పంపిణీ వంటి వాటితోపాటు ఎలక్ట్రికల్ పరికరాల డిజైనింగ్, తయారీ, టెస్టింగ్.. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్ల ప్రధాన విధులు. భారీ ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించే రంగాల్లో పవర్ రంగం ఒకటి. ఈఈఈ బ్రాంచ్‌ని ఎంపిక చేసుకోవాలనుకునే విద్యార్థులకు సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులపై మంచి పట్టుండాలి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్‌పై ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈఈఈలో చేరడం ద్వారా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రాణించవచ్చు.

- **ఏం చేస్తారు :** ఈ విభాగంలో ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ సంబంధిత రంగాల్లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను కలిగి ఉంటారు. ఎలక్ట్రానిక్ మెమొరీ స్టోరేజ్ డివైజ్‌లు, సీఎన్‌సీ మెషిన్ సర్క్యూట్లు, ఇండస్ట్రియల్ రోబోట్స్‌ను ఈఈఈ ఇంజనీర్లే రూపకల్పన చేస్తారు. కమ్యూనికేషన్, కంట్రోల్ సిస్టమ్స్, సిగ్నల్ ప్రాసెసింగ్, రేడియో ఫ్రీక్వెన్సీ డిజైన్, మైక్రో ప్రాసెసర్స్, మైక్రో ఎలక్ట్రానిక్స్, పవర్ జనరేషన్, విద్యుత్ యంత్రాలకు సంబంధించిన అనుబంధ విధులను కూడా వీరు నిర్వర్తిస్తారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ పరికరాలు, కంప్యూటర్ వంటి వాటి భాగాలను తయారు చేయడం, వాటిని డిజైన్ చేయడం వంటివి కూడా చేస్తారు.
- **ఉన్నత విద్య:** ఈఈఈ బ్రాంచ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లోను ఉన్నత విద్యను అభ్యసించడానికి మంచి అవకాశాలు ఉన్నాయి. ఎంఈ/ఎంటెక్ కోర్సులు చేయాలనలకునే వారు అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ డిజైన్ అండ్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్ ఎనర్జీ సిస్టమ్‌లో చేరొచ్చు. అలాగే విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్, మాస్టర్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్‌లో ఎంఎస్ చేయడానికి వీలుంది.

ఉద్యోగావకాశాలు

ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన అభ్యర్థులకు కెరీర్ పరంగా మంచి అవకాశాలు ఉన్నాయి. పవర్ జనరేషన్, ఎలక్ట్రానిక్స్, టెలీ కమ్యూనికేషన్స్, కంప్యూటర్స్ అండ్ కంట్రోల్ సిస్టమ్, బయో మెడికల్ రంగాల్లో విస్తృత అవకాశాలు లభిస్తాయి. ఇవే కాకుండా పవర్ ప్లాంట్‌లు, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషనల్లో పవర్ డిస్ట్రిబ్యూషన్ విభాగాల్లో సైతం కొలువులను సంపాదించవచ్చు. ప్రాజెక్ట్ ఇంజనీర్, ఇంజనీరింగ్ స్పెషలిస్ట్, చీఫ్ ఇంజనీర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, రిలయబిలిటీ ఇంజనీర్, డెవలప్‌మెంట్ ఇంజనీర్, సిస్టమ్ డిజైన్ ఇంజనీర్, టెస్ట్ ఇంజనీర్ సహా వివిధ అనుబంధ విభాగాల్లో వీరిని నియమించుకుంటారు. ఇవే కాకుండా బీహెచ్‌ఈఎల్, ఎన్‌టీపీసీ, సెయిల్, కోల్ ఇండియా లిమిటెడ్ తదితర సంస్థలు ఈఈఈ ఇంజనీర్లను నియమించుకుంటున్నాయి.

మెకానికల్ ఇంజనీరింగ్

ప్రాచీన ఇంజనీరింగ్ విభాగాల్లో మెకానికల్ ఇంజనీరింగ్ ఒకటి. విస్తృత అవకాశాలకు కేరాఫ్‌గా నిలిచే మరో బ్రాంచ్.. మెకానికల్ ఇంజనీరింగ్. పారిశ్రామికాభివృద్ధికి యంత్రాలే కీలకం. అలాంటి యంత్రాల డిజైన్, తయారీ నుంచి అవి పనిచేసే విధంగా చేయడం వరకూ.. మొత్తం మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకి వస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ప్రస్తుతం మనం ఉపయోగించే ఆధునిక యంత్రాలు, వాహనాలు, సదుపాయాలకు మూలం.. మెకానికల్ ఇంజనీరింగ్.

- **నైపుణ్యాలే కీలకం:** ఈ బ్రాంచ్ విద్యా ర్థులకు కొత్తగా ఆలోచించడం, సమస్యలను పరిష్కరించే నేర్పు, మ్యాథమెటిక్స్‌పై పట్టు చాలా అవసరం. వీటితోపాటు ఆటోకాడ్, సాలిడ్ వర్క్స్ లాంటి డిజైన్ సాఫ్ట్‌వేర్స్; మ్యాట్ ల్యాబ్, కంప్యుటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ లాంటి విశ్లేషణ సాఫ్ట్‌వేర్‌లు నేర్చుకుంటే.. ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలను సొంతం చేసుకోవచ్చు. అలాగే పైథాన్, జావా వంటి కోడింగ్ ప్రావీణ్యం సంపాదిస్తే కోర్ ఉద్యోగాలతోపాటు సాఫ్ట్‌వేర్ కొలువులు సైతం దక్కుతాయి.
- **పెరిగిన ప్రాధాన్యం :** టెక్నాలజీ రంగంలో ఇటీవల కాలంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. మానవ వనరుల కొరతను అధిగమించడానికి ప్రతీ రంగంలో ఇప్పుడు ఆటోమేషన్, రోబోటిక్స్, త్రీడి ప్రింటింగ్, డ్రోన్స్ వంటివి ఉపయోగిస్తున్నారు. వీటి నిర్వాహణకు మెకానికల్ ఇంజనీరింగ్ నిపుణుల అవసరం తప్పనిసరి. దాంతో ఈ బ్రాంచ్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది.

ఉద్యోగావకాశాలు

మెకానికల్ ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పుష్కలం. వీరు నైపుణ్యాలను మెరుగుపరచుకుంటే ఉద్యోగాలు సొంతమైనట్లే. మారుతి సుజుకి, టాటా మోటార్స్, రిలయన్స్ వంటి ప్రైవేట్ సంస్థలే కాకుండా.. ప్రభుత్వరంగ సంస్థలైన రైల్వే, ఆర్మీ, గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, డీఆర్‌డీఓ, హెచ్ఏఎల్, ఓఎన్‌జీసీ, సెయిల్, ఎన్‌టీపీసీ వంటి వాటిల్లోనూ ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు.

ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసీఈ)

ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ఎలక్ట్రానిక్ వస్తువు లేకుండా బయటికి వెళ్లలేని పరిస్థితి ఉంది. నిత్య జీవితంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, కమ్యూనికేషన్, సమాచారం ఒక భాగంగా మారిపోయింది. సమాచార సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చేసింది. ఇలాంటి ఎన్నో మార్పులకు మూలం.. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ వ్యవస్థలు. వీటిని లోతుగా అధ్యయనం చేసే బ్రాంచ్.. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసీఈ). ప్రస్తుతం విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రంగాల్లో ఈసీఈ ఒకటి. ఈసీఈ పూర్తి చేసిన అభ్యర్థులు ఇటు ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ సంస్థలతోపాటు అటు ఐటీ రంగంలోనూ ఉద్యోగాలు సొంతం చేసుకుంటున్నారు.

- **ఉన్నత చదువు:** ఈసీఈలో బీఈ/బీటెక్ పూర్తిచేసిన విద్యార్థులు ఉన్నత చదువులు, పరిశోధనల వైపు ఆసక్తి ఉంటే.. గేట్ ద్వారా ఐఐటీలు, ఎన్ఐటీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ఎంటెక్/ఎంఈ, పీహెచ్‌డీల్లో ప్రవేశాలు పొందవచ్చు. విదేశాల్లో మాస్టర్స్ చేయాలనుకునే అభ్యర్థులు జీఆర్ఈ, టోఫెల్‌లో సాధించిన స్కోర్ ఆధారంగా అంతర్జాతీయ విద్యాసంస్థల్లో అడ్మిషన్ లభిస్తుంది.

ఉద్యోగావకాశాలు

ఈసీఈ అభ్యర్థులు.. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థల్లో, మొబైల్ కమ్యూనికేషన్, టెలి కమ్యూనికేషన్ అండ్ ఐటీ, ఇంటర్నెట్ టెక్నాలజీ, మెడికల్ ఎక్విప్‌మెంట్ తయారీ, ఏరోనాటికల్, మిలటరీ తదితర రంగాల్లో ఉద్యోగావకాశాలు పొందవచ్చు. అంతేకాకుండా ఇంటెల్, మోటరోలా, ఇస్రో, బీహెచ్ఈఎల్, క్యాప్ జెమిని, ఫిలిప్స్ ఎలక్ట్రానిక్స్ వంటి కంపెనీల్లో కూడా అవకాశాలను సొంతం చేసుకోవచ్చు.

సివిల్ ఇంజనీరింగ్

సివిల్ ఇంజనీరింగ్ మరో ముఖ్యమైన బ్రాంచ్. మనం చూసే అందమైన రోడ్లు, రహదారులు, వంతెనలు, ఆకర్షణీయమైన భవనాల నిర్మాణం వెనుక సివిల్ ఇంజనీరింగ్ నిపుణుల కృషి ఉంటుంది. దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా నుంచి శాన్‌ఫ్రాన్సిస్కోలోని గోల్డెన్ గేట్ వంతెన నిర్మాణం వరకూ.. మన దేశంలోని అందమైన తాజ్‌మహల్ నుంచి చార్‌మినార్ దాకా... ఇలా ప్రతీ నిర్మాణం వెనుక సివిల్ ఇంజనీర్ల ప్రతిభ ఉంటుంది. సివిల్ ఇంజనీర్ల కృషి, వారి సృజనాత్మకత వల్లనే మనం సుందరమైన నిర్మాణాలను చూడగలుగుతున్నాం. అందుకే ఇప్పటికీ వన్నె తగ్గని బ్రాంచ్‌గా నిలుస్తోంది.. సివిల్ ఇంజనీరింగ్. ఈ బ్రాంచ్‌లో చేరిన విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన డిజైన్లకు సంబంధించి నైపుణ్యాన్ని సంపాదిస్తే నిర్మాణ రంగంలో అవకాశాలకు ఢోకా ఉండదు.

- **ముఖ్య విధులు:** స్మార్ట్ నగరాలు, ప్రాజెక్టులు, అర్బన్ డెవలప్‌మెంట్, భారీ ప్రాజెక్టులకు రూపకల్పన చేయడం వంటివి సివిల్ ఇంజనీర్ల ముఖ్య విధులు. నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత సివిల్ ఇంజనీరింగ్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింతగా పెరిగాయి. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు.. స్టాడ్ ప్రో, జీఐఎస్, ఆటోక్యాడ్ వంటి సాఫ్ట్‌వేర్ కోర్సుల ద్వారా ఉన్నత స్థాయి కొలువులను పొందే అవకాశం ఉంది.

ఉద్యోగావకాశాలు

సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన అభ్యర్థులకు ముఖ్యంగా మౌలిక వసతులు, నిర్మాణ రంగాల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయి. నిర్మాణ రంగం నానాటికి విస్తరిస్తూనే ఉంది. ఈ రంగంలో ఉద్యోగాల పరంగా అవకాశాలకు కొదవలేదు. సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు దేశ విదేశాల్లో మంచి ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయి. ప్రైవేట్ సంస్థల్లోనే కాకుండా.. వీరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోను, ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ భర్తీ చేసే అసిస్టెంట్ ఇంజనీర్, జూనియర్ ఇంజనీర్ వంటి పోస్టులకు పోటీ పడే అవకాశం ఉంటుంది.

విద్య, ఉద్యోగ సమాచారం

నాబ్ కాన్స్‌లో కన్సల్టెంట్ పోస్టులు

నాబార్డ్ సబ్సిడరీ సంస్థ అయిన న్యూఢిల్లీలోని నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ (నాబ్‌కాన్స్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** సీనియర్ కన్సల్టెంట్-02, కన్సల్టెంట్-04, అసోసియేట్ కన్సల్టెంట్-ఎడిటోరియల్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టులో గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి. **ఎంపిక విధానం:** డ్రాఫ్టింగ్ స్కిల్ టెస్ట్, కంప్యూటర్ స్కిల్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 29.10.2020
- **వెబ్‌సైట్:** http://nabcons.com/

అడ్మిషన్స్

అఖిల భారత సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష-2021

దేశవ్యాప్తంగా ఉన్న సైనిక పాఠశాలల్లో ఆరు, తొమ్మిదో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (ఏఐఎస్ఎస్ఈఈ)-2021కు నోటిఫికేషన్ విడుదలైంది.

- **ప్రవేశ పరీక్ష:** ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (ఏఐఎస్ఎస్ఈఈ)-2021.
- **అర్హత:** ప్రస్తుతం ఐదో తరగతి చదివే విద్యార్థులు ఆరుకు, ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులు తొమ్మిదో తరగతిలోకి ప్రవేశాలకు అర్హులు.
- **వయసు:** 31.03.2021 నాటికి ఆరో తరగతికి 10 నుంచి 12 ఏళ్లు; తొమ్మిదో తరగతికి 13 ఏళ్ల నుంచి 15 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, వైద్య పరీక్షలత్రీత్రీ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **ప్రవేశ పరీక్ష తేది:** 10.01.2021
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. **దరఖాస్తులకు చివరి తేది:** 19.11.2020
- **వెబ్‌సైట్:** https://aissee.nta.nic.in/webinfo/public/home.aspx

ఏపీలో 2624 గ్రామ/వార్డ్ వాలంటీర్ పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకాకుళం, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో గ్రామ/వార్డ్ వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 2624
- **జిల్లాల వారీగా ఖాళీల వివరాలు:** శ్రీకాకుళం-451, నెల్లూరు-211, అనంతపురం-981, చిత్తూరు-981.
- **అర్హత:** పదో తరగతి ఉత్తీర్ణత, స్థానిక గ్రామ పంచాయితీ పరిధిలో నివశిస్తూ ఉండాలి.
- **ఎంపిక విధానం:** ప్రభుత్వ పథకాలపై అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** శ్రీకాకుళం: 22.10.2020, నెల్లూరు: 24.10.2020, అనంతపురం: 31.10.2020, చిత్తూరు: 25.10.2020.
- **వెబ్‌సైట్:** https://apgv.apcfss.in/notificationPublicReport.do

ఏఏఎస్ఎల్‌లో వివిధ ఖాళీలు

ఎయిర్ ఇండియాకు చెందిన ఎయిర్‌లైన్ అలైడ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఏఎస్ఎల్).. ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** హెడ్ ఆఫ్ ఇంజనీరింగ్, హెడ్ ఆఫ్ పర్సనల్, హెడ్ ఆఫ్ ప్లానింగ్ అండ్ డవలప్‌మెంట్, చీఫ్ ఆఫ్ ఎంఎండీ, డిప్యూటీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, సీనియర్ మేనేజర్-మెడికల్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, ఎంబీఏ, ఐసీఏఐ/ఐసీడబ్ల్యూఏ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 13.11.2020
- **వెబ్‌సైట్:** http://www.airindia.in/

దక్షిణ మధ్య రైల్వేలో సీనియర్ రెసిడెంట్ పోస్టులు

దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని సెంట్రల్ హాస్పిటల్ ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
- **పోస్టుల వివరాలు:** సీనియర్ రెసిడెంట్ -08, పార్ట్‌టైమ్ డెంటల్ సర్జన్-01.
- **విభాగాలు:** ఆప్తల్మాలజీ, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ, జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ.
- **అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. **దరఖాస్తులకు చివరి తేది:** 02.11.2020
- **వెబ్‌సైట్:** https://scr.indianrailways.gov.in/

ఈసీఐఎల్‌లో 65 ఉద్యోగాలు

భారత ప్రభుత్వ అణుశక్తి విభాగానికి చెందిన హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్).. ఫిక్స్‌డ్ టెన్యూర్ ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 65
- **పోస్టుల వివరాలు:** టెక్నికల్ ఆఫీసర్-24, సైంటిఫిక్ అసిస్టెంట్-13, జూనియర్ ఆర్టిజన్-28. **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత ట్రేడుల్లో/సబ్జెక్టుల్లో ఐటీఐ, డిప్లొమా(ఇంజనీరింగ్), ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత, టెక్నికల్ నాలెడ్జ్, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం :** షార్ట్‌లిస్టింగ్, వర్చువల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. **దరఖాస్తులకు చివరి తేది:** 02.11.2020
- **వెబ్‌సైట్:** http://www.ecil.co.in/

ఆర్‌జీసీబీలో సైంటిస్ట్ పోస్టులు

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన రాజీవ్ గాంధీ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ(ఆర్‌జీసీబీ)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్ సీ, ఈ, ఎఫ్.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎండీ/పీహెచ్‌డీ/తత్సమాన ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** లెవెల్-1, లెవెల్-2 స్క్రీనింగ్, ఫైనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** facultyrecruitment@rgcb.res.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.11.2020
- **వెబ్‌సైట్:** https://rgcb.res.in/

సీఐఎంఎఫ్ఆర్‌లో సైంటిస్ట్ పోస్టులు

ధన్‌బాద్(జార్ఖండ్)లోని సీఎస్ఐఆర్-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ అండ్ ఫ్యూయల్ రీసెర్చ్ (సీఐఎంఎఫ్ఆర్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 18
- **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్ **విభాగాలు:** మైనింగ్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, జియాలజీ, మెకానికల్ ఇంజనీరింగ్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టులో ఎంఈ/ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 32 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 24.11.2020
- **వెబ్‌సైట్:** https://cimfr.nic.in/

కెరీర్ కౌన్సెలింగ్

సోషల్ మీడియాలో కెరీర్ అవకాశాల గురించి తెలపండి? -సురేశ్

- శక్తివంతమైన ప్రసార, ప్రచార మాధ్యమంగా సోషల్, డిజిటల్ మీడియా దూసుకెళుతోంది. వర్తమాన రాజకీయ అంశాలు మొదలు వ్యాపార రంగం వరకూ.. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించేందుకు చక్కటి మార్గంగా మారింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, లింకిడ్ ఇన్, యూట్యూబ్‌తోపాటు వాట్సాప్ కూడా సోషల్ జాబితాలోకి చేరింది. సోషల్ మీడియా ద్వారా వార్తాంశాలతోపాటు వ్యాపార సంబంధ కార్యకలాపాలను సైతం నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో మల్టీ నేషనల్ సంస్థలు కూడా తమ ప్రొడక్ట్స్ మార్కెటింగ్‌కు,కస్టమర్స్‌తో కనెక్ట్ అయ్యేందుకు సోషల్ అండ్ డిజిటల్ మీడియాను ఆశ్రయిస్తున్నాయి. ఈ రంగంలో పెట్టుబడులు పెరుగుతుండటంతో రోజురోజుకూ విస్తరిస్తోంది. 2020 చివరి నాటికి సోషల్ మీడియాలో పెట్టుబడులు 43 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా. అందుకు తగ్గట్టుగానే రానున్న రోజుల్లో ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.

ఉద్యోగాలు

- ఈ రంగంలో కంటెంట్ మేనేజర్, సోషల్ మీడియా స్పెషలిస్ట్, డిజిటల్ మీడియా సూపర్‌వైజర్, ఎంగేజ్‌మెంట్ కో ఆర్డినేటర్, సోషల్ మీడియా అనలిస్ట్, ఆన్‌లైన్ కమ్యూనిటీ మేనేజర్, పబ్లిక్ రిలేషన్ మేనేజర్, డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్, బ్రాండ్ మేనేజర్, బ్రాండ్ అడ్వకేట్, ఆన్‌లైన్ కమ్యూనికేషన్ డైరెక్టర్, సోషల్ మీడియా స్ట్రాటజిస్ట్, సోషల్ మీడియా మార్కెటింగ్ మేనేజర్ వంటి ఉద్యోగాలు లభిస్తాయి.
- సోషల్ అండ్ డిజిటల్ మీడియాలో రాణించాలంటే.. జర్నలిజం,మాస్ కమ్యూనికేషన్స్‌లో కనీసం గ్రాడ్యుయేషన్ అవసరం. ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సులను కోర్స్‌ఎరా,ఎడెక్స్,ఉడెమీ,అలిసన్ వంటి సంస్థలు అందిస్తున్నాయి. దీంతోపాటు రైటింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ నైపుణ్యాలున్న అభ్యర్థులు అవకాశాలు అందుకోవచ్చు.

ఎన్‌టీఎస్‌ఈ ప్రతిభావంతులకు పిలుపు

ప్రతిభావంతులైన పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్‌టీఎస్‌ఈ)ను ప్రారంభించింది. ఈ పరీక్షలో నిర్దేశిత అర్హత సాధించిన విద్యార్థులకు పాఠశాల తరవాతి కోర్సులను చదివేందుకు స్కాలర్‌షిప్‌ను అందజేస్తారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరానికిగాను నిర్వహించే నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్(ఎన్‌టీఎస్‌ఈ)కు ప్రకటన వెలువడింది.

దేశంలో నాణ్యమైన పాఠశాల విద్యను అందించేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించే ఉద్దేశంతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ)ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ పాఠశాల విద్య మెరుగు కోసం ఎన్నో చర్యలు చేపట్టింది. అలాంటి వాటిలో ఒకటి నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్‌టీఎస్‌ఈ). మొదట్లో దీన్ని నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ స్కీమ్‌గా పిలిచేవారు. అందులో కేవలం సైన్స్ సంబంధ అంశాల నుంచి మాత్రమే ప్రశ్నలు ఇచ్చేవారు. అయితే 1976లో ఈ పరీక్షను ఎన్‌టీఎస్‌ఈగా మార్చారు. అదే సమయంలో సైన్స్‌తోపాటు అన్ని అంశాల్లో నైపుణ్యాన్ని పరీక్షించేలా పరీక్ష విధానంలో కూడా మార్పులు చేశారు.

అర్హత:

ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ టెస్ట్ రాసేందుకు అర్హులు. కేంద్రీయ విద్యాలయ, నవోదయ, సీబీఎస్ఈ, న్యూఢిల్లీలోని ఐసీఎస్ఈ అనుబంధ పాఠశాలల్లోని విద్యార్థులూ కూడా అర్హులే.

ఎంపిక విధానం:

రాత పరీక్ష ఆధారంగా ఎంపిక చేస్తారు. ఇది రెండు దశల్లో ఉంటుంది. స్టేజ్-1 రాత పరీక్షను విద్యార్థి చదువుతున్న పాఠశాల ఉన్న రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతం నిర్వహిస్తుంది. ఇందులో ఎంపికైన విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే స్టేజ్-2 పరీక్ష రాయాల్సి ఉంటుంది. రెండో దశ పరీక్షకు విద్యార్థులను అర్హులను చేసేందుకు ప్రతి రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతానికి ప్రత్యేక కోటా ఉంటుంది. తుది దశ పరీక్ష పూర్తయిన తరవాత, స్కాలర్‌షిప్ అర్హుల ఎంపికకు మాత్రం ఎలాంటి కోటా ఉండదు. రెండు దశల్లోని రాత పరీక్షలను మల్టిపుల్ ఛాయిస్ విధానంలో నిర్వహిస్తారు.

స్టేజ్ -1(స్టేట్ లెవల్) పరీక్ష

ఈ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. అవి.. మెంటల్ ఎబిలిటీ టెస్ట్(మ్యాట్), స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్(సాట్). ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. రాష్ట్రంలో పరీక్షను ఇంగ్లీష్/హిందీ/తెలుగు/ఉర్దూ మాధ్యమంలో రాయవచ్చు. మెంటల్ ఎబిలిటీ విభాగం నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వీటికి కేటాయించిన మార్కులు 100. స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో కూడా 100 ప్రశ్నలు 100 మార్కులకు ఉంటాయి. ప్రతి పేపర్‌కు 120 నిమిషాలు కేటాయించారు. రెండు పరీక్షలను కూడా ఒకే రోజు ఉదయం(మెంటల్ ఎబిలిటీ టెస్ట్), మధ్యాహ్నం(స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్) సెషన్లుగా నిర్వహిస్తారు. ఎటువంటి నెగిటివ్ మార్కులు లేవు. కాకపోతే రెండు పేపర్లలో నిర్దేశించిన విధంగా కనీస అర్హత మార్కులను సాధించాలి. ఈ క్రమంలో ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు 32 శాతం, మిగతా వారు 40 శాతం మార్కులను ప్రతి పేపర్‌లో స్కోర్ చేయాలి. వీరిని మాత్రమే మెరిట్ లిస్ట్ ప్రిపరేషన్‌లో పరిగణనలోకి తీసుకుంటారు. మ్యాట్, సాట్‌లలో సాధించిన మొత్తం మార్కుల ఆధారంగా తరవాతి దశకు ఎంపిక చేస్తారు.

స్టేజ్ -2(నేషనల్ లెవల్) పరీక్ష

ఈ దశ పరీక్ష జాతీయ స్థాయిలో ఉంటుంది. దశ పరీక్షలో రెండు విభాగాలు ఉంటాయి. అవి.. మెంటల్ ఎబిలిటీ టెస్ట్ (మ్యాట్); స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్(సాట్). ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. రాష్ట్రంలో పరీక్షను ఇంగ్లీష్/ హిందీ/ తెలుగు/ ఉర్దూ మాధ్యమంలో రాయవచ్చు. ప్రశ్నల స్థాయి పెరుగుతుంది. ప్రశ్నపత్రాన్ని ఎన్‌సీఈఆర్‌టీ రూపొందిస్తుంది. మైనస్ మార్కులు ఉండవు. మ్యాట్, సాట్‌లలో సాధించిన మొత్తం మార్కుల ఆధారంగా స్కాలర్‌షిప్‌నకు అర్హులను ఎంపిక చేస్తారు.

సిలబస్

మెంటల్ ఎబిలిటీ టెస్ట్(మ్యాట్)లో విద్యార్థుల రీజనింగ్ సామర్థ్యాన్ని పరిశీలిస్తారు. ఎనాలజీస్, క్లాసిఫికేషన్, సిరీస్, కోడింగ్ - డీ కోడింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు. స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్(సాట్) విభాగంలో పదో తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు వస్తాయి.

స్కాలర్‌షిప్

ఈ పరీక్ష ద్వారా వెయ్యి మంది ప్రతిభావంతులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తారు. ఎంపికైన వారికి ఇంటర్మీడియెట్ రెండేళ్లలో నెలకు రూ.1,250 అందజేస్తారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేషన్‌లో ఉన్నపుడు నెలకు రూ.2,000 ఇస్తారు. పీహెచ్‌డీలో చేరితే యూజీసీ నిబంధనలకు అనుగుణం గా ఉపకారవేతనం మొత్తా న్ని నిర్ధరిస్తారు.

సమాచారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

ఫీజు: రూ.200

దరఖాస్తు దాఖలుకు చివరి తేదీని వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

స్టేజ్-1(స్టేట్) పరీక్ష తేదీ: డిసెంబరు 13

స్టేజ్-2(నేషనల్) పరీక్ష తేదీ: 2021 జూన్ 13

వెబ్‌సైట్: https://ncert.nic.in/national-talent-examination.php

తెలంగాణ: http//bse.telangana.gov.in

ఆంధ్రప్రదేశ్: https://www.bse.ap.gov.in/

వ్యవసాయనుబంధ కోర్సు డెయిరీ టెక్నాలజీ

వ్యవసాయ అనుబంధ కోర్సులకు మంచి డిమాండ్ ఉంది. వాటిలో డెయిరీ టెక్నాలజీ ఒకటి. పీవీ నర్సింహారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం ఈ కోర్సును అందిస్తోంది. ఇంటర్ ఎంపీసీ పూర్తి చేసిన విద్యార్థులు తెలంగాణ ఎంసెట్‌లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా మెరిట్ ప్రకారం నాలుగు సంవత్సరాల బీటెక్ డెయిరీ టెక్నాలజీ కోర్సులో చేరవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డిలో మాత్రమే ఈ కళాశాల ఉంది. ఇక్కడ ఏటా 35 మంది విద్యార్థులు చేర్చుకుంటారు. పీవీ నర్సింహారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.గోపాల్‌రెడ్డి చెప్పిన కోర్సు వివరాలు ఇలా ఉన్నాయి.

కామారెడ్డిలోని కళాశాల అందిస్తున్న ఈ కోర్సులో 25 సీట్లు నేరుగా భర్తీ చేస్తారు. ఫార్మర్స్ కోటా కింద అయిదు, ఐసీఏఆర్ నిర్వహించే రాత పరీక్ష ద్వారా ఎంపికైనా వారికి మరో అయిదు కలిపి మొత్తం 35 సీట్లు ఈ కళాశాలలో ఉంటాయి.

ఈ కోర్సులో చేరిన వారు మూడు సంవత్సరాల పాటు డెయిరీ కెమిస్ట్రీ, డెయిరీ మైక్రో బయాలజీ, డెయిరీ ఇంజనీరింగ్, డెయిరీ బిజినెస్ మేనేజ్‌మెంట్ తదితర కోర్సులను చదవాల్సి ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తుల తయారీ, సంరక్షించుకోవడం, సంబంధిత బిజినెస్ వంటి విషయాలను నేర్చుకుంటారు. నాలుగో ఏడాది మొదటి సెమిస్టర్‌లో 105 రోజులు ఇన్‌ప్లాంట్ ట్రైనింగ్ పేరుతో హెరిటేజ్, దొడ్ల, విజయ డెయిరీ లాంటి కంపెనీలలో ప్రాక్టికల్ శిక్షణ ఇప్పిస్తారు. సెకండ్ సెమిస్టర్‌లో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ అండ్ ఎక్స్‌పీరియెన్స్ లెర్నింగ్ (హెచ్‌టీఈఎల్) కోర్సు ఉంటుంది. అంటే పాల ద్వారా తయారు చేసే ఉత్పత్తులకు సంబంధించిన పూర్తి శిక్షణ విద్యార్థులకు ఉంటుంది. పాల ఉత్పత్తులను తయారు చేయడం, వాటికి మార్కెటింగ్, పాల నుంచి స్వీట్స్, లస్సీ తదితర విషయాలను నేర్చుకుంటారు. అంతేకాకుండా వారు తయారు చేసిన పాల ఉత్పత్తులను వారే విక్రయిస్తారు. బీటెక్ డెయిరీ టెక్నాలజీ పూర్తి చేసిన విద్యార్థులు ఎంటెక్ డెయిరీ టెక్నాలజీ లేదా ఫుడ్ టెక్నాలజీ కోర్సులను చేయవచ్చు. అయితే ఆ కోర్సులు మన రాష్ట్రంలో లేవు. ఇతర రాష్ట్రాలకు వెళ్ళి చదువుకోవచ్చు.

ఉద్యోగావకాశాలు

పాల ఉత్పత్తులకు సంబందించి ప్రైవేటు రంగంలో ఉన్న పరిశ్రమలలో ఈ కోర్సు చేసిన వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఈ రంగంలో పేరొందిన హెరిటేజ్, దోడ్ల, విజయ డెయిరీ సహా పలు ప్రైవేటు డెయిరీల్లో ఈ కోర్సు చేసిన వారికి మంచి డిమాండ్ ఉంటుంది.

- అప్పారెడ్డి గూడెం భీమయ్య

క్యాట్ గత పేపర్ల విశ్లేషణ

ప్రతిష్ఠాత్మక మేనేజ్‌మెంట్ కాలేజీల్లో ప్రవేశానికి ఉద్దేశించిన 'క్యాట్' నిజానికి అనూహ్యాలకు పెట్టింది పేరు. అయితే రెండేళ్ళుగా ఈ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ సాఫీగానే జరుగుతోంది. అసలు పరీక్ష రాసిన అభ్యర్థులకే అందులోని కష్టనష్టాలు తెలుస్తాయనేది మరో వ్యాఖ్యానం. వచ్చే నెలలో జరుగబోయే క్యాట్ ప్రిపరేషన్ దాదాపుగా పూర్తి కావచ్చి ఉంటుంది. రివిజన్, ప్రీవియస్ ప్రశ్నపత్రాల పరిశీలన, మాక్ టెస్టులతో బిజీబిజీగా ఉండొచ్చు. దరిమిలా గడచిన రెండేళ్ళ పేపర్లపై నిపుణుల విశ్లేషణ పరిశీలన ఒకింత ప్రయోజనకరం.

ఊహించిన మార్పులు

2018 'కాట్'(కామన్ అడ్మిషన్ టెస్ట్)లో అనూహ్యమైన మార్పులేవీ జరగలేదు. ప్రశ్నల తీరు, కష్టస్థాయికి సంబంధించి జరిగిన కొద్దిపాటి మార్పులు అభ్యర్థులు ఊహించినవే. ముఖ్యంగా మాక్‌టెస్ట్‌లు ఎక్కువగా రాసిన అభ్యర్థులు ఈ మార్పులను సులువుగానే ఎదుర్కొన్నారు. మొదటి స్లాట్ కంటే రెండో స్లాట్ ఎక్కువ కష్టంగా ఉంది. రెండో విడతలో డిఐఎల్ఆర్ మిగిలిన రెండు సెక్షన్ల కంటే కష్టంగా ఉందని అభ్యర్థులు చెప్పారు. మొదటి స్లాట్‌లో ఈ కష్టం క్వాంటిటేటివ్ ఎబిలిటీలో కనిపించింది. ఫస్ట్ స్లాట్‌లో ప్రతి విభాగంలోనూ అభ్యర్థులు ఎవరైనా సాల్వ్ చేయదగ్గ ప్రశ్నలు కొన్నైనా ఉన్నాయి. క్వాంటిటేటివ్ ఎబిలిటీలో కొన్ని ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉన్నప్పటికీ అడిగిన ప్రశ్నలు సులువుగా ఉండటంతో అభ్యర్థులు ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని ప్రశ్నలు చాలా కష్టంగా ఉండటంతో ఒకదాని తరవాత మరొకటికి వెళ్లేందుకు సమయం తీసుకుంది. ప్రశ్నల ఆర్డరు, ప్రశ్నల ఆప్షన్స్‌కి ఇచ్చిన ఆర్డరు వేర్వేరుగా ఉండటంతో అభ్యర్థులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు.

వెర్బల్ ఎబిలిటీ & రీడింగ్ కాంప్రహెన్షన్

ఈ విభాగంలో 34 ప్రశ్నలు అడిగారు. వాటిలో ఏడు నాన్ ఎంసిక్యూ (చాయిస్ లేని ప్రశ్నలు). ఈ ప్రశ్నలు మోడరేట్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. ఈ విభాగంలో అడిగే ప్రశ్నలు ఎవరూ ఊహించని స్వభావాన్ని కలిగి ఉంటాయి. సమయం కూడా వృథా అవుతుంది. అందువల్లే ఈ విభాగం అంటే అభ్యర్థులు భయపడతారు. అయితే 2018 క్యాట్‌లో ప్రశ్నల నిడివి మోడరేట్‌గా ఉంది. బయాలజీ, ఎన్విరాన్‌మెంట్, సోషియాలజీ నుంచి ఆసక్తికరంగా చదివే ప్యాసేజ్‌లు వచ్చాయి. ఈ విభాగానికి సైలెంట్ కిల్లర్ అని పేరు. ఆ పేరును ఆ ఏడాది నిలబెట్టుకుంది. రీడింగ్ కాంప్రహెన్షన్‌లో చోటు చేసుకున్న మార్పులే అందుకు కారణం. పేరా ఫార్మేషన్ ప్రశ్నలు సాపేక్షంగా, సులువుగా ఉన్నాయి. మొదట బెంబేలెత్తినా ఆ తరవాత తేలికగానే సమాధానాలు గుర్తించగలిగారు. ఆరు ప్రశ్నలు, మూడు ప్రశ్నల ప్యాసేజ్‌లు గతంలో ఇచ్చేవారు. అయితే 2018లో ఒకటి నాలుగు ప్రశ్నలు, నాలుగు అయిదేసి ప్రశ్నల ప్యాసేజ్‌లు ఇచ్చారు. దాంతో అభ్యర్థుల వ్యూహం ఒకమేర దెబ్బతిన్నది. రెండు ఆప్షన్ల నుంచి ఒకటి ఎలిమినేట్ చేసే ప్రక్రియ తెలిసిన అభ్యర్థులు వీటికి సులువుగా సమాధానాలు గుర్తించగలిగారు. పేరా సమ్మరి ప్రశ్నలు ఒకింత సవాలు విసిరాయి, సమయాన్నీ వృథా చేశాయి. రీడింగ్ కాంప్రహెన్షన్‌లో అయిదు ప్యాసేజ్‌లకు గాను 24 ప్రశ్నలు అడిగారు. వెర్బల్ ఎబిలిటీలో పేరా ఫార్మేషన్ నుంచి నాలుగు, పేరా ఆడ్-మేన్ ఔట్ నుంచి మూడు, సమ్మరి నుంచి మూడు ప్రశ్నలు అడిగారు.

డేటా ఇంట్రప్రెటేషన్ & లాజికల్ రీజనింగ్

ఈ విభాగంలో 32 ప్రశ్నలు అడిగారు. అందులో ఎనిమిది నాన్ ఎంసిక్యూ ప్రశ్నలు. అంతకు ముందు రెండేళ్లతో పోల్చుకుంటే 2018 సంవత్సరం డిఐఎల్ఆర్ సులువుగానే ఉంది. అభ్యర్థులు మంచి మార్కులు తెచ్చుకోగలిగారు. కొన్ని డిఐ సెట్స్ ఇంట్రప్రెటేషన్ పరంగా ఏమంత కష్టంగా లేవు. ట్రికి స్వభావం కూడా తక్కువ. దాంతో మాక్‌టెస్ట్‌లు బాగా చేసిన అభ్యర్థులు ఈ సెక్షన్‌ను సులువుగా మేనేజ్ చేయగలిగారు. డేటా ఇంట్రప్రెటేషన్‌లో మ్యాట్రిక్స్, ఎటిఎం మెషిన్, పై-చార్ట్, శాటిలైట్స్ నుంచి ఒక్కోదాంట్లో నాలుగేసి ప్రశ్నలు వచ్చాయి. లాజికల్ రీజనింగ్‌లో కమిటీ, ఫైవ్స్ ఇన్‌స్టిట్యూట్స్ డిఫరెన్స్ సెక్షన్స్ నుంచి కూడా నాలుగేసి ప్రశ్నల చొప్పున వచ్చాయి.

క్వాంటిటేటివ్ ఎబిలిటీ

ఇందులో 34 ప్రశ్నలు అడిగారు. ఎనిమిది నాన్ ఎంసిక్యూ తరహావి. జామెట్రి నుంచి కొద్దిగా ఉన్నత స్థాయి ప్రశ్నలు అడిగారు. మిగిలినవి మోడరేట్. జామెట్రి మెన్సురేషన్ నుంచి ఏడు, నంబర్స్ నుంచి రెండు, అర్థమెటిక్ నుంచి 15, ఆల్జీబ్రా నుంచి ఏడు, పి అండ్ సి/ వెన్ డయాగ్రమ్స్ నుంచి మూడు ప్రశ్నలు అడిగారు.

సులువు కాలిక్యులేషన్లు

2019లో క్యాట్ రెండు స్లాట్‌లు దాదాపుగా ఒకేవిధంగా ఉన్నాయి. కష్టస్థాయి, అలాగే మరికొన్ని అంశాల్లో సులువుగా ఉంది. మొదటి స్లాట్ విషయానికి వస్తే, లాజికల్ రీజనింగ్ అండ్ డేటా ఇంట్రప్రెటేషన్ విభాగం టఫ్‌గా ఉంది. ప్రశ్నలు సింపుల్‌గా ఉండటమే కాదు, కాలిక్యులేషన్స్ కూడా ఎక్కువగా లేవు. అంతకు ముందు మూడు నాలుగేళ్ళ క్యాట్‌ను బేరీజు వేసుకుంటే 2019 క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ తేలికగా ఉంది. అలాగే గతంతో చూసుకున్నప్పుడు వెర్బల్ ఎబిలిటీ కూడా సులువుగానే ఉంది. ఇంతకు మునుపు ఈ విభాగమే కష్టంగా ఉండేది.

వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్

రీడింగ్ కాంప్రహెన్షన్‌లో 24 ప్రశ్నలు అడిగారు. అందులో అయిదేసి ప్రశ్నలతో నాలుగు పాసేజ్‌లు, నాలుగు ప్రశ్నలతో ఒక పాసేజ్ ఉంది. పారా జంబుల్స్ 4, ఆడ్ ఒన్ ఔట్ 3, సమ్మరీపై 3 ప్రశ్నలు ఇచ్చారు. రీడింగ్ కాంప్రహెన్షన్ అండ్ సమ్మరీ ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉన్నాయి. ఇంతకుమునుపు సంవత్సరాల్లో జరిగిన వాటితో సరిచూసినప్పుడు ఈ ఏడాది పాసేజ్‌లు కష్టంగా ఉన్నాయి. పాసేజ్‌ల నిడివి కూడా ఎక్కువగానే ఉంది. ప్రశ్నలు కూడా ఇన్‌ఫెరెన్షియల్ అంటే ఎవిడెన్స్, రీజనింగ్‌తో సమాధానం గుర్తించేలా ఉన్నాయి.

పారా జంబుల్స్ అండ్ ఆడ్ ఒన్ ఔట్

ఆన్సర్ / ఖాళీలు పూరించే విధంగా ఉన్నాయి. పారా జంబుల్స్ కింద అడిగినవి గతంతో పోలిస్తే సులువుగానే ఉన్నాయి. ఏవీ నాలుగు వాక్యాలకు మించలేదు. తెలిసి అటెంప్ట్ చేసిన వారు సులువుగా మార్కులు పొందగలిగారు.. మొత్తంగా చూసుకుంటే 34 ప్రశ్నలకు గాను 27కి మాత్రమే నెగెటివ్ మార్కింగ్ ఉంది. ఏడు ప్రశ్నలకు నెగెటివ్ మార్కింగ్ లేదు.

లాజికల్ రీజనింగ్ అండ్ డేటా ఇంట్రప్రెటేషన్

నాలుగేసి ప్రశ్నలతో ఎనిమిది సెట్స్ ఉన్నాయి డేటా ఇంట్రప్రెటేషన్ నుంచి రెండు, లాజికల్ రీజనింగ్ నుంచి ఆరు సెట్లు అడిగారు. రెండే అయినా డేటా ఇంట్రప్రెటేషన్‌లో అడిగిన ప్రశ్నలను సాల్వ్ చేసేందుకు లాజిక్ చాలా అవసరమైంది. లాజికల్ డిఐ కేటగిరి కిందకు వీటిని చేరిస్తే బాగుండేదన్న అభిప్రాయం చాలా వరకు వ్యక్తమైంది. వీటిలో 24 ప్రశ్నలకు నెగెటివ్ మార్కింగ్ ఉంది. ఎనిమిదింటికి ఆ ట్యాగ్ లేదు. ఎనిమిదింటికి ఆన్సర్ టైప్ చేయాలి. ప్రశ్నలు కష్టంగానే ఉన్నాయని చెప్పవచ్చు. అంతకు మునుపు ఏడాదితో పోల్చి చూస్తే, సులువు. ముఖ్యంగా ప్రశ్నలన్నీ సాల్వ్ చేయగలిగే విధంగా ఉన్నాయి.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్

ఈ విభాగంలో అర్థమెటిక్ డామినేట్ చేసింది 11-12 ప్రశ్నలు ఆ పరిధిలోనే అడిగారు. జామెట్రీ, ఆల్జీబ్రా, మోడ్రన్ మేథ్స్ నుంచి ఆరేడు ప్రశ్నలు వచ్చాయి. నంబర్ సిస్టమ్‌పై మూడు నాలుగు ప్రశ్నలే అడిగారు. 24 ప్రశ్నలకు నెగెటివ్ మార్కింగ్ ఉంది. 12 ఆ పరిధిలో లేవు. ఈ సెక్షన్ సులువుగానే ఉంది.

- మూడేళ్లుగా జరుగుతున్న క్యాట్‌తో పోల్చుకుంటే 2019 ఏడాది వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్ సాపేక్షంగా కొద్దిగా కష్టంగా ఉంది. డేటా ఇంట్రప్రెటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్ గతంతో సంవత్సరం కంటే సులువుగా ఉంది. క్వాంటిటేటివ్ ఎబిలిటీ కూడా పెద్దగా కష్టంగా లేదు.
- మధ్యాహ్నం జరిగిన రెండో స్లాట్ దాదాపు మొదటి స్లాట్ మాదిరిగానే ఉంది. డిఐఎల్ఆర్ సెక్షన్‌లో కొద్దిపాటి ట్రికి ప్రశ్నలున్నాయి. మూడు విభాగాల్లో వెర్బల్ ఎబిలిటీ కొద్దిగా కష్టంగా ఉంది. విఏఆర్‌లో 34, బిఐఎల్ఆర్‌లో 32, క్వాంటిటేటివ్ ఎబిలిటీలో 34 ప్రశ్నలు వచ్చాయి.
- రీడింగ్ కాంప్రహెన్షన్‌లో 24 ప్రశ్నలు ఉన్నాయి. 550 నుంచి 600 పదాలతో అయిదు పాసేజ్‌లు ఇచ్చారు. పాసేజ్‌లు చదవడానికి సులువుగా ఉన్నాయి. బాగా ప్రిపేరయిన అభ్యర్థి ఈ విభాగంలో 85 శాతం ఆక్యురసీతో 15 నుంచి 16 ప్రశ్నలను అటెంప్ట్ చేయగలిగాడు.
- డేటా ఇంట్రప్రెటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్‌లో వివిధ రాష్ట్రాల్లో క్రైమ్ రేటు, రేటింగ్ ఆఫ్ వెండార్, టోర్నమెంట్, డ్యాన్సర్స్ & కొరియోగ్రాఫర్స్, రెండూ సిక్స్ డిజిట్స్ నంబర్స్ సమ్మేషన్, వంద గిఫ్ట్ బాక్స్‌లు, 12 జంక్షన్లు, బుక్స్ అరేంజ్‌మెంట్‌పై ఒక్కోదానిలో 4 ప్రశ్నల చొప్పున వచ్చాయి.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

శుక్రవారం
23-10-2020

ఉద్యోగాలు

ఐఐసీటీ, హైదరాబాద్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్– ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 28
- పోస్టుల వివరాలు: ప్రాజెక్ట్ అసిస్టెంట్–03, సీనియర్‌ప్రాజెక్ట్ అసోసియేట్–01, ప్రాజెక్ట్ అసోసియేట్–24.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ/ డిప్లొమా, బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: షార్ట్ లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 01.11.2020
- వెబ్‌సైట్: https://www.iict.res.in

ఎన్ఎస్‌కేటీయూలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు

తిరుపతిలోని కేంద్రీయ విశ్వవిద్యాలయమైన నేషనల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ (ఎన్ఎస్‌కేటీయూ)... టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 16(టీచింగ్– 09, నాన్ టీచింగ్–07)
- పోస్టుల వివరాలు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, రిజిస్ట్రార్, ఫైనాన్స్ ఆఫీసర్, డిప్యూటీ రిజిస్ట్రార్ తదితరాలు.
- విభాగాలు: అద్వైత వేదాంత, సంస్కృత విద్య, పరిశోధనలు–ప్రచురణలు, యోగ, సాహిత్య.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 16.11.2020
- వెబ్‌సైట్: http://nsktu.ac.in/

టీఎస్‌లో జిల్లా జడ్జి (ఎంట్రీ లెవెల్) పోస్టులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ జుడీషియల్ సర్వీసులో జిల్లా జడ్జి(ఎంట్రీ లెవెల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 09
- పోస్టుల వివరాలు: జిల్లా జడ్జి(ఎంట్రీ లెవెల్)
- అర్హత: ఏడేళ్లకు తగ్గకుండా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసుండాలి. కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వం/ఏదైనా పబ్లిక్ కార్పొరేషన్‌లో పూర్తిస్థాయి వేతనం పొందే లా ఆఫీసర్‌గా పనిచేసే వారు దరఖాస్తుకు అర్హులు కాదు.
- వయసు: 35–45 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక విధానం: రాత పరీక్ష, వైవావోస్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 09.11.2020
- వెబ్‌సైట్: http://tshc.gov.in/

సిపెట్‌లో ఉద్యోగాలు

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(సిపెట్)కు చెందిన ఒడిషాలోని సెంటర్ ఫర్ స్కిల్లింగ్ అండ్ టెక్నికల్ సపోర్ట్(సీఎస్‌టీఎస్) ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 14
- పోస్టుల వివరాలు: ఇన్‌స్ట్రక్టర్ స్కిల్ డవలప్‌మెంట్–11, కన్సల్టెంట్ ట్రెయినీ–03.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 20.11.2020
- వెబ్‌సైట్: https://www.cipet.gov.in/

సిపెట్ చెన్నైలో అసిస్టెంట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్

చెన్నైలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(సిపెట్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య : 08
- పోస్టుల వివరాలు: అసిస్టెంట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్/ప్రాక్టికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 06.11.2020
- వెబ్‌సైట్: https://www.cipet.gov.in/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్‌లో పోస్టులు



ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్... ఫిక్స్‌డ్ టర్మ్ ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీల సంఖ్య: 18
- పోస్టుల వివరాలు: చీఫ్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, మేనేజర్, రూట్ మేనేజర్, ఆఫీసర్ తదితరాలు.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, ఎంబీఏ, సీఏ/ఐసీడబ్ల్యూఏ, పీజీ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, ప్రీ ఎంప్లాయ్‌మెంట్ మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 05.11.2020
- వెబ్‌సైట్: https://www.airindiaexpress.in/en



స్టడీ అబ్రాడ్

భారత విద్యార్థుల్లో విదేశీ విద్యా ఔత్సాహికుల సంఖ్య ఎక్కువే. ఏటా తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు విదేశీ విద్య కోసం పయనమవుతున్నారు. మన విద్యార్థులు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, జర్మనీ, కెనడా, సింగపూర్, న్యూజిలాండ్ వంటి దేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. కొవిడ్ దృష్ట్యా విదేశీ యూనివర్సిటీలు వర్చువల్ ప్రవేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో... ఆయా దేశాల్లో.. పేరున్న విశ్వ విద్యాలయాలు, అందిస్తున్న కోర్సులు, అడ్మిషన్ విధానాలపై సమగ్ర కథనం...

ఏ దేశం.. ఏ కోర్సు..!

- విదేశీ విద్యకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు
- ఏడాది ముందుగా దరఖాస్తు ప్రక్రియకు ఉపక్రమించాలి
- కోర్సు, కాలేజీ ఎంపికలో అప్రమత్తత అవసరం

అమెరికాకే ఓటు

వీసా ఆంక్షలు, ఇతర నిబంధనల సంగతెలా ఉన్నా.. స్టడీ అబ్రాడ్ పరంగా నేటికీ మన విద్యార్థులకు తొలి గమ్యంగా నిలుస్తోంది అమెరికా. యూఎస్‌కు వెళ్లే విద్యార్థుల సంఖ్య కొంత తగ్గినప్పటికీ.. ఇతర దేశాలకు పయనమవుతున్న విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే మాత్రం అమెరికానే ఇప్పటికీ ముందంజలో ఉంది.

- స్టెమ్ కోర్సులు: యూఎస్‌లో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ ముఖ్య కోర్సులుగా నిలుస్తున్నాయి. అధిక శాతం మంది విద్యార్థులు ఎంఎస్ కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. స్టెమ్ కోర్సుల్లో మాస్టర్స్ చేసిన అభ్యర్థులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెనింగ్ పేరుతో మూడేళ్ల వరకు అక్కడే ఏదైనా సంస్థలో పని చేసే అవకాశం లభిస్తుంది. ఇది మన విద్యార్థులను ఆకట్టుకొనే అంశంగా ఉంది. ఇక అమెరికాలో అకడెమిక్ సెషన్ జనవరి, సెప్టెంబర్ నెలల్లో ప్రారంభమవుతుంది.
- పేరున్న వర్సిటీలు: హార్వర్డ్ యూనివర్సిటీ; మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ; స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ; ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ; కాలిఫోర్నియా యూనివర్సిటీ; యేల్ యూనివర్సిటీ; మిచిగాన్ యూనివర్సిటీ; కొలంబియా యూనివర్సిటీ; యూనివర్సిటీ ఆఫ్ చికాగో; కార్నెగీ మిలన్ యూనివర్సిటీ. ✦వెబ్‌సైట్: educationusa.state. gov, www.usnews.com

జర్మనీ.. రీసెర్చ్

పరిశోధనల దిశగా అడుగులు వేయాలనుకునే విద్యార్థులకు జర్మనీ చక్కటి గమ్యం. ముఖ్యంగా ఆటోమొబైల్, మాన్యుఫ్యాక్చరింగ్ విభాగాల్లో.. ఎంఎస్ బై రీసెర్చ్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ కోర్సులు ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. వీటి తర్వాత స్థానం మేనేజ్‌మెంట్ కోర్సులకు దక్కుతోంది. జర్మనీలో అకడమిక్ సెషన్ జనవరి, జూలై నెలల్లో ప్రారంభమవుతుంది. ఈ దేశంలో కోర్సులకు నామమాత్రపు ఫీజులు, అధిక శాతం యూనివర్సిటీలు ప్రభుత్వ ఆధీనంలో ఉండటం, ఫ్రీ ఎడ్యుకేషన్ విధానం అమలవుతుండటం మన విద్యార్థులను ఆకట్టుకుం టోంది. కెరీర్ పరంగానూ జర్మనీలో విదేశీ విద్యార్థులకు అనుకూలంగా ఉంది. కోర్సు పూర్తయ్యాక 18 నెలలపాటు ఆ దేశంలో ఉద్యోగాన్వేషణ సాగించే విధంగా సరళీకృత ఇమిగ్రేషన్ విధానం అమలవుతోంది.

- పేరున్న ఇన్‌స్టిట్యూట్స్: హంబోల్ట్ యూనివర్సిటీ, ఫ్రీ యూనివర్సిటీ ఆఫ్ బెర్లిన్, టెక్నికల్ యూనివర్సిటీ మ్యునిచ్, జార్జ్ అగస్ట్ యూనివర్సిటీ, ఎబర్‌హార్డ్ కార్ల్స్ యూనివర్సిటీ, టెక్నికల్ యూనివర్సిటీ బెర్లిన్, లీప్‌జిగ్ యూనివర్సిటీ, జెనా యూనివర్సిటీ, బ్రెమెన్ యూనివర్సిటీ, రెగెన్స్‌బర్గ్ యూనివర్సిటీ.
- వెబ్‌సైట్: www.study-in.de/en

అవసరమైన ధ్రువపత్రాలు

అప్లికేషన్, కవరింగ్ లెటర్, అప్లికేషన్ ఫీజు, జీఆర్ఈ/ టోఫెల్/ జీమ్యాట్/ ఐఈఎల్‌టీఎస్/ ఎస్ఏటీ పరీక్ష ల్లో స్కోరు; స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్; లెటర్ ఆఫ్ రికమండేషన్; అకడమిక్ సర్టిఫికెట్లు, ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్, పాస్‌పోర్ట్, స్పాన్సర్ లెటర్స్, స్పాన్సరర్స్ ఆదాయపు పన్ను స్టేట్‌మెంట్.

స్టడీ అబ్రాడ్‌కు అవసరమైన టెస్టులు
టోఫెల్/ఐఈఎల్‌టీఎస్, జీఆర్ఈ, జీమ్యాట్,
అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు
శాట్ లేదా ఏసీటీ.

స్టడీ అబ్రాడ్.. ఇలా చేస్తే మేలు

✦ కనీసం ఏడాది ముందుగా దరఖాస్తు ప్రక్రియకు ఉపక్రమించాలి. ✦ ఎంపిక చేసుకున్న దేశంలో ఆసక్తికి తగిన కోర్సును అందిస్తున్న ఇన్‌స్టిట్యూట్‌లతో జాబితా రూపొందించుకోవాలి.✦ టాప్ యూనివర్సిటీల జాబితాను ప్రాధాన్యతా క్రమంలో రాసుకోవాలి. ✦ యూనివర్సిటీలు పేర్కొనే అర్హత నిబంధనలను పరిశీలించాలి. ✦ ఆయా దేశాల్లో స్టాండర్డ్ టెస్టులు, స్కోర్ల గురించి తెలుసుకోవాలి. ✦ యూనివర్సిటీ అకడమిక్ రికార్డ్‌ను సైతం పరిశీలించాలి. ✦ వీసా నిబంధనల గురించి తెలుసుకోవాలి ✦ పలు వర్సిటీలు స్కాలర్‌షిప్ కోసం ముందుగానే దరఖాస్తు చేయాలంటాయి. ఈ విషయాన్ని సైతం పరిశీలించాలి.✦ ఆయా దేశాల సంస్కృతిపై పూర్వ విద్యార్థుల ద్వారా సమాచారం సేకరించుకోవాలి.

బ్రిటన్.. బెటర్

విదేశీ విద్యకు వెళ్లాలనుకునే మన దేశ విద్యార్థులకు మరో ముఖ్య గమ్యం.. యూకే. బ్రిటన్‌లోని వర్సిటీల్లో బిజినెస్ మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్, హ్యుమానిటీస్ కోర్సులకు మంచి గుర్తింపు లభిస్తోంది. ప్రధానంగా మేనేజ్‌మెంట్, ఫైనాన్స్, ఎకనామిక్స్, బ్యాంకింగ్, లా, కోర్సులకు యూకే కేరాఫ్‌గా నిలుస్తోంది. అక్కడి వర్సిటీల్లో పీజీ కోర్సును ఏడాది వ్యవధిలో పూర్తి చేసే అవకాశం ఉండటం మన విద్యార్థులను ఆకర్షిస్తోంది. స్వల్ప వ్యవధి, తక్కువ వ్యయం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకునే మన విద్యార్థులకు ఈ దేశం అనుకూలంగా ఉంది. యూకేలో అకడెమిక్ సెషన్ జనవరి, సెప్టెంబర్ నెలల్లో ప్రారంభమవుతుంది.

- పేరున్న వర్సిటీలు: ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ; కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ; ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్; లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్; యూనివర్సిటీ ఆఫ్ సెయింట్ ఆండ్రూస్; వార్విక్ యూనివర్సిటీ; కింగ్స్ కాలేజ్; ఎడిన్‌బర్గ్ యూనివర్సిటీ; లాంకెస్టర్ యూనివర్సిటీ; గ్లాస్గో యూనివర్సిటీ. ✦ వెబ్‌సైట్: ukvisas. gov.uk, ukba.homeoffice.gov.uk

ఆస్ట్రేలియా.. అనుకూలమే

భారత విద్యార్థుల ముఖ్య గమ్యాల జాబితాలో నిలుస్తున్న మరో దేశం.. ఆస్ట్రేలియా. మన దేశం నుంచి ఏటా దాదాపు 20వేల మంది అక్కడకు ఉన్నత విద్య కోసం వెళుతున్నారు. ఆస్ట్రేలియా వర్సిటీలు అందించే అగ్రికల్చర్, డెయిరీ టెక్నాలజీ, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, బిజినెస్ మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ వంటి కోర్సులకు మంచి ఆదరణ ఉంది. మేనేజ్‌మెంట్ కోర్సుల వ్యవధి 14 నెలల నుంచి 20 నెలలు; ఇంజనీరింగ్ కోర్సుల వ్యవధి 24 నెలల వరకు ఉంటుంది. మాస్టర్స్, పీహెచ్‌డీ కోర్సుల అభ్యర్థులు సబ్ క్లాస్–500 కేటగిరీలో ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. ఇక్కడ కోర్సు పూర్తి చేసిన తర్వాత ఏడాది పాటు ఉద్యోగాన్వేషణ సాగించే వెసులుబాటు ఉంది. అంతేకాకుండా ఆ సమయంలో ఉద్యోగం లభిస్తే అక్కడే కొనసాగేందుకు అవకాశం ఉంది. దాంతో మన విద్యార్థులు ఆస్ట్రేలియా వైపు ఆకర్షితులవుతున్నారు. ఆస్ట్రేలియా యూనివర్సిటీల్లో అకడమిక్ సెషన్ ఫిబ్రవరి, జూలైల్లో ప్రారంభమవుతుంది. ✦ బెస్ట్ యూనివర్సిటీలు: ఆస్ట్రేలియా నేషనల్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్, యూనివర్సిటీ ఆఫ్ సిడ్నీ, అడిలైడ్ యూనివర్సిటీ, మొనాష్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ క్వీన్స్‌లాండ్, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్‌వేల్స్, యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా.

- వెబ్‌సైట్: www.immi.gov.au

కీలక గమ్యం.. కెనడా

భారత్ నుంచి ఏటా దాదాపు లక్ష మంది వరకు కెనడాకు పయనమవుతున్నారు. అక్కడి ప్రభుత్వం విదేశీ విద్యార్థులను ఆకర్షించేలా సరళీకృత విధానాలను అనుసరిస్తోంది. ఇందులో భాగంగా సింప్లిఫైడ్ వీసా ఫ్రేమ్ వర్క్ విధానాన్ని అమలుచేస్తోంది. కెనడా వర్క్ పర్మిట్, ఇమిగ్రేషన్ విధానం భారతీయులకు అనుకూలంగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ దేశంలో కోర్సు పూర్తి చేసుకున్న తర్వాత ఏడాది పాటు అక్కడే ఉండి ఉద్యోగాన్వేషణ సాగించొచ్చు. ఆ సమయంలో ఉద్యోగం సొంతం చేసుకొని.. స్పాన్సర్‌షిప్ లెటర్ ఆధారంగా వర్క్ వీసాకు దరఖాస్తు చేసుకోవచ్చు. అంతేకాకుండా మూడేళ్ల పాటు పని అనుభవం సొంతం చేసుకుంటే.. పర్మనెంట్ రెసిడెన్సీ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది.

- కోర్సులివే: కెనడాలో ప్రధాన కోర్సులు.. సైన్స్, డెయిరీ టెక్నాలజీ, రీసెర్చ్, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, జనరల్ మేనేజ్‌మెంట్, ఏవియేషన్ టెక్నాలజీ, ఆస్ట్రానమీ, ఆటోమొబైల్ ఇంజనీరింగ్. కోర్సుల కాల వ్యవధి 14 నెలల నుంచి 24 నెలల వరకూ ఉంటుంది. ఈ దేశంలో అకడమిక్ సెషన్ సెప్టెంబర్, జనవరి నెలల్లో ప్రారంభమవుతుంది.
- పేరున్న విశ్వవిద్యాలయాలు: మెక్‌గిల్ యూనివర్సిటీ, క్వీన్స్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ టొరంటో, యూనివర్సిటీ ఆఫ్ వాటర్‌లూ, యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియా, యూనివర్సిటీ ఆఫ్ అల్బెర్టా, యూనివర్సిటీ డి మాంట్రియల్, మెక్‌మాస్టర్ యూనివర్సిటీ, వెస్ట్రన్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కల్గెరీ. ✦ వెబ్‌సైట్: www.canada.co.in

న్యూజిలాండ్

ఇటీవల కాలంలో భారత విద్యార్థులకు అప్ కమింగ్ డెస్టినేషన్‌గా నిలుస్తున్న దేశం.. న్యూజిలాండ్. ఆ దేశంలో ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు కొంత తక్కువే. ప్రధానంగా అగ్రికల్చర్, మేనేజ్‌మెంట్, డెయిరీ టెక్నాలజీ కోర్సులకు న్యూజిలాండ్ కేరాఫ్‌గా నిలుస్తోంది. అంతేకాకుండా కోర్సులు పూర్తయిన తర్వాత ఏడాది పాటు జాబ్ సెర్చ్ వీసాను అందించే విధానం అక్కడ అమలవుతోంది. ఫలితంగా అభ్యర్థులు ఏడాది పాటు అక్కడే ఉండి ఉద్యోగాన్వేషణ సాగించొచ్చు. ఆ సమయంలో ఉద్యోగం సొంతం చేసుకుంటే వర్క్ పర్మిట్ లభిస్తుంది. న్యూజిలాండ్‌లో ప్రతి ఏటా మార్చి నెలలో అకడమిక్ సెషన్ ప్రారంభమవుతుంది.

- పేరున్న ఇన్‌స్టిట్యూట్స్: యూనివర్సిటీ ఆఫ్ ఆక్లాండ్, యూనివర్సిటీ ఆఫ్ ఒటాగో, యూనివర్సిటీ ఆఫ్ కాంటెర్‌బరీ, విక్టోరియా యూనివర్సిటీ ఆఫ్ వెల్లింగ్టన్, మాసే యూనివర్సిటీ, వ్యకాటో యూనివర్సిటీ, లింకన్ యూనివర్సిటీ, ఆక్లాండ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ.

✦వెబ్‌సైట్: immigration.govt.nz

సింగపూర్

భారతీయ విద్యార్థులకు ముఖ్య గమ్యాల జాబితాలో నిలుస్తున్న మరో దేశం ..సింగపూర్. ఈ దేశం ఆసియాలోని బెస్ట్ ఇన్‌స్టిట్యూట్స్‌ను కలిగి ఉంది. ముఖ్యంగా మేనేజ్‌మెంట్, అడ్మినిస్ట్రేషన్, అకౌంటింగ్, ఫైనాన్స్, టూరిజం, హెల్త్‌కేర్ కోర్సులను అందించడంలో సింగపూర్ ఇన్‌స్టిట్యూట్‌లకు మంచి పేరుంది. అక్కడి యూనివర్సిటీలు అమెరికా, యూకేలకు చెందిన ఇన్‌స్టిట్యూట్స్‌తో ఒప్పందం చేసుకొని జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను అందిస్తున్నాయి. ఫలితంగా విద్యార్థులకు కోర్సు పూర్తయ్యే సమయానికి రెండు దేశాలకు చెందిన యూనివర్సిటీల సర్టిఫికెట్ సొంతం చేసుకునే అవకాశం లభిస్తోంది. ఇక్కడ అకడమిక్ సెషన్ ప్రతి ఏటా మార్చి, జూలై నెలల్లో ప్రారంభమవుతుంది. ✦ పేరున్న ఇన్‌స్టిట్యూట్స్: నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్, నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ.

- వెబ్‌సైట్: www.singaporeedu.gov.sg

మ్యాట్‌తో మేనేజ్‌మెంట్

దేశంలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ కాలేజీల్లో ఎంబీఏ కోర్సుల్లో చేరేందుకు ఉద్దేశించిన 'మేనేజ్‌మెంట్ అప్టిట్యూడ్ టెస్ట్'(మ్యాట్–2020 డిసెంబర్‌కు)కు నోటిఫికేషన్ వెలువడింది. మ్యాట్ దేశవ్యాప్తంగా ఏటా నాలుగుసార్లు ఫిబ్రవరి, మే, సెప్టెంబర్, డిసెంబర్‌ల్లో జరుగుతుంది. దీన్ని ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. కోవిడ్ కారణంగా మ్యాట్ 2020 డిసెంబర్ నిబంధనల్లో మార్పులు చేశారు. కొత్తగా ఇంటర్నెట్ బేస్డ్ టెస్ట్(ఐబీటీ)ను ప్రవేశ పెట్టారు. ఈ నేపథ్యంలో.. మ్యాట్‌తో ప్రయోజనాలు, కొత్త విధానం, పరీక్ష విధానం, సిలబస్, ప్రిపరేషన్ గురించి తెలుసుకుందాం..



- మ్యాట్ -2020కు నోటిఫికేషన్ విడుదల
- దేశంలో 600కు పైగా బి-స్కూల్స్‌లో ప్రవేశం
- దరఖాస్తుకు చివరి తేదీ: నవంబర్ 29

600కు పైగా బీ-స్కూల్స్‌లో ప్రవేశం

మేనేజ్‌మెంట్ కోర్సులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉంది. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ సైతం మేనేజ్‌మెంట్ రంగంలో స్థిరపడేందుకు ఎంబీఏలో చేరుతుంటారు. ఏదైనా డిగ్రీ అర్హతతో మ్యాట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏటా ఫిబ్రవరి, మే, సెప్టెంబర్, డిసెంబర్ నెలల్లో నాలుగుసార్లు జరిగే మ్యాట్‌కు సంబంధించి ఏ సెషన్‌లో ఎంట్రన్స్ రాసినా.. ఆ స్కోరు ఏడాది పాటు చెల్లుబాటు అవుతుంది. ఈ స్కోరు ఆధారంగా దేశంలోని దాదాపు 600కు పైగా బిజినెస్ మేనేజ్‌మెంట్ స్కూల్స్‌లో ప్రవేశం పొందవచ్చు.

పరీక్ష విధానం

మ్యాట్ పూర్తి ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. మొత్తం 200 ప్రశ్నలకు 2.30 గంట(150 నిమిషాలు)ల్లో సమాధానాలు గుర్తించాలి. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు లభిస్తుంది. నెగిటివ్ మార్కుల విధానం ఉంది. ప్రతి తప్పు సమాధానానికి ఆ ప్రశ్నకు కేటాయించిన మార్కుల నుంచి 0.25 శాతం మార్కుల కోత వేస్తారు.

ఐదు విభాగాలు

మ్యాట్ పరీక్షలో మొత్తం ఐదు విభాగాలు ఉన్నాయి. అవి.. ఇంటెలిజెన్స్ అండ్ క్రిటికల్ రీజనింగ్ 40 ప్రశ్నలు–40 మార్కులు; లాంగ్వేజ్ కాంప్రహెన్షన్(ఇంగ్లిష్) 40 ప్రశ్నలు–40 మార్కులు; డేటా అనాలసిస్ అండ్ సఫిసియన్సీ 40 ప్రశ్నలు–40 మార్కులు; మ్యాథమెటిక్స్ 40 ప్రశ్నలు–40 మార్కులు; ఇండియన్ అండ్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ 40 ప్రశ్నలు–40 మార్కులకు ప్రశ్న పత్రం ఉంటుంది. మొత్తంగా పరీక్ష 200 ప్రశ్నలు–200 మార్కులకు జరుగుతుంది.

'ఐబీటీ' మోడ్

మ్యాట్–2020 ఏటా నాలుగుసార్లు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)తోపాటు పేపర్ బేస్డ్ టెస్ట్(పీబీటీ) విధానంలోనూ నిర్వహిస్తారు. కొవిడ్–19 నేపథ్యంలో ఈ ఏడాది మ్యాట్‌ను ఇంటర్నెట్ బేస్డ్ టెస్ట్(ఐబీటీ) మోడ్‌లో కూడా నిర్వహించనున్నారు. ఈ సంవత్సరానికి ఎంట్రన్స్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) మోడ్‌ను నిలిపివేశారు. డిసెంబర్ సెషన్‌లో 'ఇంటర్నెట్ బేస్డ్ టెస్ట్'(ఐబీటీ) విధానంలో టెస్ట్‌కు నవంబర్ 21 నుంచి రిజిస్ట్రేషన్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఇంటర్నెట్/పేపర్ బేస్డ్ టెస్ట్ ఫీజు రూ.1650. రెండు ఐబీటీ మోడ్స్ టెస్టులు రాయాలనుకుంటే రూ.2750 చెల్లించాలి.

సిలబస్

ఏ ఎంట్రన్స్ టెస్ట్‌లో అయినా మంచి మార్కులు స్కోరు చేయాలంటే.. ముందు సిలబస్ గురించి తెలుసుకోవాలి. మ్యాట్–2020లో ఇచ్చిన ఐదు విభాగాల్లో ఏయే అంశాలు ఉన్నాయో గుర్తించి, దాని ప్రకారం ప్రిపరేషన్ సాగిస్తే.. మంచి స్కోరు చేయడం సులభమవుతుంది.

ఇంటెలిజెన్స్ అండ్ క్రిటికల్ రీజనింగ్

- ఈ విభాగంలో అభ్యర్థుల విమర్శనాత్మక ఆలోచనను అంచనా వేస్తారు. సిరీస్ అండ్ సీక్వెన్సెస్, క్రిటికల్ రీజనింగ్, డేటా అరేంజ్‌మెంట్, బ్లడ్ రిలేషన్స్, డైరెక్షన్ సెన్స్, ఇన్‌పుట్–అవుట్ పుట్ విశ్లేషణ, కోడింగ్, డీకోడింగ్‌కు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు.
- చదవాల్సిన విభాగాలు: క్రిటికల్ రీజనింగ్, విజువల్ రీజనింగ్, అసంప్షన్- ప్రిమైజ్- కంక్లూజన్, అసెర్షన్ అండ్ రీజన్స్, స్టేట్‌మెంట్స్ అండ్ అసంప్షన్, ఐడెంటిఫయింగ్ వాలిడ్ ఇన్‌ఫరెన్స్, ఐడెంటిఫయింగ్ అరేంజ్‌మెంట్స్, స్టేట్‌మెంట్స్ అండ్ కంక్లూజన్స్, కాజ్ అండ్ ఎఫెక్ట్, ఐడెంటిఫయింగ్ ప్రాబబ్లీ ట్రూ ప్రాబబ్లీ ఫాల్స్.

మ్యాథమెటిక్స్

- ఈ విభాగంలో అభ్యర్థులు అర్థమెటిక్స్, జామెట్రీ, బిజినెస్ మ్యాథమెటిక్స్ విభాగాల నుంచి ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. అందువల్ల ఈ అంశాలకు సంబంధించి ప్రాథమిక సూత్రాల నుంచి చదవాల్సి ఉంటుంది.
- చదవాల్సిన విభాగాలు: జామెట్రీ, ట్రిగనోమెట్రీ, రేషియోస్ అండ్ ప్రపోర్షన్, పర్సంటేజెస్, ఇన్ ఈక్వేషన్స్, క్వాడ్రాటిక్ అండ్ లీనర్ ఈక్వేషన్స్, ఆల్జీబ్రా, ప్రాఫిట్ అంట్ లాస్, యావరేజెస్, పార్టనర్‌షిప్(అకౌంట్స్), టైమ్–స్పీడ్–డిస్టెన్స్, వర్క్ అండ్ టైమ్, నంబర్ సిస్టం, హెచ్‌సీఎఫ్ అండ్ ఎల్‌సీఎం, జామెట్రిక్ ప్రోగ్రెషన్.

లాంగ్వేజ్ కాంప్రహెన్షన్

- మ్యాట్ లో అభ్యర్థికి ఇంగ్లిష్ భాషపై ఉన్న నైపుణ్యాన్ని పరీక్షిస్తారు. ఈ విభాగంలో అభ్యర్థుల గ్రహణశక్తి (కాంప్రహెన్షన్), రీడింగ్ స్కిల్స్‌ను అంచనా వేస్తారు. అభ్యర్థులు ఇచ్చిన పాసేజ్ ఆధారంగా ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించాలి.
- చదవాల్సిన విభాగాలు: వెర్బల్ రీజనింగ్, యూజింగ్ ద సేమ్ వర్డ్ విత్ ఎ డిఫరెంట్ మీనింగ్, సిలోజిసమ్స్, అనాలజిస్, కాంటెక్స్చువల్ యూసేజ్, వన్ వర్డ్ సబ్‌స్టిట్యూషన్స్, యాంటోనిమ్స్, సినానిమ్స్ ఇడియమ్స్, ఫిల్ ఇన్ ద బ్లాంక్స్, ఆడ్ మన్ అవుట్, జంబుల్డ్ పారాగ్రాఫ్స్, సెంటెన్స్ కరెక్షన్, సెంటెన్స్ కంప్లీషన్, ఫారిన్ లాంగ్వేజ్ వర్డ్స్ యూజ్డ్ ఇన్ ఇంగ్లిష్.

డేటా అనాలసిస్ అండ్ సఫిషియన్సీ

- ఈ భాగంలో కోడింగ్ అండ్ డీకోడింగ్, డైరెక్షన్ సెన్స్, ఇన్‌పుట్–అవుట్‌పుట్ అనాలసిస్, బ్లడ్ రిలేషన్స్, డైరెక్షన్స్ సెన్స్‌పై ప్రశ్నలు అడుగుతారు.
- చదవాల్సిన అంశాలు: కాలమ్ గ్రాఫ్స్, బార్ గ్రాఫ్స్, లైన్ చార్ట్స్, పై చార్ట్, గ్రాఫ్స్ రిప్రజెంటింగ్ ఏరియా, వెన్ డయాగ్రామ్.

ఇండియన్ అండ్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్

- ఇందులో జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలపై అభ్యర్థుల పరిజ్ఞానాన్ని పరీక్షిస్తారు. ఈ విభాగంలో ప్రశ్నలు వర్తమాన అంశాలకు(కరెంట్ అఫైర్స్) సంబంధించినవి వస్తాయి. దీంతోపాటు జనరల్ నాలెడ్జ్‌పైనా ప్రశ్నలు ఉంటాయి.
- చదవాల్సిన విభాగాలు: కరెంట్ అఫైర్స్, బిజినెస్, కంపెనీల పంచ్‌లైన్‌లు, సంస్థల ఉన్నత అధికారులు, మేజర్ కార్పొరేట్ ఈవెంట్స్, ఫేమస్ అవార్డ్ అండ్ ప్రైజెస్, వరల్డ్ రికార్డ్స్, పుస్తకాలు–రచయితలు, సైన్స్, హిస్టరీ, జాగ్రఫీ, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్స్, ఇంపార్టెంట్ ఈక్వేషన్స్, సోషల్ ఇష్యూస్, స్పోర్ట్స్, ఫైనాన్స్, ఆటోమొబైల్స్, ఎంటర్‌టైన్‌మెంట్.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- దరఖాస్తులకు చివరి తేది: నవంబర్ 29,2020
- హాల్ టికెట్ల జారీ: డిసెంబర్ 1 నుంచి
- ఎంట్రన్స్ టెస్ట్ తేది : డిసెంబర్ 6,2020
- ఇంటర్నెట్/ పేపర్ బేస్డ్ టెస్ట్ ఫీజు: రూ.1650
- వెబ్‌సైట్: https://mat.aima.in

+ బిట్‌బ్యాంక్, స్టడీ మెటీరియల్,
+ సిలబస్, ఆన్‌లైన్ టెస్టులు,
+ కరెంట్ అఫైర్స్, మోడల్‌పేపర్స్
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
Google Play App Store WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

హయ్యర్ ఎడ్యుకేషన్

మ్యాథ్స్‌లో మేటి!

- బీఎస్ ఎంఎస్/ ఎంఎస్సీ మ్యాథ్స్‌కు ప్రాధాన్యం
- దేశంలో టాప్-10 మ్యాథ్స్ ఇన్‌స్టిట్యూట్స్ ఇవే..

వర్తమానంతోపాటు భవిష్యత్ గమనం కూడా టెక్నాలజీపైనే అధారపడి ఉంది. ముఖ్యంగా నేడు మానవ సమాజాన్ని శాసిస్తున్న కంప్యూటర్స్, ఆటోమేషన్, మెషిన్ లెర్నింగ్, డేటాసైన్స్, బిజినెస్ అనలిటిక్స్ వంటి టెక్నాలజీకి మూలం మ్యాథమెటిక్స్! ఇంజనీరింగ్ రంగంలో పట్టు సాధించాలన్నా... కంప్యూటర్ నిపుణుడిగా మారాలన్నా.. ఎకనామిస్ట్‌గా రాణించాలన్నా.. గణాంక నిపుణుడు అవ్వాలన్నా.. మార్కెట్ రీసెర్చర్‌గా కెరీర్ సొంతం చేసుకోవాలన్నా.. బ్యాంకర్ అవ్వాలన్నా.. మ్యాథమెటిక్స్ నైపుణ్యాలు కీలకం! అలాంటి మ్యాథ్స్‌ను టాప్ ఇన్‌స్టిట్యూట్స్‌లో చదివితే.. ఇక అవకాశాలకు ఆకాశమే హద్దు అంటున్నారు నిపుణులు!! ఈ నేపథ్యంలో.. దేశంలో మ్యాథ్స్ కోర్సులను అందించడంలో మంచి పేరున్న ఇన్‌స్టిట్యూట్స్ గురించి తెలుసుకుందాం...



మ్యాథమెటిక్స్ డిగ్రీలు

దేశంలోని యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్స్ బీఏ/బీఎస్సీ/ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ వంటి కోర్సులను అందిస్తున్నాయి. మ్యాథమెటిక్స్‌లో ప్యూర్ మ్యాథమెటిక్స్, అప్లయిడ్ మ్యాథమెటిక్స్ అని రెండు రకాలు ఉంటాయి. కొన్ని సంస్థలు రెండింటిలో ఏదో ఒక కోర్సు అందిస్తుండగా.. మరికొన్ని సంస్థలు ప్యూర్ అండ్ అప్లయిడ్ మ్యాథమెటిక్స్ రెండింటినీ అందిస్తున్నాయి. వాస్తవానికి మ్యాథమెటిక్స్ అనేది బిజినెస్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, ఫైనాన్స్, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఇంజనీరింగ్, సైన్స్ వంటి కోర్సులతో ముడిపడి ఉంటుంది. బీఎస్సీ మ్యాథ్స్ పూర్తయ్యాక పీజీ స్థాయిలో ఎమ్మెస్సీ మ్యాథ్స్‌లో చేరేందుకు ఆయా యూనివర్సిటీలు/ఇన్‌స్టిట్యూట్స్ నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్‌లో ప్రతిభ చూపాల్సి ఉంటుంది.

టాప్ మ్యాథ్స్ ఇన్‌స్టిట్యూట్స్

మన దేశంలో స్టేట్ యూనివర్సిటీలు, సెంట్రల్ యూనివర్సిటీలతో పాటు ప్రపంచ ప్రసిద్ధి చెందిన మ్యాథమెటిక్స్ విద్యా సంస్థలు ఉన్నాయి. వీటిలో ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐటీలు, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (కోల్‌కతా/బెంగళూరు), టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (ముంబై), చెన్నై మ్యాథమెటికల్ ఇన్‌స్టిట్యూట్ వంటి సంస్థలు అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్, డాక్టోరల్ కోర్సులను అందిస్తున్నాయి.

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్(ఐఎస్ఐ)

కోల్‌కతాలో 1931లో ఏర్పాటైన ఐఎస్ఐకు ప్రస్తుతం బెంగళూరు, ఢిల్లీ, చెన్నై, తేజ్‌పూర్, జార్ఖండ్‌లోని గిరిధిల్లో క్యాంపస్‌లు న్నాయి. ఈ ఇన్‌స్టిట్యూట్ మ్యాథమెటిక్స్‌కు సంబంధించి బ్యాచిలర్ ఆఫ్ మ్యాథమెటిక్స్ (బీమ్యాథ్(3 ఏళ్లు), మాస్టర్ ఆఫ్ మ్యాథమెటిక్స్(ఎంమ్యాథ్) కోర్సులను అందిస్తోంది. దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ సంస్థ స్టాటిస్టిక్స్ కోర్సులకు పెట్టింది పేరు. అయితే ఇక్కడ అందించే బీమ్యాథ్, ఎంమ్యాథ్ కోర్సులకు కూడా మంచి గుర్తింపు ఉంది. 'ఐఎస్ఐ అడ్మిషన్ టెస్ట్'లో ప్రతిభ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. ఈ ఇన్‌స్టిట్యూట్ మ్యాథమెటిక్స్‌లో పీహెచ్‌డీ కూడా అందిస్తోంది.
వివరాలకు వెబ్‌సైట్ : www.isical.ac.in

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్సీ)

బెంగళూరు కేంద్రంగా 1909లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్సీ)ఏర్పాటైంది. అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయి నుంచి పీహెచ్‌డీ వరకు ఇక్కడ పలు సైన్స్, మ్యాథమెటిక్స్ కోర్సులను అందిస్తున్నారు. ప్రధానంగా బీఎస్ మ్యాథ్(4ఏళ్లు), ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ(5ఏళ్లు) ఇక్కడ చేసేందుకు విద్యార్థులు ఇష్టపడతారు. మ్యాథమెటిక్స్ కోర్సులను అందించడంలో ఈ సంస్థకు ఎంతో పేరుంది. కేవీపీవై, జేఈఈ-మెయిన్, జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్-యూజీ ఎంట్రన్స్ టెస్ట్‌ల్లో వచ్చిన ర్యాంక్ ఆధారంగా ఐఐఎస్సీ అందించే బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ కోర్సులో ప్రవేశం కల్పిస్తారు. ఇంటిగ్రేటెట్ పీహెచ్‌డీ కోర్సుల్లో జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎంఎస్సీ(ఐఐటీ-జేఏఎం) ద్వారా ప్రవేశం పొందవచ్చు.
వివరాలకు వెబ్‌సైట్ : www.iisc.ac.in

చెన్నై మ్యాథమెటికల్ ఇన్‌స్టిట్యూట్(సీఎంఐ)

ఈ సంస్థను 1989లో ఏర్పాటు చేశారు. 1996 నుంచి అటానమస్ విద్యా సంస్థగా పనిచేస్తూ.. పలు యూజీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సులను అందిస్తోంది. మ్యాథమెటిక్స్‌కు సంబంధించి ఇక్కడ మూడేళ్ల బీఎస్సీ మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ కోర్సును, బీఎస్సీ మ్యాథమెటిక్స్ అండ్ ఫిజిక్స్ కోర్సును, ఎంఎస్సీ మ్యాథ్స్, పీహెచ్‌డీ మ్యాథ్స్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తోంది. ఏటా సీఎంఐ ఎంట్రన్స్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా బ్యాచిలర్/పోస్టు గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశం కల్పిస్తారు. పీహెచ్‌డీలో ప్రవేశాలకు జెస్ట్‌లో ప్రతిభ చూపాల్సి ఉంటుంది.
వివరాలకు వెబ్‌సైట్ : www.cmi.ac.in

హరీష్ చంద్ర రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (హెచ్ఆర్ఐ)



దేశంలో ప్రముఖ మ్యాథమెటిక్స్ ఇన్‌స్టిట్యూట్స్‌లో 'హరీష్ చంద్ర రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' (అలహాబాద్)కు ఎంతో పేరుంది. ఇందులో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ కోర్సుల్లో ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ-పీహెచ్‌డీ (ఐదేళ్లు), పీహెచ్‌డీ అందిస్తున్నారు. భారత ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ అనుబంధ విభాగమైన 'నేషనల్ బోర్డ్ ఫర్ హయ్యర్ మ్యాథమెటిక్స్' (ఎన్‌బీహెచ్‌ఎం) నిర్వహించే పీహెచ్‌డీ స్కాలర్‌షిప్ స్క్రీనింగ్ ఎగ్జామ్‌లో కటాఫ్ కంటే ఎక్కువ మార్కులు సాధించినవారిని హెచ్ఆర్ఐ పీహెచ్‌డీ ఎంట్రన్స్ రాసేందుకు అవకాశం కల్పిస్తారు. అలాగే జాతీయ స్థాయి యూజీసీ-సీఎస్ఐఆర్ ఫెలోషిప్ ఎగ్జామ్‌లో నిర్దిష్ట కటాఫ్ వరకు ర్యాంకు సాధించిన వారిని కూడా హెచ్ఆర్ఐ పీహెచ్‌డీ ఎంట్రన్స్‌కు అనుమతిస్తారు. తర్వాత పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా అతి కొద్ది మందికి మాత్రమే ప్రవేశం లభిస్తుంది. **వివరాలకు వెబ్‌సైట్ :** www.hri.res.in

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్

చెన్నై కేంద్రంగా 1962లో ఈ సంస్థను ఏర్పాటు చేశారు. ఇక్కడ మ్యాథమెటిక్స్ పీహెచ్‌డీ, ఎంఎస్సీ పీహెచ్‌డీ(ఇంటిగ్రేటెడ్) కోర్సులు చేసే అవకాశం ఉంది. నేషనల్ బోర్డ్ ఆఫ్ హయ్యర్ మ్యాథమెటిక్స్(ఎన్‌బీహెచ్‌ఎం).. పీహెచ్‌డీ స్కాలర్‌షిప్ స్క్రీనింగ్ ఎగ్జామ్‌లో వచ్చిన ర్యాంక్ ఆధారంగా, అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఇందులో ప్రవేశం కల్పిస్తారు.
వివరాలకు వెబ్‌సైట్ : www.imsc.res.in

ఐఐటీ-కాన్పూర్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)-కాన్పూర్‌లో నాలుగేళ్ల బీఎస్ మ్యాథ్స్ కోర్సు అందుబాటులో ఉంది. అలాగే బీఎస్-ఎంఎస్, ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్, పీహెచ్‌డీలను సైతం అందిస్తోంది. ఐఐటీ-జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సాధించిన స్కోర్ ఆధారంగా ఈ కోర్సులో ప్రవేశం పొందవచ్చు. డ్యూయల్ డిగ్రీలో భాగంగా ఇంటిగ్రేటెడ్ పీజీ.. 'బీఎస్-ఎంఎస్' కోర్సు చేసేందుకు అవకాశం ఉంది. దీనికి జేఈఈ ర్యాంక్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. **వివరాలకు వెబ్‌సైట్ :** www.iitk.ac.in

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టీఐఎఫ్ఆర్)

ముంబై కేంద్రంగా 1945లో ఈ సంస్థను ఏర్పాటు చేశారు. బెంగళూరు శాఖ(సెంటర్ ఫర్ అప్లికేబుల్ మ్యాథమెటిక్స్)లో మ్యాథమెటికల్ కోర్సు అందిస్తున్నారు. ఇందులో ఎంఎస్సీ/ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ-పీహెచ్‌డీ(ఐదేళ్లు) మ్యాథ్స్ కోర్సు అందుబాటులో ఉంది. బీఏ/బీఎస్సీ(మ్యాథ్స్)/బీటెక్/బీఈ పూర్తి చేసిన అభ్యర్థులు టీఐఎఫ్ఆర్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా ప్రవేశం పొందవచ్చు. **వివరాలకు వెబ్‌సైట్ :** www.math.tifrbng.res.in

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐఐఎస్ఈఆర్)

సైన్స్ కోర్సులను అందించడంలో ప్రతిష్టాత్మక సంస్థ ఐఐఎస్ఈఆర్‌కు దేశంలో పుణె, మొహాలీ, కోల్‌కతా, తిరువనంతపురం, భోపాల్, తిరుపతి, బర్హంపూర్‌లలో క్యాంపస్‌లు ఉన్నాయి. ఇక్కడ మ్యాథమెటిక్స్‌లో ఇంటిగ్రేటెడ్ బీఎస్-ఎంఎస్, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్-పీహెచ్‌డీ, పీహెచ్‌డీ కోర్సులు అందిస్తున్నారు. ఈ సంస్థ అందించే కోర్సుల్లో (బీఎస్-ఎంఎస్, ఎంఎస్-పీహెచ్‌డీ) చేరేందుకు ఇంటర్మీడియెట్ (10+2)లో చూపిన ప్రతిభతోపాటు, ఐఐటీ-జేఈఈ, కేవీపీవైలో అర్హత సాధించాలి.
వివరాలకు వెబ్‌సైట్ : www.iiserpune.ac.in

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఎన్ఐఎస్ఈఆర్)

భువనేశ్వర్‌లో ఉన్న ఈ సంస్థ.. మ్యాథమెటికల్ సైన్స్‌లో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఎస్-ఎంఎస్ ప్రోగ్రామ్, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ-పీహెచ్‌డీ, పీహెచ్‌డీ కోర్సులను అందిస్తోంది. పలు సైన్స్ కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయి. తక్కువ ఫీజులతో మ్యాథమెటికల్ సైన్స్‌లో మంచి డిగ్రీ సంపాదించేందుకు ఈ సంస్థ సరైనదని చెప్పొచ్చు.
వివరాలకు వెబ్‌సైట్ : www.niser.ac.in/sms

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో సైన్స్, మ్యాథమెటిక్స్ కోర్సులకు ఎంతో గుర్తింపు ఉంది. హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలో ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ, ఎంఎస్సీ మ్యాథమెటిక్స్, ఎంఎస్సీ అప్లయిడ్ మ్యాథమెటిక్స్, పీహెచ్‌డీ కోర్సులు అందిస్తోంది. ఏటా వర్సిటీ నిర్వహించే హెచ్‌సీయూ సెట్ ద్వారా ఆయా కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తారు. ఇంటర్మీడియెట్‌లో 60 శాతం మార్కులు సాధించినవారు ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీకి దరఖాస్తు చేసుకోవచ్చు. కేవీపీవై, సైన్స్/మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో టాప్ ర్యాంక్ సాధించినవారికి ఎంట్రన్స్ టెస్ట్ నుంచి మినహాయింపు లభిస్తుంది. **వివరాలకు వెబ్‌సైట్ :** http://mathstat.uohyd.ac.in

కెరీర్ గైడెన్స్

అందరి చూపు.. బయోఇంజనీరింగ్‌వైపు!

బయో ఇంజనీరింగ్ లేదా బయోమెడికల్ ఇంజనీరింగ్.. ఇటీవల కాలంలో చర్చనీయాంశమైంది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా బయోఇంజనీరింగ్‌కు డిమాండ్ పెరుగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ వ్యాధిని ఎదుర్కోవడంలో బయో ఇంజనీర్ల అవసరం ఎంతో ఉంది. హాస్పిటల్స్‌లో రోగులకు అవసరమయ్యే బయోమెడికల్ పరికరాలు, ఐసీయూ, క్వారంటైన్ కేంద్రాలలో ఐఓటీలను బయోఇంజనీర్లే తయారుచేస్తారు. వైద్యులు, థెరపిస్ట్‌లు, పరిశోధకులతో కలిసి వీరు పరికరాలను రూపొందిస్తారు. బయోఇంజనీరింగ్ గాడ్యుయేట్లకు వైద్య పరికరాల తయారీ సంస్థలు, ఔషధ కంపెనీలు, వైద్య పరిశోధన సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయి. కరోనా మహమ్మారి కారణంగా బయో ఇంజనీర్ల సేవలకు పెరుగుతున్న ప్రాధాన్యం నేపథ్యంలో.. బయో ఇంజనీరింగ్ కెరీర్ గురించి తెలుసుకుందాం..

బయోఇంజనీరింగ్ అంటే జీవశాస్త్రం, ఇంజనీరింగ్ సూత్రాల సమ్మిళిత విభాగం. మానవుని ఆరోగ్యానికి సంబంధించి కొత్త పరికరాలు, సేవలను అభివృద్ధి చేయడంలో బయో ఇంజనీరింగ్ విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. కృత్రిమ అవయవాలు, సింథటిక్ చర్మం, ప్రోస్థెసెస్, ఇంప్లాంట్లు వంటి పరికరాల తయారీ, మౌలిక వసతులు, ఆరోగ్య సేవల నిర్వహణలో బయోఇంజనీర్ల సేవలు కీలకంగా నిలుస్తాయి.

లైఫ్ సైన్సెస్‌పై ఆసక్తి

మన దేశంలో గణితం, జీవశాస్త్రాలను హైస్కూల్ నుంచే రెండు వేర్వేరు సబ్జెక్టులుగా పరిగణిస్తారు. అందువల్ల మెడిసిన్, ఇంజనీరింగ్.. రెండు ప్రత్యేకమైన కెరీర్లుగా కొనసాగుతాయి. అయితే లైఫ్‌సైన్సెస్ పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు బయో ఇంజనీరింగ్‌ను చదవచ్చు.

కోర్సు ఇలా

- ఇంటర్/10+2 స్థాయిలో సైన్స్ గ్రూప్‌ల విద్యార్థులు బీఈ/బీటెక్‌లో బయోమెడికల్ ఇంజనీరింగ్‌లో ప్రవేశం పొందొచ్చు. జేఈఈ, ఎంసెట్ వంటి ప్రవేశ పరీక్షల్లో ర్యాంకు ద్వారా అడ్మిషన్ లభిస్తుంది. ఎంటెక్ బయోమెడికల్ ఇంజనీరింగ్‌లో చేరేందుకు గ్రాడ్యుయేషన్ స్థాయిలో బయోమెడికల్ ఇంజనీరింగ్/బయోటెక్నాలజీ/ఎంబీబీఎస్ తదితర కోర్సులు పూర్తిచేసిన వారు అర్హులు. వీరు గేట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది.
- బయోఇంజనీరింగ్ విద్యార్థులకు జీవశాస్త్రం, ఇంజనీరింగ్ రెండింటి ప్రాథమిక అంశాలలో శిక్షణ ఇస్తారు. ఇందులో ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, మెటీరియల్ సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ అంశాలు ఉంటాయి.

విదేశాలలో ఉన్నత విద్య

విదేశాలలో బయో ఇంజనీరింగ్‌లో ఉన్నత విద్య కోర్సుల్లో చేరొచ్చు. కాలిఫోర్నియా బెర్కిలీ, జాన్ హాప్కిన్స్, స్టాన్‌ఫోర్డ్, డ్యూక్ విశ్వవిద్యాలయాలు వంటి వాటిల్లో బయో ఇంజనీరింగ్ కోర్సు అందుబాటులో ఉంది.

ఫార్మా, బయోటెక్

ఫార్మా, బయోటెక్ పరిశ్రమల్లో వివిధ విభాగాలలో బయో ఇంజనీర్లు అవసరం ఉంటుంది. జీవశాస్త్ర పరిజ్ఞానంతో వ్యర్థ జలశుద్ధి వంటి వాటిలో బయో ఇంజనీరింగ్ అనువర్తనాలను ఉపయోగిస్తున్నారు. ఇవే కాకుండా బయో రెమిడియేషన్, జీరో-లిక్విడ్ డిశ్చార్జ్ టెక్నాలజీస్ వంటి వాటిలో కూడా బయోఇంజనీరింగ్ అనువర్తనాలు కీలకం.

పరికరాల తయారీ

బయో ఇంజనీరింగ్ కోర్సును పూర్తి చేసిన వారు బయోమెడికల్ పరిశ్రమలో పేస్‌మేకర్లు, డీఫిబ్రిలేటర్లు, కృత్రిమ మూత్రపిండాలను పర్యవేక్షించే సెన్సార్లు వంటి పరికరాలను తయారుచేస్తారు. బయోమెడికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, స్పెషాలిటీ హాస్పిటల్స్‌లోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో రోగుల కంప్యూటర్ ఆధారిత పర్యవేక్షణకు కొత్త కొత్త పరికరాలను రూపొందిస్తారు. అంతేకాకుండా వీరు ఐటీ పరిశ్రమలోనూ పనిచేసే అవకాశం ఉంది. మ్యాథమెటికల్ అండ్ కంప్యూటేషనల్ మోడలింగ్ ఆఫ్ ఫిజియోలాజికల్ సిస్టమ్స్, జీనోమిక్స్, ప్రోటియోమిక్స్, నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్(ఎన్‌జీఎస్) డేటా, మైక్రోయరేలకు సంబంధించిన వాటిలో పనిచేయవచ్చు.

జాబ్ ప్రొఫైల్స్

బయోమెడికల్ ఇంజనీరింగ్ కోర్సులు పూర్తి చేసిన వారు బయోమెడికల్ ఇంజనీర్, ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీర్, ఇన్‌స్టాలేషన్ ఇంజనీర్, రీసెర్చర్, మెయింటెనెన్స్ ఇంజనీర్ వంటి ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు.

కరోనాతో డిమాండ్

తక్కువ ఖర్చుతో కూడిన వెంటిలేటర్లు, ఆటోమేటెడ్ అంబు బ్యాగ్స్‌ను తయారుచేయడానికి బయోఇంజనీర్ల సేవలు అవసరం ఉంటాయి. విమానాశ్రయాలు, ఆఫీసులు వంటి ప్రదేశాలలో వేగవంతమైన థర్మల్ స్క్రీనింగ్ పద్ధతులు, ప్రస్తుతం పనిచేస్తున్న సాంప్రదాయక ఆర్‌టీ పీసీఆర్ వంటి వాటినే కాకుండా.. సమర్థవంతమైన పరీక్షా వస్తు సామాగ్రి, బయోసెన్సర్లు, వైరస్‌ను వేగంగా గుర్తించగలిగే నానో పదార్థంతో ఉన్న మాస్కులు తయారుచేయడానికి బయో ఇంజనీర్ల నైపుణ్యం తప్పనిసరి. ప్రస్తుతం 3డీ ప్రింటింగ్ పీపీఈలు, 3డీ ప్రింటెడ్ సర్జ్యూ స్ప్లిటర్స్‌లకు భారీ డిమాండ్ పెరిగింది. వీటిని అనేకమంది రోగుల వెంటిలేటర్లకు అనుసంధానించడానికి ఉపయోగిస్తారు.

మై క్యాంపస్ లైఫ్

ఐఐటీ క్యాంపస్‌లు విజ్ఞాన వేదికలు అంటున్నాడు మయాంక్ వాధ్వాని. ఢిల్లీలో పుట్టి పెరిగిన మయాంక్.. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 493 ర్యాంక్ సాధించి.. ప్రస్తుతం ఐఐటీ-గౌహతిలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి తాను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలని కోరుకున్నానని.. అందుకు అనుగుణంగానే తన ప్రయాణం సాగుతోందని చెప్పాడు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేయడమే తన లక్ష్యమని చెబుతున్న ఇతడు.. తన క్యాంపస్ లైఫ్‌ను 'సాక్షి'కి వివరించాడు. ఆ వివరాలు మయాంక్ మాటల్లోనే..

విజ్ఞాన వేదిక.. ఐఐటీ గౌహతి

- మానసిక, శారీరక వికాసానికి తోడ్పాటు
- క్యాంపస్ విద్యార్థి మయాంక్ వాధ్వాని

ఇది నా డ్రీమ్ క్యాంపస్

ఐఐటీ గౌహతికి రావడం నిజంగా చాలా అద్భుతంగా ఉంది. సాంకేతికంగా, సామాజికంగా ఇక్కడ నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. చదువు పరంగానే కాదు.. విద్యార్థి మానసిక, శారీరక వికాసానికి అవసరమైన అన్ని వసతులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. క్రికెట్, స్విమ్మింగ్ వంటి అన్ని రకాల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆడే అవకాశం ఉంది. నేను క్లాసులు అయిపోయాక జిమ్‌లో వర్కవుట్ చేసేవాడిని. వారాంతాల్లో స్విమ్మింగ్‌కు వెళ్లేవాడిని. కల్చరల్ యాక్టివిటీస్ కూడా ఇక్కడ చాలానే జరుగుతుంటాయి. నాకు డ్రామాలంటే ఇష్టం కాబట్టి నేను మొదటి సంవత్సరంలో మా క్యాంపస్ డ్రామా క్లబ్‌లో సభ్యుడిగా చేరాను. టెక్నాలజీపరంగా చూస్తే.. ఇక్కడ స్మార్ట్ మైండ్‌సెట్‌తో పని నేర్చుకోవచ్చు. కోర్సును బోధించడంలో సబ్జెక్టుపై అభిరుచి గల ప్రొఫెసర్లు ఉన్నారు. వారు నిరంతరం పరిశోధనలు చేస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ బోధన చేస్తుంటారు. ఇక క్యాంపస్‌లోని ల్యాబ్స్ అద్భుతమనే చెప్పాలి. ఇక్కడ టీమ్స్‌తో కలిసి పని చేయడం ద్వారా కోర్సు పూర్తయ్యాక టీమ్ వర్క్ ఎలా చేయాలో నేర్పుతారు. మా ఐఐటీ గౌహతి క్యాంపస్‌లో 24/7 పనిచేసే ఎయిర్ కండిషన్డ్ ల్యాబ్‌లు ఉన్నాయి. ఇవి రాత్రిపూట కూడా పనిచేయడానికి తెరిచే ఉంటాయి.

ప్లేస్‌మెంట్స్‌కు సీసీడీ

క్యాంపస్‌లోని నియామకాలు, ఇంటర్న్‌షిప్ వంటివి సెంటర్ ఫర్ కెరీర్ డెవలప్‌మెంట్(సీసీడీ) చూసుకుంటుంది. ఇది విద్యార్థులకు, కార్పొరేట్ సంస్థలకు మధ్య వారధిగా పనిచేస్తుంది. ఇంటర్న్‌షిప్ సీజన్ ప్రారంభమైన వెంటనే.. విద్యార్థులు కంపెనీలకు దరఖాస్తు చేయడం ప్రారంభిస్తారు. వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇక్కడి నిష్ణాతులైన ప్రొఫెసర్లు, సిబ్బంది ఇస్తుంటారు. విద్యార్థులకు సంస్థను బట్టి కోడింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఎంపిక చేసిన విద్యార్థులను ఇంటర్వ్యూలకు పిలుస్తారు. ఎంపికైన వారిని ఆయా సంస్థలకు పంపడంతోపాటు అక్కడ వారు ఎలా ఉన్నారో ఎప్పటికప్పుడు తెలుసుకుంటారు. సీసీడీ ద్వారానే నేను 'మైక్రోసాఫ్ట్' కంపెనీలో కోడింగ్ ఇంటర్న్‌గా ఎంపికయ్యాను.

మైక్రోసాఫ్ట్‌లో అనుభవం

క్లాసులో, ల్యాబ్‌లో నేర్చుకున్న విజ్ఞానాన్ని వాస్తవ ప్రపంచంలో తీసుకురావాలంటే.. అందుకు ఇంటర్న్‌షిప్ సరైనదని నా భావన. కోవిడ్ కారణంగా నా ఇంటర్న్‌షిప్ వర్చువల్‌గా సాగింది. పెద్ద సంస్థ కావడంతో అక్కడ వాతావరణం ఎలా ఉంటుందో అని భయపడ్డాను. కానీ చాలా స్నేహపూర్వకంగా రిసీవ్ చేసుకున్నారు. మొదటి రోజు నుంచే మైక్రోసాఫ్ట్‌లోని వివిధ టీమ్స్‌తో పనిచేయాల్సి వచ్చింది. దాదాపు ఎనిమిది వారాలు ఈ కంపెనీలో పనిచేశాను. మా బృందానికి కోడింగ్ వర్చువల్ మెషీన్స్ ఇవ్వడంతోపాటు 24/7 పనిచేసే అవకాశం కల్పించారు. కోడర్‌గా నా ప్రతిభ నిరూపించుకునేందుకు ఇంటర్న్‌షిప్ సరైన వేదికగా భావించాను.

ఐఐఎస్‌సీలో అడ్మిన్ అసిస్టెంట్

బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్‌సీ) 85 అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ విద్యార్హతతో వీటికి పోటీ పడవచ్చు. ఈ పోస్టులు గ్రూప్-సి కిందికి వస్తాయి. ఎంపికైనవారు రెండేళ్లు ప్రొబేషన్‌లో ఉంటారు. కేంద్ర ప్రభుత్వ లెవెల్ - 3 ప్రకారం నెలకు రూ.21,700 వేతనంగా అందుతుంది. దీనికి డీఏ, హెచ్‌ఆర్‌ఏ, ప్రోత్సాహకాలు అదనంగా ఉంటాయి.

ఖాళీల వివరాలు

జనరల్ అభ్యర్థులకు 37, ఓబీసీ 22, ఎస్సీ 13, ఎస్టీ 5, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు 8. మొత్తం ఖాళీల్లో దివ్యాంగులకు 4 పోస్టులు కేటాయించారు.

అర్హత

- 50 శాతం మార్కులతో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ అప్లికేషన్ నాలెడ్జ్ ఉండాలి.
- 2020 నవంబరు 7 నాటికి 26 ఏళ్లు మించకూడదు. రిజర్వ్‌డ్ వర్గాలవారికి ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక

- బ్యాచిలర్ డిగ్రీలో సాధించిన మార్కులు, ఆప్టిట్యూడ్ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆప్టిట్యూడ్ పరీక్షకు 80 శాతం, అకడమిక్ మెరిట్‌కు 20 శాతం వెయిటేజీ ఇస్తారు.
- ఆప్టిట్యూడ్ పరీక్షకు ఎంపికైన అభ్యర్థుల ఈమెయిల్‌కు కాల్ లెటర్స్ పంపుతారు. కనుక అభ్యర్థులు తరచుగా ఈమెయిల్‌ను పరిశీలిస్తూ ఉండాలి.

పరీక్ష విధానం

ఆన్‌లైన్‌లో ఆబ్జెక్టివ్ తరహాలో ఆప్టిట్యూడ్ పరీక్ష జరుగుతుంది. ప్రశ్నపత్రం ఇంటర్(10+2) స్థాయిలో ఉంటుంది. పరీక్ష వ్యవధి 90 నిమిషాలు(గంటన్నర). 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. క్వాంటిటేటివ్ ఎబిలిటీ నుంచి 16 ప్రశ్నలు, వెర్బల్ ఎబిలిటీ 16, లాజికల్ అండ్ న్యూమరికల్ రీజనింగ్ 22, జనరల్ అవేర్‌నెస్ 16, కంప్యూటర్ అప్లికేషన్ పరిజ్ఞానానికి సంబంధించి 10 ప్రశ్నలు వస్తాయి.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** నవంబరు 7
- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.800, ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/ఎక్స్‌సర్వీస్‌మన్ అభ్యర్థులకు రూ.400.
- **వెబ్‌సైట్:** https://www.iisc.ac.in/

దిక్సూచి

హిందుస్తాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ 'హెచ్‌సీఎల్ టెక్ బీ' పేరుతో జాబ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్ అందిస్తోంది. ఇంటర్ అర్హతతో ఐటీ రంగంలో ప్రవేశించడానికి ఇది మంచి అవకాశం. ప్రోగ్రామ్‌లో భాగంగా ఏడాదిపాటు శిక్షణ ఉంటుంది. తర్వాత హెచ్‌సీఎల్ సంస్థలో ఉద్యోగంతోపాటు బిట్స్ పిలానీ లేదా శస్త్ర యూనివర్సిటీ అందించే ప్రత్యేక కోర్సులు కూడా చేయవచ్చు. ఏటా 2 వేల మందికి పైగా విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు.

ఇంటర్‌తోనే ఐటీ కెరీర్

అర్హత సమాచారం

- ఈ ఏడాది ఇంటర్ లేదా పన్నెండో తరగతి పూర్తిచేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. 2019 అభ్యర్థులూ అర్హులే.
- తెలుగు రాష్ట్రాల బోర్డుల్లో ఇంటర్ చేసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వీరికి కనీసం 85 శాతం మార్కులు రావాలి.
- సీబీఎస్ఈ, ఐఎస్‌సీ అభ్యర్థులకు కనీసం 80 శాతం ఉండాలి.
- ఐబీ సిలబస్ చదివిన వారికి ప్రతి కోర్సులో కనీసం 4 చొప్పున మొత్తమ్మీద 32 స్కోరు రావాలి.
- మేథమెటిక్స్ లేదా బిజినెస్ మేథమెటిక్స్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ఇందులో కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరి.

ఎంపిక విధానం

- దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైనవారికి ఇంటర్వ్యూ ఉంటుంది.
- అకడమిక్ ప్రతిభ, ఆన్‌లైన్ టెస్ట్ స్కోరు, ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ప్రోగ్రామ్ వివరాలు

- హెచ్‌సీఎల్ ప్రాజెక్టుల్లో పనిచేసేందుకు నైపుణ్యాలు అందించే విధంగా ప్రోగ్రామ్‌ను రూపొందించారు. ప్రాజెక్టు వర్క్‌లకు కావాల్సిన టెక్నాలజీ, డొమైన్ ట్రైనింగ్ ఉంటుంది.
- గ్లోబల్ ప్రాజెక్టులు పూర్తిచేయడంలో ప్రొఫెషనల్ ప్రాక్టీస్, ట్రైనింగ్ ఇస్తారు.
- ఆన్‌లైన్ ఎసెస్‌మెంట్, అసైన్‌మెంట్లతో కూడిన మేనేజ్‌మెంట్ పద్ధతులు నేర్పిస్తారు.
- శిక్షణ పూర్తిచేసిన తర్వాత ఏడాదికి కనీసం రూ.2 లక్షల ప్రారంభ వేతనంతో ఉద్యోగ అవకాశం కల్పిస్తారు.

ముఖ్య సమాచారం

- తెలుగు రాష్ట్రాల్లో శిక్షణా కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్
- స్టయిపెండ్: నెలకు రూ.10,000
- ప్రోగ్రామ్ ఫీజు: రూ.2 లక్షలు
- ఆన్‌లైన్ టెస్టు ఫీజు: రూ.299
- వెబ్‌సైట్: hcltechbee.com

తెలంగాణలో జిల్లా జడ్జి పోస్టులు

జిల్లా జడ్జి(ఎంట్రీ లెవల్) పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 9 ఖాళీలు ఉన్నాయి.

అర్హత: ఏడేళ్లకు తగ్గకుండా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి ఉండాలి. ఏదైనా కేంద్ర/రాష్ట్ర/పబ్లిక్ కార్పొరేషన్ సంస్థల్లో పనిచేసేవారు అర్హులు కారు.

ఎంపిక: రాతపరీక్ష, వైవా వాయిస్ ఆధారంగా. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్

చివరి తేదీ: నవంబరు 9

చిరునామా: Chief Secretary to Government of Telangana, General Administration, Burugula Rama Krishna Rao Bhavan, 9th floor, Adarsh Nagar, Hyderabad-500063.

వెబ్‌సైట్: http://tshc.gov.in/

నవోదయ అడ్మిషన్

నవోదయ విద్యాలయ సమితి దేశవ్యాప్తంగా తమ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి ఉద్దేశించిన టెస్ట్‌కి నోటిఫికేషన్ విడుదల చేసింది.

అర్హత: 2020-21 విద్యా సంవత్సరంలో అయిదో తరగతి చదువుతున్న విద్యార్థులు.

వయస్సు: 2008 మే 1కి ముందు 2012 ఏప్రిల్ 30 తరవాత (రెండు రోజులు కలిపి) జన్మించి ఉండరాదు.

టెస్ట్ తేదీ: 2021 ఏప్రిల్ 10

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరుతేదీ: 2020 నవంబరు 30

వెబ్‌సైట్: www.navodaya.gov.in

'నార్మ్'లో పీజీ డిప్లొమా

హైదరాబాద్‌లోని ఐకార్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్(నార్మ్) పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాములో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. దీన్ని నార్మ్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సంయుక్తంగా దూరవిద్య విధానంలో ఆఫర్ చేస్తున్నాయి. కోర్సు కాలవ్యవధి ఏడాది.

అర్హత: ఏదైనా గ్రాడ్యుయేషన్/పోస్టు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణతతో పాటు సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్, అనుభవం ఆధారంగా

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్/ఆఫ్‌లైన్. **చివరి తేదీ:** డిసెంబరు 15

ఫీజు: రూ.300. **చిరునామా:** Programme Coordinator (PGDETM, ICAR-NAARM, Rajendranagar, Hyderabad – 500030, Telangana. **వెబ్‌సైట్:** https://naarm.org.in/

అనంతపురంలో ప్రాజెక్టు పోస్టులు

ఆచార్య ఎన్.జి. రంగా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని అనంతపురం అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్ ప్రాజెక్టు సిబ్బంది నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- ప్రాజెక్టులు: గ్రామీణ కృషి మౌసమ్ సేవ, ఏఐసీఆర్‌పీఏఎం ✦ ఖాళీలు: 3
- ఉద్యోగాలు: రీసెర్చ్ అసోసియేట్, అగ్రోమెట్ అబ్జర్వర్, యంగ్ ప్రొఫెషనల్.
- అర్హత: రీసెర్చ్ అసోసియేట్‌కు ఆగ్రోనమీ, ఎంటమాలజీ, ఆగ్రోమెటియరాలజీ, అగ్రికల్చర్ విభాగాలకు సంబంధించి ఒకదానిలో ఎంఎస్సీ పూర్తిచేసి ఉండాలి. కనీసం మూడేళ్ల పరిశోధన అనుభవం తప్పనిసరి. పీహెచ్‌డీ అభ్యర్థులు కూడా అర్హులే. ఆగ్రోమెట్ అబ్జర్వర్ పోస్టుకు అగ్రికల్చర్ విభాగంలో డిగ్రీ లేదా డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. యంగ్ ప్రొఫెషనల్‌కు అగ్రికల్చర్ లేదా అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో డిప్లొమా లేదా డిగ్రీ ఉండాలి. వ్యవసాయ సంబంధిత అంశాల్లో అనుభవం, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం. డాక్యుమెంటేషన్, రిపోర్టులు రాయడం తెలిసి ఉండాలి.
- వేతనం: రీసెర్చ్ అసోసియేట్‌కు పీహెచ్‌డీ చేస్తే రూ.54,000; ఎంఎస్సీ చేసినవారికి రూ.49,000 ఇస్తారు. ఆగ్రోమెట్ అబ్జర్వర్‌కు రూ.7,200; యంగ్ ప్రొఫెషనల్‌కు రూ.15,000 ఉంటుంది.
- ఇంటర్వ్యూ తేదీ: అక్టోబరు 29
- వేదిక: రీజినల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్, నూనేపల్లి, నంద్యాల, కర్నూలు.
- వెబ్‌సైట్: www.angrau.ac.in

దిక్సూచి

అగ్రికల్చరల్ పాలిటెక్నిక్‌లలో బోధనా సిబ్బంది ఖాళీలు

మొత్తం పోస్టులు 32

గుంటూరులోని ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ పలు జిల్లాల్లోని అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కాలేజీల్లో ఒప్పంద ప్రాతిపదికన టీచింగ్ అసోసియేట్లు, అసిస్టెంట్ల నియామకానికి విడివిడిగా నోటిఫికేషన్లు విడుదల చేసింది. మొత్తం 32 పోస్టులు ప్రకటించారు. ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను నియమిస్తారు.



కృష్ణా జోన్

- మొత్తం 15 పోస్టులు ప్రకటించారు.
- టీచింగ్ అసిస్టెంట్ పోస్టులు 4 ఉన్నాయి. ఘంటశాల, గరికపాడు, జేఎం పురం, దర్శి అగ్రి పాలిటెక్నిక్‌లలో ఒక్కో పోస్టు ఉంది.
- టీచింగ్ అసోసియేట్ పోస్టులు 11 ఉన్నాయి. ఘంటశాల, గరికపాడు, దర్శి కాలేజీల్లో ఒక్కోదానిలో 3; జేఎం పురంలో 2 పోస్టులు ఉన్నాయి.
- ఇంటర్వ్యూ తేదీ: అక్టోబరు 29
- వేదిక: లాం ఆర్ఏఆర్ఎస్
- ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 27
- ఈమెయిల్: gtcangrau@gmail.com

మార్టేరు

- ఇక్కడ ఒక టీచింగ్ అసిస్టెంట్ పోస్టు ఉంది.
- ఆన్‌లైన్ ఇంటర్వ్యూ తేదీ: నవంబరు 2
- ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: నవంబరు 1
- ఈ మెయిల్: aptmtu@gmail.com

చింతపల్లి

- ఇక్కడ టీచింగ్ అసిస్టెంట్ 1, టీచింగ్ అసోసియేట్ 3 పోస్టులు ఉన్నాయి.
- ఇంటర్వ్యూ తేదీ: అక్టోబరు 31
- వేదిక: చింతపల్లి ఆర్ఏఆర్ఎస్
- ఈ - మెయిల్ దరఖాస్తు తేదీ: అక్టోబరు 29
- ఈ - మెయిల్: adrhatzone85@gmail.com

నంద్యాల జోన్

- మొత్తం 12 పోస్టులు ఉన్నాయి. వీటిలో టీచింగ్ అసోసియేట్ 7, టీచింగ్ అసిస్టెంట్ 5 పోస్టులు ఉన్నాయి.
- నంద్యాల పాలిటెక్నిక్‌లో ఒక్కో విభాగంలో 2 పోస్టులు ఉన్నాయి.
- రెడ్డిపల్లి పాలిటెక్నిక్‌లో అసోసియేట్ 3, అసిస్టెంట్ 1 పోస్టులు ఉన్నాయి.
- రామగిరి పాలిటెక్నిక్‌లో కూడా ఒక్కో విభాగంలో రెండు పోస్టులు ఉన్నాయి.
- ఇంటర్వ్యూ తేదీ: నవంబరు 2
- వేదిక: నంద్యాల ఆర్ఏఆర్ఎస్
- అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఫోటోలు, జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకి హాజరు కావాలి.

కమ్యూనిటీ సైన్స్ కాలేజీ

- **ఇక్కడ 7 టీచింగ్ అసోసియేట్ ఖాళీలు ఉన్నాయి.**
- **విభాగాలు:** అప్పారెల్ అండ్ టెక్స్‌టైల్స్, రిసోర్స్ మేనేజ్‌మెంట్ అండ్ కన్‌జ్యూమర్ సైన్సెస్, హ్యూమన్ డెవలప్‌మెంట్ అండ్ ఫ్యామిలీ స్టడీస్, హోం సైన్స్ ఎక్స్‌టెన్షన్ అండ్ కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్, జనరల్ హోం సైన్స్
- **అర్హత:** హోం సైన్స్ విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పీజీ (అప్పారెల్ అండ్ టెక్స్‌టైల్స్, రిసోర్స్ మేనేజ్‌మెంట్ అండ్ కన్‌జ్యూమర్ సైన్సెస్, ఫ్యామిలీ రిసోర్స్ మేనేజ్‌మెంట్, హ్యూమన్ డెవలప్‌మెంట్ అండ్ ఫ్యామిలీ స్టడీస్, ఛైల్డ్ డెవలప్‌మెంట్, హోం సైన్స్ ఎక్స్‌టెన్షన్ అండ్ కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్, ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్, హోం సైన్స్) ఉండాలి. పీహెచ్‌డీ చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. బోధన అనుభవం తప్పనిసరి.
- **వేతనం:** పీజీ చేసినవారికి రూ.35,000; పీహెచ్‌డీ అభ్యర్థులకు రూ.40,000
- **ఆన్‌లైన్ ఇంటర్వ్యూ:** నవంబరు 2
- **ఈ మెయిల్:** chse.guntur@gmail.com

అర్హత సమాచారం

- టీచింగ్ అసిస్టెంట్ పోస్టులకు బీఎస్సీ (అగ్రికల్చర్) ఉత్తీర్ణులై ఉండాలి.
- టీచింగ్ అసోసియేట్ పోస్టులకు ఎంఎస్సీ (అగ్రికల్చర్) పూర్తిచేసి ఉండాలి.
- వయసు: పురుషులకు 35 ఏళ్లు, మహిళలకు 40 ఏళ్లు మించకూడదు.

మరిన్ని వివరాలకు.. వెబ్‌సైట్: angrau.ac.in

ముఖ్య సమాచారం

- ఒప్పంద వ్యవధి: 11 నెలలు
- వేతనం: టీచింగ్ అసిస్టెంట్లకు నెలకు రూ.23,000; టీచింగ్ అసోసియేట్లకు రూ.27,000

నిమ్స్‌లో పారా మెడికల్ పీజీ డిప్లొమా

హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) 2020 విద్యా సంవత్సరానికి పారా మెడికల్ పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటన విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 118 సీట్లు ఉన్నాయి. కోర్సు కాలవ్యవధి రెండేళ్లు.

అర్హతలు

బీఎస్సీ(ఏదైనా సైన్స్ సబ్జెక్టులు/ లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణత. 2020 డిసెంబరు 31 నాటికి అభ్యర్థి వయసు 20 - 30 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వ్‌డ్ వర్గాలవారికి ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక

ప్రవేశ పరీక్షలో అభ్యర్థి చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఒకవేళ అభ్యర్థులు సమానమైన మార్కులు సాధిస్తే ప్రవేశ పరీక్షలోని బయలాజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్ విభాగంలో సాధించిన మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. అప్పటికీ సమానమైన మార్కులు సాధిస్తే అభ్యర్థి వయసు ఆధారంగా తరువాత దశకు ఎంపిక చేస్తారు.

పరీక్ష విధానం

60 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. ప్రశ్నలను మల్టిపుల్ చాయిస్ విధానంలో ఇస్తారు. పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు (గంట). ప్రవేశ పరీక్ష ఇంగ్లీష్ మీడియంలో ఉంటుంది. బయలాజికల్ సైన్సెస్(20 మార్కులకు), ఫిజికల్ సైన్సెస్(20 మార్కులకు), కమ్యూనిటీ మెడిసిన్, బయో స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్సెస్, జనరల్ నాలెడ్జ్ & ఇంగ్లీష్ నుంచి (20 మార్కులకు) ప్రశ్నలు ఇస్తారు.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** నవంబరు 4
- **హార్డు కాపీలు చేరేందుకు చివరి తేదీ:** నవంబరు 7
- **దరఖాస్తు ఫీజు:** రూ.700
- **పరీక్ష తేదీ:** నవంబరు 26
- **చిరునామా:** Associate Dean, 2nd floor, Old OPD Block, Nizam's Institute of Medical Sciences, Hyderabad 500 082.
- **వెబ్‌సైట్:** https://nims.edu.in/

కోర్సు	సీట్లు
- పీజీ డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నాలజీ	12
- పీజీ డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నాలజీ	8
- పీజీ డిప్లొమా ఇన్ కార్డిక్ పల్మనరీ పెర్ఫ్యూజన్ టెక్నాలజీ	4
- పీజీ డిప్లొమా ఇన్ కార్డియోవాస్కులర్ టెక్నాలజీ	12
- పీజీ డిప్లొమా ఇన్ డయాలసిస్ టెక్నాలజీ	40
- పీజీ డిప్లొమా ఇన్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నాలజీ	10
- పీజీ డిప్లొమా ఇన్ న్యూరో టెక్నాలజీ	2
- పీజీ డిప్లొమా ఇన్ న్యూక్లియర్ మెడిసిన్ టెక్నాలజీ	4
- పీజీ డిప్లొమా ఇన్ రేడియోషన్ థెరపీ టెక్నాలజీ	4
- పీజీ డిప్లొమా ఇన్ రేడియోగ్రఫీ అండ్ ఇమేజింగ్ టెక్నాలజీ	8
- పీజీ డిప్లొమా ఇన్ రెస్పిరేషన్ థెరపీ టెక్నాలజీ	12
- పీజీ డిప్లొమా ఇన్ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ టెక్నాలజీ	2

BULLETIN BOARD



BBA programme

JK Business School is inviting applications for its BBA programme. Apply by October 31. For more information, log on to www.jkbschool.org

Online course

Career era is offering an online post-graduation programme in Data Science. For more information, log on to www.careerera.com.

BVoc programme

Vishwakarma Skill University in collaboration with Alternative Learning System is offering three-year BVoc in Public Services Courses along with coaching for All India Services/ Central/ State Civil Services exams. For more information, log on to www.alsias.net/Online_admission.

Robotics challenge

SP Robotic Works is organising National Coding and Robotics Challenge 2020 for children aged 7-16 years. For more information, log on to https://sproboticworks.com/online-national-coding-and-robotics-challenge/kids-7-to-17/2020?utm_source=pr&utm_medium=digital&utm_campaign=ncrc

మెడికల్ స్పెషల్

నీట్-యూజీ ఎంట్రన్స్.. ఎంబీబీఎస్, బీడీఎస్, సహా ఆయుష్ కోర్సులుగా పేర్కొనే బీహెచ్ఎంఎస్, బీఏఎంఎస్, బీఎన్‌వైఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్ష! ఇటీవల.. నీట్-యూజీ ఫలితాలు వెలువడ్డాయి! జాతీయ స్థాయిలో 13 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో.. ఆంధ్రప్రదేశ్ నుంచి 33,841 మంది, తెలంగాణ నుంచి 28,093 మంది నీట్‌లో ఉత్తీర్ణత సాధించారు! ఇప్పుడు వీరందరిలో తలెత్తే సందేహాలు.. నీట్ కౌన్సెలింగ్ ఎలా ఉంటుంది.. ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్‌కు ఎలా హాజరు కావాలి?! తెలుగు రాష్ట్రాల్లోని హెల్త్ యూనివర్సిటీలు నిర్వహించే కౌన్సెలింగ్ ఎలా ఉంటుంది? అనేవే!! ఈ నేపథ్యంలో.. నీట్-యూజీ కౌన్సెలింగ్ తీరుతెన్నులు, అవసరమైన ధ్రువ పత్రాలు, సీట్లు-ఫీజులు, కోర్సులు-కెరీర్ అవకాశాలపై ప్రత్యేక కథనం...

» త్వరలో మొదలు కానున్న నీట్-యూజీ కౌన్సెలింగ్
» ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్‌కు ఎంసీసీ షెడ్యూల్ విడుదల
» ఈ నెల 27నుంచి ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్ ప్రక్రియ
» ఎంసీసీ కౌన్సెలింగ్ తొలి దశ తర్వాత తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్
» ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులన్నింటికీ ఒకేసారి కౌన్సెలింగ్

నీట్ కౌన్సెలింగ్‌కు.. కదలండిలా!

దేశంలో వైద్య విద్య కోర్సులకు సంబంధించి జాతీయ స్థాయిలో ఒకే పరీక్ష విధానం (నీట్) అమల్లోకి వచ్చినప్పటి నుంచి.. ప్రతి ఏటా నీట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల్లో కొంత ఆందోళన కనిపిస్తోంది. ఆల్ ఇండియా కోటాకు, రాష్ట్రాల స్థాయిలో కోటాకు వేర్వేరుగా కౌన్సెలింగ్ ప్రక్రియ ఉండటమే ఇందుకు కారణంగా చెప్పొచ్చు.

ముందుగా ఆల్ ఇండియా కోటా

నీట్-యూజీ కౌన్సెలింగ్ ప్రక్రియలో ముందుగా ఆల్ ఇండియా కోటాలో అన్ని రాష్ట్రాల విద్యార్థులకు అందుబాటులో ఉన్న 15శాతం సీట్లకు కౌన్సెలింగ్ జరుగుతుంది. ఈ ప్రక్రియను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ(ఎంసీసీ) నిర్వహిస్తుంది. ఈ ఏడాది మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ నిర్వహించే ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్‌కు సంబంధించి షెడ్యూల్ కూడా ఖరారైంది. అక్టోబర్ 27 నుంచి ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. జాతీయ స్థాయిలోని అన్ని యూనివర్సిటీలు, మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లలోని ఎంబీబీఎస్, బీడీఎస్, శాతం సీట్లకు.. జిప్‌మర్, ఇతర సెంట్రల్ యూనివర్సిటీల పరిధిలోని నిర్దేశిత శాతం సీట్లకు కూడా ఎంసీసీనే కౌన్సెలింగ్ నిర్వహిస్తుంది.

తొలి రౌండ్ తర్వాత.. స్థానిక కౌన్సెలింగ్

జాతీయ స్థాయిలో ఎంసీసీ కౌన్సెలింగ్ తొలి దశ ముగిసిన తర్వాత.. రాష్ట్రాల స్థాయిలో హెల్త్ యూనివర్సిటీలు కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తాయి. ఆయా యూనివర్సిటీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 85 శాతం సీట్లకు(ఆల్ ఇండియా కోటాకు అప్పగించిన 15 శాతం మినహాయిస్తే) కౌన్సెలింగ్ చేపడతాయి. ప్రైవేటు కళాశాలల్లో ప్రైవేట్-బీ పేరిట అందుబాటులో ఉండే 35 శాతం సీట్లు.. మేనేజ్‌మెంట్ కోటా లేదా ఎన్ఆర్ఐ కోటాగా పిలిచే 15 శాతం సీట్లు అంటే ప్రైవేటు కళాశాలల్లో కన్వీనర్ కోటా పోగా మిగిలే 50 శాతం సీట్లను కూడా హెల్త్ యూనివర్సిటీలే భర్తీ చేస్తాయి. ఇక మైనారిటీ కళాశాలల్లో అందుబాటులో ఉండే సీట్లను కూడా ఆయా వర్గాలకు చెందిన విద్యార్థులతోనే భర్తీ చేస్తారు. ఈ ప్రక్రియను కూడా హెల్త్ యూనివర్సిటీలే చేపడతాయి.

ఆయుష్ కోర్సుల్లోని 15 శాతం సీట్లకు ఆన్‌లైన్ విధానంలో ఈ కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. అదే విధంగా.. ఎయిమ్స్ క్యాంపస్‌లలోని వంద శాతం ఎంబీబీఎస్ సీట్లకు, డీమ్డ్ యూనివర్సిటీల్లోని వంద

ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్

- నీట్‌లో ఉత్తీర్ణత సాధించి ఆన్‌లైన్ విధానంలో ఎంసీసీ నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియకు హాజరు కావాలంటే.. ముందుగా ఆన్‌లైన్ విధానంలో రిజిస్ట్రేషన్ చేసుకొని లాగిన్‌ఐడీ, పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఉండే అన్ని వివరాలను నమోదు చేయాలి.
- అనంతరం అందుబాటులో ఉన్న కళాశాలలు, సీట్ల వివరాలు కనిపిస్తాయి.
- వాటికి అనుగుణంగా తమ ప్రాథమ్యాలను పేర్కొంటూ.. ఆన్‌లైన్ ఛాయిస్ ఫిల్లింగ్ పూర్తి చేయాలి.
- ఆ తర్వాత రౌండ్ల వారీగా సీట్ అలాట్‌మెంట్ వివరాలను వెల్లడిస్తారు. తొలి రౌండ్‌లో సీట్ అలాట్‌మెంట్ పొందిన అభ్యర్థులు..సదరు కళాశాలలో చేరాలనుకుంటే.. నిర్దేశిత మొత్తాన్ని ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ తొలి రౌండ్‌లో సీటు వచ్చిన కళాశాలలో చేరడం ఇష్టం లేకపోతే.. ఫ్రీ ఎగ్జిట్ అవకాశం అందుబాటులో ఉంది. అలాంటి అభ్యర్థులు రెండో రౌండ్ కౌన్సెలింగ్‌కు హాజరవ్వొచ్చు. ఒకవేళ తొలిరౌండ్ కౌన్సెలింగ్‌లోనే సీటు లభించి ఫీజు చెల్లించిన అభ్యర్థులు.. మరింత మెరుగైన సీటు కోసం తదుపరి రౌండ్‌కు హాజరయ్యే అవకాశం కూడా అందుబాటులో ఉంది.
- ఈ ఏడాది రెండు రౌండ్లలో ఎంసీసీ కౌన్సెలింగ్ నిర్వహించనుంది.
- ఈ రెండు రౌండ్ల తర్వాత కూడా ఆల్ ఇండియా కోటా.. అదే విధంగా ఎంసీసీ పరిధిలోని ఇతర యూనివర్సిటీల్లోని సీట్లు మిగిలితే మాప్-అప్ రౌండ్ పేరిట తుది కౌన్సెలింగ్ నిర్వహించనుంది.

ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్ షెడ్యూల్

- డీజీహెచ్ఎస్ ఆధ్వర్యంలోని మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ.. ఆల్ ఇండియా కోటాలోని 15 శాతం సీట్ల భర్తీకి, డీమ్డ్ యూనివర్సిటీలు, సెంట్రల్ యూనివర్సిటీలు, ఎయిమ్స్, జిప్‌మర్, ఈఎస్ఐసీ, ఏఎఫ్ఎంసీ ఇన్‌స్టిట్యూట్‌లలో నిర్దేశిత శాతాల్లో సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటించింది. మొత్తం రెండు రౌండ్లు, ఆ తర్వాత మాప్-అప్ రౌండ్‌లో ఈ కౌన్సెలింగ్ నిర్వహించనుంది.
- **అక్టోబర్ 27 నుంచి నవంబర్ 2 సాయంత్రం 5 గంటల వరకు:** మొదటి రౌండ్ రిజిస్ట్రేషన్, ఛాయిస్ ఫిల్లింగ్.
- **అక్టోబర్ 28 నుంచి నవంబర్ 2 వరకు:** ఛాయిస్ లాక్ చేసుకునే అవకాశం.
- నవంబర్ 3, 4 తేదీల్లో సీట్ల కేటాయింపు ప్రక్రియ.
- నవంబర్ 5వ తేదీన సీట్ అలాట్‌మెంట్ ఫలితాల వెల్లడి.
- నవంబర్ 6 నుంచి 12 వరకు అభ్యర్థులు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చే అవకాశం.
- నవంబర్ 18 నుంచి నవంబర్ 22 వరకు రెండో రౌండ్ రిజిస్ట్రేషన్, ఛాయిస్ ఫిల్లింగ్.
- నవంబర్ 19 నుంచి నవంబర్ 22 వరకు ఛాయిస్ ఫిల్లింగ్, లాక్ చేసుకునే సదుపాయం.
- నవంబర్ 23, 24 తేదీల్లో సీట్ల కేటాయింపు ప్రక్రియ.
- నవంబర్ 25న సీట్ అలాట్‌మెంట్ ఫలితాల వెల్లడి.
- నవంబర్ 26 నుంచి డిసెంబర్ 2 వరకు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చే సదుపాయం.
- ఆల్ ఇండియా కోటా(15 శాతం) సీట్లలో భర్తీ కాని సీట్లను డిసెంబర్ 3న స్టేట్ కోటాకు బదిలీ చేస్తారు.

మాప్-అప్ రౌండ్ షెడ్యూల్

- సెంట్రల్ యూనివర్సిటీలు, డీమ్డ్ యూనివర్సిటీలు, ఈఎస్ఐసీ టీచింగ్ హాస్పిటల్స్, ఎయిమ్స్, జిప్‌మర్‌లకు మాప్-అప్ రౌండ్ పేరుతో చివరగా మరో దఫా కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.
- డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 14 వరకు రిజిస్ట్రేషన్ ఛాయిస్ ఫిల్లింగ్.
- డిసెంబర్ 11 నుంచి డిసెంబర్ 14 వరకు ఛాయిస్ ఫిల్లింగ్, లాకింగ్ సదుపాయం.
- డిసెంబర్ 15, 16 తేదీల్లో మాప్ రౌండ్ సీట్ కేటాయింపు ప్రక్రియ.
- డిసెంబర్ 17న మాప్ అప్ రౌండ్ సీట్ కేటాయింపు ఫలితాలు వెల్లడి.
- డిసెంబర్ 18 నుంచి డిసెంబర్ 24 వరకు సీటు పొందిన అభ్యర్థులు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చే అవకాశం.
- మాప్ అప్ రౌండ్ తర్వాత కూడా భర్తీ కాని సీట్లు ఉంటే.. వాటిని స్ట్రే వేకెన్సీ రౌండ్ పేరుతో డిసెంబర్ 28 నుంచి డిసెంబర్ 31 వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. సాధారణంగా ఈ ప్రక్రియను సీట్లు భర్తీ కాని ఇన్‌స్టిట్యూట్‌లు నిర్వహిస్తాయి. ఈ క్రమంలో మాప్ అప్ రౌండ్‌లో భర్తీ కాని సీట్లను ఆయా ఇన్‌స్టిట్యూట్‌లకు బదిలీ చేస్తారు.

అవసరమైన సర్టిఫికెట్లు

» నీట్ ఎంట్రన్స్ అడ్మిట్ కార్డ్ » నీట్ ర్యాంక్ కార్డ్ » పుట్టిన తేదీ ధ్రువ పత్రం » పదో తరగతి సర్టిఫికెట్; ఇంటర్మీడియెట్ తత్సమాన కోర్సు మార్క్స్ షీట్, సర్టిఫికెట్; ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకూ స్టడీ సర్టిఫికెట్స్(స్థానికతను నిర్ధారించేందుకు) » పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోగ్రాఫ్స్ ఎనిమిది; ప్రొవిజనల్ అలాట్‌మెంట్ లెటర్(ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో సీటు కేటాయింపు వచ్చినట్లు ధ్రువ పరిచే పత్రం); వ్యక్తిగత గుర్తింపు డాక్యుమెంట్; ఎన్ఆర్ఐ, ఓసీఐ అభ్యర్థులైతే స్పాన్సర్ పాస్‌పోర్ట్‌ను, ఎంబసీ సర్టిఫికెట్‌ను అందించాలి; అదే విధంగా స్పాన్సర్‌షిప్ ధ్రువపత్రాన్ని కూడా అందించాలి; రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులు, పీడబ్ల్యూడీ అభ్యర్థులు సంబంధిత కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లను అందించాలి.

» ఆల్ ఇండియా కోటా ఎంసీసీ కౌన్సెలింగ్ పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://mcc.nic.in/UGCounselling

హెల్త్ యూనివర్సిటీల కౌన్సెలింగ్

ఎంసీసీ కౌన్సెలింగ్ తొలి రౌండ్ ముగిసిన తర్వాత.. రాష్ట్రాల స్థాయిలో ఆయా హెల్త్ యూనివర్సిటీలు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల చేస్తాయి. వీటికి విద్యార్థులు ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కౌన్సెలింగ్ మూడు రౌండ్లలో జరిగే అవకాశం ఉంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు.. వారికి వచ్చిన ఆల్ ఇండియా ర్యాంకు ఆధారంగా ముందుగా ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను ప్రకటిస్తారు. ఈ మెరిట్ లిస్ట్‌లో చోటు సంపాదించిన అభ్యర్థులు నిర్దేశిత రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించి.. ఆన్‌లైన్‌లో జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాల్సి ఉంటుంది. తదుపరి రౌండ్ల కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అవకాశం కూడా ఉంటుంది.

- హెల్త్ యూనివర్సిటీలు నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియ కూడా ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతుంది. అభ్యర్థులు నోటిఫికేషన్ వెలువడిన తర్వాత నిర్దేశిత వెబ్‌సైట్‌లో లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడం.. ఆ తర్వాత నీట్ ర్యాంకు సహా, ఇంటర్మీడియెట్ వరకు అన్ని అర్హతల వివరాలను పేర్కొనడం, ఆన్‌లైన్ ఛాయిస్ ఫిల్లింగ్ తప్పనిసరి.

తెలుగు రాష్ట్రాల్లో సీట్లు.. ఇలా

- ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల విషయానికొస్తే.. తెలంగాణలో ఈ ఏడాది ఇప్పటి వరకు ఉన్న గణాంకాల ప్రకారం- ప్రభుత్వ, ప్రైవేట్, మైనారిటీ కాలేజీల్లో కలిపి మొత్తం 5,040 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈఎస్ఐ కళాశాలను కలుపుకుంటే ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 1,740 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. 18 ప్రైవేట్ కాలేజీల్లో 2,750, 4 మైనారిటీ మెడికల్ కాలేజీల్లో 550 సీట్లు ఉన్నట్లు తెలంగాణ హెల్త్ యూనివర్సిటీ ప్రకటించింది.
- డెంటల్ కళాశాల పరంగా 2019 గణాంకాల ప్రకారం- అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య: 1040
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో 5,010, దంత వైద్య కళాశాలల్లో 1,440 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 15 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్‌కు కేటాయిస్తారు. మిగతా 85 శాతం సీట్లను స్టేట్ కౌన్సెలింగ్‌తో భర్తీ చేస్తారు.
- ఆయుష్ కోర్సులను పరిగణనలోకి తీసుకుంటే.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు కలిపి బీహెచ్ఎంఎస్‌లో 320, బీఏఎంఎస్‌లో 56, నేచురోపతిలో 200, యునాని కోర్సులో 50 సీట్లు అందుబాటులో ఉన్నాయి.
- అదే విధంగా తెలంగాణలో ఆయుర్వేదలో 100 సీట్లు, హోమియోపతిలో 100 సీట్లు,యునానీలో 75సీట్లు, నేచురోపతిలో 30సీట్లు అందుబాటులో ఉన్నాయి.

ఫీజులు ఇలా

- ఎంబీబీఎస్‌కు సంబంధించి తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో రూ.10 వేలు; ప్రైవేట్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో రూ.60 వేలు ; ప్రైవేటు బీ కేటగిరీలో 12.10 లక్షల వార్షిక ఫీజును గత ఏడాది నిర్ణయించారు. ఇక.సీ కేటగిరీ సీట్లకు గరిష్టంగా 22 లక్షల వరకు వార్షిక ఫీజు నిర్ణయించారు. బీడీఎస్ కోర్సులకు కన్వీనర్ కోటాలో 45 వేలు, ప్రైవేట్-బీ కేటగిరీలో 2.7 లక్షలు, సీ-కేటగిరీలో 2.7లక్షలుగా గత ఏడాది నిర్ణయించారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు-బీ కేటగిరీలో ఎంబీబీఎస్‌కు గతేడాది రూ.13,37,057 వార్షిక ఫీజును నిర్ణయించగా.. ప్రైవేట్-బీ కేటగిరీలో బీడీఎస్‌కు రూ.5,46,978ని వార్షిక ఫీజుగా గతేడాది కౌన్సెలింగ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక.. సీ-కేటగిరీలో ఎంబీబీఎస్‌కు గరిష్టంగా రూ.40 లక్షలు చెల్లించాల్సి వచ్చింది. బీడీఎస్‌కు సీ- కేటగిరీలో రూ.7.5 లక్షలను వార్షిక ఫీజుగా పేర్కొన్నారు. ఈ ఏడాది మేనేజ్‌మెంట్ కోటా ఫీజుల సంఖ్య తగ్గే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

గమనిక

- సీట్ల వివరాలు.. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సమాచారం, గత ఏడాది కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంచిన వివరాల ప్రకారం పేర్కొనడం జరిగింది. కౌన్సెలింగ్ మొదలయ్యే సమయానికి సీట్ల సంఖ్యలో మార్పులు, చేర్పులు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి.
- ఫీజుల వివరాలు.. గత ఏడాది కౌన్సెలింగ్ ప్రకటన సమయంలో నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఫీజులను తెలియజేయడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కౌన్సెలింగ్ సమయానికి ఫీజుల విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

వైద్య విద్య కోర్సులు... కెరీర్

ఎంబీబీఎస్‌తో ఎన్నో అవకాశాలు

ఎంబీబీఎస్ కోర్సు పూర్తి చేసిన తర్వాత ఎండీ, ఎంఎస్ స్థాయిలో పదుల సంఖ్యలో స్పెషలైజేషన్లతో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం జనరల్ ఫిజిషియన్, పిడియాట్రిక్స్, గైనకాలజీ స్పెషలైజేషన్లకు మరింత ఆదరణ నెలకొంది. ఆ తర్వాత డీఎన్‌బీ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే.. ఎంబీబీఎస్ విద్యార్థులు కేవలం ఈ కోర్సుతోనే సరిపెట్టుకోకుండా... పీజీ, సూపర్ స్పెషాలిటీ, డీఎన్‌బీ కోర్సుల వరకు చదవాల్సిన అవసరం కనిపిస్తోంది. అప్పుడే ఉజ్వల కెరీర్ సొంతం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాల పరంగా ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతో యూపీఎస్సీ నిర్వహించే కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ శాఖల్లో వైద్యులుగా కొలువు సొంతం చేసుకోవచ్చు. అదే విధంగా రాష్ట్రాల స్థాయిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్వహించే పరీక్షల్లో విజేతలుగా నిలిచి అసిస్టెంట్ సివిల్ సర్జన్ హోదాతో కెరీర్ ప్రారంభించే అవకాశం ఉంది. ప్రైవేట్ రంగంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో అవకాశాలతోపాటు సొంతంగా ప్రాక్టీస్ కూడా ప్రారంభించొచ్చు.

బీడీఎస్

బీడీఎస్ విద్యార్థులు కూడా భవిష్యత్తు కోణంలో ఉన్నత విద్య కోర్సుల్లో చేరే వీలుంది. వీరికి బీడీఎస్ ఉత్తీర్ణతతో ఎండీఎస్, పీజీ డిప్లొమా స్థాయిలో స్పెషలైజేషన్లు పూర్తి చేస్తే మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అదే విధంగా కొలువుల పరంగా త్రివిధ దళాల్లో, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో.. రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలోని డెంటల్ హాస్పిటల్స్‌లో అసిస్టెంట్ సివిల్ సర్జన్ స్థాయికి సరితూగే కొలువులు సొంతం చేసుకోవచ్చు. ప్రైవేట్ రంగంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో అవకాశాలతోపాటు సొంతంగా ప్రాక్టీస్ కూడా ప్రారంభించొచ్చు.

బీహెచ్ఎంఎస్

గత కొన్నేళ్లుగా కార్పొరేట్ రూపు సంతరించుకుంటున్న కోర్సు.. బ్యాచిలర్ ఆఫ్ హోమియోపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ (బీహెచ్ఎంస్). ఈ కోర్సులోనూ ఎంబీబీఎస్ కరిక్యులంలో ఉండే విభాగాలు (ఉదాహరణకు.. అనాటమీ, ఫిజియాలజీ తదితర) ఉంటాయి. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి కెరీర్ పరంగా అవకాశాలు అనేకం. ఇటీవల కాలంలో హోమియో వైద్య విధానంపై ఆసక్తి పెరుగుతోంది. దీంతో బీహెచ్ఎంఎస్ పూర్తి చేస్తే ఆయా సంస్థల్లో నెలకు రూ.40 వేల నుంచి రూ.50 వేతనంతో కొలువు సొంతం చేసుకునే అవకాశం ఉంది. ఉన్నత విద్య పరంగా మెటీరియా మెడికా, హోమియోపతిక్ ఫిలాసఫీ వంటి స్పెషలైజేషన్లకు డిమాండ్ నెలకొంది. వీటిని కూడా పూర్తి చేస్తే భవిష్యత్తులో కెరీర్ పరంగా ఎలాంటి ఢోకా ఉండదనే చెప్పొచ్చు.

బీఏఎంఎస్

వైద్య రంగంలో స్థిరపడాలనుకుంటున్న విద్యార్థులకు మరో ప్రధానమైన ప్రత్యామ్నాయం.. బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ(బీఏఎంఎస్). అయిదున్నరేళ్ల వ్యవధిలోని ఈ కోర్సులోనూ ఎంబీబీఎస్‌లో మాదిరిగానే అనాటమీ, ఫిజియాలజీ, పిడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ తదితర సబ్జెక్టులు చదవాల్సి ఉంటుంది. వీటిలో నైపుణ్యం ద్వారా సహజ సిద్ధ ప్రక్రియలతో రోగులకు వైద్యం చేయగలిగే నైపుణ్యం లభిస్తుంది. ఈ విభాగంలో ఉన్నత విద్యావకాశాలు కూడా ఉన్నాయి. ఎండీ స్థాయిలో ఆయుర్వేద, ఎంఎస్-ఆయుర్వేద కోర్సులు చదవొచ్చు. ఎంబీబీఎస్‌లోని జనరల్ మెడిసిన్‌కు సరితూగే విధంగా ఉండే కాయ చికిత్స, జనరల్ సర్జరీకి సరితూగే శల్యతంత్ర.. ఇలా అలోపతిలోని స్పెషలైజేషన్లకు సరితూగే స్పెషలైజేషన్లు పీజీ స్థాయిలో అందుబాటులో ఉన్నాయి.

యునానీ(బీయూఎంఎస్)

ఇటీవల కాలంలో ఆదరణ పెరుగుతున్న మరో వైద్య కోర్సు.. బీయూఎంఎస్ (బ్యాచిలర్ ఆఫ్ యునానీ మెడికల్ సైన్స్). పూర్తిగా ప్రకృతి వైద్యంగా దీన్ని పేర్కొనొచ్చు. బీయూఎంఎస్ పూర్తి చేసిన విద్యార్థులకు పీజీ స్థాయిలో గైనకాలజీ, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్, జనరల్ మెడిసిన్, ఫార్మకాలజీలకు సరితూగే విధంగా ఎండీ, ఎంఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

బీఎన్‌వైఎస్

ఇటీవల కాలంలో ప్రజల్లో ప్రకృతి వైద్యం పట్ల ఆసక్తి, ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో.. వైద్య విద్య ఔత్సాహికులకు మరో ప్రత్యామ్నాయంగా నిలుస్తున్న కోర్సు.. బ్యాచిలర్ ఆఫ్ నేచురోపతిక్ మెడికల్ సైన్సెస్ (బీఎన్‌వైఎస్). ఈ కోర్సును పూర్తి చేసిన వారికి యోగా, సిద్ధ యోగా వంటి విధానాల ద్వారా రోగులకు చికిత్స చేయగలిగే నైపుణ్యాలు లభిస్తాయి. ఉన్నత విద్య కోణంలో ఎండీ క్లినికల్ నేచురోపతి, ఎండీ యోగా కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

కౌన్సెలింగ్ నోటిఫికేషన్ సమయానికి స్పష్టత

"ఏపీలోని మెడికల్ కళాశాలల్లో సీట్లు, ఫీజుల విషయంలో కౌన్సెలింగ్ నోటిఫికేషన్ సమయానికి స్పష్టత వస్తుంది. ఈసారి మేనేజ్‌మెంట్ కోటాలో ఫీజులు తగ్గే అవకాశముంది. కౌన్సెలింగ్ సమయానికే అన్ని విషయాల్లో స్పష్టతతో నోటిఫికేషన్ విడుదల చేస్తాం. డీజీహెచ్ఎస్ నుంచి జాబితా రాగానే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు చేపడతాం. తెలంగాణ విద్యార్థులు అన్-రిజర్వ్‌డ్ కోటాలో ఉండే 15 శాతం సీట్లకు ఏపీలో దరఖాస్తు చేసుకోవచ్చు. అదే విధంగా స్టేట్‌వైడ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో టీఎస్‌కు నిర్దేశిత శాతంలో రిజర్వేషన్ ఉంది. ఆ మేరకు ఆ సీట్లకు టీఎస్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

– డాక్టర్ కె.శంకర్, రిజిస్ట్రార్, ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ (విజయవాడ)

ఒకటో తేదీలోపు నోటిఫికేషన్

"తెలంగాణ రాష్ట్రంలో నీట్-యూజీ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను నవంబర్ ఒకటో తేదీలోపు ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎంసీసీ నుంచి మూడు, నాలుగు రోజుల్లో మెరిట్ జాబితా వస్తుంది. అది రాగానే ఎంసీసీ ఫస్ట్ రౌండ్ అలాట్‌మెంట్‌లోపు ఇక్కడ షెడ్యూల్ ప్రకటిస్తాం. విద్యార్థులు ఆన్‌లైన్ కౌన్సెలింగ్, ఛాయిస్ ఫిల్లింగ్ క్రమంలో ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించాలి. ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రారంభమయ్యే సమయానికి అన్ని రకాల సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోవాలి. ఈసారి ఆన్‌లైన్ అప్లికేషన్‌తోపాటు నిర్దేశిత సర్టిఫికెట్లు అన్నింటిని ఆన్‌లైన్‌లోనే అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈడబ్ల్యూఎస్(ఎకనామికల్లీ వీకర్ సెక్షన్) కోటా కింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు.. ఈ సంవత్సరం ఏప్రిల్ 1 తర్వాత మంజూరు చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రాన్నే సమర్పించాలి. ఛాయిస్ ఫిల్లింగ్‌కు ముందే అన్ని కళాశాలల గురించి తెలుసుకోవాలి. దానికి అనుగుణంగా తమ ప్రాథమ్యాలు పేర్కొనాలి. మొదటి రౌండ్‌లో సీట్ లభించిన అభ్యర్థులు.. ఇక్కడ తప్పనిసరిగా జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాలి. లేదంటే తర్వాత రౌండ్లలో కౌన్సెలింగ్‌కు అనుమతి ఉండదు. ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్ విషయంలో మాత్రం కొన్ని కళాశాలలు, యూనివర్సిటీలకు మొదటి రౌండ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోకున్నా.. తదుపరి రౌండ్లకు రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇచ్చే విధానం అమల్లో ఉంది. కానీ మేము మాత్రం తప్పనిసరిగా మొదటి రౌండ్‌లో లభించిన సీటుకు జాయినింగ్ రిపోర్ట్ ఇస్తేనే తదుపరి రౌండ్ల కౌన్సెలింగ్‌కు అనుమతి ఇవ్వాలని నిర్ణయించాం.

–డాక్టర్.బి.కరుణాకర్ రెడ్డి, వైస్ ఛాన్స్‌లర్, కేఎన్ఆర్‌యూహెచ్ఎస్ (కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ, వరంగల్)

సివిల్స్ ప్రత్యేకం
ఇలా చదివితే సివిల్స్‌లో విజయం మీదే..

గ్రూప్స్ ప్రత్యేకం
గ్రూప్ 1-2 లో ఉద్యోగం సాధించడం ఎలా..?

GET IT ON Google Play
Available on the App Store
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్థతే విద్య
బుధవారం
28-10-2020

» ఆర్మీలో ఎస్ఎస్‌సీ టెక్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల
» ఇంజనీరింగ్ అర్హతతో దరఖాస్తు చేసుకోవచ్చు.
» మహిళా అభ్యర్థులూ అర్హులే

ఆర్మీలో టెక్ కొలువులు

దేశ రక్షణకు ఇండియన్ ఆర్మీ అహర్నిశలు శ్రమిస్తోంది. దేశవ్యాప్తంగా ఎంతోమంది ఆర్మీలో చేరి.. దేశ సేవలో పాలుపంచుకోవాలని ఉవ్విళ్లూరుతుంటారు. అలాంటి వారికి ఇండియన్ ఆర్మీ తాజాగా విడుదల చేసిన షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్ఎస్‌సీ) టెక్ నోటిఫికేషన్ సదవకాశంగా నిలుస్తుంది. వీటికి ఇంజనీరింగ్ పూర్తిచేసిన అభ్యర్థులు పోటీ పడవచ్చు. ఈ పోస్టులకు పురుషులతోపాటు మహిళా గ్రాడ్యుయేట్లు దరఖాస్తుకు చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో.. ఆర్మీలో టెక్ కొలువులు, అర్హతలు, ఎంపిక ప్రక్రియ, కెరీర్ అవకాశాలపై సమగ్ర సమాచారం...

ఖాళీల వివరాలు

- ఎస్ఎస్‌సీ టెక్ మెన్, ఉమెన్ ఖాళీలు మొత్తం 191 ఉన్నాయి. వీటిలో పురుషులకు 175, మహిళలకు14, ఆర్మీ విడోలకు 2 పోస్టులు కేటాయించారు. వీటిలో సివిల్ 49, మెకానికల్ 15, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ 16, కంప్యూటర్ సైన్స్ 47, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్ తదితర 29, ఏరోనాటికల్ 5, ఏవియానిక్స్ 5, ఏరోస్పేస్ 1, ఆటోమొబైల్ 2, ఇన్‌స్ట్రుమెంటేషన్ 2.
- పై పోస్టులతోపాటు పురుషులకు టెక్స్‌టైల్, ట్రాన్స్‌పోర్టేషన్, ఆర్కిటెక్చర్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌లల్లో ఒక్కొక్కటి చొప్పున ఖాళీలు ఉన్నాయి. మహిళలకు సివిల్ 3, ఎలక్ట్రికల్ 2, ఎలక్ట్రానిక్స్ 2, కంప్యూటర్స్ 4, ఆర్కిటెక్చర్, మెకానికల్, ఏరోనాటికల్‌ల్లో ఒక్కో పోస్టు అందుబాటులో ఉంది.

విద్యార్హత

- ఆయా స్ట్రీముల్లో ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి. డిఫెన్స్ వితంతు ఖాళీల్లో ఒక పోస్టుకు ఏదైనా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారు, మరొకదానికి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు అర్హులు.

వయసు

- 2021, ఏప్రిల్ 1 నాటికి 20 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి. ఆర్మీ వితంతువులకు గరిష్ట వయసు 35 ఏళ్లకు మించరాదు.

ఎంపిక ప్రక్రియ

- దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఆయా స్ట్రీముల్లో పొందిన మార్కుల ఆధారంగా షార్ట్ లిస్టు చేస్తారు. షార్ట్‌లిస్టులోని అభ్యర్థులకు సెలక్షన్ కేంద్రాల్లో సర్వీస్ సెలక్షన్ బోర్డు ఇంటర్వ్యూలు జరుపుతుంది. దక్షిణ భారతీయులకు బెంగళూరులో మౌఖిక పరీక్షలు ఉంటాయి. వీటిని సైకాలజిస్ట్, గ్రూప్ టెస్టింగ్ ఆఫీసర్, ఇంటర్వ్యూ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఇవి రెండు దశల్లో అయిదు రోజులపాటు జరుగుతాయి.
- తొలిరోజు స్టేజ్1లో ఉత్తీర్ణులు అయిన వారు మాత్రమే.. ఆ తర్వాత 4 రోజులపాటు నిర్వహించే స్టేజ్ 2 ఇంటర్వ్యూల్లో కొనసాగుతారు. ఇందులో విజయం సాధించిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, శిక్షణలోకి తీసుకుంటారు.

శిక్షణ, జీతభత్యాలు

ఎంపికైన అభ్యర్థులకు ఆఫీసర్స్ ట్రెనింగ్ అకాడెమీ, చెన్నైలో ఏప్రిల్, 2021 నుంచి శిక్షణ మొదలవుతుంది. శిక్షణ వ్యవధి 49 వారాలు. శిక్షణలో నెలకు రూ.56,100 స్టైయిపెండ్‌గా చెల్లిస్తారు. విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నవారికి మద్రాస్ యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ డిగ్రీని ప్రదానం చేస్తుంది. అంతేకాకుండా ఆర్మీలో లెఫ్టినెంట్ హోదాతో విధుల్లోకి తీసుకుంటుంది. పదేళ్లపాటు ఉద్యోగంలో కొనసాగవచ్చు. అనంతరం సంస్థ అవసరాలు, అభ్యర్థుల ఆసక్తుల మేరకు కొందరిని పర్మనెంట్ కమిషన్‌లోకి(శాశ్వత ఉద్యోగం)తీసుకుంటారు. మిగిలిన వారికి మరో నాలుగేళ్లపాటు సర్వీస్‌ను పొడిగిస్తారు. అనంతరం వైదొలగాల్సి ఉంటుంది.

- లెఫ్టినెంట్‌గా విధుల్లో చేరినవారు రెండేళ్ల అనుభవంతో కెప్టెన్, ఆరేళ్ల అనుభవంతో మేజర్, 13ఏళ్ల సేవలతో లెఫ్టినెంట్ కల్నల్ హోదాలకు చేరుకోవచ్చు. విధుల్లో చేరినవారికి రూ.56,100 (లెవెల్ 10) మూల వేతనంతోపాటు మిలటరీ సర్వీస్ పే, డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు లభిస్తాయి.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తుకు చివరి తేదీ: 12.11.2020
- వెబ్‌సైట్: http://www.joinindianarmy.nic.in

ప్రతిభకు ప్రోత్సాహం



పదోతరగతి చదువుతున్న విద్యార్థులంతా నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్‌టీఎస్ఈ)ను ప్రతిష్టాత్మకంగా భావిస్తారు. ఇందులో ప్రతిభ చూపడం ద్వారా ఇంటర్ నుంచి పీజీ వరకూ.. స్కాలర్‌షిప్‌ను అందుకునే అవకాశం ఉంటుంది. అందుకే ఏటా నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) నిర్వహించే ఎన్‌టీఎస్ఈ ఎంపిక ప్రక్రియలో విజయం సాధించాలని ఉవ్విళ్లూరుతుంటారు. ఎన్‌టీఎస్ఈ ప్రకటన వెలువడిన నేపథ్యంలో.. స్కాలర్‌షిప్స్ వివరాలు, అర్హతలు, దరఖాస్తు, ఎంపిక ప్రక్రియ గురించి తెలుసుకుందాం...

» ఎన్‌టీఎస్ఈ స్కాలర్‌షిప్‌కు నోటిఫికేషన్ విడుదల
» పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు
» ఎంపికైతే ఇంటర్ నుంచి పీజీ వరకూ స్కాలర్‌షిప్

- దేశవ్యాప్తంగామొత్తం స్కాలర్‌షిప్‌లు: 2000
- తెలుగు రాష్ట్రాల్లో స్కాలర్‌షిప్‌ల సంఖ్య: ఆంధ్రప్రదేశ్: 263; తెలంగాణ: 216.
- ఈ సంఖ్యను ప్రతి మూడేళ్లకోసారి రివైజ్ చేస్తారు.

ఎన్‌టీఎస్ఈ ఎంపిక ప్రక్రియలో ప్రతిభ చూపిన వారికి స్కాలర్‌షిప్‌లు అందిస్తారు. ఎంపికైన అభ్యర్థులు ఇంటర్, డిగ్రీ, పీజీ, డాక్టోరల్ స్థాయి వరకూ.. స్కాలర్‌షిప్ పొందొచ్చు. ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరిన వారికీ స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. ఎన్‌టీఎస్ఈ స్కాలర్‌షిప్స్‌తో విద్యార్థులకు ఆర్థిక చేయూతతోపాటు మరిన్ని ఉపయోగాలు ఉంటాయి.

ఉపకార వేతనం

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు నెలకు రూ.1250; అలాగే డిగ్రీ, పీజీ విద్యార్థులకు నెలకు రూ.2000 ఉపకార వేతనం లభిస్తుంది. అదే విధంగా పీహెచ్‌డీలో చేరిన విద్యార్థులకు యూజీసీ నిబంధనలకు మేరకు స్కాలర్‌షిప్ అందుతుంది.

అదనపు ప్రయోజనాలు

- ఎన్‌టీఎస్ఈకి ప్రిపేరవడం ద్వారా ఇతర అకడెమిక్, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు అవసరమైన ఆత్మవిశ్వాసం లభిస్తుంది. ఎన్‌టీఎస్ఈ స్కాలర్స్ జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ తదితర పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధిస్తున్నారు.
- ఎన్‌టీఎస్ఈ స్కాలర్స్‌కు దేశంలోని టాప్ కాలేజీలు ఆహ్వానం పలుకుతున్నాయి. పలు ఇన్‌స్టిట్యూట్‌లు ఎన్‌టీఎస్ఈ స్కాలర్స్ కోసం సీట్లను రిజర్వ్ చేస్తున్నాయి.
- స్టడీ అబ్రాడ్ పరంగా విద్యార్థులకు ఇది అదనపు అర్హతగా ఉపయోగపడుతుంది.
- ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగాల పరంగా ప్రాధాన్యత దక్కే అవకాశం ఉంటుంది.

ఎంపిక విధానం

ఎన్‌టీఎస్ఈ ఎంపిక ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశలో సంబంధిత రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతాలు పరీక్ష నిర్వహిస్తాయి. తర్వాతి దశలో ఎన్‌సీఈఆర్‌టీ జాతీయ స్థాయిలో పరీక్ష నిర్వహిస్తుంది.

రాష్ట్ర స్థాయిలో

రాష్ట్రాలు తమ రాష్ట్ర పరిధిలో స్టేట్ లెవెల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌ను జరుపుతాయి. అందులో ప్రతిభ చూపిన వారిని ఎన్‌సీఈఆర్‌టీ నిర్వహించే జాతీయ స్థాయి పరీక్ష(ఎన్‌టీఎస్ఈ)కు సిఫార్సు చేస్తారు. పరీక్షకు సంబంధించిన అర్హతలను ఆయా రాష్ట్రాలు నిర్ణయించుకొనే వెసులుబాటు ఉంది. రాష్ట్ర స్థాయి పరీక్షను ఏటా నవంబరు మొదటి ఆదివారం నిర్వహిస్తారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ స్కూల్స్‌తోపాటు గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులంతా రాష్ట్ర స్థాయి పరీక్షకు హాజరవ్వొచ్చు. పరీక్షలకు సంబంధించిన ప్రకటన ఎంప్లాయ్‌మెంట్ న్యూస్, దినపత్రికల్లో వస్తుంది. అందుకు అనుగుణంగా విద్యార్థులు దరఖాస్తు ఫారం నింపి.. సంబంధిత అధికారికి(ఎస్ఎల్‌వో) పంపాల్సి ఉంటుంది.

పరీక్ష విధానం

- రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో జరిగే.. రెండు దశల పరీక్ష విధానం ఒకే తరహాలో ఉంటుంది. ప్రతి దశలో జరిగే పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే మొదటి దశలో.. పేపర్–1లో తొలుత మెంటల్ ఎబిలిటీ టెస్టు(మ్యాట్)ను 100 ప్రశ్నలు–100 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం రెండు గంటలు. అదే విధంగా స్కాలస్టిక్ అప్టిట్యూడ్ టెస్టు(శాట్)ను రెండో పేపర్‌గా నిర్వహిస్తారు. ప్రశ్నపత్రం 100 మార్కులకు– 100 ప్రశ్నలు అడుగుతారు. సైన్స్ నుంచి 40, మ్యాథమెటిక్స్ నుంచి 20, సోషల్ సైన్స్ నుంచి 40 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష సమయం రెండు గంటలు. ప్రశ్నపత్రాలు మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి.
- జాతీయ స్థాయిలో జరిపే రెండో దశ పరీక్షలోనూ పేపర్1, పేపర్2.. మొదటి దశ పేపర్ల తరహాలోనే ఉంటాయి. కాని ప్రశ్నల క్లిష్టత స్థాయి అధికంగా ఉంటుంది. ప్రశ్న పత్రాలు ఇంగ్లిష్/హిందీ/ తెలుగు తదితర భాషల్లో ఉంటాయి. రాష్ట్ర స్థాయి పరీక్షలో ఎంపికైన వారికి జూన్ 13, 2021న జాతీయ స్థాయిలో పరీక్ష ఉంటుంది.

నిర్దిష్ట సిలబస్ లేదు

- పరీక్షకు సంబంధించి నిర్దిష్ట సిలబస్ అంటూ లేదు. పరీక్ష తొమ్మిది, పదోతరగతి స్థాయిల్లో ఉంటుంది. మ్యాట్, శాట్‌లకు సంబంధించి మాదిరి ప్రశ్నపత్రాలు ఎన్‌సీఈఆర్‌టీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

కనీస మార్కులు

- ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 32 శాతం, జనరల్, ఓబీసీ అభ్యర్థులకు 40 శాతం మార్కులను కనీస ఉత్తీర్ణతగా నిర్ణయించారు. రెండు పేపర్లలో వేర్వేరుగా అర్హత సాధించిన వారినే పరిగణనలోకి తీసుకుంటారు. రెండు పేపర్లలో సాధించిన మొత్తం మార్కుల ఆధారంగా స్కాలర్‌షిప్‌కు ఎంపిక చేస్తారు. పరీక్షలో నెగిటివ్ మార్కింగ్ లేదు. రాష్ట్ర స్థాయి పరీక్ష ఫలితాలను జనవరి/ఫిబ్రవరిల్లో వెల్లడిస్తారు.

ముఖ్య సమాచారం

- ఎన్‌టీఎస్ఈ–ఏపీ ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 6
- రాష్ట్ర స్థాయి పరీక్ష తేదీ: డిసెంబరు 13.
- ఎన్‌టీఎస్ఈ– తెలంగాణ ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 12
- వెబ్‌సైట్‌లు:
  ఏపీ: www.bse.ap.gov.in/NTSE.aspx,
  టీఎస్: https://bse.telan-gana.gov.in/NTSE.aspx

యుకో బ్యాంక్‌లో 91 ఖాళీలు

కోల్‌కతా ప్రధాన కేంద్రంగా ఉన్న భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని యుకో బ్యాంక్.. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 91
- » పోస్టుల వివరాలు: సెక్యూరిటీ ఆఫీసర్లు, ఇంజనీర్లు, ఎకనమిస్ట్, ఐటీ ఆఫీసర్ తదితరాలు.
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ డిగ్రీ(సివిల్/ఎలక్ట్రికల్), బీఈ/బీటెక్, సీఏ, పీజీ (ఎకనామిక్స్/స్టాటిస్టిక్స్), పీహెచ్‌డీ, బీఆర్క్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేదీ: 17.11.2020
- » వెబ్‌సైట్: www.ucobank.com/hindi/homehindi.aspx

ఆర్ఎంఆర్‌సీ, భువనేశ్వర్‌లో ఖాళీలు

ఐసీఎంఆర్ ఆధ్వర్యంలోని భువనేశ్వర్‌లో ఉన్న రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ (ఆర్ఎంఆర్‌సీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 10
- » పోస్టుల వివరాలు:సైంటిస్ట్–3, టెక్నీషియన్–7
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో ఇంటర్మీడియెట్, డిప్లొమా(మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్ /పీఎండబ్ల్యూ),ఎంబీబీఎస్/ఎండీ(మైక్రోబయాలజీ/పాథాలజీ/పీఎస్ఎం/ కమ్యూనిటీ మెడిసిన్/ఫార్మకాలజీ), మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » ఈమెయిల్: drdebdutta.bhattacharya@yahoo.co.in
- » దరఖాస్తులకు చివరి తేదీ: 28.10.2020
- » వెబ్‌సైట్: http://www.rmrcbbsr.gov.in/covid_intro.php

సీసీఎంబీ, హైదరాబాద్‌లో సైంటిస్టులు

భారత ప్రభుత్వ సంస్థ అయిన సీఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ(సీసీఎంబీ).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 05
- » పోస్టుల వివరాలు: సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్–01, సైంటిస్ట్–04.
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో పీహెచ్‌డీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేదీ: 16.11.2020
- » వెబ్‌సైట్: www.ccmb.res.in

సౌత్ ఇండియన్ బ్యాంక్‌లో సెక్యూరిటీ ఆఫీసర్లు

కేరళ ప్రధాన కేంద్రంగా ఉన్న సౌత్ ఇండియన్ బ్యాంక్... వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 05
- » పోస్టుల వివరాలు: సెక్యూరిటీ ఆఫీసర్లు
- » అర్హత: బీఈ/బీటెక్(ఈసీఈ/ఈఈఈ/ఇన్‌స్ట్రుమెంటేషన్/సీఎస్/ఐటీ) ఉత్తీర్ణత ఉండాలి.
- » ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేదీ: 30.10.2020
- » వెబ్‌సైట్: www.southindianbank.com

ఓఎన్‌జీసీ, మెహసానాలో మెడికల్ ఆఫీసర్లు

మెహసానాలోని భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్(ఓఎన్‌జీసీ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 07
- » పోస్టుల వివరాలు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్–06, మెడికల్ ఆఫీసర్–01.
- » అర్హత: ఎంబీబీఎస్, ఎండీ/ఎంఎస్ ఉత్తీర్ణత ఉండాలి.
- » ఎంపిక విధానం: మెరిట్ లిస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » ఈమెయిల్: HRERMEHSANA@ongc.co.in
- » దరఖాస్తులకు చివరి తేదీ: 05.11.2020
- » వెబ్‌సైట్: https://www.ongcindia.com

ఐఎల్‌బీఎస్-న్యూఢిల్లీలో పోస్టులు

న్యూఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బైలరీ సైన్సెస్(ఐఎల్‌బీఎస్)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 160
- » పోస్టుల వివరాలు: సీనియర్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, కన్సల్టెంట్, నర్సు తదితరాలు.
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎంబీబీఎస్, డీఎన్‌బీ,ఎండీ/ఎంఎస్, డీఎం/ఎంసీహెచ్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: స్కిల్ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేదీ: 02.12.2020
- » వెబ్‌సైట్: https://www.ilbs.in/?page=hrjobs_listing

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలు

న్యూఢిల్లీలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(సాయ్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 62
- » పోస్టుల వివరాలు: స్ట్రెంథ్ అండ్ కండీషనింగ్ ఎక్స్‌పర్ట్
- » అర్హత: బ్యాచిలర్ డిగ్రీ/మాస్టర్స్ డిగ్రీ (స్పోర్ట్స్ అండ్ ఎక్సర్‌సైజ్ సైన్స్/స్పోర్ట్స్ సైన్స్/స్పోర్ట్స్ కోచింగ్)/గ్రాడ్యుయేషన్(ఏఎస్‌సీఏ), డిప్లొమా (ఫిట్‌నెస్ ట్రెనింగ్/సర్టిఫికెట్ కోర్సు) ఉత్తీర్ణత, సీఎస్‌సీఎస్/యూకేఎస్‌సీఏ కోచింగ్‌లో గుర్తింపు.
- » ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేదీ: 06.11.2020
- » వెబ్‌సైట్: https://sportsauthorityofindia.nic.in

ఎన్‌బీఎఫ్‌జీఆర్ లక్నోలో ఉద్యోగాలు

ఐసీఏఆర్‌కు చెందిన లక్నోలోని నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనెటిక్ రిసోర్సెస్(ఎన్‌బీఎఫ్‌జీఆర్)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 06
- » పోస్టుల వివరాలు: సీనియర్ రీసెర్చ్ ఫెలో, యంగ్ ప్రొఫెషనల్స్, టెక్నికల్ అసిస్టెంట్.
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో గ్రాడ్యుయేషన్, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, నెట్ పరీక్ష అర్హత ఉండాలి.
- » ఎంపిక విధానం: ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » ఈమెయిల్: director.nbfgr@icar.gov.in
- » ఇంటర్వ్యూ తేదీ: 31.10.2020
- » వెబ్‌సైట్: https://www.nbfgr.res.in

ఎల్‌పీఎస్‌సీ-తిరువనంతపురంలో సైంటిస్టులు

భారత ప్రభుత్వ సంస్థ అయిన తిరువనంతపురంలోని ఇస్రో ఆధ్వర్యంలోని లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్(ఎల్‌పీఎస్‌సీ)...వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 07
- » పోస్టుల వివరాలు: సైంటిస్ట్/ఇంజనీర్లు
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్ ఉత్తీర్ణత ఉండాలి.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేదీ: 19.11.2020
- » వెబ్‌సైట్: https://www.lpsc.gov.in/index.html

ఎన్‌బీసీసీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ రంగ సంస్థ, నవరత్న కంపెనీ... నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎన్‌బీసీసీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 15
- » పోస్టుల వివరాలు: మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- » అర్హత: ఎంబీఏ/పీజీ డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేదీ: 10.11.2020
- » వెబ్‌సైట్: https://www.nbccindia.com

యూపీఎస్సీ పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)... వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 09
- » పోస్టుల వివరాలు: ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్–01, సిస్టమ్ అనలిస్ట్–05, ఫోర్‌మెన్–03.
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో మెకానికల్ ఇంజనీరింగ్, మాస్టర్స్ డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్), ఎమ్మెస్సీ(కంప్యూటర్స్/ఐటీ) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేదీ: 12.11.2020
- » వెబ్‌సైట్: https://www.upsc.gov.in

కరెంట్ అఫైర్స్ (TM & EM) ప్రాక్టీస్ టెస్టులు
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

సాక్షి
భవిత
స్పర్ధయా వర్ధతే విద్య
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
గురువారం
29-10-2020

విద్య, ఉద్యోగ సమాచారం

జాబ్స్

యూపీఎస్సీ సీడీఎస్ ఎగ్జామ్(1)-2021

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ).. భారత త్రివిధ దళాల్లో ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ఉద్దేశించిన కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(1)-2021కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

» మొత్తం పోస్టుల సంఖ్య: 345

పోస్టుల వివరాలు:

» ఇండియన్ మిలిటరీ అకాడెమీ, డెహ్రాడూన్–100
» ఇండియన్ నేవల్ అకాడమీ, ఎజిమళ–26
» ఎయిర్‌ఫోర్స్ అకాడమీ,హైదరాబాద్–32
» ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ, చెన్నై–170
» ఎస్ఎస్‌సీ విమెన్ నాన్ టెక్నికల్–17
» అర్హత: డిగ్రీ, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్, డీజీసీఏ జారీ చేసిన కమర్షియల్ పైలట్ లైసెన్స్, నిర్దేశిత శారీరక ప్రమాణాలు ఉండాలి.
» ఎంపిక విధానం: రాత పరీక్ష, ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» పరీక్ష తేది: 07.02.2021
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» దరఖాస్తులకు చివరి తేది: 17.11.2020
» దరఖాస్తుల ఉపసంహరణ: 24.11.2020 నుంచి 30.11.2020 వరకు
» వెబ్‌సైట్: https://www.upsc.gov.in/

అడ్మిషన్స్

నిమ్‌సెట్ ఎంపీటీ 2020



హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్).. 2020 విద్యాసంవత్సరానికి మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

» కోర్సు: మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ
» విభాగాలు: ఎంపీటీ–మస్క్యులో స్కెలిటల్ సైన్సెస్, ఎంపీటీ–కార్డియోవాస్క్యులర్ అండ్ పల్మనరీ సైన్సెస్, ఎంపీటీ–న్యూరోసైన్సెస్.
» కోర్సు వ్యవధి: రెండేళ్లు
» అర్హత: ఫిజియోథెరపీలో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత, ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
» వయసు: 22–35 ఏళ్ల మధ్య ఉండాలి.
» ఎంపిక విధానం: ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» పరీక్ష తేది: 18.11.2020
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» దరఖాస్తులకు చివరి తేది: 07.11.2020
» వెబ్‌సైట్: https://nims.edu.in/

నిమ్స్-పీజీడీ -2020 ప్రోగ్రామ్

హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్).. 2020 విద్యాసంవత్సరానికి పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» పారామెడికల్ పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు(పీజీడీ)–2020
» సీట్ల సంఖ్య: 118
» కోర్సు వ్యవధి: రెండేళ్లు
» అర్హత: బీఎస్సీ(ఏదైనా సైన్స్ సబ్జెక్టులు/లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణత ఉండాలి.
» వయసు: 31.12.2020 నాటికి 20–30 ఏళ్ల మధ్య ఉండాలి.
» ఎంపిక విధానం: ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్/ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: 04.11.2020
» దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరి తేది: 07.11.2020
» వెబ్‌సైట్: https://nims.edu.in/

నీట్ ఎండీఎస్-2021

దేశవ్యాప్తంగా డెంటల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్ ఎండీఎస్ 2021 నోటిఫికేషన్‌ను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ విడుదల చేసింది.

» నీట్–ఎండీఎస్ 2021
» అర్హత: బ్యాచిలర్ ఇన్ డెంటల్ సర్జరీ ఉత్తీర్ణతతోపాటు ఏడాది ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాలి.
» ఎంపిక: కంప్యూటర్ బేస్ట్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» పరీక్ష తేది: 16.12.2020
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» దరఖాస్తులకు చివరి తేది: 15.11.2020
» వెబ్‌సైట్: https://nbe.edu.in/

ఓయూలో దూర విద్య ఎంబీఏ, ఎంసీఏ

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ జి.రామ్‌రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్..2020–21 విద్యా సంవత్సరానికి దూర విద్య ఎంబీఏ/ఎంసీఏలో ప్రవేశాల కోసం ఎంట్రెన్స్ టెస్టుకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

» ఎంబీఏ/ఎంసీఏ ఎంట్రెన్స్ టెస్ట్–2020–21
» కోర్సుల వివరాలు: ఎంబీఏ– రెండేళ్లు, ఎంసీఏ–మూడేళ్లు.
» అర్హత: కనీసం 50 శాతం మార్కులతో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
» ఎంపిక విధానం: ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» దరఖాస్తులకు చివరి తేది: 23.11.2020
» వెబ్‌సైట్: http://cde.ouadmissions.com

నార్మ్‌లో పీజీ డిప్లొమా ప్రోగ్రామ్

హైదరాబాద్‌లోని ఐకార్– నేషనల్ అకాడెమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్)..దూర విద్యావిధానంలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» కోర్సు: పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్.
» కోర్సు వ్యవధి: ఒక సంవత్సరం
» అర్హత: ఏదైనా గ్రాడ్యుయేషన్/పోస్టు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, సంబంధిత పని అనుభవం ఉండాలి.
» ఎంపిక విధానం: అకడెమిక్ మెరిట్, అనుభవం ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» దరఖాస్తులకు చివరి తేది: 15.12.2020
» వెబ్‌సైట్: https://naarm.org.in/home/

ఆర్‌జీయూకేటీ సెట్ 2020

ఆంధ్రప్రదేశ్‌లోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్‌జీయూకేటీ)... 2020 విద్యాసంవత్సరానికి గాను కామన్ ఎంట్రెన్స్ టెస్టుకు దరఖాస్తులు కోరుతోంది.

» కోర్సులు: ఆర్‌జీయూకేటీలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్, వివిధ యూనివర్సిటీల్లో 2/3ఏళ్ల డిప్లొమా కోర్సులు.
» అర్హత: పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
» ఎంపిక విధానం: ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: 10.11.2020
» వెబ్‌సైట్: http://www.rgukt.in/

నైసర్, భువనేశ్వర్‌లో పీహెచ్‌డీ

భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(నైసర్).. 2020–21 విద్యాసంవత్సరానికిగాను పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» పీహెచ్‌డీ ప్రోగ్రామ్–2020–21
» కోర్సులు: బయోలాజికల్ సైన్సెస్, కెమికల్ సైన్సెస్, కంప్యూటర్ సైన్సెస్, ఎర్త్ అండ్ ప్లానెటరీ సైన్సెస్, మ్యాథమెటికల్ సైన్సెస్.
» అర్హత: కోర్సును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, ఎంటెక్/ఎంఫార్మసీ ఉత్తీర్ణత ఉండాలి.
» ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» దరఖాస్తులకు చివరి తేది: 05.11.2020
» వెబ్‌సైట్: https://www.niser.ac.in/

ఇంజనీరింగ్ స్పెషల్

కార్పొరేట్ కొలువులు సొంతం చేసుకోవాలంటే.. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో నెగ్గాలి. అందుకోసం బీటెక్‌లో చేరిన తొలి రోజు నుంచే కసరత్తు ప్రారంభించాలి. ఎంటెక్, పీహెచ్‌డీవైపు దృష్టిసారిస్తే సమయం వృథా అవుతుంది. కెరీర్ పరంగానూ వెనుకంజలో నిలుస్తామనే భావన! ఇదంతా నాణేనికి ఒక వైపు మాత్రమే!! మరోవైపు బీటెక్ తర్వాత ఎంటెక్, పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి నైపుణ్యాలుంటే కంపెనీలు రెడ్‌కార్పెట్ స్వాగతం పలుకుతున్నాయి. ఆకర్షణీయ పే ప్యాకేజీలు అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణులకు లభిస్తున్న అవకాశాలపై ప్రత్యేక కథనం..

ఎంటెక్, పీహెచ్‌డీలకు ఎర్రతివాచీ!

- రీసెర్చ్ కార్యకలాపాల కోసం ఎంటెక్, పీహెచ్‌డీ అభ్యర్థుల నియామకాలు
- సొంత ఆర్ అండ్ డీ సెంటర్లు, స్వీయ ఉత్పత్తుల దిశగా సంస్థల అడుగులు
- సాఫ్ట్‌వేర్,మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీల్లో మరింత ఎక్కువగా ఆర్ అండ్ డీ
- ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్‌లో నూటికి నూరు శాతం ప్లేస్‌మెంట్స్

"ఎంటెక్ చదవాలనుంది. కానీ ప్రవేశం దక్కించుకోవాలంటే.. లక్షల సంఖ్యలో పోటీ ఉండే గేట్‌లో ఉత్తీర్ణత సాధించాలి. ఒకవేళ గేట్‌లో ఉత్తీర్ణత సాధించి.. ఎంటెక్‌లో అడుగుపెట్టినా.. తర్వాత భవిష్యత్తు అవకాశాలు ఎలా ఉంటాయో? కంపెనీలు యువ గ్రాడ్యుయేట్లకే పెద్దపీట వేస్తూ బీటెక్ విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తున్నాయి"

\- ఎంటెక్, పీహెచ్‌డీ గురించి ఇంతకాలం ఎక్కువ మంది బీటెక్ విద్యార్థుల్లో సాధారణంగా నెలకొన్న అభిప్రాయం ఇది.

కానీ.. ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. బహుళ జాతి సంస్థలు, ఐటీ కంపెనీల్లో ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణులకు కొలువుల పరంగా అధిక ప్రాధాన్యం లభిస్తోంది. గత రెండుమూడేళ్లుగా ఐఐటీలు, ఇతర ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ గణాంకాలను పరిశీలిస్తే ఇది స్పష్టమవుతోంది.

నూటికి నూరు శాతం ప్లేస్‌మెంట్స్

ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లలో గత రెండు,మూడేళ్ల క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటే.. ఎంటెక్ ఉత్తీర్ణులకు, అదే విధంగా పీహెచ్‌డీ అభ్యర్థులకు నూటికి నూరు శాతం ఆఫర్లు లభిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. బీటెక్ విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్స్‌లో పది శాతం అటు, ఇటుగా ఉన్నప్పటికీ..ఎంటెక్, పీహెచ్‌డీ అభ్యర్థులకు మాత్రం వంద శాతం ఉద్యోగాలు లభిస్తున్నాయని ఇన్‌స్టిట్యూట్‌ల ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు పేర్కొంటున్నారు. మరోవైపు దేశంలో పరిశోధనలు పెరగాలంటే.. బీటెక్ విద్యార్థులు ఎంటెక్, పీహెచ్‌డీ దిశగా అడుగులు వేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సొంత ఆర్ అండ్ డీ సెంటర్లు

ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణులకు నియామకాల్లో ప్రాధాన్యం లభించడానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. అవి..

- ఒకటి, సంస్థలు సొంత ఆర్ అండ్ డీ విభాగాలను నెలకొల్పి.. వాటి ద్వారా కొత్త ప్రొడక్ట్స్ రూపకల్పనకు పరిశోధనలు కొనసాగిస్తుండటం.
- రెండోది, ఎంటెక్ విద్యార్థులు నిర్దిష్టంగా ఒక అంశంపై స్పెషలైజేషన్ చేసి.. అందులో సంపూర్ణ నైపుణ్యం సొంతం చేసుకోవడం.
- ఈ కారణాలే ఇప్పుడు ఎంటెక్, పీహెచ్‌డీ అభ్యర్థులకు కొలువుల పరంగా వరంగా మారాయని చెబుతున్నారు.

ఉత్పత్తి రంగంలో అధికంగా

ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణులకు అధిక శాతం ఆఫర్లు ఉత్పత్తి రంగంలోని సంస్థల నుంచే లభిస్తున్నాయి. దీనికి కారణం.. మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలోని సదరు సంస్థలకు సొంత ఆర్ అండ్ డీ సెంటర్లు ఉండటమే. దేశంలో ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్, ఫార్మా.. ఇలా దాదాపు అన్ని రంగాల్లోని సంస్థలు సొంత రీసెర్చ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసుకుంటున్నాయి.

ఐటీదీ అదే బాట

- ఐటీ రంగంలోనూ సంస్థలు ఇప్పుడు సొంతంగా ఆర్ అండ్ డీ సెంటర్ల ఏర్పాటు, వాటిద్వారా నూతన ప్రొడక్ట్‌లకు సంబంధించిన రీసెర్చ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.
- కంప్యూటర్ సైన్స్‌కు సంబంధించి సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోణంలో మైక్రోసాఫ్ట్, క్వాల్‌కామ్, ఇంటెల్, గూగుల్ వంటి సంస్థలు సొంత పరిశోధన కేంద్రాలతో కొత్త సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్స్‌ను అందుబాటులోకి తెస్తున్నాయి.
- ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించి యాపిల్, హువేయి వంటి సంస్థలు కూడా సొంత ఆర్ అండ్ డీ సెంటర్లతో నూతన ప్రొడక్ట్‌ల రూపకల్పన దిశగా పరిశోధనలు సాగిస్తున్నాయి.
- అదేవిధంగా ఎంటెక్ స్థాయిలో రోబోటిక్స్, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ తదితర స్పెషలైజేషన్స్ పూర్తి చేసిన వారికి సంస్థలు ప్రాధాన్యం ఇస్తున్నాయి.

సొంతంగానే ప్రొడక్ట్‌లు

గతంలో సంస్థలు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ లేదా కొత్త సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్‌ల రూపకల్పన కోసం ఔట్ సోర్సింగ్ విధానంవైపు మొగ్గు చూపేవి. కాని ఇప్పుడు సొంతంగానే సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌పై దృష్టిపెట్టాయి. దీంతో వీటికి సంబంధించి అకడమిక్‌గా ప్రత్యేక నైపుణ్యాలు సొంతం చేసుకునే ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణులకు నియామకాల్లో ప్రాధాన్యం ఇస్తున్నాయి.

ఎంటెక్.. బయో సైన్సెస్

ఇటీవల కాలంలో కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో.. ఫార్మాస్యుటికల్ కంపెనీలు, డ్రగ్ డిస్కవరీ సంస్థలు కరోనా నివారణ, నియంత్రణ ఔషధాల తయారీలో నిమగ్నమవుతున్నాయి. దాంతో బయో సైన్సెస్, లైఫ్ సైన్సెస్‌లో స్పెషలైజేషన్ చేసిన వారికి నియామకాల పరంగా ప్రాధాన్యం లభిస్తోంది. ఎంటెక్ లైఫ్ సైన్సెస్, బయో సైన్సెస్, బయో కెమిస్ట్రీతోపాటు ఎంఫార్మసీ, పీహెచ్‌డీ అభ్యర్థులకు కంపెనీలు అవకాశాలు కల్పిస్తున్నాయి.

ఇన్‌స్టిట్యూట్స్‌లోనూ రీసెర్చ్ ల్యాబ్స్

కంపెనీలతో కలిసి చేస్తున్న ఉమ్మడి పరిశోధనల కారణంగా ఇప్పుడు ఇన్‌స్టిట్యూట్‌ల స్థాయిలోనే రీసెర్చ్ ల్యాబ్స్ ఏర్పాటవుతున్నాయి. ముఖ్యంగా ఐఐటీలు, ఐఐఎస్సీ, ఐఐఎస్ఈఆర్ వంటి సంస్థల్లో రీసెర్చ్ ల్యాబ్స్ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో సంస్థలు ఈ ఇన్‌స్టిట్యూట్‌లలో పీహెచ్‌డీ చేస్తున్న వారికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. సదరు ఇన్‌స్టిట్యూట్‌లు ఎంటెక్ విద్యార్థులకు రీసెర్చ్ ల్యాబ్స్ కార్యకలాపాల్లో పాల్పంచుకునే అవకాశం కల్పిస్తుండటం.. కరిక్యులంలోనూ ఆ మేరకు మార్పులు చేస్తుండటంతో ఎంటెక్ విద్యార్థులకు సంస్థలు తమ నియామకాల్లో పెద్ద పీట వేస్తున్నాయి.

వేతనాలు ఆకర్షణీయం

ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణులను నియమించుకుంటున్న సంస్థలు.. వారికి ఆకర్షణీయ వేతనాలు అందిస్తున్నాయి. ఎంటెక్ విద్యార్థులకు సగటున రూ.30లక్షల వార్షిక ప్యాకేజీ లభిస్తోంది. అభ్యర్థుల స్పెషలైజేషన్, రీసెర్చ్ ప్రాతిపదికగా వేతనం అందుతోంది. ప్రస్తుతం ఐటీ రంగంలో సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్,ఏఐ అభ్యర్థులు హాట్ కేకులుగా మారారు. ఉత్పత్తి రంగంలో రోబోటిక్స్, 3–డి డిజైన్ స్పెషలైజ్డ్ అభ్యర్థులకు ప్రాధాన్యం లభిస్తోంది.

పెరుగుతున్న ఆదరణ

ఎంటెక్, పీహెచ్‌డీ అభ్యర్థులకు సంస్థల నుంచి పెరుగుతున్న ప్రాధాన్యాన్ని గుర్తించిన నేపథ్యంలో.. విద్యార్థుల దృక్పథంలోనూ మార్పు కనిపిస్తోంది. బీటెక్‌తో సరిపెట్టుకోకుండా.. ఎంటెక్ వైపు అడుగులు వేస్తున్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే గేట్‌కు ఏటేటా పెరుగుతున్న దరఖాస్తుల సంఖ్యే ఇందుకు నిదర్శనం అంటున్నారు. గేట్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల్లో ఎక్కువ శాతం మంది ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ(ఎంటెక్+పీహెచ్‌డీ) కోర్సులపై ఆసక్తి చూపుతున్నారు. దీనికి ప్రధాన కారణం.. ఏకకాలంలో ఎంటెక్, పీహెచ్‌డీ చేసే అవకాశం ఉండటమే! దీనివల్ల ఒకట్రెండేళ్ల సమయం కూడా ఆదా అవుతుందని భావిస్తున్నారు.

ఉన్నత విద్యవైపు దృష్టి

"ఎంటెక్, పీహెచ్‌డీ చదివితే ఉద్యోగాలు సొంతమవుతాయా? అనే సందేహం అవసరం లేదు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్, మాన్యుఫ్యాక్చరింగ్, సర్వీస్ సెక్టార్‌లోని సంస్థలు..ఎంటెక్, పీహెచ్‌డీ అభ్యర్థులకు క్యాంపస్ డ్రైవ్స్‌లో ప్రాధాన్యం ఇస్తున్నాయి. కాబట్టి విద్యార్థులు బీటెక్‌తో సరిపెట్టుకోకుండా.. ఉన్నత విద్యవైపు దృష్టి పెట్టాలి. గేట్ ద్వారా ఎంటెక్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశం ఖరారు చేసుకుంటే.. స్కాలర్‌షిప్ కూడా అందుతుంది. ఈ కోర్సుల్లో అడుగు పెట్టినప్పటి నుంచే ఆర్థిక స్వావలంబన లభిస్తుందని విద్యార్థులు గుర్తించాలి."

\- టి.వి.దేవీ ప్రసాద్, ప్లేస్‌మెంట్ హెడ్, ఐఐఐటీ–హైదరాబాద్

ఉచిత విద్య.. సైనిక శిక్షణ

- ఏఐఎస్ఎస్ఈఈ నోటిఫికేషన్ విడుదల
- 6,9 తరగతుల్లో ప్రవేశాలకు అవకాశం

సైనిక్ స్కూల్స్

త్రివిధ దళాలకు అవసరమైన సైనిక అధికారులను పాఠశాల స్థాయి నుంచే తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో స్థాపించినవే సైనిక్ స్కూల్స్. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 33 సైనిక స్కూళ్లలో ప్రవేశాల కోసం ప్రతీ ఏటా ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(ఏఐఎస్ఎస్ఈఈ)కు నోటిఫికేషన్ విడుదలవుతుంది. ఎంపికైన విద్యార్థులకు సైనిక ఆధారిత నాణ్యమైన శిక్షణతో కూడిన ఉచిత విద్యను అందిస్తారు. ఇటీవల 2021–22 విద్యాసంవత్సరానికి ఏఐఎస్ఎస్ఈఈ నోటిఫికేషన్ విడుదలైంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఈ పరీక్షను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో.. సైనిక్ స్కూల్స్‌లో ప్రవేశాలు.. పరీక్ష విధానం గురించి సమగ్ర సమాచారం..

ఏఐఎస్ఎస్ఈఈ

సైనిక స్కూళ్లల్లో ప్రవేశాల కోసం దేశ రక్షణ మంత్రిత్వశాఖ పరిధిలోని సైనిక్ స్కూల్ సొసైటీ నిబంధనల మేరకు ఎన్‌టీఏ.. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(ఏఐఎస్ఎస్ఈఈ)ను నిర్వహిస్తోంది. ఏడాదికి ఒకసారి జరిపే ఈ పరీక్ష ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం 33 సైనిక స్కూళ్లల్లో 6,9 తరగతుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. విద్యార్థుల ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా..అందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తారు. సైనిక పాఠశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సంబంధిత తరగతి పాఠాలతోపాటు క్రమశిక్షణ, దేశ భక్తి, త్రివిధ దళాల్లో పనిచేయడానికి కావాల్సిన నైపుణ్య శిక్షణను అందిస్తారు. ఇంగ్లిష్ మీడియంలో సీబీఎస్ఈ బోధన ఉంటుంది.

అర్హతలు

- 6వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 5వ తరగతిలో ఉత్తీర్ణులై ఉండాలి. మార్చి31, 2021 నాటికి 10–12 ఏళ్ల మధ్య వయసు కలిగిన విద్యార్థులు దరఖాస్తుకు అర్హులు.
- 9వ తరగతిలో ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. అలాగే మార్చి 31,2021 నాటికి 13–15 ఏళ్ల మధ్య వయసు కలిగిన వారై ఉండాలి.

ఎంపిక విధానం

సైనిక పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహించే ఏఐఎస్ఎస్ఈఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. దీంట్లో సాధించిన మెరిట్ ఆధారంగా విద్యార్థులకు సీట్లను కేటాయిస్తారు. ఆరోతరగతి విద్యార్థులకు హిందీ, ఇంగ్లిష్‌తోపాటు మరికొన్ని స్థానిక భాషల్లో పరీక్ష రాసే వెసులుబాటు ఉంది. తొమ్మిదో తరగతి ప్రవేశాల కోసం పరీక్ష రాసే విద్యార్థులు మాత్రం ఇంగ్లిష్‌లో రాయాల్సి ఉంటుంది.

పరీక్ష సిలబస్

- 6వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు సీబీఎస్ఈ 5వ తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. అలాగే 9వ తరగతి కోసం పరీక్షలు రాసే వారికి సీబీఎస్ఈ 8వ తరగతి స్థాయి ప్రశ్నలను అడుగుతారు.
- 6వ తరగతి పరీక్షలో మ్యాథమెటిక్స్‌కు సంబంధించి అడిషన్, సబ్‌ట్రాక్షన్, మల్టిప్లికేషన్, డివిజన్, నంబర్స్, ఫ్రాక్షన్స్ అండ్ డెసిమల్స్ సహా ఇతర అంశాల నుంచి ప్రశ్నలుంటాయి. అలాగే ఇంగ్లిష్ నుంచి కాంపొజిషన్, టెన్సెస్, సినానిమ్స్, ఆంటోనిమ్స్ తదితర అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.
- 9వ తరగతికి సంబంధించి మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్, సైన్స్, హిస్టరీ, సివిక్స్, జాగ్రఫీల నుంచి ప్రశ్నలుంటాయి

కటాఫ్ మార్కులు

ఈ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు ప్రతి సబ్జెక్టులో కనీసం 25శాతం మార్కులను సాధించాలి. అలాగే అన్ని సబ్జెక్టులు కలిపి కనీసం 40శాతం మార్కులు స్కోర్ చేయాలి. దీనిలో అర్హత సాధించిన వారికి మాత్రమే మెడికల్ టెస్టులు నిర్వహించి ఆయా తరగతుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

సీట్ల కేటాయింపు

దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో ఉన్న సైనిక స్కూళ్లలో స్థానిక విద్యార్థులకు 67 శాతం సీట్లు లోకల్ కోటా కింద కేటాయిస్తారు. మిగతా 33 శాతం సీట్లకు ఇతర రాష్ట్రాల విద్యార్థులు పోటీ పడవచ్చు. అదేవిధంగా ఎస్సీ–15శాతం, ఎస్టీ–7.5శాతం.. అలాగే 25 శాతం సీట్లను సర్వీస్ మెన్/ఎక్స్ సర్వీస్‌మెన్ పిల్లలకు కేటాయించారు.

పరీక్ష ఫీజు

జనరల్/ఓబీసీ విద్యార్థులు రూ.550, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు రూ.400లను పరీక్ష ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది.

ముఖ్యమైన సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేదీ : 19.11.2020
- ఎడిట్ ఆప్షన్ : 23–29 నవంబర్ 2020
- అడ్మిట్ కార్డ్ : 23.12.2020
- పరీక్ష తేది : 10.01.2021
- మెరిట్ లిస్ట్ : జనవరి చివరి వారం
- ఫైనల్ మెరిట్ లిస్ట్ : మార్చి మూడో వారం
- వెబ్‌సైట్:https://aissee.nta.nic.in/

6వ తరగతి.. పరీక్షా విధానం

ఆరోతరగతిలో ప్రవేశాల కోసం 125 ప్రశ్నలకుగాను మొత్తం 300 మార్కులకు పరీక్షను నిర్వహిస్తారు. పరీక్ష సమయం రెండున్నర గంటలు(150 నిమిషాలు).

సబ్జెక్ట్	ప్రశ్నలు, మార్కులు	మొత్తం మార్కులు	పరీక్షా సమయం (నిమిషాల్లో)
మ్యాథ్స్	50x3	150	60
జనరల్ నాలెడ్జ్	25x2	50	30
లాంగ్వేజ్	25x2	50	30
ఇంటెలిజెన్స్	25x2	50	30
మొత్తం	125ప్రశ్నలు	300	150

9వ తరగతి.. పరీక్షా విధానం

తొమ్మిదో తరగతిలో ప్రవేశాలకు 150 ప్రశ్నలకు గాను మొత్తం 400 మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్ష సమయం 180 నిమిషాలు.

సబ్జెక్ట్	ప్రశ్నలు, కేటాయించిన మార్కులు	మొత్తం మార్కులు	పరీక్షా సమయం (నిమిషాల్లో)
మ్యాథ్స్	50 x4	200	60
ఇంగ్లిష్	25x2	50	30
ఇంటెలిజెన్స్	25x2	50	30
జనరల్ సైన్స్	25x2	50	30
సోషల్ స్టడీస్	25x2	50	30
మొత్తం	150 ప్రశ్నలు	400 మార్కులు	180 నిమిషాలు

సైన్యంలోకి అధికారిక హోదాలో తీసుకునేందుకు వీలుగా అవసరమైన తర్ఫీదు బాల్యం నుంచి ఇవ్వాలనే ఆశయంతో ఏర్పాటైనవే సైనిక స్కూళ్ళు. 1961 అప్పటి రక్షణ మంత్రి వి.కె.మీనన్ ఈ విషయంలో చొరవచూపారు. పుణెకి సమీపంలోని ఖడక్‌వస్లాలో ఉన్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ అలాగే కేరళలోని ఎజిమెలాలో ఉన్న ఇండియన్ నేవల్ అకాడమీలో శిక్షణకు బాలురను చిన్నతనం నుంచే మానసికంగా, శారీరకంగా సన్నద్ధం చేయడం వీటి స్థాపనలోని అసలు ఉద్దేశం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 33 సైనిక స్కూళ్ళు ఉన్నాయి. వీటిలో వచ్చే ఏడాది ఆరు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశానికి ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష ఆలిండియా సైనిక్ స్కూల్స్ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్‌కు నోటిఫికేషన్ విడుదలైంది.

జనవరి 10న కామన్ ఎంట్రెన్స్

చిన్నవయసులోనే మిలటరీ శిక్షణ

సైనిక్ స్కూల్స్

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తి ఉన్న బాలురు చేరేందుకు రెండు సైనిక స్కూల్స్ ఉన్నాయి. ఏపీలోని విజయనగరం జిల్లా కోరుకొండలో, చిత్తూరు జిల్లా కలికిరిలో ఉన్నాయి. కోరుకొండ స్కూల్‌లో ఆరో తరగతిలో బాలురకు 68, బాలికలకు 10 అలాగే తొమ్మిదో తరగతిలో 22 సీట్లు ఉన్నాయి. కలికిరి స్కూల్‌లో ఆరో తరగతిలో బాలురకు 60, బాలికలకు 10 అలాగే తొమ్మిదో తరగతిలో 30 సీట్లు ఉన్నాయి. ఈ సీట్ల సంఖ్య తాత్కాలికం. ఏదో ఒక స్కూలుకు మాత్రమే విద్యార్థి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

వీటిలో చేరాలని భావించే విద్యార్థులు మొదట ఆలిండియా సైనిక్ స్కూల్స్ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్' రాయాల్సి ఉంటుంది. ఈ టెస్ట్‌ని 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' చేపడుతోంది. తరవాతి ఎంపిక ప్రక్రియను సదరు స్కూల్స్ చేపడతాయి. వీటికి సంబంధించిన వివరాలను ఆ స్కూల్ వెబ్‌సైట్‌లో చూడవచ్చు. అందువల్ల ఈ టెస్ట్‌లో పాసవడంతోనే సీటు పొందినట్లు కాదని విద్యార్థులు గుర్తించాలి. సైనిక్ స్కూల్స్ సొసైటీ నిబంధనలను అనుసరించి స్కూల్స్ భర్తీ ప్రక్రియను చేపడతాయి. రిజర్వేషన్, మెరిట్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్, మెడికల్ ఫిట్‌నెస్ తదితర విషయాలను పరిశీలించి అడ్మిషన్‌ను ఖరారు చేస్తాయి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు గడువు: నవంబర్ 19

ఫీజు: రూ.550(ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.400)

దరఖాస్తులో సవరణలకు: నవంబర్ 23 నుంచి 29

పరీక్ష తేదీ: 2021 జనవరి 10

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:
హైదరాబాద్, కరీంనగర్, కలికిరి, తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, కడప, అనంతపురం, కర్నూలు, గుంటూరు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, విజయవాడ, విజయనగరం, విశాఖపట్టణం

వెబ్‌సైట్: www.nta.ac.in; https://aissee.nta.nic.in

కోరుకొండ: www.sainikschoolkorukonda.org

కలికిరి: www.kalikirisainikschool.com

కిట్టూర్ రాణి చన్నమ్మ బాలికల సైనిక్ స్కూల్

దేశవ్యాప్తంగా ప్రస్తుతం బాలికల కోసం ప్రత్యేకంగా ఒకే ఒక సైనిక పాఠశాల ఉంది. అదే 'కిట్టూర్ రాణి చన్నమ్మ బాలికల రెసిడెన్షియల్ సైనిక పాఠశాల'. ఇది కర్నాటక రాష్ట్రం బెల్గాం జిల్లాలోని కిట్టూర్‌లో ఉంది. నేరుగా ఇది ప్రభుత్వ పర్యవేక్షణలో లేకున్నా రక్షణ మంత్రిత్వ శాఖ అనుమతితో సైనిక పాఠశాలల సొసైటీ మార్గదర్శకాల మేరకే కొనసాగుతోంది. వయసు, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, అడ్మిషన్ విధానాలు వంటివన్నీ ఈ సొసైటీ నిర్దేశించిన మేరకే ఉంటాయి. 1969లో ప్రారంభమైంది. అప్పటి విద్యాశాఖ మంత్రి ఎస్.ఆర్. క్రాంతి దీన్ని స్థాపించారు. 1967లో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఈ పాఠశాలకు శంకుస్థాపన చేశారు. ఆ తరవాత నాటి కేంద్ర విద్యాశాఖ మంత్రి వీకేఆర్‌వీ రావ్ దీన్ని 1969లో ప్రారంభించారు. బాలికలకు ప్రత్యేకంగా మిలిటరీ, సైనిక పాఠశాలల విధానంలో నడుస్తున్న పాఠశాల ప్రస్తుతానికి ఇదొక్కటే. ప్రస్తుతం ఇందులో 800 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. ఆరు నుంచి పన్నెండో తరగతి వరకూ విద్యాబోధన జరుగుతోంది. కార్యాలయం వేళల్లో సైనిక పాఠశాలకు చెందిన +918288234608 నంబరులో లేదా గానీ, కిట్టూర్ సైనిక్‌స్కూల్ డాట్ ఓఆర్‌జి వెబ్‌సైట్‌ను గానీ, కిట్టూర్ సైనిక్ స్కూల్ ఎట్ జీమెయిల్ డాట్ కామ్ మెయిల్‌లో గానీ అడ్మిషన్ల వివరాల కోసం సంప్రదించవచ్చు.

అర్హతలు

❖ ఆరో తరగతిలో చేరాలని అనుకునే విద్యార్థి వయస్సు వచ్చే ఏడాది మార్చి 31 నాటికి 10-12 సంవత్సరాల మధ్య ఉండాలి. రెండు రోజులు కలిపి 2009 ఏప్రిల్ 1 - 2011 మార్చి 31 మధ్య జన్మించి ఉండాలి.

❖ తొమ్మిదో తరగతిలో చేరేందుకు వయస్సు 13 -15 సంవత్సరాల మధ్య ఉండాలి. రెండు రోజులు కలిపి 2006 ఏప్రిల్ 1 - 2008 మార్చి 31 మధ్య జన్మించి ఉండాలి.

❖ సీట్ల కేటాయింపులో 67:33 శాతం నిబంధన పాటిస్తారు. 67 శాతం సీట్లను స్థానికులతో నింపుతారు. మిగిలిన 33 శాతం సీట్లను ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కేటాయిస్తారు. ఆ పద్ధతిలో కోరుకొండ, కలికిరి సైనిక స్కూల్స్‌లోని సీట్లలో 67 శాతం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు కేటాయిస్తారు.

పరీక్ష

ఆరో తరగతి పరీక్షకు తెలుగు, ఇంగ్లీషులో ప్రశ్నలు ఉంటాయి. తొమ్మిదో తరగతికి మాత్రం కేవలం ఇంగ్లీషులోనే ప్రశ్నలు ఉంటాయి.

❖ ఆరో తరగతికి లెక్కలలో 50 ప్రశ్నలకు 150 మార్కులు, ఇంటెలిజెన్స్‌లో 25 ప్రశ్నలకు 50 మార్కులు, లాంగ్వేజెస్‌లో 25 ప్రశ్నలకు 50 మార్కులు, జనరల్ నాలెడ్జ్‌లో 25 ప్రశ్నలకు 50 మార్కులు రాత పరీక్షలో ఉంటాయి. మొత్తమ్మీద 125 ప్రశ్నలు, 300 మార్కులకు పేపరు ఉంటుంది.

❖ తొమ్మిదో తరగతి రాత పరీక్షలో లెక్కలు సబ్జెక్టులో 50 ప్రశ్నలకు 200 మార్కులు, వరుసగా ఇంగ్లీషు, సైన్సు, సోషల్, ఇంటెలిజెన్స్‌లకు ఒక్కో దాంట్లో 25 ప్రశ్నలతో ప్రశ్నకు 2 మార్కుల వంతున మొత్తం 200 మార్కులకు ప్రశ్నలుంటాయి. మొత్తమ్మీద 150 ప్రశ్నలు 400 మార్కులకు ఉంటాయి.

❖ రెండు పరీక్షల్లో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు ఓఎంఆర్ పత్రాలలో సమాధానాలను గుర్తించాలి.

నవోదయ
కార్పొరేట్ బోధన

అర్హులైన గ్రామీణ విద్యార్థులకు ప్రామాణిక విద్యను అందించడం, జాతీయ సమైక్యతకు ఇతోధిక కృషి చేయడం వంటి ఉన్నత ఆశయాలతో ఏర్పాటైన సంస్థ జవహర్ నవోదయ విద్యాలయం. వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ పాఠశాలలు ఏర్పాటయ్యాయి. దాదాపుగా ప్రతి జిల్లాలో ఉన్నాయి. సదరు జిల్లాలో నమూనా/ఆదర్శ పాఠశాలలుగా ఇవి అలరారుతున్నాయి. ఒకసారి ప్రవేశిస్తే, ఆరు నుంచి పన్నెండో తరగతి వరకు ఇక్కడ చదువుకోవచ్చు. ఆరో తరగతిలో ప్రవేశానికి ఉద్దేశించిన టెస్టుకు నోటిఫికేషన్ విడుదలైంది.

1986 జాతీయ విద్యా విధానాన్ని అనుసరించి 'జవహర్ విద్యాలయా'లను భారతప్రభుత్వం ప్రారంభించింది. ప్రస్తుతం 27 రాష్ట్రాల్లో, 7 కేంద్ర పాలిత ప్రాంతాల్లో (తమిళనాడు మినహా) జవహర్ నవోదయ విద్యాలయాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 661 పాఠశాలలు ఉన్నాయి. ప్రస్తుతం 645 పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలబాలికల సహవిద్యతో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు 'జవహర్ నవోదయ విద్యాలయాలు'. దీనిలో బాల బాలికలకు వేర్వేరుగా వసతి సౌకర్యాలుంటాయి. కేంద్ర ప్రభుత్వ నిధులతో పని చేస్తున్న స్వయంప్రతిపత్తి గల సంస్థ జవహర్ నవోదయ విద్యాలయం. ఇందులో నేరుగా ఆరో తరగతిలోకి ప్రవేశం జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష(జెఎన్‌విఎస్‌టి) ద్వారా లభిస్తుంది. ఇక్కడ విద్యాబోధన 6 నుంచి 8 తరగతి వరకు ప్రాంతీయ/మాతృభాషలో జరుగుతుంది. ఆ తరవాతి తరగతుల్లో గణితం, సైన్స్ సబ్జెక్టులు ఇంగ్లీషు మాధ్యమంలో, సామాజిక శాస్త్రాలు హిందీ మాధ్యమంలో బోధిస్తారు. జవహర్ నవోదయ విద్యాలయంలో చదివే పదో, పన్నెండో తరగతుల విద్యార్థులు సిబిఎస్‌ఇవారు నిర్వహించే పరీక్షలకు హాజరవుతారు.

తొమ్మిది నుంచి పన్నెండో తరగతి వరకు ప్రతి నెల ఫీజుగా రూ.600 చెల్లించాలి. బాలికలు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, దారిద్ర్యరేఖకు దిగువ ఆదాయం ఉన్నవారికి, వికలాంగ విద్యార్థులకు వర్తించదు.

పథకం ఉద్దేశాలు

- గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రతిభావంతులైన విద్యార్థులకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన అధునాతన విద్య అందించడం, అలాగే వారిలో ఉత్తమ సంస్కృతి విలువలను పెంపొందించడం, పర్యాటవరణంపై సదవగాహన, సాహసోపేత కృత్యాలతో పాటు క్రీడలు, వ్యాయామ విద్యలో సమున్నత శిక్షణ ఇవ్వడం.
- హిందీ, ఇంగ్లీషు, తెలుగు(రాష్ట్రాన్నిబట్టి ఆ ప్రాంతీయ భాష) మూడు భాషల్లో తగిన నైపుణ్యాన్ని పెంపొందించడం.
- వలస విద్య(మైగ్రేషన్) విధానం ద్వారా హిందీ రాష్ట్ర విద్యార్థులను హిందీయేతర రాష్ట్రాలకు, హిందీయేతర రాష్ట్రాల నుంచి హిందీ రాష్ట్రాలకు విద్యార్థులను పంపించి జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించడం.
- ప్రతి జిల్లాలోని నవోదయ విద్యాలయం ఉన్నత విలువలు గల విద్యాకేంద్రంగా తీర్చిదిద్ది, అనుభవాల్ని, వనరుల్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా జిల్లాలోని పాఠశాల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడం.
- ప్రతి జవహర్ నవోదయ విద్యాలయంలోను ఆరో తరగతిలో, అర్హులైన అభ్యర్థులు లభిస్తే 80 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. పరిస్థితులను అనుసరించి సీట్లను 40 వరకే పరిమితం చేయడానికి సమితికి అన్ని హక్కులుంటాయి.
- ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణులైనంత మాత్రాన జవహర్ నవోదయ విద్యాలయంలో చేరే హక్కు అభ్యర్థికి ఏర్పడదు. ఎంపికచేసిన అభ్యర్థి ప్రవేశం ముందు అవసరైన సర్టిఫికెట్లు(నవోదయ విద్యాలయ సమితి నియమావళిలో తెలిపినవిధంగా) దాఖలు చేయాలి. అంతవరకు ఎంపిక కచ్చితం కాదు. ఫలితాల తరవాత అడ్మిషన్ సమయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుంది.
- జవహర్ నవోదయ విద్యాలయం స్థాపించిన జిల్లాలో నివసించే అభ్యర్థులు మాత్రమే పరీక్ష రాయడానికి అర్హులు. విద్యాలయం ప్రారంభించిన తరవాత జిల్లా విభజించి ఉంటే విడివడిన ప్రాంతంలో కొత్త జవహర్ నవోదయ నవోదయ విద్యాలయం లేనిపక్షంలో జిల్లా పాత సరిహద్దులను అనుసరించి అభ్యర్థులు ప్రవేశాన్ని పొందవచ్చు.
- 2020-21 విద్యా సంవత్సరంలో అయిదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు.
- ప్రవేశం కోరే అభ్యర్థులు 2008 మే 1కి ముందు 2012 ఏప్రిల్ 30 తరవాత (రెండు రోజులు కలిపి) జన్మించి ఉండరాదు.
- అభ్యర్థి గ్రామీణ ప్రాంత రిజర్వేషన్ సీటు పొందాలంటే అభ్యర్థి 3, 4, 5 తరగతులు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న ప్రభుత్వ / ప్రభుత్వ సహాయ/ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో పూర్తి విద్యా సంవత్సరాల్లో చదివి, ఉత్తీర్ణుడై ఉండాలి.
- జిల్లాలోని కనీసం 75 శాతం సీట్లు గ్రామీణ ప్రాంత అభ్యర్థుల ద్వారా మిగిలిన సీట్లు పట్టణ ప్రాంత అభ్యర్థుల ద్వారా పూర్తిచేస్తారు.

పరీక్ష	ప్రశ్నల సంఖ్య	మార్కులు	కాల వ్యవధి
1. మేధాశక్తి పరీక్ష	40	50	60 నిమిషాలు
2. గణిత పరీక్ష	20	25	30 నిమిషాలు
3. భాషా పరీక్ష	20	25	30 నిమిషాలు
మొత్తం	**80**	**100**	**2 గంటలు**

సమాచారం

టెస్ట్ తేదీ: 2021 ఏప్రిల్ 10

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరుతేదీ: నవంబరు 30

వెబ్‌సైట్: www.navodaya.gov.in

వివరాలు ఇవిగో...

మోటివేషన్ ఎలా?

నేను డిగ్రీ చదువుతున్నాను. నాకు మోటివేషన్ తక్కువగా ఉందనిపిస్తోంది. చదవడం, పనిచేయడం కంటే టీవీ, మొబైల్ చూడటం ఇష్టం. ఒక్కోసారి చాలా క్రమశిక్షణారాహిత్యంగా ఉన్నాను అనిపిస్తోంది. చదువుల్లో యావరేజ్‌గా ఉంటాను. ఎనర్జటిక్‌గా, మోటివేటెడ్‌గా ఉండాలంటే ఏమి చేయాలో తెలుపగలరు?

- ప్రశాంత్, వరంగల్

జీవితంలో ఏదో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లయితే ఎనర్జిటిక్‌గా, మోటివేటెడ్‌గా కనిపిస్తారు. ఇప్పటికైనా మీ అంత మీకు ఆలోచన రావడం మంచి పరిణామం. ఇవాళ మీరు అనుభవిస్తున్న సుఖం మీ తల్లిదండ్రుల కష్టార్జితం నుంచి వచ్చినది. ఇప్పుడు వారు మిమ్మల్ని ఏమీ అనకపోవచ్చు. మీరే అన్నీ తెలుసుకుంటారని వదిలి వేసి ఉండవచ్చు. ఈ సుఖాలు ఎల్లకాలం కొనసాగవు. వారి ఆదాయం సరిగ్గా ఉన్నంత వరకు బాగానే ఉంటుంది. తరవాత ఎలా అన్న ఆలోచన వస్తే అన్నీ చక్కబడతాయి. వ్యక్తిగత ఇష్టాయిష్టాల ఆధారంగా ఏ కెరీర్ బాగుంటుందో మీరే తేల్చుకోండి. అందుకు అనుగుణంగా కొన్ని లక్ష్యాలను, కాలాన్ని నిర్దేశించుకుని పనిచేయండి. కొద్ది రోజుల తరవాత సమీక్షించుకోండి. ఇందుకోసం మీ సీనియర్లు, టీచర్లు, కుటుంబ సభ్యులు మొదలైనవారి సలహాలు, సూచనలు, సహాయం తీసుకోండి. అవసరమైతే మీ పర్ఫార్మెన్స్ రేటింగ్ చేసి స్కోరింగ్ ఇవ్వమనండి. సొంతంగా కూడా ఒక టైమ్‌ఫ్రేమ్ పెట్టుకుని కొన్ని చాప్టర్లను పూర్తిచేయడం లాంటివి చేయండి. ఈ టైమ్‌లైన్‌లను, షెడ్యూల్స్‌ను పూర్తిచేయడానికి శక్తివంచన లేకుండా కృషిచేయండి. క్రమశిక్షణ అనేదే ఏపనికైనా ఇరుసులాంటిది. వీటితోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన సమయంలో తినడంతోపాటు, రోజుకు కనీసం 30 నిమిషాల సేపు చిన్నచిన్న ఎక్సర్‌సైజులు చేయండి. సమస్యను గుర్తించింది మీరే అయినందున, పరిష్కారం కూడా మీదైనదిగా ఉంటేనే మంచిది. అనువైన రీతిలో ప్రణాళిక రూపొందించుకోండి.

ఐటి రంగంవైపు వెళితే...?

డిగ్రీ పూర్తయింది. ఎంబిఏ చదవాలా, ఎంసిఏ చదవాలా అని తేల్చుకోలేక పోతున్నాను. ఐటి రంగంవైపు వెళితే బాగుంటుందని ఆలోచన ఉంది. నాకు సలహా ఇవ్వగలరు?

- రమణి, నిజామాబాద్

మీరు చెబుతున్న రెంటికీ మంచి అవకాశాలే ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో మీ కెరీర్ ఎలా ఉండాలనుకుంటున్నావో ఆలోచించుకుని అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంత వేగంగా పెరుగుతుందో, అంతే స్థాయిలో మార్పులకు గురవుతోంది.

వీటిని ఒడిసిపట్టుకోగలిగిన వ్యక్తులకు ఇది సరైన రంగం. కంప్యూటర్ టెక్నాలజీ చదివి, ఏదైనా ఐటి కంపెనీలో ఇంటర్న్‌షిప్ చేయగలిగితే మీకు బాగా ఉపయోగపడుతుంది. అలాగే ఐటి రంగంపై ఆసక్తి ఉన్నవాళ్లకు బిటెక్ ఏతర మార్గం ఎంసిఏనే. సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్, డెవలపర్, సిస్టమ్ అనలిస్ట్, సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్‌గా వీరు కెరీర్ మొదలు పెడతారు. ఎంబిఏ అనేది చాలా బ్రాడ్ డిగ్రీ. పలు రకాల బిజినెస్ ఇష్యూస్‌ను ఇది కవర్ చేస్తుంది. కార్పొరేట్, ఎంటర్‌ప్రెన్యూర్, ఎన్‌జిఓలు ఇలా పలు రకాలుగా పనిచేయడానికి అవసరమైన శిక్షణ వీరికి ఉంటుంది. ఎంబిఏ చదివి ఐటి వైపు వెళ్లాలనుకుంటే ఆ కోర్సులో భాగంగా ఐటి స్పెషలైజేషన్ చేయొచ్చు. ఐటి లేదా సిస్టమ్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్ ఉన్నవారికి అడ్మినిస్ట్రేటివ్ సమస్యలను క్లియర్ చేయగలిగే సామర్థ్యం ఉంటుంది.

గోవర్ధనం కిరణ్‌కుమార్

చిరునామా:
వివరాలు ఇవిగో, కేరాఫ్ ఎడ్యుకేషన్ డెస్క్, ఆంధ్రజ్యోతి, ప్లాట్ నెం.76, రోడ్ నెం.70, అశ్వినీ ఎన్‌క్లేవ్, హుడా హైట్స్, జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

■ e-mail: edc@eenadu.in

నోటీస్ బోర్డు

● ప్రభుత్వ ఉద్యోగాలు

యూపీఎస్సీ-సీడీఎస్ ఎగ్జామ్ (I),2021

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)... కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీడీఎస్)(1), 2021 ప్రకటనను జారీ చేసింది.

● సీడీఎస్ ఎగ్జామ్ (1), 2021

మొత్తం ఖాళీలు: 345 **అకాడమీల వారీగా ఖాళీలు:** 1) ఇండియన్ మిలటరీ అకాడమీ, దేహ్రాదూన్-100, 2) ఇండియన్ నేవల్ అకాడమీ, ఎజిమళ-26, 3) ఎయిర్‌ఫోర్స్ అకాడమీ, హైదరాబాద్-32, 4) ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ, చెన్నై-170, 5) ఎస్ఎస్‌సీ విమెన్ (నాన్ టెక్నికల్)-17

అర్హత: పోస్టును అనుసరించి సాధారణ డిగ్రీ లేదా ఇంజినీరింగ్ డిగ్రీతోపాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు తప్పనిసరి.

ఎంపిక: రాతపరీక్ష, ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

పరీక్ష తేదీ: ఫిబ్రవరి 07, 2021. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్

చివరితేదీ: నవంబరు 17, 2020. **దరఖాస్తుల ఉపసంహరణ:** 2020 నవంబరు 24 నుంచి 30 వరకు.

వెబ్‌సైట్: https://www.upsc.gov.in/

ఈసీఐఎల్‌లో టెక్నికల్ ఆఫీసర్లు

హైదరాబాద్ ప్రధానకేంద్రంగా ఉన్న ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) దేశవ్యాప్తంగా ఉన్న వివిధ యూనిట్లలో ఒప్పంద ప్రాతిపదిక కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

● టెక్నికల్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 24 **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజినీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం. **ఎంపిక విధానం:** అకడమిక్ మార్కులు (బీఈ/ బీటెక్), గత అనుభవం, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్.
దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 03, 2020.

వెబ్‌సైట్: http://www.ecil.co.in/

● ప్రవేశాలు

ఎంపీహెచ్‌డబ్ల్యూ ట్రెయినింగ్ కోర్సు

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన హైదరాబాద్‌లోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ 2020-21 విద్యాసంవత్సరానికి ప్రభుత్వ/ ప్రైవేటు/ గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎంపీహెచ్‌డబ్ల్యూ ట్రెయినింగ్ స్కూళ్లలో ఎంపీహెచ్‌డబ్ల్యూ ప్రవేశానికి అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

● మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్(ఫిమేల్)/ ఏఎన్ఎం ట్రెయినింగ్ కోర్సు

అర్హత: ఏదైనా గ్రూపులో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత. **వయసు:** 31.12.2020 నాటికి 17-30 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక విధానం:** అకడమిక్ మెరిట్ ప్రాతిపదికన. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్. **దరఖాస్తుకు చివరి తేదీ:** నవంబరు 28, 2020.
వెబ్‌సైట్: https://chfw.telangana.gov.in/

● అప్రెంటిస్‌షిప్

సీఎస్ఐఆర్-సీఎస్ఎంసీఆర్ఐ

భావ్‌నగర్(గుజరాత్)లోని సీఎస్ఐఆర్-సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీఎస్ఎంసీఆర్ఐ) కింది అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

● అప్రెంటిస్

● **మొత్తం ఖాళీలు:** 36 **ట్రేడులు:** ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, కార్పెంటర్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, డ్రాఫ్ట్స్‌మెన్, టర్నర్, వెల్డర్, మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్, తదితరాలు.

అర్హత: సంబంధిత ట్రేడుల్లో ఐటీఐ, డిప్లొమా(ఇంజినీరింగ్) ఉత్తీర్ణత.

ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.

దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 20, 2020.

వెబ్‌సైట్: https://www.csmcri.res.in/

ఇంజినీరింగ్ కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరం కొన్ని కొత్త కోర్సులను ప్రవేశపెట్టారు. వాటిలో అత్యాధునిక సాంకేతిక కోర్సులూ ఉన్నాయి. వాటి ప్రాముఖ్యం, ప్రయోజనాలపై విద్యార్థులు తగిన అవగాహన పెంచుకోవాల్సివుంది. కొత్త కోర్సుల్లో సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ల భవిష్యత్తు, అవకాశాల గురించి తెలుసుకుందాం!

కొత్త కోర్సులు.. ఏ ప్రత్యేకతలు?

మానవ జీవన విధానంలో నాణ్యత, ప్రామాణికత, భౌతిక శ్రమ తగ్గించడం ప్రధాన లక్ష్యాలుగా జరిగే పరిశోధనలు కొత్త టెక్నాలజీల ఆవిష్కరణకు దారితీస్తాయి. ఐతే ఇవి అందరికీ అందుబాటులో వచ్చే పరిణామ క్రమంలో ఎమర్జింగ్ టెక్నాలజీ స్థాయి అతి ముఖ్యమైనది. ఈ ఉత్పత్తులు/సేవలు మానవ జీవనశైలిపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అప్పటివరకూ మూస పద్ధతిలో చేస్తున్న ఉద్యోగాలకు తెర దించి, మరింత నాణ్యమైన, స్వల్ప వ్యయంతో కూడుకున్న సేవలను కొత్త టెక్నాలజీల ద్వారా అందించవచ్చు. వీటి ఆధారిత సేవలు నూతన నైపుణ్యాలతో కూడుకున్న కొత్త తరహా కొలువులకు అవకాశమిస్తాయి.

కంప్యూటర్ సైన్స్ రంగంలో ఇంజినీరింగ్ స్థాయిలో కొన్ని కొత్త కోర్సులను దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలూ ప్రవేశపెట్టాయి. వీటిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లర్నింగ్ తరువాత చెప్పుకోదగినవి- బీటెక్ సీఎస్ఈ (ఐఓటీ), బీటెక్ సీఎస్ఈ (సైబర్ సెక్యూరిటీ) కోర్సులు.

సైబర్ సెక్యూరిటీ

కంప్యూటరీకరణ, మొబైల్ ఫోన్ల విస్తృతి, అంతర్జాల ఆధారిత వ్యాపారాలు, ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల వంటివి అనూహ్య వేగంతో, మోతాదులో డేటాను సృష్టిస్తున్నాయి. ఐతే డిజిటల్ వ్యవస్థ ఎన్నో పనులను సులభతరం చేసింది కానీ సమాచార భద్రత అనే సమస్యను ఇచ్చింది. వివిధ శ్రేణులకు చెందిన విలువైన సమాచారాన్ని ఇతరుల చేతికి అందకుండా పటిష్ఠమైన భద్రతా వలయాన్ని ఏర్పరచడమే సైబర్ సెక్యూరిటీ లక్ష్యం. ఈ దిశలో కంప్యూటర్ వ్యవస్థలు, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, నెట్‌వర్కింగ్, ఇంటర్నెట్, క్లౌడ్ వ్యవస్థ, ఇతర టెక్నాలజీల పనితీరు, నిర్మాణ వివరాలపై శిక్షణ ఇచ్చేందుకు బీటెక్ స్థాయిలో ఈ కోర్సును ప్రవేశపెట్టారు. ఈ కోర్సులో భద్రతా లోపాలను గుర్తించడానికి ఉన్న పద్ధతులు, అందుబాటులో ఉన్న వివిధ ఆటోమేషనల్ టూల్స్, అవసరమైన ప్రోగ్రామింగ్ మెలకువలు వంటి అంశాల్లో తర్ఫీదును అందిస్తారు.

● ఏం నేర్చుకుంటారు?

ఈ కోర్సులో కంప్యూటర్, కమ్యూనికేషన్ వ్యవస్థలకు సంబంధించిన అన్ని అంశాల్లో శిక్షణ ఉంటుంది. ముఖ్యంగా డేటా స్ట్రక్చర్స్, పైతాన్, జావా వంటి లాంగ్వేజిలతో పాటు రుబి, జావా స్క్రిప్టింగ్, పెర్ల్ వంటి స్క్రిప్టింగ్ లాంగ్వేజిలు పాఠ్యాంశాలుగా ఉంటాయి. ఇంకా వివిధ ఆపరేటింగ్ సిస్టమ్‌ల అంతర్గత నిర్మాణం గురించి క్షుణ్ణంగా నేర్పిస్తారు. కంప్యూటర్ నెట్‌వర్క్స్, క్రిప్టోగ్రఫీ మొదలైన పాఠ్యాంశాలుంటాయి. వివిధ హార్డ్‌వేర్ పరికరాల నిర్మాణం, పనిచేసే విధానాల గురించీ నేర్పుతారు. వీటిలో లోపాలను గుర్తించడం, ఈ లోపాలను అలుసుగా చేసుకుని శత్రువులు సమాచార చౌర్యానికి పాల్పడకుండా దుర్భేద్యమైన, పటిష్ఠమైన భద్రతా వ్యవస్థను నిర్మించడంపై శిక్షణ ఇస్తారు.

● ఈ కోర్సు ఉపయోగం?

ఇతర బ్రాంచిలకన్నా తక్కువ మోతాదులో గణితం ఉంటుందీ కోర్సులో. గూఢచార సంస్థల్లో, ఇతర సంస్థల్లో మంచి ఉద్యోగావకాశాలు, ఉన్నత శ్రేణి జీతాలు, ఒక మోస్తరు స్థాయి వరకు అవసరమైన ప్రోగ్రామింగ్ మెలకువలు, తరచూ మెదడుకి మేత పెట్టే వాతావరణం, ప్రపంచవ్యాప్త గిరాకీ, అవధులు లేని అభివృద్ధికి అవకాశం.. ఇవీ ఈ కోర్సు పూర్తిచేస్తే లభించే ప్రయోజనాలు.

● ఏ తరహా ఉద్యోగాలు?

భద్రత ఇంజినీర్, సైబర్ భద్రత విశ్లేషకులు, భద్రత వ్యవస్థ నిర్మాణకర్త, భద్రత కార్యనిర్వాహకులు, భద్రతా సాఫ్ట్‌వేర్ డెవలపర్, క్రిప్టనలిస్ట్, ఫోరెన్సిక్ నిపుణులు మొదలైన హోదాల్లో ఈ కోర్సు చేసిన వారు విధులు చేపట్టవచ్చు. ఇవన్నీ కేవలం ఈ కోర్సు చేసిన వారికి వచ్చే అవకాశాలు. కంప్యూటర్ సైన్స్ వారికి ఉన్న అవకాశాలకు అదనం ఇవన్నీ.

భవిష్యత్తు మాటకొస్తే... ప్రతి వ్యాపార సంస్థా తమకూ తమ వినియోగదారుల సమాచార భద్రతకూ పెద్దపీట వేస్తాయి. అందుకే చిన్న సంస్థల నుంచి పెద్ద పెద్ద వ్యాపార సంస్థల వరకూ సైబర్ సెక్యూరిటీ ఎన్నో అవకాశాలనిస్తుంది. ఈ ప్రత్యేకాంశంతో బీటెక్ చేసినవారు ఎంటెక్ కూడా చెయ్యవచ్చు.

ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్

సమీప భవిష్యత్తులో ఏకీకృత సమాచార వ్యవస్థలో మనిషి అంతర్భాగం కాబోతున్నాడు. తనచుట్టూ ఉన్న పరిసరాలతో పాటు ఒక సమాచార ఉత్పత్తి-వినిమయ కేంద్రంగా మనుగడ సాగించనున్నాడు. స్థూలంగా ఈ వ్యవస్థను 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' అంటున్నారు. బయట వస్తు (భౌతిక) ప్రపంచాన్ని మానవ జీవితానికి అనుసంధానం చేసే టెక్నాలజీగా ఈ ఐఓటీని నిర్వచించవచ్చు.

నిపుణుల అంచనామేరకు- ఇప్పటివరకు రెండు నుంచి మూడు బిలియన్ల (200 నుంచి 300 కోట్ల) పరికరాలు అంతర్జాలం ద్వారా అనుసంధానమయ్యాయని అంచనా. 2020 నాటికి దాదాపు 300 బిలియన్ డాలర్ల నికర మూల్యం కలిగిన 24 బిలియన్ల ఐఓటీ పరికరాలు ఉత్పత్తి అవుతాయని అంచనా. అంతే కాకుండా ప్రతి సెకనుకూ దాదాపు 127 ఐఓటీ పరికరాలు అంతర్జాలంతో అనుసంధానమవుతున్నాయనీ, ఈ సంఖ్య ఇంకా పెరుగుతుందనీ అభిప్రాయం. ఇన్ని పరికరాలు ఉత్పత్తి చేసే సమాచారాన్ని సద్వినియోగం చేసి మానవ సమాజానికి మేలు చెయ్యాలనే సంకల్పం, మానవ జీవన ప్రమాణాల నాణ్యతను పెంచాలనే లక్ష్యంతో ఐఓటీ టెక్నాలజీ ప్రస్థానం మొదలయింది.

ఈ గణాంక వివరాల సారాంశం- ఐఓటీ రంగం దినదినాభివృద్ధి చెందుతూ ఎన్నో కొత్త ఉద్యోగావకాశాలకు వేదిక కాబోతోందని. భవిష్యత్తులో ఐఓటీ కేంద్రిత పరికరాలు మనకు నమ్మకమైన సేవలు అందిస్తాయని అర్థమవుతుంది.

● ఐఓటీ ఇంజినీర్ల విధులు?

హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, సమాచార వ్యవస్థలను అంతర్జాలంతో విలీనీకరించి అన్ని రంగాలకూ మేలు చేసే 'స్మార్ట్ వరల్డ్' వ్యవస్థను ఐఓటీ నెలకొల్పింది. అంతర్జాలం వేదికగా వ్యాపార వ్యవహారాలు చెయ్యాలనుకునే అన్ని రంగాలకూ ఈ అవకాశం ఉంటుంది. కావలసినదల్లా తమ సంస్థల్లోని ప్రతి సమాచారాన్నీ డిజిటల్ రూపంలోకి మార్చి, అవసరమైన ఆటోమేషన్ వ్యవస్థను నెలకొల్పడమే. ఈ కోణంలో చూస్తే ఐఓటీ ఇంజినీర్లు ప్రతి రంగంలోనూ అవసరమవుతారు. ఐఓటీ మౌలిక సదుపాయాల ఏర్పాటులో ప్రధానంగా మూడు రకాల వృత్తి పనులుంటాయి. నెట్‌వర్క్ కనెక్టివిటీ నిర్వహణ చేసేవారు నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్లు. డేటా అనలిస్టులు వివిధ పరికరాల నుంచి ఉత్పన్నమయ్యే సమాచారాన్ని సేకరించి, శుద్ధిచేసి ఈ డేటా నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరిస్తారు. వీరు ప్రధానంగా డేటా సైంటిస్ట్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఇక మూడో రకంలో సంస్థలు తమ వ్యాపార అవసరాలకు అనుగుణమైన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, వివిధ ఉపకరణాలను స్థాపించి వాటి నిర్వహణ చూసుకుంటారు. ఈ రకంగా చూస్తే ఒక ఐఓటీ బృందంలో అన్ని శాఖలకూ చెందిన నిపుణులు సభ్యులుగా ఉంటారు.

● ప్రత్యేక పాఠ్యాంశాలు.. నైపుణ్యాలు

బీటెక్ పరిధిలో ప్రధానంగా కంప్యూటర్ సైన్స్‌లోని ముఖ్యమైన డేటా స్ట్రక్చర్స్, ఆపరేటింగ్ సిస్టమ్స్, డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, కంప్యూటర్ నిర్మాణ వివరాలు, కంప్యూటర్ నెట్‌వర్క్స్, క్రిప్టోగ్రఫీ మొదలైన సబ్జెక్టులు చదువుతారు. ఎలక్ట్రానిక్స్ రంగానికి సంబంధించిన మైక్రో ప్రాసెసర్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, అనలాగ్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ మౌలికాలు, మొబైల్ కమ్యూనికేషన్స్, వివిధ రకాల సెన్సర్ల అధ్యయనం లాంటి సబ్జెక్టులుంటాయి. ప్రోగ్రామింగ్ విషయానికి వస్తే పైతాన్ బాగా నేర్చుకోవాలి. దీనితోపాటు సి, జావా లాంగ్వేజ్‌లు నేర్చుకుంటారు. ఐఓటీలో ప్రధానంగా కొన్ని టూల్స్ ఉన్నాయి. పాఠ్యాంశాల్లో కొన్ని నేర్చుకునే విధంగా సిలబస్ ఉండవచ్చు. అదనంగా ఎంబెడెడ్ సి వంటి ప్రత్యేక లాంగ్వేజ్ నేర్చుకుంటే మంచిది.

● పరిశ్రమల్లో ..

సమాచార సేకరణ, రవాణా, శుద్ధి, విశ్లేషణ, సందర్భోచిత నిర్ణయం, అనువర్తనం ఎక్కడ ఉంటాయో అక్కడ ఐఓటీ టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించవచ్చు. అంటే దాదాపు అన్ని రంగాల్లోనూ ఇది ఉపయోగపడుతుందని చెప్పవచ్చు. కనెక్టెడ్ కార్, స్మార్ట్ హోం, స్మార్ట్ సిటీ, నిర్దిష్ట సేద్యం, డ్రోన్ ఆధారిత వ్యవసాయం, స్మార్ట్ గ్రిడ్ వ్యవస్థ, అనుసంధానిత పరిశ్రమలు, స్మార్ట్ రిటెయిల్, గొలుసుకట్టు వ్యవస్థల సమర్థ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, కార్చిచ్చుల శోధన/ఆచూకీ, పరిశుభ్రమైన తాగు నీటి భరోసా, నిర్మాణాల-కట్టడాల నాణ్యత పర్యవేక్షణ, రేడియో ధార్మిక వ్యవస్థల పర్యవేక్షణ, మైదానాల సమర్థ నిర్వహణ, పాకేజింగ్ పరిశ్రమ, కొండ చరియలు విరిగిపడి జరిగే నష్టాల నియంత్రణ, వ్యర్థ పదార్థాల నిర్వహణ లాంటి ఎన్నో రంగాల్లో ఐఓటీ సాంకేతికత ఉపయోగపడుతుంది.

ఉద్యోగ అవకాశాలు ఎన్నో ఉన్నాయి. వివిధ నివేదికల ప్రకారం ఐఓటీ నిపుణుల అవసరం పరిశ్రమలకు లక్షల సంఖ్యలో ఉంది. కష్టపడి శ్రద్ధగా చదివి అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే పురోగతికి ఆకాశమే హద్దు!

- నీలమేఘశ్యామ్ దేశాయి
చీఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్

మ్యాట్‌తో 600 సంస్థల్లో ప్రవేశం

బిజినెస్ స్కూళ్లలో మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశానికి ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ) నిర్వహించే మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్టు (మ్యాట్) ప్రకటన వెలువడింది. డిగ్రీ పూర్తిచేసుకున్నవారితోపాటు ఆఖరు సంవత్సరం కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ స్కోరుతో దేశవ్యాప్తంగా 600కు పైగా సంస్థల్లో మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు. తెలుగు రాష్ట్రాల్లోనూ వివిధ సంస్థలు అవకాశం కల్పిస్తున్నాయి.

మ్యాట్‌ను ఏటా నాలుగు సార్లు నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లో కోరుకున్న విధానంలో పరీక్ష రాసుకోవచ్చు. ఆసక్తి ఉంటే రెండు విధాలుగానూ రాసుకునే సౌలభ్యం ఉంది. రిమోట్ ప్రోక్టర్డ్ ఇంటర్నెట్ బేస్డ్ టెస్టు (ఐబీటీ), డబుల్ రిమోట్ ప్రోక్టర్డ్ ఇంటర్నెట్ బేస్డ్ టెస్టు (ఐబీటీ), పేపర్ బేస్డ్ టెస్టు (పీబీటీ), పేపర్ బేస్డ్ టెస్టు అండ్ రిమోట్ ప్రోక్టర్డ్ ఇంటర్నెట్ బేస్డ్ టెస్టు (పీబీటీ+ఐబీటీ)... వీటిలో నచ్చిన విధానాన్ని ఎంచుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (ఐపీఈ), ఆస్కీ, గీతం, విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ధ్రువ, అరోరా, ఐఐఆర్ఎం, విశ్వవిశ్వానీ, ఐటీఎం, ఐసీబీఎం... సంస్థలు మ్యాట్ స్కోరుతో ప్రవేశం కల్పిస్తున్నాయి. పరీక్షలో సాధించిన స్కోరు ఏడాదిపాటు చెల్లుతుంది. దేశవ్యాప్తంగా 50కు పైగా కేంద్రాల్లో పేపర్ బేస్డ్ పరీక్ష నిర్వహిస్తున్నారు.

ఇంటి నుంచే...

కరోనా నేపథ్యంలో రిమోట్ ప్రోక్టర్డ్ ఇంటర్నెట్ బేస్డ్ టెస్టు (ఐబీటీ) విధానంలో ఇంటి నుంచే పరీక్ష రాసుకోవచ్చు. కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్, వెబ్ కెమెరా ఉంటే సరిపోతుంది.

ఈ విధానంలో పరీక్షలు నవంబరు 21న మొదలై డిసెంబరు 15 వరకు కొనసాగుతాయి. ప్రతి రోజూ రెండు స్లాట్లలో ఉదయం, మధ్యాహ్నం వీటిని నిర్వహిస్తారు. నచ్చిన తేదీ, సమయం ఎంచుకునే వెసులుబాటు అభ్యర్థులకు ఉంటుంది. రాయాలనుకున్న తేదీకి కనీసం 4 రోజుల ముందు దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. నవంబరు 21న రాయడానికి నవంబరు 17లోగా దరఖాస్తు చేసుకోవాలి. డిసెంబరు 15న పరీక్ష రాయడానికి డిసెంబరు 11లోగా వివరాలు నమోదు చేసుకోవాలి.

పరీక్ష ఇలా

లాంగ్వేజ్ కాంప్రహెన్షన్, మ్యాథమేటికల్ స్కిల్స్, డేటా అనాలిసిస్ అండ్ సఫిషియన్సీ, ఇంటలిజెన్స్ అండ్ క్రిటికల్ రీజనింగ్, ఇండియన్ అండ్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ అంశాల్లో ఒక్కో విభాగం నుంచి 40 చొప్పున 200 ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. రుణాత్మక మార్కులున్నాయి. పరీక్ష వ్యవధి రెండున్నర గంటలు. ఇందులో లాంగ్వేజ్ కాంప్రహెన్షన్‌కు 30, ఇంటలిజెన్స్ అండ్ క్రిటికల్ రీజనింగ్‌కు 30, మ్యాథ్స్ స్కిల్స్‌కు 40, డేటా అనాలిసిస్ అండ్ సఫిషియన్సీకి 35, ఇండియన్ అండ్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్‌కు 15 నిమిషాల వ్యవధి కేటాయించారు. మాదిరి ప్రశ్నలు, మాక్ టెస్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

ముఖ్యమైన అంశాలు

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఆఖరు సంవత్సరం కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా.

పరీక్ష ఫీజు: రిమోట్ ప్రోక్టర్డ్ రూ. 1650, డబుల్ రిమోట్ ప్రోక్టర్డ్ రూ. 2750, పేపర్ బేస్డ్ రూ. 1650, పీబీటీ+ఐబీటీ రూ. 2750.

పీబీటీ పరీక్ష రిజిస్ట్రేషన్ చివరి తేదీ: నవంబరు 29

పేపర్ ఆధారిత రాత పరీక్ష తేదీ: డిసెంబరు 6

తెలుగు రాష్ట్రాల్లో పేపర్ బేస్డ్ పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం

వెబ్‌సైట్: https://mat.aima.in/dec20/

డిప్లొమా తర్వాత డిగ్రీ చేయొచ్చా?

Q
A

పది తరువాత యానిమల్ హజ్బెండరీలో డిప్లొమా చేశాను. డిప్లొమా తరువాత డిగ్రీ అవకాశముంటుందా? నాకున్న ఉన్నతవిద్య, ఉద్యోగావకాశాలను తెలపండి.
- డి. విష్ణువర్ధన్

❑ యానిమల్ హజ్బెండరీ కోర్సులో చేరినవారికి యానిమల్ హజ్బెండరీ, డెయిరీ, పశువుల పోషణ, జన్యువులు, వాటి పెంపకానికి సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని అందిస్తారు. దీనిలో చేరడానికి పదో తరగతి కనీస అర్హత. ప్రతిభ కలిగి, ఆర్థిక కారణాల వల్ల ఉన్నత విద్య అభ్యసించలేని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గ్రామీణ ప్రభుత్వ పశు వైద్యశాలల్లో ఉద్యోగాలు కల్పించడం ఈ డిప్లొమా ఉద్దేశం. యానిమల్ హజ్బెండరీ డిప్లొమా పూర్తిచేసిన వెంటనే ఉపాధి పొందేలా ఈ కోర్సు రూపొందించారు. వీరికి అవకాశాలు పెరగడంతో ఈ డిప్లొమాలో చేరడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఈ డిప్లొమా ముఖ్య లక్ష్యం వెంటనే ఉపాధి అందించడం. అందువల్ల వీరికి ఉన్నత విద్య అవకాశాలు పరిమితం. ఒకవేళ ఉన్నత విద్యని అభ్యసించాలనుకుంటే మళ్ళీ ఇంటర్ చదివి డిగ్రీ, పీజీలు చేయాలి. డిప్లొమా పూర్తి చేసిన వారికి ప్రైవేటు రంగంలో యానిమల్ హజ్బెండరీ టెక్నీషియన్, యానిమల్ ఫామ్ టెక్నీషియన్, డెయిరీ టెక్నీషియన్, పౌల్ట్రీ టెక్నీషియన్ లాంటి ఉద్యోగావకాశాలు ఉన్నాయి. వీరిని కార్పొరేట్ డెయిరీ సంస్థలు, పౌల్ట్రీ, హ్యాచరీల్లోకి కోర్సు పూర్తయిన వెంటనే ట్రెయినీ హోదాతో ఉద్యోగంలోకి తీసుకుంటున్నారు. అనుభవంతో తక్కువ వ్యవధిలోనే చెప్పుకోదగ్గ వేతనాలు వీరు పొందుతున్నారు. సొంతంగానూ రాణించడానికి అవకాశం ఉంది.

- ప్రొ. బి. రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

(c) eenadu

దేశాధినేత అయినా... నామమాత్రపు అధికారాలే!

కేంద్ర ప్రభుత్వం - రాష్ట్రపతి

భారత రాజ్యాంగంలోని Vవ భాగంలో ఆర్టికల్స్ 52 నుంచి 151 మధ్య కేంద్ర ప్రభుత్వం గురించి వివరించారు. మన దేశంలో శాసనవ్యవస్థ అయిన పార్లమెంట్ శాసనాలను రూపొందిస్తే, కార్యనిర్వాహక వ్యవస్థ వాటిని అమలు చేస్తుంది. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు నిర్వర్తించే విధులు రాజ్యాంగబద్ధంగా ఉండేలా న్యాయవ్యవస్థ అయిన సుప్రీంకోర్టు పర్యవేక్షిస్తుంది. అవసరమైతే నియంత్రిస్తుంది.

రచయిత
బంగారు సత్యనారాయణ
విషయ నిపుణులు

కేంద్ర కార్యనిర్వాహక వ్యవస్థ

కేంద్ర కార్యనిర్వాహక వ్యవస్థను భారత రాజ్యాంగంలోని Vవ భాగంలో ఆర్టికల్స్ 52 నుంచి 78 మధ్య వివరించారు. దీనిలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని నాయకత్వంలోని కేంద్ర మంత్రిమండలి, అటార్నీ జనరల్ ఉంటారు. దీనికి అధిపతి రాష్ట్రపతి.

రాష్ట్రపతి

✦ భారత రాజ్యాంగంలోని Vవ భాగంలో ఆర్టికల్స్ 52 నుంచి 62 మధ్య రాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యేందుకు కావలసిన అర్హతలు, షరతులు, ఎన్నిక విధానం, పదవీకాలం, తొలగింపు విధానం మొదలైనవాటిని వివరించారు.

✦ మన రాజ్యాంగ నిర్మాతలు బ్రిటన్ నుంచి స్ఫూర్తి పొంది, భారత్‌లో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని ప్రవేశపెట్టారు. దీని ప్రకారం రాష్ట్రపతి దేశాధినేత. ఆ స్థానంలో ఉన్నవారు నామమాత్రపు అధికారాలు కలిగి, భారత దేశానికి రాజ్యాంగ రీత్యా అధిపతిగా వ్యవహరిస్తారు. ప్రధాని ప్రభుత్వాధినేతగా ఉండి, వాస్తవ కార్యనిర్వహణాధికారాలు కలిగి ఉంటారు.

ఆర్టికల్ 52: భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటారు. వారే దేశానికి ప్రథమ పౌరుడు. దేశాధినేత, రాజ్యాంగ అధిపతి, సర్వసైన్యాధ్యక్షుడిగా వ్యవహరిస్తారు.

ఆర్టికల్ 53: భారతదేశ సమస్త కార్యనిర్వహణాధికారాలను రాష్ట్రపతి పేరుమీదుగా నిర్వహించాలి. ఈ పద్ధతిని అమెరికా నుంచి గ్రహించారు.

ఆర్టికల్ 54: రాష్ట్రపతి ఎన్నిక గురించి వివరిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రపతి ఎన్నికను పరోక్ష పద్ధతిలో నిర్వహిస్తుంది. రాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా ఎన్నుకుంటారు. ఇందులో పార్లమెంట్ ఉభయసభలు, రాష్ట్రాల విధాన సభలు, కేంద్రపాలిత ప్రాంతాలైన దిల్లీ, పాండిచ్చేరి విధాన సభలకు ఎన్నికైన సభ్యులు ఓటర్లుగా ఉంటారు.

ఆర్టికల్ 55: రాష్ట్రపతి ఎన్నిక విధానాన్ని గురించి తెలుపుతుంది. రాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు నైష్పత్తిక ప్రాతినిధ్య ఏక ఓటు బదిలీ విధానం ద్వారా, రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకుంటారు. ఈ విధానాన్ని ఐర్లాండ్ దేశ రాజ్యాంగం నుంచి గ్రహించారు. రాష్ట్రపతి పదవికి ఒకరికంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీచేస్తే ఓటర్లు ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేస్తారు. దీన్నే "ప్రిఫరెన్షియల్ ఓటింగ్" అంటారు. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఒకసారి లోక్‌సభ సెక్రటరీ జనరల్, మరోసారి రాజ్యసభ సెక్రటరీ జనరల్ వ్యవహరిస్తారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యేల ఓటు విలువను 1971 జనాభా లెక్కల ఆధారంగా లెక్కిస్తున్నారు.

● రాష్ట్రపతి ఎన్నికలో 50 శాతానికి మించి ఓట్లు (కోటా ఓట్లను) పొందిన అభ్యర్థి గెలిచినట్లు ప్రకటిస్తారు. ఏ అభ్యర్థీ కోటా ఓట్లను పొందని సందర్భంలో, పోటీలో ఉన్న చివరి అభ్యర్థి రెండో ప్రాధాన్యత ఓట్లను పోటీలో ఉన్న ఇతర అభ్యర్థులకు బదిలీ చేస్తారు. 1969లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో సి.డి.దేశ్‌ముఖ్ రెండో ప్రాధాన్యత ఓట్లను బదిలీ చేయడం ద్వారా వి.వి.గిరి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. రాష్ట్రపతి ఎన్నిక వివాదాలను సుప్రీంకోర్టు విచారిస్తుంది.

జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా

ఆర్ఆర్‌బీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

ఆర్టికల్ 56: రాష్ట్రపతి పదవీకాలం గురించి వివరిస్తుంది. సాధారణంగా రాష్ట్రపతి పదవీకాలం 5 సంవత్సరాలు. రాష్ట్రపతి తన రాజీనామాను ఉపరాష్ట్రపతికి సమర్పించాలి. ఆ సమయంలో ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉంటే రాజీనామాను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఇవ్వాలి.

■ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఒకే కాలంలో ఖాళీ ఏర్పడితే, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక రాష్ట్రపతిగా ఉంటారు. 1969లో అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించారు.

ఆర్టికల్ 57: రాష్ట్రపతి పదవికి తిరిగి ఎన్నిక కావడం గురించి తెలుపుతుంది. భారత రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి రాష్ట్రపతి పదవిని ఎన్నిసార్లయినా చేపట్టవచ్చు. కానీ భారతదేశ తొలి రాష్ట్రపతి డా. బాబూ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి పదవిని ఒక వ్యక్తి రెండుసార్లు మాత్రమే చేపట్టాలనే సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం దీన్నే మనం పాటిస్తున్నాం.

ఆర్టికల్ 58: రాష్ట్రపతి పదవికి పోటీచేసే అభ్యర్థుల అర్హతలు, షరతుల గురించి వివరిస్తుంది. అవి: ✸ భారతీయ పౌరుడై ఉండాలి.

✸ 35 ఏళ్లు నిండి ఉండాలి.

✸ కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల్లో ఆదాయాన్నిచ్చే ఉద్యోగంలో ఉండకూడదు.

✸ లోక్‌సభకు ఎన్నికయ్యేందుకు కావాల్సిన అర్హతలు ఉండాలి.

✸ దివాలాకోరై ఉండకూడదు.

షరతులు:

* రాష్ట్రపతిగా పోటీచేసే అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని ఎలక్టోరల్ కాలేజ్‌లోని 50 మంది సభ్యులు ప్రతిపాదించి, మరో 50 మంది సభ్యులు బలపరచాలి.

* అభ్యర్థి నామినేషన్ పత్రంతో పాటు రూ. 15,000 ధరావత్తుగా రిజర్వ్ బ్యాంక్‌లో చెల్లించాలి. పోలై, చెల్లుబాటు అయిన ఓట్లలో 1/6వ వంతు ఓట్లు లభిస్తే ధరావత్తు (డిపాజిట్) లభిస్తుంది.

ఆర్టికల్ 59: రాష్ట్రపతి జీతభత్యాలను పార్లమెంట్ నిర్ణయిస్తుంది. ఈ వేతనాన్ని కేంద్ర సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు. దీనికి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రపతి జీతం నెలకు రూ.5 లక్షలు. అధికారిక నివాసం దిల్లీలోని 'రాష్ట్రపతి భవన్'. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన 'మొగల్ గార్డెన్స్' ఇక్కడే ఉంది. రాష్ట్రపతికి హిమాచల్‌ప్రదేశ్‌లోని 'సిమ్లా'లో వేసవి విడిది, తెలంగాణలోని 'బొల్లారం'లో శీతాకాల విడిది ఉన్నాయి.

✤ రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 ప్రకారం రాష్ట్రపతి తన పదవీకాలంలో చేసిన చర్యలకు ఏ న్యాయస్థానానికీ బాధ్యులు కారు. పదవిలో ఉన్న రాష్ట్రపతిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయకూడదు. సివిల్ కేసు నమోదు చేయాలంటే 2 నెలల ముందు నోటీసు ఇవ్వాలి.

ఆర్టికల్ 60: రాష్ట్రపతిగా ఎన్నికైన వ్యక్తి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయాలి. ప్రధాన న్యాయమూర్తి అందుబాటులో లేకపోతే సీనియర్ న్యాయమూర్తి సమక్షంలో చేస్తారు. రాష్ట్రపతి తన ప్రమాణ స్వీకారాన్ని దేవుడి పేరుతో లేదా ఆత్మసాక్షిగా చేస్తారు. రాజ్యాంగ శాసనాన్ని పరిరక్షించి, సంపూర్ణ సామర్థ్యం మేరకు భారత ప్రజల సేవకు, వారి సంక్షేమానికి అంకితమవుతానని ప్రమాణం చేస్తారు. ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించే సందర్భంలోనూ ఇలాగే ప్రమాణ స్వీకారం చేయాలి.

ఆర్టికల్ 61: పార్లమెంట్ 'రాజ్యాంగ అతిక్రమణ' అనే కారణంతో మహాభియోగ తీర్మానం ద్వారా రాష్ట్రపతి పదవి నుంచి సంబంధిత వ్యక్తిని తొలగించవచ్చు. దీన్ని అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించారు. ఈ తీర్మానాన్ని పార్లమెంట్ ఉభయసభల్లో ఏ సభలోనైనా ప్రవేశపెట్టొచ్చు. తీర్మానాన్ని ఏ సభలో ప్రవేశపెడతారో అందులోని మొత్తం సభ్యుల్లో 1/4వ వంతు వ్యక్తులు సంతకాలు చేసి, 14 రోజుల ముందస్తు నోటీసును సంబంధిత సభాధిపతి, రాష్ట్రపతికి ఇవ్వాలి. ఈ తీర్మానాన్ని సభ 2/3వంతు మెజార్టీతో ఆమోదిస్తే రెండో సభకు పంపుతారు. అక్కడ కూడా 2/3వంతు మెజార్టీతో ఆమోదిస్తే రాష్ట్రపతి పదవిని కోల్పోతారు. ఈ తీర్మానం ఆమోదం విషయంలో పార్లమెంట్ ఉభయసభల మధ్య అభిప్రాయబేధాలు వస్తే తీర్మానం వీగిపోతుంది. ఇప్పటివరకు ఈ తీర్మానం ద్వారా ఏ ఒక్క రాష్ట్రపతి కూడా పదవి కోల్పోలేదు.

ఆర్టికల్ 62: రాష్ట్రపతి పదవికి ఖాళీ ఏర్పడితే 6 నెలల్లోగా నూతన రాష్ట్రపతి ఎన్నిక జరగాలి. పదవీకాలం ముగిసే 15 రోజుల ముందు నుంచి నూతన రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాలి.

నమూనా ప్రశ్నలు

1. రాష్ట్రపతికి సంబంధించి కింది వాటిలో సరైంది?
   1) దేశానికి ప్రథమ పౌరుడు
   2) రాజ్యాంగ అధినేత
   3) త్రివిధ దళాలకు సుప్రీం కమాండర్
   4) పైవన్నీ
2. దేశ పరిపాలనను రాష్ట్రపతి పేరు మీదుగా నిర్వహించే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి గ్రహించారు?
   1) బ్రిటన్ 2) అమెరికా
   3) ఐర్లాండ్ 4) ఆస్ట్రేలియా
3. రాష్ట్రపతిని ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజ్‌లో ఓటర్లు కానిది?
   1) లోక్‌సభకు ఎన్నికైన సభ్యులు
   2) రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు
   3) రాష్ట్రాల విధానపరిషత్‌లకు ఎన్నికైన సభ్యులు
   4) రాష్ట్రాల విధాన సభలకు ఎన్నికైన సభ్యులు
4. ఏ కేంద్రపాలిత ప్రాంత విధానసభకు ఎన్నికైన సభ్యులు రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొంటారు?
   1) చండీగఢ్ 2) దిల్లీ
   3) పాండిచ్చేరి 4) 2, 3
5. రాష్ట్రపతి ఎన్నికను పరోక్షపద్ధతిలో ఎవరు నిర్వహిస్తారు?
   1) పార్లమెంట్ 2) కేంద్ర ఎన్నికల సంఘం
   3) సుప్రీంకోర్టు 4) ఎలక్టోరల్ కాలేజ్
6. ఎలక్టోరల్ కాలేజ్ సభ్యుల ఓటు విలువను ఏ సంవత్సర జనాభా లెక్కల ఆధారంగా నిర్వహిస్తున్నారు?
   1) 1971 2) 1991
   3) 2001 4) 2011
7. "నైష్పత్తిక ప్రాతినిధ్య ఏక ఓటు బదిలీ విధానం ద్వారా రహస్య ఓటింగ్" అనే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి గ్రహించారు?
   1) జర్మనీ 2) అమెరికా
   3) ఐర్లాండ్ 4) కెనడా
8. 1969లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలో ఎవరి రెండో ప్రాధాన్యతా ఓట్ల బదిలీ ద్వారా వి.వి. గిరి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
   1) నీలం సంజీవరెడ్డి 2) సి.డి. దేశ్‌ముఖ్
   3) దామోదరం సంజీవయ్య
   4) గోపాల్ స్వరూప్ పాఠక్
9. రాష్ట్రపతి ఎన్నిక వివాదాలను పరిష్కరించేది?
   1) కేంద్ర న్యాయశాఖ మంత్రి 2) పార్లమెంట్
   3) కేంద్ర ఎన్నికల సంఘం 4) సుప్రీంకోర్టు
10. రాష్ట్రపతి రాజీనామా చేసే సమయంలో ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉంటే రాజీనామాను ఎవరికి సమర్పించాలి?
   1) కేంద్ర మంత్రి మండలి
   2) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
   3) పార్లమెంట్
   4) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)
11. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఏక కాలంలో ఖాళీ ఏర్పడితే తాత్కాలిక రాష్ట్రపతిగా ఎవరు వ్యవహరిస్తారు?
   1) కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్
   2) అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా
   3) సీనియర్ కేంద్ర కేబినెట్ మంత్రి
   4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
12. మన దేశానికి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
   1) జస్టిస్ రంగనాథ మిశ్రా
   2) జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా
   3) జస్టిస్ జగదీష్ శరణ్ వర్మ
   4) జస్టిస్ ఎ.ఎన్. రే
13. రాష్ట్రపతి పదవికి పోటీ చేయాలంటే ఉండాల్సిన అర్హతల్లో లేని దాన్ని గుర్తించండి.
   1) భారతీయ పౌరుడై ఉండాలి.
   2) 35 ఏళ్లు నిండాలి.
   3) దివాలాకోరై ఉండకూడదు.
   4) లోక్‌సభ సభ్యుడై ఉండాలి.
14. రాష్ట్రపతి పదవికి పోటీచేసే అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని 'ఎలక్టోరల్ కాలేజ్' లోని ఎంతమంది సభ్యులు ప్రతిపాదించి, ఎంత మంది సభ్యులు బలపరచాలి?
   1) 50 మంది సభ్యులు ప్రతిపాదించి, 40 మంది సభ్యులు బలపరచాలి
   2) 50 మంది సభ్యులు ప్రతిపాదించి, 50 మంది సభ్యులు బలపరచాలి
   3) 50 మంది సభ్యులు ప్రతిపాదించి, 30 మంది సభ్యులు బలపరచాలి
   4) 100 మంది సభ్యులు ప్రతిపాదించి, 50 మంది సభ్యులు బలపరచాలి.
15. కేంద్ర సంఘటిత నిధి నుంచి పొందే రాష్ట్రపతి జీతభత్యాలను ఎవరు నిర్ణయిస్తారు?
   1) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   2) ప్రభుత్వ ఖాతాల సంఘం
   3) సుప్రీంకోర్టు 4) పార్లమెంట్
16. రాష్ట్రపతి నివాసానికి సంబంధించి కింది వాటిలో సరైంది?
   1) రాష్ట్రపతి నివాసం దిల్లీలోని 'రాష్ట్రపతి భవన్'.
   2) రాష్ట్రపతి వేసవి విడిది హిమాచల్‌ప్రదేశ్‌లోని 'సిమ్లా'.
   3) రాష్ట్రపతి శీతాకాల విడిది తెలంగాణలోని 'బొల్లారం' (హైదరాబాద్).
   4) పైవన్నీ
17. రాష్ట్రపతిగా ఎన్నికైన వ్యక్తి ఎవరి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు?
   1) ఉపరాష్ట్రపతి
   2) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
   3) అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా
   4) ప్రధానమంత్రి

సమాధానాలు

1-4	4-4	7-3	10-2	13-4	16-4
2-2	5-2	8-2	11-4	14-2	17-2
3-3	6-1	9-4	12-2	15-4	

Highest percent increment is in..?

BAR DIAGRAMS

Directions (Q.1 - 5): Study the following graph carefully and answer the questions accordingly.

Following graph shows the requirement and production (in thousand tons) of rubber over the years.



1. In 2011, the production of rubber was what percent of the requirement (rounded off to two digits after decimal)?
   1) 58.48% 2) 69.23% 3) 144.44%
   4) 71.57% 5) None of these
2. What is the average requirement over the years?
   1) 6,300 tons 2) 57,000 tons 3) 5,300 tons
   4) 61,000 tons 5) None of these

Writer
Dr. G.S. Giridhar
Director, RACE Institute

3. In which of the following years was it likely that the quantity of rubber imported to bridge the gap between demand and supply was minimum?
   1) 2012 2) 2009 3) 2011
   4) 2013 5) 2010
4. What is the respective ratio between the production of rubber in 2012 and production in 2010?
   1) 10 : 13 2) 11 : 15 3) 12 : 13
   4) 13 : 10 5) None of these
5. The requirement of rubber in 2011 is approximately how much percent more than the requirement from the previous year?
   1) 15% 2) 21% 3) 14% 4) 18% 5) 16%

Directions (Q.6 - 10): Study the following bar diagram carefully to answer the questions that follow.

Following bar diagram gives the Profit (in Rupees crores) earned by a company over the years.



6. The expenditure of the company in the year 2009 was Rs.65 crores, what was the income of the company in that year?
   1) Rs.5 cr 2) Rs.85 cr 3) Rs.115 cr
   4) Rs.135 cr 5) None of these
7. What is the average profit earned by the company over the years approximately?
   1) Rs.65 cr 2) Rs.63 cr 3) Rs.61 cr
   4) Rs.71 cr 5) Rs.69 cr
8. The income of the company in the year 2011 was Rs.120 crores and the income of the company in the year 2008 was Rs.85 crores. What is the respective ratio of the expenditure of the company in the year 2011 to the expenditure of the company in the year 2008?
   1) 1 : 2 2) 5 : 9 3) 2 : 3
   4) 3 : 7 5) None of these
9. What is the percent profit of the year 2012, if the income of the company was Rs.95 crores?
   1) 57.8% 2) 137.5% 3) 80%
   4) 55% 5) None of these
10. In which of the following years was the percentage increase in the profit the highest from that of the previous year?
   1) 2011 2) 2008 3) 2009
   4) 2013 5) 2010

Directions (Q.11 - 15): Study the graph carefully to answer the questions that follow.

Following graph gives the Number of employees (in hundreds) in different income groups from three different organizations A, B and C.



11. Which income group has the minimum number of employees?
   1) 14001-17000 2) 20001 - 23000
   3) 5001 - 8000 4) 11001-14000
   5) 17001 - 20000
12. What is the respective ratio of number of employees from income groups 8001-11000, 14001-17000 and 20001-23000 together of organization B to those from the same income groups of organization A?
   1) 16 : 17 2) 13 : 14 3) 19 : 20
   4) 34 : 35 5) None of these
13. What is the total number of employees in organisation C in all the income groups together?



   1) 3500 2) 3750 3) 3350
   4) 3450 5) None of these
14. Number of employees in the income group of 14001-17000 from organization B is what percent of the employees from organization A in the income group of 11001-14000?
   1) 33% 2) 66.66% 3) 75%
   4) 125% 5) None of these
15. Number of employees in the income group of 20001-23000 of organisation B is approximately how much percent less than that of the income group 11001-14000 of the same organization?
   1) 25% 2) 35% 3) 40% 4) 30% 5) 20%

Directions (Q.16 - 20): Study the following graph and answer the questions that follow.

The following graph shows the ratio of Imports and Exports of two companies A and B over the years.



16. In how many of the given years were the imports more than the exports for company B?
   1) 1 2) 5 3) 3
   4) 4 5) None of these
17. What were the average exports of company A over the given years?

BANK EXAMS
DATA INTERPRETATION

   1) Rs.34 cr 2) Rs.14 cr 3) Rs.28 cr
   4) Can't be determined 5) None of these
18. If the total exports of company B in 2006 and 2008 was 42 crore, then what was the total imports of the same company for these two years together?
   1) 50.4 cr 2) 48.6 cr 3) 47.6 cr
   4) Can't be determined 5) None of these
19. In how many years did company A show exports more than imports?
   1) 2 2) 4 3) 1
   4) 5 5) None of these
20. What were the exports of company B for the year 2007 if the imports were Rs.42 cr for same year?
   1) Rs.32 cr 2) Rs.18 cr 3) Rs.42 cr
   4) Rs.35 cr 5) None of these

Key

1) 2	5) 4	9) 2	13) 2	17) 4
2) 5	6) 4	10) 3	14) 3	18) 1
3) 3	7) 2	11) 1	15) 4	19) 3
4) 5	8) 5	12) 4	16) 4	20) 5

Explanations

1. Required % $= \frac{45}{65} \times 100 = 69.23\%$

2. Average $= \frac{70 + 55 + 65 + 50 + 75}{5}$

   $= \frac{315000}{5} = 63000$ tons

3. In 2009 $70 - 35 = 35000$ tons
   In 2011 $65 - 45 = 20000$ tons
   In 2013 $75 - 50 = 25000$ tons
   Minimum in 2011

4. Required ratio $= 70 : 85 = 14 : 17$

5. $\frac{65 - 55}{55} \times 100 = \frac{10}{55} \times 100 = 18.18\%$

6. Income − Expenditure = profit
   ⇒ Income = Expenditure + profit
   ∴ Income in 2009 = 65 + 70 = 135 crores

7. Average profit $= \frac{65 + 55 + 70 + 60 + 75 + 55}{6}$

   $= \frac{380}{6} = 63.33$ cr

8. In 2011, Income = 120 Cr; Profit = 75 cr
   ∴ Expenditure = 120 − 75 = 45 cr
   In 2008, Income = 85 Cr; profit = 55 cr
   ∴ Expenditure = 85 − 55 = 30 cr
   required ratio = 45 : 30 = 3 : 2

9. Income = 95 cr, profit = 55 cr
   ∴ Expenditure = 95 − 55 = 40 cr

   Profit % $= \frac{\text{Profit}}{\text{Expenditure}} \times 100 = \frac{55}{40} \times 100$
   $= 137.5\%$

10. Increment percents in
   2009; $\frac{70 - 55}{55} \times 100 = 27.27\%$
   2011; $\frac{75 - 60}{60} \times 100 = 25\%$
   ∴ The highest percent increment is in 2009

12. Required ratio = 7 + 4.5 + 5.5 : 5.5 + 5 + 7
   ⇒ 17 : 17.5 = 34 : 35

13. Total number = 6 + 6.5 + 7.5 + 6.5 + 5 + 6
   = 37.5 × 100 = 3750

14. Required % $= \frac{4.5}{6} \times 100 = 75\%$

15. Required % $= \frac{8 - 5.5}{8} \times 100$
   $= \frac{2.5}{8} \times 100 = 31.25\%$

16. Given the ratio of imports and exports i.e., $\frac{\text{imports}}{\text{exports}}$
   imports more than exports means ratio should be more than 1
   ∴ in four years ratio is more than 1 for B

17. As imports and exports are separately not given, it can't be determined.

18. Ratio for 2006 & 2008 is 1. 2
   ∴ $\frac{\text{Imports}}{\text{Exports}} = 1.2$
   ⇒ Imports = 42 × 1.2 = 50.4 crores

19. If exports more than imports, ratio will be less than 1
   ∴ in one year (2006) ratio is less than 1 for A

20. $\frac{\text{Imports}}{\text{Exports}} = 1.4 \Rightarrow \text{Exports} = \frac{42}{1.4} = 30$ Cr

(c) eenadu

ఏపీ ట్రిపుల్ ఐటీలు.. మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మానస పుత్రికలు! పల్లె ప్రతిభకు పట్టం కట్టాలని.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు.. పదో తరగతి అర్హతతోనే నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే.. మహా సంకల్పంతో ఏర్పాటు చేసిన ఇన్‌స్టిట్యూట్‌లు.. ఏపీ ట్రిపుల్ ఐటీలు! ఈ ఇన్‌స్టిట్యూట్‌ల పర్యవేక్షణకు.. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్‌జీయూకేటీ)పేరిట ప్రత్యేక యూనివర్సిటీని సైతం స్థాపించారు. వాస్తవానికి ప్రతిఏటా పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా.. మెరిట్ ప్రాతిపదికన..ఏపీ ట్రిపుల్ ఐటీల్లో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్‌లో ప్రవేశం కల్పిస్తున్నారు. కాని ఈ ఏడాది ఆర్‌జీయూకేటీ.. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఆర్‌జీయూకేటీ-సెట్) నిర్వహించి.. అందులో ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో..ఆర్‌జీయూకేటీ-సెట్.. దాని ద్వారా ప్రవేశం లభించే ఏపీ ట్రిపుల్ ఐటీల ప్రత్యేకత.. వినూత్న విద్యా విధానం.. ప్రవేశ ప్రక్రియ.. పరీక్ష ప్యాట్రన్ తదితర వివరాలు..

ఏపీ ట్రిపుల్ ఐటీలు

ఆర్‌జీయూకేటీ

పల్లె ప్రతిభకు పట్టం!!

- పదో తరగతితోనే బీటెక్ దిశగా అడుగులు
- టెస్ట్‌లో ప్రతిభతో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశం
- నవంబర్ 28న ఎంట్రన్స్ టెస్ట్

పదో తరగతి పూర్తికాగానే చాలామంది ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సులే లక్ష్యంగా ఇంటర్మీడియెట్‌లో చేరుతుంటారు. ఇంటర్ స్థాయి నుంచే కార్పొరేట్ కాలేజీల్లో లక్షల్లో ఫీజులు చెల్లించే ఆర్థిక స్థోమత ఉన్న వారికే నాణ్యమైన చదువులు అందే పరిస్థితి. దాంతో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ప్రొఫెషనల్ కోర్సులు కలగానే మిగిలిపోయేవి. ఇలాంటి పరిస్థితిని గమనించిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి.. పల్లె ప్రతిభకు పట్టం కట్టాలని.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభా వంతులైన పేద విద్యార్థులకు పదో తరగతి నుంచే ప్రొఫెషనల్ నైపుణ్యాలు అందించాలనే సదాశయంతో ఏపీ ట్రిపుల్ ఐటీలకు రూపకల్పన చేశారు.

పదో తరగతితోనే బీటెక్ వైపు

ఏపీ ట్రిపుల్ ఐటీల ప్రధాన ప్రత్యేకత పదో తరగతి ఉత్తీర్ణతతోనే బీటెక్ దిశగా అడుగులు వేసేందుకు అవకాశం కల్పించడం. ఆ క్రమంలో ఏపీ ట్రిపుల్ ఐటీలు.. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్‌ను అందిస్తున్నాయి. ఆర్‌జీయూకేటీ పేరుతో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు ప్రాంతాల్లో ఏపీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లు ఉన్నాయి. ఒక్కో క్యాంపస్‌లో వేయి సీట్లు చొప్పున మొత్తం అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య నాలుగు వేలు.

ఏపీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లు ఇవే

ఏపీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌ల విషయానికొస్తే.. ఆర్.కె.వ్యాలీ(ఇడుపులపాయ), నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళంలలో ఈ క్యాంపస్‌లు ఉన్నాయి. వాస్తవానికి ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీ ట్రిపుల్ ఐటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజనకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో ఆర్.కె.వ్యాలీ (ఇడుపులపాయ),నూజివీడు,బాసర(తెలంగాణ) లలో క్యాంపస్‌లు నెలకొల్పారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో రెండే క్యాంపస్‌లు ఉండటం.. మరోవైపు వీటికి పోటీ పడే విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో.. ఒంగోలు, శ్రీకాకుళంలలోనూ క్యాంపస్‌లు నెలకొల్పారు.

వినూత్నంగా పీయూసీ + బీటెక్

ఏపీ ట్రిపుల్ ఐటీల్లో వినూత్న విద్యా విధానం అమలవుతోంది. ఆరేళ్ల వ్యవధిగల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్‌లో తొలి రెండేళ్లను పీయూసీ (ఇంటర్మీడియెట్ తత్సమాన) కోర్సుగా పరిగణిస్తారు. ఆ తర్వాత నాలుగేళ్లపాటు బీటెక్ బోధన కొనసాగుతుంది. మొదటి రెండేళ్ల పీయూసీలో ఎంపీసీ గ్రూప్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లిష్, తెలుగు, ఐటీ కోర్సులను అందిస్తున్నారు. బయాలజీ సబ్జెక్ట్ ఆప్షనల్‌గా ఉంటుంది. ఆసక్తితో దీన్ని ఎంపిక చేసుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్‌లకు హాజరయ్యే అర్హత కూడా లభిస్తుంది.

మూడో ఏడాది నుంచి.. బీటెక్

మొదటి రెండేళ్ల పీయూసీ పూర్తి చేసుకున్న తర్వాత విద్యార్థులకు మూడో ఏడాది నుంచి బీటెక్ ప్రోగ్రామ్ ప్రారంభమవుతుంది. బీటెక్‌లో ఏడు బ్రాంచ్‌లు అందిస్తున్నారు. ఆ బ్రాంచ్‌ల వివరాలు.. ✧ కెమికల్ ఇంజనీరింగ్; ✧ సివిల్ ఇంజనీరింగ్; ✧ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్; ✧ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్; ✧ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్; ✧ మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్; ✧ మెకానికల్ ఇంజనీరింగ్. తొలి రెండేళ్ల పీయూసీ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులు.. తమ ఆసక్తి,అభిరుచి మేరకు నిర్దిష్ట బ్రాంచ్‌ను ఎంచుకొని బీటెక్ ప్రోగ్రామ్‌లో అడుగు పెట్టొచ్చు.

పీయూసీ సర్టిఫికెట్‌తో ఎగ్జిట్ సదుపాయం

తొలి రెండేళ్ల పీయూసీ పూర్తి చేసుకున్న విద్యార్థులు.. జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే అవకాశం కూడా అందుబాటులో ఉంది. ఒకవేళ జేఈఈ, నీట్ వంటి ఎంట్రన్స్‌లలో ర్యాంకుతో సీటు సొంతం చేసుకొని.. ఎన్ఐటీలు, ఐఐటీలు, మెడిసిన్ కోర్సుల్లో చేరాలనుకుంటే.. అలాంటి విద్యార్థులకు పీయూసీ సర్టిఫికెట్ అందించి.. వాటిలో చేరే అవకాశం కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఇలాంటి జాతీయ స్థాయి పరీక్షల ఔత్సాహికులకు ప్రోత్సాహం కూడా లభిస్తోంది. ఆయా ఎంట్రన్స్‌లకు సంబంధించి క్యాంపస్‌లో కోచింగ్ సదుపాయం సైతం అందుబాటులో ఉంది. ఇప్పటికే ఎంతోమంది విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లలో సీట్లు సొంతం చేసుకున్నారు.

ఆర్‌జీయూకేటీ సెట్-2020 ముఖ్య సమాచారం

- **అర్హత:** 2020లో పదోతరగతి మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులై ఉండాలి. విద్యార్థులు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెంది ఉండాలి.
- **వయసు:** డిసెంబర్ 31,2020 నాటికి 15 ఏళ్లు నిండాలి. అదే విధంగా 18 ఏళ్లకు మించకూడదు.
- **ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు చివరి తేదీ:** నవంబర్ 10, 2020
- **రూ.వేయి అపరాధ రుసుముతో ఆన్‌లైన్ దరఖాస్తులకు గడువు తేదీ:** నవంబర్ 15 వరకు
- **హాల్ టికెట్ డౌన్‌లోడ్ సదుపాయం:** నవంబర్ 22 నుంచి ప్రారంభం
- **ఎంట్రన్స్ టెస్ట్ తేదీ:** నవంబర్ 28 (ఉదయం 11 గంటల నుంచి 1 గంట వరకు)
- **ఫలితాల వెల్లడి:** 05.12.2020
- **పరీక్ష కేంద్రాలు:** ఏపీలో ప్రతి మండల కేంద్రంలో పరీక్ష కేంద్రం ఉంటుంది. తెలంగాణలో పది ప్రాంతాల్లో జరుగుతుంది.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.rgukt.in

స్కాలర్‌షిప్ సదుపాయం

ఏపీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. కుటుంబ వార్షికాదాయం ఆధారంగా ఈ మొత్తాన్ని నిర్ణయిస్తారు. కుటుంబ వార్షికాదాయం రూ.లక్షలోపు ఉన్న రిజర్వ్‌డ్ కేటగిరీల విద్యార్థులు; రూ.రెండు లక్షలలోపు ఉన్న ఇతర వెనుకబడిన వర్గాల విద్యార్థులు స్కాలర్‌షిప్ పొందే అవకాశం ఉంది.

ప్రవేశ పరీక్షకు సిద్ధమా!

ఆర్‌జీయూకేటీ సెట్-2020కు ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ కూడా ప్రారంభమైంది. పదోతరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరూ దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. నవంబర్ 28న పేపర్ ఆధారిత ఓఎంఆర్ ఆన్సర్ షీట్ విధానంలో ప్రవేశ పరీక్ష జరుగనుంది.

సెట్‌లో ప్రతిభ ఆధారంగా

ఆర్‌జీయూకేటీ-సెట్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా.. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ప్రత్యేక ప్రక్రియ చేపట్టనున్నారు. సెట్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించి.. ప్రవేశాలు కల్పించనున్నారు. దీనికోసం ఎంట్రన్స్ ఫలితాలు వెలువడ్డాక.. ప్రత్యేకంగా మరో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. విద్యార్థులు ఆ నోటిఫికేషన్‌కు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

సెట్ స్వరూపం

ఆర్‌జీయూకేటీ-సెట్ వంద మార్కులకు ఆబ్జెక్టివ్ తరహాలో జరుగుతుంది. పరీక్ష సమయం రెండు గంటలు. ఈ పరీక్షలో మ్యాథమెటిక్స్ నుంచి 50 ప్రశ్నలు, ఫిజికల్ సైన్సెస్ నుంచి 25 ప్రశ్నలు, బయలాజికల్ సైన్సెస్ నుంచి 25 ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం వంద మార్కులకు పరీక్ష ఉంటుంది. నెగెటివ్ మార్కింగ్ లేకపోవడం విద్యార్థులకు కలిసొచ్చే అంశంగా పేర్కొనొచ్చు. అలాగే కనీస అర్హత మార్కుల విధానం కూడా లేదు.

పదో తరగతి స్థాయి ప్రశ్నలు

ఏటా పదో తరగతిలో ప్రతిభ ఆధారంగా నేరుగా కౌన్సెలింగ్ నిర్వహించి ప్రవేశాలు ఖరారు చేసే ఆర్‌జీయూకేటీ.. ఈసారి తొలిసారిగా ఎంట్రన్స్ నిర్వహిస్తోంది. ఇందులో అడిగే ప్రశ్నలు పదో తరగతి స్థాయిలో ఉంటాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. కాబట్టి అభ్యర్థులు..సెట్ సిలబస్‌ను పరిశీలించి.. దానికి అనుగుణంగా పదో తరగతి స్థాయిలో తాము చదివిన అంశాలను మరోసారి పునశ్చరణ చేసుకొని, ప్రాక్టీస్ చేస్తే పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం సులభమే.

దరఖాస్తు ఆన్‌లైన్‌లోనే

ఆర్‌జీయూకేటీ-సెట్-2020 దరఖాస్తు ప్రక్రియ ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలి. ఇందుకోసం అభ్యర్థులు ఆర్‌జీయూకేటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండే ఆన్‌లైన్ అప్లికేషన్‌ను పూర్తి చేయాలి. ఈ ఆన్‌లైన్ అప్లికేషన్‌కు ఉపక్రమించేముందే అన్ని వివరాలు దగ్గర ఉంచుకోవాలి. అవి...✧ పదో తరగతి హాల్‌టికెట్ నెంబర్; ✧ పుట్టిన తేదీ సర్టిఫికెట్; ✧ కుల ధ్రువీకరణ పత్రం; ✧ ఆధార్ నెంబర్; ✧ ఎస్‌సీసీ, పీహెచ్, సీఏపీ కేటగిరీ విద్యార్థులు అందుకు సంబంధించిన ధ్రువ పత్రాలు; ✧ ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్; ✧ ఈడబ్ల్యూసీ సర్టిఫికెట్; ✧ తెల్ల రేషన్ కార్డ్/రైస్ కార్డ్; ✧ నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్స్; ✧ లోకల్ కేటగిరీ కోరుకుంటున్న అభ్యర్థులు అందుకు సంబంధించి అధికారులు జారీ చేసిన రెసిడెన్స్ సర్టిఫికెట్.

వ్యవసాయ, అనుబంధ డిప్లొమా కోర్సులకు ఆర్‌జీయూకేటీ సెట్

ఆర్‌జీయూకేటీ-సెట్-2020 ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్‌జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, డాక్టర్.వై.ఎస్.ఆర్. హార్టికల్చర్ యూనివర్సిటీల్లో అందుబాటులో ఉన్న డిప్లొమా కోర్సులకు కూడా ప్రవేశం కల్పించనున్నారు. ఆర్‌జీయూకేటీ ఎంట్రన్స్ టెస్ట్ ర్యాంకు ఆధారంగా ప్రవేశం లభించే వ్యవసాయ, అనుబంధ విభాగాల డిప్లొమా కోర్సుల వివరాలు... ✧ డిప్లొమా ఇన్ అగ్రికల్చర్; ✧ డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ; ✧ డిప్లొమా ఇన్ ఆర్గానిక్ ఫార్మింగ్; ✧ డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్; ✧ ఏహెచ్ పాలిటెక్నిక్; ✧ ఫిషరీ పాలిటెక్నిక్; ✧ డైరీ పాలిటెక్నిక్; ✧ డిప్లొమా ఇన్ హార్టికల్చర్.

✧ ఆర్‌జీయూకేటీ ఎంట్రన్స్‌లో ప్రతిభ ఆధారంగా మలి దశలో ప్రత్యేక కౌన్సెలింగ్ ద్వారా ఈ కోర్సుల సీట్ల భర్తీ చేపట్టనున్నారు. ఈ కోర్సుల ఔత్సాహికులకు కూడా ఆర్ జీయూకేటీ-సెట్ అర్హత నిబంధనలు, దరఖాస్తు విధానం పైన పేర్కొన్న విధంగానే ఉంటుంది. అయితే వయో పరిమితి పరంగా డిసెంబర్ 31 నాటికి 22 ఏళ్లు మించకూడదు.

పదో తరగతి గ్రేడ్‌లు ఇవ్వనందునే ఎంట్రన్స్

ప్రతి ఏటా పదో తరగతి మార్కులు, గ్రేడ్ పాయింట్ల ఆధారంగా నేరుగా దరఖాస్తులు స్వీకరించి మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నాం. కానీ.. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల క్రమంలో గ్రేడ్‌లు ఇవ్వలేదు. దీంతో ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించాలని నిర్ణయించాం. ఇందులో ప్రతిభ ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించి.. ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్‌లో ప్రవేశం కల్పిస్తాం. ఇతర నియమ, నిబంధనలన్నీ గతంలో మాదిరిగానే ఉంటాయి.

– ప్రొఫెసర్. కె.హేమచంద్రారెడ్డి,వైస్ ఛాన్సలర్, ఆర్‌జీయూకేటీ-ఏపీ

స్కాలర్‌షిప్స్2020-21

మహిళా శక్తికి ప్రోత్సాహం

వైమానిక రంగంలో మహిళా శక్తిని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీఓ) స్కాలర్‌షిప్ స్కీమ్‌కు నోటిఫికేషన్ వెలువడింది. ఏరోనాటిక్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు సహకారంతో డీఆర్‌డీఓ ఈ స్కాలర్‌షిప్స్‌ను అందిస్తోంది. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే అమ్మాయిలు ఈ స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆసక్తి కలిగిన విద్యార్థినిలు నవంబర్15లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

- **మొత్తం స్కాలర్‌షిప్‌ల సంఖ్య:** 30
- **అండర్ గ్రాడ్యుయేట్ లెవల్(బీఈ/బీటెక్)**–20
- **పోస్ట్ గ్రాడ్యుయేషన్ లెవల్(ఎంఈ/ఎంటెక్)**– 10

విభాగాలు

- ఏరోస్పేస్ ఇంజనీరింగ్, ఏరోనాటికల్ ఇంజనీరింగ్, స్పేస్ ఇంజనీరింగ్ అండ్ రాకెట్రీ, ఏవియానిక్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్.

అర్హతలు

- అండర్ గ్రాడ్యుయేట్ లెవల్ స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తు చేయాలనుకునే వారు బీఈ/బీటెక్/బీఎస్సీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశంతోపాట జేఈఈ మెయిన్‌లో స్కోర్‌ను సాధించి ఉండాలి.
- పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవల్ స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తు చేయాలనుకునే వారు గేట్ అర్హత స్కోర్‌తోపాటు ఎంఈ/ఎంటెక్/ఎమ్మెస్సీ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరి ఉండాలి. అంతేకాకుండా డిగ్రీలో 60శాతం మార్కులు సాధించాలి.
- డ్యూయల్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం పొందిన వారు, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డిగ్రీ అభ్యర్థులు కూడా ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంపిక ప్రక్రియ

- అండర్ గ్రాడ్యుయేట్ లెవల్‌కు జేఈఈ మెయిన్ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకొని ఎంపిక చేస్తారు. అలాగే పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవల్‌కు సంబంధించి గేట్ మెరిట్ స్కోర్ ఆధారంగా అభ్యర్థులను స్కాలర్‌షిప్స్‌కు ఎంపిక చేస్తారు.

స్కాలర్‌షిప్ మొత్తం

- గ్రాడ్యుయేట్ లెవల్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన మహిళలకు ఏడాదికి రూ.1,20,000 చొప్పున నాలుగేళ్ల పాటు ఉపకార వేతనం అందుతుంది.
- పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవల్ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు ఎంపికైన వారికి రెండేళ్ల పాటు నెలకు రూ.15,500 అందిస్తారు. .
- డ్యుయెల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డిగ్రీ చేసే వారికి మాత్రం మొదటి నాలుగేళ్లు మాత్రమే గ్రాడ్యుయేట్ లెవల్ స్కాలర్‌షిప్‌ను అందిస్తారు.
- విద్యార్థినులు 2020–21 సంబంధిత కోర్సుల్లో గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశం పొంది ఉండాలి.
- స్కాలర్‌షిప్స్‌కు ఎంపికైన విద్యార్థినులు సంబంధిత అన్ని కోర్సులకు సంబంధించిన పరీక్షల్లో గ్రేడ్ పాయింట్ 7 లేదా ప్రతీ ఏడాది 70శాతం మార్కులతో ఉత్తీర్ణులవ్వాలి. అకడమిక్ కోర్సును విజయవంతంగా పూర్తిచేయని విద్యార్థినులకు తర్వాతి ఏడాది స్కాలర్‌షిప్స్‌ను నిలిపివేస్తారు
- స్కాలర్‌షిప్స్‌కు ఎంపికైన వారు డీఆర్‌డీఓ, ప్రభుత్వ లేబొరేటరీస్, ఏఆర్ అండ్ డీబీ నిధులతో నడుస్తున్న సంస్థల్లో తమ ఫైనల్ ఇయర్ ప్రాజెక్ట్ వర్క్‌ను చేయాల్సి ఉంటుంది.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ :** నవంబర్ 15, 2020
- **వెబ్‌సైట్:** www.rac.gov.in

కేంద్రంలో స్టెనోగ్రాఫర్

స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సీ, డీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల ● ఇంటర్ అర్హతతో దరఖాస్తు చేసుకోవచ్చు

ఇంటర్‌తో కేంద్ర ప్రభుత్వ కొలువులను అందించే పరీక్ష..స్టెనోగ్రాఫర్ ఎగ్జామినేషన్. తాజాగా కేంద్ర మంత్రిత్వశాఖలు, విభాగాల్లోని స్టెనోగ్రాఫర్ ఖాళీలను భర్తీ చేసేందుకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరీక్షలో విజయం సాధించిన అభ్యర్థులకు స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సీ, డీ ఉద్యోగాలు సొంతమవుతాయి. ఈ నేపథ్యంలో.. అభ్యర్థులకు ఉపయోగపడేలా స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సీ,డీ పరీక్షకు అర్హతలు, ఎంపిక విధానం గురించి తెలుసుకుందాం..

అర్హత

ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. గ్రేడ్ సీ కొలువులకు 18–30 ఏళ్లు, గ్రేడ్ డి పోస్టులకు 18–27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పదేళ్ల వయోసడలింపు ఉంటుంది.

జీతభత్యాలు

- స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సీ–పే స్కేలు రూ.9,300–రూ.34,000
- గ్రేడ్ డీ–పే స్కేలు రూ.5,200–రూ.20,200.

ఎంపిక ప్రక్రియ

- రాత పరీక్ష, షార్ట్ హ్యాండ్ స్కిల్ టెస్టులు ఉంటాయి.
- అభ్యర్థులు రెండిట్లోనూ అర్హత సాధించాలి.
- రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారు షార్ట్ హ్యాండ్ టెస్టుకు హాజరవ్వాల్సి ఉంటుంది.
- షార్ట్ హ్యాండ్ టెస్టును కేవలం అర్హత పరీక్షగానే నిర్వహిస్తారు.

ఎస్ఎస్‌సీ ఎగ్జామ్

200 మార్కులకు పరీక్ష

కంప్యూటర్ ఆధారిత పరీక్ష 200 ప్రశ్నలు–200 మార్కులకు జరుగుతుంది. ఇందులో మూడు విభాగాలు.. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ 50 ప్రశ్నలు–50 మార్కులు; జనరల్ అవేర్‌నెస్ 50 ప్రశ్నలు–50 మార్కులు; ఇంగ్లిష్ లాంగ్వేజ్ 100 ప్రశ్నలు–100 మార్కులకు ఉంటాయి. పరీక్ష సమయం రెండు గంటలు. పరీక్షలో రుణాత్మక మార్కుల విధానం ఉంది. ప్రతి తప్పు సమాధానానికి పావు వంతు మార్కు కోత విధిస్తారు.

స్కిల్ టెస్టు

కంప్యూటర్ ఆధారిత పరీక్షలో అర్హత సాధించిన వారికి స్టెనోగ్రఫీలో స్కిల్ టెస్ట్ ఉంటుంది. ఎంచుకున్న భాషను అనుసరించి ఇంగ్లిష్, హిందీ భాష(అభ్యర్థి ఎంచుకున్న భాష)ల్లో పది నిమిషాలు డిక్టేషన్ ఇస్తారు. గ్రేడ్ సీ అభ్యర్థులు నిమిషానికి 100 పదాలు,గ్రేడ్ డీ అభ్యర్థులు నిమిషానికి 80 పదాలు రాయగలగాలి. డిక్టేషన్‌ను టైప్ చేయడానికి గ్రేడ్ డీ ఇంగ్లిష్ అభ్యర్థులకు 50 నిమిషాలు, హిందీ అభ్యర్థులకు 65 నిమిషాలు; అలాగే గ్రేడ్ సీ ఇంగ్లిష్ అభ్యర్థులకు 40 నిమిషాలు, హిందీ అభ్యర్థులకు 55 నిమిషాల సమయం ఇస్తారు. ఈ స్కిల్ టెస్ట్ అనేది కేవలం అర్హత పరీక్ష మాత్రమే. కంప్యూటర్ ఆధారిత పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

సిలబస్

- **జనరల్ అవేర్‌నెస్:** –స్పోర్ట్స్, ఎకానమీ, కరెంట్ అఫైర్స్,అవార్డులు, గుర్తింపులు.
- **ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ :** –గ్రామర్, వొకాబ్యులరీ, సినానిమ్స్, ఆంటోనిమ్స్, సెంటెన్స్ స్ట్రక్చర్.
- **జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్:** –అర్థమెటిక్ కంప్యుటేషన్, – నంబర్ సిరీస్, – విజువల్ మెమొరీ, – బ్లడ్ రిలేషన్.

ప్రిపరేషన్

- జనరల్ అవేర్‌నెస్ విభాగంలో స్టాటిక్ జీకే, అవార్డులు, స్మారకాలు, చరిత్రలను చదవాలి. దీనికోసం జీకే క్యాప్సుల్స్‌ను రిఫర్ చేయడం లాభిస్తుంది.
- ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ కోసం ప్రత్యేక స్టడీ నోట్స్‌ను రూపొందించుకోవాలి. వొకాబ్యులరీ, కాంప్రహెన్షన్‌లకు ప్రత్యేక నోట్స్‌ను రాసుకోవడం మేలు చేస్తుంది. రీజనింగ్‌కు ఏదైనా ప్రమాణిక పుస్తకాన్ని అనుసరించొచ్చు.

ముఖ్యసమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది :** నవంబరు 4
- **ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించేందుకు చివరి తేది :** నవంబరు 6
- **చలాన్ ద్వారా ఫీజు చెల్లించేందుకు చివరి తేది :** నవంబరు 10
- **స్టెనోగ్రాఫర్ ఎగ్జామినేషన్ నిర్వహణ:** మార్చి 29–31, 2021
- **దరఖాస్తు ఫీజు:** రూ.100, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ, మహిళా అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు.
- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ.
- **వెబ్‌సైట్:** https://ssc.nic.in/

కెరీర్ కౌన్సెలింగ్

☛ ఇంటర్ తర్వాత ఫిజియోథెరపీ కోర్సుల్లో చేరాలనుకుంటున్నాను. అందుబాటులో ఉన్న డిప్లొమా, బ్యాచిలర్, పీజీ స్థాయి కోర్సులు, కెరీర్ స్కోప్ గురించి చెప్పండి? నవత.

● మెడికల్ రంగంలో.. ఫిజియోథెరపీ సుస్థిర కెరీర్‌ను అందిస్తోంది. ఇంటర్ తర్వాత మెడికల్ అనుబంధ రంగాల్లో ప్రవేశించాలనుకొనే వారికి ఫిజియోథెరపీ చక్కని ఎంపికవుతుంది. ఫిజియోథెరపిస్టులు ఎక్సర్సైజ్, మసాజ్, స్ట్రెచింగ్, మెడికేషన్ వంటి పద్ధతుల ద్వారా గాయపడిన, వైకల్యానికి గురైన పేషెంట్ల ఫిజికల్ మూమెంట్‌ను మెరుగుపరుస్తారు. ఫిజియోథెరపిస్టులు పేషెంట్లతో భౌతికంగా చాలా దగ్గరగా మెలగాల్సి ఉంటుంది. ఎక్సర్సైజ్‌లను పేషెంట్లకు చేసి చూపాల్సి ఉంటుంది. కాబట్టి సిగ్గు, బిడియం లేని అభ్యర్థులు ఫిజియోథెరపిని ఎంచుకోవడం లాభిస్తుంది.

కోర్సులు

- సర్టిఫికెట్ కోర్సు ఇన్ ఫిజియోథెరపీ– వ్యవధి రెండేళ్లు.
- డిప్లొమా ఇన్ ఫిజియోథెరపీ–వ్యవధి రెండు నుంచి మూడేళ్లు.
- బ్యాచిలర్ ఆఫ్ ఫిజియో/ఫిజికల్ థెరపీ– కోర్సు వ్యవధి నాలుగేళ్లు.
- బీఎస్సీ ఇన్ ఫిజియోథెరపీ–వ్యవధి మూడేళ్లు
- బ్యాచిలర్ ఆఫ్ ఆక్యుపేషనల్ థెరపీ–వ్యవధి మూడు నుంచి ఐదేళ్లు.
- మాస్టర్ ఇన్ ఫిజియోథెరపీ(ఎంపీటీ)– వ్యవధి రెండేళ్లు.
- ఎంఎస్సీ ఇన్ ఫిజియోథెరపీ–వ్యవధి రెండేళ్లు.
- మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ(న్యూరాలజీ)
- ఎండీ ఇన్ ఫిజియోథెరపీ–వ్యవధి మూడేళ్లు.
- మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ ఇన్ స్పోర్ట్స్ ఫిజియోథెరపీ– వ్యవధి రెండేళ్లు.
- పీజీ డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ ఫిజియోథెరపీ–వ్యవధి సంవత్సరం.

ఉపాధి వేదికలు

ఆర్థోపెడిక్ డిపార్ట్‌మెంట్స్, రిహాబిలిటేషన్ సెంటర్లు, హెల్త్ ఇన్‌స్టిట్యూట్లు, జిమ్స్–ఫిట్నెస్ సెంటర్లు, స్పోర్ట్స్ క్లబ్స్, స్పోర్ట్స్ ట్రెనింగ్ ఫెసిలిటీస్, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు, డిఫెన్స్ మెడికల్ ఆర్గనైజేషన్స్.

- జాబ్ ప్రొఫైల్స్: ఫిజియోథెరపిస్టు, కన్సల్టెంట్, స్పోర్ట్స్ ఫిజియో–రిహాబిలిటేటర్, అసిస్టెంట్ ఫిజియోథెరపిస్టు, రిహాబిలిటేషన్ స్పెషలిస్టు.



బిజినెస్

హైదరాబాద్ ● శుక్రవారం 30 అక్టోబరు 2020

పసిడి డిమాండ్ 30% డౌన్

జూలై-సెప్టెంబరు కాలానికి డబ్ల్యూజీసీ నివేదిక విడుదల

ముంబై: కరోనా సంక్షోభం, అధిక ధరల కారణంగా గిరాకీ లేక బంగారం వెలవెలబోతోంది. ఈ ఏడాది మూడో త్రైమాసికానికి (జూలై-సెప్టెంబరు) భారత్‌లో పసిడి గిరాకీ 86.6 టన్నులుగా నమోదైందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) తెలిపింది. గత ఏడాదిలో ఇదే కాలానికి నమోదైన 123.9 టన్నుల డిమాండ్‌తో పోలిస్తే 30 శాతం తగ్గిందని తాజా నివేదికలో వెల్లడించింది. విలువ ప్రకారం.. గడిచిన మూడు నెలల్లో గోల్డ్ డిమాండ్ 4 శాతం తగ్గి రూ.39,510 కోట్లకు పరిమితమైంది. 2019లో ఇదే సమయానికి రూ.41,300 కోట్లుగా ఉంది. "కరోనా సంబంధిత అంతరాయాలు, అధిక ధరలతోపాటు వినియోగదారుల సెంటిమెంట్ బలహీనంగా ఉండటం పసిడి గిరాకీ తగ్గుదలకు ప్రధాన కారణం. లాక్‌డౌన్ ఆంక్షల సడలింపులు, ఆగస్టులో ధరలు గణనీయంగా తగ్గడం బంగారం కొనుగోళ్లకు కొంతమేర తోడ్పడ్డాయి. దాంతో మూడో త్రైమాసికానికి గిరాకీ రెండో క్వార్టర్‌తో పోలిస్తే మెరుగైంద"ని డబ్ల్యూజీసీ ఇండియా ఎండీ సోమసుందరం పీఆర్ అన్నారు.

ప్రపంచ డిమాండ్‌లో 19% తగ్గుదల

గడిచిన మూడు నెలలకు ప్రపంచవ్యాప్తంగా పసిడి గిరాకీ 19 శాతం తగ్గి 892.3 టన్నులకు పరిమితమైందని డబ్ల్యూజీసీ వెల్లడించింది. 2009లో సెప్టెంబరు త్రైమాసికం తర్వాత మళ్లీ ఇదే కనిష్ఠ స్థాయి డిమాండ్ అని తెలిపింది.

ముఖ్యాంశాలు

- ఈ ఏడాది రెండో త్రైమాసికం (ఏప్రిల్-జూన్)తో పోలిస్తే మాత్రం డిమాండ్ పుంజుకుంది. రెండో క్వార్టర్‌లో పసిడి గిరాకీ వార్షిక ప్రాతిపదికన 70 శాతం క్షీణించి 64 టన్నులకు పరిమితమైంది.
- ఈ సెప్టెంబరుతో ముగిసిన మూడు నెల్లో బంగారు ఆభరణాల డిమాండ్ వార్షిక ప్రాతిపదికన 48 శాతం తగ్గి 52.8 టన్నులకు జారుకుంది. విలువపరంగా 29 శాతం క్షీణించి రూ.24,100 కోట్లకు పడిపోయింది.
- వర్షాల సీజన్, పితృ పక్షం, అధిక మాసం వంటి కారణాల వల్ల మూడో త్రైమాసికంలో ఆభరణాల కొనుగోళ్లు తక్కువగా నమోదవడం సాధారణమే. కరోనా కారణంగా పండగలు, పెళ్లిళ్ల సీజన్‌లోనూ కొనుగోళ్లు జరగలేదు.
- పసిడిలో పెట్టుబడులు మాత్రం 52 శాతం పెరిగి 33.8 టన్నులకు చేరుకుంది. విలువపరంగా బంగారంలో ఇన్వెస్ట్‌మెంట్ 107 శాతం వృద్ధి చెంది రూ.15,410 కోట్లకు ఎగబాకింది.
- భవిష్యత్‌లో బంగారం ధరలు మరింత పెరగవచ్చన్న అంచనాలతో ఇన్వెస్ట్‌మెంట్ కోసం గోల్డ్ బార్స్, కాయిన్ల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయి. మొబైల్ వ్యాలెట్ల ద్వారా బంగారం కొనుగోళ్లు, గోల్డ్ ఈటీఎఫ్‌లలో పెట్టుబడులూ పుంజుకున్నాయి.
- జూలై-సెప్టెంబరు కాలానికి దేశంలో 41.5 టన్నుల బంగారం రీసైక్లింగ్ జరిగింది. గత ఏడాదిలో ఇదే కాలానికి జరిగిన 36.5 టన్నుల రీసైక్లింగ్‌తో పోలిస్తే 14 శాతం పెరిగింది. లోహం ధరల అనూహ్య పెరుగుదల ఇందుకు ప్రధాన కారణం.
- లాక్‌డౌన్ కారణంగా రెండో త్రైమాసికంలో కేవలం 9 టన్నుల బంగారం దేశంలోకి దిగుమతి కాగా.. మూడో త్రైమాసికంలో 90.5 టన్నులకు పెరిగింది. లాక్‌డౌన్ ఆంక్షల సడలింపులు, సరఫరా వ్యవస్థలో అడ్డంకులు క్రమంగా తొలగడం ఇందుకు కారణం.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



29వ తేదీకి..		విజయవాడ	515
హైదరాబాద్	490	విశాఖపట్నం	500
30వ తేదీకి..		వరంగల్	492
చిత్తూరు	513	డజను గుడ్లు రూ. 72	
గోదావరి	515		

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	99	విజయవాడ	107
వరంగల్	99	గుంటూరు	107
మహబూబ్‌నగర్	99	ఒంగోలు	107
కరీంనగర్	99	చిత్తూరు	107
కర్నూలు	99	నెల్లూరు	107
విశాఖపట్నం	103	అనంతపురం	106
గోదావరి	110		

తాత్కాలిక ఉద్యోగులకు డిమాండ్

బెంగళూరు: ఉద్యోగాన్వేషకుల్లో కాంట్రాక్టు లేదా తాత్కాలిక కొలువులపై ఆసక్తి 150 శాతం పెరిగిందని జాబ్ పోర్టల్ ఇండీడ్ తాజా నివేదిక వెల్లడించింది. అలాగే, ఈ ఏడాది జనవరి-జూలై మధ్యకాలంలో కాంట్రాక్టు లేదా తాత్కాలిక ఉద్యోగ ప్రకటనలు 119 శాతం పెరిగాయని తెలిపింది. కరోనా సంక్షోభం కారణంగా దాదాపు అన్ని రంగాల పరిశ్రమలు మూతపడటమే ఇందుకు కారణమని రిపోర్టులో పేర్కొంది. తమ సైట్ డేటా ప్రకారం.. భారత జాబ్ మార్కెట్లో గణనీయ మార్పు వస్తోందని, తాత్కాలిక ఉద్యోగాలకు ఆదరణ పెరుగుతోందని ఇండీడ్ ఇండియా ఎండీ శశి కుమార్ అన్నారు. కాగా, లాక్‌డౌన్ కారణంగా కుదేలైన రిటైల్ రంగం క్రమంగా పుంజుకుంటోందని నౌకరీ డాట్‌కామ్ పేర్కొంది. ఈ రంగంలో ఉద్యోగ నియామకాలు ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబరులో 15 శాతం వృద్ధి చెందాయని తెలిపింది.

ఎల్‌టీసీ క్యాష్ ఓచర్ పథకం కింద అందరికీ ఐటీ మినహాయింపు

న్యూఢిల్లీ: రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకూ ఎల్‌టీసీ క్యాష్ ఓచర్ పథకం కింద ఐటీ మినహాయింపు కల్పించనున్నట్లు సీబీడీటీ ప్రకటించింది. ఇదివరకు నిర్ణయించిన ప్రకారం.. ఈ పథకం కింద చెల్లించే రూ.36,000 వరకు నగదు అలవెన్సుపై కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఐటీ మినహాయింపునిచ్చారు. ఈ రాయితీని అన్ని విభాగాల ఉద్యోగులకు వర్తింపజేస్తున్నట్లు తెలిపింది.

టాటాలతో వేగడం ఇక కుదరదు

- మా వాటా మాకు ఇప్పించండి
- వాటా విలువ రూ.1.75 లక్షల కోట్లు
- సుప్రీంకోర్టుకు తెలిపిన ఎస్‌పీ గ్రూప్

న్యూఢిల్లీ : టాటా గ్రూప్‌తో పూర్తి తెగతెంపులు చేసుకునేందుకు షాపూర్జీ పల్లోంజీ (ఎస్‌పీ) గ్రూప్ సిద్ధమైంది. సుప్రీంకోర్టుకు కూడా ఇదే విషయం తెలిపింది. టాటాలతో ఇక ఏమాత్రం కలిసి ఉండలేమని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తమ వాటా తమకు విడగొట్టాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసినట్టు గురువారం తెలిపింది. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ.. టాటా సన్స్ ఈక్విటీలో తమకు ఉన్న 18.37 శాతం వాటా ప్రస్తుత విలువ రూ.1.75 లక్షల కోట్లు ఉంటుందని తెలిపింది.

రెండు గ్రూపుల కంపెనీ

టాటా సన్స్.. రెండు పారిశ్రామిక గ్రూపుల కంపెనీ అనే విషయాన్ని ఎస్‌పీ గ్రూప్ గుర్తు చేసింది. ఈ లెక్కన టాటా గ్రూప్‌లోని అన్ని కంపెనీల్లో తమకు వాటా ఉందని తెలిపింది. టాటా గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీల్లో దామాషా పద్ధతి (ప్రో రేటా)లో తమ వాటా విలువ లెక్కించాలని కోరింది. ఇందుకు ఆయా కంపెనీల షేర్ల విలువతో పాటు,ఆయా కంపెనీల బ్రాండ్ల విలువనూ పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

టీసీఎస్ వాటా విలువ రూ.1.35 లక్షల కోట్లు

దామాషా ప్రకారం టీసీఎస్ ఈక్విటీలో టాటా గ్రూప్‌నకు ఉన్న 72 శాతం వాటాలో 13.22 శాతం ఎస్‌పీ గ్రూప్‌నకు వస్తుంది. ప్రస్తుతం టీసీఎస్ షేరు మార్కెట్ ధర ప్రకారం ఈ 13.22% వాటా విలువే రూ.1.35 లక్షల కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇక స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో నమోదు కాని టాటా గ్రూప్ కంపెనీల విలువ లెక్కింపును రెండు గ్రూపుల ఆమోదంతో మూడో పార్టీకి అప్పగించాలని కోరింది.

హరిత భవనాలకు పన్ను రాయితీలివ్వాలి

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచన

గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్ ప్రారంభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హరిత భవనాలపై వెంటనే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, హోటళ్లు, గృహాలు అన్నింటినీ పర్యావరణ అనుకూల హరిత భవనాలుగా నిర్మించాలని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు అన్నారు. కొత్త భవనాలనే కాక.. ఇప్పటికే ఉన్న భవనాలను కూడా హరిత భవనాలుగా తీర్చిద్దాలన్నారు. 'గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్ 2020' సదస్సును ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ)కి చెందిన ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) దీన్ని నిర్వహిస్తోంది. నీటిని, ఇంధనాన్ని ఆదా చేసే హరిత భవనాలను రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, హరిత భవనాలకు స్థానిక ప్రభుత్వాలు పన్ను రాయితీలు కల్పించాలని సూచించారు. ఫైనాన్స్ కమిషన్ కూడా హరిత భవనాల నిర్మాణాన్ని ప్రోత్సహించడంపై దృష్టి పెట్టాలని కోరారు. రుణాలపై వడ్డీరేట్లు తగ్గుతున్నందున రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోందన్నారు. భవిష్యత్తులో గృహాల గిరాకీ పెరగనున్నందున నీటిని, ఇంధనాన్ని ఆదా చేసే పర్యావరణ అనుకూల గృహాల నిర్మాణాలు కీలకమని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వాలు, ఐజీబీసీ, సీఐఐ సభ్యులు కలిసి పని చేయాలని అన్నారు.

2022 నాటికి..

భారత్‌లో హరిత భవనాల నిర్మాణం పుంజుకుంటోందని ఐజీబీసీ ఛైర్మన్ వీ సురేశ్ తెలిపారు. గ్రీన్ బిల్డింగ్ డిజైన్, ఉత్పత్తులు, ఎక్విప్‌మెంట్, టెక్నాలజీలను విరివిగా వినియోగించే విధంగా చేయడమే గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్ లక్ష్యమన్నారు. 2022 నాటికి 10 బిలియన్ చదరపు అడుగుల హరిత భవనాల నిర్మాణాన్ని లక్ష్యం గా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇప్పటివరకూ 6,055 భవనాలను ఐజీబీసీ రేటింగ్ వ్యవస్థలకు అనుగుణంగా నిర్మించారని తెలిపారు.

బీఐఆర్ఏసీతో డాక్టర్ రెడ్డీస్ ఒప్పందం

- స్పుత్నిక్ వీ వ్యాక్సిన్‌పై పరీక్షలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): భారత్‌లో స్పుత్నిక్ వీ వ్యాక్సిన్‌పై క్లినికల్ పరీక్షలు నిర్వహించడానికి బయోటెక్నాలజీ విభాగానికి చెందిన బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బీఐఆర్ఏసీ) సలహాలు, సహాయ సహకారాలను డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ తీసుకోనుంది. ఇందు కోసం బీఐఆర్ఏసీతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందానికి అనుగుణంగా బీఐఆర్ఏసీకి చెందిన క్లినికల్ సెంటర్లను డాక్టర్ రెడ్డీస్ వినియోగించుకుంటుంది. వ్యాక్సిన్‌పై ఇమ్యునోజెనిసిటీ పరీక్షలను నిర్వహించడానికి బీఐఆర్ఏసీకి చెందిన గుడ్ క్లినికల్ లేబొరేటరీ ప్రాక్టీస్ (జీసీఎల్‌పీ) ల్యాబ్‌లను కూడా వినియోగించుకోనున్నట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. భారత్‌లో వేగంగా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుందని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ ఛైర్మన్ సతీశ్ రెడ్డి తెలిపారు. భారత్‌లో సుత్నిక్ వీ వ్యాక్సిన్‌పై క్లినికల్ పరీక్షలు నిర్వహించడానికి బీఐఆర్ఏసీ సలహా భాగస్వామిగా ఉంటుందన్నారు. కొవిడ్ వ్యాక్సిన్‌పై వేగంగా క్లినికల్ పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకు అనుగుణంగానే డాక్టర్ రెడ్డీస్‌తో బయోటెక్నాలజీ విభాగం చేతులు కలిపిందని డీబీటీ సెక్రటరీ, బీఐఆర్ఏసీ ఛైర్‌పర్సన్ రేణు స్వరూప్ తెలిపారు.

లారస్ లాభం రూ.242 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): సెప్టెంబరు త్రైమాసికంలో లారస్ ల్యాబ్స్ రూ.1,139 కోట్ల ఆదాయంపై రూ.242 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. ఏడాది క్రితం ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 60 శాతం, నికర లాభం 325% పెరిగినట్లు వెల్లడించింది. కాగా రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై 80 పైసల మధ్యంతర డివిడెండ్‌ను కంపెనీ బోర్డు సిఫారసు చేసింది. అన్ని విభాగాల్లో పనితీరు ఆశాజనకంగా ఉండడం వల్ల సెప్టెంబరు త్రైమాసికంలో ఆదాయం 60 శాతం పెరిగిందని లారస్ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ సత్యనారాయణ చావా తెలిపారు. ఫార్ములేషన్స్ వ్యాపారం ఆదాయం 180% పెరిగిందన్నారు.

చైనాతో కటీఫ్ సరఫరా వ్యవస్థలకు నష్టమే

- హాంకాంగ్ బిజినెస్ స్కూల్ అధ్యయన నివేదిక

భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలు తమ ఉత్పత్తి కేంద్రాలను చైనా నుంచి తరలించడం సరఫరా వ్యవస్థలకు పెను అవరోధంగా మారుతుందని చైనీస్ యూనివర్శిటీ ఆఫ్ హాంకాంగ్‌కు చెందిన బిజినెస్ స్కూల్ అధ్యయనంలో తేలింది. కొవిడ్-19 మహమ్మారికి మూలస్థానం అయినందున చైనా నుంచి ఉత్పత్తి కేంద్రాల తరలింపునకు పలు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. కాని ప్రస్తుత అనుసంధానిత ప్రపంచంలో సరఫరా వ్యవస్థలన్నీ చైనాపైనే మితిమీరి ఆధారపడినందున ఆ ప్రయత్నం వల్ల మొదటికే మోసం వస్తుందని ఆ అధ్యయనం నిర్వహించిన సీయూహెచ్‌కే బిజినెస్ స్కూల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డెసిషన్ సైన్స్ అండ్ మేనేజీరియల్ ఎకనామిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ జింగ్ వూ హెచ్చరించారు. మరోపక్క చైనాలో కొవిడ్ తగ్గుముఖం పట్టి సాధారణ కార్యకలాపాలు ప్రారంభమవగా... ప్రపంచంలోని ఇతర దేశాలన్నింటికీ వైరస్ విస్తరించి లాక్‌డౌన్లు, మాంద్యంలో చిక్కుకోవడం కూడా ఉత్పాదక కేంద్రాలను తరలించాలనుకునే కంపెనీలకు ప్రతికూలాంశమని ఆయన స్పష్టం చేశారు. చైనాలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 29 వరకు షట్‌డౌన్ నిబంధనలు వర్తించినప్పటికీ మార్చి 1 నుంచి ఏప్రిల్ 6 మధ్యలో క్రమంగా వాటిని తొలగిస్తూ రావడంతో సరఫరా వ్యవస్థలన్నీ తిరిగి సాధారణ స్థితికి చేరాయని తేల్చారు. చైనాతో బంధాన్ని కొనసాగిస్తున్న కంపెనీలకు ఇది కలిసివచ్చిందన్నారు. చైనాతో సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలనుకున్నప్పటికీ ఆయా కంపెనీల క్రెడిట్ రిస్క్‌ను కూడా తగ్గించలేదని తేల్చిచెప్పారు. కంపెనీలు తమ పరపతి రేటింగ్‌ను హెడ్జ్ చేసుకునేందుకు ఉపయోగించే సాధనం క్రెడిట్ డీఫాల్ట్ స్వాప్ (సీడీఎస్) కోణంలో కూడా అధ్యయనం చేసినట్లు వూ చెప్పారు.

దిక్సూచి

యూపీఎస్సీ సీడీఎస్ ఎగ్జామ్(1) - 2021

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(సీడీఎస్)(1) - 2021 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మొత్తం 345 ఖాళీలు ఉన్నాయి.

ఖాళీల వివరాలు

- ఇండియన్ మిలటరీ అకాడమీ, డెహ్రాడూన్ - 100
- ఇండియన్ నేవల్ అకాడమీ, ఎజిమళ - 26
- ఎయిర్‌ఫోర్స్ అకాడమీ, హైదరాబాద్ - 32
- ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ, చెన్నై - 170
- ఎస్ఎస్‌సీ ఉమెన్(నాన్ టెక్నికల్) - 17

అర్హత

అకాడమిని బట్టి నిర్దేశిత ఏదైనా డిగ్రీ/ ఇంజనీరింగ్ డిగ్రీ, డీజీసీఏ జారీ చేసిన కమర్షియల్ పైలట్ లైసెన్స్. నిర్దేశించిన శారీరక ప్రమాణాలు తప్పనిసరి.

ఎంపిక

రాత పరీక్ష, ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా

- **పరీక్ష తేదీ:** 2021 ఫిబ్రవరి 7
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** నవంబరు 17
- **దరఖాస్తుల ఉపసంహరణ:** నవంబరు 24 నుంచి 30 వరకు
- **వెబ్‌సైట్:** https://www.upsc.gov.in/

నిమ్స్‌లో మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ

హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ప్రస్తుత విద్యా సంవత్సరానికి మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ(ఎంపీటీ) కోర్సులో ప్రవేశానికి ప్రకటన విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 15 సీట్లు ఉన్నాయి. కోర్సు కాలవ్యవధి రెండేళ్లు.

విభాగాలు

- ఎంపీటీ - మస్క్యులోస్కెలిటల్ సైన్సెస్(5 సీట్లు)
- ఎంపీటీ - కార్డియోవాస్కులార్ అండ్ పల్మనరీ సైన్సెస్(5 సీట్లు)
- ఎంపీటీ - న్యూరో సైన్సెస్(5 సీట్లు)

అర్హత

గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఫిజియోథెరపీలో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు ఇంటర్న్‌షిప్ చేసి ఉండాలి. 2020 డిసెంబరు 31 నాటికి అభ్యర్థి వయసు 22 - 35 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వ్‌డ్ వర్గాలవారికి ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

పరీక్ష విధానం

ప్రవేశ పరీక్ష 60 మార్కులకు ఉంటుంది. 60 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు. బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ(బీపీటీ) స్థాయిలోనే ప్రశ్నపత్రం ఉంటుంది. ప్రవేశ పరీక్షలో 50 శాతం మార్కులు సాధిస్తే అడ్మిషన్‌కు అర్హత పొందుతారు. అదే ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు అయితే 45 శాతం మార్కులు సాధిస్తే సరిపోతుంది.

ఎంపిక

ప్రవేశ పరీక్షలో అభ్యర్థులు చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుంది. ఒక వేళ అభ్యర్థులకు సమానమైన మార్కులు వస్తే బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ(బీపీటీ)లో సాధించిన మార్కులు, వయసును పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** నవంబరు 4
- **హార్డ్ కాపీలు చేరేందుకు చివరి తేదీ:** నవంబరు 7
- **దరఖాస్తు ఫీజు:** రూ.1100.
- **పరీక్ష తేదీ:** నవంబరు 18
- **చిరునామా:** The Associate Dean, Academic-2, 2nd floor, Old OPD Block, Nizam's Institute of Medical Sciences, Hyderabad - 500 082.
- **వెబ్‌సైట్:**www.nims.edu.in

ఉన్నత విద్యకు స్కాలర్‌షిప్‌లు

అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) వివిధ కేటగిరీల్లో స్కాలర్‌షిప్ నోటిఫికేషన్లు విడుదల చేసింది. మహిళలు, దివ్యాంగులను ఉన్నత విద్య దిశగా ప్రోత్సహించి, ఆర్థిక సహకారం అందించడం వీటి ఉద్దేశం.

ప్రగతి స్కాలర్‌షిప్

- దీన్ని అమ్మాయిలకు ప్రత్యేకించారు.
- ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరు అమ్మాయిలు స్కాలర్‌షిప్ పొందవచ్చు.
- రాష్ట్ర వ్యాప్తంగా డిప్లొమా కోర్సులో 318, డిగ్రీ కోర్సులో 566 స్కాలర్‌షిప్పులు ఉన్నాయి.

సాక్షమ్ స్కాలర్‌షిప్

- దీన్ని దివ్యాంగులకు ప్రత్యేకించారు.
- వైకల్యం 40 శాతానికి తక్కువ ఉండకూడదు.

వివరాలు

- అర్హత: ఇంటర్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. డిప్లొమా, డిగ్రీ మొదటి సంవత్సరం కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి.
- లేటరల్ ఎంట్రీ ద్వారా ద్వితీయ సంవత్సరంలో చేరినవారు కూడా అర్హులే.
- కుటుంబ వార్షికాదాయం రూ.8 లక్షలు మించకూడదు.
- ఏడాదికి రూ.50,000 నగదు ఇస్తారు.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
- వెబ్‌సైట్: aicte-india.org

పీజీ కోర్సులకు...

- ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐఐటీలు, ట్రిపుల్ ఐటీలు, నిట్ సంస్థల్లో ప్రవేశం పొందినవారు దరఖాస్తుకు అనర్హులు. ◗ గేట్ / జీప్యాట్ స్కోరు తప్పనిసరి.
- ఈ స్కాలర్‌షిప్ వ్యవధి రెండేళ్లు ◗ నెలకు రూ.12,400
- ఆసక్తిగలవారు డిసెంబరు 15 లోగా తమ వివరాలను ఏఐసీటీఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసుకోవాలి. డిసెంబరు 31లోగా సంస్థ నిర్ణయం వెలువరిస్తారు.

సంగీత కళాశాలల్లో ప్రవేశాలు

రాష్ట్రంలోని ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ వెలువడింది. విజయనగరం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లో ఈ కాలేజీలున్నాయి. వీటిలో సంగీతం, నృత్యం సంబంధిత విభాగాల్లో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. సర్టిఫికెట్ కోర్సుల వ్యవధి నాలుగేళ్లు. డిప్లొమా కోర్సుల వ్యవధి రెండేళ్లు.

సంగీత, నృత్య విభాగాలు

భరతనాట్యం, కూచిపూడి, మృదంగం, వయొలిన్, గాత్రం, వీణ, నాదస్వరం, డోలు, తబల, ఫ్లూట్.

ప్రభుత్వ కళాశాలలు

- పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరు ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి అవి..

శ్రీ శారద ప్రభుత్వ సంగీత కళాశాల - కర్నూలు.

ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల - నెల్లూరు, గుంటూరు.

శ్రీ ఘంటశాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల - విజయవాడ.

విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల - రాజమండ్రి.

శ్రీ మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల - విజయనగరం.

అర్హత సమాచారం

- సర్టిఫికెట్ కోర్సుల్లో చేరడానికి ఎలాంటి విద్యార్హతలు అవసరం లేదు. తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో కనీస అవగాహన ఉండాలి.
- డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి ఆయా విభాగాల్లో సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేసి ఉండాలి. ఆయా సంగీత విద్యల పట్ల అభిరుచి అవసరం.
- **వయసు:** సర్టిఫికెట్ కోర్సుల్లో చేరాలంటే నవంబరు 2 నాటికి పదేళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి నిబంధన లేదు. డిప్లొమా కోర్సులకు 15 ఏళ్ల వయసు అవసరం.
- దరఖాస్తులను నేరుగా సంబంధిత కాలేజీల నుంచి పొందవచ్చు.
- దరఖాస్తు ఫీజు: రూ.25
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: నవంబరు 30

ఈనాడు ప్రతిభ
శుక్రవారం అక్టోబరు 30, 2020 ■ e-mail: pratibhadesk@eenadu.net

...the devil will take the *better* of you!

READING COMPREHENSION

The reading comprehension item is a regular one in many competitive exams. In bank exams, it is usually for 10 marks. This item is meant to test at once your reading skills, vocabulary and its usage. Reading of news papers on a regular basis helps you in picking up speed in reading and building a huge vocabulary, the two important things that hugely help you to be successful both in exams and in your career.

BANK EXAMS
ENGLISH

Directions (Q.1-15): *Read the following passage carefully and then answer the questions given below it. Certain words in the passage are given in bold to help you locate them while answering vocabulary questions.*

Writer
M. Somasekhar Prasad
Senior Faculty, RACE

After the 'Liberal', a new catch-phrase is being coined: 'A New Health Order'. Talking about setting it up is the theme of the WHO sponsored international conference on primary health and medical care, currently being held at Milan in Italy. While much has been said and written on establishing "new order", little has actually been done. Will the conference at Milan too swear by the "new health order" go home and then forget about it, while the present medical and healthcare set-up in poor countries further **entrenches** itself? This does not have to be the fate of the radical resolutions that will undoubtedly be passed at Milan. Unlike creating a new world economic or information order, establishing a new health set-up is especially a matter for individual countries to accomplish. No conflict of international interests is involved. But this advantage is, at least until it begins to take concrete shape, only theoretical. The million-dollar question is whether individual Third-world governments are able and willing to **muster** the will, the resources, the administrative and other infrastructure to carry out what it is entirely within their power to attain and implement.

The dimensions of the problem are known and the solutions broadly agreed on. The present medical and healthcare system is urban based, closely geared to drugs, hospitals and expensively trained apathetic doctors. The bulk of the population in poor countries who live in rural areas, are left untouched by all this and must rely on traditional healers. The answer is to turn out medical/ health personnel sufficiently, but not expensively, trained to handle routine complaints and get villagers to pay adequate attention to cleanliness, hygienic sanitation, garbage disposal and other elementary but **crucial** matters. More complicated cases can be referred to properly equipped centres in district towns, cities, and metropolises. Traditional healers, whom villagers trust, can be among these intermediate personnel. Some Third-world countries, including India, have **launched** or are preparing elaborate schemes of this nature. But the experience is not quite happy. There is **resistance** from the medical establishment which sees them a little more than licensed quackery but is not prepared either to offer **condensed** medical courses such as former licentiate course available in this country and unwisely scrapped. There is the question of how much importance to give to indigenous system of medicine. And there is the difficult matter of striking the right balance between preventive health care and curative medical attention. These are complex issues and the Milan conference would perhaps be more fruitful if it were to discuss such specific subjects.

1. The author is doubtful whether ...
   1) an individual country can set up a new health order.
   2) the Milan conference would pass radical resolutions.
   3) under-developed countries have the capacity to organize their resources.
   4) traditional healers could be trained as intermediate health personnel.
   5) the problem has been understood at all.
2. The author has reservations about the utility of the Milan Conference because ..
   1) it is expected only to discuss but not decide upon anything
   2) earlier conferences had failed to reach any decisions.
   3) the medical profession is opposed to a new health order.
   4) while 'new orders' are talked and written about, not much is actually done.
   5) None of these
3. The contents of the passage indicate that the author is opposed to..
   1) traditional healers
   2) licentiate practitioners
   3) allopathic system of medicines
   4) hospitals 5) None of these
4. It can be inferred from the contents of the passage that the author's approach is ...
   1) sarcastic 2) constructive
   3) indifferent 4) fault-finding
   5) hostile
5. The author thinks that the solution to the problem of medical/ health care lies in...
   1) opening hospitals is rural areas.
   2) conducting inexpensive medical courses.
   3) improving the economic condition of the masses.
   4) expediting the setting up of a new health order.
   5) making cheap drugs available.
6. To make the conference really useful, the author suggests ..
   1) resolving the international conflicts involved.
   2) that it should address itself to specific issues.
   3) it should give importance to indigenous system of medicine.
   4) that it should not pass radical resolutions.
   5) None of these
7. What does the author suggest for the cure of the cases involving complications?
   1) Treating such cases at well-equipped hospitals in district places
   2) Training such victims in preliminary hygiene
   3) Training semi-skilled doctors to treat such cases
   4) Issuing licenses to semi-skilled doctors to treat such cases
   5) None of these
8. The medical establishment seems to be reluctant to trust the...
   1) allopathic medical practitioners.
   2) traditional healers.
   3) urban-based medical practitioners.
   4) expensively trained allopathic doctors
   5) None of these
9. For a new health order, the author recommends all of the following **EXCEPT**
   1) motivating villagers to pay attention to cleanliness
   2) setting up well equipped centres in district towns
   3) discontinuing the present expensive medical courses
   4) training traditional healers to function as medical health personnel
   5) striking a balance between preventive health care and curative medical attention

Directions (Q.10 - 12): Choose the word which is most nearly the same in meaning as the word printed in bold as used in the passage.

10. **LAUNCHED**
    1) parted 2) attacked 3) selected 4) planted 5) started
11. **MUSTER**
    1) enlist 2) summery 3) manned 4) extension 5) entice
12. **ENTRENCH**
    1) being entrapped
    2) rounded completely
    3) rooted firmly
    4) endeared carefully
    5) change radically

Directions (Q. 13 - 15): Choose the word which is most nearly opposite in meaning of the word printed in bold as used in the passage.

13. **CONDENSED**
    1) reduced 2) dwarfed 3) precise 4) lengthened 5) truncated
14. **CRUCIAL**
    1) trivial 2) critical 3) important 4) crumble 5) vital
15. **RESISTANCE**
    1) opposition 2) agreement 3) repulsion 4) acceptance 5) compliance

ANSWERS

1-3 2-4 3-5 4-2 5-2 6-2 7-1 8-2 9-3 10-5 11-1 12-3 13-4 14-1 15-4.

Fill In The Blanks

Directions (Q. 1 - 8): Pick out the most effective word from the options given below each question to fill in the blanks to make each sentence meaningfully complete.

1. Our PM has announced 6 points for ..... democracy and fighting ......
   1) making, poor
   2) selling, education
   3) restoring, corruption
   4) buying, beggars
   5) packing, pirates
2. My father objected to my proposal because it was, he thought, founded on a ...... principle and it was also very.....
   1) good, workable 2) sound, small
   3) wrong, expensive 4) small, smart
   5) little, huge
3. There is no ..... the fact that a man of great wits and wisdom .... huge power.
   1) denying, commands
   2) saying, small
   3) crying, assumes
   4) justifying, shows
   5) declaring, amasses
4. In life, leisure must be spent carefully and ..... otherwise the devil will take the ...... of you.
   1) quickly, all
   2) constructively, better
   3) slowly, some
   4) miserly, meaningfully
   5) richly, none
5. Among the hobbies that a person can ..... the hobby of reading is the most useful and......
   1) ignore, costly
   2) give up, expensive
   3) inculcate, rewarding
   4) pick up, boring 5) take up, taxing
6. Krishnaraja Sagar Dam was ..... not only for the purpose of irrigation, but also for providing .... to the Kolar goldfields.
   1) demolished, money
   2) destroyed, place
   3) conceived, electricity
   4) ruined, room
   5) pitched, funds
7. Visvesvaraya .... in 1962 at the ripe ..... of 101 years.
   1) was born, age
   2) passed away, age
   3) died, time 4) married, time
   5) retired, reason
8. Narayana Murthy is the .... of Infosys and has been described as the ...... of Indian IT sector.
   1) co-founder, father
   2) co-worker, son
   3) creditor, creator
   4) debtor, director
   5) manager, maker

Answers

1-3 2-3 3-1 4-2 5-3 6-3 7-2 8-1.

ఆ కోడ్ భాషలో CUTE ను ఎలా రాస్తారు?

కోడింగ్ - డీకోడింగ్

కోడింగ్: మూడో వ్యక్తికి అర్థమవకుండా సమాచారాన్ని కోడ్‌ల రూపంలో రహస్య భాషలోకి మార్చి ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి బదిలీ చేసే పద్ధతిని కోడింగ్ అంటారు.

కోడ్‌గా అక్షరాలు/ అంకెలు/ గుర్తులు/ పదాలు మొదలైనవాటిని ఉపయోగిస్తారు.

దీన్ని ముఖ్యంగా భద్రతా బలగాలకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచేందుకు ఉపయోగిస్తారు.

అభ్యర్థి ఆలోచనాశక్తి, చురుకుదనాన్ని పరీక్షించడానికి వీటిని పోటీ పరీక్షల్లో ప్రశ్నలుగా అడుగుతారు.

ప్రశ్నలను సులువుగా సాధించేందుకు అక్షరమాలలో అక్షరాల స్థాన విలువలను గుర్తుంచుకోవాలి.

```
    1  2  3          24 25 26
1.  A  B  C ........ X  Y  Z  (మొదటి నుంచి)

    26 25 24          3  2  1
2.  A  B  C ........ X  Y  Z  (చివరి నుంచి)
```

3. మొదటి నుంచి, చివరి నుంచి ఒకే స్థానంలో ఉన్న అక్షరాల జతలు (Opposite Pairs)

AZ DW GT JQ MN
BY EV HS KP
CX FU IR LO

రచయిత
మచ్చర్ల రమేష్
విషయ నిపుణులు

4. అక్షరాలను వలయాకారంలో తీసుకోవాలి.



ABC.....
XYZABC.....

లెటర్ కోడింగ్: ఈ పద్ధతిలో అక్షరాలు ఏదో ఒక క్రమపద్ధతిలో ముందుకుగానీ, వెనక్కిగానీ కదులుతాయి.

ఉదా: NICE

+1, +1, +1, +1 → OJDF	−1, −1, −1, −1 → MHBD	+1, −1, +1, −1 → OHDD
+2, +2, +2, +2 → PKEG	−2, −2, −2, −2 → LGAC	+2, −2, +2, −2 → PGEC
+3, +3, +3, +3 → QLFH	−3, −3, −3, −3 → KFZB	−3, +3 −3 +3 → KLZH
+4, +4, +4, +4 → RMGI	−4, −4, −4, −4 → JEYA	−1, +2, −3, +4 → MKZI
		వ్యతిరేక జతలు → MRXV
+ 1, +2, +3, +4 → OKFI	−1, −2, −3, −4 → MGZA	వ్యతిరేక క్రమం → ECIN
+1, +3, +5, +7 → OLHL	−1, −3, −5, −7 → MFXX	వ్యతిరేకం +1 → FDJO
+2, +4, +6, +8 → PMIM	−2, −4, −6, −8 → LEWW	వ్యతిరేకం − 1 → DBHM
అచ్చులు +3 హల్లులు +6 → TFIH	అచ్చులు −2 హల్లులు −3 → KGZB	సగం వ్యతిరేకం → INEC

మాదిరి ప్రశ్నలు

1. ఒక కోడ్‌భాషలో TEACHER ను VGCEJGT గా రాస్తే, DULLARD ను అదే కోడ్‌భాషలో ఎలా రాస్తారు?
   1) FWNNCTF 2) FWNNCSF
   3) FWNNBTE 4) FNMNCTF

```
వివరణ:  T   E   A   C   H   E   R
       +2↓ +2↓ +2↓ +2↓ +2↓ +2↓ +2↓
        V   G   C   E   J   G   T
        D   U   L   L   A   R   D
       +2↓ +2↓ +2↓ +2↓ +2↓ +2↓ +2↓
        F   W   N   N   C   T   F
```

జవాబు: 1

2. ఒక రహస్య భాషలో BEAT ను GIDV గా రాస్తే, అదే భాషలో SOUP ను ఎలా రాస్తారు?
   1) XSYR 2) XSXR 3) XSWT 4) XSYT

```
వివరణ:  B   E   A   T      S   O   U   P
       +5↓ +4↓ +3↓ +2↓    +5↓ +4↓ +3↓ +2↓
        G   I   D   V      X   S   X   R
```

జవాబు: 2

3. ఒక సంకేతభాషలో PILOTను MFILQగా రాస్తే, TRAIN ను అదే భాషలో ఎలా రాస్తారు?
   1) QODLK 2) QUYLK
   3) QOXFK 4) QUDFK

```
వివరణ:  P   I   L   O   T      T   R   A   I   N
       −3↓ −3↓ −3↓ −3↓ −3↓    −3↓ −3↓ −3↓ −3↓ −3↓
        M   F   I   L   Q      Q   O   X   F   K
```

జవాబు: 3

4. ఒక సంకేతభాషలో GUEST ను FSBOO గా రాస్తే, GHOST ను ఏ విధంగా రాస్తారు?
   1) FFMOO 2) FGLOO
   3) FFLOP 4) FFLOO

```
వివరణ:  G   U   E   S   T
       −1↓ −2↓ −3↓ −4↓ −5↓
        F   S   B   O   O
        G   H   O   S   T
       −1↓ −2↓ −3↓ −4↓ −5↓
        F   F   L   O   O
```

జవాబు: 4

5. ఒక కోడ్ భాషలో GRAND ను FOVGU గా రాస్తే, COVER ను ఎలా రాస్తారు?
   1) BLQXF 2) BLQXC 3) BLQYT 4) BLQXI

```
వివరణ:  G   R   A   N   D
       −1↓ −3↓ −5↓ −7↓ −9↓
        F   O   V   G   U
        C   O   V   E   R
       −1↓ −3↓ −5↓ −7↓ −9↓
        B   L   Q   X   I
```

జవాబు: 4

6. ఒక కోడ్ భాషలో HYDROGEN ను JCJZYSSD గా రాస్తే, ANTIMONYను ఎలా రాస్తారు?
   1) CPVKOQPA 2) CRZQWABO
   3) ERXMQSRC 4) GTZOSUTE

```
వివరణ:  H   Y   D   R   O    G    E    N
       +2↓ +4↓ +6↓ +8↓ +10↓ +12↓ +14↓ +16↓
        J   C   J   Z   Y    S    S    D
        A   N   T   I   M    O    N    Y
       +2↓ +4↓ +6↓ +8↓ +10↓ +12↓ +14↓ +16↓
        C   R   Z   Q   W    A    B    O
```

జవాబు: 2

7. ఒక కోడ్ పద్ధతిలో ROSE ను QPRF గా, CHILD ను BIHMC గా రాస్తే, అదే కోడ్ పద్ధతిని ఉపయోగించి GIRL ను ఎలా రాస్తారు?
   1) FJQM 2) HJPK 3) FJQK 4) HJQM

```
వివరణ:  R   O   S   E       C   H   I   L   D
       −1↓ +1↓ −1↓ +1↓     −1↓ +1↓ −1↓ +1↓ −1↓
        Q   P   R   F       B   I   H   M   C
                G   I   R   L
               −1↓ +1↓ −1↓ +1↓
                F   J   Q   M
```

జవాబు: 1

8. ఒక పరిభాషలో LOVE ను FWPM గా కోడ్ చేస్తే, అదే బాషలో WISH ను ఎలా కోడ్ చేస్తారు?
   1) SHRV 2) SHRD 3) ITJX 4) ITHV

ఆర్‌ఆర్‌బీ పరీక్షల ప్రత్యేకం

రీజనింగ్

వివరణ:



జవాబు: 3

9. STREAMLINE అనే పదాన్ని BFSUTDMHKL గా కోడ్ చేస్తే, అదే పద్ధతిలో SCIENTIFIC అనే పదాన్ని ఎలా కోడ్ చేస్తారు?
   1) OFJDTBHEHS 2) OFJDTDJGJU
   3) OFJTBDHESH 4) OFJDTDGJUT

వివరణ:



జవాబు: 1

10. ఒక కోడ్ భాషలో PRESIDENT ను TVIWNHIRX గా రాశారు. అదే పద్ధతిలో CATALOGUE ను ఎలా రాస్తారు?
    1) GHXPRKYOL 2) GEXEQSKYI
    3) GFXPRKYOI 4) GIXQSKYOI

```
వివరణ: [P R E S]  I  [D E N T]
          ↓+4     ↓+5    ↓+4
        T V I W   N   H I R X
       [C A T A]  L  [O G U E]
          ↓+4     ↓+5    ↓+4
        G E X E   Q   S K Y I
```

జవాబు: 2

11. ఒక కోడ్ భాషలో EASE ను GUCG గా రాస్తే, అదే పద్ధతిలో CUTE ను ఎలా రాస్తారు?
    1) UME 2) VME 3) EWU 4) EVWG

వివరణ:



జవాబు: 4

12. ఒక సంకేత భాషలో SHORE ను QFMPC గా రాస్తే, అదే పద్ధతిలో ఏ పదాన్ని WNKGL గా రాస్తారు?
    1) NIMPY 2) YPMIN 3) ULIEJ 4) JEILU

వివరణ: ఇక్కడ డీకోడింగ్‌కు చెందిన ప్రశ్న అడిగారు. కాబట్టి వ్యతిరేక క్రమంలో నియమాన్ని అన్వయించాలి.

```
 Q   F   M   P   C       W   N   K   G   L
+2↓ +2↓ +2↓ +2↓ +2↓     +2↓ +2↓ +2↓ +2↓ +2↓
 S   H   O   R   E       Y   P   M   I   N
```

జవాబు: 2

13. ఒక కోడ్ పద్ధతిలో ALMIRAH ను BNPMWGO గా రాస్తే, అదే పద్ధతిలో ఏ పదాన్ని DNRWLUA గా రాస్తారు?
    1) COSGOLT 2) TOGSOLC
    3) TOGCLOS 4) CLOSGOT

వివరణ: డీకోడింగ్‌లో విధానంలో ప్రశ్న అడిగారు. కాబట్టి నియమాన్ని రెండో పదం నుంచి మొదటి పదానికి చూస్తే సులువుగా సమాధానం పొందొచ్చు.

```
 B   N   P   M   W   G   O
−1↓ −2↓ −3↓ −4↓ −5↓ −6↓ −7↓
 A   L   M   I   R   A   H
 D   N   R   W   L   U   A
−1↓ −2↓ −3↓ −4↓ −5↓ −6↓ −7↓
 C   L   O   S   G   O   T
```

జవాబు: 4

డైరెక్ట్ లెటర్ కోడింగ్

14. ఒక సంకేత భాషలో FIREను QHOEగా, MOVEను ZMWEగా రాస్తే OVERను ఎలా రాస్తారు?
    1) MWED 2) MWEO 3) MWOE 4) MWZO

వివరణ: ఇక్కడ ఎలాంటి నియమం ఉండదు. మొదటి అక్షరానికి మొదటి అక్షరం, అలా అన్నింటికీ వరుసలో కోడ్ చేస్తారు. అయితే క్లూలో ఇచ్చిన పదాల్లోని అక్షరాలకు మాత్రమే కోడ్‌లు తెలుస్తాయి. మిగతావాటికి తెలియవు. అందుకే క్లూలో ఇచ్చిన అక్షరాలతోనే ప్రశ్న అడుగుతారు.

```
క్లూ:  F I R E      M O V E
       ↓ ↓ ↓ ↓      ↓ ↓ ↓ ↓
       Q H O E      Z M W E
```

F	I	R	E	M	O	V
Q	H	O	E	Z	M	W

```
ప్రశ్నలో అడిగింది: O V E R
                   ↓ ↓ ↓ ↓
                   M W E O
```

జవాబు: 2

- జ్ఞాపకశక్తి ఒక్కటే ఉంటే చాలదు!
- విశ్లేషణాత్మక నైపుణ్యాలు, సృజనాత్మకత అవసరం
- ప్రయత్నిస్తే మేధస్సు పెంచుకోవచ్చు అంటున్న నిపుణులు

ఆఫ్‌బీట్

తెలివి.. ఏ ఒక్కరి సొత్తు కాదు!



ఓ విద్యార్థి గొప్ప ప్రతిభావంతుడై ఉంటాడు. రాత పరీక్షల్లో 99 శాతం మార్కులు సాధిస్తాడు. కానీ ఇంటర్వ్యూలో మాత్రం ఫెయిలవుతుంటాడు. ఎంతో అద్భుతంగా రాణిస్తాడనుకున్న ఆ యువకుడు ఎందుకు ఫెయిలయ్యాడో అర్థం కాదు. పేరున్న కార్పొరేట్ స్కూల్‌లో చదువుకున్న విద్యార్థిని ఐఐటీలో ఇంజనీరింగ్ పూర్తిచేసి.. ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలో ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించింది. అయితే, ఒత్తిడి తట్టుకోలేక కొంతకాలానికే ఉద్యోగాన్ని వదిలేసింది. ఇలాంటి సంఘటనలు తరచూ జరగడం చూస్తూనే ఉంటాం.. ఇలాంటి వాటికి కారణాలు ఏంటి? జీవితంలో విజయానికి మార్కులే ప్రామాణికమా?! తెలుసుకుందాం..

జ్ఞాపకశక్తి ఒక్కటే చాలదు

నేటి టెక్నాలజీ యుగంలో కంపెనీలు జ్ఞాపకశక్తి ఉన్నవారి కంటే.. వివిధ అంశాల్లో ప్రతిభావంతులకే అవకాశాలు కల్పిస్తున్నాయి. కార్పొరేట్ రంగంలో ప్రతి ఒక్కరూ విభిన్న వ్యక్తులతో కలిసి పనిచేయాల్సి ఉంటుంది. అలాంటప్పుడు జ్ఞాపక శక్తితోపాటు మరెన్నో నైపుణ్యాలు ఉంటేనే రాణించగలరు. మేధస్సు(ఇంటెలిజెన్స్) అనేది జ్ఞానానికి సంబంధించిన ఓ లక్షణం మాత్రమేనని స్టెర్న్‌బెర్గ్, గార్డనర్ వంటి మానసిక శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. కొందరు జ్ఞానం అనేది భావోద్వేగాలతో కూడుకున్న మేధస్సు(ఇంటెలిజెన్స్)గా పేర్కొన్నారు. మరికొందరు జీవితంలో ఉపయోగపడే ప్రవర్తనలు, నైపుణ్యాలతో కూడిన మేధస్సునే జ్ఞానంగా పేర్కొన్నారు. 'తెలివితేటల'ను పలు రకాలుగా వర్గీకరించారు మానసిక విశ్లేషకులు. హార్వర్డ్ మనస్తత్వవేత్త హోవార్డ్ గార్డనర్ అంచనా ప్రకారం-ప్రతి వ్యక్తిలో ఎనిమిది రకాల మేధస్సులు ఉంటాయి. ముఖ్యంగా ఆచరణాత్మక(ప్రాక్టికల్), సృజనాత్మక(క్రియేటివ్), విశ్లేషణాత్మక(అనలిటికల్),భావోద్వేగ మేధస్సు. వీటిలో ఒక్కోదానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ప్రతి వ్యక్తి వీటిలో కొన్నింటిలో రాణిస్తూ..మిగిలా వాటిని వదిలేస్తాడు.

ప్రాక్టికల్ ఇంటెలిజెన్స్

- ఇది కామన్‌సెన్స్‌తో కూడుకున్నది. ఉదాహరణకు ఓ కాలేజీ విద్యార్థి తన క్లాస్‌రూమ్‌లో ఉండిపోయాడు. అంతలో ఓ వ్యక్తి తుపాకీతో స్కూల్లోకి చొరబడి గదికి బయట నుంచి తాళం వేసేశాడు. లోపల ఉన్న విద్యార్థి తలుపులు ఎందుకు వేశారో ఆలోచించకుండా.. తలుపు తీసేందుకు ప్రయత్నించాడు. అది తెరుచుకోకపోయేసరికి కిటికీ ద్వారా బయటకు వచ్చాడు. అలా ముష్కరుడి కంటపడకుండా తప్పించుకున్నాడు. మరోసందర్భంలో కాలేజీ క్యాంపస్‌లో ఇద్దరు విద్యార్థులు నడుచుకుంటూ వెళుతుండగా.. సమీపంలో తుపాకీ కాల్పులు వినిపించాయి. ఇద్దరిలో ఒక విద్యార్థి అక్కడేం జరుగుతుందో చూద్దాం' అంటూ కుతూహలం చూపించాడు. రెండో విద్యార్థి మాత్రం 'ఇంతమంది తిరిగేచోట తుపాకీ కాల్పులు వినిపించాయంటే ఏదో ప్రమాదం జరుగుతున్నట్టే.. ఇక్కడి నుంచి వెళ్లకపోతే ప్రమాదంలో పడిపోతాం' అని హెచ్చరిస్తూ తన మిత్రుడిని కూడా ప్రమాదం నుంచి తప్పించాడు.
- ఇక్కడ కిటికీ ద్వారా తప్పించుకున్న విద్యార్థి క్రియేటివ్ మేధస్సు ప్రదర్శించాడు. అతడికి తక్కువ ప్రాక్టికల్ ఇంటెలిజెన్స్ ఉంది. తుపాకీ కాల్పుల శబ్దం విని పారిపోవాలని తన స్నేహితుడిని ప్రోత్సహించిన విద్యార్థికి ఎక్కువ ప్రాక్టికల్ ఇంటెలిజెన్స్ ఉన్నట్టు గుర్తించుకోవాలి. అంటే..ఇలా అవసరం, సందర్భాన్ని బట్టి తన తెలివిని ఉపయోగించి జాగ్రత్తపడేవారినే కంపెనీలు కోరుకుంటాయి.

ఆచరణాత్మక తెలివి పెంచుకోవడం ఎలా

ఆచరణాత్మక తెలివితేటలనేవి పుట్టుకతో వచ్చేవి కావు. స్కూల్లో, కాలేజీలో నేర్పించేవి కాదు. ఇది మన అనుభవాల నుంచి, చేసిన పొరపాట్ల నుంచి, ఇతరుల జీవితాల నుంచి నేర్చుకునే జీవిత పాఠం. మన అనుభవం సరిపోకపోతే ఇతరులకు ఎదురైన పరిస్థితుల నుంచి కూడా నేర్చుకోవచ్చు. ముందు మనలో ఉన్న బలాలు, బలహీనతలను అంచనా వేసుకోవాలి. నడక నేర్చుకునే క్రమంలో పిల్లాడు పదేపదే పడిపోతుంటాడు. అయినా లేచేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాడు. అలా ఏదో ఒక వస్తువును ఆసరాగా పట్టుకుని లేచి నిల్చుంటాడు. అలాగే ఉద్యోగం లేదా జీవితంలో సమస్యలు వచ్చాయని కుంగిపోకుండా.. సమస్యకు కారణాల్ని అన్వేషించి పరిష్కరించుకోవడం ఆచరణాత్మక తెలివితేటలు.

అనలిటికల్ ఇంటెలిజెన్స్

ఓ వ్యక్తి తనకు ఏదో ఆరోగ్య సమస్య ఉన్నట్టు భావించి వైద్యుడి వద్దకు వెళ్లాడు. అప్పుడు డాక్టర్ ఎన్నో ప్రశ్నలు సంధిస్తాడు. అతడికున్న సమస్య తెలుసుకునేందుకు ప్రయత్నిస్తాడు. రోగి ఒకటి లేదా రెండు రకాల ఆరోగ్య సమస్యలు చెబితే.. అవి ఎందుకు వచ్చాయో తెలుసుకునేందుకు అతని ఆహార అలవాట్లతోపాటు, చేసే పనులు, నిద్రపోయే సమయాన్ని కూడా తెలుసుకుంటాడు. కాని రోగి అదే పనిగా రోగాల చిట్టా చెప్పుకుంటూ పోతే మాత్రం.. అతడికి మానసిక సమస్యలు ఉన్నాయేమోనని అనుమానించి.. కుటుంబ వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించి.. అందుకు తగ్గ చికిత్స అందిస్తాడు. వాస్తవానికి వైద్యుడు రోగి చెప్పిన సమస్య విని మెడిసిన్ రాసి పంపించేయవచ్చు. కానీ, అలా చేయకుండా తన విశ్లేషణాత్మక మేధస్సుతో ఆలోచించి వైద్యం అందించడం అతడిలోని అనలిటికల్ ఇంటెలిజెన్స్‌కు నిదర్శనం. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కోడింగ్ రాసేటప్పుడు ఎంతకీ ముగింపు రాదు. అన్ని స్టెప్పులు సరిగా వేసినా రిజల్ట్ రాదు. అప్పుడు అతడు ఏ స్టెప్‌లో పొరపాటు జరిగిందో.. ఏ ఫార్ములా ఎలా చేశాడో విశ్లేషిస్తూ.. మరోసారి తెలుసుకునేందుకు ప్రయత్నిస్తాడు. అదే విశ్లేషణాత్మక మేధస్సు!

విశ్లేషణ పెంచుకునే మార్గం

విశ్లేషణాత్మక మేధస్సును పెంచుకునేందుకు మానసిక శాస్త్రవేత్తలు పలు మార్గాలను సూచించారు. అందులో ప్రధానమైనది పుస్తక పఠనం. అంటే అక్షరాల వెంట పరుగెత్తడం కాకుండా.. అందులోని భావాన్ని అర్థం చేసుకోవడం.. అక్కడి పరిస్థితులను విశ్లేషించడం వంటివి చేయాలి. కథలోని పాత్రల ప్రవర్తనలు, అందుకు గల కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నించాలి. పుస్తకాలు చదివేందుకు అవకాశం లేనప్పుడు ఆడియో రూపంలో ఉన్న కథలను వినొచ్చు. విశ్లేషణాత్మక ఆలోచనా నైపుణ్యాల అభివృద్ధికి వ్యాయామం కూడా దోహదం చేస్తుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లోని న్యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ స్కాట్ మెక్‌గిన్నిస్ పేర్కొన్నాడు. సుడోకు, చెస్ వంటి బ్రెయిన్ గేమ్స్ వల్ల మెదడు చురుకుగా పనిచేసి.. ఆలోచనా నైపుణ్యాలు మెరుగవుతాయి. రోజుకు కనీసం 15 నిమిషాలు బ్రెయిన్ గేమ్స్‌కు కేటాయిస్తే.. ఆలోచనా సామర్థ్యం, విశ్లేషణ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే చుట్టూ ఉన్న ప్రముఖ వ్యక్తులను, వారి ప్రవర్తనను, నిర్ణయాలను పరిశీలించడం ద్వారా విశ్లేషణ సామర్థ్యం పెంచుకోవచ్చు.

సృజనాత్మక మేధస్సు

క్లిష్ట సమస్యలకు వినూత్న పరిష్కారాలు కనిపెట్టడమే సృజనాత్మక మేధస్సు. క్రియేటివ్ తెలివితేటలను పెంచుకునేందుకు మన మనసును, ఆలోచనలను ఎప్పుడూ ఉత్సాహంగా ఉంచుకోవాలి. ఒక పని చేసేటప్పుడు దానిని ఎన్ని విధాలుగా చేయవచ్చు.. ఎలా చేయవచ్చు.. అప్పుడు ఎలాంటి ప్రతిఫలం వస్తుందో జాగ్రత్తగా ఆలోచించాలి. ఒకసారి చేసిన పని మళ్లీ చేయాల్సి వచ్చినప్పుడు.. గతంలో కంటే ఇంకా స్మార్ట్‌గా, క్రియేటివ్‌గా చేసేందుకు ఉన్న మార్గాలను అన్వేషించాలి. టీమ్‌వర్క్‌తో సృజనాత్మకతను పెంచుకోవచ్చు. తోటి మిత్రులు, సహ ఉద్యోగులు చేస్తున్న పనిని జాగ్రత్తగా గమనిస్తే అలాంటి పని ఇంకా క్రియేటివ్‌గా చేసేందుకు ఉపయోగపడుతుంది. పజిల్స్ వంటి వాటితో మేధస్సు వికసించి చురుగ్గా, క్రియేటివ్‌గా తయారవుతుంది.

భావోద్వేగ ప్రజ్ఞ

ఆఫీసులో ఓ వ్యక్తి తన బాస్ గురించి తోటి ఉద్యోగితో చెడుగా చెబుతున్నాడు. బాస్ నిన్ను తక్కువగా చూస్తున్నాడని, ప్రమోషన్ లిస్టులో పేరు కూడా లేదని రెచ్చగొట్టసాగాడు. దాంతో సదరు ఉద్యోగి.. బాస్‌పై కోపం పెంచుకుని నిజానిజాలు తెలుసుకోకుండా.. ఆవేశాన్ని నియంత్రించుకోలేక అందరిలోను బాస్‌ను నిలదీశాడు. తర్వాతి పరిణామాల గురించి ఆలోచించకుండా చేసిన ఈ పనికి అతడి ఉద్యోగం ఊడింది. ముఖ్యంగా పెద్దపెద్ద సంస్థల్లో భిన్న వ్యక్తులతో పనిచేసేవారికి ఎమోషనల్ ఇంటెలిజెన్స్(భావోద్వేగ ప్రజ్ఞ) చాలా అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు. సందర్భాన్ని, అవసరాన్ని బట్టి భావోద్వేగాలను నియంత్రించుకోవడం, ఎదుటివారి భావోద్వేగాలను అర్థం చేసుకోడం ఎమోషనల్ ఇంటెలిజెన్స్‌గా చెబుతున్నారు.

ఒత్తిడి వద్దు

బంధువుల్లో ఒకరు ఐఐటీలో చదివారనో.. తెలిసినవారి పిల్లలు మెడిసిన్‌లో సీటు సాధించారనో.. ఇష్టం లేకపోయినా వారిలా కావాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలపై రుద్దడంతోనే సమస్య మొదలవుతుంది. అసలు మన ఇంట్లో పిల్లాడికి ఏ రకమైన తెలివితేటలు ఉన్నాయో గుర్తించకుండా ఒత్తిడి చేస్తే.. తనకు ఇష్టం లేని పనిచేయలేక.. ఒత్తిడి తట్టుకోలేక.. మానసికంగా కుంగిపోతారని చెబుతున్నారు మానసిక శాస్త్రవేత్తలు. కాబట్టి ఇష్టమైన రంగం ఏదో గుర్తించి అందులో మేధస్సును పెంచుకునే ప్రయత్నం చేయడం మేలు.

జాబ్ స్కోప్

సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. సమాజ అవసరాలు మారిపోతున్నాయి. దాంతోపాటు సృజనాత్మకత కలిగిన సాంకేతిక నిపుణులకు డిమాండ్ పెరుగుతోంది. 9 టు 5 గంటలు కార్యాలయంలో కూర్చుని పని చేసే సంస్కృతికి కాలం చెల్లింది. ప్రస్తుతం అవసరాలకు అనుగుణంగా పనిచేసేవారికే డిమాండ్ ఉంది. ఇప్పుడంతా 'వర్చువల్'.. అంటే ఎక్కడి నుంచి పనిచేసినా..నాణ్యమైన సేవలు కావాలంటున్నారు. ఇందుకోసం 'డిజిటల్' విధానం బాగా ఉపయోగపడుతోంది. నేడు స్వయం ఉపాధి పొందడానికి అందుబాటులో ఉన్న అవకాశాల్లో 'వెబ్ డిజైన్' మేటిగా నిలుస్తోంది. చిన్నదో, పెద్దదో ఎవరు ఎలాంటి కొత్త వ్యాపారం ప్రారంభించినా.. వారి ఉత్పత్తుల ప్రచారం, అమ్మకాల కోసం తమకంటూ ప్రత్యేకంగా వెబ్‌సైట్ తప్పనిసరి అయింది. అందుకే వెబ్ డిజైనర్స్‌కు డిమాండ్ పెరుగుతోంది.

వెబ్ డిజైన్

- వర్చువల్ వెబ్ డిజైనర్స్‌కు డిమాండ్
- పెరిగిన మొబైల్ ఆధారిత అప్లికేషన్స్
- ఫుల్ టైమ్, పార్ట్‌టైమ్ జాబ్స్‌కు అవకాశం

వెబ్ డిజైనర్స్

ఓ సంస్థ, కార్యాలయానికి సంబంధించిన వివరాలు, కార్యకలాపాల నిర్వహణకు సృజనాత్మకమైన(కంటెంట్ అండ్ డిజైన్) ఆన్‌లైన్ వేదికను సృష్టించడమే వెబ్ డిజైనింగ్. ఇందులో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్/కోడింగ్ ఆధారంగా వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేస్తారు. ఆకర్షణ కోసం వివిధ రంగులు, ఫొటోలు, విభిన్న ఫాంట్స్‌ను ఉపయోగించడంతో పాటు చక్కటి వీడియోలు,ఆడియోలతో అవసరానికి అనుగుణంగా డిజైన్ చేస్తారు. ఇక్కడే వెబ్ డిజైనర్స్ తమ క్రియేటివిటీని చూపించాల్సి ఉంటుంది. ఇదే వారికి జాబ్ మార్కెట్‌లో డిమాండ్‌ను నిర్ణయిస్తుంది. ఎవరైతే సరికొత్త డిజైన్స్‌ను అందిస్తారో వారికి మార్కెట్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది.

విభిన్న కెరీర్స్

వెబ్ డిజైన్‌లో పనిచేసేవారు కేవలం 'వెబ్ డిజైనర్' కెరీర్‌కు మాత్రమే పరిమితం కాదు. సంబంధిత ప్రోగ్రామ్స్‌ను అనుసరించడం ద్వారా, సమాంతర డొమైన్స్‌లో స్కిల్స్ నేర్చుకోవడం ద్వారా.. వీరు యూఐ డిజైనర్(యూజర్ ఇంటర్ ఫేస్), యూఎక్స్ డిజైనర్(యూజర్ ఎక్స్‌పీరియన్స్), గ్రాఫిక్ డిజైనర్, ఇన్ఫర్మేషన్ ఆర్కిటెక్ట్, డిజైన్ రీసెర్చర్, డిజైన్ టెస్టర్, సోషల్ మీడియా డిజైనర్, ఇంటరాక్టివ్ డిజైనర్‌గా పని చేయవచ్చు. టెక్నాలజీ ఆధారిత కెరీర్ కావడంతో.. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ.. స్కిల్స్ పెంచుకునేవారికి డిమాండ్ ఏర్పడటంతోపాటు సంపాదన కూడా పెరుగుతుంది.

వర్చువల్ వరల్డ్‌లో స్కిల్స్

టెక్ యుగంలో వర్చువల్ వరల్డ్‌లో.. ఏ కెరీర్ ఎంచుకున్నా సరే డిమాండ్ అనేది స్వీయ స్కిల్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఒకసారి నేర్చుకున్న నైపుణ్యంతోనే కొనసాగుదామనుకుంటే.. పోటీలో వెనుకబడిపోవడం ఖాయం. ఎప్పటికప్పుడు కొత్త స్కిల్స్ అందిపుచ్చుకుంటూ.. టెక్నాలజీ అప్‌డేట్ అవుతుంటేనే ఇందులో నిలదొక్కుకునే అవకాశం ఉంటుంది. ఇందులో విజువల్ డిజైన్, యూఎక్స్ డిజైన్స్, క్లయింట్స్ హ్యాండ్లింగ్ వంటి నైపుణ్యాలు అవసరం అవుతాయి.

విజువల్ డిజైన్

వెబ్ 'డిజైనర్'కు డిజైనింగ్ పరిజ్ఞానం ఉన్నప్పటికీ.. డిజిటల్ పరికరాలను వినియోగించడంలో సొంత నైపుణ్యం కూడా ఉండాలి. మూడ్-బోర్డ్స్, ప్రపోర్షన్స్, డిజైన్ గ్రిడ్స్‌ను రూపొందించడంలో స్కిల్స్ అవసరం. అంతేకాకుండా విజువల్స్ రూపొందించడంలో స్పష్టత ఉండాలి.

యూఎక్స్ డిజైన్స్

యూజర్ ఎక్స్‌పీరియన్స్ డిజైన్... దీన్నే "UX డిజైన్' అని పిలుస్తారు. అంటే.. ఇది సాధారణంగా ఉపయోగించే 'గ్రాఫిక్ డిజైన్'కు భిన్నమైనది. వెబ్ డిజైనర్ విజయం తన కస్టమర్స్ అవసరాలను, వారి మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడంలోనే ఉంటుంది. వారు ఎలాంటి వెబ్‌సైట్ కావాలనుకుంటున్నారో తెలుసుకొని.. అందుకు అనుగుణంగా అదనపు హంగులు జోడించి, యూజర్స్ మెచ్చేలా సృష్టించి కస్టమర్ కోరుకున్న రీతిలో ఉందా లేదా అని పరీక్షిస్తాడు యూఎక్స్ డిజైనర్.

క్లయింట్ హ్యాండ్లింగ్

వెబ్ డిజైనర్‌కు ఉండాల్సిన ముఖ్యమైన, కీలకమైన లక్షణాల్లో ఒకటి 'క్లయింట్ మేనేజ్‌మెంట్ స్కిల్'. డిజైనర్‌గా మీరు ఒకేసారి ఒకరికంటే ఎక్కువ మంది క్లయింట్లకు సంబంధించిన ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉంటుంది. అలాంటప్పుడే క్లయింట్స్ మేనేజ్‌మెంట్ నైపుణ్యం ఉపయోగపడుతుంది. ఆయా క్లయింట్స్ బడ్జెట్‌కు తగినట్టుగా వెబ్‌సైట్ రూపొందించి ఇవ్వడం.. వర్క్‌ఫ్లో స్పృహ కలిగి ఉండటం వంటి లక్షణాలు వెబ్ డిజైనర్స్‌కు మంచి పేరు, మార్కెట్‌లో గుర్తింపు తెచ్చిపెడతాయి.

పార్ట్‌టైమ్ కొలువు

వెబ్ డిజైనింగ్‌లో ఎప్పటికప్పుడు సరికొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కేవలం కొన్ని స్కిల్స్‌తోనే అద్భుతాలు చేయాలనుకోవడం సాధ్యంకాదు. ఇందులో అంతులేని సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. నిత్యం అప్‌డేట్ అవుతూ, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరచుకుంటూ ముందుకు సాగాలి. ఇందుకోసం ఆన్‌లైన్ విధానంలో కూడా వెబ్ డిజైన్ కోర్సులు నేర్చుకోవచ్చు. వెబ్ డిజైనింగ్ ఇండస్ట్రీ కొనేళ్లుగా పూర్తి డిజిటల్ రూపంలో సాగుతోంది. మొబైల్-రెస్పాన్సివ్ వెబ్‌సైట్‌లకు డిమాండ్ పెరిగింది. దాంతో ఇందులో స్కిల్స్ ఉన్నవారు సొంతంగా ఉపాధి పొందొచ్చు. వివిధ రంగాల్లో, ఆయా కంపెనీల్లో ఫుల్‌టైమ్ లేదా పార్ట్ టైమ్ విధానంలో పనిచేసే వీలుంది.

సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా ఒక వ్యక్తిని ఉన్నత స్థితిలో నిలబెట్టేందుకు దోహదపడేది.. అతను ఎంచుకునే కెరీర్! కాబట్టి కెరీర్‌లో విజయాలను అందుకోవాలంటే.. అందులో చేరే ముందే లోతైన అధ్యయనం చేయాలి. లేకుంటే జీవితం మొత్తం ఒడిదుడుకులతో సాగుతుంది. అందుకే కెరీర్‌కు సంబంధించి ముఖ్యంగా మూడు అంశాలపై యువత దృష్టి కేంద్రీకరించాలి. అవి.. అభిరుచి, నైపుణ్యం, అవకాశాలు !! ఈ మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుంటే.. చక్కటి కెరీర్ సొంతమైనట్లే! ఇటీవల కాలంలో ఇంజనీరింగ్, మెడిసిన్‌కు ప్రత్యామ్నాయంగా ఫైనాన్స్ రంగంలో కెరీర్ అవకాశాలపై యువత మొగ్గ చూపుతోంది. ఈ నేపథ్యంలో.. ఫైనాన్స్ రంగంలో ఉద్యోగాలకు వీలు కల్పించే మూడు ముఖ్య కోర్సులు ఎంబీఏ ఫైనాన్స్, సీఏ, సీఎఫ్ఏలపై ప్రత్యేక కథనం..

ఫైనాన్స్.. షైనింగ్

ఫైనాన్స్ రంగంలో కొలువులపై యువత మొగ్గు ● సీఏ, సీఎఫ్ఏ, ఎంబీఏ ఫైనాన్స్‌లతో కెరీర్

కెరీర్ గైడెన్స్

ఫైనాన్స్ రంగాన్ని కెరీర్‌గా ఎంచుకునే ముందు అందుకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాలపై స్పష్టత తెచ్చుకోవాలి. ఎంబీఏ ఫైనాన్స్, చార్టర్డ్ అకౌంటెన్సీ (సీఏ), చార్టర్డ్ ఫైనాన్షియల్ అనలిస్ట్ వంటివి.. ఫైనాన్స్ రంగంలో మంచి భవిష్యత్తును అందించే కోర్సులుగా చెప్పొచ్చు.

ఎంబీఏ ఫైనాన్స్

కాలానికి అనుగుణంగా మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(ఎంబీఏ)లో ఎప్పటికప్పుడు కొత్త కొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కోర్సులో ఎన్ని సరికొత్త స్పెషలైజేషన్స్ వస్తున్నా.. ఎవర్‌గ్రీన్‌గా నిలుస్తుంది ఫైనాన్స్ మాత్రమే! ఈ కోర్సు కాల వ్యవధి రెండేళ్లు. ఎంబీఏ మొదటి ఏడాదికి సంబంధించి ఉండే రెండు సెమిస్టర్లలో మేనేజ్‌మెంట్ విద్యలో కోర్ సబ్జెక్టులైన నిర్వహణ సూత్రాలు, హ్యూమన్ రిసోర్సెస్, స్టాటిస్టిక్స్, అకౌంట్స్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్ వంటి సబ్జెక్టులు మేనేజ్‌మెంట్ స్కిల్స్ నేర్చుకోవడానికి ఉపయోగపడతాయి. రెండో ఏడాదికి సంబంధించి అభ్యర్థి తనకు నచ్చిన ఫైనాన్స్ స్పెషలైజేషన్‌ను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకునే ముందు ఈ స్పెషలైజేషన్‌కు సంబంధించి వివిధ కోణాల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఏడాది నుంచే కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, సమకాలీన అంశాలపట్ల అవగాహన పెంచుకోవడం వంటివి చేయాలి. ఉపాధ్యాయులు, సీనియర్లతో మంచి సంబంధాలు కలిగి ఉండాలి. దీనివల్ల నెట్‌వర్క్ పెరుగుతుంది. భవిష్యత్తులో ఉద్యోగ, వ్యాపారాల్లో నెట్‌వర్క్ ఎంబీఏ విద్యార్థులకు చాలా అవసరం.

చార్టర్డ్ అకౌంటెన్సీ(సీఏ)

చార్టర్డ్ అకౌంటెన్సీ(సీఏ) కోర్సును ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) నిర్వహిస్తుంది. ఐసీఏఐ అందించే సీఏ సర్టిఫికేట్‌కు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. సీఏ కోర్సులో సీపీటీ, ఐపీసీసీ,సీఏ ఫైనల్ అనే మూడు దశలు ఉంటాయి. ఇంటర్మీడియెట్ తర్వాత మొదటి దశ సీపీటీ(కామన్ ప్రొఫిషియన్సీ టెస్ట్) రాయడానికి అర్హత లభిస్తుంది. సీపీటీలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు సీఏలోని రెండోదశ ఇంటిగ్రేటెడ్ ప్రొఫిషియన్సీ కాంపిటెన్సీ కోర్సు(ఐపీసీసీ)కు ఎంపిక అవుతారు. ఐపీసీసీలో రెండు గ్రూపులు.. గ్రూప్-1, గ్రూప్-2, ఉంటాయి. దీనిలో రెండు గ్రూపులు కానీ లేదా ఏదైనా ఒక గ్రూప్‌కాని పూర్తిచేసిన విద్యార్థులు ప్రొఫెషనల్ చార్టర్డ్ అకౌంటెంట్ దగ్గర మూడేళ్ల పాటు ఆర్టికల్‌షిప్ పూర్తిచేయాల్సి ఉంటుంది. ఈ దశలో అనుభవంతో పాటు స్టైఫెండ్ కూడా సంపాదించుకోవచ్చు. ఆ తర్వాత సీఏ ఫైనల్ పరీక్ష ఉంటుంది. ఇది కూడా పూర్తి చేసుకుంటే.. సీఏ హోదా పొందవచ్చు.

- సీఏ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ఆర్థిక, దాని అనుబంధ రంగాల్లో అవకాశాలు లభిస్తాయి. సేవారంగం, టెలికాం,బ్యాంకింగ్, బీమా, సాఫ్ట్‌వేర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ తదితర రంగాల్లో కొలువులు సొంతం చేసుకోవచ్చు. ఆడిటింగ్, అకౌంటింగ్, ట్యాక్స్ ప్లానింగ్, టెక్నికల్ అనాలసిస్, అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ విభాగాల్లో అవకాశాలు లభిస్తాయి. ఫైనాన్స్ కంట్రోలర్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఆడిటర్ తదితర హోదాలు దక్కుతాయి. అంతేకాకుండా సొంతంగా ఆడిటర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించవచ్చు.

చార్టర్డ్ ఫైనాన్షియల్ అనలిస్ట్(సీఎఫ్ఏ)

ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న సీఎఫ్ఏ ఇన్‌స్టిట్యూట్ ఈ కోర్సు అందిస్తోంది. ఈక్విటీ రీసెర్చ్ అనాలసిస్‌కు సీఎఫ్ఏ ఉపయోగపడుతుంది. దీని ద్వారా ఇన్వెస్ట్‌మెంట్ అనాలిసిస్, పోర్ట్‌ఫోలియో అనాలిసిస్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ స్కిల్స్‌పై మంచి అవగాహన ఏర్పడుతుంది. మొత్తం మూడు దశల్లో కోర్సు ఉంటుంది. ఏదైనా డిగ్రీ పూర్తి చేసినవారు ఈ కోర్సులో చేరడానికి అర్హులు. సీఎఫ్ఏ కోర్సు పూర్తయ్యాక ఫైనాన్స్ రంగంలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు.

8 లక్షల ఐఫోన్ల విక్రయాలు

భారత్‌లో యాపిల్ రికార్డ్ సేల్స్

న్యూఢిల్లీ: ఈ ఏడాది జూలై-సెప్టెంబరు త్రైమాసికానికి భారత మార్కెట్లో దాదాపు 8 లక్షల యాపిల్ ఐఫోన్లు అమ్ముడయ్యాయని మార్కెట్ పరిశోధన సంస్థ కనాలిస్ అంటోంది. భారత్‌లో యాపిల్ విక్రయాలు జోరందుకున్నాయని, గడిచిన మూడు నెలల్లో ఈ కంపెనీ రెండంకెల వృద్ధి నమోదు చేసుకుందని పేర్కొంది. భారత్‌లోని ప్రీమియం స్మార్ట్‌ఫోన్ (రూ.30వేలకు పైగా విలువ చేసే) మార్కెట్లో వన్‌ప్లస్‌ను వెనక్కి నెట్టి యాపిల్ అగ్రస్థానానికి చేరుకుందని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ తెలిపింది. ఐఫోన్ ఎస్ఈ, ఐఫోన్ 11 విక్రయాలు ఊపందుకోవడం ఇందుకు దోహదపడినట్లు సంస్థ పేర్కొంది. సెప్టెంబరు త్రైమాసిక ఆర్థిక ఫలితాల సందర్భంగా యాపిల్ సీఈఓ టిమ్‌కుక్ సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అమెరికా, యూరప్‌తోపాటు భారత్‌లోనూ ఈసారి కంపెనీ ఆల్‌టైం రికార్డు విక్రయాలు నమోదు చేసుకుందని తెలిపారు. గడిచిన మూడు నెలలకు గాను యాపిల్ ఆదాయం సరికొత్త రికార్డు స్థాయి 6,470 కోట్ల డాలర్ల (సుమారు రూ.4.78 లక్షల కోట్లు)కు పెరిగింది.

మరిన్ని రంగాలకు పీఎల్ఐ స్కీమ్

న్యూఢిల్లీ:దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల పథకం (పీఎల్ఐ) మరిన్ని రంగాలకు విస్తరిస్తుందని, అలాగే స్వయం సమృద్ధి సాధన కోసం దేశీయ ఇన్వెస్టర్ల పెట్టుబడులకు మరింత సానుకూలమైన వాతావరణం కల్పిస్తుందని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ చెప్పారు. దేశంలో ఈ-వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందన్నారు. రోడ్లపై నడిచే వాహనాల్లో 85 శాతం టూ వీలర్లు, త్రీ వీలర్లేనని, రాబోయే కాలంలో వాటిని ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేస్తామని చెప్పారు. అలాగే టూ వీలర్లు, త్రీ వీలర్లకు చార్జింగ్ ప్రమాణాలను కూడా ఖరారు చేసినట్టు ఆయన తెలిపారు.

రిలయన్స్ లాభంలో 15 శాతం క్షీణత

క్యూ2లో రూ.9,567 కోట్లకు పరిమితం

- రూ.1.2 లక్షల కోట్లకు తగ్గిన ఆదాయం
- గండికొట్టిన ఇంధన విభాగ వ్యాపారం

న్యూఢిల్లీ: సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికానికి (క్యూ2) రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) లాభం 15 శాతం క్షీణించి రూ.9,567 కోట్లకు పరిమితమైంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి కంపెనీ లాభం రూ.11,262 కోట్లుగా నమోదైంది. రిటైల్, జియో వ్యాపారాలు మెరుగైన పనితీరు కనబర్చినప్పటికీ.. రిలయన్స్‌కు కీలకమైన ఆయిల్ టు కెమికల్ (ఓ2సీ) వ్యాపారంపై ఒత్తిడి లాభాలకు గండి కొట్టింది. గడిచిన మూడు నెలలకు గాను ఆర్ఐఎల్ మొత్తం ఆదాయం రూ.1.2 లక్షల కోట్లకు తగ్గింది. క్రితం ఏడాదిలో ఇదే సమయానికి నమోదైన రూ.1.56 లక్షల కోట్ల ఆదాయంతో పోలిస్తే భారీగా తగ్గింది. రెండో త్రైమాసికంలోనూ కరోనా సంక్షోభం కంపెనీ వ్యాపారాలపై ప్రభావం చూపిందని రిలయన్స్ పేర్కొంది.

ఏప్రిల్-జూన్ త్రైమాసికంతో పోలిస్తే గడిచిన మూడు నెలల్లో కంపెనీ పటిష్ఠమైన పని తీరు కనబర్చింది. పెట్రోకెమికల్స్, రిటైల్ వ్యాపారాలు మరింత మెరుగయ్యాయి. డిజిటల్ సేవల వ్యాపారం నిలకడగా వృద్ధి కనబరుస్తోంది. ఓ2సీ వ్యాపారానికి దేశీయంగా డిమాండ్ శరవేగంగా పుంజుకుంది. దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ సడలింపులతో రిటైల్ వ్యాపారం మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంది. గడిచిన ఆర్నెల్లలో జియో, రిటైల్ వ్యాపారాల్లో పెట్టుబడులు విక్రయం ద్వారా పలువురు వ్యూహాత్మక పెట్టుబడిదారులు రిలయన్స్ కుటుంబంలో భాగస్వాములయ్యారు. ప్రతి వ్యాపార విభాగంలోనూ వృద్ధికి దోహదపడే చర్యలను కొనసాగిస్తాం.

- ముకేశ్ అంబానీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, ఎండీ

అప్పులు.. నిల్వలు

సెప్టెంబరు 30 నాటికి ఆర్ఐఎల్‌పై స్థూల రుణ భారం రూ.2,79,251 కోట్లు. కంపెనీ వద్దనున్న నగదు నిల్వలు రూ.1,85,711 కోట్లు. ఈ మధ్య వాటాల విక్రయం ద్వారా లభించిన మరో రూ.30,210 కోట్లతో పాటు త్వరలో లభించనున్న రూ.73,586 కోట్లు. వాటాల విక్రయం ద్వారా సమకూరనున్న మొత్తం సొమ్ముకు నగదు నిల్వలనూ కలిపితే రిలయన్స్ వద్ద రుణభారం కంటే రూ.10,250 కోట్ల అదనపు నిధులున్నట్లు లెక్క.

ఓ2సీ

- జూలై-సెప్టెంబరు కాలానికి పెట్రోకెమికల్స్ వ్యాపార ఆదాయం వార్షిక ప్రాతిపదికన 23 శాతం తగ్గి రూ.29,665 కోట్లకు జారుకుంది. పన్నులు చెల్లించక ముందు లాభం 33 శాతం క్షీణించి రూ.5,964 కోట్లుగా ఉంది.
- చమురు శుద్ధి వ్యాపార నిర్వహణ లాభం లేదా ఎబిటా (వడ్డీ, పన్ను, తరుగుదల మినహాయించని లాభం) 36 శాతం క్షీణించి రూ.3,002 కోట్లకు పడిపోయింది.
- గడిచిన మూడు నెలల్లో ఒక్కో పీపా ముడి చమురు శుద్ధి ద్వారా మార్జిన్ 5.7 డాలర్లకు పడిపోయింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో నమోదైన 6.3 డాలర్ల మార్జిన్ కంటే తగ్గింది. గత ఏడాది సెప్టెంబరు త్రైమాసికంలో రిఫైనింగ్ మార్జిన్ 9.4 డాలర్లుగా ఉంది.

జియో

- సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ జియో నికర లాభం మూడింతలై రూ.2,844 కోట్లకు చేరుకుంది. క్రితం ఏడాదిలో ఇదే కాలానికి ఈ విభాగ లాభం రూ.990 కోట్లు.
- గడిచిన మూడు నెలల్లో జియో ఆదాయం వార్షిక ప్రాతిపదికన 33 శాతం పెరిగి రూ.17,481 కోట్లకు ఎగబాకింది.
- సమీక్షా కాలానికి జియో నెట్‌వర్క్‌లో 73 లక్షల మంది కొత్త కస్టమర్లు చేరారు. ఒక్కో వినియోగదారుపై ఆదాయం (ఏఆర్‌పీయూ) రూ.145కు చేరుకుంది.
- జియో సహా అన్ని డిజిటల్ సేవలను ఒకే గూటికి చేర్చుతూ ఏర్పాటు చేసిన జియో ప్లాట్‌ఫామ్ స్థూల లాభం 53 శాతం వృద్ధి చెంది రూ.8,345 కోట్లుగా నమోదైంది.

రిటైల్

- సెప్టెంబరు త్రైమాసికంలో రిలయన్స్ రిటైల్ ఆదాయం రూ.39,199 కోట్లుగా నమోదైంది. నిర్వహణ లాభం లేదా ఎబిటా వార్షిక ప్రాతిపదికన 14 శాతం తగ్గి రూ.2,009 కోట్లకు పరిమితమైంది.
- సమీక్షా కాలానికి ఈ విభాగానికి చెందిన 85 శాతం రిటైల్ స్టోర్లు తెరిచి ఉన్నాయి. కొత్తగా 232 స్టోర్ల ప్రారంభం ద్వారా మొత్తం సంఖ్య 11,931కి చేరుకుంది.

అదరగొట్టిన ఐఓసీ

- క్యూ2లో 11 రెట్లు పెరిగిన లాభం

న్యూఢిల్లీ : సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) నికర లాభం ఏకంగా పదకొండు రెట్లు పెరిగి రూ.6,237.31 కోట్లుగా నమోదైంది. రిఫైనింగ్ మార్జిన్లు పెరగటం, ఇన్వెంటరీ లాభాలు ఈ త్రైమాసికంలో కంపెనీకి ఎంతగానో కలిసివచ్చాయి. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం రూ.563.42 కోట్లుగా ఉంది. మే, జూన్ నెలల్లో తక్కువ ధరకే కొనుగోలు చేసిన క్రూడాయిల్‌ను పెట్రోలియం ఉత్పత్తుల్లోకి మార్చటంతో దాదాపు రూ.7,400 కోట్లను కంపెనీ ఆర్జించింది. సమీక్షా కాలంలో కంపెనీ మొత్తం ఆదాయం మాత్రం రూ.1.32 లక్షల కోట్ల నుంచి రూ.1.15 లక్షల కోట్లకు పడిపోయింది. కాగా ఇంధన విక్రయాలు జూన్ త్రైమాసికంతో పోల్చితే 16 శాతం పెరిగాయి. అయితే గత ఏడాది ఇదే త్రైమాసికంతో చూస్తే మాత్రం 12 శాతం తగ్గాయి. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ ప్లేస్‌మెంట్స్ లేదా డిబెంచర్ల జారీ ద్వారా రూ.20,000 కోట్లు సమీకరించేందుకు ఐఓసీ బోర్డు ఆమోదం తెలిపింది.

సువెన్ ఫార్మా రూ.600 కోట్ల పెట్టుబడులు

- త్రైమాసిక లాభం రూ.74 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): సామర్థ్య విస్తరణకు సువెన్ ఫార్మాస్యూటికల్స్ రూ.600 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. పాశమైలారం యూనిట్ సామర్థ్యం పెంపు, సూర్యాపేట యూనిట్‌లో బ్లాకుల నవీకరణ, జీడిమెట్ల నుంచి పరిశోధన, అభివృద్ధి కేంద్రాలను ఇతర ప్రాంతాలకు తరలించడానికి పెట్టుబడులు పెట్టాలని కంపెనీ నిర్ణయించింది. కొత్త టెక్నాలజీలను సొంతం చేసుకోవడానికి కూడా నిధులు కేటాయించనున్నట్లు వెల్లడించింది. కాగా సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికానికి గాను కంపెనీ ఏకీకృత ప్రాతిపదికన రూ.74.07 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఏడాది క్రితం ఇదే కాలం లాభం రూ.93 కోట్లతో పోలిస్తే 20.35 శాతం తగ్గింది. త్రైమాసిక సమీక్షా కాలంలో ఆదాయం కూడా 14.59 శాతం తగ్గి రూ.278.37 కోట్ల నుంచి రూ.237.74 కోట్లకు పరిమితమైంది.

పిట్టీ ఇంజనీరింగ్ ఆదాయం రూ.135 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో పిట్టీ ఇంజనీరింగ్ రూ.10.09 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలం లాభం రూ.7.01 కోట్లతో పోలిస్తే 43.94 శాతం పెరిగినట్లు వెల్లడించింది. సమీక్షా త్రైమాసికానికి ఆదాయం మాత్రం 6.62 శాతం తగ్గి రూ.144.51 కోట్ల నుంచి రూ.134.95 కోట్లకు చేరింది. డేటా కంపెనీలకు పవర్ సిస్టమ్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రొపల్షన్ వ్యవస్థలు వంటివి సరఫరా చేయడానికి దీర్ఘకాలిక ప్రాతిపదికన కంపెనీ చేతిలో రూ.600 కోట్ల ఆర్డర్లు ఉన్నట్లు పిట్టీ ఇంజనీరింగ్ సీఎండీ శరద్ బి పిట్టీ తెలిపారు.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

30వ తేదీకి..		విజయవాడ	505
హైదరాబాద్	480	విశాఖపట్నం	490
31వ తేదీకి..		వరంగల్	482
చిత్తూరు	513	డజను గుడ్లు రూ. 72	
గోదావరి	505		

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	104	విజయవాడ	110
వరంగల్	104	గుంటూరు	110
మహబూబ్‌నగర్	104	ఒంగోలు	110
కరీంనగర్	104	చిత్తూరు	107
కర్నూలు	104	నెల్లూరు	107
విశాఖపట్నం	103	అనంతపురం	106
గోదావరి	110		

క్రెడిట్ కార్డ్ కంపెనీలకు కొవిడ్ కష్టాలు

ప్రమాదంలో రూ.1.04 లక్షల కోట్ల చెల్లింపులు



న్యూఢిల్లీ: కొవిడ్-19 మహమ్మారి క్రెడిట్ కార్డు కంపెనీలకు చుక్కలు చూపిస్తోంది. మాంద్య పరిస్థితులు నెలకొన్న సమయంలో పులి మీద పుట్రలా వచ్చిన కరోనాతో పలువురు ఉ ద్యోగాలు కోల్పోగా... కొంతమంది వేతనాలు గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో క్రెడిట్ కార్డులు ఉన్న వారు బకాయిలు తీర్చడం చాలా కష్టంగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు ముగిసే నాటికి ఈ బకాయిల మొత్తం ఎంత లేదన్నా రూ.1.04 లక్షల కోట్ల వరకు ఉంటాయని అంచనా. ఇందులో ఎంత మొత్తానికి గండి పడుతుందోనని బ్యాంకులు, క్రెడిట్ కార్డు కంపెనీలు భయపడుతున్నాయి.

మొండి పద్దుల భయం

క్రెడిట్ కార్డు కంపెనీలపై మొండి బకాయిల ప్రభావం ఇప్పటికే కనిపిస్తోంది. సెప్టెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో ఎస్‌బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్.. కంపెనీ స్థూల మొండి బకాయిలు ఏకంగా 4.29 శాతానికి చేరాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు. మిగతా కంపెనీల పరిస్థితీ దాదాపు ఇదేలా ఉంది. ఆరు నెలల మారటోరియం, రెండేళ్ల పాటు బకాయిల చెల్లింపులను పునర్ వ్యవస్థీకరించడం లేకపోతే క్రెడిట్ కార్డు కంపెనీల అసలు ఎన్‌పీఏలు ఎంతో మరింత స్పష్టంగా తెలిసేవి.

రెమిటెన్స్‌లు 9% తగ్గొచ్చు

ప్రపంచ బ్యాంక్ అంచనా

వాషింగ్టన్: ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపే నిధులు (రెమిటెన్స్) ఈ ఏడాది 9 శాతం తగ్గి 7,600 కోట్ల డాలర్లకు (సుమారు రూ.5,62,400 కోట్లు) పరిమితం కావచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. కరోనా సంక్షోభం, ప్రపంచ ఆర్థిక మాద్యం రెమిటెన్స్‌ల రాకకు గండికొట్టనుందని తాజా నివేదికలో పేర్కొంది. అయినప్పటికీ అత్యధికంగా రెమిటెన్స్‌లు అందుకునే దేశాల్లో ఈ ఏడాదీ భారత్‌దే అగ్రస్థానమని.. చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్, ఈజిప్ట్ టాప్-5లో కొనసాగనున్నట్లు ప్రపంచ బ్యాంక్ తెలిపింది. మరిన్ని ముఖ్యాంశాలు..

- ఇతర దేశాలకు వలసపోయిన కార్మికులు స్వదేశానికి పంపే నిధులు 2019 నాటి కరోనా పూర్వ స్థాయితో పోలిస్తే 2021 నాటికి 14 శాతం తగ్గవచ్చని అంచనా.
- ఈ ఏడాది మధ్య, అల్పాదాయ దేశాలకు రెమిటెన్స్‌ల ప్రవాహం 7శాతం తగ్గి 50,800 కోట్ల డాలర్లకు పరిమితం కానుంది. 2021లో మరో 7.5 శాతం తగ్గి 47,000 కోట్ల డాలర్లకు పడిపోవచ్చు.
- కార్మికులు ఎక్కువగా వలసపోయే దేశాల్లో ఆర్థిక వృద్ధి, ఉద్యోగ కల్పన బలహీనపడటంతో పాటు ముడి చమురు ధరల తగ్గుదల, అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రెమిటెన్స్‌లు అందుకునే దేశాల కరెన్సీ మారకం రేటు బలహీనపడటం మొత్తంగా రెమిటెన్స్‌ల తగ్గుదలకు కారణం కానున్నాయి.
- ఈ ఏడాదితో పాటు వచ్చే సంవత్సరంలో రెమిటెన్స్‌ల తగ్గుదల ప్రపంచంలోని అన్ని రీజియన్లను ప్రభావితం చేయనుంది.

దిక్సూచి

కోర్సులు

పీజీ డిప్లొమా ఇన్ టెలివిజన్ జర్నలిజం
- అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఏదైనా డిగ్రీ / పీజీ ఉత్తీర్ణత.
- కోర్సు కాలవ్యవధి: ఏడాది

పీజీ డిప్లొమా ఇన్ జ్యోతిర్వాస్తు
- అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఏదైనా డిగ్రీ / పీజీ ఉత్తీర్ణత.
- కోర్సు కాలవ్యవధి: ఏడాది

డిప్లొమా ఇన్ లైట్ మ్యూజిక్
- అర్హత: తెలుగు రాయడం, చదవడంతో పాటు మ్యూజిక్ ఆప్టిట్యూడ్ ఉండాలి.
- కోర్సు కాలవ్యవధి: రెండేళ్లు

డిప్లొమా ఇన్ ఫిల్మ్ రైటింగ్
- పదో తరగతి లేదా తత్సమాన అర్హత పరీక్షలో ఉత్తీర్ణత.
- కోర్సు కాలవ్యవధి: ఏడాది

డిప్లొమా ఇన్ జ్యోతిషం
- అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత పరీక్షలో ఉత్తీర్ణత.
- కోర్సు కాలవ్యవధి: ఏడాది

సర్టిఫికెట్ కోర్సు ఇన్ జ్యోతిషం
- అర్హత: పదో తరగతి లేదా తత్సమాన అర్హత పరీక్షలో ఉత్తీర్ణత.
- కోర్సు కాలవ్యవధి: ఏడాది

సంగీత విశారద
- అడ్మిషన్ పొందేనాటికి 12 ఏళ్లు నిండి ఉండాలి.
- కోర్సు కాలవ్యవధి: ఆరేళ్లు.

సర్టిఫికెట్ కోర్సు ఇన్ మోడ్రన్ తెలుగు
- అర్హత: పదో తరగతి లేదా తత్సమాన అర్హత పరీక్షలో ఉత్తీర్ణత.
- కోర్సు కాలవ్యవధి: ఏడాది

తెలుగు విశ్వవిద్యాలయం దూరవిద్య కోర్సులు

హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం ద్వారా 2020 - 21 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

సమాచారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: నవంబరు 30
రూ.200 అపరాధ రుసుంతో చివరి తేదీ: డిసెంబరు 31
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.300
వెబ్‌సైట్: www.teluguuniversity.ac.in



డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

విజయవాడలోని సాంకేతిక విద్యా విభాగం డిప్లొమా ఇన్ ఫార్మసీ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విభాగాల్లో లేటరల్ ఎంట్రీకి కూడా దరఖాస్తులు కోరుతోంది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తారు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

కోర్సు వ్యవధి రెండేళ్లు

డిప్లొమా ఇన్ ఫార్మసీ

- **అర్హత:** ఎంపీసీ, బైపీసీ గ్రూపులతో ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఉండాలి. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ తదితర సిలబస్‌లతో పన్నెండో తరగతి ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. స్టేట్ / నేషనల్ ఓపెన్ స్కూల్ అభ్యర్థులూ అర్హులే.
- మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ విభాగంలో ఇంటర్ ఒకేషనల్ కోర్సు చేసిన అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు.
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. ఎంపీసీ, బైపీసీ అభ్యర్థులకు సమానంగా సీట్ల కేటాయింపు ఉంటుంది.
- మేథ్స్ అభ్యర్థులు లేని సందర్భంలో ఆ సీట్లను బయాలజీ అభ్యర్థులకు కేటాయిస్తారు.
- ఇంటర్ / తత్సమాన పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగానే అభ్యర్థుల మెరిట్ నిర్ణయించి ప్రవేశాలు కల్పిస్తారు.
- ప్రభుత్వ, ఎయిడెడ్ పాలిటెక్నిక్ కళాశాలల్లో కోర్సు ఫీజు 4,700; ప్రైవేటు డీఫార్మసీ సంస్థల్లో కోర్సు ఫీజు: రూ.25,000.
- దరఖాస్తు ఫీజు: రూ.400
- దరఖాస్తు ప్రారంభం: నవంబరు 2 నుంచి
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: నవంబరు 15
- కౌన్సిలింగ్ తేదీ: నవంబరు 18

పాలిటెక్నిక్ లేటరల్ ఎంట్రీ

- దీన్ని ఇంటర్ ఒకేషనల్ కోర్సు అభ్యర్థులకు ప్రత్యేకించారు.
- మూడేళ్ల డిప్లొమా కోర్సులో రెండో ఏడాదికి ప్రవేశం కల్పిస్తారు.
- ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, సివిల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకానికల్, ఆటోమొబైల్, కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగాలతోపాటు గార్మెంట్ టెక్నాలజీ, కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్, ప్రింటింగ్ టెక్నాలజీ వంటి నాన్-ఇంజనీరింగ్ విభాగాలూ అందుబాటులో ఉన్నాయి.
- **అర్హత:** ఇంటర్ ఒకేషనల్ కోర్సు; మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలతో బ్రిడ్జ్ కోర్సు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- దరఖాస్తు ఫీజు: రూ.400
- కౌన్సిలింగ్ ఫీజు: రూ.700
- ఆఖరు తేదీ: నవంబరు 10
- మెరిట్ జాబితా విడుదల: నవంబరు 13

వెబ్‌సైట్: http://sbtetap.gov.in/Screens/Notifications.aspx

ఈసీఐఎల్‌లో టెక్నికల్ ఆఫీసర్లు

హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉన్న ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ యూనిట్లలో టెక్నికల్ ఆఫీసర్, లైజన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 25 పోస్టులు ఉన్నాయి. రెండేళ్ల కాలానికి ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనుంది.

- **పోస్టుల వివరాలు**

టెక్నికల్ ఆఫీసర్(24): హైదరాబాద్ 11, భటిండా 8, న్యూఢిల్లీ 1, ముంబై 3, లోనావాలా 1. **లైజన్ ఆఫీసర్:** భటిండా 1.

- **వేతన శ్రేణి:** టెక్నికల్ ఆఫీసర్ రూ.23,000, లైజన్ ఆఫీసర్ రూ.75,000 + టెలిఫోన్ ఎక్స్‌పెన్సెస్ కోసం రూ.1000.
- **వయసు:** 2020 సెప్టెంబరు 30 నాటికి టెక్నికల్ ఆఫీసర్ పోస్టుకు 30 ఏళ్లు, లైజన్ ఆఫీసర్ పోస్టుకు 50 ఏళ్లు గరిష్ఠ వయోపరిమితిగా నిర్ణయించారు. రిజర్వ్‌డ్ వర్గాలవారికి ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి.
- **ఎంపిక:** అకడమిక్ మార్కులు (బీఈ / బీటెక్), గత అనుభవం, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
- చివరి తేదీ: నవంబరు 3
- వెబ్‌సైట్: http://www.ecil.co.in/

బోధనా సిబ్బంది

తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలలో బోధనా సిబ్బంది నియామకానికి ఎన్.జి. రంగా వర్సిటీ ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- ఖాళీలు: 3
- ఉద్యోగాలు: టీచింగ్ అసోసియేట్లు 2, టీచింగ్ అసిస్టెంట్ 1
- ఒప్పంద వ్యవధి: 11 నెలలు
- అర్హత: అసోసియేట్‌కు ఎంఎస్సీ అగ్రికల్చరల్ (జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ / ఆగ్రోనమీ / సాయిల్ సైన్స్ / ఎంటమాలజీ / పాథాలజీ / సీడ్ టెక్నాలజీ / ఎక్స్‌టెన్షన్) ఉత్తీర్ణులై ఉండాలి. అసిస్టెంట్‌కు బీఎస్సీ (అగ్రికల్చర్) పూర్తయి ఉండాలి. బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- వయసు: పురుషులకు 30, మహిళలకు 40 ఏళ్లు మించకూడదు.
- వేతనం: అసోసియేట్‌కు రూ.27,000; అసిస్టెంట్‌కు రూ.23,000
- ఇంటర్వ్యూ తేదీ: నవంబరు 10
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: నవంబరు 7
- ఈ మెయిల్: aptrmp@gmail.com
- వెబ్‌సైట్: angrau.ac.in

ప్రోగ్రామ్ మేనేజర్

నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ (నాస్కామ్) విశాఖపట్నం కేంద్రంలో ప్రోగ్రామ్ మేనేజర్ నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగం: డిజిటల్ హెల్త్ కేర్, ఇండస్ట్రీ 4.0
- అర్హత: ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంబీఏ అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది. మేనేజ్‌మెంట్, ప్రీ సేల్స్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్ అవగాహన అవసరం. హెల్త్‌కేర్ విభాగాల్లో అనుభవం తప్పనిసరి.
- ఆఖరు తేదీ: నవంబరు 8
- వెబ్‌సైట్: nasscom.in

'మేనేజ్'లో పీజీడీఎం

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) 2021 - 23 విద్యా సంవత్సరానికి పీజీ డిప్లొమా ప్రోగ్రాములో ప్రవేశానికి ప్రకటన విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు: పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి - బిజినెస్ మేనేజ్‌మెంట్)

అర్హత: కనీసం 50 శాతం మార్కులు / తత్సమాన సీజీపీఏతో బ్యాచిలర్స్ డిగ్రీ (అగ్రికల్చరల్ సైన్స్/అగ్రికల్చర్ సంబంధిత సబ్జెక్టులు) ఉత్తీర్ణతతో పాటు వాలిడ్ క్యాట్-2020 స్కోర్.
ఎంపిక విధానం: వాలిడ్ క్యాట్ - 2020 స్కోర్, పర్సనల్ ఇంటర్వ్యూ, ఎస్సే రైటింగ్, గ్రూప్ డిస్కషన్, అనుభవం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: డిసెంబరు 31
చిరునామా: Principal Coordinator - PGDM (ABM), National Institute Of Agricultural Extension Management (MANAGE), Rajendranagar, Hyderabad - 500 030.
వెబ్‌సైట్: https://www.manage.gov.in/

ఈనాడు ప్రతిభ

శనివారం అక్టోబరు 31, 2020 ■ e-mail: help@eenadupratibha.net

ద్రవరూపంలో ఓజోన్ వాయువు ఏ రంగులో ఉంటుంది...?

16 వ గ్రూప్ మూలకాలు

ఆవర్తన పట్టికలో '16వ గ్రూప్' మూలకాలు లేదా ఆక్సిజన్ కుటుంబం మూలకాల్లో ఆక్సిజన్ (O), సల్ఫర్ (S), సెలీనియం (Se), టెల్లూరియం (Te), పొలోనియం (Po), లివర్‌మోరియం (Lv) ఉంటాయి. 16వ గ్రూప్ మూలకాలను చాల్కోజన్‌లు అని కూడా అంటారు. చాల్కోజన్ అంటే ఖనిజాలను ఏర్పరిచేవి అని అర్థం.

- 16వ గ్రూప్ మూలకాల్లో ఆక్సిజన్, సల్ఫర్‌లు విరివిగా లభిస్తాయి. భూపటలంలో అత్యంత సమృద్ధిగా లభించే మూలకం ఆక్సిజన్. భూపటలంలో ఆక్సిజన్ ద్రవ్యరాశి శాతం 46.6%, వాతావరణంలో ఆక్సిజన్ ఘనపరిమాణాత్మక శాతం 20.95% గా ఉంటుంది.

సల్ఫర్: ఇది భూపటలంలో జిప్సం, ఎప్సం లవణం, బెరైట్ లాంటి సల్ఫేట్ ఖనిజాల రూపంలో; గెలీనా, జింక్‌బ్లెండ్, కాపర్ పైరైటీస్ లాంటి సల్ఫైడ్ ఖనిజాల రూపంలో లభిస్తుంది.

- సెలీనియం, టెల్లూరియం మూలకాలు చాలా స్వల్పంగా లభిస్తాయి. పొలోనియం రేడియోధార్మికతను కలిగి ఉంటుంది.

రచయిత
పి. భానుప్రకాష్
అసిస్టెంట్ ప్రొఫెసర్

- 16వ గ్రూప్ మూలకాల సాధారణ ఎలక్ట్రాన్ విన్యాసం ns^2np^4. అన్ని 16వ గ్రూప్ మూలకాల బాహ్యకక్ష్యలో ఎలక్ట్రాన్ విన్యాసం సారూప్యంగా ఉంటుంది. దీంతో వాటి రసాయన ధర్మాలు కూడా సారూప్యంగా ఉంటాయి. ఈ మూలకాలు రెండు ఎలక్ట్రాన్లను గ్రహించి ఉత్కృష్ట వాయు విన్యాసాలను పొందుతాయి. వీటి సాధారణ ఆక్సీకరణ స్థితి –2.
- **ఆక్సిజన్ ప్రదర్శించే ఆక్సీకరణ స్థితులు:** –2, –1, +1, +2.
- 16వ గ్రూప్‌లో మిగిలిన మూలకాలు –2, +2, +4, +6 ఆక్సీకరణ స్థితులను ప్రదర్శిస్తాయి.
- ఆక్సిజన్, సల్ఫర్, సెలీనియం అలోహాలు. టెల్లూరియం అర్ధలోహం. పొలోనియం స్పష్టమైన లోహం.
- ఆక్సిజన్ మినహా మిగిలిన 16 గ్రూప్ మూలకాలన్నీ ఘనపదార్థాలే.
- సాధారణ ఉష్ణోగ్రత, పీడనాల వద్ద ఆక్సిజన్ ద్విపరమాణుక వాయువు (O_2). దీని అణువులో బలమైన O = O ద్విబంధం ఉంటుంది. అందువల్ల ఆక్సిజన్ అణువుల మధ్య అంతరణుక (Intermolecular) ఆకర్షణ బలాలు బలహీనంగా ఉంటాయి. కాబట్టి O_2 అణువుల మధ్య దూరం ఎక్కువగా ఉండి, వాయుస్థితిలో ఉంటుంది.

కాటనేషన్ సామర్థ్యం (Catenation Capacity)

ఒక మూలకానికి చెందిన పరమాణువులు గొలుసులుగా లేదా వలయాలుగా ఏర్పడే సామర్థ్యాన్ని 'కాటనేషన్' అంటారు. కార్బన్, సిలికాన్, సల్ఫర్, ఫాస్ఫరస్ మొదలైన మూలకాలు కాటనేషన్ సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

గ్రూప్ -16 మూలకాల్లో సల్ఫర్, సెలీనియంలకు అష్ట పరమాణుక వలయాలను ఏర్పరిచే తత్వం ఎక్కువగా ఉంటుంది.



(S_8 - వలయ నిర్మాణం)
(క్రౌన్ విన్యాసం)

రూపాంతరత

ఒక మూలకం రెండు లేదా అంతకంటే ఎక్కువ భౌతిక రూపాల్లో ఉండి, వేర్వేరు భౌతిక ధర్మాలను ప్రదర్శించే దృగ్విషయాన్ని 'రూపాంతరత' (Allotropy) అంటారు. గ్రూప్ - 16 మూలకాలన్నీ రూపాంతరతను ప్రదర్శిస్తాయి.

★ ఆక్సిజన్‌కు రెండు రూపాంతరాలు ఉంటాయి.
i) డైఆక్సిజన్ ii) ఓజోన్

★ సల్ఫర్‌కు అనేక రూపాంతరాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి: i) రాంబిక్ సల్ఫర్ (α - సల్ఫర్), ii) మోనోక్లినిక్ సల్ఫర్ (β - సల్ఫర్) - ఇవి రెండూ స్ఫటిక రూపాంతరాలు.

iii) ప్లాస్టిక్ సల్ఫర్ (γ - సల్ఫర్) - ఇది అస్ఫటిక రూపాంతరం.

డైఆక్సిజన్

- డైఆక్సిజన్ రంగు, వాసన లేని వాయువు (O_2). ఇది స్థిరమైంది, పారా అయస్కాంత స్వభావం కలిగి ఉంటుంది.
- ప్రయోగశాలలో క్లోరేట్‌లు, నైట్రేట్‌లు, పర్మాంగనేట్‌లు లాంటి ఆక్సిజన్ కలిగిన లవణాలను వేడిచేయడం ద్వారా డైఆక్సిజన్ (O_2)ను పొందొచ్చు.



ఆర్ఆర్‌బీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ సైన్స్ – కెమిస్ట్రీ

- పారిశ్రామికంగా డైఆక్సిజన్‌ను గాలిని ద్రవీకరించి, అంశిక స్వేదనానికి గురిచేసి తయారు చేస్తారు.
- డైఆక్సిజన్ బంగారం, ప్లాటినం లాంటి లోహాలు, ఉత్కృష్ట వాయువులతో మినహా అనేక లోహాలు, అలోహాలతో నేరుగా చర్య జరుపుతుంది.
- ఆక్సిజన్ మరొక మూలకంతో సంయోగం చెంది, ఏర్పరిచే యుగ్మ సమ్మేళనాన్ని ఆక్సైడ్ అంటారు. వీటిని ఆమ్ల, క్షార స్వభావం ఆధారంగా నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి: i) ఆమ్ల ఆక్సైడ్ ii) క్షార ఆక్సైడ్ iii) తటస్థ ఆక్సైడ్ iv) ద్విస్వభావ ఆక్సైడ్

ఆమ్ల ఆక్సైడ్‌లు: నీటిలో కరిగి ఆమ్లాన్ని ఏర్పరిచే ఆక్సైడ్‌లను ఆమ్ల ఆక్సైడ్‌లు అంటారు. ఉదా: సల్ఫర్ డైఆక్సైడ్, సల్ఫర్ ట్రైఆక్సైడ్, కార్బన్‌డైఆక్సైడ్, డైనైట్రోజన్ పెంటాక్సైడ్

క్షార ఆక్సైడ్‌లు: నీటిలో కరిగి క్షారాన్ని ఏర్పరిచే ఆక్సైడ్‌లను క్షార ఆక్సైడ్‌లు అంటారు. ఉదా: సోడియం ఆక్సైడ్, కాల్షియం ఆక్సైడ్, పొటాషియం ఆక్సైడ్.

తటస్థ ఆక్సైడ్‌లు: నీటిలో కరిగి ఆమ్లం లేదా క్షారాన్ని ఏర్పరచని ఆక్సైడ్‌లను తటస్థ ఆక్సైడ్‌లు అంటారు. ఇవి ఆమ్లం, క్షారంతో చర్య జరపవు. ఉదా: నైట్రస్ ఆక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్.

ద్విస్వభావ ఆక్సైడ్‌లు: ఆమ్లం లేదా క్షారంతో చర్య జరిపే ఆక్సైడ్‌లను ద్విస్వభావ ఆక్సైడ్‌లు అంటారు. ఉదా: జింక్ ఆక్సైడ్, అల్యూమినియం ఆక్సైడ్.

డైఆక్సిజన్ ఉపయోగాలు

- జీవుల శ్వాసక్రియకు, పదార్థాల దహనక్రియకు ఆక్సిజన్ (O_2) ముఖ్యం.
- మొక్కలు కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి.
- నీటి నాణ్యతను తెలిపే ముఖ్యమైన సూచికల్లో నీటిలో కరిగిఉన్న ఆక్సిజన్ (Dissolved Oxygen - DO) ఒకటి. సముద్రజీవులు, జలచరాల మనుగడకు నీటిలో కరిగిన ఆక్సిజన్ అవసరం. చల్లని, శుద్ధ నీటిలో కరిగిఉన్న ఆక్సిజన్ గాఢత 6.5 - 9 ppm మధ్యలో ఉంటుంది. నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ పరిమాణం 6 ppm కంటే తగ్గితే చేపలు జీవించలేవు.
- ప్రమాణ ఘనపరిమాణం ఉన్న నీటిలోని కర్బన, అకర్బన రసాయన పదార్థాలను ఆక్సీకరణం చెందించడానికి అవసరమయ్యే ఆక్సిజన్ పరిమాణాన్ని 'రసాయనిక ఆక్సిజన్ అవసరం' అంటారు.
- ప్రమాణ ఘనపరిమాణం ఉన్న నీటిలోని సూక్ష్మజీవులు 20°C వద్ద అయిదు రోజుల కాల వ్యవధిలో సేంద్రీయ వ్యర్థ పదార్థాలను ఆక్సీకరణం చెందించడానికి వినియోగించుకునే ఆక్సిజన్ పరిమాణాన్ని 'జీవ రసాయన ఆక్సిజన్ అవసరం' అంటారు. శుద్ధ నీటిలో జీవ రసాయన ఆక్సిజన్ అవసరం విలువ 5 ppm కంటే తక్కువగా ఉంటుంది.
- 'గ్యాస్ వెల్డింగ్' లో ఆక్సిజన్, ఎసిటిలీన్ మిశ్రమాన్ని ఉపయోగిస్తారు. ఆక్సీఎసిటిలీన్ వాయువును మండించినప్పుడు వెలువడే 3500°C ఉష్ణ జ్వాలను లోహాలను వెల్డింగ్ చేసేందుకు ఉపయోగిస్తారు.
- పర్వతారోహణలో, సముద్రఅంతర్భాగంలో పరిశోధనలు చేసేటప్పుడు, వైద్యశాలల్లో ఆక్సిజన్ సిలిండర్లను శ్వాసక్రియకు వాడతారు.

ఓజోన్

ఓజోన్ ఆక్సిజన్ రూపాంతరం. దీని రసాయన అణుఫార్ములా O_3. సముద్ర మట్టం నుంచి 20 కి.మీ. ఎత్తులో, అంటే స్ట్రాటో ఆవరణంలో, సూర్యకాంతి సమక్షంలో వాతావరణంలోని ఆక్సిజన్ నుంచి ఓజోన్ ఏర్పడుతుంది.

✸ సాధారణ ఉష్ణోగ్రత, పీడనాల వద్ద ఓజోన్ లేత నీలిరంగు కలిగిన వాయువు. ఇది ద్రవ రూపంలో ముదురు నీలిరంగులో, ఘన స్థితిలో ఊదా-నలుపు రంగుతో ఉంటుంది.

✸ పాదరసం (మెర్క్యురీ) లోహద్యుతి కలిగి ఉంటుంది, గాజుపై అంటుకోదు. ఓజోన్ సమక్షంలో పాదరసం తన లోహద్యుతి, ద్రవ వక్రతలాన్ని (meniscus) కోల్పోయి గాజు పాత్రల గోడలకు అంటుకుంటుంది. దీన్ని 'టెయిలింగ్ ఆఫ్ మెర్క్యురీ' అంటారు. దీనికి కారణం మెర్క్యురీ, వెండి మొదలైన లోహాలను ఓజోన్ ఆక్సీకరణం చేసి, వాటి అనురూప ఆక్సైడ్‌లుగా మారుస్తుంది.

ఓజోన్ ఉపయోగాలు

- ఓజోన్‌ను క్రిమిసంహారిణిగా ఉపయోగిస్తారు.
- నీటిని శుభ్రంచేయడం (స్టెరిలైజ్ చేయడం)లో ఓజోన్‌ను వాడతారు.
- సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన అతి నీలలోహిత కిరణాలు (UV-radiation) భూఉపరితలాన్ని తాకకుండా ఓజోన్ పొర రక్షిస్తూ ఉంటుంది.
- కర్బన సమ్మేళనాల్లో అసంతృప్తతను (Unsaturation) గుర్తించడానికి; పిండి పదార్థాలు, దంతాలను విరంజనం చేయడానికి కూడా ఓజోన్‌ను వాడతారు.
- సూపర్‌సోనిక్ జెట్ విమానాల నుంచి విడుదలయ్యే ఉద్గారాల్లోని నైట్రోజన్ ఆక్సైడ్‌లే వాతావరణంలో ఓజోన్ గాఢత తగ్గడానికి ప్రధాన కారణం. రిఫ్రిజిరేటర్, ఎయిర్‌కండిషనర్ (AC) కంప్రెషర్‌లలో శీతలీకరణ వాయువుగా ఉపయోగించే క్లోరోఫ్లోరోకార్బన్‌లు కూడా ఓజోన్ పొర క్షీణతకు ముఖ్య కారణం. దీని క్షీణత వల్ల కంటి శుక్లాలు ఏర్పడటం, చర్మ క్యాన్సర్, చేపల ఉత్పత్తికి నష్టం కలగడం లాంటి దుష్ప్రభావాలు చోటుచేసుకుంటాయి.

మాదిరి ప్రశ్నలు

1. 16వ గ్రూప్ మూలకాల్లో కొత్తగా చేర్చిన మూలకం?
   1) ఆక్సిజన్ 2) సల్ఫర్
   3) నైట్రోజన్ 4) లివర్‌మోరియం
2. భూ పటలంలో అత్యంత సమృద్ధిగా లభించే మూలకం?
   1) నైట్రోజన్ 2) ఆక్సిజన్
   3) ఫాస్ఫరస్ 4) బోరాన్
3. వాతావరణంలో ఆక్సిజన్ వాయువు లభించే ఘనపరిమాణాత్మక శాతం ఎంత?
   1) 78.08% 2) 20.95%
   3) 46.60% 4) 0.93%
4. అగ్నిపర్వతాల్లో లభించే సల్ఫర్ నిక్షేపాలు కింది ఏ వాయువు నుంచి రూపాంతరం చెందుతాయి?
   1) హైడ్రోజన్ సల్ఫైడ్
   2) హైడ్రోజన్ పెరాక్సైడ్
   3) కాపర్ సల్ఫైడ్ 4) జింక్ సల్ఫైడ్
5. కింది 16వ గ్రూప్ మూలకాల్లో రేడియోధార్మిక మూలకం ఏది?
   1) సల్ఫర్ 2) ఆక్సిజన్
   3) యురేనియం 4) పొలోనియం
6. ఏ గ్రూప్ మూలకాల బాహ్యకర్పరంలో ఆరు ఎలక్ట్రాన్లు ఉంటాయి?
   1) 14వ గ్రూప్ 2) 15వ గ్రూప్
   3) 16వ గ్రూప్ 4) 18వ గ్రూప్
7. ఫ్లోరిన్ తర్వాత అత్యధిక రుణ విద్యుదాత్మకత కలిగిన మూలకం?
   1) ఆక్సిజన్ 2) క్లోరిన్ 3) సల్ఫర్ 4) కార్బన్
8. 16వ గ్రూప్ మూలకాల సాధారణ ఆక్సీకరణ స్థితి ఏది?
   1) +2 2) –2 3) 0 4) +1
9. నీటిలో ఆక్సిజన్ ద్రవ్యరాశి శాతం ఎంత?
   1) 21% 2) 46% 3) 89% 4) 65%
10. కింది వాటిలో సల్ఫర్ బహు పరమాణుక అణువు ఏది?
    1) S_2 2) S_4 3) S_6 4) S_8
11. కింది మూలకాల్లో అత్యధిక కాటనేషన్ సామర్థ్యం ప్రదర్శించేది ఏది?
    1) ఆక్సిజన్ 2) సెలీనియం
    3) సల్ఫర్ 4) టెల్లూరియం
12. కార్బోజెన్ మిశ్రమం అంటే?
    1) 5% ఆక్సిజన్, 95% కార్బన్‌డైఆక్సైడ్
    2) 95% ఆక్సిజన్, 5% కార్బన్‌డైఆక్సైడ్
    3) 50% ఆక్సిజన్, 50% కార్బన్‌డైఆక్సైడ్
    4) 20% ఆక్సిజన్, 80% కార్బన్‌డైఆక్సైడ్
13. కింది వాటిని జతపరచండి.

గ్రూప్ – 16 మూలకం	స్వభావం
A) ఆక్సిజన్	(i) అర్ధలోహం
B) టెల్లూరియం	(ii) లోహం
C) పొలోనియం	(iii) అలోహం

    1) A-iii, B-i, C-ii 2) A-iii, B-ii, C-i
    3) A-ii, B-i, C-iii 4) A-i, B-iii, C-ii
14. ఓజోన్ పొర క్షీణతకు కారణమైన పదార్థాలు?
    1) క్లోరోఫ్లోరో కార్బన్లు 2) ఫ్రియాన్‌లు
    3) నైట్రిక్ ఆక్సైడ్ 4) పైవన్నీ
15. ఓజోన్ రసాయన ఫార్ములా?
    1) O_2 2) O_4 3) O_3 4) O_5
16. సహజ రబ్బరును గట్టిపరిచే వల్కనీకరణ ప్రక్రియలో ఉపయోగించే పదార్థం?
    1) సోడియం 2) సల్ఫర్
    3) స్ట్రాన్షియం 4) బేరియం

జవాబులు

1-4	4-1	7-1	10-4	13-1	16-2
2-2	5-4	8-2	11-3	14-4	
3-2	6-3	9-3	12-2	15-3	

Existing relations are always FALSE!

SYLLOGISM

Basic Concepts

NOTE: ☆ Restatements always false.

☆ If any conclusion is false in any one diagram (B.D + P.D), that conclusion is always false.

☆ If any conclusion is true in all the diagrams (B.D + P.D), that conclusion is always true.

☆ If statement/ statements are in +VE, conclusions are in –VE: then that –VE conclusions are always false (VISE-VERSA).

ALL

Statements: All A are B.
All B are C.

Basic diagram: **Possible diagram:**





Conclusions: 1. All A are B (False)
2. All A are C (True)
3. All B are C (False)
4. All C are A (False)
5. All C are B (False)
6. All B are A (False)

Conclusions:
1. Some A are B (True)
2. Some A are C (True)
3. Some B are C (True)
4. Some C are A (True)
5. Some C are B (True)
6. Some B are A (True)

Writer
A. Anjaneyulu
Senior Faculty, RACE

Conclusions: 1. Some A are not B (False)
2. Some A are not C (False)
3. Some B are not C (False)
4. Some C are not A (False)
5. Some C are not B (False)
6. Some B are not A (False)

Conclusions: 1. No A are B (False)
2. No A are C (False)
3. No B are C (False)
4. No C are A (False)
5. No C are B (False)
6. No B are A (False)

SOME

Statement: Some A are B

Basic diagram:



Possible diagrams:



Conclusions: 1. All A are B (False)
2. All B are A (False)
3. Some A are B (False)
4. Some B are A (True)
5. No A is B (False)
6. No B is A (False)
7. Some A are not B (False)
8. Some B are not A (False)

NO

Statement: No A is B.



Conclusions: 1. All A are B (False)
2. All B are A (False)
3. Some A are B (False)
4. Some B are A (False)
5. No A is B (True)
6. No B is A (True)
7. Some A are not B (True)
8. Some B are not A (True)

SOME NOT

Statement: Some A are not B

Basic diagram:



Possible Diagrams:



Conclusions: 1. All A are B (False)
2. All B are A (False)
3. Some A are B (False)
4. Some B are A (False)
5. No A is B (False)
6. No B is A (False)
7. Some A are not B (False)
8. Some B are not A (False)

EITHER OR CASE

Conditions:

✪ Given 2 conclusions must be false individually.

BANK EXAMS
REASONING

✪ Elements must be same in both the conclusions.

✪ Complimentary pair must be available in both the conclusions.

COMPLIMENTARY PAIR = + VE
– VE

ALL, SOME } + VE   NO, SOME NOT } – VE

Complimentary Pair	(II) if same elements are in same side	(X) if same elements are in opposite side
All + No	Nither Nor	Nither Nor
All + Some Not	Either Or	Nither Nor
Some + No	Either Or	Either Or
Some + Some Not	Either Or	Either Or

SPECIAL CASES

1. Statements: Some A are B.
No B is C.



Conclusions:
I. Some A are not C (True)
II. Some C are not A (False)

2. Statements: All A are B.
No B is C.



Conclusions: I. No A is C (True)
II. No C is A (True)
III. Some A are not C (True)
IV. Some C are not A (True)

3. Statements: All A are B.
No A is C.



Conclusions: I. Some B are not C (True)
II. Some C are not B (False)

POSSIBILITY CASE

1. Statements: All A are B.
Some B are C.
No C is D.



Conclusions:
I. Some B's being D's is a possibility (True)
II. All A's being C's is a possibility (True)
III. All D's being A's is a possibility (True)
IV. Some C's being B's is a possibility (False)

Note: Existing relations or Established relations are always FALSE in Possibility conclusions.

2. Statements: No A is B.
All B are C.
Some C are D.



Conclusions: I. All C's can be A's (False)
II. All A's can never be D (False)
III. Some B 's can be D's (True)
IV. There is possibility that Some C's are A's (True)
V. There is possibility that Some D are C (False)

Model Questions

Directions (Q.1-3): In each of the questions below are given three statements followed by two conclusions numbered I and II. You have to take the given statements to be true even if they seem to be at variance from commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements disregarding commonly known facts.

Give Answer:
A) If only Conclusion I follows
B) If only Conclusion II follows
C) If either Conclusion I or Conclusion II follows
D) If neither Conclusion I nor Conclusion II follows
E) If both Conclusion I and II follows

1. Statements: Some Dares are Dream.
All Dreams are Real.
No Real is Fake.

Conclusions: I. Some Dreams are Fake.
II. All dream is not fake.

2. Statements: No Rain is Game.
Some Games are Chain.
No Chain is Lane.

Conclusions: I. Some Chains are not Rain.
II. Some Games are Lane.

3. Statements: Some Movie are Ticket.
No Ticket is Popcorn.
Some Popcorn is Burger.

Conclusions: I. Some Movies are Burger.
II. Some Burgers are not Movie.

4. Statements: Some Bag is Hot.
No Hot is Cake.
All Cakes are Milk.

Conclusions: I. Some Bag is not Cakes.
II. Some Hots can be Milk.
III. Some Milk is not Hot.

Give Answer:
A) If only conclusion II follows
B) If both conclusions II and III follow
C) If both conclusions I and III follow
D) If both conclusions I and II follow
E) If all conclusions follows

Key With Explanations

1-A;



2-A;



3-C;



4-E;



(c) eenadu